# sāntvana kāvyālu: bhāṣa, sāhityāla anuśīlana

**A Thesis submitted to the University of Hydrabad in partial fulfillment of the Degree of**

## Doctor of Philosophy
## In
## Telugu

**Researcher**

**Y. Shivakumar**

(Reg No:18HTPH03)

## Department of Telugu
## School of Humanities
## University of Hyderabad
## Hyderabad-500046
## Telangana, India

## January – 2024

# సాంత్వన కావ్యాలు: భాష, సాహిత్యాల అనుశీలన

పిహెచ్. డి పట్ట కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పరిశోధన గ్రంథం


**పరిశోధకుడు**

వై. శివకుమార్

(18HTPH03)

**పర్యవేక్షకులు**

ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు-500046

# DECLARATION

I, **Y.SHIVAKUMAR** hereby declare that this dissertation entitled **sāntvanakāvyālu: bhāṣa, sāhityāla anuśīlana** submitted by me under the guidance and supervision of **Prof. Darla Venkateshwara rao** is my bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma. I hereby agree that this dissertation can be deposited in Shodhganga/INFLIBNET.

Date:

Signature of the Student

Name: Y.SHIVAKUMAR

Reg. no: 18HTPH03

# CERTIFICATE

Date

This is to certify the thesis entitled " **sāntvana kāvyālu: bhāṣa, sāhityāla anuśīlana** " submitted by Mr.Y SHIVAKUMAR, bearing Regd. No. 18HTPH03 in partial fulfillment of the requirements for the award of Doctor of philosophy in the School of Humanities, Department of Telugu is a bonafide work carried out by him under my supervision and guidance.

The thesis is free from plagiarism and has not been submitted previously in full to this University or any other University or Institution for the award of any degree or diploma.

**Published in the following publications**:

1. **"Dakṣiṇāndra yuganlō grāma dēvatalu"** Conducted by Janpada Sahitya Adyayanam – Naadu Nedu, Department of Telugu, University of Hyderabad, Hyderabad, Telangana, Febraury 24-25,2022.
2. **"Telugulō sāntvana kāvyālu: Samājaṁ"** (with Dr. P. Pavan kumar) (ISSN 2456-4702), UGC Approved List of Journals Serial Number 18, Vol. 18:2, February 2021, Bhava veena. (Page 112).
3. **"Dakṣiṇāndrayuganlō dēvālaya uddaraṇa-dēvata bhakti"**, (ISSN 2583-4797), UGC Approved List of Journals Serial Number , Vol. 04, February 2023, Ouchityam. (01)
4. **"Dakṣiṇāndrayuganlō varṇa vyavastha"** (ISSN 2456-4702) UGC Approved List of Journals Serial Number , Vol 19, August 2022, Special Issue, Bhava Veena. (Page 131). Conducted by T.R.R Government Degree College, Kandukur, SPSR Nellore District and K.R. Government Degree College, Addanki, Baptla District

Further, the student has passed the following courses towards fulfillment of course work requirement for Ph.D. Telugu (recommended by Doctoral committee) courses passed during Ph.D. programme.

Research Supervigor

Head,
Department of Telugu

Dean,
School of Humanities.

SI No. 4394

Notification No. 1

हैदराबाद विश्वविद्यालय

# UNIVERSITY OF HYDERABAD

(A Central University Established by an Act of Parliament)

P.O. CENTRAL UNIVERSITY, GACHIBOWLI, HYDERABAD - 500 046 (INDIA)

**REGULAR EXAMINATION**

## SEMESTER GRADE TRANSCRIPT

**REG. NO.** **18HTPH03**

**NAME OF THE STUDENT** **Y SHIVAKUMAR**

**MONTH AND YEAR OF** **NOV 2018** **SEMESTER 1**

**COURSE** **Ph.D. TELUGU**

**PARENT'S NAME** **Y RAMACHANDRAIAH / Y THIRUPATHAMMA**

| COURSE NO | TITLE OF THE COURSE | CREDITS | RESULTS |
|---|---|---|---|
| HT700 | RESEARCH METHODOLOGY | 4 | PASS |
| HT701 | HISTORY OF TELUGU RESEARCH | 4 | PASS |
| HT702 | STUDIES IN LITERATURE AND LANGUAGE | 4 | PASS |
| HT703 | SPECIALIZED AREA AND BROAD FIELD | 4 | PASS |

SEMESTER GRADE POINT AVERAGE (SGPA) :**10.0**

**(In words) :TEN POINT ZERO**

**DEPUTY REGISTRAR**
**(ACAD & EXAMS)**

Date Of Result Notification : **Jan 8, 2019**

Date Of Download : **Jan 17, 2024**

This is system generated certificate issued by O/o The Controller of Examinations, University of Hyderabad

# విషయ సూచిక

I. కృతజ్ఞతలు

II. సంకేత పదాలు : అర్థాలు **పుట సంఖ్య**

## ౦. ప్రవేశిక (i- ix)

| | |
|---|---|
| 0. పరిశోధనాంశ వివరణ | i |
| 0.1 పరిశోధనావశ్యకత | ii |
| 0.2 సాంత్వన కావ్యాలపై జరిగిన పరిశోధనలు | iii |
| 0.3 క్షేత్ర పర్యటన / గ్రంథ సేకరణ | iv |
| 0.4 పరిశోధనకు సేకరించిన కృతులు | v |
| 0.5 పరిశోధన గ్రంథ రచన – ప్రధాన గ్రంథాలు | vi |
| 0.6 పరిశోధన గ్రంథ రచన పద్ధతి | vii |
| 0.7 పరిశోధన లక్ష్యం, ప్రయోజనాలు | viii |
| 0.8 పరిశోధన వల్ల కలిగే ప్రయోజనాలు | ix |

## అధ్యాయం -1

## సాంత్వన కావ్యాలు: వస్తువు


| | |
|---|---|
| 0. ఉపోద్ఘాతం | 01 -01 |
| 1. సాంత్వన కావ్యాలు- వాటి ఆవిర్భావం | 02 -03 |
| 2. కామేశ్వర కవి జీవితం- వంశకాలాదులు | 03-03 |
| 2.1. కాలం | 03-05 |
| 2.2. కామేశ్వర కవి రచనలు | 05-06 |
| 2.3. సత్యభామ సాంత్వనం- వస్తువు | 06-21 |
| 3. సముఖం వేంకట కృష్ణప్ప నాయకుని జీవితం- వంశకాలాదులు | 22-23 |
| 3.1. కాలం | 24 -25 |
| 3.2. సముఖం వేంకట కృష్ణప్ప నాయకుని రచనలు | 25 -27 |
| 3.3. రాధికా సాంత్వనం-వస్తువు | 27 -34 |
| 4. ముద్దుపళని జీవితం- వంశకాలాదులు | 35 -36 |
| 4.1. కాలం | 36-37 |
| 4.2. రాధికా సాంత్వనం- వస్తువు | 37 -49 |

## అధ్యాయం-2

## సాంత్వన కావ్యాలు: సమకాలీన సమాజం


| | | |
|---|---|---|
| 2.0. | ఉపోద్ఘాతం | 50 –50 |
| 2.1. | చారిత్రక నేపథ్యం | 50–52 |
| 2.2. | దక్షిణాంధ్ర యుగం: మతం వ్యవస్థ | 52 – 84 |
| 2.3. | సాంఘిక వ్యవస్థ | 84 –119 |
| 2.4. | సాంస్కృతిక కళారంగం | 119 – 135 |
| 2.5. | భౌగోళిక స్వరూపం | 135 – 138 |
| 2.6. | సాంత్వన కావ్యాలు– సమకాలీన కవులు | 138 – 140 |
| 2.7. | సాంత్వన కవులపై పూర్వకవుల ప్రభావం | 140- 153 |


## అధ్యాయం-3

## సాంత్వన కావ్యాలు: కావ్య నిర్మాణాంశాలు


| | | |
|---|---|---|
| 3.0 | ఉపోద్ఘాతం | 154–156 |
| 3.1 | రసం | 156–179 |
| 3.2 | అలంకారాలు | 179- 189 |

| | | |
|---|---|---|
| 3.3 | ఔచిత్యం | 189–192 |
| 3.4 | గుణాలు | 192–195 |
| 3.5 | వృత్తులు | 195 –196 |
| 3.6 | రీతులు | 196–200 |
| 3.7 | పాకాలు | 200–201 |
| 3.8 | వర్ణనలు | 201–206 |


**అధ్యాయం- 4**

## సాంత్వన కావ్యాలు: వర్ణ విజ్ఞానం (PHONOLOGY)

| | | |
|---|---|---|
| 4.0 | పరిచయం | 207–207 |
| 4.1 | వర్ణ వ్యవస్థ | 207–207 |
| 4.2 | వ్యంజనాలు | 208–208 |
| 4.3 | స్వరాలు | 209– 209 |
| 4.4 | ఐ, ఔల ప్రయోగం | 209–211 |
| 4.5 | పూర్ణ, అనుస్వారాలు | 211–216 |
| 4.6 | సాధు, శకట రేఫలు | 216–220 |
| 4.7 | వర్ణాలలో భేదకత్వం | 220–227 |
| 4.8 | సవర్ణ వ్యాప్తి | 227–228 |

4.9 వర్ణ వ్యాప్తి 228–237

4.10 వర్ణాంతరత 237–243

**అధ్యాయం- 5**

**సాంత్వన కావ్యాలు: సంధి విజ్ఞానం**(morpho- phonemics)

5.0 పరిచయం 246–246

5.1 అంత స్సంధి ( పదమధ్య సంధి) 246–247

5.2 బాహ్య సంధి (పదాంత సంధి) 247–247

5.3 అచ్చంధి 247–272

5.4 హల్సంధి 272–278

**౬. ముగింపు**

6.1 పరిశోధనలో గుర్తించిన అంశాల క్రోడికరణ (అధ్యాయ విభజన ఆధారంగా) 279–282

6.2 పరిశోధన ఫలితాలు 283–289

**౭. ఆకర గ్రంథాలు** 290–297

అనుబంధం– 1

ప్రచురించబడిన పరిశోధన పత్రాలు

జాతీయ సదస్సుల్లో సమర్పించిన పరిశోధన పత్రాల వివరాలు

# I. కృతజ్ఞతలు

నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మరియు నా ఉన్నతిని కోరి నిరంతరం నన్ను వివిధ స్థాయిలలో ప్రోత్సహించిన గురువులకు, నాకు గైడ్ గా వ్యవహరించిన ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే నాకు అన్ని వేళల్లో, నా వెన్నంటే ఉండి నన్ను ముందుకు నడిపించిన నా స్నేహితులకు, శ్రేయోభిలాషులకు , అన్నలకు, అక్కలకు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులకు, నా జీవితంలో అడుగడుగునా, నాకు అండగా నిలబడిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు. అలాగే పరిశోధనకు ఆర్థిక సహాయం అందించిన యుజిసి వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

**వై. శివకుమార్**

**18HTPH03**

# సంకేత పదాలు: అర్థాలు

| | |
|---|---|
| 1. అ. ప్రా. = | అల్ప ప్రాణం |
| 2. అను. = | అనువాదం |
| 3. ఆ.వె. = | ఆటవెలది |
| 4. స. సా = | సత్యభామా సాంత్వనం |
| 5. రా. సా = | రాధికా సాంత్వనం |
| 6. స. రా. సా = | సముఖం వారి రాధికా సాంత్వనం |
| 7. ఆం. భా. భూ. = | ఆంధ్ర భాషాభూషణం |
| 8. ఆచ్ఛిక. = | అచ్ఛిక పరిచ్ఛేదం |
| 9. ఉదా. = | ఉదాహరణ |
| 10. కం. = | కందం |
| 11. క. = | కన్నడం |
| 12. కా. చూ. = | కావ్యాలంకార చూడామణి |
| 13. క్రీ. శ. = | క్రీస్తు శకం |
| 14. చూ. = | చూడు |
| 15. త. = | తత్సమ పరిచ్ఛేదం |
| 16. తె. వ్యు. = | తెలుగు వ్యుత్పత్తి పదకోశం |

17. తే. = తేటగీతి పద్యం

18. ద. = దరువు

19. ద్వి. = ద్విపద

20. ప. = పదం

21. ప్రకీర్ణ. = ప్రకీర్ణ పరిచ్ఛేదం

22. ప్రౌడ వ్యా. = ప్రౌఢ వ్యాకరణం

23. బాల వ్యా. = బాల వ్యాకరణం

24. బాల వ్యా. ఘం. = బాల వ్యాకరణం ఘంటాపదం

25. మ. ప్రా. = మహా ప్రాణం

26. రఘునా = రఘునాథనాయకాభ్యుదయం

27. విప్ర. = విప్రనారాయణ చరిత్ర

28. శ్లో. = శ్లోకం

29. వ. = వచనం

30. శ్వా= శ్వాసం

31. సత్య. = సత్యభామ

32. సం. = సంపుటం

33. సం. ప. = సంధి పరిచ్ఛేదం

34. సంజ్ఞా= సంజ్ఞా పరిచ్ఛేదం

35. సంధి. = సంధి పరిచ్ఛేదం

| | |
|---|---|
| 36. సమాస. = | సమాస పరిచ్ఛేదం |
| 37. సీ. = | సీస పద్యం |
| 38. సూ. = | సూత్రం |
| 39. '/'= | లేక, రూపాంతరం |
| 40. '¢'= | శూన్య ప్రత్యయం |
| 41. '–'= | ప్రత్యయాలకు ముందు / తర్వాత |
| 42. '~'= | సపదాంశాల ముందు |
| 43. '>'– | ధ్వనిమార్పు అటు నుండి ఇటు |
| 44. '<'= | ధ్వనిమార్పు ఇటు నుండి అటు |
| 45. '()'= | కుండలీకరణాలు |

# 0. ప్రవేశిక

## 0. పరిశోధనాంశ వివరణ:

తెలుగు సాహిత్య చరిత్రలో 16, 17 శతాబ్దాలకు ఒక విశిష్టమైన స్థానం ఉంది. ఈ కాలంలో అనేక ప్రక్రియలలో సాహిత్యం వెలువడింది. ఈ పరంపరలో ప్రబంధాలు, ద్విపదలు, యక్షగానాలు, వచన కావ్యాలు మొదలైన అనేక ప్రక్రియలు వెలువడ్డాయి. అందులో సాంత్వన కావ్యాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ కావ్యాలకు విస్తార కవిత్వంలో స్థానం ఉంది. నాయిక కోపంతో ఉన్నప్పుడు నాయకుడు ఆమెను ఓదార్చడం ఇందులోని ప్రధానమైన విషయం. దక్షిణాంధ్ర వాఙ్మయచరిత్రకు పూర్వం సాంత్వన కావ్యాలు లేవు. సాంత్వన కావ్యాలు వెలుగు చూడడంలో దక్షిణాంధ్రయుగానికి ప్రత్యేకత లభించింది.

తెలుగు సాహిత్య చరిత్రల ఆధారంగా ఇప్పటివరకు తెలుగులో మూడు సాంత్వన కావ్యాలు కనిపిస్తున్నాయి. 'సాంత్వనం' అనే మాటకు శబ్ద కల్పద్రుమంలో ఈ కింది అర్థాలు ఉన్నాయి. 'ప్రియముచేయుట, దాక్షిణ్యము, ప్రణయము, సమాధానపరచుట, ఓదార్చుట, ఊరడించుట, ఆదరించుట, బుజ్జగించుట, హృదయంగమం, సల్లాపము' మొదలైనవి. సాంత్వనానికిగల అర్థవైపుల్యాన్నిబట్టి దీనికి నవరసాల్లో ప్రవర్తించడానికి అవకాశమున్నా, ముఖ్యంగా శృంగార రసంలో ఇది ప్రధానంగా ప్రవర్తిల్లుతోంది. సాంత్వన కావ్యాల్లో *"సత్యభామ సాంత్వనం"* మొదటిది. ప్రబంధాలలో చాలావరకు సాంత్వన ఘట్టాలు మాత్రమే కనిపిస్తాయి. వాటి ప్రేరణతో రచించిన మొదటి కావ్యం *సత్యభామ సాంత్వనం."* దీని రచయిత లింగనముఖి కామేశ్వరకవి(1675). తర్వాత *రాధిక సాంత్వనం* పేరుమీద రెండు కావ్యాలు వెలువడ్డాయి. అందులో ఒకటి సముఖం వెంకట కృష్ణప్ప నాయకుడు రచించిన ఏకాశ్వాస గ్రంథం. రెండవది ముద్దుపళని రచించిన *రాధిక సాంత్వనం(1769-1782).* దీనిలో నాలుగు ఆశ్వాసాలున్నాయి.

శృంగార రస ప్రధానమైన ఆంధ్ర ప్రబంధాలలో మూడు విధాలైన, అంటే- నాయక ప్రధానమైన, నాయిక ప్రధానమైన, ఉభయ ప్రధానమైన రచనలు కలవు. సాంత్వన కావ్యాలు నాయిక ప్రాధాన్యం కల్గిన కావ్యాలు. ఇందులోని వస్తువు నాయిక కోపాన్ని ఉద్దేశించి ఉంటుంది.

ప్రణయ కోపం వల్లనే సాంత్వన కావ్యాలకు ఒక ప్రత్యేకత ఏర్పడింది. అందువల్ల ఇవి సాంత్వన కావ్యాలుగా పేరుగాంచాయి. నాయిక మనస్తత్వం మొదటి నుండి చివరివరకు, ఆమెలో, ఆమె భావాలలో కలిగిన మార్పే ఈ కావ్యాలలో కనిపిస్తోంది.

ఈ సాంత్వన కవుల కావ్యాలలో ప్రక్రియా వైవిధ్యంలోనూ, రచన స్వరూపంలోనూ, భాష ప్రయోగంలోనూ ప్రత్యేకతను ప్రదర్శించారు. ఈ ప్రత్యేక ఉన్న కారణంగానే నేను *"సాంత్వన కావ్యాలు – భాష, సాహిత్యాల అనుశీలన"* అనే అంశాన్ని నా పిహెచ్. డి పరిశోధనాంశంగా ఎన్నుకున్నాను.

## 0.1 పరిశోధన ఆవశ్యకత:

తెలుగు సాహిత్యంలో, మరి ముఖ్యంగా దక్షిణాంధ్ర యుగంలో వెలువడిన కావ్యాలలో అత్యంత ప్రాధాన్యత కలిగిన సాంత్వన కావ్యాలపై ఇప్పటివరకూ భాష, సాహిత్యాల దృష్ట్యా పరిశోధనలు జరగలేదు. ఇంకా ఈ విధమైన పరిశోధనలు దక్షిణాంధ్రయుగపు కవులపై జరగాల్సిన అవసరం ఉంది. ఈయుగం ప్రబంధయుగానికీ, ఆధునికయుగానికి మధ్య వారధిలాంటిది. ప్రధానంగా ఈ కాలంలోని రచనలు ప్రాచీన సంప్రదాయ లక్షణాలను అనుసరిస్తూ రచింపబడ్డాయి. ఈ యుగాన్ని భాష, సాహిత్యాల కోణంలో చూడదలిస్తే, వర్ణాణాత్మకంగానూ, సామాజికంగానూ, రాజకీయంగానూ అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. సాధారణంగా కవులు కావ్య రచనలు చేస్తున్నప్పుడు వారిపైన పూర్వకవుల ప్రభావం ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పడటం జరుగుతుంది. అంతమాత్రాన దోషారోపణ చేయవలసిన అవసరం లేదు. సాంత్వన కావ్యాలపై కూడా మనుచరిత్ర, వసుచరిత్ర, కళాపూర్ణోదయం, పారిజాతాపహరణం వంటి ప్రబంధాల ప్రభావం పడింది. ఈ ప్రభావం సాంత్వన కావ్యాలపై ఎక్కువగా కనిపిస్తోంది. కథలోనేకాక, శైలిలో, పాత్రచిత్రణలో అడుగడుగునా ఆ ప్రభావం ఉంది.

దక్షిణాంధ్ర యుగంలోని రచనలపై అనుకున్నంత స్థాయిలో పరిశోధన జరగలేదు. ఈ యుగంలోని రచనలలో భాషాపరంగా, సాహిత్యపరంగా చాలా కొత్తదనం కనిపిస్తోంది. ఈ యుగం ప్రబంధ యుగానికి ఆధునిక యుగానికి మధ్య వారధి లాంటిది. కాబట్టి, ఆ దృష్టితో పరిశోధనలు చేస్తే

ఎక్కువ ఫలితం ఉంటుంది. అయితే, ఈ కాలం రచనలపై గాని, ముఖ్యంగా సాంత్వన కావ్యాలపై భాష, సాహిత్యాల దృష్టితో ఎక్కువ పరిశోధనలు జరగలేదు. సాంత్వన కావ్యాలపై జరిగిన పరిశోధనలో *'సాంత్వన కావ్యాలు - శృంగార నాయికలు'* అనే అంశంపై జయరాములుగారు (ఎం. ఫిల్) పరిశోధన చేశారు. ఇందులో సాహిత్యంలోని సొబగులను పట్టి చూపించే రసం, ధ్వని, వక్రోక్తి వంటి కావ్యనిర్మాణాంశాలు, భాషాదృష్టితో పరిశోధన జరగలేదు. జయరాములుగారి పరిశోధన అలంకారశాస్త్ర దృశ్య కావ్య నాయికలను, అష్టవిధ శృంగార నాయికలను, సాంత్వన కావ్యాలలో ఉన్న నాయికల స్వభావంతో మాత్రమే పోల్చి చెప్పారు. మొత్తంగా సాంత్వన కావ్యాల రచనలపై అటు భాషా పరిశీలనగాని, ఇటు కావ్య నిర్మాణాంశాల దృష్టితోగాని సాహిత్య పరిశోధన జరగలేదు. అందుకే ఈ రెండింటి సమన్వయంతో *''సాంత్వన కావ్యాలు - భాష, సాహిత్యాల అనుశీలన''* అనే అంశంపై పరిశోధన చేశాను.

## 0.2 సాంత్వన కావ్యాలపై జరిగిన పూర్వ పరిశోధనలు:

సాంత్వన కావ్యాలపై జరిగిన పరిశోధనలలో హైద్రాబాదు విశ్వవిద్యాలయంలో *సాంత్వన కావ్యాలు – శృంగార నాయికలు* అనే అంశంపై జయరాములుగారు (ఎం. ఫిల్) పరిశోధన చేశారు. *ముద్దుపళని రాధికా సాంత్వనం: భాష* అనే అంశంపై కె. నారాయణ స్వామి రెడ్డి 2014 సంవత్సరంలో తిరుపతి విశ్వవిద్యాలయంలో పరిశోధన చేశారు.

## 0.3 క్షేత్ర పర్యటన / గ్రంథ సేకరణ:

కాలపరిమితిని దృష్టిలో ఉంచుకొని స్వాంత్వన కావ్యాలను సేకరించే క్రమంలో ప్రసిద్ధమైన గ్రంథాలయాలను దర్శించాను. ఆ క్రమంలో మొదటగా తెలంగాణ రాష్ట్రంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయ ఇందిరా గాంధీ మెమోరియల్ గ్రంథాలయం, అఫ్జల్గంజ్లో ఉన్న సిటి సెంట్రల్ గ్రంథాలయం, ఉస్మానియా విశ్వవిద్యాలయ గ్రంథాలయం, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రంథాలయం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ గ్రంథాలయం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, కడపలో ఉన్న సి. పి బ్రౌన్ వంటి ప్రసిద్ధమైన గ్రంథాలయాలను

దర్శించాను. వీటి సందర్శనా ఫలితంగా సాంత్వన  కావ్యాలకు సంబంధించిన కవుల రచనలు సేకరించగలిగాను.

## 0.4 పరిశోధనకు స్వీకరించిన రచనలు:

తెలుగులో క్రీ.శ.1675 నుండి క్రీ.శ. 1782 మధ్యకాలంలో మూడు సాంత్వన కావ్యాలు వెలువడ్డాయి. అవి:

1. లింగనముఖి కామేశ్వర కవి – సత్యభామ సాంత్వనం (1675)
2. సముఖం వెంకట కృష్ణప్ప నాయకుడు – రాధిక సాంత్వనం (1704–31)
3. ముద్దుపళిని – రాధిక సాంత్వనం (1769–82)

పై రచనలలో సాహిత్యాంశాలతోపాటు, భాషాంశాలను నా పరిశోధనలో భాగంగా చర్చించాను.

## 0.5 పరిశోధన గ్రంథరచన – ప్రధాన ఆధార గ్రంథాలు:

ఈ పరిశోధన గ్రంథాన్ని భాష, సాహిత్యాల దృష్టితో రాయడం జరిగింది. ఈ పరిశోధన గ్రంథాన్ని మొత్తం ఏడు అధ్యాయాలుగా విభజింజడం జరిగింది. అందులో మూడు అధ్యాయాలు సాహిత్యం దృష్టితోనూ, రెండు అధ్యాయాలు భాషాదృష్టితోనూ రాయడం జరిగింది. నా పరిశోధనకు ఉపకరించిన జయరాములు, బి. 1992. ***సాంత్వన కావ్యాలు – శృంగార నాయికలు*** అనే సిద్ధాంత వ్యాసం, వేంకట రమణయ్య, నేలటూరి. 1980. ***దక్షిణాంధ్ర వాఙ్మయం***. అనే సిద్ధాంత గ్రంథం, పవన్ కుమార్, పమ్మి. 2003. ***కట్టావరదరాజు ద్విపద రామాయణం: భాషా పరిశీలన*** అనే గ్రంథం, రవిచంద్ర, మల్లిపూడి. 2017. ***కూచిమంచి తిమ్మకవి రచనలు: భాష, సాహిత్యాల అనుశీలన*** అనే పరిశోధన గ్రంథం, కృష్ణమూర్తి, భద్రిరాజు, ***Telugu Verbal Bases*** అనే సిద్ధాంత గ్రంథం,

రామారావు, చేకూరి. 2014.***తెలుగు వాక్యం.*** అనే సిద్ధాంత గ్రంథం, లక్ష్మీకాంతం, పింగళి. 199*8. **ఆంధ్ర సాహిత్య చరిత్ర**.* లక్ష్మీకాంత శాస్త్రి, శిష్ట్లా. 1981. ***తంజావూరు తెలుగు కవులు****.* లక్ష్మీ రంజనం, ఖండవల్లి.2009. ***ఆంధ్రుల చరిత్ర సంస్కృతి****.* వెంకటరావు, నిడదవోలు. 1978. ***దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం****.* వంటి అనేక గ్రంథాలను పరిశోధనకు ప్రధానంగా గ్రహించాను. ఇవేకాక అవగాహన కోసం భౌగోళిక చరిత్రలనూ, సాహిత్య చరిత్రలనూ, ఎన్నో నిఘంటువులనూ, ఆన్లైన్ పుస్తకాలను కూడ వినియోగించుకున్నాను.

## 0. 6 పరిశోధన గ్రంథ రచనాపద్ధతి :

ఈ పరిశోధన గుణాత్మక పద్ధతికి చెందినది. దీనిని విశ్లేషణాత్మక పద్ధతిలో కొనసాగిస్తున్నాను. నా పరిశోధన గ్రంథాన్ని సాంత్వన కావ్యాలలోని భాష, సాహిత్యాల దృష్టిలో ఐదు అధ్యాయాలుగా విభజించి విశ్లేషణ చేశాను. వాటి వివరాలను కింద పొందుపరుస్తున్నాను.

**మొదటి అధ్యాయం : సాంత్వన కావ్యాలు– వస్తువు :**

ఈ అధ్యాయంలో సాంత్వన  కావ్యాలు వాటి ఆవిర్భావం, ఈ కావ్యాలు రాయడానికి గల కారణాలు వివరించడం జరిగింది. దక్షిణాంధ్ర యుగానికి సంబంధించిన ఈ మూడు కావ్యాలను ముగ్గురు కవులు (మొదటి కావ్యం *సత్యభామ సాంత్వనం.* దీని రచయిత లింగనముఖి కామేశ్వరకవి(1675). తర్వాత *రాధిక సాంత్వనం* పేరు మీద రెండు కావ్యాలు వెలువడ్డాయి. అందులో ఒకటి సముఖం వెంకట కృష్ణప్ప నాయకుడు రచించిన ఏకాశ్వాస గ్రంథం. రెండవది ముద్దుపళని రచించిన *రాధిక సాంత్వనం (1769-1782).*) వివిధ కాలాలకు, వివిధ రాజుల ఆస్థానాలలో ఉండి రాయడం జరిగింది.

సాంత్వన కవుల జీవితం– వంశకాలదులు, జన్మస్థలం, వారి కవితా వైశిష్ట్యం గురించి, జీవించిన కాలం, కుటుంబపరమైన అంశాలను వివరించాను.

సాంత్వన కవులు ఎన్ని రచనలు చేశారు ? ప్రస్తుతం ఎన్ని కావ్యాలు లభిస్తున్నాయి ? అనే అంశాలను వివరించడం జరిగింది. ఒక్కో రచనలో ఎన్ని ఆశ్వాసాలు, ఒక్కో అశ్వాసంలో ఎన్ని గద్యపద్యాలు, రచన మొత్తంలో ఎన్ని పద్యగద్యలున్నాయో వివరించి, ఆయా కావ్యాల్లోని కథను సంగ్రహంగా వివరించడం జరిగింది.

అంతే కాకుండా సాంత్వన కవుల రచన కాలాన్ని, అవి ఏయే కాలాల్లో రచించబడ్డాయో వివరిస్తూ, ప్రముఖ సాహిత్య చరిత్రకారులు కందకూరి వీరేశలింగం, కోర్లపాటి శ్రీరామమూర్తి, నిడుదవోలు వెంకట రావు, ఆరుద్రగారు ఇచ్చిన వివరాలను కూడా ఆధారాలతో సహా పేర్కొనడం జరిగింది.

**రెండవ అధ్యాయం – సాంత్వన కావ్యాలు : సమకాలీన సమాజం**

ఈ అధ్యాయంలో దక్షిణాంధ్ర యుగంలోని తంజావూరు, చెంజి, పుదుక్కోట, మైసూరు రాజ్యాలకు సంబంధించిన చారిత్రక నేపథ్యం, ఈ రాజ్యాలను పాలిస్తున్న రాజుల వంశ చరిత్ర, సామంత రాజుల రాజ్యాలను గురించి వివరించడం జరిగింది.

దక్షిణాంధ్రయుగంలోని మతం, హైందవేతరులు, హైందవులు గ్రామ దేవతలు, బ్రహ్మణ ప్రభావం, అన్నదాన మాహత్మ్యం, వైదిక కర్మాచరణ, యజ్ఞయాగాలు– పోషణలు, గో మాహత్మ్యం, దేవాలయ ఉద్ధరణ– దేవతా భక్తి వంటి అంశాలను విశ్లేషించాను.

దక్షిణాంధ్రయుగంలోని ఆహారపు అలవాట్లు, వర్ణ వ్యవస్థ, సాంఘిక వ్యవస్థ, కవుల వేష–భాషలు కనకాభిషేక సత్కారం, కవుల గౌరవం, సమాజంలోని వివిధ వర్గాల, ప్రజల యొక్క వేష భాషలు, సాంఘిక దురాచారాలను ఆధారాలతో సహా వివరించడం జరిగింది.

ఈయుగంలోని సాంస్కృతిక కళారంగ గురించి వివరిస్తూ, దక్షిణాంధ్రయుగంలోని ఆయా రాజ్యాలలోని రాజులు పోషించిన కళలను, నృత్యాలను, జానపద కళారూపాలను గూర్చి వివరించడం జరిగింది. భౌగోళిక స్వరూపం గురించి, సాంత్వన కవుల సమకాలీన ఆర్థిక వ్యవస్థ, పంటలను వివరించడం జరిగింది.

సాంత్వన కవులకు సమకాలీన కవులు, సాంత్వన కావ్యాలపై పూర్వ కవులు రాసిన ప్రభావం వంటి అంశాలను చాలా విపులంగా వివరించడం జరిగింది.

**మూడవ అధ్యాయం – సాంత్వన కావ్యాలు: కావ్యనిర్మాణాంశాలు**

అధ్యాయంలో కావ్యనిర్మాణాంశాలుగా ప్రాచీన ఆలంకారికులు చెప్పిన రసం, ధ్వని, వక్రోక్తి, ఔచిత్యం, అలంకారాలు, గుణాలు, వృత్తులు, రీతులు, పాకాలు, వర్ణనలు వంటి వాటిని వివరించడం జరిగింది.

కావ్యాత్మ ఏది? అనే వాదనలో అలంకార శాస్త్రంలోనే మొదటి అంశమైన రసం గురించి ఈ అధ్యాయంలో మొదట వివరించాను. వాటిలో ఏది అంగిరసం? అన్నదానిపై ప్రాచీన ఆలంకారికులు, ఆధునికంగా జి. వి. సుబ్రహ్మణ్యం వంటివారు చేసిన ప్రతిపాదలను క్రోడీకరించాను. సాంత్వన కవుల రచనలన్నిటిలోనూ వీరరస, శృంగార రసాలు అంగిరస పాత్రను రోషించాయి. మిగిలిన రసాలు అంగరసాలుగా పోషింపబడ్డాయి. వాటిని సాంత్వన కవులు వారి వారి కావ్యాలలో గుర్తించిన అంశాలను విశ్లేషించాను.

వక్రోక్తి, స్వభావోక్తికి మధ్య భేదాన్ని వివరించి, సాంత్వన కవుల కావ్యాలలో వక్రోక్తి ఎలా పరిఢవిల్లిందో వివరించాను. సాంత్వన కవులు తమ కావ్యరచనలలో పాటించిన ఔచిత్యాన్ని, కథతో అన్వయించే అలంకారాలను వివరించాను. గుణాలు, వృత్తులు, రీతులు, పాకాలలో ఉండే ఏక లక్షణాన్ని తెలియజేస్తూ, అవి కావ్యనిర్మాణంలో ఏ విధమైన పాత్రను పోషిస్తాయో, సాంత్వన కవుల రచనలలో ఎటువంటి పాత్రను పోషించాయో వివరించాను. అష్టాదశ వర్ణనలో నగర, సాయంకాల, సూర్యాస్తమయ, వసంతఋతు వర్ణన... మొదలైన వాటిని సాంత్వన కవుల రచనలలో గుర్తించి, అవి కథకు ఏవిధంగా బలాన్ని చేకూర్చాయో, వాటిలో ఉండే కవిత్వ మాధుర్యం ఏమిటో వివరించాను.

**నాల్గవ అధ్యాయం– వర్ణ విజ్ఞానం (PHONOLOGY)**

ఈ అధ్యాయంలో సాంత్వన కవుల రచనల్లో ప్రయోగించబడిన 36 వ్యంజనాలు, (దేశ్యాలు–21, తత్సమాలు–15) స్వరాలు 11గా పరిశోధించి పట్టికలో కూర్చి చూపాను.

ఐ, ఔల ప్రయోగం అనే ఉపవిభాగంలో ఐ, ఔల గురించి భాషావేత్తలు చర్చించిన విషయాలను ప్రస్తావిస్తూ, సాంత్వన కవుల ప్రయోగాలను గుర్తించాను. రేఫ పదాది సంయుక్తతను, ఉపవిభాగాల సహాయంతో ఉదాహరణపూర్వకంగా విశ్లేషించాను. పూర్ణ – అర్ధానుస్వారాలను, సాధు కటరేఫలను కూడా విశ్లేషించాను.

వర్ణాలలో భేదకత్వం అనే ఉపవిభాగంలో వ్యంజనాలను, స్వరాలను ప్రయోగించడంలో వర్ణాలను అర్ధ భేదాన్ని బట్టి అధ్యయనం చేశాను.

సవర్ణ వ్యాప్తి అనే ఉపవిభాగంలో సవర్ణ, హవర్ణ ప్రయోగాలను క్రోడీకరించాను. వర్ణ వ్యాప్తి అనే ఉపాంశంలో హల్వర్ణ వ్యాప్తిని అంతర్విభాగాలతో వివరిస్తూ, అజ్వర్ణ వ్యాప్తిని కూడా అంతర్విభాగ దృష్ట్యా ఉదాహరణలతో చర్చించాను.

వర్ణాంతరత అనే ఉపవిభాగంలో హ్రస్వ–దీర్ఘ, అచ్చుల గుణంలో, హల్లుల్లో, ద్విత్వం – అద్విరుక్తాల్లో, అచ్చుల్లో వర్ణాంతరతను విశ్లేషించాను. ధ్వని పరిణామంలో పదాది హల్లోపాన్ని, స్వర విశ్లేషాన్ని, వర్ణ వ్యత్యయాన్ని, స్వరాకర్షణని, వర్ణ సమీకరణాన్ని వివరించాను.

**ఐదవ అధ్యాయం–సంధి విజ్ఞానం (MORPHO-PHONEMICS)**

ఈ అధ్యాయంలో సంధిని విశ్లేషిస్తూ, సంస్కృత వ్యాకర్తలు చెప్పిన 'సంహిత'ను చర్చించాను. కేతన, పెద్దన, వ్యాకర్తలు, ఆధునిక భాషా శాస్త్రవేత్తలు ఇచ్చిన నిర్వచనాలను ఆంగ్లంలో ఇచ్చిన నిర్వచనాలను ఉటంకించి, వాటి నిరూపణను వివరించాను.

1. అంతస్సంధి,/పదమధ్య సంధి (internal sandhi)

2. బాహ్య సంధి /పదాంత సంధి (external sandhi)

అని రెండుగా విభజించుకున్నాను. బాహ్య సంధిని అచ్చంది, హల్సంధి అనే విభాగాలు చేసి ఉదాహరణలతో వివరించాను.

అచ్చంధి విభాగాన్ని అచ్చు+అచ్చు అంటూ, అత్వ, ఇత్వ, ఉత్వ, ఎత్వ సంధిరూపాలను, అచ్చు+హల్లు అంటూ త్రిక, గసడదవాదేశ సంధి రూపాలను విశ్లేషించాను. పై విశ్లేషణ సంధి జరిగిన, జరగని రూపాల దృష్ట్యా చేయడం జరిగింది.

హల్సంధి విభాగంలో అనుకృత సంధి రూపాలను ధ్వన్యనుకరణ శబ్దాల అనుకృతిని, సంస్కృత శబ్దాల అనుకృతులను, విభాగించుకొని విశ్లేషించాను.

## 0.7 పరిశోధన లక్ష్యం, ప్రయోజనాలు:

తెలుగు కావ్య భాషపై ఇప్పటివరకూ 11వ శతాబ్దానికి నన్నయ భాషపైన, 12వ శతాబ్దానికి నన్నెచోడుని భాషపైన, తిక్కన, శ్రీనాథుడు, పోతన, కట్టవరదరాజు ద్విపద రామాయణంపైన... వర్ణనాత్మక కోణంలో భాషాపరిశోధనలు జరిగాయి. అయితే 16, 17వ శతాబ్దాలలోని భాషపైన అనుకొన్న స్థాయిలో పరిశోధనలు జరగలేదు. ఆ కాలానికి చెందిన రచనలపై భాషా పరంగానూ, సాహిత్య పరంగానూ పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది. ఆ కోవలోనే భాష, సాహిత్యాల దృష్ట్యా 17వ శతాబ్దానికి చెందిన సాంత్వన కావ్యాల రచనలపై ***సాంత్వన కావ్యాలు: భాషా, సాహిత్యాల అనుశీలన*** అనే అంశంపై పరిశోధనకు పూనుకొన్నాను. ఈ పరిశోధన భాషపరంగా వర్ణనాత్మక కోణంలోనూ, సాహిత్యపరంగా ప్రాచీన కాలపు కావ్య నిర్మాణాంశాలతోనూ అధ్యయనం చేశాను.

## 0.8 పరిశోధనవల్ల కలిగే ప్రయోజనాలు:

1. ప్రాచీన కావ్యాలపై భాషాశాస్త్ర కోణంలో వచ్చిన పరిశోధనల్లో సాంత్వన కావ్యాల రచనలపై వచ్చిన పరిశోధన కూడా చేరుతుంది.

2. భాష దృష్టితోగానీ, సాహిత్య దృష్టితోగానీ, ప్రాచీన కావ్యాలపై వర్ణనాత్మక వ్యాకరణ పద్ధతిలో పరిశోధన చేయడానికి ఈ గ్రంథం తోడ్పడుతుంది.

3. వర్ణనాత్మక వ్యాకరణం దృష్ట్యా తెలుగులో దాదాపు 200లకు పైగా వచ్చిన వ్యాకరణ గ్రంథాలలో ఇది కూడా చేరుతుంది.

4. భావితరం పరిశోధకులు చారిత్రక పరిశోధన గావించినపుడు సాంత్వన కవుల భాషా ప్రయోగాల సేకరణకు ఈ గ్రంథం ఉపకరిస్తుంది.

5. తెలుగు వ్యాకరణ పరిపుష్టతకు ఈ గ్రంథం కొనసాగింపుగా సహకరిస్తుంది.

6. భాషా ప్రయోగాల దృష్ట్యా తులనాత్మక పరిశోధన గావించినపుడు ఈ పరిశోధన గ్రంథం ఉపకరిస్తుంది.

7. ప్రాచీన కాలంలోని తెలుగు భాష ప్రాధాన్యాన్ని అంచనా వేయడానికి, భాషలో భిన్న ధోరణలను వెలికి తీయడానికి ఈ గ్రంథం తోడ్పడుతుంది.

8. సాహిత్య పరంగా, చరిత్రపరంగా సాంత్వన కవుల రచనలు సమాజాన్ని ఎంతవరకు ప్రభావితం చేశాయే తెలుసుకోవడానికి ఈ పరిశోధన సహకరిస్తుంది.

# అధ్యాయం-1

# సాంత్వన కావ్యాలు: వస్తువు

## 1.0 ఉపోద్ఘాతం

శ్రీకృష్ణదేవరాయల యుగం, ఆంధ్ర సాహిత్యానికి 'స్వర్ణయుగం'గా ప్రసిద్ధికెక్కింది. ఈ యుగంలో ప్రబంధ రచన ప్రక్రియ స్వతంత్రంగా వృద్ధి చెందింది. ఈ ప్రబంధాలలో ప్రధాన రసం శృంగారం. ఈ కాలంలోనే స్వతంత్ర ప్రక్రియగా సాంత్వన కావ్యాలు వెలువడ్డాయి. ఈ కాలంలో వచ్చిన అనేక ప్రయోగాలలో సాంత్వన కావ్యాల రచనకు కీలకమైన స్థానం ఉంది.

శ్రీకృష్ణదేవరాయలు, అచ్యుతదేవరాయలు దక్షిణదేశ పరిపాలనకు తెలుగు నాయక రాజులను మధుర, తంజావూరులలో సామంతులుగా నియమించారు. నాయకరాజుల కోసం తెలుగు సైనికులు, కవి పండితులు తెలుగుదేశం నుండి దక్షిణ దేశానికి తరలివెళ్ళారు. క్రీ.శ.1565 లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం మహ్మదీయుల వశం అయ్యింది. అందువల్ల తెలుగుదేశంలోని కవులకు, గాయకులకు, శిల్పులకు రాజాదరణ తగ్గిపోయింది. కాబట్టి, తెలుగుదేశంలోని కవులు, పండితులు, శిల్పులు మొదలైనవారు మధుర, తంజావూరుల్లోని రాజులను ఆశ్రయించారు. సాహిత్యపోషణలో, రాజ నిర్వహణలో నాయక రాజులు విజయనగర రాజులను ఆదర్శంగా తీసుకొని, తెలుగు కవి పండితులను, తెలుగు భాషా సాహిత్యాలను పోషించారు. కాబట్టి, 17, 18 శతాబ్దాలలో తెలుగు సాహిత్యం తెలుగుదేశం సరిహద్దులను దాటి దక్షిణ దేశం, ముఖ్యంగా తంజావూరు, మధుర, చెంజి, పుదుక్కోట, మైసూరు మొదలైన కేంద్రాలలో విశిష్టంగా విలసిల్లింది. తెలుగు సాహిత్య చరిత్రకారులు ''దక్షిణాంధ్ర యుగం'' అని ప్రత్యేకించి, ఆంధ్ర వాఙ్మయ పరిణామంలో దాని ప్రాధాన్యతను గుర్తించారు. ఆ కాలం ప్రక్రియ వైవిధ్యంలోనూ, రచనా స్వరూపంలోనూ, భాష శైలులలోనూ, సాహిత్య ప్రయోజనంలోనూ ఎంతో ప్రత్యేకతను ప్రదర్శించింది. ఇలా ఎన్నో ప్రయోగాలతో, విశిష్టలతో వెలువడిన ప్రక్రియల్లో సాంత్వన కావ్యాలను ప్రముఖంగా పేర్కొనాలి.

## 1. 1 సాంత్వనకావ్యాలు– వాటి ఆవిర్భావం

సాధారణంగా కవులు కావ్య రచనలు చేస్తున్నప్పుడు వారిపైన పూర్వకవుల ప్రభావం ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పడటం జరుగుతుంది. అంతమాత్రాన దోషారోపణ చేయవలసిన అవసరం లేదు. సాంత్వన కావ్యాలపై కూడా *మనుచరిత్ర, వసుచరిత్ర, కళాపూర్ణోదయం*, *పారిజాతాపహరణం* వంటి ప్రబంధాల ప్రభావం ఉంది. కథలోనేకాక, శైలిలో, పాత్రచిత్రణలో అడుగడుగునా ఈ ప్రభావాన్ని గమనించవచ్చు. *పారిజాతాపహరణం*లోని ప్రథమాశ్వాసం ప్రబంధంగా గ్రహించి రాస్తే, ప్రథమ సాంత్వన కావ్యకర్త నంది తిమ్మననే అయ్యేవాడు. కానీ, ఆ కీర్తి శ్రీకామేశ్వరకవికి దక్కింది. నందితిమ్మన సంస్కృతంలోని *హరివంశాన్ని* గ్రహించి తెలుగులో *పారిజాతాపహరణ* కావ్యంగా రాశారు. అతనికి కలిగిన అర్ధనారీశ్వరతత్త్వం నుండే కాక, లోకంలోని మానవ జీవిత ఘట్టాల నుండి గ్రహించిన అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. భార్యభర్తల జీవితంలో అలకలు సాధారణం. సాంత్వన కావ్యాలకు మూలమైన ఈ అలక సన్నివేశాన్ని మొదట దంపతి నిష్ఠమైనదిగా మాత్రమే తీసుకొని, నాటి సాంఘిక, పరిస్థితులకనుగుణంగా ఈ కావ్యాన్ని రాశారు. తిమ్మన *పారిజాతపహరణ* కావ్యం తర్వాత సాంత్వన కావ్యాలకు మూలం అయ్యింది. కాబట్టి సాంత్వన కావ్యాలన్నింటిపైన దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటి వరకు తెలుగు సాహిత్య చరిత్రల ఆధారంగా సాంత్వనం పేరుతో వెలసిన కావ్యాలు మూడు కనిపిస్తున్నాయి. అవి: 1) లింగనముఖి కామేశ్వర కవి రాసిన *సత్యభామ సాంత్వనం* 2) సముఖం వేంకట కృష్ణప్ప నాయకుడు రాసిన *రాధికా సాంత్వనం* (ఏకాశ్వాస కావ్యం). 3) ముద్దుపళని రాసిన *రాధికా సాంత్వనం*. దీనికే *ఇళదేవీయం* అని మరో పేరు.

'సాంత్వనం'[1] అనే మాటకు *తెలుగు–తెలుగు నిఘంటువు*లో (మొదటి ముద్రణ 2001, పుట సంఖ్య 1050). ఈ కింది అర్థాలు కన్పిస్తున్నాయి.' ప్రియముచేయుట, దాక్షిణ్యము, ప్రణయము, సమాధాన పరచుట, ఓదార్చుట, ఊరడించుట, ఆదరించుట, బుజ్జగించుట, హృదయంగమం, సల్లాపము'. నాయకుడు– నాయికను ఓదార్చటం, ఊరడించడం, బుజ్జగించడం, ఈ కావ్యంలోని ప్రధాన విషయం.

[1] *తెలుగు–తెలుగు నిఘంటువు*లో (మొదటి ముద్రణ 2001, పుట సంఖ్య 1050)

ప్రబంధాలలో చాలా వరకు సాంత్వన ఘట్టాలు మాత్రమే కనిపిస్తాయి కానీ, వాటి ప్రేరణతో రచించిన మొదటి కావ్యం *సత్యభామ సాంత్వనం.* దీని రచయిత లింగనముఖి కామేశ్వరకవి. తర్వాత *రాధికా సాంత్వనం* పేరు మీద రెండు కావ్యాలు వెలువడ్డాయి. అందులో ఒకటి సముఖం వెంకట కృష్ణప్ప నాయకుడు రచించిన ఏకాశ్వాస గ్రంథం. రెండవది ముద్దుపళని రచించిన *రాధికా సాంత్వనం. దీనికే ఇళాదేవీయం* అని పేరు దీనిలో నాలుగు ఆశ్వాసాలున్నాయి

## 1.2. 1 లింగనఖి కామేశ్వర కవి జీవితం – వంశకాలాదులు

ఇతడు మొదట కాళహస్తిలో నివసించారు. తర్వాత మధురపురంలో రాజ సన్మానాలు పొంది అక్కడే స్థిరపడ్డాడు. ఇతని తల్లిదండ్రులు కామాక్షమ్మ, నాగన్నలు. వీరి వంశంలో లింగన్న అనే వ్యక్తి యజ్ఞం చేసి లింగనముఖి అయ్యాడు. అప్పటి నుండి వీరి ఇంటి పేరు లింగనముఖి అయ్యింది[2]. ఇతడు సంస్కృత ఆంధ్ర భాషలలోనే కాక, సంగీతంలో కూడా ప్రసిద్ధుడు. ఇతనిని లింగనముఖి తిరుకామయ్య, అని లింగనముఖి కామేశ్వరకవి అని పిలిచేవారని సాహిత్య చరిత్రలు చెబుతున్నాయి

## 1.2. 2 కాలం

కామేశ్వర కవి ఎప్పుడు పుట్టాడో చెప్పడానికి సరైన ఆధారాలు లేవు. కాని, కందుకూరి వీరేశలింగం పంతులుగారు తన *ఆంధ్ర కవుల చరిత్ర* ఆధారంగా కవి కాలాన్ని వివరించే ప్రయత్నం చేశారు. "తన అన్నగారైన చొక్కనాథుడు స్త్రీ వ్యామోహంతో రాజ్యభారం మొత్తం తన మీద పెట్టిన సమయంలో ఈ ముద్దళగిరి యువరాజుగా క్రీ.శ 1660 వ సంవత్సరం నుండి క్రీ. శ 1662 వ సంవత్సరం వరకు రాజ్యాన్ని చేశాడు. ముద్దళగిరి తన అన్న ఉండగానే రాజ్యాభారం వహించినట్లు కామేశ్వర కవి రాసిన ఈ పద్యం వలన తెలుస్తుంది.

**ఉ. అన్నయు దమ్ములీకరణి నందఱు నొద్దికయై యశోరమ**

---

[2] *సమగ్రాంధ్ర సాహిత్యం రెండవ సంపుట. 737*

**జెన్ను వహింప రాము కృపచే  నుపచేళిమరాజ్య సంపద**

**భ్యున్నత భోగభాగ్యుడయి యుర్విని సర్వనృపాల కోటిలో**

**నెన్నిక కెక్కె ముద్దళగిరీంద్రుడు దివ్య మహోమహోన్నతి** [3]

ఈ ముద్దళగిరి తిరిగి క్రీ. శ1676వ సంవత్సరంలో తన రాజ్యాన్ని ఆక్రమించి సంవత్సర కాలం పాటు స్వంతంత్రంగా తన పేరు మీదనే పరిపాలన చేశాడు. ఆ తర్వాత చొక్కనాథుడు వచ్చి మళ్ళీ తన రాజ్యాన్ని తాను ఆక్రమించుకున్నాడు. చొక్కనాథుడు, ముద్దళగిరితో పాటు మరో ముగ్గురు, క్రీ.శ 1623వ సంవత్సరం నుండి 1659 వ సంవత్సరం వరకు తంజావూరును పాలించిన తిరుమల నాయకుని కుమారులు". ఇక్కడ తెలుపబడిన వివరాలను బట్టి తిరుకామయ్య ఈ కావ్యాన్ని క్రీ.శ 1677 వ సంవత్సరం కాలంలో రచించినట్లు తెలుస్తుంది [4].

ఆరుద్రగారు కూడా తన *సమగ్రాంధ్ర సాహిత్యం* ఆధారంగా  కామేశ్వర కవి కాలాన్ని వివరించే ప్రయత్నం కొంత చేశారు. *"తిరుమల నాయకుడు క్రీ. శ 1623 నుండి 1659 దాకా మధురను పాలించాడు. బహుశ క్రీ. శ 1650 ప్రాంతాలలోనో, లేక ఇంక ఆలస్యం గానో తిరుకామయ్య మధురకు వచ్చి వుంటాడు. తిరుమల నాయకుని తరువాత అతని కొడుకు ముద్దువీరప్ప ఆర్నెలు రాజ్యం చేశాడు. ఆ పిమ్మట ముద్దువీరప్ప పెద్ద కొడుకు చొక్కనాధుడు రాజ్యానికి వచ్చాడు. ఇతను క్రీ. శ 1659 నుండి1682 వ సంవత్సరం దాక పాలించాడు. ఇతని సవతి తమ్ముడే ముద్దళగిరి. ఈ అన్నదమ్ములు ఇద్దరు తిరుకామయ్యను పోషించారు. మొదట అళగిరి ఆశ్రమాన్నే పొందదనుకోవచ్చు. ఇతనికే రుక్మిని పరిణయం అనే కావ్యాన్ని రాసి అంకితం ఇచ్చాడు. ఆ తరువాత అభంగురమైన శృంగర తరంగాల వచన రచనుబంధంగా ఒక ప్రబంధం రాయాలనుకున్నాడు. అప్పుడు ముద్దళగిరి ఇలా ఆనతి ఇచ్చాడు....*

---

[3] *సత్య భామా సాంత్వనం. 1-101*

[4] *ఆంధ్ర కవుల చరిత్ర. 2015. 704*

*అనువుగా రుక్మిణపరిణయంబునన్ హనణించె యార్యులౌ*

*నన దనియించినావు మము నప్రతిమంబుగ వన్యకావ్య మిం*

*పున రచియించుమీ సొగసుపొడమి మీరగ సత్యభామ సాం*

*త్వన మన గప్పరంపు చలువన్ గెలువ దిరుకామ సత్కవీ* [6]

*కృతిపతి కోరినట్టే తిరుకామయ్య కావ్యాన్ని రాశాడు"* అని ఆరుద్రగారు ఇతని కాలాన్ని వివరించే ప్రయత్నం చేశాడు[7]

ఇదే పద్దతిలో నిడుదవోలు వేంకటరావుగారు కూడ తన *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయంలో* కామేశ్వర కవి కాలాన్ని వివరించే ప్రయత్నం చేశారు." *శ్రీ కామేశ్వరకవి ముద్దళఘిరి తాతయగు తిరుమల నాయకుని కాలమున నున్నవాడగుట చేతని, తిరుమలనాయకుడు క్రీ. శ 1623 మొదలు 1659 వరకును మధురను బరిపాలించినవాడగుట చేతను, క్రీ. శ 1670 ప్రాంతమున ముద్దళగిరి సత్యభామా సాంత్వనము గృతినందుటచే నీతడు క్రీ. శ 1670 ప్రాంతమువరకు జీవించియుండెనని చెప్పవచ్చును."* [8] ఈ ఆధారాలను బట్టి చూసినప్పుడు కామేశ్వర కవి క్రీ. శ 1623 –1670 మధ్య కాలంలో జీవించి ఉండవచ్చు.

## *1.2.* 3 కామేశ్వర కవి రచనలు

కామేశ్వర కవి *సత్యభామా సాంత్వన, రుక్మిణి పరిణయం, ధేనుకా మాహాత్మ్యం*తో పాటు అనేక గేయకృతులను రచించినట్లు **(వర్ణగీతాది గాంధర్వ స్వరగవీన కల్పాన ప్రవీణా)** అతని గద్య రచన వలన తెలుస్తుంది. కాని మనకు ప్రస్తుతం *సత్యభామా సాంత్వనం* మాత్రమే అందుబాటులో ఉంది. *ధేనుకా*

---

[6] *సత్యభామా సాంత్వనం.1–31*

[7] *ఆరుద్ర. 2002. పుట సంఖ్య. 738*

[8] *దక్షిణ దేశీ యాంధ్ర వాఙ్మయం. 822*

*మాహాత్మ్యం* అనే వచన కావ్యాన్ని రచించి, ముద్ధళగిరి సవతి అన్న అయిన చొక్కనాథుడుకి అంకితంగా ఇచ్చినట్లు ఈ కింది పద్యం వలన తెలుస్తుంది.

**శా. శ్రీ రామమణి వింతగానురమునం– జెన్నొంది కోల్చుండ నెం**

**తేరంగంబును కట్టుమట్టున సదా — దీవ్యత్కృపాధార క్షీ**

**రారఢిందగ గామధేనువువలేఽ రక్షించి లోకంబులో**

**శ్రీరంగేశుడు చొక్కనాథ– శౌరి వేడుక భ్రోవుతన్**

ఈ గ్రంథం వచనంలో రచించపబడిందనే విషయం ఈ పద్యం వలన తెలుస్తుంది.

**చ. వివిధకలాకలాపఖని– వెంగనమఖీంద్రునాగ స**

**త్కవి తిరు కామకోవిద శి– ఖామణి ధీరులు పాక వైరిలో**

**కవికచకల్పన స్తబక– గంధధురాధరసూక్తియుక్తినౌనవునని**

**మెచ్చనావుల మ — హాత్మ్యమొనర్చును దేటమాటలన్ .**

అనే పద్యం వలన తెలుస్తుంది. ఇందులోని కథా 'గోమాహత్మ్యం గురించి ధర్మరాజుకు భీష్ముడు వర్ణించి చెప్పడం ప్రధానం'. ఇది అముద్రితం. తంజావూరు సరస్వతి మహల్ గ్రంథలయంలో దీనికి సంబంధించిన రెండు ప్రతులున్నాయి. ఇందులోని గద్యం వలన దీనిని కామేశ్వర కవి రచించినట్లు తెలుస్తుంది.

## *1.3. 4 సత్యభామా సాంత్వనం:* వస్తువు

ఇది నాలుగు ఆశ్వాసాలు కలిగిన కావ్యం. ఇందులో మొత్తం 648 గద్య పద్యాలు. ఈ కావ్యాన్ని ముద్దళగిరికి అంకితంగా ఇచ్చాడు. *సత్యభామ సాంత్వనంలోని* కథా క్రమం ఎలా సాగిందంటే, జనమేయుడు వైశ్యంపాయనుడితో, 'స్వామి శ్రీకృష్ణుడు నరకాసురుడిని జయించి, అతని చెరలో ఉన్న పదహారు వేల మంది స్త్రీలను వివాహం చేసుకున్నాడు కదా! మరి అంత మంది సవతుల పోరును

ఏమాత్రం సహించలేని సత్యభామను, శ్రీకృష్ణుడు ఏ విధంగా అనునయించాడు? తిరిగి ఆమె అనురాగాన్ని ఎలా పొందగలిగాడు' ? ఆ కథను వినాలని ఉందని జనమేయుడు వైశ్యంపాయనుడిని కోరడంతో, వైశ్యంపాయనుడు కథను ఇలా ప్రారంభించాడు.

ద్వారక నగరాన్ని శ్రీకృష్ణుడు పరిపాలిస్తుండేవాడేవాడు. ఇతని పరిపాలనలో ప్రజలంతా సుఖ శాంతులతో జీవనం కొనసాగిస్తుండేవారు. ఒక రోజు ఇంద్రుడు, దేవగణం మొదలైన వారందరు ద్వారకా నగరానికి వచ్చి, నరకాసురుడు చేసే దారుణాలను, నరకాసురుని జన్మ వృత్తాంతాన్ని చెప్పి, అతని నుండి కాపాడమని శ్రీకృష్ణుడిని వేడుకుంటారు. అందుకు శ్రీకృష్ణుడు నరకాసురుడిని సంహరిస్తానని వారికి మాట ఇచ్చి పంపిస్తాడు.

తర్వాత శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి విహార యాత్ర చేసి, నరకాసురునిపైకి యుద్ధానికి బయలుదేరుతుండగా, సత్యభామ, నేనూ మీతో వస్తానని, యుద్ధంలో మీరు రాక్షసులను సంహరిస్తుంటే చూడాలని ఉందని అంటుంది. ఆ మాటకు శ్రీకృష్ణుడు సత్యభామను ఉద్దేశించి, సత్య, అక్కడ వినిపించేవి తుమ్మెదల శబ్ధాలు కావు, మధపుటేనుగుల భీకర శబ్ధాలు. అక్కడ కనిపించేవి తామరవనంలో గాలికి ఎగిరి వచ్చే పరాగరేణువులు కాదు, గుర్రపు గిట్టల వేగానికి పైకి లేచే ధూళి రేణువులు. రాజ హంసలతో నిండిన సరోవరాలు కావు, రాక్షస సైన్యసమూహం. కమలాలు, కలువలు కన్పించవు, అక్కడ కనబడేవి భయంకరమైన శత్రుశులాలు, ఖడ్గల, ఆయుధాలు. ఇటువంటి యుద్ధరంగానికి నీవు రావద్దని సత్యభామకు శ్రీ కష్ణుడు చెప్పి, నరకాసురుని పైకి యుద్ధానికి బయలుదేరుతాడు.

యుద్ధానికి బయదేరిన శ్రీకృష్ణుడు నరకాసుని పట్టణమైన ప్రాగ్జ్యోతిషపురానికి సమీపంలో సైన్యాన్ని నిలువరించి, గుడారంలోకి వెళ్ళి విశ్రాంతి తీసుకుంటూ, సత్యభామతో అతడు జరిపిన శృంగార క్రీడాలను తలుచుకుంటూ, సత్యభామ లేని గుడారు ఉత్తి గుడారే అయ్యిందని విరహ వేదనతో బాధపడుతుంటాడు. మరో వైపు సత్యభామ కూడా శ్రీకృష్ణుని ఎడబాటును తలుచుకుంటూ విరహానికి లోనవుతుంది. ఇంతలో సత్యభామ పెంపుడు చిలుక శ్రీకృష్ణుని దగ్గరకు రాయబారానికి వచ్చి, సత్యభామ విరహ వేదన గురించి అతనికి చెప్తుంది. అంతకంతకు పెరుగుతున్న విరహాన్ని భరించలేని

శ్రీకృష్ణుడు సత్యభామను తీసుకురావడానికి తన కుమారుడైన ప్రద్యుమ్నుని, ద్వారకా నగరానికి పంపిస్తాడు.

ఇదిలా ఉండగా నరకాసురుని గూఢాచారులలో ఒకరు, ఇక్కడి యుద్ధ సన్నాహాలను, వీరి రహస్యాలను తెలుసుకోవడానికి వచ్చి సైనికులకు పట్టుపడ్డతాడు. అతడిని భటులు బంధించి శ్రీ కృష్ణుడి దగ్గరకు తీసుకొస్తారు. ఈ రాక్షసుని పూర్వ జన్మ వృత్తాంతాన్ని గురించి చిలుక ఈ విధంగా శ్రీ కృష్ణుడికి చెప్తుంది. ఇతని పేరు శ్రీ నలుడు. శాపగ్రస్తుడు. పూర్వ జన్మలో ఒక బ్రాహ్మణుడు. చెడు ప్రవర్తన కలిగినవాడు. ఒక ముని పత్నిని మోసగించి, ఆమెతో క్రీడించాడు. విషయం తెలుకున్న ముని తన ఇల్లాలిని చెరిచినందుకు ఇతనిని రాక్షసునిగా జన్మించమని శాపమిచ్చాడు. ఆ శాప ప్రభావం వలన ఇతడు రాక్షుసుడయ్యాడు. ఇతనికి మీ దర్శనంతో శాప విముక్తుడవుతాడని చిలుక చెప్తుంది. ఆ విధంగా శాప విముక్తుడైన ఆ బ్రాహ్మణుడు శ్రీ కృష్ణునికి నమస్కరించి వెళ్ళిపోతాడు.

మరో వైపు ద్వారకా నగరానికి వెళ్ళిన ప్రద్యుమ్నుడు సత్యభామను వెంటబెట్టుకొని యద్ధరంగానికి వస్తాడు. శ్రీకృష్ణసత్యభామలు శృంగార క్రీడలో పాల్గొని ఒకరి విరహం ఒకరు తీర్చుకుంటారు. ఆ తర్వాత నరకాసురునితో యుద్ధం ప్రారంభమవుతుంది. ఈ యుద్ధంలో సత్యభామ తన యుద్ధ కౌశల్యాన్ని, ప్రతిభను ప్రదర్శించి శ్రీకృష్ణుడిని మెప్పిస్తుంది. శ్రీకృష్ణుడు ఈ యుద్ధంలో నరకాసురుడిని సంహరిస్తాడు. నరకాసురుడు దొంగిలించిన అదితి కుండలాలను తిరిగి ఇప్పించి, నరకాసురుని కుమారుడయిన భగవదత్తకు పట్టాభిషేకం చేస్తాడు. అంతే కాకుండ నరకాసురుని చెరలో బందీలుగా ఉన్న పదహారువేల మంది కన్యలను విడిపించి వివాహం చేసుకుంటారు. పదహారు వేల మంది కన్యలను వివాహం చేసుకున్నందుకు ఆగ్రహించిన సత్యభామ శ్రీకృష్ణుని పైన కోపం పెంచుకుంటుంది. ఇంత మంది సవతులు రావడాన్ని చూసి శ్రీకృష్ణుని ఎనిమిది మంది భార్యలు కూడా అలక వహిస్తారు. వారందరిని సత్యభామ ఓదారుస్తూ, తాను బాధ పడుతుంది. హితవు చెప్పడానికి ప్రయత్నించిన చెలికత్తెలను తిట్టిపోస్తుంది.

ఇదిలా ఉండగా శ్రీకృష్ణుడు సత్యభామ ఉన్న కోప గృహానికి చేరుకుంటాడు. సత్యభామ కోపానికి గల కారణం తెలుసుకొని బ్రతిమిలాడతాడు. అయినా మనసు కరుగని సత్యభామ జడతో కొట్టి, కాలుతో శ్రీ కృష్ణుడిని నెట్టుతుంది. నెట్టిన కాలును పట్టుకొని శ్రీ కృష్ణుడు శృంగార చేష్ట

చేయగానే, అప్పటి వరకు కోపంతో ఉన్న సత్యభామ అన్నీ మరిచిపోయి శ్రీకృష్ణుడి కౌగిలిలో కరిగిపోయింది.

దక్షిణాంధ్ర యుగంలో వెలువడిన సాంత్వన కావ్యాలలోనే కాక, తెలుగు సాహిత్యంలో వెలుడిన మొట్టమొదటి సాంత్వన కావ్యం ఈ *సత్యభామా సాంత్వనం.* ఈ కావ్యంలో శృంగార రసం ప్రధానం. దీనితో పాటు వీర రసం, రౌద్ర రసం, హాస్య రసాలు పోషించబడ్డాయి. కవి తన వర్ణనా నైపుణ్యాన్ని ప్రయోగించి, పాత్ర చిత్రణ, అలంకారిక శైలిలతో ఈ కావ్యాన్ని ఉద్దత్తంగా తీర్చిదిద్దాడు. ఈ కావ్యంలో మొదటి ఆశ్వాసం అంత అవతారికనే అని చెప్పవచ్చు. కథా భాగంకు సంబంధించి, కేవలం 20 పద్యాలు మాత్రమే ఉన్నాయి. ఈ కవి శ్రీ కాళహస్తీశ్వరుని భక్తుడు. జ్ఞాన ప్రసునాంబ అనుగ్రహం వలన లబ్ధమైన కవితా వైభవం అని చెప్పుకున్నారు. ఈ విషయం ఆశ్వాసాంత గద్యల వలన తెలుస్తుంది. కాని కృతిపతి విష్ణుభక్తుడవడం వలన సీతారాముల స్తుతితో తన కావ్యాన్ని ఆరంభించడం విశేషం. ఇలాంటి సంప్రదాయాన్ని పాటించిన కవులు దక్షిణాంధ్ర యుగంలో చాలా మంది కన్పిస్తారు. చేమకూర వెంకట కవి కూడా తాను సూర్యనారాయణవర ప్రసాద లబ్ధ కవితా వైభవం అని చెప్పుకున్నప్పటికి రఘునాథునికి ఇష్టదైవమైన శ్రీ రాముని స్తుతిస్తూ కావ్యారంభం చేశారు. **( శ్రీ లెల్లప్పు డొ సంగు** [9]...)

నన్నయ నుండి తెలుగు కవులందరు అనుసరించిన దేవతా వాచకాలను లేదా శుభ ప్రదమైన శబ్ధాలను కావ్యాలలో ప్రయోగించడం వలన కృతిపతికి శుభం కలుగుతుందని ఈ కవి కూడా తన కావ్యాన్ని శ్రీ కారంతో ప్రారంభించారు. సీతారాముల సరస సంభాషణ, మొదటి పద్యంలోని విషయం. ఈ కావ్యం శృంగార రస ప్రధానం కావడం వలన దేవతా స్తూతిని కూడా శృంగార రస ప్రధానంగా వర్ణించడం కన్పిస్తుంది. సీతారాములు, పార్వతీపరమేశ్వరులు, గౌరి, బ్రహ్మ దేవుడు, సరస్వతీ దేవి, వినాయకుడు కృతిపతిని దయతో చూడాలని, ఆయురారోగ్యాలను, సంపదలను, పౌరుషాన్ని కృతిపతికి ఇవ్వవలేనని కవి ఆయా దేవతలను ప్రార్థించారు. వినాయకుడు బ్రహ్మచారి అని లోకంలో ప్రసిద్ధి. కాని ఈ కావ్యంలో సిద్ధి, బుద్ధిలు వినాయకుని భార్యలు చెప్పడం కన్పిస్తుంది. వినాయకుని సంసారిగా చిత్రించి, భార్యలను తొడపై కూర్చోబెట్టుకుని అతని పురుషాయిత క్రియతో

[9] *విజయవిలాసము* అవతారిక పద్యం. 1

సంతృప్తి పరిచినట్లు, వినాయకుని తొండంతో నీటి బిందువుల తుంపురులను చల్లుతూ వారిని ఉత్తేజ పరుస్తున్నట్లు వర్ణించడం విశేషం. కవి, హనుమంతుని ప్రత్యేకంగా ఒక సీస పద్యంలో స్తుతించాడు. వాల్మీకిని, వ్యాసుడిని ఒక పద్యంలో స్తుతించాడు. తరువాత పద్యంలో కవిత్రయం వారిని పొగిడారు.

సాధారణంగా ప్రబంధాలలో సుకవి స్తుతి, కుకవి నింద ఒకటి రెండు పద్యాలలో చేసినట్లు కనిపిస్తుంది. కాని ఈ కవి, కుకవి నిందను నాలుగు పద్యాలలో, సుకవి స్తుతిని నాలుగు పద్యాలలో చెప్పడం విశేషం. కుకవులు, సత్కవీశ్వరులలాగా గౌరవం పొందడానికి అర్హులు కాదని, వారు కేవలం సభలలో సంఖ్యాపూర్తికి మాత్రమే పనికొస్తారని, తెలుగు సంస్కృతం అనే భేదం లేకుండా నీచమైన పదాలతో కుండలు పేర్చినట్లు పేర్చి, తమ కావ్యాలతో అధములైన రాజులను తృప్తి పరచడానికి ప్రయత్నం చేస్తారని పేర్కొన్నారు. కుకవులు, ప్రౌఢ కవులతో పాములాగా పగ పెట్టుకుని, తేళ్ళలాగ కుడతారాని, కాకులాగా కారుకూతలు కూస్తూ, కొంగలాగా దొంగ జపం చేస్తూ, వారిలో వారే తికమక పడుతూ కవిత్వ రచన చేస్తారని పేర్కొన్నారు. పండు వెన్నెలను చూడగానే చకోర పక్షులు వచ్చినట్లు, తన కవిత్వంతో సహృదయులను ఆనందంలో పరవశింపజేసే కవులే సుకవులని, ఆటువంటి కవులు రచించిన కావ్యాలే రాజులకు ఆదరణీయమని, అమృతం కురిస్తే ప్రకృతి ఏ విధంగా పరవసిస్తుందో, అలాగే, ఎలాంటి దోషాలు లేని కావ్యం రచించిన కవినే ఉత్తమ కవులని, సుకవులను కామేశ్వర కవి ప్రశంసించాడు.

అళఘరి చక్రవర్తి తన నిండు సభలో కొలువు తీరిన కామేశ్వర కవిని సత్కరించి, ఇంతకు ముందు *రుక్మిణీ పరిణయం* అనే కావ్యాన్ని రచించి మాకు అంకితంగా ఇచ్చి మామ్మల్ని ఆనందింపచేశావు. ఇప్పుడు నీ కవితా వైభవం అతిశయించేటట్లుగా *సత్యభామా సాంత్వనమనే* కావ్యాన్ని రచించమని కోరెనట. **(అనువుగ రుక్మిణీ [10]పరిణ యంబును** ) దక్షిణ నాయకుడైన ఆ అళఘరి మహారాజు *సత్యభామా సాంత్వనాన్ని* కోరుట, ఆయన దక్షిణ నాయకత్వానికి సముచితంగా ఉందని భావించి, కవి ఈ కావ్యాన్ని రచించాడట. ఈ కావ్యంలో కామేశ్వర కవి కృతిపతి వంశ వర్ణనను చాలా విస్తారంగా వర్ణించాడు. ఆ ముద్దళఘరి చక్రవర్తికి అభ్యుదయ పరంపర కలిగేటట్లు కవి ఈ

[10] *సత్యభామా సాంత్వనము ప్రథమాశ్వాస పద్యం*

కావ్యాన్ని రాసి ఆయనకు అంకితంగా ఇచ్చాడు. హిందూ మాత గ్రంథాలలో కాకుండా, సాహిత్య రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథ నాయకి సత్యభామ. ఈమెను గురించి, ఈమె పాత్రను గురించి కవులు తమ తమ కావ్యాలలో ఒక్కొకరు ఒక్కో విధంగా తీర్చి దిద్దారు. సత్యభామకు సంబంధించిన సమాచారం ఈ కింద ఇవ్వడం జరిగింది

## 1.2. 4.1 సత్యభామ

శ్రీ కృష్ణుడి ఎనిమిది మంది భార్యలలో ఒకరు ఈ సత్యభామ. సత్రాజిత్తు కూతురు కావడం వలన ఈమెకు సత్య, సాత్రాజితి అనే పేర్లు ఉన్నాయి.

**"నగ్న జిన్నామ కౌసల్య ఆసీద్రాజాతి దార్మిక"**

**"తస్య సత్యా భవణ్మన్యా దేవి నాగ్నజతిన్నృప"** [11]

సత్యభామకే నాగ్నజాతి అనే పేర్లున్నట్లు *భారత* శ్లోకాన్ని బట్టి తెలుస్తుంది. సత్యభామ అసలు పేరు సత్య అని, 'భామ' శబ్దం స్త్రీ సామాన్యవాది యని యస్వి జోగారావుగారన్నారు. వాళ్ళ అమ్మ నాన్నలు పెట్టిన పేరు సత్య అయివుండవచ్చు. 'భామ' అనే బిరుదును కష్టపడి సంపాదించుకున్నది[12].

కాని సత్యభామ అనే పేరు నిజమైనది అయి ఉండవచ్చు. సంస్కృత పురాణ, ఇతిహాసలలోను చాలా వాటిలో సత్యభామ అనే పేరుతోనే ఉంది.

**"సత్యభామోత్తమా స్త్రీణాం "** [13]

**"స్వసుతాం సత్యభామ భగవతే భార్యర్ధం దదౌ"** [14]

---

[11] *భాగవతం -10-58-32*

[12] *ఆంధ్ర సాహిత్యంలో సత్యభామ పాత్ర చిత్రణం. పుట సంఖ్య. 06*

[13] *హరివంశం* పద్యం 38-47

[14] *విష్ణు పురాణం 4-13-64*

**“తాం సత్యభామాంభగవనుపయేమే యథావిధి”** [15]

ఇక తెలుగు సాహిత్యంలోను *భారత అరణ్యపర్వంలో* **“దేవకి సుతుండు ప్రియంబున సత్యభామన్వితముగా వచ్చెననుచు”** [16]

వెన్నెలకంటి సూరన *విష్ణుపురాణంలో* **“సత్రాజిత్తు డాత్మియనందున జంద్రాస్యను సత్యభామయను కన్యారత్నమాన్”** [17]

నాచన సోమన *ఉత్తర హరివంశం*లోను **“సత్యభామతో నా విహగేంద్రునెక్కెనని”**[18]

## 1.2. 4. 2 సత్యభామ వంశక్రమం

యదవ కూమరుడైన క్రోష్టునికి 35వ తరానికి చెందిన వాడు సత్వతుడు. ఈయన సంతతివాళ్ళను సత్వతులంటారు.

---

[15] *భాగవతం 10-56-194*

[16] *అరణ్య పర్వం. 4-152*

[17] *విష్ణు పురాణం 6-274*

[18] *ఉ.హ -1-138*


సత్యతుడు
అంధకుడు
భోజమానుడు
విధూరదుడు
శూరుడు
శవి
ప్రతిక్షీతుడు
హృదికుడు
కృతవర్మ
శతధన్వుడు
వృష్ణి
యుధాజిత్తు
అనమిత్రుడు
నిఘ్నుడు
సత్రాజి
సత్యభామ

## 1.2. 4. 2 సత్యభామ వంశక్రమం పట్టిక

**సంస్కృత హరివంశం ప్రకారం**

క్రోష్టు
↓
గాంధారి ( భార్య)
↓
అనమిత్రుడు
↓
నిఘ్నుడు
↓
సత్రాజిత్తు
↓
సత్యభామ

**తెలుగు హరివంశం ప్రకారం**

వృష్ణి( మాద్రి భార్య)
↓
యుజిత్తు
↓
అనమిత్రుడు
↓
నిఘ్నుడు
↓
సత్రాజిత్తు
↓
సత్యభామ

## 1.2. 4. 3 సత్యభామ తోబుట్టువులు

సత్రాజిత్తుకు 10 మంది భార్యలు. 100 మంది కుమారులు. వీళ్ళల్లో ప్రసిద్ది చెందిన వాళ్ళు మాత్రం ముగ్గురు. పెద్దవాడు భంగకారుడు. రెండవ వాడు వాతపతి. మూడవ వాడు ఉపస్వావనుడు. వీళ్ళే కాకుండా ముగ్గురు కూతుళ్ళు కూడా ఉన్నారు. వాళ్ళు సత్యభామా, వ్రతిని, ప్రస్వాపిని.

వినుడు సత్రాజిత్తు వనితలు దశ సంఖ్య

నలరి భార్యలయందు నతడు

శాతపుత్రులంగాంచె సర్వ విధంబులు

ఖ్యాతి నొందిరి ముప్పురందు భంగ

కారుడే వారికగ్రజడుయి తనరారె

వాతపతియు దరువతి వాడు

వసుమేధసుడు వెన్క వాడయ్యె నతనికి

తరువాతి వారెల్ల దలపనిట్లు

పేరుకల్గు వారుగారు కుమారికల్

ముప్వురు దిశలందు మ్రోయువునుతి

గల్గు వాలిట్టి కన్యకారణులందు

సత్యభామ యగ్రజ యగుజుండి

దృడవుతయు బ్రస్వాపినెయు నామె ననుజాతలు. [19]

## 1.2. 4. 4 సత్యభామ వివాహం

సూర్యుని ద్వారా వరప్రసాదం, దివ్య మహిమ కల్గిన శమంతకమణిని చూసిన శ్రీకృష్ణుడు, దానిని ఉపసేనుడికి ఇవ్వమని సత్యజిత్తును అడుగుతాడు. కాని సత్యజిత్తు నిరాకరిస్తాడు. ఈ శమంతకమణిని ధరించి సత్యజిత్తు తమ్ముడు వేటకు వెళ్ళి, సింహం దాడిలో చనిపోతాడు. నిజం

---

[19] *తెలుగు బ్రహ్మాండ పురాణ అధ్యాయం 14-854-55*

తెలుసుకోలేని సత్యజిత్తు, శ్రీకృష్ణుడే తన తమ్ముణ్ని చంపి శమంతకమణిని దొంగిలించాడనే నింద వేస్తాడు. తన పై వచ్చిన ఈ నిందలను నిరుపించుకోవడానికి, శ్రీకృష్ణుడు అనేక కష్టాలు పడి మణిని సంపాదించి, సత్యజిత్తుకు అప్పగిస్తాడు. తను వేసిన నిందలకు పశ్చాతప పడిన సత్యజిత్తు తన ముగ్గురు కూతులైన సత్యభామ, ప్రస్వాపిని, వ్రతిలను శ్రీకృష్ణునికి ఇచ్చి వివాహం చేశాడు. కింది శ్లోకాల వలన ఈ విషయం తెలుస్తుంది.

**" ఏవం మిథ్యాభి శపైన కృష్ణేనా మిత్ర ఘాతినా**

**ఆత్మ విశోదితః పాపాత్ వినిర్జిత్య స్సమంతకమ్" 44**

**" కుమార్యశ్చాపి తిస్రొవై దిక్షుఖ్యాతా నరాధిప 46**

**" సత్యభామోత్తమా స్త్రీణాం వ్రతినీచ దృఢవ్రతా**

**తథా ప్రస్వాపినే చైవ భార్యం కృష్ణాయతాం దదౌ"** [20]

**"భార్యాః కృష్ణాయత, దదావితిపాఠే తిస్రోపిదత్తః అన్యథా**

**తామ్ ఉత్తమత్వేన ఖ్యాతం సత్యభామాం ఏవేతి వ్యాఖ్యేయుః"**[21]

తెలుగు కావ్యాలలోను ఇదే విధంగా కన్పిస్తుంది. ఎర్రన తన *హరివంశంలో*

**" లేని ప్రయి వెట్టితిమి హరి**

**పై నక్కడ దినికిది ప్రాయశ్చిత్తం**

**బైనది యని తన నందన**

---

[20]*సంస్కృత హరివంశం– హరి పర్వం అధ్యాయ–38*

[21]*సంస్కృత హరివంశం. భారత భావదీప పురాణం–100*

**నానతుడై సత్యభామను నతినికిచ్చెన్**[22]

**మిథాపవాద కల్పన ల జితుండగ సత్రాజిత్తు 4-301**

**అపరాధక్షమార్పణంబునకై తన కూతు సత్యభామ నచ్యుతున కిచ్చెనని** అని భావనారాయణ తన *విష్ణు పురాణంలో* (4- 363) పేర్కొన్నాడు.

## 1.2. 4. 5 అష్ట మహిషులు

మడికి సింగన్న తన *పద్మ పురాణంలో* **"ఇవ్విధంబున రుక్మిణియాస్తు, సత్యభామయును, కాళిందియు, మిత్రవిందయు, నాగ్నజితియును, జాంబవతియును, సులక్షణయును, సుశీలయునను, నెనమండ్రును, దనకునగ్ర భార్యలుగా నిష్టోప భోగంబులననుభవించుచుండె"** [23] పేర్కొన్నాడు.

*భాగవతానికి* వ్యాఖ్యానం రాసిన శ్రీధరచార్యులు తన *శ్రీధరీయ వ్యాఖ్యలో* **"భీష్మ జాంబవతీ భామా సత్యా భద్రాచ లక్ష్మణా కాళిందీ చేత్యష్టౌ పట్ట మహస్త్రియః"**లో[24] రుక్మిణి, జాంబవతి, కాళింది, మిత్రవిందలను శ్రీ కృష్ణుడి అష్ట మహిషులుగా పేర్కొన్నాడు. కాని *హరివంశం, విష్ణుపురాణాలలో* ఎక్కడ కూడా భద్ర పేరు కన్పించదు.

*సంస్కృత భాగవతంలో* ధర్మరాజు చేస్తున్న రాజాసూయాగనికి వచ్చిన శ్రీ కృష్ణుడు భార్యలకు ద్రౌపది, కుంతిదేవి ఆజ్ఞా ప్రకారం పట్టు వస్త్రాలను, ఆభరాణాలను రుక్మిణి, భద్ర, జాంబవతి, కాళింది, మిత్రవింద, శైబ్య, నగ్నాజితులకు ఇచ్చి సత్కరించినట్లు ఈ క్రింది శ్లోకం వలన తెలుస్తుంది. అంతే కాకుండ శ్రీ కృష్ణుడు తన భార్యలతో కలిసి కురుక్షేత్ర గ్రహణ స్నానానికి వెళ్ళిన సమయంలో పాండవులతో మాట్లాడుతుండగా, ద్రౌపది శ్రీకృష్ణుడి భార్యలను చూసి, వారి వారి వివాహ వృత్తాంతాన్ని వివరించమని అడిగినప్పుడు.

---

[22] *తెలుగు హరివంశం పూర్వ భాగం -3.199*

[23] *పద్మ పురాణం 10-750*

[24] *శ్రీధరీయవ్యాఖ్య పుట సంఖ్య. 434*

**"హే వైదర్భచ్యుతే భద్రే హే జాంబవతి కేశలే**

**హే సత్యభామే కాళింది శైచ్యే రోహిణి లక్ష్మణే"**[25]

ఈ శ్లోకాన్ని బట్టి వైదర్భి (రుక్మిణి), భద్ర, జాంబవతి, కౌసల్య (నాగ్నజాతి), సత్యభామ, కాళింది, శైబ్య, రోహిని, లక్ష్మణలతో కలుపుకుని తొమ్మిది మంది భార్యలున్నట్లు పేర్కొనాడు.

తెలుగు సాహిత్యంలోని *ఆంధ్ర భారతంలో* శ్రీ కృష్ణుడి భార్యలు ఎంత మంది ? అనే విషయాన్ని ఎవరు కూడా స్పష్టంగా వివరించలేదు. కాని ఎర్రన *సంస్కృత భాగవతాన్ని* అనుసరించి తన *ఉత్తర హరివంశంలో* ***"రుక్మిణి వివాహానంతరం గ్రమంబున కృష్ణునకు మిత్ర విందయు, జాంబవతియు, సత్యభామయు, గాళిందియు, నాగ్నజాతియు, లక్షణయు, సుబందయు, నన నేడ్వురు భార్యలైరి"***[26] అని పేర్కొన్నాడు.

*పారిజాతపహరణ ప్రబంధంలో*

**" రుక్మిణి సత్య జాంబవతి మిత్ర**

**వింద భద్ర సుదంత కాళింద లక్ష**

**ణ యనగ మున్న కలరబ్జనాభునకువు**

**మహిషులె నమంద్రు సమతాభి మానవతులు"**[27] ఇతడు తన కావ్యంలో రుక్మిణి, సత్యభామ, జాంబవతి, మిత్రవింద, భద్ర, లక్షణ, సుదంత, కాళిందులను పేర్కొన్నాడు.

దక్షిణాంధ్రయుగంలో ప్రత్యేకించి, తంజావూరు నాయక రాజుల కాలంలో శ్రీ కృష్ణుడు ప్రధాన నాయకుడిగా అనేక రచనలు వెలువడ్డాయి. విజయరాఘవ నాయకుడు *విప్రనారాయణ చరిత్ర,*

---

[25] *సంసృత భాగవతం, అధ్యాయం. 83-6*

[26] *ఉత్తర హరివంశం. 3-176*

[27] *పారిజాతపహారణం. 1-38*

*పుతనాహరణం, కాళియ మర్దనం, కృష్ణ విలాసం* మొదలైన కృష్ణ సంబంధ కథలను రాశాడు. ఇతడు రాసిన *కృష్ణ విలాసం* సత్యభామా రుక్మిణిదేవిల ప్రస్తావనతో కథను ముందుకు నడిపించాడు. మరి ముఖ్యంగా ఇందులో సత్యభామ శ్రీ కృష్ణుడికి జరిగిన ప్రస్తావన వివరంగా తెలియజేశాడు.

### *చెంగాళ్వ కాళకవి రాజ గోపాల విలాసం*

ఇది అయిదు ఆశ్వాసాలు కల్గిన కావ్యం. ఈ కావ్యం ఇతడు అష్టవిధ శృంగార నాయికలను, శ్రీకృష్ణుడి తన ఎనిమిది మంది భార్యల రూపంలో తెలియజేశాడు. ఈ కావ్యంలో రుక్మిణిని స్వీయగా, భద్రను కలహంతరికగా, లక్షణను వాసకసజ్జగా, జాంబవతిని విప్రలబ్ధగా, మిత్రవిందను ఖండితగా, సదంత విరహోత్కంఠితగా, కాళిందిని ప్రోషిత భర్తృకగా సత్యభామను స్వాధినపతికగా పేర్కొన్నాడు.

*సత్యభామా సాంత్వనంలో* కవి శ్రీకృష్ణుడి భార్యలను గురించి పేర్కొంటూ, రుక్మిణి, జాంబవతి, లక్షణ, సుదంత, కాళింది, భద్ర, రాధ, సత్యభామలను పేర్కొన్నాడు.

**సీ. అంగనామణి యైన యల్లరుక్మిణి యుండ– యువతి యైనట్టి జాంబవతి యుండ**

**నసమాన లక్షణ యల్ల లక్షణ యుండ– గాంత యైనట్టిసుదంత యుండ**[28]

*భామ కలాపం* అనే కావ్యంలో (పుట సంఖ్య 159–160) రుక్మిణి, సత్యభామ, జాంబవతి, మిత్రవింద, భద్ర, సుదంత, కాళింది, సులక్షణలే అష్ట మహిషులుగా చెప్పబడ్డారు.

## 1.2. 4. 6 సత్యభామ ఎన్నవ భార్య

ఎర్రన *హరివంశాన్ని* ఆధారంగా చూస్తే, ***రుక్మిణీ వివాహానంతరంబ క్రమంబున గృష్ణునకు మిత్రవిందయు, జాంబవతియు, సత్యభామయు గాళిందియు, నాగ్నజితియు, లక్షణయు, సుదంతయు***

[28] *సత్యభామా సాంత్వనం. 3-63*

***నన నేద్వురు భార్యలెరె***[29]. నాల్గవ భార్యగా, మడికి సింగన్న *పద్మపురాణం* ఆధారంగా చూస్తే ***"ఇద్విధంబున ధరణ్యంశంబున జనియించిన సత్యభామ ద్వితీయ పత్నిగా వరించిన తదనంతరంబు"***[30] రెండవ భార్యగా తెలుస్తుంది.

సంస్కృత *భాగవతాన్ని* అనుసరించి, పోతన తన *భాగవతంలో* అష్ట మహిషుల వివాహ వర్ణనను ఈ విధంగా వర్ణించాడు. రుక్మిణి మొదట భార్య అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక రెండవ భార్యగా జాంబవతిని పేర్కొన్నాడు. కారణం, శ్రీకృష్ణుడు శమంతకామణిని వెతుకుతూ అడవిలోకి వెళ్ళి జాంబవంతుడితో యుద్ధం చేసి, శమంతకమణితో పాటు అతని కూతురైనా జాంబవతిని కూడా వివాహం చేసుకున్నట్లు పేర్కొన్నాడు. ***"జాంబవంతుండు మణియును, దన కూతు జాంబవతియను కన్యకామణియునుం తెచ్చి హరికింగానుకగా నర్పించె"***[31] *ఆ మణిని తీసుకువచ్చి సత్రాజిత్తుని ఇవ్వగా చేసిన తప్పుకు పశ్చాత్తపడి తన కూతురైన సత్యభామను శ్రీకృష్ణుడికి ఇచ్చి వివాహం చేసినట్లు పేర్కొన్నాడు.* ***"హరికి గాంతారత్నమున్, రత్నమునీయగా"***[32], ***"రత్నము వలదని సత్యభామను తామరసాక్షు డచ్యుతుడుదార యశోనిధి పెండ్లి యాడెన్"***[33] ఈ వర్ణ క్రమాన్ని బట్టి చూస్తే సత్యభామ శ్రీకృష్ణుడికి మూడవ భార్యవుతుంది.

కాని ముద్దుపళని రాసిన *రాధికా సాంత్వన* కావ్యం ఆధారంగా చూస్తే, శ్రీకృష్ణుడికి బాల్యంలోనే తన మేనమామ కూతురైన ఇళాదేవితో వివాహం అయినట్లు, శ్రీకృష్ణుడి మొదటి భార్యగా ఇళాదేవిగా ముద్దుపళని తన కావ్యంలో పేర్కొంది.

**సీ. నెరికొప్పు నిడుద పెన్నెరులతో– నునుజూపు లీనెడు కనుల తోడ**

---

[29] *ఉత్తర భాగం. 3–176*

[30] *పద్మ పురాణం 10 –48*

[31] *భాగవతం, ఉత్తర భాగం.10–71*

[32] *భాగవతం, ఉత్తర భాగం. 10–80*

[33] *భాగవతం, ఉత్తర భాగం.10–81*

**గళలుదేరుచు మీఱుచు మీఱు కలికి నెమ్మోముతో– విడికెంపు గనుపింపు పెదవి తోడ**[34]

అంతే కాకుండా రాధాదేవినే స్వయంగా ఇళామాధవుల శోభనం జరుపడానికి కావాల్సిన ఏర్పాట్లన్ని చేసినట్లు ఈ *రాధికా సాంత్వన* కావ్యం వల్ల తెలుస్తుంది.

**తే. రమణికీలించు తారహారము మురారి**

**యురమున వెలింగె నెదలోన మెఱయుచున్న**[35]

## 1.2. 4. 7 సత్యభామ సంతానం

సత్యభామ సంతానంలో భాను, భీమరథ, రోహిత, దీప్తిమాన, తామ్రాజాక్ష, జలాంతక, అని ఆరుగురు కొడుకులు, భాను, భీమలక, తామ్రపర్ణి, జలంధమ అనే నలుగురు కుమార్తెలున్నట్లు ఈ శ్లోకం వలన తెలుస్తుంది.

**"జజ్ఞిరే సత్యభామ యాం భానుర్భీమరథః క్లుపః**

**రోహితో దీప్తిమాం శ్చైవ తామ్రజాక్షోజలాన్తకః**

**భానుర్భీమాలికా చైవ తామ్ర పర్ణీ జలంధమా**

**చతస్రోజజ్ఞిరే తేషాం స్వసారో, గరుడ ధ్వజాత్"**[36]

---

[34] *రాధికా సాంత్వనం. 1–53*

[35] *రాధికా సాంత్వనం. 1–94*

[36] *సంస్కృత హరివంశం, విష్ణుపురాణ పుర్వం–603*

## 3.0 సముఖం వేంకట కృష్ణప్ప నాయకుని జీవితం– వంశకాలాదులు

సముఖం వేంకట కృష్ణప్ప నాయకుడు మధురలో జన్మించాడు. తల్లి అలువేలు మంగమ్మ. తండ్రి మీనాక్షి నాయకుడు. ఈయన శూద్ర కులానికి చెందినవాడు. [37] ఇతడు యుద్ధంలో తన శౌర్యపరాక్రమాలు చూపించి మధుర నాయకుల మెప్పు పొందాడు. వేంకట కృష్ణప్ప నాయకుడు కలాన్ని, ఖడ్గాన్ని సమానంగా ధరించి కీర్తి పొందాడు. ఆ తర్వాత విజయ రంగ చొక్కనాథుని ఆ స్థానంలో కవితా గోష్టులలో కాలం గడిపాడు. ఇతడు విజయరంగ చొక్కనాథుని ముఖ్య అనుచరుడు. ఇక్కడ ఇతని తన వంశ క్రమాన్ని రేఖ చిత్రంగా వివరించే ప్రయత్నం చేస్తాను.

[37] *ఆంధ్ర కవులు చరిత్ర– తృతీయ భాగం– 706*

ఈ పట్టీక *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం* అనే గ్రంథం ఆధారంగా చేస్తున్నాను.[38]

కేశవప్ప నాయకుడు

↓

పెద్ద గురువప్ప నాయకుడు

↓

ఎల్లిసెట్టి నాయకుడు.

↓

వేంకట నాయకుడు. (భార్య వెంకమ్మ)

↓

మీనాక్షి నాయకుడు. (భార్య అలువేలు మంగమ్మ )

↓

వేంకట కృష్ణప్ప నాయకుడు.

---

38 *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం– 333*

## 1.3. 1 కాలం

వేంకట కృష్ణప్ప కవి ఎప్పుడు పుట్టాడో చెప్పడానికి సరైన ఆధారాలు లేవు. కాని ఇతడు తన కావ్యాలలో చేసిన సమకాలీన కవుల ప్రస్తావన వలన, విజయరంగ చొక్కనాథుని పాలన కాలం ఆధారంగా కందుకూరి వీరేశలింగం పంతులుగారు తన *కవుల చరిత్ర* ఆధారంగా ఇతని కాలాన్ని వివరించే ప్రయత్నం చేశారు.

*"ఈ కవి యహల్యాసంక్రందనమను మూడాశ్వాసముల ప్రబంధమును రచించెను. ఇతను శూద్రకులజుడు; సముఖ మీనాక్షీనాయకుని తనుజుడు* ***'శ్రీ మత్పాండ్య మండలాధీశ్వర విజయరంగ చొక్కనాథ మహీనాథ కరుణాకటాక్ష సంపాదితగజతురంగ మాందోళికాఛ్ఛత్రచామర విజదోళకాహఘూరిభేరీ బిరుధ్వజప్రముఖ నిఖిల సంపత్పారంపరీసమేత'*** *అని యాశ్వాసాంత గద్యము నందు జెప్పుకొనుటచేత కవి మధురాధినథుడయిన విజయరంగ చొక్కనాథుని కాలములో నున్నవాడగుట స్పష్టము. ఈ విజయరంగ చొక్కనాథుడు క్రీ. శ ౧౭౦౪ (1704)వ సంవత్సరము మొదలుకొని ౧౭౩౦ (1730) వ సంవత్సరము వరకును పాండ్యమంలాధీశ్వరుడుగా నుండెను. కాబట్టి కవియు ౧౭౩౦(1731) వ సంవత్సర ప్రాంతముల నుండి యున్నవాడే."* [39]

నిడుదవోలు వేంకటరావుగారు కూడా తన *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయంలో*, నాయక రాజుల తర్వాత తంజావూరును పాలించిన మహారాష్ట్ర రాజుల చరిత్రను ఆధారంగా చేసుకొని వేంకట కృష్ణప్ప కాలాన్ని వివరించే ప్రయత్నం చేశారు. ***'వేంకటకృష్ణప్ప నాయకుడు యుద్ధమున శౌర్య సాహసములను జుపి బాల్యమున మధురోర్వినాథుని మెప్పించిన కాలమున, విజయరంగ చొక్కనాథుని బాల్యంనందు సంరక్షరాలుగా నుంచిన రాణి మంగమ్మ రాజ్ఞి పాలన కాలముననని చెప్పవలేను. ఆ కాలమున దంజావూరిని బాలించుచున్న మహరాష్ట్ర రాజగు శహాజీ సేతుపతి సహయమున మధుర నాయకులకు లోబడిన కొన్ని పట్టణములను వశపరుచుకొనెను. యప్పుడు మంగమ్మ యాతనిపై యుద్ధమునకు వెడలి, యతని జయించి తన రాజధానికి మరలెను. యువకుడగు వేంకట కృష్ణప్ప నాయకుడు యుద్ధమున పాల్గొని జయము సమకూర్చి యుండవచ్చును. ఆపైని విజయరంగ చొక్కనాథుని ఆ స్థానమున గవితా***

---

[39] *ఆంధ్ర కవుల చరిత్ర*. 2003. పుట సంఖ్య 700.

*గోష్ఠియందే కాలముగడపెను. ఈతని వెనుక నీవంశమున గవులుద్భవిల్లలేరు. ఈతని వంశమువారిప్పటికి వడగరినాగరై జమిందారులై యున్నారు.'*[40]

వేంకట కృష్ణప్ప నాయకుడు జీవించి ఉన్న కాలాన్ని కొర్లపాటి శ్రీరామమూర్తిగారు కూడా తన *తెలుగు సాహిత్య చరిత్ర* ఆధారంగా వివరించే ప్రయత్నం చేశారు. *'శహాజీ, శరభోజీ, తుళుబాజీ సోదరుల కాలమునందు(1684-1736) మధురనాయక రాజు విజయరంగ చొక్కనాథుడు. విజయరంగ చొక్కనాథుని(1706-32) బాల్యమునందు మతామహి మంగమ్మ-చొక్కనాథుని(1659-82) భార్య, మూడవ ముద్దువీరప్ప నాయకుని తల్లి- మనుమడు. విజయరంగ చొక్కనాథునికి సంరక్షకురాలిగా పరిపాలన చేసినది. (1689-1706) అంతేకాదు కొడుకు పోయినప్పుడు కోడలు సహగమనము చేయదలచినను చేయనీయని సంస్కారిణి. మధుర రాజ్యమును శత్రురాజుల నుండి కాపాడిన మహారాణి'*[41] ఈమె తర్వాత, ఈమె మనుమడు విజయరంగ చొక్క నాథుడు క్రీ. శ1706 వ సంవత్సరం నుండి క్రీ. శ 1736వ సంవత్సరం వరకు రాజ్యపాలన చేశాడు. ఇతని ఆస్థానంలోనే సముఖం వేంకట కృష్ణప్ప నాయకుడు ఉండేవాడు. పై ఆధారాలను బట్టి చూస్తే సముఖం వేంకట కృష్ణప్ప కవి క్రీ. శ 1686 నుండి 1730 వ సంవత్సర మధ్య కాలంలో జీవించి ఉన్నట్లు తెలుస్తుంది.

## 1.3. 2 సముఖం వేంకటకృష్ణప్ప నాయకుని రచనలు

కృష్ణప్ప నాయకుని రచనలు తెలుగు సాహిత్య చరిత్రల ఆధారంగా ప్రస్తుతం నాలుగు రచనలు లభ్యమవుతున్నాయి. అవి: 1). *జైమిని భారతం* 2). *అహల్య సంక్రందనం* 3). *సారంగధర చరిత్ర* 4). *రాధికా సాంత్వనం*. ఇందులో *జైమిని భారతం, సారంగధర చరిత్ర* వచనంలో రచించబడ్డాయి. *అహల్య సంక్రందనం, రాధికా సాంత్వనం* పద్యంలో రచించబడ్డాయి. ఇందులో ఏది ముందో, ఏది తర్వాతనో చెప్పలేం. అయితే నిడుదవోలు వేంకటరావుగారు తన *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయంలో* వాటిలో ఏది ముందు ఏది తర్వాతో వివరించే ప్రయత్నం చేశారు. *"గ్రంథ రచనా*

---

[40] *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం.1978.335*

[41] *తెలుగు సాహిత్య చరిత్ర.* 1996.165

*క్రమము ననుసరించి చూడ గాబైని జెప్పిన రీతినే కవి గ్రంథ రచన చేసెనని తోచుచున్నది. జైమిని భారతము వచనము విజయరంగ చొక్కనాథునికి గృతిగా రచితమైనది. ఇందులో అవతారిక భాగము లేదు. కాని యాశ్వాసాంత గద్య వలన నీ విషయము తెలియుచున్నది. రెండవ యగు నహాల్యా సంక్రందనములో*

**గీ: సముఖ మినాక్షిన్నపగర్భ విమల జలధిచంద్ర! వేంకట కృష్ణేంద్ర !శౌర్యసాంద్ర !**

**మునుపు జైమిని భారత మనగవచన కావ్యమొనరించినట్టి సత్కవివి కావె ..**

*అని యీకృతి పేర్కొనబడినది. మూడవ కృతియగు సారంగధర చరిత్ర వచనములో జైమిని భారతమును గూర్చిన పద్య ముదాహరింపబడుటయే గాక యా వెంటనే,*

***గీ. రంగధరధిపతనేను సారంగధర చరిత్ర వచనము చేసి తత్కృతిని మాకు***

***నరంకితమునేయుము శుభంబులగుననీకు....*** *అని కృతి భర్త పలికినట్లు వ్రాయబడినది. మరియు నిందులోనహల్యా సంక్రందన విలాసవతారికయే యథా మాతృకముగా బొందు పరుపబడియున్నది. ఒక్క వంశ వర్ణన మాత్ర మిందులేదు. ముందు కృతిలోను నుదాహృతమైన కారణమున కవి యిందులో నవతారిక మాత్రమే గ్రహించినాడు. కావున నిది మూడవ కృతి. ఈకృతి వెనుక రచించినది రాధికా సాంత్వనము ఏకాశ్వాసా పద్య కావ్యము. ఇందులో కృత్యాది లేదు. రసికావత రసాయనముగ రంగపతి యాజ్ఞచే గవి దీనిని రచించియున్నాడు.* [42]

[42] *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం.1978.335*

*రాధికా సాంత్వనం* అనే ఏకాశ్వాస కావ్యాన్ని సముఖం వేంకట కృష్ణప్ప రాసిన *అహల్య సంక్రందనం* అనుబంధంగా1938సం. లో ఈ ఏకాశ్వాసాన్ని అచ్చు వేశారు. ఆ తర్వాత యస్వీ జోగారావుగారి పరిష్కరణతో ఆంధ్ర సాహిత్య పరిషత్ వారు 1953లో ప్రచురించారు. [43]

## 1.3. 3 *రాధికా సాంత్వనం*– వస్తువు

### – సముఖం వేంకట కృష్ణప్ప నాయకుడు

ఈ కావ్యాన్ని గోపాల దేవునికి అంకితం ఇచ్చాడు. ఇందులో ఆశ్వాసారంభంలో మూడు పద్యాలు, ఆశ్వాసాంతంలో మూడు పద్యాలు పోను, మొత్తం 120 గద్యపద్యాలు. ఇది ఏకాశ్వాస కావ్యం.

శ్రీకృష్ణుడు ద్వారకా నగరాన్ని పరిపాలిస్తూ, రాధికా, సత్యభామల సహచర్యంలో ప్రేమానురాగాలు పొందుతూ ఉండేవారు. ఇదిలా ఉండగా ఒక రోజు సత్యభామ తల్లిదండ్రులు శ్రీకృష్ణసత్యభామలను తమ ఇంటికి ఆహ్వానిస్తారు. శ్రీకృష్ణుడు సత్యతో కలిసి అక్కడకి వెళ్తాడు. విషయం తెలుసుకున్న రాధ తన పెంపుడు చిలుకను పంపించి అక్కడ జరిగే విషయాలన్నింటిని తెలుసుకొని రామ్మని పంపిస్తుంది. చిలుక వెళ్ళిన తర్వాత, ఆమె శ్రీకృష్ణుడితో జరిపిన శృంగారాన్ని తలుచుకొని తనలో తాను విరహ వేదన పడుతుంది. తాను పంపిన కీలుక ఎంతకీ రాకపోవడంతో పరిపరివిధాలుగా ఆలోచించసాగింది. చిలుక అసలు వెళ్లిందో లేదో? ఏ దారిలో ఉందో? ఒక వేళ వెళ్ళిన అక్కడ శ్రీకృష్ణుడిని చూసిందో లేదో? చూస్తే అక్కడ శ్రీకృష్ణుడు పెట్టే చక్కెర పొంగలి తిని అక్కడే ఉండిపోయిందేమో? అనుకుంటూ తనలో తానే అనేక రకాలుగా ఆలోచించసాగింది.

ఇంతలో వెళ్ళిన చిలుక రానే వచ్చి, రాధ ముంజేతిపై వాలింది. అలా వాలిన చిలుకను దువ్వుతూ, నా చిన్ని కృష్ణుడు నన్నే తలుచుకుంటున్నాడా? నా ఆలోచనలలోనే ఉన్నాడా? నా

---

[43] *సమగ్రాంధ్ర సాహిత్యం– రెండవ సంపుట –928*

ఎడబాటు తనంతో క్రుంగిపోతున్నాడా? అంటూ ఎంతో ఉత్సాహంతో చిలుకను అడిగింది. కానీ చిలుక మౌనంగా ఉండిపోయింది. రాధ మాటలకు చిలుక ఎంతకు సమాధానం చెప్పని చిలుక వైపు చూస్తూ, కాలం ఎలా ఉన్న గడిచిపోయింది. జరగాల్సింది ఎలా ఉన్న, జరుగక మానదు. కాబట్టి ఏం జరిగిందో చెప్పమని చిలుకను అడిగింది.

ఆ మాటలకు చిలుక ఈ విధంగా చెప్పడం ప్రారంభించింది. అమ్మ ఏమని చెప్పాలి! సత్యభామతో హరి పన్నీటి జల్లులతో, పూల పాన్పు మీద కిల కిల నవ్వులతో, ఒకరికి ఒకరు గిలిగింతలు పెట్టుకుంటూ, దొంతర ముద్దులతో ఒకరి కౌగిలిలో ఒకరు సేద తీరుతున్నారని చెప్పింది. చిలుక చెప్పిన మాటలకు ఖంగుతిన్న రాధ పురుషులనెప్పుడు నమ్మరాదని, చిలుకతో ఈ విధంగా పలికింది. శౌరికి నేను చూపించిన ప్రేమ, నాతో క్రీడించిన సుఖం సరిపోలేదేమో? నా దగ్గర నేర్చుకున్న కామ శాస్త్రాలన్నింటిని విడిచిపెట్టినాడేమో ? ఎంత అనురాగం చూపిన, సత్యభామ చూపిన మాయ ప్రేమకే పొంగిపోయినట్లున్నాడు. మంచి పామును పాలు పోసి పెంచినట్లయింది. అని చెప్తూనే, చిలుకా, నీవు చెప్పిన మాటలను చెవిన పెట్టకుండా, దానిని (సత్యను) చేరదీసినందుకు నన్నే మించిపోయింది. నన్నే మర్చిపోమన్ని శౌరికి చెప్పిన సత్యభామ గర్వం అణచి, దాని ముక్కును నేలపై రాయకుంటే నా పేరు రాధానే కాదు అంటూ శపతం చేసింది.

ఎదిగి ఒదిగి ఉన్న దీని గుణం మొదట్లో తెలియలేదు. ఇది ఇంత నంగనాచి అని తెలియదు. (నంగానాచి= దిట్టతనం కలిగియు బయటకు ఏమి తెలియని దానివలే నుండునది. సీతారామాచార్యులు, బహుజనపల్లి. 1912) అత్తవారింటికి హరిని పంపించడానికి నాకు ఏ మాత్రం ఇష్టం లేదని చెప్తూనే, ఆశుకవిత్వాని అలవోకగా చెప్పినదానిని, గోటితో వీణా వాయించిన దానిని, అభినయ దేశ్యంబులో ఆరితేరిన దానిని నన్ను శౌరి ఎలా విడిచి ఉండగల్గుతాడంటూనే, ఆ వనితలో ఏముంది వట్టి వగలు తప్ప. లేని పోనీ పట్టింపులతో శౌరిని తన చుట్టు తిప్పుకుంది.

అయినా దానిని ఎంత అన్నా ఏం లాభం. కలలోనైనా నిన్ను విడువను అన్న శౌరి నన్ను ఇప్పుడు మర్చిపోయారు. 'మగవారి బుద్ధి చెడ్డది సుమా' అంటూ, కొంటెతనంతో నట్టింట్లో తిరుగుతూ నన్ను బ్రతిమిలాడే శౌరి, నా మీద ప్రేమతో ఒక పని చేయవలసిన హరి మరొక పని చేసేవాడు. నన్ను చూడకుండా నిముషం ఉండనివాడు, సత్యతో చేరి నన్ను మర్చిపోయాడు. 'అందరికీ శకునం చెప్పే

బల్లి తొట్టిలో పడినట్లు' ఒకరినే నమ్మి మోసపోయానని చిలుకతో చెప్పుకుంటూ తనని తాను నిందించుకుంది.

ఇదిలా ఉండగా చిలుక వచ్చి, వెళ్ళిపోయిన విషయం తెలుసుకున్న శౌరి, తన గురించి చిలుక రాధకు ఏం చెప్తుందోనని చింతిస్తూ, అత్తమామల దగ్గర సెలవు తీసుకుని సత్యను తర్వాత పంపమని చెప్పి ద్వారకకు తిరుగుపయనమయ్యాడు. రాధ ఎడబాటును తట్టుకోలేని శ్రీకృష్ణుడు రాధ కోప గృహం వైపు అడుగులు వేశాడు. శౌరి గృహం వైపు వస్తున్న విషయాన్ని చిలుక ద్వారా తెలుసుకున్న రాధా, అతనిని లోపలికి రావద్దని తన చెలికత్తెలతో చెప్పింది.

శ్రీకృష్ణుడు రాధ కోప గృహానికి చేరుకున్నాడు. రాధ చెలికత్తెలు అతనిని లోపలికి వెళ్ళకుండా అడ్డగించారు. శ్రీకృష్ణుడు వారికి చెప్పాల్సిన మాటలన్ని చెప్పి రాధ దగ్గరికి వెళ్ళాడు. లోపల రాధ శయ్యపై సేద తీరుతూ ఉంది. శౌరి అమె పాదాల దగ్గరికి రాగానే ఆమె దిగ్గున లేచి నిలబడింది. నిన్ను ఇక్కడికి ఎవరు పిలిచారు? ఎందుకొచ్చావు? అంటూ కోపంతో గట్టిగా అరిచింది. ఆ మాటలకు శ్రీకృష్ణుడు ఆమె పాదాలపై తన ఘనచింతారత్నమణి కిరీటాన్ని మోపి లేవకుండా కూర్చున్నాడు. అది చూసిన రాధ, స్వామి మీరు నా కాళ్ళపై పడటం ఏమైనా బాగుందా? అని పైకి లేపింది. అలా ఎత్తిన పట్టు విడవకుండా శ్రీకృష్ణుడు రాధను కౌగిలించుకున్నాడు. అతని కౌగిలిలో అమె కోపం మొత్తం మార్చిపోయి ఇద్దరు ఒక్కటై క్రీడించారు.

తెలుగు వాఙ్మయ చరిత్రకారులు ముద్దుపళని రాసిన *రాధికా సాంత్వనం* గురించి తెలుసుకున్నారు కాని, వందేళ్ళకు ముందు రాయబడిన వెంకట కృష్ణప్ప నాయకుని *రాధికా సాంత్వన* గురించి తెలుసుకోలేదు. ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక తెలియజేసేంత వరకు ఈ విషయం పూర్వ పరిశోధకులు గమనించలేకపోయారు. ముద్దుపళని రాసిన *రాధికా సాంత్వనానికి* మూలం వెంకట కృష్ణప్ప నాయకుని రచననే.

ఇది ఏకాశ్వాస కావ్యం. ఈ కావ్యంలో నాయికానాయకులు శ్రీకృష్ణుడు, సత్యభామ, రాధికలు. రాధాదేవిది ప్రధాన పాత్ర. సత్యభామది సవితి పాత్ర. రాయల నాటి ప్రబంధ కాలంలో రాధికా స్వీయ. సత్యభామ ఖండిత. కాని దక్షిణాంధ్ర యుగానికి వచ్చే సరికి వారి పాత్రల స్థానాలు మారిపోయాయి. నాటకాలలో సత్యభామకు, ప్రబంధాలలో రాధికా పాత్రలకు ప్రాధాన్యం పెరిగింది. సత్యభామ ఖండిత

నాయికత్వం రాధిక పాత్రలో ప్రవేశపెట్టారు. కాని ఈ *రాధికా సాంత్వనాని* కృష్ణప్ప నాయకుని కృతి కాదని కొందరి (కొర్లపాటి శ్రీరామమూర్తి) వాదన. [44] కాని *రాధికా సాంత్వనం* సముఖం వారి రచననే అనడానికి కొన్ని ఆధారాలు ఉన్నాయి. అవి:

1. *రాధికా సాంత్వనంలో* సముఖం వారి అన్ని రచనలో ఉన్నట్టుగా ఆశ్వాసాంత గద్య ఉంది.

2. *అహల్యా సంక్రందనంలో*ని మూడు పద్యాలు *రాధికా సాంత్వనంలో* ఉన్నాయి.

3. *జైమిని భారతంలో, అహల్యా సంక్రందనంలో* ఉన్న సంభోగ వర్ణన వచనం ఈ *రాధికా సాంత్వనంలో* ఉంది. కాని ఈ *రాధికా సాంత్వనం* కూట సృష్టి. దీనికి మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండగారంలో ఒక తాళపత్ర గ్రంథం, కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్కార్యాలయంలో మరొక తాళపత్ర గ్రంథాలు ఉన్నాయి. పరిషత్కార్యాలయ ప్రతిలో "కీలకనామసంవత్సరమార్గశీర్షబహుళషష్ఠీశుక్రవారమునాడు బాగూరు రంగశాయి కుమార్తె అమ్మికి తంజావూరుకవి వేంకటస్వామి నాయుడు *రాధికా సాంత్వనము* సర్వము స్వహస్తలిఖితముగానిచ్చినది" అని ఉంది. కీలక నామ సంవత్సరం 1728 లేదా 1788 లో అవుతుంది. ఇందులో సముఖం వేంకట కృష్ణప్ప నాయకుని కాలం 1728 అవుతుంది. లేదా1788 అవుతుంది. కాని సముఖం వారి కాలం 1706నుండి32. అంతేకాదు ముద్దుపళని రాసిన *రాధికా సాంత్వన* కాలం 1793 నుండి62 . పైన ప్రతిలో పేర్కొన్న కీలకనామ సంవత్సర మార్గశీర్షబహుళ షష్ఠీశుక్రవారం 1728లోను లేదు. 1788లోను లేదు. అది బుదవారం, ఇది గురువారం. కాబట్టి ప్రతి లేఖలో పేర్కొన్న కాలం నిజం కాదు. కల్పితం. ప్రతి లేఖకుడైనా వేంకటస్వామి నాయుడు తంజావూరి కవి అవ్వడం విశేషం.

సముఖం వారి *రాధికా సాంత్వనంలో* మొత్తం 114 పద్యాలున్నాయి. అందులో దాదాపు 50 పద్యాలు యథాతథంగా, 14 పద్యాలు కొంత భేదంతో ముద్దుపళని రాసిన *రాధికా సాంత్వనంలో* ఉన్నాయి. కాబట్టి సముఖం వారి *రాధికా సాంత్వనంలో*ని పద్యాలను ముద్దుపళని తన *రాధికా*

---

[44] *తెలుగు సాహిత్య చరిత్ర.* 1996.

*సాంత్వనంలో* చౌర్యం చేసిందని కవుల అభిప్రాయం. ఏకాశ్వాస *రాధికా సాంత్వనం* సముఖం వారిది కాదు. అది కేవలం కూట సృష్టే.

ముద్దుపళని *రాధికా సాంత్వనంలో* ఇళాకృష్ణుల కారణంగా రాధ విరహం, శ్రీకృష్ణుడు సాంత్వన పరచడం ఇతివృత్తం. ఏకాశ్వాస *రాధికా సాంత్వనంలో* సత్యభామాశ్రీకృష్ణుల కారణం వలన రాధ విరహం, శ్రీకృష్ణుడు సాంత్వనం చేయడం ఇందులోని ఇతివృత్తం. ముద్దు*పళని రాధికా సాంత్వనానికి* సత్యభామకు ప్రమేయం లేదు. ఏకాశ్వాస *రాధికా సాంత్వనంలో* ఇళాదేవి ప్రమేయం లేదు. అయినప్పటికి ఏకాశ్వాస *రాధికా సాంత్వనంలో* ఇళాదేవి ప్రస్తావన మూడు చోట్ల కన్పిస్తుంది.[45]

1. **చూపు లోపల నొక వింత చూపు దళుకు**

   **నడుపు లోపల నొక వింత నడుపు బెళుకు**

   **నుండు ననికిని నొక వింత యుండు కులుకు**

   **వచ్చె గదవమ్మ మన యిళావనిత కిపుదు.**[46]

ఈ పద్యం ముద్దుపళని *రాధికా సాంత్వనంలోని* పద్యం. ఇందులో ఇళాదేవి ప్రసక్తి ఉంది. ఈ పద్యం ముద్దుపళని *రాధికా సాంత్వనంలో* ఆవశ్యకం. ఏకాశ్వాస *రాధికా సాంత్వనంలో* అనావశ్యకం.“ వచ్చె గదవమ్మ మన సత్యభామ కిపుదు” అని ఉండాలి. కాని అలా లేదు. అందువల్ల ముద్దుపళని పద్యాలను యథాతథంగా రాసినట్లుంది.

2. **కరుణ దైవాఱ బిగియార గౌగిలించి**

   **మనినీమణి వేయి జన్మాలకైన**

---

[45] *సమగ్రాంధ్ర సాహిత్యం– రెండవ సంపుటం. 928*

[46] *సముఖం రాధికా సాంత్వనం. పు. సం. 14*

వినుము నీ మేలు మరువలేనని మాట

మఱచెనో శౌరి తగు నిళామాయ మీఱ[47]

ఈ పద్యం ముద్దుపళని *రాధికా సాంత్వనం*లోనిది కాదు. అయిన ఇళాదేవి ప్రత్యేక్షమైంది. 'మరిచెనో శౌరి సత్యభామ మటుమాయ' అంటే సరిపోతుంది. కాని అనలేదు. కారణం ముద్దుపళని *రాధికా సాంత్వన* ప్రభావమే.

***అంతట ననంతశయనుండగు మురాంతకుండు మంతనసేసి సాత్రాజితిని వీడ్కొని ఇళాదేవిం దోడితేరం దగువారల న్నియమించి మంచి లగణంబున రాతోరోహంబు చేసి వెంబడిమచి వచ్చు బంధు జాలంబుల నిలువకారం బయ్య కడలి మనో వేగంబున గోకులయంబున కారుదేంచి రథంబుడి ..*** [48]

ఇది కూడా ముద్దపళని *రాధికా సాంత్వనం*లోని గద్యం కాదు. అయిన ఇళాదేవి ప్రస్తావన వచ్చింది. శ్రీకృష్ణుడు గోకులానికి, రాధా మంధిరానికి పోవడానికి సాత్రాజితికి వీడ్కోలు పలకడం ఆవశ్యకం. ఇళాదేవిని తీసుకెళ్ళడం అనావశ్యకమే కాదు; రాధ మందిరానికి పోవడాని ఆటంకం కూడా. కాబట్టి ఏకాశ్వాస *రాధికా సాంత్వనం* కూట సృష్టే. మరి ఆ కూట సృష్టి ఎవరు?

సముఖం వేంకట కృష్ణప్ప నాయకుడు కాదు, ముద్దుపళని కాదు. కావున తంజావూరు వేంకటస్వామి నాయుడే అయి ఉంటాడు. ముద్దుపళని తంజావూరు కవయిత్రి. వేంకట స్వామి నాయుడు కూడా తంజావూరులో కవినే. ముద్దుపళని "చోళసింహాసనధ్యక్షప్రతాప సింహ మహారాజబహూకృతానే కచామీకరాంబరాభరణ" (ఆశ్వాసాంత గద్య వలన) తెలుస్తుంది. *రాధికా సాంత్వనం* రసికజనమనోభిరామం. అసమార్థ సమకాలిన కవులకు అసూయజనకం. అసూయ కళంకాపాదకం. కాబట్టి ఏకాశ్వాస *రాధికా సాంత్వన* తాళపత్ర గ్రంథాలను స్వహస్తలిఖితం చేసిన తంజావూరు కవి వేంకట స్వామి నాయుడే కూట సృష్టి చేసి ఉండవచ్చు.

---

[47] *సముఖం రాధికా సాంత్వనం. పు. సం. 18*

[48] *సముఖం రాధికా సాంత్వనం. పు. సం. 28*

అతడు స్వహస్తలిఖితం చేసిన కీలక నామ సంవత్సర మార్గశీర్షబహుళ షష్ఠీ శుక్రవారం కూడా కూట సృష్టినే. సముఖం వేంకట కృష్ణప్ప నాయకుడు మధుర కవి అవ్వడం వలన ఇతని పేరు మీదనే చేయడానికి ఇదొక కారణం. కూట సృష్టి కాలం కూడా 1769 ప్రాంతం కావచ్చును. కాబట్టి ఏకాశ్వాస *రాధికా సాంత్వనం* సముఖం వేంకట కృష్ణప్ప నాయకుని రచన కాదని కొర్లపాటి శ్రీరామమూర్తిగారు తన *తెలుగు సాహిత్య చరిత్రలో* పేర్కొన్నారు.

కాని ఏకాశ్వాసా *రాధికా సాంత్వనంలో* ఉన్న ఈ క్రింది ఆధారాల వలన ఈ కావ్యం సముఖం వేంకట కృష్ణప్ప నాయకుని రచననే అని తెలుస్తుంది. అవి:

1. *రాధికా సాంత్వనంలో* సముఖం వారి అన్ని రచనలో ఉన్నట్టుగా ఆశ్వాసాంత గద్య ఉంది.

2. *అహల్యా సంక్రందనంలోని* మూడు పద్యాలు *రాధికా సాంత్వనంలో* ఉన్నాయి.

3. *జైమిని భారతంలో, అహల్యా సంక్రందనంలో* ఉన్న సంభోగ వర్ణన వచనం ఈ *రాధికా సాంత్వనంలో* ఉంది.

ఇవి కాక సముఖం వేంకట కృష్ణప్ప నాయకుని సమకాలీన పేరు తెలియని, ఎవరో కవి రాసిన ఈ పద్యం వలన తెలుస్తుంది.

**వెలయ నభీష్టమిమ్మనుచు వేంకట కృష్ణ నృపాల శేఖరుం**

**డిల రసికావసంతులకు హృద్యముగా మృధుమధురీరసా**

**కలిత చమత్క్రియాకలన కల్పనగా రచియింపనొప్ప ని**

**శ్చలమగు రాధికారమణి సాంత్వనమున్ గృతి సల్పుమం చసెన్**[49]

[49] *సముఖం రాధికా సాంత్వనం. పు. సం. 0 1*

ఏది ఏమైనా ఈ కావ్యాన్ని కూడా పరిశోధించి, పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కావ్యంలో ఉన్న చాలా అంశాలు ముద్దుపళని రాసిన *రాధికా సాంత్వనంలో* ఉండటం వలన ఈ కావ్యానికి మరింత ప్రాధాన్యత చేకురింది.

## 1.4. 0 ముద్దుపళని : వంశకాలాదులు

ముద్దుపళని తంజావూరులో జన్మించింది. తల్లి పోటిబోటి, తండ్రి ముత్యాలు. ఈమె పేరులోని 'ముద్దు' అనేది తల్లిదండ్రులు గారబంగా పిలిచే పేరు. 'పళని' అనగా దక్షిణ దేశంలోని కుమారస్వామి ఆలయానికి గల పేరు. మొత్తం కలిపి ముద్దుపళని అయ్యింది. ఈమె శూద్ర కులానికి చెందినది. ఈమెతో పాటు వేలాయుదుడు, ముద్దు కుమార స్వామి, ముద్దు లక్ష్మి, ముద్దయ, పద్మావతి, రామస్వామి మొదలైన ఆరుగురు తోబుట్టువులు ఉన్నారు. వీరి వంశ క్రమాన్ని గురించి ముద్దుపళని తన *రాధికా సాంత్వన* కావ్య ఆరంభంలో దాదాపు 38 గద్య పద్యలలో వర్ణించింది. ముద్దుపళని వంశ క్రమాన్ని ఈ కింద రేఖా చిత్రం ద్వారా వివరించే ప్రయత్నం చేస్తాను.

ఈ పట్టీక *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం* అనే గ్రంథం ఆధారంగా చేస్తున్నాను[50]




1.4. 0 ముద్దుపళని వంశ క్రమపట్టిక

---

50 *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం.1976. 267*

తంజావురు నాగవసంలో తంజనాయకి అనే వేశ్య ఉండేది. ఈమె నాట్య సంగీతాలలో దిట్టనే కాక సౌందర్యవతి కూడా. ఈమెకు పిల్లలను పెంచుకోవలనే కోరిక కలిగింది. ఆ ఊర్లోనే అయ్యావయ అనే ఒక నిరుపేద ఉండే వాడు. అతనికి ముత్యాలు, తంజనాయకి (అమ్మయి పేరు కూడా తంజనాయికే) అనే ఇద్దరు పిల్లలుండేవాళ్ళు. వాళ్ళను తంజనాయకి పెంచుకుంది.

తంజనాయకి కూతురు, ముద్దు తంజనాయకీ కూడ తల్లిలాగే సౌదర్యవతి. సకల విద్యలు నేర్చుకుంది. వృత్తి చేసుకుంటూ ఒక కూతురును కన్నది. ఆమె పేరు రమామణి. ఈమె కూడా తన తల్లి, అమ్మమ్మ లాగే తంజావూరిలో ప్రసిద్ది కెక్కింది. ఎన్నో పుణ్యకార్యాలు చేసింది. తన పేరు మీద 'రామాంబపురం' అనే అగ్రహారం దానమిచ్చింది. శివ ప్రతిష్టలు చేయించి, నిత్యాన్నదాన సత్రాలు కట్టించింది. ఈ రమామణికి ఎంత పేరు ప్రతిష్టలు లభించాయో, ఈమె మేనమామ కూతురు, ముద్దుపళనికి కూడా అంతే కీర్తి లభించింది.

## 1.4 .1. కాలం

ముద్దుపళని ఎప్పుడు జన్మించిందో చెప్పడానికి సరైన అధారాలు లేవు కాని, తంజావూరును పాలించిన ప్రతాపసింహుని కాలంలో ఉంది. వీరేశలింగం పంతులుగారు తన *ఆంధ్ర కవుల చరిత్ర* ఆధారంగా ముద్దుపళని కాలాన్ని నిర్ణయించే ప్రయత్నం కొంత చేశారు. *"ఈ రాధికా సాంత్వనమునకే యిళాదేవీయమని నామంతరము గలదు. ప్రతాపసింహుడనెడి ఈ మహారాష్ట్ర ప్రభువు ౧౭౬౫ (1765)వ సంవత్సరం నందు మృతి నొందెను. కాబట్టి ముద్దుపళని ౧౭౬౦ (1760) వ సంవత్సరము ప్రాంతమునందు తంజావూరిలో నుండెను."*[51]

ఎస్వీ రామారావుగారు కూడా తన *తెలుగు సాహిత్య చరిత్ర* ఆధారంగా ముద్దుపళని కాలాన్ని వివరించే ప్రయత్నం చేశారు. "*ముద్దుపళని రాధికా సాంత్వనము శృంగార ప్రబంధముగా ప్రసిద్దం. ఆమె జీవిత ప్రభువు తంజావూరు రాజు ప్రతాపసింహుడు.(1739-62) ఆ మహారాజు కృప చెంది*

[51] *ఆంధ్ర కవుల చరిత్ర . 801*

*అనేక చామీకరాంబరాభరణములు అందుకొన్నది. కావ్య రచనా కాలం 1750 ప్రాంతం కావచ్చు. ముద్దు పళని విద్యాగురువు వీర రాఘవదేశికుడు".* [52]

అలాగే కోర్లపాటి శ్రీ రామమూర్తిగారు కూడా తన *తెలుగు సాహిత్య చరిత్ర* ఆధారంగా ముద్దుపళని కాలాన్ని వివరించే ప్రయత్నం చేశారు. *"ముద్దుపళని విద్యాగురువు వీర రాఘవదేశికుడు. వైష్ణవ గురువు తిరుమల తాతయాచార్యులు. జీవిత ప్రభువు ప్రతాపసింహుడు.(1739-62) ఆ మహరాజు కృప జెందినది. అతడు బహుకరించిన అనేక చామీకరాంబరాభరణములు అందినది. కాబట్టి రాధికా సాంత్వనము రచనా కాలము 1750 ప్రాంతము కావచ్చును".* [53]

నిడుదవోలు వేంకటరావుగారు తన *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయంలో* ముద్దుపళని కాలాన్ని, ప్రతాపసింహుని పరిపాలన కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వివరించే ప్రయత్నం చేశారు. *"ఇళా దేవియమను నామంతరము గల రాధికా సాంత్వనము రచియించిన ముద్దుపళని వేశ్యాంగన తంజావూరి మహారాష్ట్ర రాజగు ప్రతాపసింహేంద్రుని కాలమున వెలసినది."* [54] ఈ ఆధారాలను బట్టి చూసినప్పుడు ముద్దుపళని క్రీ. శ 1742 నుండి 1769 మధ్య కాలంలో జీవించినట్లు తెలుస్తుంది.

## *1.4. 2* రాధికా సాంత్వనం – వస్తువు

**–ముద్దుపళని**

ఈ కావ్యంలోని మొదటి పద్యం శ్రీకృష్ణ పరమాత్మ ప్రార్థనతో ప్రారంభమవుతుంది. ముద్దుపళని ఈ కావ్యం రాయడానికి గల కారణం, శ్రీకృష్ణ పరమాత్మ తనకు కలలో కన్పించి, ఆనాడు రాధ అలక వహించినపుడు నేను, ఆమెను అనునయించాను కదా! ఆ కథను రాసి నాకు అంకితంగా ఇవ్వమని

---

[52] *తెలుగు సాహిత్య చరిత్ర* . 2012. పుట సంఖ్య 254

[53] *తెలుగు సాహిత్య చరిత్ర.1996.210*

[54] *దేశీయాంధ్ర వాఙ్మయం.1976.267*

అడిగాడని, ఈ స్వప్న వృత్తాంతాన్ని తన గురువైన ఉభయ వేదాంత ప్రతిష్టాపనచార్యులైన వీర రాఘువుల వారికి తెలియజేసి, వారి ఆనతితో ఈ కావ్యం రాశానని కావ్య అవతారికలో చెప్పుకుంది. ఈ కావ్యాన్ని శ్రీకృష్ణుడికి అంకితం ఇచ్చింది. ఇది నాలుగు ఆశ్వాసాలు కలిగిన శృంగార ప్రబంధం. దీనికే *ఇళా దేవీయం* అనే మరో పేరు. *రాధికా సాంత్వన* కథాక్రమం ఎలా సాగిందంటే, శుకమహర్షి జనమేయ మహారాజుకు తమ పూర్వ భారత కథను వినిపిస్తుండగా, జనమేయ మహారాజు ఇలా అన్నాడు. "ముని శ్రేష్ఠా ! శ్రీహరి వృత్తాంతం గురించి ఇంతకు ముందు చాలా విన్నాను. కాని నందుని చెల్లెలుగా, శ్రీకృష్ణుడుకి మేనత్తగా రాధాదేవి జన్మించింది. సకల గుణాశీలి అయినా ఇళాదేవిని పెంచి పెద్ద చేసింది కదా ? మరి అలాంటి ఆమె, శ్రీకృష్ణ పరమాత్ముడు తన భార్య అయినా ఇళాదేవిని ఏలుకుంటే, ఆయనపై రాధాదేవి ఎందుకు అలక వహించింది ? దక్షిణ నాయకుడైనా కృష్ణుడు రాధాదేవి కోపాన్ని పోగొట్టి, తిరిగి అమెను ఎలా ఏలుకున్నాడో, ఆ వృత్తాంతాన్ని చెప్పమని కోరగా, శుక మహర్షి ఈ విధంగా చెప్పడం ఆరంభించాడు.

శ్రీకృష్ణుడి తల్లిదండ్రులు యశోదానందులు. నందుడి చెల్లెలు రాధాదేవి. వీళ్ళు కృష్ణుడిని చాలా గారబంగా చూసుకునేవాళ్ళు. కృష్ణుడు చిన్నప్పటి నుండి రాధాదేవి దగ్గరనే పెరిగాడు. ఇతనికి బాల్యంలోనే యశోద సోదరుడి కూతురైన ఇళాదేవితో వివాహమయ్యింది. ఇతనికి యుక్త వయసు వచ్చే నాటికే చంద్రుడి చుట్టూ చుక్కలు చేరినట్టు గోపికలు చేరినా, ఇతడికి మాత్రం రాధాదేవినే ప్రాణప్రధం అయ్యింది. రాధాదేవి శౌరిని శృంగారంలో సామ్రాట్ గా తీర్చి దిద్దింది. ఇళాదేవి కూడా బాల్యం నుండి వ్రేపల్లెలో రాధాదేవి దగ్గరనే పెరిగింది. కొంత కాలానికి ఇళాదేవి పుష్పవతి అయ్యింది. రాధాదేవి సంప్రదాయబద్ధంగా ఇళాదేవికి చేయాల్సిన ఏర్పాట్లన్ని చేసింది. ఈ సమయంలోనే రాధాదేవి ఇళకు దాంపత్య జీవితానికి సంబంధించిన విషయాలు చెప్పి భర్తకు అనుకులంగా నడుకోమని చెప్పింది.

ఇళాదేవి పెద్దమనిషి కావడంతో శ్రీకృష్ణుడికి ఇళాదేవికి శోభనం జరిపించడానికి కావాల్సిన ఏర్పాట్లన్ని చేసి, రతి క్రీడాలకు సంబంధించిన రహస్యాలన్ని చెప్పి శోభనం గదిలోకి పంపించింది. కాని రాధ సంతోషం మాత్రం ఇళామాధవులు గదిలోకి ప్రవేశించినంత వరకు మాత్రమే. ఆ తర్వాత ఈమెలో విరహ వేదన ప్రారంభం అయ్యింది. శ్రీకృష్ణుడితో తాను జరిపిన శృంగార చేష్టలను, ఇళామాధవుల శోభనం గదిలో చేస్తున్న శృంగారాన్ని గుర్తుకు తెచ్చుకుని తనలో తాను విరహానికి గురైంది. తెల్లారిజాము వరకు మెలుకొని, తెల్లవారంగానే వారున్న శోభనం గదిలోకి తలుపులను

తోసుకొని వెళ్ళింది. అంతకుముందే అక్కడికి చేరుకున్న చిలుక, రాధాదేవి రాత్రంత పడిన విరహ వేదనను గురించి తెలియజేసింది. శ్రీకృష్ణుడు రాధాదేవిని దగ్గరికి తీసుకోగానే, ఇళాదేవి సిగ్గుపడుతూ, బయటికి రాగానే, రాధామాధవులు సంభోగించారు. ఆ తర్వాత రాధాదేవి ఇళాదేవిని తీసికుపోయి ఉపచారాలను చేసింది.

ఇదిలా ఉండగా కొంతకాలానికి కుంభకుడు తన కూతుర్ని అల్లుడిని తన మిథిలా రాజ్యానికి తీసుకుపోవడానికి వచ్చాడు. ఇళామధవులతో పాటు రాధను కూడా రమ్మని ఆహ్వానిస్తాడు. ఆ మాటకు సమాధానంగా రాధ, నేనెప్పుడైన సమయం చూసుకొని వస్తాను, ఇప్పుడైతే వీళ్ళను తీసుకెళ్ళమని చెప్పి పంపిస్తుంది. వాళ్ళు సంతోషంగా మిథిలా నగరానికి బయలుదేరుతారు.

కాని రాధ కృష్ణుడి ఎడబాటును తట్టుకోలేక, చిలుకను పిలిచి, శౌరిని తీసుకురమ్మని చెప్పి పంపిస్తుంది. రాయభారం చేయడానికి వెళ్ళిన చిలుక, అక్కడ జరిగిన విషయాలన్నింటిని రాధకు వచ్చి చెప్తూ, ఇళా శౌరితో నిన్ను (రాధను) మర్చిపోమ్మని అడిగిందని, ఆ మాటకు శౌరి కూడా ఒప్పుకున్నాడని చిలుక చెప్తుంది. ఆ మాటలు వినగానే రాధాదేవి భగ్గుమంది. ఇళను తిట్టి పోసింది. శ్రీకృష్ణుడు ఇళ ముఖం చూడకుండా చేస్తానని ప్రతిజ్ఞ చేసింది.

చిలుక రాకపోకలను గమనించిన శ్రీకృష్ణుడు, ఈ చిలుక రాధకు ఏం చెప్తుందోనని విచారిస్తూ, అత్తమామలతో సెలవు తీసుకొని వ్రేపల్లెకు పయనం అయ్యాడు.

శ్రీకృష్ణుడు సరాసరి రాధా మందిరం వైపు పయణం అయ్యాడు. దారిలో గోపికలు అడ్డగించారు. శౌరి వచ్చిన విషయం చిలుక వెళ్ళి రాధకు చెప్తుంది. అతడిని లోపలికి రానివవద్ధని ఆజ్ఞాపించింది. చెలికత్తెలు సాయశక్తుల ప్రయత్నం చేశారు కాని శౌరి తన చిలిపి మాటలతో రాధ గదిలోకి ప్రవేశించాడు.

రాధకు వినబడేలా చిలుకతో రాధకు సందేశం పంపబోయాడు. చివరికి రాధ దగ్గరికి వెళ్ళాడు. ఆమె తిట్టాల్సిన మాటలన్ని తిట్టింది. ఈయన చెప్పాల్సిన సాకులన్ని చెప్పాడు. చివరికి కాళ్ళపై పడ్డాడు. రాధ శ్రీకృష్ణుడిని కాలితో నెట్టి, ఎలుగెత్తి ఏడ్చింది. ఎందుకు ఏడుస్తావు ? అంటూ బలవంతంగా

కౌగిలించుకున్నాడు. శౌరి కౌగిలించుకోగానే రాధ కోపం మొత్తం మార్చిపోయింది. శ్రీ కృష్ణుడి కౌగిలిలో కరిగిపోయింది. ఇద్దరు ఒక్కటై క్రీడించారు.

ఈ కావ్యంలో రాధ శౌరి కంటే పెద్దది. వివాహిత కూడా. అయితే తన భర్త ఎవరో తెలియదు కాని ఉన్నట్లు ఈ కావ్యంలో పేర్కొంది. మరి రాధాకృష్ణుల వ్యవహారం ఆమె భర్తకు తెలియదా అంటే? రాధ మాత్రం తన అత్తింటి వారికి తెలియకుండా ఈ వ్యవహారాన్ని సాగిస్తున్నట్లు చెప్పుకుంది.

ఈ రెండూ *రాధికా సాంత్వన* కావ్యాలను పరిశీలిస్తే, అసలు రాధ ఎవరు? వైష్ణవ సిద్ధాంతాలకు కాని వేదాంతాలకు ఎలాంటి సంబంధం లేని, నందుడికి చెల్లెలిగా, శ్రీకృష్ణుడికి మేనత్తగా, అతడితో ఆమెకు తగువులాట ఉన్నట్లూ, ఆ పాత్రను ఎవరు సృష్టించారో తెలియదు. కాని, జయదేవుడు మాత్రం సంస్కృతంలో రాసిన *గీతా గోవిందం* అనే కావ్యం ద్వారా అందరిని నమ్మించాడు. ఆ తర్వాత కాలంలో భారతీయ సాహిత్యం రాధాకృష్ణులను మించిన శృంగార నాయికా నాయకులు లేరన్నట్లు కవులందరు తమ తమ కావ్యాలలో వర్ణించారు. తెలుగు సాహిత్యంలో రాధామాధవుల ప్రస్తావన చేసిన ఘనత మాత్రం శ్రీనాథుడికే చెందుతుంది. శ్రీనాథుడు తన *భీమఖండం* అవతారికలో ఇష్ట దేవతలను ప్రార్థిస్తూ, మూడో **పద్యంలో "పచ్చకప్పురపు వాసనల తాంబూలపు మోవి రాధ మోవిపయి మోపి"** అని స్తుతించాడు. ఆ తర్వాత ప్రబంధ యుగంలో చింతలపూడి ఎల్లన్న *రాధామాధవీయం* అనే కావ్యంలో రాధామాధవుల శృంగారాన్ని వర్ణించి 'రాధామాధవ కవిగా' పేరు తెచ్చుకున్నాడు. తర్వాత ధరణిదేవుల రామయ్య *దశావతార చరిత్ర*లో రాధ కథ చెప్పాడు. అతని అడుగు జాడలలో వెలిదిండ్ల వెంకటపతి *రాధా మాధవ సంవాదం* అనే కావ్యాన్ని రాశాడు. ఆ తర్వాత చాలా మంది కవులు వారి శృంగారాన్ని వర్ణిస్తూ చాలా కావ్యాలను రచించారు. అయితే రాధాదేవిని గురించి కవులు తమ తమ కావ్యాలలో ఒక్కొక్కరు ఒక్కోలా వర్ణించారు.

## *1.4. 2. 1 రాధదేవినే గంగాదేవి*

నారదుడు ఒక రోజు నారయణ మహర్షిని, మహర్షి! గంగానదికి త్రిపథగ అనే పేరు ఎలా వచ్చింది? అది ఎలా ఏర్పడింది? వంటి విషయాలను తెలుసుకోవాలని ఉంది. చెప్పమని అడుగగా, నారయణ మహర్షి ఈ విధంగా చేప్పడం ఆరంభించాడు.

గో లోకంలో కార్తిక పౌర్ణమి రోజు రాధా మహోత్సవం జరిగింది. రాధాదేవిని శ్రీ కృష్ణుడు మొదలు సకల దేవతలందరు ఆరాధించి కొలువులో కూర్చున్నారు. ఇంతలో సరస్వతి దేవి తన వీణతో సంగీతాన్ని ఆలపించి అందరిని సంతోషింపజేసింది.

బ్రహ్మదేవుడు శివుడిని ప్రేరేపించి, నువ్వు కూడా కృష్ణ సంగీతం పాడమని చెప్పాడు. శివుడు విజృంభించి గానం చేశాడు. దేవతలంతా పరవశించిపోయారు. ఈ పారవశ్యం నుండి నెమ్మదిగా తెరుకుని చూసే సరికి, గోలోకం అంతా జలమయమయ్యింది. రాధాకృష్ణులు ఏమైపోయారో ఎవరికి తెలియడం లేదు. దేవతలు, మునులంతా భయపడ్డారు. ఏం జరిగిందో తెలుసుకుందామని, బ్రహ్మదేవుడు ధ్యానంలో కూర్చొని, తన దివ్య దృష్టి ద్వారా తెలుసుకున్నాడు. శివుని సంగీతానికి రాధాకృష్ణులు కరిగిపోయి ద్రవరూపం చెందారని, ఇలా ద్రవరూపం చెందిన రాధాదేవినే గంగానది. ఈ గంగానదిని శ్రీ కృష్ణుడు లోకానుగ్రహ కాంక్ష కోసం ముల్లోకాలకు ప్రవహింపజేశాడు[55].

రాధాదేవి శ్రీకృష్ణుడికి ప్రాణపదమయినది. ఈయన రాధికాధీనుడు. నిత్యం రాధిక ధ్యాసే. ఆమె లేకుండా అతడు ఉండలేడు. సకల కామాలను రాధిస్తుంది. అందుకే తన పేరు రాధ.

**"శ్వేత చంపకవర్ణాభం శరదిందు సమాననామ్**

**కోటి చంద్ర ప్రతికాశాం శరదంభోజలోచనామ్"**[56]

రాధా గోపి మండాలానికి నాయిక. కృష్ణుడు ప్రాణాల కన్నా ఎక్కువ. వేదాలలో చెప్పిన పరమేశ్వరి దేవినే ఈ రాధికా దేవి

[55] *దేవి భాగవతం, నవమ స్కంధం. పు. సం. 699-700*

[56] *దేవి భాగవతం, నవమ స్కంధం. పు. సం. 824-825*

## 1.4. 2. 2 రాధాదేవి

ఈ రాధామాధవుల ప్రణయం చూసి దేవతలే పరవశించిపోయారు. దీనికి గల ప్రధాన కారణం ఊర్ధ్వ లోకంలో గో లోకం ఒకటి ఉంది. ఇక్కడ కామధేనువుకు జన్మించిన వాళ్ళే నివసించేవారు. ఈ లోకానికి అధిపతి శ్రీ కృష్ణుడు. ఇతని భార్య పేరు రాధాదేవి. ఈమె గోపాకుల క్రీడ నుండి జన్మించిన ప్రకృతి దేవత. ఈమె స్థాన ద్వయం నుండే గోపికలు, గోపాలురు జన్మించారు. శ్రీ దాముడనే ముని శాపం వలన రాధాదేవి భూ లోకంలో జన్మించింది. ఇదే సమయంలో శ్రీ కృష్ణుడు కూడా కొత్త అవతారం ఎత్తే సమయం కూడ అసన్నమైంది. రాధాదేవి ముందుగా వ్రేపల్లెలో నందుని చెల్లెలుగా జన్మించింది. గో లోకంలో ఉన్న దేవతలంతా గోపికలై వ్రేపల్లెలో జన్మించారు.

## *1.4. 2. 3 గీతా గోవిందం*

*గీతా గోవిందంలో* 24 అష్ట పదులు గీతాల రూపంలో నాటకీయంగా తీర్చబడ్డాయి. ఈ విషయం కావ్యంలోని శ్లోకాల వల్ల తెలుస్తుంది. ఇందులో మొత్తం 12 సర్గలు, 10 నాటక సన్నివేశాలను కలిగి ఉంది.

గార్గేయ మహర్షి నందుడికి రాధాకృష్ణుల జన్మవృత్తాంతాన్ని గురించి చెప్తూ, దేవ లోకంలో ఉన్న శ్రీహరి దంపతులే రాధామాధవుల శక్తి స్వరూపాలుగా, వీరి ప్రణయాన్ని మధుర భక్తిగా, శృంగారంలో జీవేశ్వరుల నిత్య శృంగారంగా ఉండటం కోసం భూలోకంలో జన్మించినట్లు, గార్గేయ మహర్షి నందుడికి చెప్పినట్లు జయదేవకవి పేర్కొన్నాడు. ఈ కావ్యంలో రాధాదేవిని జయదేవకవి కలహాంతరికగా చిత్రికరించాడు.

**తా మథ మన్మథఖిన్నాం, రతిరసభిన్నాం విషాద సంపన్నామ్!**

**అను చింతిత హరిచరితాం, కలహాంతరితా మువాచ రహసి సఖీ!!**[57]

---

[57] *గీతాగోవిందం. పింగళి పాండు రంగారావు నవమ సర్గ. 91*

## *1.4. 3. 3 గర్గ భాగవతం*

శ్రీధర్మవరపు సీతారామంజనేయులుగారు రాసిన *గర్గ భాగవతంలో* లక్ష్మీదేవినే భూలోకంలో శ్రీకృష్ణుడికి తోడుగా వృషభానుడు కీర్తి అనే దంపతులకు భాద్రపద శుక్లపంచమీ రోజునా భూలోకంలో రాధాదేవిగా జన్మించిందని పేర్కొన్నాడు. అంతేకాకుండా ఈ కావ్యంలో రాధామాధవులకు వివాహం జరిగినట్లు పేర్కొన్నాడు.

## *1.4 . 3. 4 రాధా మాధవం*

చింతలపూడి ఎల్లనాచార్యుడు కూడా తన *రాధామాధవంలో* శివుని ఆజ్ఞ మేరకు శ్రీమహావిష్ణువు లక్ష్మీదేవి సమేతంగా భూలోకంలో జన్మించారని పేర్కొన్నాడు. విష్ణువు యశోదానందులకు ద్వారకలో జన్మించగా, లక్ష్మీదేవి సహస్రగోపుని ఇంట్లో రాధాదేవిగా జన్మించింది.

## *1.4 .3.5 శ్రీ కృష్ణ చరిత్ర*

అజ్జరపు వెంకటరావుగారు రాసిన తన *శ్రీకృష్ణ చరిత్రలో* రాధాదేవిని, రుక్మిణీలు శ్రీకృష్ణుడి భార్యలుగా, మహా యోగినులుగా పేర్కొన్నాడు. అంతే కాకుండా వీళ్ళు కారణజన్ములుగా పేర్కొంటూ, రుక్మిణీ తలుచుకుంటే సూర్య చంద్రుల గతులను ఆపగలదని, రాధాదేవి తలుచుకుంటే శ్రీకృష్ణుడిని వాసుదేవుడిగా, గోపాల బాలుడిగా, కన్నయ్యగానే ఉంచగలదని తెలిపాడు.[58]

## *1.4. 3. 6 సత్యభామా సాంత్వనం*

*సత్యభామా సాంత్వనంలో* శ్రీకృష్ణుడి అష్టమహిషులలో రాధాదేవిని కూడా ఒకరిగా కవి పేర్కొనడం కనిపిస్తుంది.

---

[58] *అజ్జరపు వెంకటరావు. శ్రీ కృష్ణ చరిత్ర, అయిదవ భాగం. 170, 207*

**సీ. ఒకసారి దనుజారి యుదుటుగుబ్బలపై ట– హస్తకస్తూరిక నపనయింప**

**మరియెక్కపరి హరి మాధవుళపుచీర– కుచ్చెలచేతికుంకుమము పూయ**[59]

రాధాదేవి మాధవుల ప్రణయం, రాధాకృష్ణ తత్త్వం గురించి మొదట గౌరంగ ప్రభువు పేర్కొన్నవారు. ఈయన చైతన్యుడి కంటే ముందువాడు. రాధామాధవుల మధ్య ఉన్న అపరిమిత భక్తియే అవిచ్చిన్న సంభోగ శృంగారంగా రూపు దాల్చిందని పేర్కోన్నాడు. రామానుజుడు విశిష్టాద్వైత మత కర్త. ఆయన 'తైల ధారవత్ అవిచ్ఛిన్న స్మృతి సంతాన రూపాభక్తిః' అని శ్రీ భాష్యమానందు నుడివెను. ధారా యను పదము తలక్రిందు చేసిన రాధాయైనది. శంకరాచార్యులు 'వశి' తల క్రింది చేసిన 'శివ' యగునని నుడివెను. తద్వత్ రాధామైనదని వైష్ణవ ప్రతిపాదన. ఇది భాగవతత్త్వం. కావున రాధ యవిచ్ఛిన్న స్మృతి సంతాప రూప భక్తిః అని శిష్టా లక్ష్మికాంత శాస్త్రిగారు తన తంజావూరు తెలుగు కవులలో పేర్కొన్నాడు. [60]

## *1.4 . 3. 7 రాధికా సాంత్వనం*

ఇతర కావ్యాలలో రాధాదేవిని శ్రీకృష్ణుడికి భార్యగా, ప్రియురాలిగా, భక్తురాలుగా పేర్కొంటే, ముద్దుపళని రాసిన తన *రాధికా సాంత్వనంలో* మాత్రం రాధాదేవిని పర పురుషుడికి భార్యగా పేర్కొంది. అంతే కాకుండా తన అత్తమామలను, భర్తను, వదినలను, తోడికోడళ్ళను కాదని శ్రీకృష్ణుడితో రహస్య శారీరక సంబంధం పెట్టుకున్నట్లు కవయిత్రి పేర్కొంది. రాధాదేవికి వేరే పురుషుడితో వివాహం అయినట్లు, అతడు అసమార్థుడు కావడం వల్లనే శౌరితో శారీరక సంబంధం పెట్టుకున్నట్లు ముద్దుపళని పేర్కొంది.

**సీ. గోముఖ వ్యాఘ్రమై గుదికొను మాయత్త– వదినగారికి మారు పలకరాదు**

---

[59] *సత్యభామా సాంత్వనం. 2–77*

[60] *తంజావూరు తెలుగు కవులు.* పుట సంఖ్య 303 లో పేర్కోన్నాడు.

**మగడైతే యేవేళ మందుచునుందును– మామగా రంతకు మంటమారి**[61]

## *1.4. 3.1.1 ఇళాదేవి*

ఇతిహాసలలో, పురాణాలలో లేని కావ్య నాయిక అయినా ఇళాదేవిని తెలుగులో *హరివంశం* పూర్వభాగంలో ఎఱ్రన ప్రవేశపెట్టాడు.

తెలుగులో *హరివంశం* పూర్వభాగంలో అనే కావ్యంలో ఎఱ్రన శ్రీమహావిష్ణువుకు భూదేవతనే కాకుండా, ఇళాదేవి అనే మరొక భార్య ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఇళాదేవికి సంబంధించిన సూక్తాలు వైష్ణవ సంప్రదాయంలోని తిరుప్పావు సూక్తంలో కనిపిస్తుంది.

**“నీళా తుంగస్తనగిరి తటీ సుప్తముద్బోధ్యకృష్ణమ్**

**………………………………………………………**

**గోదా తస్యై నమ ఇదమిదం భూయ ఏవాస్తు భూయః”** [62] అని అండాళు స్తుతించింది.

## *1.4. 3.1.2 రాధికా సాంత్వనం*

*రాధికా సాంత్వనం* ఆధారంగా చూస్తే శ్రీకృష్ణుడి మొదటి భార్య ఇళాదేవినే. ఈ కావ్యంలో శ్రీకృష్ణుడికి ఇళాదేవికి బాల్యంలోనే వివాహం అయినట్లు కవయిత్రి పేర్కొంది. ఇళాదేవి పుష్పవతి (పెద్దమనిషి) అయిన తర్వాత, శ్రీకృష్ణాఇళాదేవిలకు రాధాదేవినే దగ్గరుండి శోభనం జరిపించినట్లు17వ శతాబ్దానికి చెందిన ముద్దుపళని తన *రాధికా సాంత్వనం* అనే కావ్యంలో పేర్కొంది. ఈ కావ్యం ప్రకారం చూస్తే ఇళాదేవి శ్రీకృష్ణుడి మొదటి భార్య అనే విషయం తెలుస్తుంది. యశోద దేవి తోబుట్టువు అయినా కుంభకుని కూతురే ఈ ఇళాదేవి. ముద్దుపళని ఈ కావ్యంలో రాధాదేవికి వేరే వ్యక్తితో వివాహం అయినట్లు, తన భర్తకు తెలియకుండా, శ్రీకృష్ణుడితో అక్రమ సంబంధం

---

[61] *రాధికా సాంత్వనం. 4–81*

[62] *తెలుగులో హరివంశములు*. డాక్టర్ పి. యశోద రెడ్డి. సు ‘ధర్మ’ పబ్లికేషన్. 204

కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ కావ్యంలో శ్రీకృష్ణుడి ఇతర భార్యలను గురించిన ప్రస్తావన తీసుకురాకపోవడం ఈ కావ్యంలో కనిపించే మరో విశేషం.

## *1.4.3.1.3 దేవి భాగవతం*

బేతావోలు రామబ్రహ్మంగారు తన ***దేవి భాగవతమనే*** కావ్యంలో ఇలా దేవిని గురించి ఈ విధంగా పేర్కొన్నాడు. నైమిషరణ్యంలో సుతమహర్షి శౌకనాది మహామునులకు దేవి భాగవతంలోని ఊర్వశీ పురూరువ వృత్తాంతం గురించి చెప్తూ, సుధాముడనే రాజు తన గుర్రంపై మంది మార్బాలాన్ని వెంట పెట్టుకొని వేటకు వెళ్తాడు. వేటాడి అలసి పోయిన రాజు ఒక ఉద్యావనంలోకి ప్రవేశిస్తాడు. ఆ వనంలోకి వెళ్ళగానే, అతడు, తన గుర్రం, తనతో వచ్చిన వాళ్ళంతా స్త్రీలుగా మారారు. వీళ్ళు స్త్రీలుగా మారడానికి ప్రధాన కారణం ఉంది. ఒక రోజు ఈ వనానికి, శివుడిని దర్శించడానికి సనకానంద మహా మునులు వచ్చారు. ఇదే సమయంలో శివుడు పార్వతిదేవి శరీరాలపై నూలు పోగులు లేకుండా క్రీడిస్తున్నారు. ఆ మునులను చూసిన పార్వతి దేవి భయం, సిగ్గుతో వణికిపోయింది. మునులు చేసిన పొరపాటు వల్ల, ఆ రోజు నుండి ఆ ఉద్యానవనంలోకి ఎవరు వచ్చిన, వాళ్ళు స్త్రీలుగా మారిపోతారు.

స్త్రీగా మారిపోయినందుకు సద్యుమ్నుడు భయం, సిగ్గుతో రాజ్యనికి రాకుండా ఆ వనంలోనే ఉండిపోయాడు.

ఇదిలా ఉండగా ఒక రోజు సోముడి కొడుకైన బుధుడు అడవికి వేటకు వచ్చాడు. స్త్రీగా మారిన ఇళాను చూసి మోహితుడయ్యాడు. ఇళ కూడ పురుషుడిని చూడగానే స్పందించింది. ఇద్దరు గాంధర్వ వివాహం చేసుకున్నారు. వీళ్ళిద్దరికి జన్మించిన వానికి పురూరవసుడని పేరు పెట్టారు.

ఇళా దుఖఃతో బాధపడుతుండగా, ఆ పరమ శివుడు తాను పెట్టిన శాపనికి భంగం కలుగకుండా మద్యేమార్గంగా ఒక నెల స్త్రీగా, మరో నెల పురుషుడిగా ఉంటావని వరం ఇచ్చాడు. ఈ వరానికి సంబరపడ్డ సుద్యుమ్నుడు రాజ్యనికి వెళ్ళి పరిపాలనను సాగిస్తున్నాడు. కాని మళ్ళీ నెల రోజులు వచ్చేసరికి స్త్రీగా మారడం, ఆ నెల రోజులు రాజ మందిరం విడిచి బయటకు రాలేకపోవడం, ఎవర్ని

కలువక పోవడం వంటి అంశాలు ఇతడిని చాలా ఇబ్బంది పెట్టాయి. అప్పటికే యవ్వనుడైన పరూరవుడికి రాజ్య బాధ్యతలు అప్పజెప్పి అడవికి వెళ్ళినట్లు ఉంది[63].

అయితే ముద్దుపళని ఏ ప్రాంతానికి చెందినది అనే చర్చ వచ్చినప్పుడు ఒక్కొక్కరు ఒక్కోలా పేర్కొన్నారు. కాని సి. పి. బ్రౌన్ గారు మాత్రం ముద్దుపళని – అనే పేరు మరాఠీ భాషకు సంబంధించిన పేరుగా భావించి, ముత్యాలు వంశం తెలుగు ప్రాంతానికి సంబంధించినది కాదని అభిప్రాయపడ్డారు. కాని నిజానికి 'ముత్యాలు' వంశం అచ్చ తెలుగు ప్రాంతానికి చెందినది. తెలుగు దేశంలో ఏర్పడిన అలజడుల వలన దక్షిణదేశానికి తరలి పోయి ఉంటారు. అక్కడ వైష్ణవ ఆవేశం వలన ద్రావిడ పేరు పెట్టుకుని ఉండవచ్చు. ముత్యాలు మిగతా ఇద్దరి కూతుళ్ళకు–లక్ష్మి, పద్మావతి పేర్లను సంస్కృతంలోనే పెట్టాడు కదా! కాబట్టి ముత్యాలు తంజావూరులో జీవించినప్పటికి జన్మతః ఆంధ్రుడే.

ముద్దుపళని ఏవరో, తానే చెప్పుకుంది. ఆమె వేశ్యా వాటికకు చెందిన దానిగా చెప్పుకుంది. వేశ్య అంటే నేడున్న సాధారణ అర్థం కాదు. వేశ్యలో పడపువృత్తి, భోగకాంత, లంజరికం, వ్యభిచారమని వేరు వేరు రకాలున్నాయి. కాని నేడు అన్నింటిని ఒకే అర్థంలో సూచిస్తున్నారు. నిజానికి ఇది సరైన పద్దతి కాదు. పడుపు వృత్తి అంటే పడుచుతనాన్ని పణంగా పెట్టడం. మరే జీవనాధారం లేక శరీరాన్ని అమ్ముకోవడం. వ్యభిచారం అంటే– శారీరక కోర్కెలు తీర్చుకోవడం(ఒంటి తీట తీర్చుకోవడం). దీనికి లింగ భేదం లేదు. ఇక భోగకాంత, లంజ(లంజరికం) అంటే– వారు బజారు మనుషులు కాదు. వారు ఎవరి పోషణలో ఉంటారో, వారు పోషిస్తున్నంత కాలం వారినే నమ్ముకుని బ్రతుకుతారు. విశ్వాసమనేది కట్టుకున్న భార్య దగ్గరైనా కరువవుతుందేమో కాని, వీరి దగ్గర మాత్రం చాలా పుష్కలంగా ఉంటుంది. దీని కన్నా గొప్పది భోగపత్ని వ్యవస్థ. రాజరిక వ్యవస్థలో రాజులకు పలువురు భార్యలుండటమే కాక, భోగపత్నులు కూడా ఉండేవారు. రాజు భార్యలకు ఎలాంటి సదుపాయాలు ఉంటాయో, వీరికి కూడా అలాంటి సదుపాయాలే ఉండేవి. వీరికి లేనిదొక్కటే సతి సహగమన అర్హత. ఇక్కడ ముద్దుపళని కూడా ప్రతాపసింహ మహారాజుకు భోగపత్నినే తప్ప, సాధారణ వేశ్య కాదు.

---

[63] *దేవిభాగవతం, ప్రథమ స్కందం 36–37.* తెలుగు సేత ఆచార్య బేతావోలు రామబ్రహ్మం.

ఈ కావ్యంలో రాధాకృష్ణులు నాయికనాయకులు కాగా, ఈ కావ్యానికి నిజమైన మూలం, ప్రతాపసింహుడు ముందుగా ఈ ముద్దుపళని పెంపుడు తల్లి అయిన ముద్దు తంజనాయకిని ఉంచుకున్నాడని, ఆమె పాత్రను రాధగా, ముద్దుపళని పాత్రను ఇళాదేవిగా, ప్రతాపసింహుని పాత్రను శ్రీకృష్ణుడిగా, ఊహించుకుని ఈ కావ్యాన్ని రాసి ఉండవచ్చు. ముద్దుపళని రజస్వల(పెద్దమనిషి) అవ్వగానే, ముద్దుతంజనాయకి అంతఃపురంలో ప్రతాపసింహుని దగ్గర శోభనం జరిపించింది. అంతఃపురం చేరిన ముద్దుపళని తన వలపు, మురిపెంతో ప్రతాపసింహుని తన వశం చేసుకుంది. విషయం తెలుసుకున్న ముద్దుతంజనాయకి అతనిపై అలక వహించడం, ఆ తర్వాత ప్రతాపసింహుడు తంజనాయకిని సాంత్వన పరిచినట్లు తంజావూరులో ఒక జన శ్రుతి ఉంది.[64]

ఇది నందితిమ్మన రాసిన *పారిజాతపహరణ* కావ్యానికి అంతఃపుర రహస్య చారిత్రక నేపథ్యంలాగా, ముద్దు పళని రాసిన *రాధికా సాంత్వనానికి* కూడా చారిత్రక నేపథ్యమే కారణం అయి ఉండవచ్చు. *పారిజాతపహరణ* ప్రభావం, *సత్యభామా సాంత్వనం, రాధికా సాంత్వనాలపై* చాలా స్పష్టంగా కనిపిస్తుంది.

*రాధికా సాంత్వనంలోని* కొన్ని పద్యాలు అసభ్యంగా ఉన్నందువల్ల ఈ కావ్యాన్ని నిషేధించారు. స్వ రాష్ట్రం వచ్చిన తర్వాత టంగుటూరి ప్రకాశం పంతులుగారి ప్రభుత్వం ఈ కావ్యం మీద నిషేదం తొలగించారు.

ముద్దుపళని *రాధికా సాంత్వనం* గురించి రాస్తూ, కందుకూరి వీరేశలింగం పంతులుగారు *"ఈ గ్రంథములోని భాగములు అనేకములు స్త్రీలు వినదగినవియు, స్త్రీ నోటినుండి రాదగినవి కాక దుష్యములై యున్నవి"* [65]అన్నారు. దానికి బెంగుళూరు నాగరత్నమ్మ సమాధానం చెప్పింది." సిగ్గనునది స్త్రీ జనమునకే కాని పురుషులకు మాత్రము స్వాభావికం కాదు కాబోలును. ఇక్కవయిత్రి వేశ్య గనుక సిగ్గు మాని, సంభోగాది వర్ణనములు పచ్చిగా వ్రాసిన వ్రాసి ఉండవచ్చును, కాని శిష్టులనిపించుకున్న పురుషులట్లు వ్రాయకూడదు గదా! శ్రీపంతులువారే, తమ స్వహస్తముతో సరిచూచి

[64] *సమగ్రాంధ్ర సాహిత్యం– రెండవ సంపుటం. 926*

[65] *ఆంధ్ర కవుల చరిత్ర, తృతీయ భాగం.800*

యచ్ఛొత్తింప నిచ్చినవైజయంతీ *విలాసము*లోని పచ్చవిల్తుని పచ్చి కపట్టు కన్నను, వీరే స్వయముగా రచించిన *రసికజన మనోరంజన*ంలోని బూతుల కన్నను నిందు పచ్చి బూతులు కన్పట్టుచున్నవా? అని నిలబెట్టి నాగరత్నంగారు ప్రశ్నించారు.

# అధ్యాయం-2

# సాంత్వన కావ్యాలు: సమకాలీన సమాజం

## 2.0 ఉపోద్ఘాతం

సాహితీసమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణదేవరాయల యుగం, ఆంధ్ర సాహిత్యానికి 'స్వర్ణయుగం'గా ప్రసిద్ధికెక్కింది. శ్రీకృష్ణదేవరాయలు మధురలోను, అచ్యుతదేవరాయలు తంజావూరులోను దక్షిణ దేశ పరిపాలనకు తెలుగు నాయక రాజులను ప్రతినిధులుగా, సామంతులుగా నియమించారు. నాయక రాజులరాజ్య రక్షణ కోసం తెలుగు సైనికులు, వినోదం కోసం కవి పండితులు తెలుగుదేశం నుండి దక్షిణ దేశానికి తరలి వెళ్ళారు. క్రీ.శ.1565లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం మహ్మదీయుల వశమైంది. అందువల్ల తెలుగుదేశంలోని కవులకు, గాయకులకు, శిల్పులకు రాజాదరణ తగ్గిపోయింది. తెలుగుదేశంలోని కవులు, పండితులు, శిల్పులు మొదలైనవారు మధుర, తంజావూరులోని రాజులను ఆశ్రయించారు. సాహిత్యపోషణలో, రాజ నిర్వహణలో నాయకరాజులు విజయనగర రాజులను ఆదర్శంగా తీసుకొని, కవి పండితులను, తెలుగు భాషా సాహిత్యాలను పోషించారు. కాబట్టి, 17, 18 శతాబ్దాలలో తెలుగు సాహిత్యం తెలుగుదేశం సరిహద్దులను దాటి దక్షిణదేశం, ముఖ్యంగా తంజావూరు, మధుర, చెంజి, పుదుక్కోట, మైసూరు మొదలైన కేంద్రాలలో విశిష్టమైన శోభతో విలసిల్లింది. తెలుగు సాహిత్య చరిత్రకారులు ''దక్షిణాంధ్ర యుగం'' అని ప్రత్యేకించి, ఆంధ్ర వాఙ్మయ పరిణామంలో దాని ప్రాధాన్యతను గుర్తించారు

## 2.1 చారిత్రక నేపథ్యం

ప్రాచీన కాలంలో తంజావూరుకు "చోళదేశమని" పేరు. దీనిని చోళులు పరిపాలించారు. ఆ తర్వాత కాలంలో విజయనగర రాజుల ఆధీనంలోకి వెళ్ళింది. క్రీ.శ 1530వ సంవత్సరంలో తంజావూరు ప్రాంతంలో రాజకీయ సంక్షోభం ఏర్పడింది. తంజావూరు విజయనగరానికి దూర

ప్రాంతమవ్వడం వలన అక్కడ ఏర్పడిన రాజకీయ అనిశ్చితిని తొలగించి, శాంతిని నెలకొల్పడానికి సమర్ధుడు, విశ్వాసపాత్రుడైన వ్యక్తి అవసరం అయ్యింది. అచ్యుత రాయలు తన భార్యలలో ఒకరైన తిరుమలాంబ చెల్లెలైన మూర్తెమ్మను చెవ్వప్ప నాయకుడనే సామన్య దండ నాయకుడికిచ్చి వివాహం చేశాడు. తన చెల్లెలి భర్త అయిన చెవ్వప్ప నాయకునికి ఏదైనా గొప్ప పదవి ఇప్పించాలని, భర్త అచ్యుత రాయలకు చెప్పి, చెవ్వప్ప నాయకుడిని (క్రీ.శ 1550-80) తంజావూరు రాజ్యానికి ప్రభువుగా పంపించింది. ఈ సంఘటననే తంజావురు రాజ్య స్థాపనకు కారణమయ్యింది. ఇతని తర్వాత అచ్యుతప్ప నాయకుడు (క్రీ.శ 1580-1600), రఘునాథ నాయకుడు(1600-31), విజయరాఘవుడు (క్రీ.శ1633-73) వరకు పాలించారు. క్రీ. శ 1673వ సంవత్సరంలో మధురను పాలించే చొక్కనాథ నాయకుడు తంజావూరు రాజ్యంపై దండయాత్ర చేసి విజయరాఘవ నాయకుడిని, ఇతని కుమారుడిని సంహరించాడు. క్రీ.శ 1675వ సంవత్సరంలో విజయరాఘవ నాయకుని మనుమడైన చెంగమలదాసు కొంతకాలం రాజుగా అధికారం చేపట్టాడు. కానీ మహారాష్ట్ర ప్రభువైన ఏకోజి ఇతనిపై దాడి చేసి తంజావూరును తన రాజ్యంలో కలుపుకున్నాడు. ఇంతటితో తంజావూరులో నాయక రాజుల పాలన అంతమై, మహారాష్ట్ర రాజులు ఆధీనంలోకి వెళ్ళింది.

శహాజీ (క్రీ. శ 1684-1712), తుక్కోజి (క్రీ.శ1728-1736), రెండవ ఏకోజీ (క్రీ .శ 1736-37), ప్రతాపసింహుడు (క్రీ.శ 1739-63), అమరసింహుడు ( క్రీ. శ1787-98), శివాజీ (క్రీ. శ.1833-55) వరకు పరిపాలించారు. తుక్కోజీ కుమారుడు ప్రతాపసింహుడు. ఇతని ఆస్థానంలోనే ముద్దుపళని అనే కవయిత్రి ఉండేది. ఈమె *రాధిక సాంత్వనమనే* నాలుగు ఆశ్వాసాల శృంగార ప్రబంధాన్ని రాసింది. [66]

ప్రాచీన కాలంలో మధుర రాజ్యానికి 'పాండ్యదేశమని' పేరు. దీనిని పాండ్య రాజులు పరిపాలించారు. ఆ తర్వాత కాలంలో విజయనగర రాజుల ఆధీనంలోకి వచ్చింది. విశ్వనాథ నాయకుని కుమారుడు కృష్ణప్ప నాయకుడు మధుర రాజ్య స్థాపకుడు. మధురని పాలించిన నాయక రాజులందురు తెలుగువారే కావడం విశేషం. వీరిలో తిరుమల నాయకుడు( క్రీ. శ 1623-29),

[66] ఆంధ్రుల చరిత్ర .321

చొక్కనాథుడు (క్రీ. శ 1659–82), ముద్దళగిరి (క్రీ. శ1675–78), విజయరంగ చొక్కనాథుడు (క్రీ.శ 1704–32) వరకు పరిపాలన చేశారు.

చెంజి లేదా జింజి రాజ్యం. దీనికే 'తుండీర మండలం' అని పేరు. దీనిని పాలించినది కూడా తెలుగు నాయక రాజులే. వరదప్ప నాయకుని (క్రీ. శ 1645– 49) కాలంలో తెలుగు సాహిత్య పోషణ జరిగింది.

పుదుక్కోట సంస్థానాధిపతులు కూడా తెలుగు నాయక రాజులే. వారిలో తిరుమల రాయలు, విజయ రఘునాథ తొండమన్ (క్రీ. శ1730–69), రాయరఘునాథ తొండమాన్ (క్రీ.శ 1769–89), ఆరవ రాయరఘునాథ తొండమాన్ (క్రీ.శ 1825–39) వరకు పరిపాలన చేశారు.

## 2.2 దక్షిణాంధ్ర యుగంలోని మతం

మతం అన్ని కాలాల్లో రాజ్యాల మీద, సాంఘిక వ్యవస్థల మీద అత్యంత ప్రభావం చూపించడం చారిత్రక సత్యం. మతం ప్రభువులను ప్రజలకు దగ్గర చేస్తుంది. మత విశ్వాసాలను ఆచరించని, పోషించని రాజ్యాలు కానీ రాజులు కానీ ఉండరు. ఒక రాజ్యాన్ని స్థాపించడంలో గాని, ఒక రాజ్యాన్ని పతనం చేయడంలో గాని మతం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ ప్రభావం దక్షిణాంధ్ర యుగంపై చాలా ఎక్కువగా కనిపిస్తుంది. ఈ యుగంలో వైష్ణవ, శైవ, బౌద్ధ, జైన, ఇస్లాం, క్రైస్తవ మతాలున్నప్పటికీ దక్షిణాంధ్ర యుగంలోని రాజులు చాలా వరకు పరమత సహనం కలిగిన వారే. వీళ్ళు ఎక్కువగా వైష్ణవ మతాన్ని ఆదరించారు. విజయనగర రాజులు మతం విషయంలో చాలా నిష్పక్షపాతంగా వ్యవహరించారు. వీరి కుల దైవం విరుపాక్ష దేవుడు. సంగమ వంశం వారు శైవ మతాన్ని అవలంభించారు. సాళువ, తులువ, అరవీటి వంశం వారు వైష్ణవ మతాన్ని ఆదరించారు. కానీ ఇవి రాజులకు వ్యక్తిగతం. రాజ్య పరిపాలనలో గాని, ప్రజా వ్యవహారాలలో గాని ఒక మతం మీద ప్రత్యేక అభిమానం కానీ, మరొక మతం మీద ద్వేషం ఉన్నట్లు కనిపించదు. వీళ్ళు పాటించిన విధానాలనే వీరి సామంతులైన నాయక రాజులు కూడా పాటించారు. కాని శైవ, వైష్ణవులలో 11, 12 శతాబ్ధాలలో ఉన్న మత సంఘర్షణలు నాయక రాజుల కాలం నాటికి మళ్ళీ ప్రారంభమయ్యాయి.

విజయనగర సామ్రాజ్యం శిథిలమై, నాయక రాజుల పాలన ప్రారంభ కాలం నాటికి సమాజంలో ఉన్నత వర్గాల మధ్య సంఘర్షణలు పెరిగిపోయ్యాయి. ఒకటవ రంగరాయల

కాలంలో హండె నాయకులు(అనంతపురం) శైవమతోన్మాదంతో అహోబిలంలోని వైష్ణవ దేవాలయాన్ని ధ్వంసం చేయడానికి గోలుకొండ నవాబు సహాయం తెచ్చుకున్నారు. శైవ, వైష్ణవ మతాచార్యుల మధ్య వాదనలు శృతి మించి దీక్షితుల వారిని చంపించడానికి తాతాచార్యుల వారు కుట్ర చేశారు.

*వైజయంతీ విలాసం* విప్రనారాయణునిపై దొంగతనం మోపి ధర్మాసన సభలో విచారిస్తున్నప్పుడు **'వైష్ణవులకుం దలవంపులుచేసె'** అని వైష్ణవులు ఈ విధంగా బాధ పడ్డారు.**"మ. అభియాతుల్మోద లీమతంబునాకు మాయావాదులాత్మీయచు"** [67]

ముందే మా మతానికి శత్రువులెక్కువ. వారు తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఇతరుల తప్పులను గోరంత దాని కొండంత చేసి రచ్చకీడుస్తారని కవి పేర్కొన్నాడు. ఈ పద్యంలో పేర్కొన్న శత్రువులు శైవ, అద్వైతులు కావచ్చు.

చెంజి రాజ్యాన్ని క్రీ. శ1620వ ప్రాంతంలో కృష్ణప్ప నాయకుడు పరిపాలించాడు. కృష్ణప్ప నాయకుడు వీర వైష్ణవుడు. ఇక్కడ ఉన్న శైవ క్షేత్రంలో చిదంబర స్వామి కొలువై ఉన్నాడు. దీనిని ఆక్రమించుకోవడానికి వైష్ణవులు మొదటి నుండి దాడులు చేస్తూనే ఉన్నారు. కృష్ణప్ప నాయకుడి పాలన కాలంలో మరీ ఎక్కువైయ్యాయి. ఇతడు శైవ క్షేత్రంలోని విగ్రహాన్ని తీసి, వైష్ణవ విగ్రహాన్ని ప్రతిష్టించాలని ప్రయత్నం చేశాడు. శైవులు దీనిని వ్యతిరేకించారు. కృష్ణప్ప నాయకుడు పట్టించుకోకుండా వైష్ణవ విగ్రహాన్ని ప్రతిష్టించాడు. దీంతో చాలా మంది పేద శైవ భక్తులు దేవాలయ గోపురం మీది నుండి దూకి ప్రాణత్యాగం చేసుకున్నారు. ఇది చూసిన ప్రజలంతా కృష్ణప్ప నాయకుని పై తిరుగుబాటు చేశారు. కాని ఇతనికి ఉన్న అధికారంతో వారిని అణచివేశాడు.

ఇలాంటి సంఘటనలే విజయరాఘవుని కాలంలో కూడా జరిగాయి. ఇతడు వీరవైష్ణవుడు. విజయరాఘవ నాయకుడు ఇతర మతాలకు చెందిన ప్రజలను అనేక హింసలకు గురిచేసేవాడు. ఇతడు చేసిన దుర్మార్గాలను రంగాజమ్మ చాలా గొప్పగా పొగుడుతూ మెచ్చుకుంది.**"పరమతంబుల**[68] **నెల్ల నిరసించి యేయేటి వైష్ణవ మతమ శాశ్వతముజేసె"** ఇతని రాజ్యంలో వైష్ణవులు తప్పు చేస్తే వారి మీద చర్యలు తీసుకోవడానికి అధికారులు భయపడేవాళ్ళు. రఘునాథ నాయకుడు, అచ్యుతప్ప నాయకులు వైష్ణవులైనప్పటికి పరమత సహనం పాటించారు. అద్వైత గురువైనా అప్పయ దీక్షితుల వారిని

[67] *వైజయంతీ విలాసం* పుట సంఖ్య.105

[68] *ఉషాపరిణయం* 1-5

అచ్యుతప్ప నాయకుడు సత్కరించారు. రఘునాథ నాయకుడు సురేంద్ర, సుధీంద్రులనే ఇద్దరు మధ్వ గురువులను గౌరవించి, సుధీంధ్రులకు కనకాభిషేకం చేశారు. గోవింద దీక్షుల వారిని మంత్రిగా పూజించి అర్ధాసనం ఇచ్చాడు. తండ్రి తాతల్లాగా అన్ని మతాలను సమానంగా చూడకపోవడం వలన విజయరాఘవుడు ప్రజల ఆదరభిమానాలకు దూరమయ్యాడు. విజయరాఘవుని కాలంలో మహ్మదీయులు తంజావూరును ఆక్రమించుకుని ప్రజలను పీడించి, చంపి దాడులు చేస్తుంటే, విజయరాఘవుడు మాత్రం మహ్మదీయుల సైన్యంపై జపించిన తులసి తీర్థం చల్లితే వారు భస్మం అవుతారని దానిని పంపించాడు.

క్రీ. శ1650 ప్రాంతంలో జీవించిన వెంకటాధ్వరి కంచి నగరానికి చెందిన వారు. ఇతడు రాసిన *విశ్వగుణ దర్శనం* అనే సంస్కృత కావ్యంలో మహ్మదీయులు చేసిన ఘోరాలను వర్ణించాడు.

**"యవనులిందమంద జవనోశ్యముల నెక్కి దేవతాల మాల దీరగూల్చి**
**సవనధర్మ సమితి సమసిపోవగా జేసి భువనభీకరులుగా భూమిజరింత్రు"**

మధుర నాయకుల కాలంలో శివకేశవులు మధ్య భేదం ఉన్నట్లు కన్పించదు. యుద్ధానికి వెళ్ళడానికి కొన్ని రోజుల ముందు, యుద్ధంలో విజయం సాధించడానికి పరమేశ్వరుని అనుగ్రహం కోసం ఉత్సవాలను నిర్వహించేవాళ్ళు.

**కం. ఈయుత్సవమున నచ్యుత**
**నాయకునకు శైలసుతకు సంతోష మగున్**
**శ్రేయంబు గలుగు మనల క**
**జేయతయుం గలుగు రిపుల జెనకెడివేళ** [69]

క్రీ. శ 16వ శతాబ్దం గోలుకొండను పాలించిన సుల్తానులు 'షియా' మతానికి చెందినవారు. తళ్ళికోట యుద్ధం తర్వాత దక్షిణదేశంలో మహ్మదీయుల విజృంభనలు చాలా ఎక్కువయ్యాయి. ప్రజలను హింసించడం, చంపడం, స్త్రీలను చెరచడం, హిందూ దేవాలయాలను కూలద్రోయడం,

[69] *సత్యభామా సాంత్వనం. 2- 37*

యజ్ఞవాటికల్లో ధూమపానం చేస్తూ, యాగ పాత్రలలో మల మూత్ర విసర్జలు చేయడం వంటి ఎన్నో ఆకృత్యాలను చేశారు. వీళ్ళు చేసిన దౌర్జన్యాలను కవులు తమ తమ కావ్యాలలో, ప్రబంధాల్లో, చాటువులల్లో తెలియజేశారు. విశాఖ పట్టణంలోని పొట్నూరు, భీమసింగి, చోడవరం మొదలైన ప్రాంతాలలోకి మహ్మదీయులు చొరబడి దేవాలయాలను ధ్వంసం చేసి, అక్కడి సంపదను దోచుకున్నారు. ఈ సంఘటనలను చూసిన (క్రీ. శ 1700–1750) గోగులపాటి కూర్మనాథ కవి సింహాద్రి నారసింహస్వామిని నానావిధాలైన మాటలతో దెప్పిపొడుస్తూ*నారసింహ శతకం*లో వారు చేసిన ఆకృత్యాలను కవి వివరించాడు.

**"ఎలిమితో సోమయాజుల పెద్ద**

**గుడిగడీలుగా జేసుకొనెడివారు...."**[70]

మహ్మదీయులు సింహాద్రిపైకి వెళ్ళగా, అక్కడున్న తుమ్మెదల దండు వచ్చి వారిని కరిచి పారిపోయెట్లు చేసిందని, అప్పటి నుండి ఆ ప్రదేశాన్ని 'తుమ్మెదల మెట్ట' అంటున్నారని కవి పేర్కొన్నాడు.

అలాగే క్రీ. శ 1750 ప్రాంతంలో భద్రాచలంలో జీవించిన భల్లా పేరకవి తన *భద్రగిరి శతకంలో* మహ్మదీయులు చేసే హింసలను భరించలేక భద్రాద్రి రాముడిని నిందిస్తూ ఈ విధంగా రాశాడు.

**సీ. "ములలిమానులతోడ ముచ్చటాడగలేక** (పుట సంఖ్య.13)[71]

---

70 *ఆంధ్రుల సాంఘిక చరిత్ర. 274*

71 *భద్రగిరి శతకం.13*

## 2.2. 1 హైందవేతరులు

శాతవాహనుల పతనానంతరం భారతదేశంలో రాజకీయ ఐక్యత లేదు. విశాల భూ భాగనంతటిని ఏకం చేసి పరిపాలించే రాజులు లేకపోవడం, ఎవరికి వారు చిన్న చిన్న రాజ్యాలుగా విడిపోయి, రాజ్యాలకు రాజ్యాలకు మధ్య సహాయ సహకారాలు లేకపోవడం మొదలైన కారణాల వలన విదేశీయులకు భారతీయ భూభాగాలను జయించడం సులభతరమయ్యింది. యుద్ధాల విషయంలో కూడా హైందవేతరులు హిందువుల కంటే నైపుణ్యం కలిగి ఉండటం, సముద్ర ప్రాంతాల నుండి, చలి పర్వతాల నుండి వచ్చిన విదేశీయుల శారీరక శక్తి చాలా దృఢంగా ఉండేది. అంతే కాకుండా వారికి కుల, మత భేదాలుండేవి కాదు. వారు నిరంతరం యుద్ధాలలో మునిగి తేలడం వలన, యుద్ధ విద్యల్లో బాగా ఆరితేరారు. పైగా వాళ్ళు యుద్ధంలో చేసే ఘోర ఆకృత్యాల వలన హైందవ సైనికులు భయభ్రాంతులకు గురి అయ్యేవాళ్ళు. వీళ్ళు యుద్ధంలో ఓడిన రాజ్యంలోని సంపదను దోచుకోవడం, దేవాలయాలను కూల్చడం, స్త్రీలను చెరచడం వంటివి వీరి సాహసానికి ప్రతీకగా భావించేవారు. హిందూవుల యుద్ధతంత్రాలు పురాణ కాలం నాటివి. ప్రాచీన నీతి శాస్త్రాలపైన, ఆయుధాలపై ఆధారపడేవాళ్ళు. కాలానికి అనుగుణంగా తమ యుద్ధ సామాగ్రిని తయారుచేసుకోకపోవడమే కాకుండా, సోమరిపోతులై, స్త్రీలకు బానిసలుగా మారి, శృంగారంలో భోగలాలసులై కళియుగ గోపాలులుగా కీర్తి పొందారు.

అంతే కాకుండా దూర దృష్టితో ఆలోచించేవాళ్ళు కాదు. హైందవ సమాజంలో కులభేదాలుండటం, సైనిక వ్యవస్థలో ఎక్కువ మంది అధికారులుండటం, వారి మధ్య సఖ్యత లేకపోవడం, రాజులు అసమార్థులైన వాళ్ళకు ఉన్నత పదవులనివ్వడం మొదలైనవి. విదేశీ సైనిక వ్యవస్థకు ఒక్కరే నాయకులుగా వ్యవహరించేవారు. వారికి ఉన్న అశ్వదళంతో యుద్ధంలో హిందువుల సైన్యం పడి సైనికులను చెల్లాచెదురు చేసేవారు. హైందవ సైన్యం ప్రాచీన యుద్ధతాంత్రాలపై ఆధారపడి ఏనుగులతో యుద్ధభూమిలోకి వచ్చేవారు. ఆ తర్వాత కాలంలో హైందవరాజులు కొందరు యుద్ధతంత్రాలను ఆధునిక కాలానికి అనుగుణంగా మార్చే ప్రయత్నం చేశారు. అందుకోసం మేలు రకమైన గుర్రాలను విదేశాల నుండి కొనుగోలు చేసేవారు. కాని వాటికి బాగా డిమాండ్ ఉండేది. సైనికులకు శిక్షణ ఇవ్వడానికి విదేశీయులకు ఉన్నత పదవులు, భూభాగాలను ఇచ్చి సైన్యంలో

చేర్చుకునేవాళ్ళు. వీటి ఖర్చుల కోసం కావల్సిన డబ్బు కోసం ప్రజలపై అధిక పన్నుల భారం వేసి వాళ్ళను అనేక హింసలకు గురిచేసేవారు. [72]

10, 13 శతాబ్ధాల మధ్య కాలంలో దక్షిణ భారత దేశంలోని తెలుగు ప్రాంతాలను కాకతీయులు, కన్నడ ప్రాంతాలను హోయసాలలు, మరాఠీ ప్రాంతాలను యాదవులు, తమిళ ప్రాంతాన్ని పాండ్యులు పరిపాలించారు. వీళ్ళంత హిందూ సంస్కృతికి, స్థానిక ప్రజానీకానికి విశేషమైన సేవలందించి కీర్తి పొందారు. వీళ్ళలో ప్రజా సేవ తత్పరత, పరమత సహనం, వీరోచిత పోరాట పటిమ, మాతృభూమి పట్ల ప్రేమ ఉన్నప్పటికీ వారిలో ఏర్పడిన అనైక్యత వల్ల ఈ రాజవంశాలు పతనమయ్యాయి.[73]

మహ్మదీయుల కాలంలో అధికార దాహం, మత ప్రాబల్యాన్ని పెంచుకోవడం కోసం అనేక రకాలైన దాడులు చేశారు. విజయనగర సామ్రాజ్యం, బహుమని సామ్రాజ్యాలు దాదాపు ఒకే కాలంలో వెలిశాయి. ఈ రాజ్యాల మధ్య నిరంతరం యుద్ధాలు జరుగుతుండేవి. వీళ్ళ రాజ్యాలలో అధిక సంఖ్యలో హిందువులు నివసించేవారు. ఇరుపక్షాలు మతం పేరుతో హత్యాకాండలు చేయడం ప్రారంభించారు.

బహుమనీ సామ్రాజ్య కాలం నాటికి సమాజం ఐదు వర్గాలుగా విభజించబడి ఉంది. మొదటి వర్గంలో భూస్వాములు మాలిక్, అమీర్లుండేవారు. రెండో వర్గంలో మతాధికారులైన ఉలేమాలు ప్రముఖ స్థానంలో ఉండేవారు. మూడవ వర్గంలో విదేశాల నుండి వచ్చిన వర్తకులుండేవాళ్ళు. నాలుగో వర్గంలో రైతులు, ఐదో వర్గంలో బానిసలుండేవారు.

విజయనగర రాజులు, బహమనీ సుల్తానుల చేస్తున్న దాడులను కట్టడి చేయలేకపోయారు. మహ్మదీయుల దండయాత్రను అరికట్టడానికి తన సైన్యంలో చాలామంది ముస్లింలను చేర్చుకున్నారు. వీళ్ళను ఆకర్షించుకోవడానికి మసీదులను కట్టించాడు. వాళ్లకు ఉన్నత పదవులిచ్చి, గ్రామాలను దానం చేశాడు. కానీ ఫలితం లేకుండా పోయింది. రెండవ మహమ్మద్ షా కొడుకు హుమాయున్ క్రీ. శ 1458 – 61 వరకు పాలన చేశాడు. ఇతడు మహాక్రూరుడు. తన మీద తిరుగుబాటు చేసిన తమ్ముడు హసన్ ఖాన్ ను అణచివేయడానికి విపరీతమైన దారుణాలను చేసాడు.

---

[72] *ఆంధ్రుల సాంఘిక చరిత్ర. 268-286*

[73] *ఆంధ్రుల సంస్కృతి– చరిత్ర –100*

రెండు వేల మంది నగర రక్షక భటులను చిత్రవధ చేసి చంపించాడు. నగరానికి చెందిన కోత్వాలును ఇనుప చిక్కంలో పెట్టే , తినడానికి అతని శరీర మాంసాన్నే కోసిచ్చి, ఆకలితో కడుపు మార్చి చంపాడు. సైన్యాధిపతుల భార్యా బిడ్డలను జైల్లో బంధించాడు. ఓడిపోయిన హసన్ ఖాన్ ను పెద్ద పులికి ఆహారంగా వేసాడు. హాసన్ ఖాన్ కు సహాయం చేసిన యూసఫ్ టర్క్ తో పాటు, మరో ఏడుగురిని తన కళ్ళ ముందే నరికించేశాడు. వాళ్ల భార్యలను, పిల్లలను వీధుల్లోకి ఈడ్చుకొచ్చి తన సైన్యంతో మానభంగం చేయించాడు. కొత్త కొత్త శిక్షలతో హింసించేవాడు. ఈ యుద్ధాలతో ఎలాంటి సంబంధం లేని స్త్రీలను, సేవకులను, వంట వాళ్లను, కూలి పని చేసుకునే వారిని సైతం, ఏడు వేల మందికి పైగా కత్తులతో పొడిచి, గొడ్డలితో నరికి, మరుగుతున్న నూనెలో పడేసి చంపించాడు. ఏదైనా పెళ్ళి ఊరేగింపు జరిగితే, పెళ్లి కూతుర్ని ఎత్తుకుపోయి, అనుభవించి, ఆమె భర్త దగ్గరికి పంపడం ఇతనికి ఒక రకమైన విలాసం. మరో వైపు మహ్మదీయులు తంజావూరు రాజ్యంపై దండెత్తి గ్రామాలను, పంటలను, పశువులను, ప్రజలను హింసించేవారు. [74]

సవరం చిన్న నారాయణ రాసిన *కువలయశ్వ చరిత్ర*లో మహ్మదీయులు స్త్రీల పట్ల వ్యవహరించిన తీరు వివరిస్తూ, స్త్రీలు స్వర్గానికెళ్తే సవతుల పోరు తప్పుతుందేమో కాని, ముస్లింల ఆగడాలు మాత్రం ఆగవని, మహ్మదీయులు స్వర్గానికి వెళ్ళి దేవ వేశ్యలను బధించారట. మంజుఘోషను మోచెత్తో కొట్టారు. ఘృతాచిని తిట్టారు. అది చూసి తిల్లోత్తమకు చెమటలు పట్టాయి. ఊర్వశిని చర్లకోలతో కొట్టారు. స్వర్గం మొత్తం తారుమారైంది. స్వర్గాన్ని అమర నాయకులు కాకుండా పాదుషాలు పాలిస్తున్నారు. రుద్రవీణకు బదులు రబాబులు మారు మోగుతున్నాయి. మహ్మదీయులు చేసే దారుణాలను నారదుడు లోకం మొత్తం తిరుగుతూ, ఈ విధంగా వివరించినట్లు కవి పేర్కొన్నాడు.

**"నికరంబు పోసులకు మ్రొక్కు మనుచు దేవేంద్రనందను బట్టి యీడ్చిరనుచు"**[75]

పైడిమర్రి వేంకటపతి రాసిన *చంద్రాంగద చరిత్ర*లో అప్పటి వరకు ఉన్న అష్టాదశ వర్ణానలకు భిన్నంగా ముస్లింల ఆచార వ్యవహారాలను, వారి పూజా విధానాలను వివరించాడు. వన విహారం

---

[74] *ఆంధ్రుల సంస్కృతి– చరిత్ర –101*

[75] *కువలయశ్వ చరిత్ర. 1–41*

చేస్తున్న నాయక చెలికత్తెలతో తోటలో ఖురాన్ చదవడం, మొల్లాలు పీర్లను పట్టుకుని నిప్పులుతొక్కడం మొదలైన వాటిని తెలియజేశాడు. ***"లాలనామావిలాక వంతునిరోజాల మొగ్గ పూముల్కిని"*** (*సమగ్రాంధ్ర సాహిత్యం.* పుట సంఖ్య 625) తళ్ళికోట యుద్ధం తర్వాత తెలుగు దేశంలో రాజకీయ అనిశ్చితి ఏర్పడింది. కొంతకాలం పెనుగొండలో ఆంధ్రరాజులు నిలదొక్కుకున్న ఎక్కువ రోజులు కొనసాగలేదు. విజయనగర రాజుల సామంతులు ఎవరికి వారు స్వతంత్రాన్ని ప్రకటించుకున్నారు. క్రీ. శ 1600 సంవత్సరంలో బహమనీ సామ్రాజ్యంలో ఉన్న అంతః కలహాలతో ఐదు భాగాలుగా విడిపోయింది. అవి: 1. బీజాపూర్, 2. బీదర్ 3. అహ్మదాబాదు 4. గోల్కొండ 5. బీరారు.

చారిత్రక నేపథ్యంతో చూస్తే ప్రాచీన కాలం నుండే ఆంధ్ర దేశానికి ఐరోపా వంటి దేశాలతో వ్యాపార సంబంధాలున్నట్లు తెలుస్తుంది. శాతవాహనుల కాలంలో విదేశీయులతో వర్తక వ్యాపారం ఎక్కువగా జరిగినట్లు, టాలేమి రాసిన '***ది పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ***' అనే గ్రంథం ద్వారా, తెలుగు దేశంలో దొరికిన నాణేలు, ఇతర పురావస్తు త్రవ్వకాల వల్ల తెలుస్తుంది. భారతదేశంలోకి, మరి ముఖ్యంగా దక్షిణ దేశంలోకి ఐరోపా వారు రావడం నూతన అధ్యాయనానికి నాంది పలికింది. పోర్చుగీసుకు చెందిన నావికుడు వాస్కోడిగామా క్రీ. శ 1498లో భారతదేశ పశ్చిమాన ఉన్న కాలికట్ ను చేరుకున్నాడు. ఆ తర్వాత డచ్చివారు, పోర్చుగీసువారు, ఆంగ్లేయులు, ఫ్రెంచివారు సముద్ర మార్గం గుండా భారతదేశంలోకి ప్రవేశించి, తీర ప్రాంతాల్లో వర్తక వ్యాపార స్థావరాలను ఏర్పరుచుకున్నారు.

క్రీ. శ 1583వ సంవత్సరంలో పోర్చుగీసువారు సలసెట్టిలోని దేవాలయాన్ని, తంజావూరులోని చాలా ప్రాంతాలను నాశనం చేసి, క్రీ.శ 1591సం. లో దాభోల్ ను ఆక్రమించుకున్నారు. యువరాజుగా ఉన్న రఘునాథ నాయకుడు పోర్చుగీసు వారిపై దండెత్తి వారిని పూర్తిగా ఓడించి సముద్ర తీరం వరకు తరిమి కొట్టాడు. ఆ తర్వాత సంవత్సరం గోవా గవర్నర్ గా అంద్రేఫతాడ్ వచ్చిన తర్వాత పోర్చుగీసు వారికి బలం పుంజుకొని, క్రీ. శ 1594 సంవత్సరంలో కాలికట్ ను జయించారు. నాయక రాజుల పాలన కాలంలో పోర్చుగీసు వారు కాలికట్టు ప్రాంతంలో తమ వర్తక స్థావరాలను ఏర్పాటు చేసుకుని, వారికి సమీప ప్రాంతాల్లోని ప్రజలను కత్తులతో, తుపాకులతో భయపెట్టి క్రైస్తవ మత ప్రచారం ప్రారంభించారు. వీరికి తంజావూరు రాజైన చెవ్వప్ప నాయకుడు ఆశ్రయం కల్పించాడు.

క్రీ. శ 1631వ సంవత్సరంలో పోర్చుగీసువారు హిందూ, ఇస్లాం మతాలను నాశనం చేసి, క్రైస్తవ మత స్థాపనకు ప్రయత్నం చేస్తున్నారనే విషయం తెలుసుకున్న మొగల్ చక్రవర్తి షాజహాన్

విదేశీయులను దేశం నుండి తరిమి వేయల్సిందిగా ఆజ్ఞలు జారీ చేశాడు. కాని కొంత కాలానికే ఇతడు పదవివచ్యుతుడైనాడు.

భారతదేశంలోకి వచ్చిన డెన్మార్క్ వారు మొట్ట మొదట వ్యాపార సంస్థను మత ప్రచారం కోసం ఉపయోగించుకునారు. దీనినే 'ప్రొటెస్టెంట్ మిషనరీ' అంటారు. దీనికి నాయకుడు **ఓవేజే డ్జీ**. డెన్మార్క్ దేశానికి చెందిన **రియోలెంట్ క్రేప్** అనే నావికుడు తంజావూరులోని మంత్రివర్గంలో చేరి, రఘునాథ నాయకుని అనుమతితో గృహ నిర్మాణాలను ప్రారంభించాడు. 'డేన్స్ బర్గ్' అనే దుర్గం వద్ద మొదటి మత ప్రవక్తయిన 'పీదర్' తో కలిసి 'సారెన్ సేన్ ఆళ్ చర్చికి' పునాదులు వేయించాడు.

'సెయింట్ ఫ్రాన్సిస్ క్సే వియర్' అనే విదేశీయుడు నాగపట్నానికి దక్షిణం వైపు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న 'వేలంగన్నిలోని' చర్చి వద్ద క్రీ. శ 1612వ సంవత్సరంలో మత ప్రచారం చేశాడు. అప్పటికే పోర్చుగీసు వారి కేథలిక్ మిషనరీ ఒక స్థావరంగా ఏర్పడింది. క్రైస్తవ మతం ప్రజలలో అనేక రకాలుగా పాతుకుపోయెట్లు ప్రచారం చేశారు.[76]

విజయనగర రాజులు కానీ, ముస్లిం సుల్తానులు గాని, పోర్చుగీసువారు చేసే దౌర్జన్యాలను పట్టించుకోలేదు. వీళ్ళు గోవాను రాజధానిగా చేసుకొని పశ్చిమ కోస్తా వెంట ఇష్టారాజ్యంగా వ్యవహరించేవారు. క్రీ. శ 1559వ సంవత్సరంలో గోవా గవర్నర్ మలబార్, కోస్తా తీర ప్రాంతాలలో మారణహోమం సాగించాడు. మంగళూరుపై దాడి చేసి నగరంలోని ప్రజలందరినీ చంపేశాడు. అనేక గ్రామాలను ధ్వంసం చేశాడు. క్రైస్తవ మతం స్వీకరించని వారిని జైలులో పెట్టి చిత్రహింసలకు గురి చేసేవాడు. పోర్చుగీస్ గవర్నర్ క్రీ. శ 1565వ సంవత్సరంలో దేశి వ్యాపారాలకు చెందిన 24 ఓడలను ముంచేసి, నావికులను, ప్రయాణికులను నరికించాడు. కొన్ని వందల మందిని సంచులు కుట్టి సముద్రంలోకి విసిరేశాడు. సముద్ర తీర ప్రాంతంలో 40 వేల కొబ్బరి చెట్లను నరికించి, అక్కడ బతికే ప్రజలకు జీవనాధారం లేకుండా చేశాడు. బీజాపూర్ సుల్తానుని ఓడించడంలో తనకు సహాయం చేస్తారనే ఆశతో, అబ్దుల్లా సుల్తాన్ పోర్చుగీసువారికి ఈ దుర్మార్గాలలో సహాయం చేశాడు. మేలు రకానికి చెందిన గుర్రాలను తమకు అమ్ముతారనే నేపంతో రామరాయలు కూడా ఈ దురాగతాలను చూడనట్టు ఊరుకున్నాడు.

---

[76] *మహాకవి రఘునాథ భూపాలుడు.23*

క్రీ. శ. 1600వ సంవత్సరంలో పోర్చుగీసు వారికి, ఇతర యూరోపియన్ దేశాల నుండి గట్టి పోటి ఏర్పడింది. ఈ సంవత్సరంలోనే బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలోకి ప్రవేశించింది. వారు మొదట సూరత్ లోని మొఘల్ దర్బారుకి వెళ్లారు. క్రీ. శ. 1602వ సంవత్సరంలో డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఏర్పడింది. చెంజీ నాయకుల అనుమతితో దేవన పట్టణం వద్ద వీళ్ళు కంపెనిని ఏర్పాటు చేసుకున్నారు.

క్రీ. శ 1611వ సంవత్సరంలో ఆంగ్లేయులు మచిలీపట్నంలో వర్తక వ్యాపార స్థావరాలను ఏర్పరచుకొన్నారు. వెంకట రాయలవారు వీళ్ళకు ప్రతి సంవత్సరం 500 పౌండ్ల ఆదాయం వచ్చే పట్టణాన్ని వారికి బహూకరించి, వ్యాపారం చేసుకునేందుకు అనుమతి ఇచ్చాడు. ప్రారంభ కాలంలో వీళ్ళు కేవలం వర్తక వ్యాపారాలకు మాత్రమే పరిమితం అయ్యేవాళ్ళు. ఆ తర్వాత కాలంలో రాజ్య పరిపాలనలో తలదూర్చి భారతదేశంలోని చాలా భూ భాగాలను వీళ్ళ ఆధీనంలోకి తెచ్చుకున్నారు.

## 2.2. 2 గ్రామ దేవతలు

ఈ కాలంలో కొందరు గ్రామ దేవతలు పుట్టుకొచ్చారు. ఎవరైన హఠత్తుగా లేదా అద్భుతంగా మరణించిన వాళ్ళను ప్రజలు దేవర్లగా చేసి పూజిస్తారు. 'గ్రామ గంగా' అనే దేవతను కాపు కులానికి చేందిన స్త్రీలు చక్కెర పొంగళ్ళి పాలు పోసి పూజిస్తారు. దొరలు పొట్టేళ్ళను నరికించి నైవేధ్యంగా పెడతారు. మాంత్రికులు కోళ్ళను కోసి అర్పిస్తారు. తెనాలి రామకృష్ణుడి *పాండురంగ మహాత్మ్యంలో* కూడా ఇటువంటి వర్ణనలే కనిపిస్తాయి. ఇతడు 'గ్రామ గంగలను' గాలి గంగా అనే పేరుతో వర్ణించాడు. [77] గ్రామాధికారి గంగా జాతరను చేసే రోజును నిర్ణయించి చాటింపు వేయించేవాడు. జాతర రోజు స్త్రీలు గోరువెచ్చని నీటితో తల స్నానం చేసి, కొత్తబట్టలు కట్టుకుని, కంటికి కాటుక, సింధూర తిలకం దిద్ది, కొప్పులో పూలు పెట్టుకుని, వేపాకు దండలను మెడలో వేసుకుని తాంబూలంతో బయలుదేరేవారు.

---

[77] *పాండురంగా మాహత్మ్యం.* 3–75– 77

**ఎడ్డెతనపు గయిసేతల రడ్డులు నడిచిరి పరాస్పరద్వార్యంగా**

**గుడ్డంబు చక్కొగట్టం బడ్డ మహాశక్తి దివ్యభవనంబునకున్**

ఈ ఉత్సవంలో మేకపోతులను బలి ఇవ్వడం ప్రధానం. ప్రజలు కల్లు తాగి చిందులేస్తారు. ఈ జాతరలో పామర స్త్రీలు చేసిన వేడుకలను కవి ఈ విధంగా వర్ణించాడు.

**సిడివ్రేలె లెరవయోర్తు, నిప్పటేట జరించు నెలతయోర్తు**

**చొచ్చె నిప్పుల పందిరిగుండా మిలతియోర్తు, అనటకు నర్తించె**

**నతివ యోర్తు అంతే కాకు**

**కాంతయొకర్తు మూపునగుండలిచ్చె మారుగాలిచ్చె నొక సుధామధురవాణి**

**లలన యొక్కర్తు నొకతళంబులిచ్చె**

**శక్తి జాతర సద్భక్తి శక్తులెసగ**

**ఎక్కలిదేవికి గ్రామగంగాకున్ చప్పడిదించి మ్రొక్కుకొనుట** వంటి ఆచారాలుండేవి. భక్తి పారవశ్యంతో శైవులు నిప్పుల గుండాలపై నడవడం, అరటి ఆకులు నలుగకుండా నృత్యం చేయడం, దబ్బనాలు (దబ్బాలు) నోటికి కుచ్చుకుని మొక్కులు చెల్లించడం వంటి ఆచారాలుండేవి. గంగా నదిలో మునిగితే పాపాలు పోతాయని ఈ కాలంలోని ప్రజలు నమ్మేవారు. ఈ నమ్మకాలను పురాణ కాలం నుండి ఆచరించేవారు. "**తన నీ గంగాతీర్థము**" [78]

సంతానం లేకుంటే పున్నామ నరకానికి పోతారని శాస్త్రాలలో పూర్వకాలం చెప్పడం వలన, హిందువులు ఆ రోజుల్లో సంతనం కోసం పడరాని పాట్లు పడేవారు. ఈ సంప్రదాయం16, 17 శతాబ్దాలలో చాలా ఎక్కువగా కనిపిస్తుంది.

**"ఉపవాసంబులు, సత్యధర్మ మహితోద్యోగాది కృత్యాంబులున్"** [79]

---

[78] *విజయవిలాసం. 1119*

[79] *ఆంధ్రుల సాంఘిక చరిత్ర. 222*

ఇవే కాక వివిధ దేవతల స్తోత్రాలు పఠించడం, పొర్లు దండాలు పెట్టడం, చూపించిన ప్రతి వేల్పుకు మొక్కడం, దానాలు చేయడం మొదలైనవి.

ఆరుద్రగారు కూడా తన *సమగ్రాంధ్ర సాహిత్యంలో* 25 రకాల గ్రామ దేవతలు పేర్కొన్నారు. 1. అంకాళమ్మ 2. అంకమ్మ 3. ఎల్లమ్మ 4. ఐసోదమ్మ 5. గంగమ్మ 6. గంటలమ్మ 7. చమలమ్మ 8. చల్లమ్మ 9. చిన్నమ్మ 10. చిన్నింటమ్మ 11. తలుపులమ్మ 12. నూకలమ్మ 13. పరదేశమ్మ 14. పెద్దమ్మ 15. ముత్యాలమ్మ 16. పైడమ్మ 17. బండ్లమ్మ 18. మామిళ్లమ్మ 19. మారమ్మ 20. ముత్యాలమ్మ 21. మైసమ్మ 22. యాపారమ్మ 23. వనమాలమ్మ 24. సీతలమ్మ 25. సుంకలమ్మ. వీళ్ళకు ప్రారంభ కాలంలో గుళ్ళు లేవు. చిన్న చిన్న రాళ్ళే చిల్లర దేవతలయ్యారు. మనుషులకు కాని, మచ్చిక చేసుకున్న జంతువులకు కాని వాంతి, భ్రాంతి, చలి జ్వరాలు, ఏకకాలంలో వచ్చినట్లయితే దీనికి అమ్మవారి ఆగ్రహమే కారణమని ప్రజలు భయపడి పూజలు, జాతరలను చేయడం ప్రారంభించేవారు.

బెంగుళూరును పాలించిన రాజుల కాలంలో గ్రామ దేవతల ప్రస్తావన చాలా ఎక్కువగా కనిపిస్తుంది. వీళ్ళు గౌడ వంశస్తులు. గిద్దగౌడ అనే రాజుకు పిల్లలు లేకపోవడంతో యిలవేల్పయిన 'కెంపమ్మను' ఆరాధించడం వలన కుమారుడు జన్మించాడు. అతనికి 'కెంపనంజగౌడ' అని పేరు పెట్టాడు. అప్పటి నుండి వారి వంశం పేరు 'కెంప' అనే పేరుతో ప్రసిద్ధి పొందింది.

బెంగుళూరును నిర్మించడానికి ముందు ఈ ప్రాంతానికి 'శివ సముద్రమని' పేరుండేది. కెంపగౌడ తన రాజ్యాన్ని విస్తరింపచేయాలనే ఉద్దేశంతో రాజధాని కోసం పర్యటిస్తున్నప్పుడు అతని కుక్కను అడ్డగిస్తూ కుందేలు ఎదురు వచ్చింది. ఇదే రాజధానికి సరైన ప్రదేశమని కోటను నిర్మించాడు. ఈ కోటకు నాలుగు బురుజులుండేవి. వాటి పైన కోట నిర్మాణం చేశారు. ఆ తర్వాత సింహద్వారాన్ని నిర్మించడం ప్రారంభించారు. కాని ఈ ద్వారం సాయంత్రం వరకు నిలిచి తెల్లవారే సరికి పడిపోయేది. ఇలా ఎన్ని సార్లు నిర్మించిన ఇలానే పడిపోతుండేది. ఒక రోజు రాజుకు కలలో మహనీయుడు కనిపించి, ఆ ప్రదేశంలో నరబలి ఇస్తే ఆ ద్వారం నిలబడుతుందని చెప్పి అదృశ్యమయ్యాడు. ఈ వృత్తాంతాన్ని రాజ్యంలో తెలియజేయగా, ఇతని కోడలు బలికి సిద్ధమవుతుంది. కెంపగౌడ వద్దని ఎంత వారించి వినకుండా సింహ ద్వారం వద్దకు వెళ్ళి తన కంఠాన్ని కత్తరించుకుని,

ఆ ద్వారాన్ని రక్తంతో తడిపింది. మరుసటి రోజు నిర్మించిన ద్వారం పడిపోకుండా అలానే నిలిచిపోయింది. కెంపరాయలు బెంగుళూరుకు కొంత దూరంలో 'కోరమంగల' అనే ప్రదేశంలో గుడి కట్టించాడు. అప్పటి నుండి నేటి వరకు కూడా ఈమె గ్రామ దేవతగా పూజలందుకుంటుంది.[80]

## 2.2. 3 బ్రాహ్మణ ప్రభావం

నాయక రాజుల కాలంలో వెలువడిన సాహిత్యంలో మనకు రెండు విశిష్ట సంప్రదాయాలు కనిపిస్తాయి. అవి: 1. బ్రాహ్మణ ప్రభావం 2. అన్నదాన ప్రభావం. తెలుగు సాహిత్య చరిత్రలో, బ్రాహ్మణ ప్రభావాన్ని, అన్నదాన ప్రభావాలను గురించి ఘట్టాలు ఈ యుగంలో కనిపించినంత ఎక్కువగా మరే యుగంలో కనిపించవు. నన్నయ్య భట్టు *ఆంధ్ర మహాభారతం*లో సంస్కృత మూలంలో లేని వైదిక మత సంప్రదాయాలను, బ్రాహ్మణ మహాత్మ్యాన్ని అక్కడక్కడ వివరించినప్పటికి, ప్రత్యేకంగా మాత్రం వారి వర్ణన లేదు. అలాగే అన్నదానం గురించి ప్రాచీన కావ్యాలలో దాన ప్రశంస సందర్భంలోనే వర్ణించారు, కానీ ప్రత్యేకంగా వర్ణించలేదు. కాబట్టి ఈ రెండు అంశాలు దక్షిణ దేశ వాఙ్మయంలో అగ్రస్థానంలో నిలిచాయి.

తంజావూరు నాయక రాజులు విశిష్టాద్వైత మతం అనుసరించారు. మతసహనం గల వారు. వీరు బ్రాహ్మణ భక్తులు. వీళ్ళను గురించి వారి వారి గ్రంథాలలో పేర్కొన్నారు. సమాజంలో బ్రాహ్మణులకు గౌరవస్థానముండేది. బ్రాహ్మణులలో అనేక శాఖలున్నాయి. వాటిలో వైదికులు, నియోగులు, వేనాటి, పాకనాటి, వేంగినాటి, ఆరువేలనాటి, మురికినాటి శాఖలు ప్రధానమైనవి. బ్రాహ్మణుల పట్ల రాజులు ప్రత్యేకమైన అభిమానం చూపించడంతో పాటు వీళ్ళు తప్పు చేస్తే శిక్షలు తక్కువగా ఉండేవి. బ్రాహ్మణులలో కూడా పూజారులు, భూస్వాములు, వర్తకులు, మఠాధిపతులు, ఉద్యోగులు, భోక్తలు మొదలైన విభిన్న వర్గాలుండేవి.

రఘునాథ నాయకుడు సత్రాలను ఏర్పాటు చేయడంలో, బ్రాహ్మణుల పట్ల భక్తి గౌరవాలను ప్రదర్శించడం నామమాత్రంగా కాకుండా త్రికరణ శుద్ధిగా చేసేవాడు. సర్వమత సమ్మేళనంతో పాటు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన బ్రాహ్మణులను సైతం నిరంతరం ఆరాధించేవాడని, చేమకూర వెంకట

---

[80] *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం. 462*

కవి ఈ విధంగా వర్ణించాడు. **"చ. త్రికరణశుద్ధి నచ్యుతుని శ్రీరఘునాథన్న పాలు వైఖరిన్"**[81] బ్రాహ్మణులను పోషించడం, వారికి దాన ధర్మాలు చేయడం ప్రత్యేక ఆచారముండేది. చేసిన పాపలకు పరిహారంగా బ్రాహ్మణులను సేవిస్తే పాపాలు మొత్తం పరిహారమవుతాయని ఈ కాలంలో రాజులు బలంగా నమ్మేవారు. **"అన్నకుమ్రొక్కి, తీర్థభజనార్థముగా బనివిందు నంచుదా"** [82]

*యయాతి చరిత్రను* అంకితంగా తీసుకున్న అమీర్ ఖాన్ కూడా నిరంతరం బ్రాహ్మణపరుడై, బ్రాహ్మణ బాలికలకు, బాలురకు వివాహాలు చేస్తుండేవాడని తెలుస్తుంది. **"చ. కడక నమీనుఖానుడు జంగంబు తనుంబొగ్గడంగ వేడ్కతో"** [83]

క్రీ. శ 1652 వ సంవత్సరంలో గోలకొండ మంత్రి మీర్ జూమ్లా గండికోటను, పోర్చుగీసు వారి సహాయంతో ఆక్రమించుకుని, ఆ కోటలో ఉన్న 20 విగ్రహాలను తెప్పించి, వాటిని కరిగించి 20 ఫిరంగులను తయారుచేయమని 'మైలే' అనే పోర్చుగీసు వాడికి చెప్పాడు. వీటిని 48ఫౌనుల పరిమాణంలో 10 ఫిరంగులను, 24 ఫౌనులవి 10 కావాలన్నాడు. రాగి విగ్రహాలన్నింటిని కరిగించాడు. ఒక్క మాధవస్వామి విగ్రహం మాత్రం ఎంత ప్రయత్నించిన కరుగలేదు. ఇందులో బ్రాహ్మణ మంత్రం ఉందని వాళ్ళను చిత్ర హింసలకు గురి చేశారు. ఈ సంఘటనను తాను స్వయంగా చూసినట్లు టవర్నియర్ అనే యాత్రికుడు తన *ట్రావేల్స్ ఇన్ ఇండియా* అనే గ్రంథంలో పేర్కొన్నాడు.

17,18 శతాబ్దాలలో బ్రాహ్మణుల పరిస్థితులను గురించి వెంకటధ్వరి తన *విశ్వ గుణ దర్శనం* అనే సంస్కృత గ్రంథంలో ఈ విధంగా పేర్కొన్నాడు. "అంధ్రదేశంలో శుద్రుడు గ్రామాధికారి. అతని దగ్గర బ్రాహ్మణుడు గణక వృత్తి (కరణంగా) నిర్వహిస్తుండేవారు. వేదాలను చదివినప్పటికి మురికి పాత్రలను శుభ్రం చేసేవారు. ఆరు వేల మంది నియోగులు వీళ్లకు లోబడి కరణం పని చేస్తూండేవారు. వైదిక బ్రాహ్మణులు వంటలు చేస్తూ జీవిస్తూండేవారు. ఆంధ్రదేశంలోని బ్రాహ్మణులు యజ్ఞ యాగాలను, వేదాలను చదివేవారు కాదు. ఇక్కడి బ్రాహ్మణులు గోదావరి తీరంలో స్నానం చేసి ఇసుకతో చేసిన లింగంలో శివుడిని చూసుకుని, ధ్యానించి, తివక్షత పుష్పలతో, బిల్వ పత్రాలతో పూజలు చేసేవారు.

[81] *విజయవిలాసం. 1-24*

[82] *విజయవిలాసం. 1-109*

[83] *యయాతి చరిత్ర.* 1-33

గోదావరి తీరంలోని బ్రాహ్మణులు శివపూజలు, వేదాధ్యాయం చేసి పరిశుద్ధులైనారు. కృష్ణాగోదావరి నదుల మధ్య ప్రాంతంలో ఉన్న వైదికులు యజ్ఞ యాగాలు చేసి ఉత్తమ జీవితాలను గడిపేవారని కవి పేర్కొన్నాడు. [84]

వెంకటధ్వరి కాలానికే ఆంగ్లేయులు మద్రాసు ప్రాంతంలో స్థిరపడి, వారి వ్యాపారాలను బాగా అభివృద్ధి చేసుకున్నారు. వారిని గురించి కవి ఈ విధంగా వర్ణించాడు.

**హుణాః కరుణాహీనాః తృణవద్బ్రాహ్మణగణం నగణయంతి**

**తేషాందోషాః పారేవాచం యే నా చరంతి శౌచమపి**

ఆంగ్లేయులకు అసలు కరుణనే లేదు. బ్రాహ్మణులనైతే గడ్డిపోచలులాగా చులకనగా చూసేవారు.

ఈ కాలంలోనే తెలుగుదేశంలో మరొక విశిష్టత కనిపిస్తుంది. అదే విప్రనోదం. బ్రాహ్మణులలో ఒక వర్గం వారు ఏదో ఒక క్షుద్ర దేవత ఉపాసన వలననో, మంత్రతంత్రాల వలననో విచిత్రమైన గారడి చేసేవారు. ఈ కులంలోని వారు నేటికి కూడా ఉన్నారు.

**బార్బోసా** అనే విదేశీ యాత్రికుడు బ్రాహ్మణుల గురించి చెప్తూ, కన్నడ బ్రాహ్మణులంటే రాజధానిలోని పూజారులని పేర్కొన్నారు. వీళ్ళు వట్టి తిండిపోతులు. వీళ్ళకు తినడం తప్ప మరో పని లేదన్నాడు. వీళ్ళు ఎలాంటి తప్పులు చేసిన, రాజులు వీరిని శిక్షించేవారు కాదు. వీళ్ళు సామంతులు, ప్రభుత్వ ఉద్యోగులిచ్చే దాన ధర్మాల మీద ఆధారపడి బ్రతుకుతారని పేర్కొన్నాడు. ఈ బ్రాహ్మణులలో జ్యోతిష్యశాస్త్రవేత్తలకు, వైద్యులకు, ధర్మ శాస్త్రవేత్తలకు, న్యాయవేత్తలకు సమాజంలో గొప్ప పలుకుబడి ఉండేది. వీళ్ళంతా శాఖాహారులు. ఏకపత్ని వ్రతులు. బ్రాహ్మణులు ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడటానికి ఏ వృత్తినైన చేపట్టేవారు. వీళ్ళకు ధర్మశాస్త్రాలు అడ్డు చెప్పేవి కావు. దక్షిణ భారతదేశంతో పోర్చుగీసు వారు వర్తక వ్యాపారాలు చేయడంతో విపరీతమైన లాభాలను పొందారు. బ్రాహ్మణులు కూడా వ్యాపార రంగంలోకి ప్రవేశించారు. బ్రాహ్మణులకు అన్నం పెట్టడం, సంభావన

[84] *ఆంధ్రుల సంస్కృతి– చరిత్ర.180*

ఇవ్వడం పుణ్యకార్యంగా భావించడం వలన వీళ్ళు సమాజంలో తిండిపోతులుగా ఉండి, నీతి నియమం లేకుండా వ్యవహరించి మనకే నష్టం కలిగించారని నేలటూరి వెంకట రమణయ్య పేర్కొన్నారు

దాతలు ఎన్నో భయంకరమైన శాపాలు పెట్టి ఇచ్చిన అగ్రహారాల మీద కూడా బ్రాహ్మణులు పన్నులు వసూలు చేసేవారు. మరోవైపు బ్రాహ్మణులలోని నియోగిశాఖకు చెందిన వాళ్ళు గ్రామాలలో కరణాలుగా ఉండి ప్రత్యేక్షంగా, పరోక్షంగా రాజ్య పాలనలో భాగస్వాలయ్యేవారు.

శాహాజీ రాసిన *సతిదానశురం* అనే సాంఘిక యక్షగానంలో, మోరోభట్టు అనే బ్రాహ్మణుడు మాదిగ స్త్రీ అయిన మాతంగి పట్ల పచ్చి కాముడై , ఆమె కలయిక కోసం వెంపర్లాడుతూ, పశ్చాతాపడినట్లు కనిపిస్తుంది. ఈ కావ్యం వలన నాయక రాజుల కాలంలో కొందరు బ్రాహ్మణులు పచ్చి కాములైనట్లు తెలుస్తుంది. [85]

నాయక రాజుల కాలంలో బ్రాహ్మణుల ప్రభావం ఎంత ఎక్కువగా ఉండేదో తెలియజేయడానికి కాళయ కవి రాసిన *రాజశేఖర విలాసం* వలన తెలుస్తుంది. పంచమాశ్వాసంలో రాజశేఖరుడనే రాజు, బ్రాహ్మణునికి చూపించిన కృతజ్ఞత వలన కోల్పోయిన రాజ్యాన్ని తిరిగి పొందినట్లు కవి వర్ణించాడు. **సీ. చతురంగబలములై సంరక్షణముసేయు** (పుట సంఖ్య. 203) సమాజ అభివృద్ధికి బ్రాహ్మణులు మూలమని నాయక రాజులు గుర్తించారు.

## 2.2. 4 అన్నదాన మహాత్మ్యం

రఘునాథ నాయకుడు ప్రతి రోజు భూసురులకు సకుటుంబంగా అన్నదానం చేసేవాడని, అగ్రహారాలను నిర్మించాడని విజయ రాఘవుడు ఈ విధంగా వర్ణించాడు.

**ద్వి. శత సహస్రాధిక సకుటుంబంవిప్ర**

**సతతాన్న దాన దీక్ష దురంధరుడు**

**ద్వి. ఆవనిజంపక వల్లి కాభిదానమున**

[85] *ఆంధ్రుల సంస్కృతి – చరిత్ర.184*

**వివిధాగ్రహారముల్ వెలయించుమేటి**

రంగాజమ్మ *మన్నారుదాస విలాసం* ప్రబంధంలో ఈ విధంగా పేర్కొంది.

**సీ. దినం మొక్క లక్ష భుదేవతోత్తములకు**

**సత్రంబు బెట్టుటే స్వామివ్రతము**

రఘునాథ నాయకుడు తన *వాల్మీకి చరిత్ర* గద్యంలో ఈ విధంగా చెప్తున్నాడు

***నిరతావారు తాన్నసత్ర సంతోషిత ప్రతిధివస పంచశత్ సహస్ర భూసుర బహువారావర్తిత, మహదానవైభవానర్తిత భూసుర నిజనామాంకి తాకళంక వాస్తు సమగ్ర బహుళాగ్రహార భూషిత చోళధరా మండల*** [86]

ఇతరులు, రఘునాథుడు లక్ష భూసురులకు అన్నదానం చేసినట్లు చెప్పారు. కానీ **తాను మాత్రం ప్రతి దినం నేబది వేల మంది భూసురులకు** అని చెప్పుకున్నాడు. రాఘునాథ నాయకుడు నిరంతరం యాచకులకు, పేదవారికి ధానధర్మాలు చేయడం వలన గొప్ప కీర్తిని సంపాదించుకున్నట్లు తెలుస్తుంది.**"వీరాగ్రేసరుదర్థిపోషణ గుణావిర్భూత భాస్వద్యశో"** [87]

బ్రాహ్మణ పోషణలో, అన్నదానం చేయడంలో కాని విజయ రాఘువుడు తండ్రిని మించి చేశాడు. *పూతణ హరణం* నాటక గద్యలో**"ప్రతిదిన బ్రాహ్మణ బహుళ సహస్రాభీష్ట మృష్టాన్న దానదీక్షాధరీణ"** అని పేర్కొన్నాడు.

చెంగల్వ కాళకవి తన *రాజగోపాల విలాసంలో* విజయ రాఘువుడు చేసే అన్నదాన కీర్తిని గురించి భరతవర్షమంతా వ్యాపించిందని తెలియజేశాడు. **సీ. కాశి పట్టణ ఘంటాపథంబుల** [88] దీనిని బట్టి తంజావురు అన్నదాన మహిమ గురించి యవత్ భారతం మారుమోగింది.

---

[86] *వాల్మీకి చరిత్ర*. 17

[87] *విజయవిలాసం. 1-15*

[88] *రాజగోపాల విలాసం. 31*

తంజావూరును మహారాష్ట్ర రాజులు పరిపాలిస్తున్న కాలంలో ముద్దు తంజనాయకి కూడా ఎన్నో దాన ధర్మాలు చేసింది. తన పేరు మీద 'రామాపురమనే' అగ్రహారాన్ని కట్టించి, అందులో శివలింగాన్ని ప్రతిష్టించింది. మంచినీటి సరస్సులను నిర్మించి, చుట్టు పూల మొక్కల నాటించింది. ప్రతి రోజు కోట సమీపంలో నిత్య అన్నదానాన్ని చేయడమే కాకుండా, పార్వతీపరమేశ్వరుల నిత్య ఉత్సవాలను జరిపించేదని ముద్దుపళని రాసిన *రాధికా సాంత్వన* రచన ద్వారా తెలుస్తుంది.

**సీ .　　రామ కట్టించి యిడె నగ్రహారంబు**

**పుడమి రామాంబా ఖ్య పుర మానంగ**

**సమర నేధన్య దివ్యాలయం బొనరించి**

**తిరము గాగ శివ ప్రతిష్ట జేసె**

**నెంచి యే పుణ్య పెట్టించి నందనవని**

**కొఱ లేనివిరు లెత్తి కొమరు మిగుల**

**నేమాన్య జీవనం బెసగ దటాకంబు**

**ఘటియించె సేతు మార్గంబునందు** [89]

విజయ రాఘవుని కాలంలో పురుషోత్తమ దీక్షితకవి *తంజావూరన్నదాన మహా నాటకం* అనే కావ్యంలో నాయక రాజుల అన్నదానం, దాని ప్రశస్తి గురించి తన కావ్యంలో పేర్కొన్నాడు. విజయ రాఘవనాయకుడు '**అనవరతశతలక్షవిప్రాభీష్టమృన్నప్రదాత'** తంజావూరులో ఎవ్వరు కూడా ఉపవాసం ఉండేవారు కాదు. అందుకోసం రామానుజకూటం, మధ్వకూటమనే పెద్ద సత్రాలుండేవి. ఈ సత్రాలలో ప్రతిరోజు ఊరగాయలతో, ఊరుబిండ్లు, పచ్చళ్ళు, వేపుడుగూరలు, తాళాదాలు, పిండి మిరియాలు, పుల్లగాయలు, పప్పు, పాయసం, కజ్జికాయలతో వడ్డించేవారని కవి పేర్కొన్నారు

[89] *రాధికా సాంత్వనం. 1-25*

చిక్కదేవరాజు దగ్గర సైన్యాధిపతిగా ఉన్న కళువే వీరరాజు మహారాష్ట్ర, మధుర నాయక రాజులతో ఎన్నో యుద్ధాలు చేశాడు. ఇతడు ఓడిపోయిన రాజుల దగ్గరి నుండి రత్నరాసులను, భూములను, పన్నులను వసూలు చేసి నిత్యాన్నదానాలు చేసేవాడు.

తంజావూరుకు సమీపంలో కావేరి నది ప్రవహించడం, సకాలంలో వర్షాలు పడటం వలన రాజ్యం ఎప్పుడు సిరి సంపదలతో తులతూగుతుండేదని రామభద్రాంబ ఈ విధంగా వర్ణించింది.

**అస్తిప్రభావైరతి మాననీయా**

**చోళావనీశాలివనీ చోళా**

**సహ్యాత్మజాపూర సరస్సమీర**

**సంపర్కపుణ్యా జనతాశరణ్యా**

విజయరాఘవుని కాలంలో తంజావూరు సత్రాలలో ప్రతిరోజు పన్నెండు వేల మంది బ్రాహ్మణులకు నిత్య అన్నదానాలు జరిగేవట. తంజావూరు అన్నదానం గురించి ఒక కథా ప్రచారంలో ఉంది. ఒక సంవత్సరం వర్షాలు చాలా ఎక్కువగా పడ్డాయట. రాజ్యంలో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళే దారులన్ని నీటితో నిండిపోయ్యాయి. తంజావూరిలో ధాన్యం చాలా ఉన్నప్పటికి, వాటిని వండడానికి వంట చెరుకు అవసరమయ్యింది. అందువల్ల వంటలు చేయడానికి చాలా కష్టంగా ఉండేది. ఈ విషయాన్ని సత్రం అధికారులు విజయరాఘవ నాయకునితో వివరించగా, అతడు నగర ప్రాంతలోని కట్టడాలన్నింటిని తొలగించి అక్కడ ఉన్న కట్టెలన్నింటిని వంటకు ఉపయోగించమని ఆజ్ఞ ఇచ్చాడట. ఇవి కేవలం మూడు రోజులకు మాత్రమే సరిపోయ్యాయి. మళ్ళీ సత్రం అధికారులు వంట పరిస్థితిని గురించి రాజుకు తెలిపారు. విజయ రాఘవుడు నగరంలో ఉన్న వస్త్రాలన్నింటిని తెప్పించి, బజారులో ఉన్న నూనె కుండలతో తడిపి అన్నం వండమని ఆజ్ఞ ఇచ్చాడట. ఈ కథ వల్ల అన్నదాన విషయంలో విజయ రాఘవ నాయకునికి ఎంత భక్తి, శ్రద్దలు కలిగి ఉండేవో తెలుస్తుంది.

## 2.2. 5 వైదిక కర్మాచరణం

నాయక రాజులు బ్రాహ్మణులకు అగ్రహారాలు ఇచ్చి పోషించడమే కాకుండా వాళ్ళతో వైదిక కర్మకాండలను నిర్వహింపచేసేవాళ్ళు. వివాహ సమయంలో పురోహితులకు భూరి సంభావనలిచ్చినట్లు కొన్ని కృతుల్లో కనిపిస్తుంది.

*విజయ రాఘవ కళ్యాణం:*

సంకల్పం– **శుభశోభనే ముహూర్తే ఆద్యః బ్రాహ్మణః ద్వితీయ పరార్ధే, శ్వేత వరాహకల్పే, వైవస్వతమన్వంరే, కలియుగే ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, అస్మిన్వర్తమానే వ్యవహారిక చాంద్రమానే సౌమ్య నామ సంవత్సరే, ఉత్తరాయనే, వసంతరౌ వైశాఖమాసే శుక్లపక్షే ఆద్యశుభ నక్షత్ర, శుభ యోగే, శుభకరణ యుక్తాయాం ఆస్యాంశుభతితౌ అచ్యుత భూపాల కుమారస్య, విజయ రాఘవ భూపాలస్యవివాహాఖ్యం కర్మ కరిష్యమాణస్త దాదౌ.**

పైన తెలుపబడిన కాలం వల్ల ఈ నాటకం క్రీస్తుశకం 1669 ఏప్రిల్ 21 మే 7 తేదీల్లో రచించబడింది.

*మన్నారుదాస విలాసం:*

సంకల్పం: **శుభే శోభనముహూర్తే............ శుభకృన్నామ సంవత్సరే, ఉత్తరాయణే, వసంతరౌచైత్రమాసే శుక్ల పక్షే ఆద్వ పంచమ్యాంశుశుతిథౌ గురువాసర యుక్తాయాం........... ఆస్యాం శ్రీ రఘునాథభూపాల కుమారస్య అచ్యుత విజయ రాఘవ భూపాలస్య ఉద్వాహాఖ్యం కర్మకరిష్య మాన తదాదౌ**

పై సంకల్పం వలన *మన్నారు దాస విలాసం* నాటకం క్రీస్తుశకం 1662 ఏప్రిల్ 18వ తేదీన రచించారు.

రంగాజమ్మ తన నాటకంలో రచనా కాలాన్ని తెలపడంతో పాటు, వివాహ ప్రక్రియ, అక్కడ జరిగే విషయాలన్నింటిని ఈ విధంగా వివరించింది.

**"సుముహూర్తో స్త్వితృనుగృహ్ణాంతు సముహూర్తమస్తు సుప్రతిష్టితమస్తు"**

అంటూ....

వా. అని **యీ విధాన, దేవతాహ్వాన, నాంద్యగ్నిముఖ, స్నాతకవ్రత, పునఃపుణ్యాహాచన, అంకురార్పణ, కన్యావరణ, మంగళాష్టక, నవ వస్త్రధారణ మంగళ సూత్రధారణ వివహప్రధాన హోమాది శుభకర్మంలాచరింప జేయుసమయంబున"** అని మరియు పురోహితులు వివాహ శేష హోమంబులు శేఖరించు కళ'' అని వివాహ విధానాన్ని, చేయాల్సిన కృత్యాలను గురించి రంగాజమ్మ చాలా వివరంగా వివరించింది.

మన్నారు దేవుడు *హేమబ్జనాయికా స్వయంవరంలో*

**సంకల్పం-శుభేశోభనే ముహుర్తౌ.....సౌమ్యనామ సంవత్సరే, ఉత్తరాయణే, వసంతర్తే, చైత్రమాసే శుక్లపక్షే, అద్యశుభ అద్య శుభ నక్షత్ర. రక్తాబ్జనాయికా రాజగోపాలయోః ఉద్వాహాఖ్యం కర్మకరిష్య మాణ"** అని కాల నిర్దేశాన్ని తెలుపుతున్నారు. దీని వలన నాటకం క్రీ.శ 1667- మార్చి21-ఏప్రిల్ తేదిల మధ్య రచించిందని చెప్పవచ్చు. విజయ రాఘవ కళ్యాణనికి, దీనికి మధ్య ఒక నెల రోజుల వ్యవధి ఉండవచ్చు.

విజయ రాఘవ నాయకుడు *పూతనహరణంలో* కాల నిర్దేశం చేశాడు. ఇక్కడ వివాహం ప్రక్రియ లేదు కాని స్వస్తివాదనం అనే వైదిక ప్రక్రియ ఉంది.

స్వస్తి వాచక అంటే శుభసమయాలను, శుభ సమయాల తర్వాత సర్వారిష్ట శాంత్యర్థం చేసే వైధిక కర్మ. ఇక్కడ నందుడు పురోహితులను పిలిపించి, తన కుమారుడైనా శ్రీ కృష్ణుడికి స్వస్తి వాచనం ఆచరించమని కోరే సమయంలో..

**"శుక్లాంబరధరం విష్ణుమ్"**అని ....శుభేశోభనముహుర్తే ఇత్యాదిగా ప్రారంభించి **అస్మిన్ వర్తమానే, వ్యావహారికే, చంద్రమాన ఖరనామ సంవత్సరే ఉత్తరాయణే వసంతర్తే చైత్రమాసే, శుక్ల పక్షే అద్య పంచమ్యాం శుభతిథౌ గురు వానర సంయుక్తాయాం..... అస్యకుమారస్య సర్వారిష్ట శాంత్యర్థం కలశపూజాం కరిష్యే. అనేనకలశోదక మార్జనేన అన్యకుమారస్య సమస్త పీడాపరిహారోస్తు.... అస్మిన్ గృహేశోభన పరంపరావాప్తిరస్తు"** ఖర సంవత్సరం క్రీ. శ 1658 తో సరిపోతుంది. ఇక్కడ పుణ్యాహవచన విధానం చెప్పబడింది. కళశంలో నీటిని ఉంచి, మామిడి కొమ్మల పై నుండి, కలశజలాన్ని మంత్ర సంస్కారంగా చేసి కలశ పూజ అయిన తర్వాత ఆ

జలాన్ని ఇంటిలోపల చల్లుతారు. దీని వలన ఇంట్లో ఉండేవారికి, ప్రత్యేకంగా స్వస్తి పుణ్యాహవచనం కావాల్సిన వారికి సమస్త పీడలు పరిహారం అవుతాయని నమ్మకం.

*విప్రనారయణ చరిత్ర*- తిరువారాధన సమయంలో సంకల్ప ఇలా ఉంది. **శుభేశోభన ముహూర్తే......అస్మిన్ వర్తమాన వ్యావహారిక చంద్రమానేన నందననామాసం మత్సరే ఆయనే, శుభమానే శుభకరనే ఏవంగుణ విశేషణ విశిష్టాయాం, శుభతిథే చంపకారణ్య పుణ్య క్షేత్రే శ్రీరాజగోపాల స్వామి సన్నిధౌ. "విజయరాఘవ భూపాలస్య సర్వాభిష్ట సిధ్యర్థం శ్రీరాజగోపాల స్వామి పూజాంకరిష్యే."** ఇందులో తెలుపబడిన సంవత్సరం- నందన- ఇది విజయరాఘవ నాయకుడు రాజ్య పాలన చేసిన కాలం. (క్రీ. శ 1652) దీనిని బట్టి ఈ నాటకం విజయ రాఘవ నాయకుని పరిపాలన కాలంలో వెలువడిందని అర్థం అవుతుంది.

పై ఉదాహణలను బట్టి వైదిక కర్మలను ఆచరించడంలో నాయక రాజులు ఎంత భక్తి శ్రద్ధలు వహిస్తున్నారో అర్థం అవుతుంది. అంతేకాకుండా ఈ సంకల్పంలో 'చాంద్రమానం' అని వ్యవహరింపబడింది. దీనిని బట్టి నాయక రాజులు, మాసపరిగణాన్ని తెలుగు దేశ పద్ధతినే పాటిస్తున్నారనేది స్పష్టం అవుతుంది. 'సౌరమాన మాసం' అనేది ద్రావిడ ప్రాంతంలో ప్రచారంలో ఉంది. ఈ కారణం వల్లనే తమిళ సంవత్సరాలు, తెలుగు సంవత్సరాలలో కొన్ని రోజులలో స్వల్పమైన తేడాలుంటాయి.

ఆనాటి నాటకాలలో ఇటువంటి సంకల్పం రాయడం ఈ కాలంలోని కొందరికి ఛాందస వాదంగా కనిపించవచ్చు, కానీ చరిత్ర ప్రకారంగా చూస్తే ఇటువంటి సాంప్రదాయాల వలన చరిత్ర, సాహిత్యల చిక్కుముడులు విప్పడానికి ఎంతగానో సహకరిస్తాయి.

నాయకరాజుల కాలంలో మరొక విశేషం ఉంది, అదేంటంటే నాయకరాజుల కాలంలో ఉన్న బ్రాహ్మణ ప్రభావం, వైదిక కర్మ విధానం, మొదలైనవి మహారాష్ట్ర రాజులు రాసిన రచనల్లో కనిపించవు.

## 2. 2. 6 యజ్ఞ, యాగాలు– పోషణలు

నాయక రాజులు దాన శీలంలోనే కాక, యజ్ఞ యాగాది కర్మకాండల్లో శ్రద్ధ వహించేవారు. రఘునాథ నాయకుడు పంచ మహా యజ్ఞాలు ప్రతిరోజు చేసేవాడని *రఘునాథ నాయక అభ్యుదయంలో* చెప్పబడింది

**ద్వి. కడువేడుక గోలువుసింగరమ్ము సొమ్ము**

**సడలించి, సరిగంచు చలవలుగట్టి**

**చిన్నారియెట్లునను శ్రీ రామ తాళి**

**సన్న వజ్రముల చేసరులుధరించి**

**యావేళ పంచ మహాయజ్ఞములను**

**గావించిపతి యున్నగతి విలోకించి**

పై పద్యం వల్ల రఘునాథుడు కొలువుకూటంలో వేసుకునే ఆభరణాలన్నింటిని తీసేసి మడి బట్టలు కట్టుకొని పంచ మహా యజ్ఞాలు చేసేవాడని తెలుస్తోంది.

**జనవిలక్షణ సలక్షణ చతుర్వేది**

**జనవిచక్షణ గుణ స్తవనీయ చర్య**

**దీక్షాదినియమవైదిక మంత్రతంత్ర**

**దక్షిణాసాంగ శతక్రతుయాజి** అని, *రఘునాథ నాయకాభ్యుదంలో* ఉంది. కాబట్టి అతడు వంద క్రతువులను నిర్వహించాడని అర్థం. *విజయ రాఘవ చంద్రికా విహారాన్ని* రాసిన కామరసు వెంకటపతి తనని తాను 'సోమయాజిగా' వ్యవహరించుకున్నాడు. 'సోమయాజి' అనేది వంశపారపర్యం కాదు. 'సోమయజ్ఞం' చేసిన వారినే ఈ పేరుతో పిలుస్తారు. (ఉదా. తిక్కన,

'సోమయాజి తిక్కనగా' పేరు పొందాడు, కాని అతని కుమారుడు కొమ్మనను మాత్రం కొమ్మననే అనేవారు) కాబట్టి వెంకటపతి సోమయాజి సోమయజ్ఞం చేసి ఉండవచ్చు.

యజ్ఞ యాగాలు చేయడం అనేది సామాన్యమైన విషయం కాదు. యజ్ఞం చేసే వారు వేదాలను చదివి ఉండాలి. ఇక యజ్ఞశాల నిర్మాణం, యజ్ఞలను చేసిన తర్వాత అన్నదానం, అధర్వులకు దక్షిణ మొదలైనవి చాలా వ్యయంతో కూడుకున్నవి. అందువల్ల యజ్ఞం చేయడానికి బ్రాహ్మణులు రాజుల దగ్గర అధిక మొత్తంలో ధనాన్ని స్వీకరించేవారు. యజ్ఞహోమ ధూపాలతో మేఘాలు ఉత్పన్నమై వర్షం కురుస్తాయి. దీని వల్ల భూమి సస్యశ్యామలమవుతుంది. రాజ్యం సిరి సంపదలతో తులతూగుతుంది. అందుకే నాయక రాజులు బ్రాహ్మణుల పైన, యజ్ఞయాగాదుల పైన, వైదిక కర్మల పైన ప్రత్యేక శ్రద్ధ వహించేవారు.

## 2.2. 7 గో మాహాత్మ్యం

**"గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యమ్"** అనే సూక్తి ననుసరించి బ్రాహ్మణ మాహాత్మ్యం, గోమాహాత్మ్యంతో దక్షిణాంధ్ర వాఙ్మయ యుగం వర్ధిల్లింది. లింగనముఖి కామేశ్వరి రచించిన *ధేనుక మాహత్మ్యం*లో గోవుల యొక్క మాహత్మ్యం వివరించాడు. ఈ కాలంలో సామాన్యులు పశువులను కాసేవాళ్ళు. ఇవి దృంఢంగా చాలా ఎత్తు ఉండి, పోడవైన కొమ్ములను కల్గి, పొగరెక్కిన ఆవేశంతో పెద్ద పెద్ద రంకెలు వేస్తూ, తమ కొమ్ములతో గట్లను, పొలాలను, ఒడ్డులను కుమ్ముకుంటూ ఆడ ఆంబోతుల సంగమాన్ని కోరుకునేవి. అంటే ఈ కాలంలో పశువులకు కూడా విపరీతమైన శృంగార వాంఛలుండేవని కవి భావన.

**ఉ. కన్నులడాలు కుంతముల కై వడి వింతలు చూపుకాపులే**
**యన్నులమోవి బింబఫలమంచును చేర దలంచి మించి పై**
**రేన్నుల ముక్కులం గమిచి యింపుగ బెంటుల నంటి చూడిక**
**గ్రన్నన నేగురామ చిలుకల్ రహి నఖులు సాచు జెంగట**[90]

---

[90] *సత్యభామా సాంత్వనం. 4-69*

ఆంధ్ర వాఙ్మయంలో గోవు యొక్క సత్య సంవధను నిరూపించే కథ ఒకటి, *భోజ రాజీయంలో* ఉంది. కానీ ప్రత్యేకంగా ఆవుల యొక్క మహాత్మ్యాన్ని నిరూపించే రచనలు లేవు. కానీ అలాంటి రచనలు దక్షిణాంధ్ర యుగంలో వెలువడటం ఒక ప్రత్యేకత.

## 2.2. 8 దేవాలయ ఉద్ధరణ – దేవతా భక్తి

నాయకరాజుల కాలంలో దేవాలయాలు, క్షేత్ర స్థలాలు ఉన్నత స్థితిలో ఉండేవి. విజయనగర రాజుల లాగానే తంజావూరు నాయక రాజులు, దేవాలయాలకు శాశ్వతంగా తమ జీవిత చరమదశ వరకు సేవలు చేశారు.

నాయకరాజులలో ఆద్యుడైన చిన్న చెన్నప్ప నాయకుడు శ్రీశైలంలో ప్రాకార సోపానావళిని నిర్మించాడు. వృద్ధాచలంలో ప్రసాద మండపాలను నిర్మించాడు. గో పర్వతానికి పూజా విశేషాధి ప్రాముఖ్యతను కల్పించాడు. చెన్నప్ప కుమారుడు అచ్యుతప్ప నాయకుడు శ్రీరంగపతికి సింహాసన ప్రణవమయంబగు పసిడి సజ్జ దేవాలయానికి కష్టమ ప్రాకారం– గోపురం నిర్మించాడు. అంతే కాకుండా రత్నాంగధ కిరీటాన్ని, అభయ హస్తాన్ని సమర్పించాడు. అచ్యుతప్ప నాయకుని గురించి చేమకూర వెంకట కవి ఈ విధంగా పేర్కొన్నాడు.

**శ్రీరంగేశుడు వచ్చి, యచ్యుతధరిత్రీ భర్తయై, భాగ్యరే**

**ఖారూఢిన్విఅసిల్లి తాన తనకుం గైంకార్యముల్ చేసెగా**

**కే రాజైనను జేయగా గలిగెనే యిట్లే విమానం బహో**

**భూ స్నిగ్ధముగా మహామణి మాయయిల్గా గిరిటదులున్**

అచ్యుతప్ప నాయకుడు శ్రీరంగనాధుని కొలిచేవాడు. తన కుమారుడైన రఘునాథ నాయకునికి రాజ్యం అప్పగించి చరమదశలో శ్రీరంగ క్షేత్రమందే గడిపాడని *సాహిత్య రాత్నాకరాది* గ్రంథాల వలన తెలుస్తుంది.

రఘునాథ నాయకుడు కృతాయుగంలోని రఘునాథుని అవతారంగా కీర్తి పొందాడు. తనకు ఇష్టదైవమైన రామచంద్రుని రమణీయ వాగ్రచన పుష్పలతో పూజించాడు. *రామాయణాన్నే* కాక, *రామాయణ* కర్తయిన *వాల్మీకి చరిత్రను* కూడా రచించి, శ్రీ రామచంద్రుడికే అంకితం ఇచ్చాడు. తనకు కలిగిన సాహితీ సౌష్టవం, రచనా శక్తి, శ్రీరాముని కటాక్షం వల్లనే లభించిందని ఈ విధంగా పేర్కొన్నాడు.

**ఇది శ్రీరామచంద్ర సాంద్రకరణ కాటాక్షాలబ్దసిద్ద సారస్వత**

**విశేష నిరర్గళ వాగ్వైభావాశేష సరస సాహిత్య కళాభోజ**

ఇతడు తన చనలన్నింటిని శ్రీరామచంద్రునికే అంకితమిచ్చాడు. వీటితో పాటు శ్రీరామ విగ్రహన్ని, రామసేతు, శ్రీరంగ, విజయ రాఘవ పురి, కుంభకోణాది స్థలాలను ప్రతిష్టించినట్లు అతని గద్య రచనల వల్ల తెలుస్తుంది

దక్షిణాంధ్ర యుగంలో తంజావూరును పాలించిన నాయక రాజుల కాలంలో సుప్రసిద్ధ దేవాలయ ఉద్దరణలు బాగా జరిగాయి. కాని మధురను పాలించిన నాయక రాజుల కాలంలో దేవాలయ ఉద్దరణ జరిగినట్లు కనిపించదు, కాని ప్రసిద్దమైన దేవాలయాలను కేంద్రంగా చేసుకుని చాలా విరివిగా రచనలు వెలువడ్డాయి. పచ్చకప్పురపు తిరువేంగళ కవి రాసిన *చొక్కనాథ చరిత్ర,* చెంగళ్వ కాళకవి *రాసిన రాజగోపాల విలాసం*, విజయరంగ చొక్కనాథుడు రాసిన *మాఘ మాహత్మ్యం, శ్రీ రంగ మాహత్మ్యం*, రేవురి అనంతయ్య రచించిన *వృద్ధచల మాహత్మ్యం*, బాల కవి అనంతయ్య రచించిన *శ్రీముష్ణ మాహత్మ్యం*, వెలగపూడి కృష్ణయ మాత్యుడు రాసిన *సేతు మహత్మ్యం*, తిరుమల కవి రాసిన *చిత్రకూట మహత్మ్యం*, భద్రకవి రాసిన *గజారణ్య క్షేత్ర మహాత్మ్యం*, నంజరాజు రాసిన *కాశీ మహమార్థ దర్పణం,* కళువే నంజ రాజు రాసిన *గరళపురి మహాత్మ్యం, హాలస్య మహాత్మ్యం, గౌతమి మహాత్మ్యం* రాసిన అల్లమరాజు బాపయ్య, *జగన్నాథ మహాత్మ్యం* రాసిన రామయ్యగారి సూరయ్య, *జాహ్నవి మహాత్మ్యం* రాసిన ఏనుగు లక్ష్మణకవి, *కార్తీక మహాత్మ్యం* రాసిన కుందుర్తి వేంకటచలం మొదలైన రచనలు. వరకు క్షేత్ర స్థలాలపైన రఘునాథ నాయకునికి మక్కువ ఎక్కువని అతడు రాసిన *వాల్మీకి చరిత్ర* ద్వారా తెలుస్తుంది. *వాల్మీకి చరిత్రలో* సంస్కృత మూలంలో లేని క్షేత్ర వర్ణనలను తెలుగులో ప్రత్యేకంగా రాశాడు. సప్తరుషులు వైకుంఠంలో శ్రీనారాయణుని సేవించి, తిరిగి

హిమవత్పర్వత ప్రాంతానికి వెళ్ళినప్పుడు భరత వర్షంలో మొదట దక్షిణ ప్రాంతాన్ని దర్శించుకుని, ఉత్తర ప్రాంతాలకు వెళ్లారని రఘునాథ నాయకుడు రాశాడు. ఇందులో వారి దర్శించుకున్న స్థలాలు.

1. గజతీర్థం– ఇది తామ్రపర్ణి నది సంగమ తీర్థానికి దగ్గరలో ఉంది. గజేంద్రునికి మోక్షం కలిగిన పుణ్యతీర్థం ఇక్కడే.

2. బాలకృష్ణ తీర్థం– ఇది గజ తీర్థం తర్వాత ఉంటుంది.

3. రామసేతు– జగత్ప్రసిద్ధమగు రామేశ్వరం. పవిత్ర స్థలాలు– చక్రతీర్థం– బేతాళ వారధి– పాపవినాశిని– సీతా సరస్సు– మంగళ తీర్థం– అమృత వాటిక– లక్ష్మణ తీర్థం– రామతీర్థం – శంకు చక్ర జటా తీర్థాలను గురించి రఘునాథ నాయకుడు పేర్కొన్నాడు.

4. శ్రీరంగం– ఇది నాయకునికి ఇష్టమైన క్షేత్రం. ఈ క్షేత్ర ప్రశంస పది పద్యాలలో ఉంది.

5. తంజావూరు– ఇది ఇతని రాజధాని. ఇక్కడ బృహదీశ్వరస్వామిని, నృసింహస్వామిని, యానందవల్లి సుందరేశ్వర స్వామిని గురించి పేర్కొన్నాడు.

6. చిదంబరం – కనక సభ; తిల్ల గోవిందరాజులు; నటరాజ వర్ణన.

7. అరుణాచలం – అరుణాచలేశ్వరుడు.

8. కంచి – వరదరాజు, ఏకామ్రేశ్వరుడు.

9. వెంకటాచలం – తిరుపతి క్షేత్రం. వెంకటేశ్వరుని వర్ణన 7 పద్యాల్లో ఉంది.

10. అహోబిలం – నృసింహ స్వామి.

11. శ్రీ కాశి క్షేత్రం – విశ్వనాథుని వర్ణన. మొదలైన అనేక దేవాలయాలను రఘునాథ నాయకుడు గురించి తన కావ్యంలో ప్రస్తావించాడు. [91]

విజయ రాఘవ నాయకుడు రాజగోపాల స్వామికి అత్యంత ప్రియ భక్తుడు. మన్నారు గుడిలోని రాజగోపాల స్వామికి రత్నంగి, రత్నకిరీటం, దివ్య రత్న భూషణాలను భక్తి వినయంతో సమర్పించాడు.

---

[91] *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం. 175*

అంతేకాకుండా ఆలయానికి గోపురాలను, ప్రాకారాలను నిర్మించాడు. రాజగోపాల స్వామికి ప్రతి సంవత్సరం జరిగే పాల్గునోత్సవ తిరునాళ్లకు, తానే స్వయంగా కైంకార్యం చేయడంతో పాటు ఆ ఉత్సవ సందర్భంగా రగడల తోనూ, చౌ పదాలతో వర్ణించేవాడు. రాజగోపాలును గురించి దండకాలు, వేడుకోలు, విన్నపాలు, దరువులు రచించి, తాను మన్నారుదాస భక్తుడినని ప్రజా లోకానికి తెలియజేయడానికి తన విగ్రహన్ని రాజగోపాల స్వామికి ఎదురుగా నిర్మించుకున్నాడు.

నాయకరాజుల తర్వాత పాలించిన మహారాష్ట్ర రాజులలో శహాజీ మహారాజు కూడా త్యాగేశ భక్తుడు. ఈ త్యాగేశుడు తిరువాయురు క్షేత్రంలో వెలిసిన శివమూర్తి. శహాజి కృతులన్నీ ఈ దేవుడికే అంకితమిచ్చాడు. అంతేకాక ఈ దేవుని ఉత్సవాలకు సంబంధించిన *శంకర పల్లకి సేవ ప్రబంధం* అనే గేయ నాటకాన్ని రచించి, ఇది శాశ్వతంగా ఆ దేవుని ఎదుట ప్రదర్శించడానికి, పది పుట్ల భూమిని దానం చేశాడు.

బెంగుళూరును నిర్మించిన పెద కెంపరాయుని కాలంలో కూడా చాలా విరివిగా దేవాలయాల నిర్మాణాలు జరిగాయి. ఇతడు గవిపురంలో గంగానాధీశ్వర ఆలయాన్ని కట్టించాడు. నేడు బసవగుడిగా పిలువబడుతున్న బసవేశ్వరుడి గుడిని కట్టించి, అందులో బసవేశ్వరుని ప్రతిష్టించినది ఇతడే. ఈ గుడి చుట్టూ దొడ్డ విఘ్నేశ్వర స్వామి, నందీశ్వర స్వామి, ఆంజనేయ స్వామి, మల్లిఖార్జున స్వామి దేవాలయాలను ప్రతిష్టించాడు. ఇతడు నిర్మించిన దేవాలయాలలో ప్రసిద్ధమైనది మాత్రం హల్సూరులోని సోమేశ్వరాలయం. ఈ దేవాలయానికి ఒక ప్రసిద్ధమైన కథ ఉంది. స్వామి వారు కెంప రాయులకు కలలో కన్పించి, అక్కడ ఒక స్థలంలో తవ్వితే అధిక సంఖ్యలో ధనం దొరుకుందని, దానితో దేవాలయం కట్టించమని చెప్పి అదృశ్యమయ్యాడు. మరుసటి రోజు కెంపరాయలు అక్కడ త్రవ్వగా ధనంతో పాటు శివలింగం కూడా బయట పడిందంట. ఆ ధనంతోనే ఆ దేవాలయాని కట్టించి, స్వామివారిని అందులో ప్రతిష్టించినట్లు ఇతడు రాసిన *గంగా గౌరి సంవాద* రచన ద్వారా తెలుస్తుంది. ఇతని కుమారుడు ఇమ్మడి కెంపరాయుడు బెంగుళూరులోని బల్లాపరపు పేటలో ఉన్న రంగనాథ స్వామి దేవాలయం నిర్మించాడు.

## 2.2. 9 కనకాభిషేక సత్కారం – కవి గౌరవం

కనకాభిషేక సత్కారం పొందడం సామన్యమైన విషయం కాదు. కనకాభిషేకం పొందాలంటే కవికి లేదా కవయిత్రికి లోకోత్తర విషయాలపై అవగాహన, సనాతన గ్రంథాలపై పట్టు ఉండాలి. కనకాభిషేకం పొందే కవి లేదా కవయిత్రికి బిందెలతో బంగారు నాణేలను స్నానం చేసే విధంగా పోస్తారు. కింద పడిన నాణేలను అక్కడున్న వారికి పంచిపెడతారు. ఇక్కడ కవి ప్రతిభకే గౌరవం కాని కనకానికి కాదు. ఇలాంటి గౌరవాన్ని తెలుగు సాహిత్య చరిత్రలో మొదటి సారిగా విజయ నగర చక్రవర్తి రెండవ దేవరాయలచే శ్రీనాథ మహాకవి కనకాభిషేకం పొందాడు. వ్యాఖ్యాత చక్రవర్తి మల్లినాథసూరికి సర్వజ్ఞ సింగ భూపాలుడు కనకాభిషేకం చేశాడు. విజయనగర సామ్రాజ్యం పతనమైన తర్వాత, తెలుగు నాయిక రాజులు దక్షిణ దేశానికి తరలిపోయి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసుకున్నారు. అందులో ముఖ్యంగా తంజావూరిలో రఘునాథ, విజయరాఘవులు మహాదైశ్వర సంపన్నులై ప్రాచీన హైందవ రాజ్య మర్యాదలను పాటించారు. తమకు పూర్వులైన విజయనగర రాజులు సార్వభౌమ కదన వీరులే కాక కవిత్వ పోషకులు కూడా. వారి చలువతో సంక్రమించిన రాజ్యాన్ని స్థిరపరుచుకొని, శత్రురాజ్యాలను అణిచి వేసి శాంతియుతులై, వారిలాగే వీరు కూడ కవిపండిత పోషణతో పాటు స్వయంగా కవులైనారు. రఘునాథుడు తన తండ్రి చేత కనకాభిషేక సత్కారం పొందాడు.[92]

రాఘునాథ నాయకుడు తన ఆస్థానంలోని మధురవాణికి కనకాభిషేకం చేశాడు. దానికి ***ప్రౌఢ శ్రీరఘునాథ నాయక కృత స్వర్ణాభిషేక క్రియాదీవ్యోద్యన్మతి*** అని మధురవాణి తన *రామాయణ సార కావ్య తిలకం*గద్యలలో కృతజ్ఞతను తెలిపింది.

సుధీంద్రుడను మధ్వయతీంద్రునకు కనకాభిషేక గౌరవం రఘునాథ నాయకుని కొలువు కుటంలో జరిగినట్లు నారాయణ కవి *రాఘవేంద్ర విజయం*లో పేర్కొన్నారు.

తండ్రిలాగే విజయరాఘవుడు కూడా తెలుగు సాహిత్యం కోసం విశేషమైన సేవ చేశాడు. తన ఆస్థానంలో ఉన్న రంగాజమ్మకు కానకాభిషేక సత్కారం చేసి ఆమెను సంతృప్తి పరిచాడు. మహారాష్ట్ర రాజులు కూడా ఇలాంటి సాంప్రదాయానే పాటించారు. సంగీత సాహిత్యాలలో దిట్టయినా శహాజీ

---

[92] *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం.465*

మహారాజు తన ఆస్థానంలో 'ఆంధ్రపాణిని' బిరుదంకితుడైన నివర్తి శేషాచల కవికి కనకాభిషేకం చేశాడు. కుందుర్తి గోవిందయ్య *భారతీ పరిణయం* అనే కావ్యాన్ని వీర వెంకటరాయలకు అంకితం ఇచ్చి కనకాభిషేకం చేయించుకున్నట్లు ఆరుద్రగారు పేర్కొన్నారు[93]. ఆంధ్రభూమిని విడిచిపెట్టి, శుద్ధ ద్రావిడ దేశంలో రచనలు చేసిన తెలుగు కవులకు, కళాకారులకు దక్షిణాంధ్ర యుగం రంగస్థలమైంది.

## 2. 3 వర్ణ వ్యవస్థ

సమాజంలో బ్రాహ్మణులకు గౌరవ స్థానముండేది. బ్రాహ్మణులలో కూడా అనేక ఆర్థిక పరమైన అంతరాలుండేవి.

వీరి తర్వాత సమాజంలో ద్వితీయ స్థానంలో వైశ్యులుండేవారు. వీళ్ళు దేశి వ్యాపారాన్ని చేసేవారు. వైశ్యులకు ప్రత్యేకమైన స్థావరాలు, సంఘాలుండేవి. ఈ సంఘానికి శెట్టి అధ్యక్షుడిగా ఉండి, స్థానిక మండపాలలో సమావేశాలు నిర్వహించేవారు. ప్రతి సంఘానికి కొన్ని ప్రత్యేకమైన లాంఛనాలుండేవి. వీళ్ళలో కొందరు ప్రభుత్వానికి చెల్లించే సుంకాలను వసూలు చేసేవారు. వీళ్ళు పూర్వ కాలం నుండే అరబ్బ్, ఇరానీ, బర్మా, కంబోడియా, ఇండోనేషియా, శ్రీలంక మొదలైన దేశాలతో వర్తక వ్యాపారాలు చేస్తుండేవారు. వీళ్ళు ఎక్కువగా ముత్యాలు, రత్నాలు, పగడాలు, వెండి మొదలైన వస్తువులతో వ్యాపారం చేసేవారు. వీళ్ళలో కొందరు వడ్డీ వ్యాపారం చేస్తూ, అధిక వడ్డీలను తీసుకుంటూ అపారమైన లాభాలను పొందుతుండేవారు. వైశ్య కులంలో ఏవైనా సమస్యలు వస్తే, వాళ్ళలో వాళ్ళు పరిష్కరించుకునేవారు. వీళ్ళు చేసిన నేరాలు రాజుల విచారణలోకి వచ్చేవి కావు. వీరు చేసే వ్యాపారాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండటానికి రాజులకు, ఉన్నతోద్యోగులకు బహుమతులు, లంచాలిచ్చేవారు. లాభం లేకుండా చిన్న పని కూడా చేసేవారు కాదు. లంచాలివ్వడం, తీసుకోవడం రాజ్యంలో ఒక సాంప్రదాయంగా మారిపోయింది. దీనిని బట్టి సమాజంలో ఉన్నతమైన వర్గాలవారు రాజులకు, పరిపాలనకు చాలా దగ్గరగా [94]ఉండేవారని తెలుస్తుంది. ఉన్నత వర్గాల మధ్య నిరంతరం పరస్పరమైన పోటీ ఉన్నప్పటికి, వీళ్ళలో వీళ్ళకు సహాయ సహకారాలుండేవి.

---

[93] *సమగ్రాంధ్ర సాహిత్యం*. 891

[94] *ఆంధ్రుల సంస్కృతి– చరిత్ర. 182*

మూడవ వర్గంలో శూద్రులుండేవాళ్ళు. వీళ్ళలో కూడా అనేక ఉపకులాలుండేవి. ఒక్కోక్క కులానికి ఒక్కోక్క రకమైన కట్టుబాట్లుండేవి. వీళ్ళకు విద్యాధికారం ఉండేది కాదు. తమ కులానికి చెందిన వాళ్ళను మాత్రమే వివాహం చేసుకోవాలి. సహపంక్తి భోజనాలు చేయడం నిషిద్ధం. ప్రతి కులానికి కులపెద్ద ఉంటారు. ఇతనిని రాజు లేదా ఉన్నతోద్యోగులు నియమిస్తారు. కులానికి సంబంధించిన పన్నులుండేవి. కులపెద్దలు పన్నులను వసూలు చేసేవారు. శూద్రుల్లో ఎక్కువమంది కౌలు వ్యవసాయదారులు, కూలీలే ఉండేవాళ్ళు. రాజ్యానికి వచ్చే ఆదాయం చాలా వరకు వ్యవసాయంపైనే ఆధారపడి ఉండేది. రాయల కాలంలో 12 రకాల కులాలు ఉన్నట్లు పేర్కొన్నారు. వాళ్లలో 1. కరణం 2. రెడ్డి 3. తలారి 4. చాకలి 5. మాదిగ 6. మంగలి 7. వడ్ల 8. కంసాలి 9. పురోహితులు 10. నీరడి (అంటే చెరువులో పంటలకు నీటిని పెట్టేవారు) 11. కుమ్మరి 12. కమ్మరి. నాయక రాజుల కాలం నాటికి ఈ కులాలలోని కొందరు సంపన్నవర్గాలలో చేరారు. మరికొందరు తక్కువ కులాలకే పరిమితమయ్యారు. పురోహితులు ఆయగాండ్లలో చేరారు. రెడ్లు, కమ్మ, వెలమలు తర్వాత కాలంలో సైనికులుగా, అమర నాయకులుగా, పన్ను వసూలు చేసే గుత్తేదారులుగా నియమించబడ్డారు. తర్వాత కాలంలో మరికొన్ని ఉప కులాలేర్పడినట్లు ముద్దుపళని రాసిన *రాధకా సాంత్వనం* ద్వారా తెలుస్తుంది.

**సీ. ధర బెస్త నేస్తంబు, తొరసాలె పద్దులు**
**వెలయాలికూరిమి విటులమాయ**
**మగసాలె నిజమును జగలోభీయావియ**
**గలుబొమ్మలిగింతగి కాకితెలుపు**
**కోమటిసత్యంబు గొల్లనిరసికత**
**కాముకజనులజ్జ ఖలుని కరుణ**
**చోరస్వదేశంబు జూదరిధర్మంబు**
**తగవరిమోమోట మాలసునిరతి**[95]

[95] *రాధికా సాంత్వనం. 4– 79*

గొల్ల, కురుమలు గొర్రెలను, పశువులను కాసేవారు. పద్మశాలీలు బట్టలు నేసేవారు. కమ్మరి కులానికి చెందినవాళ్ళు ఆయుధాలను, వ్యవసాయ పనిముట్లను తయారు చేసేవారు. కుమ్మరి కులానికి చెందిన వాళ్ళు కుండలు తయారు చేసేవారు. క్షురక పనిని మంగలి వాళ్ళు చేసేవాళ్ళు.

ఈ కాలంలో ఏ వర్గాల వారు, ఆయా వర్గాలకు, ఆయా కులాలకు చెందిన స్త్రీలతోనే సంబంధాలు పెట్టుకునే వాళ్ళు. శూద్ర జాతికి చెందిన వాళ్ళు, కేవలం శూద్ర కులానికి చెందిన వాళ్ళతోనే జీవించాలి. కులం కట్టుబాట్లు బలంగా ఉండేవి.

**మ. చరియింపంగదొడంగి రందు బరహో సశ్రేష్ఠుడై జ్యేష్ఠు డా**
**పెరిమెం బట్టి కథ ల్వచింపుచు దనుం బిల్పించు బిల్వంగ ని**
**ద్ధర బెంపొందె దృతీయ దోహటపువింతల్ చూపుచుంగుక్కల**
**మారుగెం జేరే జాతుర్థ దంత్యకుల భామ పేరు సార్థంబుగ[96]**

ఐదో కులంగా అస్పృశ్యులు చెప్పబడ్డారు. వీళ్ళను సమాజంలో భాగం చేసేవారు కాదు. వీళ్ళకు సమాజంలో గౌరవముండేది కాదు. వీరి నివాసాలు గ్రామాలకు బయటుండేవి. వీళ్ళు తప్పులు చేస్తే శిక్షలు చాలా కఠినంగా ఉండేవి. వీళ్ళ చేత ఉన్నత వర్గాల వారు వెట్టి చాకిరి చేయించుకునేవారు. వీరికి ప్రశ్నించే హక్కు ఉండేది కాదు. ఇతర కులాల బావుల దగ్గర నుండి అనుమతి లేకుండా నీళ్ళను తీసుకోకూడదు. దేవాలయంలోకి ప్రవేశం నిషిద్ధం. వీళ్ళలో మాల, మాదిగ అనే రెండు శాఖలు ఏర్పడ్డాయి. ఈ కులాల మధ్య వివాహం నిషిద్ధం. ఎవరి కుల సభలు వాళ్ళకే. వీళ్ళు ఉన్నత పదవులకు అనర్హులు. వీళ్ళలో చాలా మంది అడవులలో తిరుగుతూ, బందిపోటు దొంగలుగా చలామణి అయ్యే వారు. యాత్రికులను, భక్తులను పీడించి వారి దగ్గరుండే సొమ్ములను దోచుకునేవారు. మాదిగ కులానికి చెందిన వారు చెప్పులను కుట్టడం, తాళ్ళను పేనడం వంటి వృత్తి పనులు చేసేవారు.

---

[96] *సత్యభామా సాంత్వనం. 4-21*

విజయనగర సామ్రాజ్యంలో 'క్షత్రియులనే' పదం కనిపించదు. వీళ్ళు సాధించిన విజయాలను బట్టే 'క్షత్రియులని' గౌరవించడం జరుగుతుంది. విజయనగర రాజులు కులం రీత్యా శూద్రకులానికి చెందినవారు. కర్మకాండలను చేయడం వలన, బ్రాహ్మణులకు భూములను, గ్రామాలను దేవాలయాలను నిర్మించడం వలన క్షత్రియులుగా గుర్తింపబడ్డారు. వీళ్ళు జయించిన రాజ్యాలలో వీళ్ళ కుటుంబీకులకు, లేదా వీళ్ళకు సంబంధించిన బంధువులనే చాలా వరకు రాజ ప్రతినిధులుగా, సామంత రాజులుగా నియమించేవారు.

## 2. 4 సాంఘిక వ్యవస్థ

విజయ నగరాన్ని పాలించిన నరసింహరాయల కాలంలో (క్రీ. శ 1505-09) వచ్చిన **లుడోవికోడే వార్థేమా** అనే ఇటలీ యాత్రికుడు, ఇతనికి సమీప కాలంలో విజయనగర రాజ్యంలో నివసించిన **దార్తే బార్బోసా** అనే పోర్చుగీసు యాత్రికుడు, కృష్ణదేవరాయల కాలంలో విజయనగర సామ్రాజ్యం అంతటిని పర్యటించిన **డోమింగ్ పయొస్** అనే పోర్చుగీసు యాత్రికుడు, 1563-67వ సంవత్సరంలో వచ్చిన వెన్నిస్ యాత్రికుడు **సీజర్ ఫెడరిక్** మొదటి శ్రీరంగ రాయలు కాలంలో వచ్చిన ఇటలీ యాత్రికుడు **షిలి ప్రే సాస్సేటి**వంటి విదేశీ యాత్రికుల రచనల ద్వారా నాయక రాజుల కాలంలో వెలువడిన రచనల వలన ఈ కాలంలోని సాంఘిక, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక వ్యవస్థల గురించి తెలుస్తుంది.

దక్షిణాంధ్ర యుగంలో వెలువడిన సాహిత్యం నీతి బాహ్యమైనది కాదని, కవులు పాతివ్రత్యం కంటే వ్యభిచారానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారని చెంచయ్య, భుజంగరావు, జయంతి రామయ్య పంతులు వంటి వారి ఈ కాలంలోని సాహిత్యాన్ని వ్యతిరేకించారు. నాయక రాజుల కాలంలోని కవులు శృంగారానికి పెద్ద పీట వేశారు. కవులు నాయక రాజుల ఆస్థానంలో ఉంటూ, వాళ్ళు చేసే విలాసాలను వర్ణిస్తూ, రచనలు చేసే వారు. రాజుల వర్ణనలు ప్రధానంగా లేని కవులకు రాజాస్థానాలలో ఆశ్రయం లభించడం సాధ్యం అయ్యేది కాదు. భోగించడమే జీవన పరమావధి అని వీరి భావన. ఈ కాలంలోని స్త్రీలు ఏడ్చిన, నవ్విన, తుమ్మిన కవులకు కావ్య వస్తువే. కాబట్టి ఈ యుగంలో వెలువడ్డ సాహిత్యంలో చాలా వరకు శృంగారపరమైన సాంఘికాంశాలు ఎక్కువగా కనిపిస్తాయి.[97]

---

[97] *ఆంధ్రుల సాంఘిక చరిత్ర. 182-185*

ఈ కాలంలో గృహాలను అన్ని ఋతువులకు అనుకూలంగా నిర్మించుకునేవారు. గృహాలకు ఇరువైపులా అరుగులు, కంబాలు బొమ్మలుతో ఉండేవి. గోడలపై చిత్తరువులు, ప్రతి ఇంటికి ఒక పూల తోటుండేది. అందులో కొలను, దాని పక్కనే కృత్రిమంగా తయారు చేసిన కొండలు, పైకి ఎక్కడానికి మెట్లు, జలధార యంత్రాలుండేవి. ప్రతి ఇంట్లో చిలుకలు, హంసలు, నెమళ్లు, పావురాలు, మొదలైన పెంపుడు జంతువులుండేవి. ప్రత్యేకించి చిలుకలకు బంగారంతో ఏర్పాటు చేసిన పంజరాలుండేవి.

**ఉ.** **అందలిమూలరాపనుల యందపుఁ జిత్తరు లోప్పు సెజ్జలన్**
**కెందలి రాకు బోం డ్లు మరు కేలి యొన ర్పగ సేద దేర్చు బో** [98]

నగరం ఎటు చూసిన వెండి రేకులతో కూడిన మేడల సముహలు, కుంకుమ సరస్సులు, చల్లని కర్పూర ప్రవాహంతో కూడిన దీవులు, దారి గుండా విలువైన వజ్రాలు, జాతిరత్నలతో కూడిన వీధులు, పువ్వులతో కట్టబడిన చాందినీల మార్గాలు. పచ్చ తోరణాలతో కూడిన రాజ మార్గాలుండేవి. ఈ సుందరమైన ప్రదేశాలను చూస్తే లక్ష్మీదేవి నాట్యం చేస్తుందా? అనే అనుమానం వస్తుంది.

**తే. గీ. నిచ్చలును మేచ్చ నగుగచ్చు హెచ్చువీలు**

**రవలపచ్చతోరణము లేరచ్చలందు**[99]

సామంత రాజులు, ఉన్నతోద్యోగులు, రాజుల గృహాలకు దగ్గర్లోనే వీళ్ళ గృహాలు నిర్మించుకునే వారు. రాజుల గృహాలు చాలా విశాలంగా ఉంటూ, ఏనుగులను చాలా దగ్గర దగ్గరగా కట్టేసేవారు. చతురంగా బలగాలను కోటలకు దగ్గరలోనే ఏర్పాటు చేసుకునేవారు. శత్రువు దుర్భేద్యాలకు అందకుండా ఎత్తైన కోటలను నిర్మించేవారు. లోపల అనేక కక్ష్యల వలయం కలిగి, ఒక్కొక్క కక్ష్యలో ఒక్కొక్క రకమైన ప్రత్యేక నిర్మాణాలుండేవి. లోపలి భాగంలో ప్రత్యేకించి సభ మండపముండేది.**"చుట్టును గట్టియుండు నొకచో నెడ మించుక లేకయుండద"** [100]

---

[98] *సత్యభామ సాంత్వనం.1- 121*

[99] *సత్యభామా సాంత్వనం. 2- 45*

[100] *విజయ విలాసం. 1-74*

మ.		పురసౌధాగ్రములందు రాసుతులతోఁ బూఁబోండ్లు కందర్పసం

గరముల్ సల్ప నెసంగులేసకినకూ కల్ వైజయంతంబున [101]

భారతీయ సంప్రదాయం ప్రకారం ఇంటికి వచ్చిన అతిథికి ముత్తైదువులు కస్తూరి, కుంకుమ ఇవ్వడం ఆచారం. ఈ ఆచార వ్యవహరాలు, దక్షిణాంధ్ర యుగంలో చాలా విరివిగా కన్పిస్తాయి.

**ఉ.		నావుడు సంతసించి యదునాథుడు కస్తూరి కుంకుమంబు క్రొం**

**బూవులు బోంట్లు దేహళికి బూసి యెసంగి నతండు నట్లు సం**[102]

నాయక రాజుల కాలంలో ఉన్న గుజ్జన గూళ్ళు, వెన్నెల కుప్పలు, గుజగుజరేకులు ఆటలను గురించి ముద్దుపళని తన కావ్యంలో పేర్కొంది. అంతేకాకుండా ఆడపిల్లలు తొందరగా వయస్సుకు రావాలని దేవతలకు మొక్కడం, చెంచువాళ్ళ నుండి మందులు తీసుకుని అమ్మాయిలకు తినిపించడం, శిరోజాలు బాగా పెరగడం కోసం రకరకాలైన నూనెలను తలకు అద్దడం, నరదోషం తగలకుండా దిష్ఠి తీయడం, స్నానం చేసిన తర్వాత సాంబ్రాణి ధూపం వేయడం, అమ్మాయిలు పుష్పవతి అయినప్పుడు చుట్టూ పక్కల వారికి వర్తమానం పంపడం, ముత్తైదువులతో పసుపు, నూనె, కుంకుడు కాయలతో తలంటు స్నానం చేయించి ఒడి నింపడం, మంత్రగాళ్ళను పిలిచి, భూతప్రేతాత్మలు ఇంట్లోకి రాకుండా ఇంటి చుట్టు బుడిదను చల్లించడం, చుట్టు పక్కల వారిని పిలిచి పంక్తి భోజనాలను చేయడం, అత్తవారింటికి అల్లుడ్ని కూతుర్ని తీసుకెళ్ళడం, అమ్మాయి వారి బంధువులతో కలిసి భోజనాలను చేయడం, బయటికి వెళ్ళేటప్పుడు శకునాలను, జాతకాలను చూడటం ఈ కాలంలో చాలా ఎక్కువగా కనిపిస్తాయి. "**ఆ చక్కని బాలుడు నా**" [103] అంతే కాకుండా ఈ కాలంలోని రాజులు ధనాధిపతిలు. నిరంతరం అష్టభోగ సుఖాలను అనుభవిస్తూ జీవితాన్ని గడుపుతూండేవారు.

***సీ.		మాటికి నింపు తమ్మర సంపు జిగి పెంపు***

---

[101] *సత్యభామ సాంత్వనం.1– 120*

[102] *సత్యభామా సాంత్వనం. 2– 42*

[103] *విజయవిలాసం. 1– 177*

*తహతహ జరియింపు దాసిగుంపు*

*నిలమూద నొత్తునంఘులల జొత్తు*

*లోగి డీలుపడి గాట ముగరాలు ముడి పూలు* [104]

దక్షిణాంధ్ర యుగంలో స్నానం చేయకుండా అన్నం తినడమనే సంప్రదాయం లేదు. స్నానానికి సంప్రదాయం ప్రకారం కుంకుమపువ్వు, పన్నీటిని వాడేవారు. స్త్రీ, పురుషులు ఇద్దరూ పన్నీటి స్నానం చేసేవారు. బ్రాహ్మణులు ఆచారం ప్రకారం చన్నీటి స్నానం చేసేవారు. మిగిలిన వర్ణాల వాళ్ళు వేడి నీటితో స్నానం చేసేవారు. ఈ కాలంలో అంతఃపురంలో రాణులకి ప్రత్యేక జల క్రీడలుండేవి.

ఉదయాన్నే లేచి, పువ్వులతో, సుగంధ ద్రవ్యాలతో తయారు చేయబడిన మైపిండితో స్నానం చేసేవారు. కొందరు నిత్యం అభ్యంగన స్నానం చేసేవారు. స్నానానంతరం పలుచని వస్త్రాలు ధరించి, పూలదండలు ధరించేవారు. ఈ కాలంలో స్త్రీ పురుషుల మధ్య పెద్ద తేడాలుండేవి కావు. పురుషులకు కూడా స్త్రీల లాగే జడలుండేవి. పురుషులు కూడా సిగలో పూలను ధరించేవారు.**"సిగ సంపెగపూ లొసపరి"** [105] ఆభరణాలలో కూడా పెద్ద తేడాలుండేవి కావు. హారాలు, భుజకీర్తులు, ఉంగరాలు, వడ్డానం, కాళ్ళకు, చేతులకు కడియాలు, చెవులకు కుండలాలు, శిరోమణి మొదలైనవి స్త్రీ పురుషులు ధరించేవారు. కొన్ని మాత్రం ప్రత్యేకించి స్త్రీపురుషులకుండేవి. మగవారికి కిరీటం, ఆడవారికి ముక్కెర మొదలైనవి. విజయనగర రాజుల కాలంలో ఒక కాలుకు కడియం ధరించడం ఒక సాంప్రదాయంగా ఉండేది. ఈ పద్ధతినే వీరి సామంత రాజులు కూడా పాటించేవారు. ఈ కడియాన్ని 'గండ పెండేరం' అనేవారు. ***"నిలువుటద్దం బొంక నెలతుక దాల్ప"*** [106]

ఈ కాలంలో పురుషులు కూడా స్త్రీలతో పోటిపడి ఆభరణాలను ధరించేవారు. తల వెంట్రుకలను సిగలాగ కట్టుకొని పూలు ధరించేవారు. అవి జారిపోకుండా జంట రూమాలు కట్టేవారు. నుదురుపై కస్తూరి నామాన్ని పెట్టి, దానిపైన కుంకుమను పెట్టుకునేవారు. ఒక చేతికి ముత్యాలహారం, మరొక చేతికి చీనా గొలుసు ధరించేవారు. చెవులకు కర్ణభరాలు ధరించేవారు. చెవులకు జవ్వాది పూల పరిమళ ద్రవ్యాన్ని పుసుకునేవారు. శరీరంపై బంగారు వర్ణం కలిగిన దుప్పటి వంటి వస్త్రాన్ని

---

104 *సత్యభామ సాంత్వనం.1– 122*

105 *విజయ విలాసం.* 1–129

106 *రాఘునాథానాయకాభ్యుదయం.*1–584–617

ధరించేవాళ్ళు. ఆభరణాల విషయంలో రాజుల దగ్గర నుండి ప్రజల వరకు ఎవరికి తగ్గవి వాళ్ళు ధరించేవాళ్ళు. కమ్మలు, కాసులపేర, ముక్కెర, నడుముకు వడ్డాణం, కాళ్ళకు కడియాలను ధరించేవాళ్ళు. సామాన్యుల ఆభరణాలు వెండి లోహంతోనూ, స్త్రీమంతుల ఆభరణాలు బంగారు ఆభరణాలు ధరించేవాళ్ళు. ఈ ఈ కాలంలో పురుషులు కూడా చెవులకు పోగులను ధరించారు. బీదవారు మట్టి పూసలు, మట్టి గాజులు వేసుకునేవారు.

**తే. గీ. తళుకుజిగిమించి సరిగంచు తమ్మిపూల**

**వ్రాతపనిదుప్పటిని వల్లె వాటు వైచి**[107]

ఈ కాలంలో గంధపుష్పాల ప్రధానమైనవి. రాజ్యంలో సుగంధ ద్రవ్యాలకు, గంధ పుష్పాలకు ప్రత్యేకించి ఒక భాండాగారాలుండేవి. కస్తూరి, జవ్వాది, పునుగు, పచ్చ కర్పూరం, కుంకుమ పువ్వు, శ్రీ గంధం, పన్నీరు, ఆగరు మొదలైన సహజ సుగంధద్రవ్యాలతో నిరంతరం మునిగితేలేవారు. చివరికి గంధపుష్పాలను, నీళ్ళలో కలిపి ఇంటి ముందు చల్లుకునేవారు. సుగంధ ద్రవ్యాలు తయారు చేయడంలో తెలుగుదేశం ప్రసిద్ధి పొందింది.

పొలాలలోనే వివిధ రకాలైన పక్షులు నెమళ్ళు, హంసలు, చిలుకలు, కొంగలు సంచరించేవి. చెరుకు పంటలను చాలా విస్తృతంగా సాగు చేసేవారు. దీనితో పాటు వివిధ రకాలైనటువంటి ధాన్యాపు పంటలను పండించేవారు. ఈ కాలంలో పండిన పంటలను పక్షులు తినకుండా కాపాడడానికి శాలి గోపికలుండేవారు. పక్షులు రాకుండా పాటలు పాడుకుంటూ శబ్దాలు చేసేవారు. అంతేకాకుండా మొగలి పూలు, కలువ పూలు చాలా దట్టంగా పెరిగేవి. స్త్రీలే పొలానికి కాపలాగా ఉండేవారు. వీళ్ళు చాలా అందంగా ఉండేవారు. వీళ్ళ పెదవులు దొండపండ్లలాగా ఉండేవి. చిలుకలు దొండపండ్లని భ్రమ పడి వాళ్ళ చెంతకు చేరేవి.

**తే. గీ. కడగి సడలుచు మొగిలిపుప్పొడులు వీగె**

---

107 *సత్యభామా సాంత్వనం. 4-65*

## గమ్మనెత్తమ్మికలువపూదుమ్ము రేగె

సుగంధ ద్రవ్యాలే కాకుండా, పూలపై కూడా ప్రజలకు చాలా మక్కువుండేది. పాదరి, జాజి, విరజాజి, మల్లె, మొల్ల, సంపంగి, మొగలి, చెంగువ మొదలైన పూల తోటలను పెంచేవారు. ఈ కాలంలో పూల దండలను చాలా విరివిగా ఉపయోగించేవారు. ఇంటి తోరణాలకు పూల దండలను వేలాడదీసేవారు. స్త్రీలు తలలో పూలను చాలా ఒత్తుగా పెట్టుకునేవారు. శృంగారంలో పాల్గొనే సమయంలో, పడక వేళలో పాన్పుపై చాలా వరకు పూలతో నింపేవారు.

*సీ. పన్నీరు మేరువుల్, బాగాల తట్టలు*

*కలపంపుగిన్నెలు గంద పొడులు*

*ముడిపూలపొట్లముల్ పునుగుకరాటముల్*

*జవ్వాది బరిణె లాక్షారసంబు* [108]

ఆహార పానియాల విషయంలో ధనికులకు, సామాన్యులకు ఒకే విధంగా ఉండేవి. వరి అన్నం ఉన్నత వర్గాలకు మాత్రమే అందుబాటులో ఉండేది. పేద ప్రజలు కేవలం సజ్జలు, ఉళవలు, జొన్నలను ఆహారంగా తీసుకునేవాళ్ళు. బ్రాహ్మణులు శాఖహారాన్ని ఆహారంగా తీసుకునేవాళ్ళు. 'వరి అన్నం, చాయపప్పు, తాళింపు, కూరలు, చారు, నెయ్యి, పడపిందెలు, అప్పడాలు, చెరుకు రసాలు, కొబ్బరి నీళ్ళు, ఆవపచ్చళ్ళు, పాయసం, ఊరగాయలు' (వేంకటరాయశాస్త్రి, వేదం. 2012:302) ఈ కాలంలో పూటాకుళ్ళ ఇళ్ళు (భోజనశాల) ఉండటం మరో విశేషం.

ఈ కాలం వారు రుతువులకు అనుగుణంగా ఆహార పానీయాలను సేవించేవారు. పచ్చడులు, శాలి తాండులపు ప్రసాదం, బంగారు వర్ణం కలిగిన పప్పులు, అప్పడాలు, నువ్వుల పొడిలో వేయించిన కప్పరకోడి, కొబ్బెర కాయలతో తయారు చేసిన కూర, కరివేపకు తాలింపుతో చేసిన నేతి కోడి కూర, చక్కెర పాకంతో చేసిన సాలకోడి కూర, ఉల్లి ముక్కలు, వెల్లులి ముక్కలను కలిపి తయారు చేసిన

---

[108] *సత్యభామా సాంత్వనం. 4-65*

వేపుడుకోడి కూర, ఉలువ కోడి కూర, పన్నీరు పాయసం, వెన్న చక్కెరను చిలికించి తయారు చేసిన చేపల కూర, వడలు, చిక్కుడు కాయ కూరతో కలిపి వండిన రొయ్యలు, మాంసాహారులు, దొర మామిడి ముక్కలలో చేపలను కలుపుకుని తినేవారు. పేణీలు, మండెగలు, లడ్వాలు, పూర్ణ కలశాలు, వెన్న కజ్జాయాలు, మణుగు పువ్వులు, అతిసారలు, సారసత్తులు, కరి వడలు, దధివడలు, ఆమ్రపు వడలు, పప్పు కుడుములు, తెలికుక్కు రొట్టె, టెంకయరొట్టె, సంబారు రొట్టె, టెంకాయ పాలు, జిలకర సాయనం, రసదాడి పండు వంటలు, పనస తోనలు, తేనెలో వేయించిన తియ్యని మామిడి పండ్లు, ద్వీపాంతరపు ద్రాక్షపండ్లు, ఖర్జూర పండ్లు, నేరెడు పండ్లు, రేగు పండ్లు, కిత్తిడి పండు, పాలపండ్లు, దోస పండ్లు, వెలగ పండ్లు, దాడిమ గింజలు, మజ్జిగతో కలిపి తినేవారని తెలుస్తుంది. ఇసుకలో పూడ్చిపెట్టిన మట్టి కుండ నీళ్లు, కొబ్బరి నీళ్లు తాగుతూండేవారు. ఉన్నత వర్గాలకు చెందిన విలాస ప్రియులకు మధుపానాన్ని తయారు చేయాడానికి ప్రత్యేకమైన గదులుండేవి. ద్రాక్ష రసంతో చేసిన మద్యపానాన్ని విశేషంగా సేవించేవారు. మరి ముఖ్యంగా ఇప్ప సారాయి, ఐక్షవం, చెరకు రసం, బెల్లపు సారాయి, ఈత కల్లు, తాటి కల్లు వంటి మత్తు పదార్థాలను పానియాలగా తీసుకునేవాళ్ళు[109].

కాంతిమతీ విజయ రాఘవుల వివాహ సమయంలోని భోజన విందులో, శాఖహారమే కాకుండా మాంసాహారం కూడా వడ్డించినట్లు పేర్కొన్నారు. కోడి గుడ్లు, పాలకోడి, కుంకుమ కోడి, కట్టుకోడి, పొడ పిట్ట, పొడగువ్వ, తీతువు, బాతు మాంసం, సంబారం కోడి, పొదుగు కోడి, నేల నెమలి, గండెమీలు, మలువ కోడి, వాలుగలు, కారిజంబులు, రొయ్యలు, మలుగు మీలు, జెల్లలు, బొమ్మిడాలు, మొదలైన ఆహార పదార్థాలను వడ్డించినట్లు *పేర్కొనబడింది*[110].

భోజన అనంతరం తాంబులం తీసుకోవడం అనే పద్ధతి ఈ కాలంలో కనిపించే మరో ప్రత్యేకత. కర్పూరం, కస్తూరి, ఏలకులు, మొదలైన సుగంధద్రవ్యాలతో కలిపి తాంబూలం సేవించేవారు. తాంబూల సేవనమనేది ఒక ప్రత్యేకమైన గౌరవంగా భావించేవారు. భోజననంతరం చేతులను తుడుచుకోవడానికి పూలతో చేసిన వస్త్రాలను ఉపయోగించేవారు మైపూతకు, మంచి గంధాన్ని ఇతర పదార్థాలతో కలిపి తాంబులంగా ఇచ్చేవారు. తాంబులం అందించేందుకు ప్రత్యేక పనివాళ్ళులుండేవాళ్ళు. వీటిని బంగారు, వెండి, రాగి పాత్రలలో అందించేవాళ్ళు.

---

[109] *రాఘునాథ నాయకాభ్యుయం. 2-240-247*

[110] *మన్నారు దాస విలాసం. 5-48 వచనం*

కం.		లోలాక్షియుదోడనె హా

జీలై రా నారగించి చే దొలచి రుమాల్[111]

ఈ కాలంలో మధ్య తరగతికి చెందిన వాళ్ళ పూలపాన్పులపై సేదతీరితే, సంపన్న వర్గాలు మాత్రం హంస తూలికలపై విశ్రాంతి తీసుకునేవారు. ఈ కాలంలోని ఆహార పానీయాలను గురించి సదర్భానుసారంగా చాలా మంది కవులు వారి వారి రచనలలో పేర్కొన్నారు. సముఖం వేంకట కృష్ణప్ప నాయకుడు తన *జైమిని భారతంలో* వివరించాడు[112].

చ.		చలువ లెసంగు చప్పరపు జంత్రపు బొమ్మలు పావురంబులున్

గిలకల మం చము  స్వీరుల  నించి నసెజ్జయు  గీచుబుఅయు [113]

ఈ కాలంలో పురుషులు వినోదం కోసం జూదం ఆడేవారు. పురుషులు ఎప్పుడు తమ వెంట జూదానికి సంబంధించిన పెట్టెను, వేసుకోవడానికి తాంబూలం, నిప్పును వెలిగించడానికి చెకుముకి రాయిని, దూదిని ఎప్పుడు వెంట పెట్టుకొని ఉండేవాళ్ళు.

చ.		చెకుముకిరాయి దూదియును చిన్నపుపొగర కోవిచెంబు ల

తుక జిగిపోకపాళె యొర దోపినగంటము సూరకత్తి మ [114]

స్త్రీల హృదయాలను ఆకర్షించడం పురుషుని ప్రధాన లక్షణంగా ఈ కాలంలోనే రసిక ప్రభువులు భావించేవారు. ఈ కాలంలోని రసిక ప్రభువులకు తలంచుట, స్నానం చేయించడం, అలంకరించుట,

---

111 *సత్యభామా సాంత్వనం. 2-82*

112 *జైమిని భారతం.32-33*

113 *రాధికా సాంత్వనం.1-104*

114 *సత్యభామా సాంత్వనం. 4-44*

అడపం పట్టుట, పావుకోళ్ళు అందించడం, చివరికి కత్తి పట్టుకోవడానికి కూడా స్త్రీలనే ఉపయోగించారు. ప్రభువుల చుట్టూ నిరంతరం స్త్రీలను ఉంచుకునేవారు. పురుషుడిని సుఖ పెట్టుటకు స్త్రీలు వివిధ రకాలైన కళలను ప్రదర్శించేవారు.

**సీ. శశిరేఖ మునుమున్న చలువలు సవరించె**
**జేరువ హరిణి కస్తూరి నించె**
**జెల్వుగా నలతార చేరుచుక్కను దెచ్చె**
**హేమ కాంచనను మదామ మిచ్చె** [115]

**చ. పడఁతి యొకర్తు కెంపు రవపావలు వెట్ట, లతాంగి యోర్తు పా**
**వడగొని వీవ నొక్కమద వారణ గామిని తావికప్రపు** [116]

అంతఃపురంలో చిత్రశాల, నాట్యశాల, భోజనశాల, చంద్రశాల, పానశాల, కోప గృహం మొదలైనవి ఉండేవి. రాత్రి వేళ్ళలో స్త్రీలు తమను తాము ప్రత్యేకంగా అలంకరించుకుని, పురుషుని రాకకై ఎదురుచూస్తుండేవారు. స్త్రీలు చెరకు రసంతో తయారు చేసిన (మైరేయము) మద్యాన్ని తాగేవారు. తమ ప్రియులతో కుంకుమ పూదోటలలో స్వేచ్ఛా విహరం చేస్తూ, తమకు అనుకూలమైన పందిళ్ళ కింద వెన్నెల రాత్రులలో అనేక విధాలైన శృంగార భంగిమలతో రతిలో పాల్గొనేవారు.

**కం. తేవలమై మది బొగ రట**

**తావలమై నిలువ జలువ దనువుననువురా**[117]

స్త్రీ, పురుషులు చాలా వరకు ఉద్యానవనలలో, కోట మేడలపైన వెన్నెల కాస్తున్న సమయంలో ప్రకృతిని ఆస్వాదిస్తూ క్రీడించేవారు. తెల్లవారుజాము కావస్తున్న సమయంలో వెళ్ళి వారి వారి సుఖ

---

[115] *సత్యభామ సాంత్వనం. 2- 15*

[116] *రాధికా సాంత్వనం. 2-11*

[117] *సత్యభామా సాంత్వనం. 4-74*

గదులలో నిద్రించేవారు. **"సీ. ఆరామసీమల యందు నుండి పవళ్ళు**[118]**".** ఈ కాలంలోని ప్రేమికులు కావచ్చు, వివాహం అయిన స్త్రీ, పురుషులు తమ తమ సఖులను కలుసుకోవడానికి తెల్లవారుజామున కాలకృత్యాలు తీర్చుకునే, స్నానం చేసే నేపంతో రహస్య ప్రదేశాలకు వెళ్ళి కలుసుకునేవాళ్ళు.

**శా. ప్రాతస్స్నానము జేతు నన్నేపము మిఱ వేగుజామైనచో**

**స్వాతంత్రమ్ముగ నిద్రలేచి వెలిత్రో వల్గాచి యచ్చోట సం** [119]

నాయక రాజుల కాలంలో ప్రజలు కాలక్షేపం కోసం అనేక రకాలైన కళారూపాలను, యుద్ధ విన్యాసాలను నిర్వహించే వాళ్ళు. కుస్తీ పోటిలను నిర్వహించడానికి ప్రత్యేకమైన ప్రదేశాలుండేవి. వీటిని 'గరిడిలు' అని పిలిచేవాళ్ళు. పురుషులు కుస్తీ పోటిలో పాల్గొనేవాళ్ళు. ఇందులో గెలిచిన వాళ్ళకు రాజులు, ధనవంతులు, సేనాధిపతులు కనుకలను, పట్టు వస్త్రాలను వీరులకు అందించేవారు. స్త్రీలు పాచికలను ఆడేవారు. పాండిత్యం కల్గినవాళ్ళు వైదికపరమైన కథలను ప్రజలకు వినిపించేవాళ్ళు. పామరులు కళా రూపాలను ప్రదర్శించేవాళ్ళు. ఈ కాలంలో యక్షగాణాల ప్రదర్శన, దొమ్మరుల గారడి విద్యలు, విప్రవినోదుల భాగవత ప్రదర్శన, కూచిపూడి భాగవతుల నాటక ప్రదర్శనలు చాలా విరివిరిగా జరుగుతుండేవి. అరుగులపై చదరంగం, పాచికలను మొదలైన ఆటలను వృద్ధులు, స్త్రీలు ఆడేవారు. రాజ కుటుంబాలలో వేటను ప్రధాన కాలక్షేపంగా భావించేవారు. జింకలను, పందులను, ఏనుగులను, ఎలుగు బంటి, తోడేళ్ళు వంటి జంతువులను వేటడటం సరదాగా భావించేవారు. ఈ వేటాడిని జంతువులను యుద్ధం సమయంలో తమకు అనుకులంగా ఉపయోగించుకునేవాళ్ళు. ఉత్సవాలు, జాతరలు, పండుగలు వంటి ప్రత్యేక దీనాలలో ప్రజలు అందరు భజనలు, కోలాటాలు, వినోద

---

[118] *విజయ విలాసం. 1-76*

[119] *సత్యభామా సాంత్వనం. 4-39*

కార్యక్రమాలను నిర్వహించేవాళ్ళు. పురుషులు కోడి పందాలు, ఎద్దుల పోటీలు, పొట్టేళ్ళ పందేళ్ళను సంప్రదాయంలో భాగంగా నిర్వహించేవాళ్ళు.

ఈ కాలంలోని కొన్ని వర్గాల స్త్రీలకు కొంత స్వేచ్ఛ ఉన్నట్లు తెలుస్తుంది. యుద్ధాలలో స్త్రీలు కూడా పాల్గొనడం, యుద్ధాలను చూడటం వంటివి రాజ కుటుంబాలలోని స్త్రీలకు అవకాశముండేది. యుద్ధాలకు వెళ్ళినప్పుడు సైన్యంతో పాటు, యుద్ధ భూమికి స్త్రీలను, వేశ్యలను కూడా వెంట పెట్టుకోని వెళ్ళేవారు. యుద్ధ సమయంలో రాజు లేదా ప్రధాన అధికారులు శృంగార వాంఛలను తీర్చడానికి, వినోదం పంచడానికి, వంటలు వండటానికి, ఆహారం వడ్డించడానికి స్త్రీలను ఉపయోగించుకునేవారు.

**తే. గీ.** **గాన వెలయాలు గల్గ లోకమున మేలు**

**గలుగు నెటువంటివాని కాకతలు మాని** [120]

**తే. గీ.** **పరిజనుల నిండ్ల కనుపగా బలుకు నోర్తు**

**తనర వరుసలు దెప్పించు మను నొకర్తు**[121]

యుద్ధాలకు వెళ్ళేటప్పుడు ముహూర్తాలను చూసి వేళ్ళేవారు. అంతే కాకుండా ఈ కాలంలో శకునాలను కూడా బాగా నమ్మేవారు. శుభపరిణామం అనిపిస్తే తప్ప, కార్యలను నిర్వహించేవారు కాదు.

**మ.** **సకి యొక్కరు పరా కాన విజయుడు సై వేయమాద్రేయభో**

**జకుమారాదులు భీముడు న్వడిగ రా సద్యశ్శుభాపాదన**[122]

---

[120] *సత్యభామా సాంత్వనం. 3-78*

[121] *సత్యభామా సాంత్వనం. 3-40*

[122] *సత్యభామా సాంత్వనం. 2-120*

**తే. గీ.     చిగురుబోడి ముకుందుని నగర నుండి**

**తలపు వెనుకొన గనకసౌధమ్ము నెక్కి**[123]

రాజులు రాజ్య పర్యటన, ప్రజా సంక్షేమం కంటే ఎక్కువ సమయం, రాణుల మందిరాలకే కేటాయించేవాళ్ళు.

**తే. గీ.     వెలది దైవంబు మాయ గావించి మించి**

**పడవగౌడవలు దలపెట్టి కడక పుట్టి**[124]

నాయక రాజులు స్త్రీలకు ప్రత్యేకమైన గౌరవమిచ్చి, వీళ్ళ ఆస్థానాలలో నియమించుకున్నారు. ఈ కాలంలో స్త్రీలపై అప్పటి వరకున్న ఆంక్షాలన్ని తొలగిపోయాయి. అందువల్లనే చాలా మంది విదుషీమణులు నాయక రాజుల కాలంలో వివిధ రంగాలలో వెలుగులోకి వచ్చారు. స్త్రీలకు విద్యా స్వాతంత్రాన్నికై నాయక రాజులు ప్రోత్సహించారు. స్త్రీలకు సమాజంలో గౌరవ ప్రాధాన్యత విషయంలో విజయనగర రాజుల కంటే ఎక్కువగా నాయక రాజులకే ఎక్కువగా కనిపిస్తుంది. అలాంటి గౌరవ స్థానం కల్పించిన వారిలో రఘునాథ నాయకుడు మొదటి వాడు. ఇతడు తన ఆస్థానంలో రామభద్రాంబ, మధురవాణి మొదలైన వారిని చేర్చుకున్నాడు. వీరు వృత్తి రీత్య వేశ్య కులానికి చెందినవారు. కాని వీరు సంస్కృత పాకృతాంధ్ర భాషలలో అనర్గలంగా కవిత్వం చెప్పగలరు. రఘునాథనాయకుడు తెల్లవారుజామున లేవగానే సాహిత్య గోష్ఠితో రోజును ప్రారంభించేవాడని ఈ పద్యం వలన తెలుస్తుంది.

**"పదచాళి గొనియె రూపవతి వధూటి**

**కొదలేక పేరిణి గొనె చంద్రరేఖ**

---

[123] *సత్యభామా సాంత్వనం. 2- 123*

[124] *సత్యభామా సాంత్వనం. 3-39*

**మిక్కిలి కోపుల మెరవడి జూపి...”**[125]

నాయక రాజుల కాలంలో రాజ్యంలోని ప్రజలందరు భోగలాలస పారాయణులే. పురుషులు స్త్రీల చుట్టూ తిరుగుతూ, వాళ్ల సహచర్యంలో మునిగిపోయేవారు.

**సీ. తంబుర మీటి గీతంబు పాడుచు నొక్క**
**మధు రోష్టి సరి గమ పధని యనగ**
**జగ్గు చౌ క ట్ల ను నుగ్గ డ్డింపు చు నొక్క**
**చక్కెర బొమ్మ తద్ధి క్కు మనగ**[126]

విజయ రాఘవ నాయకుడి పరిపాలన కాలంలోని ‘రాజగోపాల విలాసమునే’ కొలువు కూటం గురించి చెంగల్వ కాళకవి కవి *రాజగోపాల విలాసమనే* కావ్యంలో ఈ విధంగా వర్ణించాడు. ఇతని కొలువుకూటం ప్రతిరోజు స్త్రీలతో నిండిపోయేది.

**“చౌపది కేళిక రూపవతీ కాంత**
**.......... చూడమణి చంద్రరేఖ**
**జలువగా జక్కిణి జెలువమూర్తివధూటి”** *(రఘునాథ నాయకాభ్యుదయం. పుట సంఖ్య 44)*

ఒకరు వీణ వాయిస్తే, ఇంకొకరికి కిన్నెర వాయించేవారు. ఒకరు ముఖ వీణ వాయిస్తే, మరొకరు పిల్లనగ్రోవి ఊదేవారు. ఒకతె తంబుర మీటేది. మరొకటి స్వర మండలం మీటేది.

ఈ కాలంలో వేశ్య వృత్తి సహజం. ఈ కాలంలోని వేశ్యాలు అన్ని రంగాలలో ఆరితేరిన వాళ్ళు. తంజావూరు, మధుర, శ్రీరంగం, తిరుత్తని మొదలైన క్షేత్రాలలోని వేశ్యాలు నిరంతరం క్రీడా వినోదంతో ప్రజలను ఆకట్టుకునేవారు. వీళ్ళు చెట్టు కట్టుట, తొట్టి కట్టుట, జడ కోలాటం మొదలైన వినోదాలను ప్రదర్శించేవారు. కొందరు వేశ్యలు వేశ్య వృత్తిని వదిలిపెట్టి, రాజులు దానంగా ఇచ్చిన సంపద, భూములతో నిరంతరం దేవాలయాలలో నాట్య ప్రదర్శనలు చేసేవారు. అందుకే వీళ్ళకు దేవ దాసినులని పేరు వచ్చింది. వీళ్ళు నాట్య కళను నేర్చుకుని కళావంతురాలైనారు. ఆ తర్వాతి కాలంలో వీళ్ళకు ఈ కళనే కుల వృత్తి అయ్యింది. ఈ కళనే భామ కలాపం, గొల్ల కలాపం, యశోద చూలు,

---

[125] *రఘునాథ నాయకాభ్యుదయం. పుట సంఖ్య 21. 505*

[126] *రాధికా సాంత్వనం. 2-15*

దశావతారాలుగా రూపాంతరం చెంది దేశీయచ్ఛందంలో రాయబడ్డాయి. ఈ కళలను ఉత్సవాలలో వేశ్యలే ప్రదర్శించేవారు.

వెన్నెల రాత్రులలో విటులు భోగంవారి వీధులలో తిరుగుతూ, వేశ్యల గురించి ఈ మాట్లాడుకునే వారు. పచ్చని కడియాలను తొడుగుకొని, తామరపువ్వు శరీరంతో, ముత్యాల కమ్మలను ధరించి, చక్కెర పానం పారించే పెదవులతో రతిక్రీడకు సిద్ధంగా ఉండేవారిని తెలుస్తుంది. **"సీ. అతివినోదముగాగ రతుల మెప్పించు నీ"** *(విజయ విలాసం. 1-81).* వేశ్యావృత్తిలోకి వచ్చినా అమ్మాయిలకు చిన్నప్పటి నుండే సంగీత, సాహిత్య, మొదలైన కళల్లో శిక్షణనిస్తారు. *కామశాస్త్రంలోని* విషయాలను ప్రత్యేకించి నేర్పిస్తారు. ఈ కాలంలో సమాజంలోని వృత్తులకు చాలా గౌరవముండేది. ఎవరి వృత్తి వారికి గొప్ప అనే భావన ఉండేది. అలాగే వేశ్య వృత్తికి కూడా సమాజంలో ఉన్నతమైన గౌరవముండేదని ఈ పద్యం వలన తెలుస్తుంది.

**సీ. చెన్నొందు రంభ కాకున్న చోను బ్రతాప**
**సింహేంద్రు పెంపును జెందనేల**
**ప్రతిలేని యల కల్ప లతిక గాకున్నచో...** [127]

వీళ్ళు ఎవరిని ప్రేమించరు కాని అందరిలోన కామ కోరికలను రేకిత్తిస్తారు.

**ఉ. పైటలు జాఱఁ గుందనపు బారి ఘలీ లన మస్తు మీఱి శృం**
**గాటకమందు మందగతి గాముని పట్టపుదంతులో యనం** [128]

ఈ కాలంలో ప్రసిద్ధి చెందిన సారంగి, కనకాంగి, దమయంతి, ఇంద్రాణి, చిత్రాంగి, శశిరేఖ, మదన మంజరి, మధురవాణి మొదలైన వేశ్యాలుండేవారు.

**తే. గీ. యనగ బొగ డొందువెలయాండ్ర యందు నొకతె**
**దళుకుగలదానిగా జిన్న దానిగాను** [129]

---

[127] *రాధికా సాంత్వనం. 1-33*

[128] *సత్యభామ సాంత్వనం.1-124*

అంతే కాకుండా సమాజంలోని వేశ్యలు పురుషులను సుఖపేట్టే యంత్రాలలాగే చూసేవారు. వీళ్ళకు, కుల స్త్రీలకుండే గౌరవ మర్యాదలుండేవి కావు.

**చ. ఎఱుక గలట్టివానివలె నే పని కడ్డము వచ్చి తూఱిలో**

**గరవము హెచ్చి నిచ్చలును గామిడివై మమువంటివారితో**[130]

**కం. మే లెంతరు కులకాంతులు**

**తేలింతురు రతుల గొంకు దీర్చినకొలది**[131]

వేశ్యలపై గణాచారి వృత్తి పన్ను వసూలు చేసేవారు. రాజ్యంలో 12 వేల మంది రక్షక భటులకు ఈ వేశ్య వృత్తి ద్వారా వచ్చే పన్నులతో జీతాలు చెల్లించేవారు. ఎక్కువ మంది వేశ్యలను ఉంచుకోవడం, ఈ కాలంలోని పురుషులు మగతనంగా భావించేవాళ్ళు.

యుద్ధాలకు వెళ్ళేటప్పుడు ముహుర్తాలను చూసి వేళ్ళేవారు. అంతే కాకుండా ఈ కాలంలో శకునాలను కూడా బాగా నమ్మేవారు. శుభపరిణామం అనిపిస్తే తప్ప, కార్యలను నిర్వహించేవారు కాదు.

**మ. సకి యొక్కరు పరా కాన విజయుడు సై వేయమాద్రేయభో**

**జకుమారాదులు భీముదు న్వడిగ రా సద్యశ్శుభాపాదనో**[132]

---

[129] *సత్యభామా సాంత్వనం. 3- 84*

[130] *సత్యభామా సాంత్వనం. 3-90*

[131] *సత్యభామా సాంత్వనం. 3-93*

[132] *సత్యభామా సాంత్వనం. 2-120*

**తే. గీ. చిగురుబోడి ముకుందుని నగర నుండి**

**తలపు వెనుకొన గనక సౌధమ్ము నెక్కి**[133]

రాజులు యుద్ధానికి వెళ్తుంటే, భార్యలు తమ భర్త యుద్ధంలో విజయం సాధించి రావాలని వీర తిలకం దిద్దేవారు.

**ఉ. వైరుల గెల్చి నే మరలి వత్తు నన బొటవ్రేల నేలపై**

**గీఱుచు దారుచుం దలుపు క్రేవల నావల నిల్చి పొమ్మన** [134]

యుద్ధభూమికి వెళ్ళిన తర్వాత, యుద్ధానికి సంబంధించిన వ్యూహ రచనను మంత్రులతో, సైన్యాధ్యక్షులతో చర్చించి నిర్ణయాలను తీసుకోవడం జరుగుతుంది. అంతే కాకుండా తమ సైన్యంలో, శత్రువులకు సంబంధించిన గూఢచారుల పట్ల నిరంతరం జాగ్రత్తలు వహించేవారు.

**తే.గీ. వృష్టి భోజాధివిభునిబి రీస మైన**

**శిభిర మొనగూడ జతురంగ సేనతోడ** [135]

ఈ కాలంలోని స్త్రీలు తమ భర్తలు యుద్ధంలో పాల్గొని వీర మరణం పొందితే గొప్ప గౌరవంగా భావించేవారు. ఇలా వీరమరణం పొందిన వారి స్వర్గానికి వెళ్తారని, వీళ్ళ కోసం స్వర్గంలో రంభ, ఊర్వశి వంటి అప్సరసలు ఎదురు చూస్తారని వీళ్ళ నమ్మకం.**“సీ. రంభ వాకిటను దోరణములు గట్టెదు”** [136]

---

[133] *సత్యభామా సాంత్వనం. 2- 123*

[134] *సత్యభామా సాంత్వనం. 3-12*

[135] *సత్యభామా సాంత్వనం. 3-60*

[136] *విజయవిలాసం. 1-43*

## 2.4.1 కవులు– వేష భాషలు

విజయనగర రాజ్యంలో లాగే, నాయక రాజుల కాలంలో కూడా కవులు వైభవం అనుభవించారు. కృష్ణ రాయల కాలంలో కవులు, విద్వాంసులు ఎలాంటి వేషధారణ ధరించేవారో మనకు తెలియదు. కాని నాయకరాజుల నాటకాల వల్ల మనకు ఈ విషయం తెలుస్తుంది.రాజుల ఆస్థానంలోకి వచ్చినప్పుడు కవులు, విద్వాంసులు కుల్లాయి ధరించేవారు. కవులకు కావ్యాలను రాయమని రాజులు ఆదేశించి, సింహాసనంపై కూర్చోబెట్టి గంధాన్ని, శాలువలవతో కలిపి కప్పి, రత్నాభారణాలను ఇచ్చేవారు. **క. కలపము చేసిన గంధం.** [137]

**పెట్టె తరుమణులును పట్టుకుల్లాయి**

**పట్టు దుప్పటు లఱ చట్టలు మెఱయ**

**దిట్టలౌ విద్యాంసులు ధీరుతాకవులు**

**పట్టభద్రుని కొలువునకు వచ్చిరావేళ"**[138]

కవులు, విద్వాంసులు, పట్టు దుప్పట్లు కప్పుకునేవారు. లోపల అరచట్ట(నేటి వెయిస్టుకోటు వంటిది) ఉండేది. నుదుట తిరుమణి తిరుచూర్లలు ధరించి, తలపై కుల్లాయి పెట్టుకునేవారు.

కవులు, విద్వాంసులు కుల్లాయి ధరించి ఆస్థానానికి వచ్చే ఆచారం శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఉన్నట్లు కనిపించదు, కానీ విజయనగర సామ్రాజ్యంలో ప్రౌఢ దేవరాయల ఆ స్థానంలో ఉన్నట్లు ఈ క్రింది శ్రీనాథుని పద్యపాదం వలన తెలుస్తుంది.

**"కుళ్ళాబెట్టితి కోక సుట్టితి మహాకూర్పసముం దోడిగితిన్"**

రెడ్డి రాజుల ఆస్థానంలో ఇలాంటి ఆచారం లేదు. కాబట్టి శ్రీనాథుడు ప్రౌఢ దేవరాయలను సందర్శించిన సందర్భంలో దీనిని తెలిపాడు. కూర్పసము అనగా అంగరఖా, కోక అనగా నడుముకు

---

[137] *యయాతి చరిత్ర. 1-8*

[138] *విజయరాఘవ కళ్యాణం*

చుట్టుకొనే వస్త్రం. సంస్థాన ఉద్యోగులు తప్ప తక్కినవారు రాజా దర్శనానికి వచ్చినప్పుడు నడుముకు వస్త్రం చుట్టుకుని ఆచారముండేది.

రాజుల ఆస్థానంలోని భట్రాజులకు పట్టు శాలువలు, బంగారు నాణేలు, గుర్రాలను, వజ్ర వేదుర్యాలను, పల్లకీలను, గొడుగులను బహుమానంగా ఇచ్చేవాడు. **"ఉ. మించె యమీనుఖాను డెలమింగలబట్లకు నల్లె నిచ్చెబ"**[139]

దక్షిణాంధ్ర యుగ కాలంలో సామాన్య ప్రజల వేష భాషలు ఉన్నత వర్గాలకు చెందిన వారికి భిన్నంగా ఉండేవి. ఐనప్పటికి ఈ కాలంలో కూడా కులాలకు అనుగుణంగా ప్రజల వేష భాషలుండేవి. కొన్ని రకాలైన ఆహార్యాలు కొన్ని కులాలకు మాత్రమే పరిమితం.

## 2.4.2 బ్రాహ్మణ పురోహితులు

తరతరాలుగా వస్తున్న ధోవతి (ఉన్నితో నేసిన మడిపంచెను ధావళ అంటారు) ముడి పంచెను భుజంపై వేసుకునేవారు. ముతక నీర్కావ ధోవతిని, తలకు చుట్టుకున్న చింపుల బైరవాసం (వస్త్రం), చెమటకు పక్కకు జరిగిపోయిన సేసబొట్టు, మంత్రాక్షరాలను చదువుతూ, ఒక చేతిలో పంచాంగం, పొడువు వేలుకు బంగారు ఉంగరం, చూపుడు వేలుకు వెండి ఉంగరం, మెడలో జంధ్యం వేసుకుని హరేరామ హరే కృష్ణ అనుకుంటూ వెళ్ళిపోయేవారు.

## 2.4. 3 వైశ్యులు (కోమట్లు)

కోమట్లలో చాలా వరకు గౌరమ్మ, గౌరయ్య అనే పేరుతో ఎక్కువగా ఉండేవారు. కోమటి కొమ్మలు, మణుల కమ్మలు, సూలచేకట్లు(కంకణాలు) సీరాజి అనే పులగళ్ళ చేకట్టులు(పర్షియలోని షిరాజ్ పట్టణానికి చెందిన కంకణాలు), పొప్పళికుచ్చుల చీర ధరించేవారు. ఇంకా వీరి వేషభాషలు ఈ విధంగా ఉండేవి.

**గంధపుబొట్టు, వీడియము, కచ్చుల పాగయు, కావిదుప్పటిన్,**

**సందులపూసలున్, చెవుల చాటున నీలపుదంటపోగులున్,**

---

[139] *యయాతి చరిత్ర.1-28*

**కందినయట్టి వెండిమొల కట్టును, నీలపుటుంగరంబులున్,**

**బొందపు కిర్రుచెప్పులును, బొల్పెసగన్ ధనదత్తు డెంతయున్**

(కచ్చలపాగ= చుంగుల రుమాల. దంట= జంట)

## 2. 4. 4 రాజులు

సిగలో తాయత్తులు, నెత్తిపై కుళాయి, చెవులలో యొంటులు (పోగులు), మెడలో ముత్యాల హారాలు, బంగారు గట్టి కమ్మల వలిపె దుప్పటి ధరించేవారు. పసరు పట్టి హిజారు (లాగు), అంగీ, పచ్చరాళ్ళు పోగులు, జీవదంతం పావలు ధరించేవారు. రాజులు వేటకు వెళ్ళే సమయంలో పట్టు చల్లడం ధరించి, దట్టి కట్టుకుని, చలువ చెంగావి పచ్చడం కప్పుకుని, పచ్చల పోగులు ధరించి, కస్తూరి తిలకం పెట్టుకుని, కుడివైపులో బాకు ఉంచుకుని, మెడలో కెంపుల హారం వేసుకుని డాలు చేతిలో పట్టుకుని, తళుకు వన్నెకుళాయి నెత్తిన పెట్టుకుని బయలుదేరుతుండేవారు.

## 2. 4. 5 రెడ్డి

వెడల్పు బంగారు వర్ణం కలిగిన దుప్పటి వంటి కోకను కప్పుకుని, బంగారు ఉంగరాలను వేళ్ళకు తొడుగుకుని, చెవులకు నీలాల కెంపు కమ్మలను పెట్టుకుని, కత్తెర గడ్డంతో మీసాలను దువ్వుకుంటూ గ్రామల్లోని తగువులు తీర్చేవారు. రెడ్డి స్త్రీలు పసుపు వర్ణం కలిగిన బిగువు రవికె, నాభి కిందికి మైజారు చీరను కట్టుకుని, చెవులకు కమ్మలును, మెడలో సన్నని గొలుసును వేసుకుని, కాళ్ళకు పెద్ద పెద్ద కడియాలు, కాలి వేళ్ళకు మెట్టెలను పెట్టుకుని, కళ్ళకు కాటుక పెట్టుకునేవారు.

## 2.4. 6 ఎరుకలి పాళెగాళ్ళు

తలకు నెమలీకలతో చేసిన అంపపొదిని చుటుకుని, సెలసు అనే కర్రతో చేసిన విల్లును పట్టుకుని, మొలకు పులితోలుతో చేసిన వస్త్రం ధరించి, పికిలి పూల దండలను వేసుకుని, కుడిచేతికి గోరు గింజల దండ చుట్టుకుని, కోరమీసాలు, మిడిగుడ్ల, వలుద ఓరచ్చులు కలిగి, వేట సామగ్రిని కల్గి ఉండేవారని తెలుస్తుంది. ఎరుకలి స్త్రీలు వన్నెరవిక తొడుగుకుని, ముంజేతులపై, ముఖంపై పచ్చబొట్లు

పెట్టుకుని, చీర కొంగులో చిన్న పిల్లాడిని కట్టుకుని, పుత్తడి పైడిబుట్టి నెత్తినపైన పెట్టుకుని, కళ్ళ సందులలో నామాలు పెట్టుకుని, కళ్ళకు కాటుక పెట్టుకుని ఉండేవారు.

## 2.4. 7 మాదిగ స్త్రీలు

పసుపు బొట్టు, దేవి తోలు పాదాలు, నిడుద గవ్వల దండ, దర్శనపు దండ, కాసెకట్టిగా కట్టిన చెంగావి చీర, నీలిరవిక, కాళ్ళకు గజ్జెలు పరశురాముని పాటలు పదుకుంటూ బిచ్చం ఎత్తుకునేవారు.

## 2.4 . 8 దాసరిసానులు

కావి కుప్పసం  తొడుగుకొని, కొప్పు బయట పడకుండా ఖండకేశి(వెంట్రుకలను) బిగించి కట్టుకుని, జలిమి పూసల హారం వేసుకుని హరిహరి అనుకుంటూ వెళ్ళేవారు.

## 2.4. 9 జంగమురాలు

మర్రిపాలు పోసిన జడల దండు చింతకంత విభూతి రేఖ, సందిట రుద్రాక్ష పూసలు, నాగబెత్తం(నాగు పాము ఆకారంలోని కర్ర) తాంద్రపు నంది ముద్ర కల్గిన ఉంగరం, జన్నిదపు వాటు, యోగపట్టె ఉండేవి.[140]

## 2.4 . 10 ముత్తైదువులు

ఈ కాలంలోని ముత్తైదువులు కాళ్ళకు పసుపు రాసుకుని, కాటుక పెట్టుకుని, పత్తి బొట్టు పెట్టుకునేవారు.

---

[140] *ఆంధ్రుల సాంఘిక చరిత్ర. 188*

## 2.4. 11 భోగం స్త్రీలు

భోగం స్త్రీలు హిజారు (లాగు) మీద తొడలు కనిపించేటట్లు చీరలను కట్టుకునేవారు. మినుప పిండితో తయారు చేసిన నలుగు ఉపయోగించేవారు. తలకు నిమ్మకాయ బొబ్బిల పిండి, సీకాయ బులిమి, తైలంజిడ్డుతో తల దువ్వుకుని మడుగు మాల్వులు ధరించేవారు. వృద్ధ వేశ్యలు అమ్మగారి పటం కట్టుకుని, అక్కలదేవి తోలు పాదాల చిహ్నం కల్గిన హారం ధరించి, చిన్నగా కుంకుమ బొట్టు పెట్టుకుని, ముత్యం కంటేలను ధరించేవారు.

## 2.4. 1. 1 మహ్మదీయుల వేష భాషలు

16, 17 వ శతాబ్ధాలలో దక్షిణ దేశంలో ఉన్న మహ్మదీయుల వేషభాషలను గురించి, వాళ్ల సంప్రదాయం గోగులపాటి కూర్మనాధ కవి *నరసింహ శతకంలో* వివరించాడు.

చుంగు పాగాను మెలికలు చుట్టుకుని, తెల్ల ఫరంగి ముడాసు (అంటే ఫ్రెంచి భాష తెల్ల టోపి) పెట్టుకుని, జరి అంచుల పట్టీ లాగు తొడుకున్నాడు. చీని దేశానికి చెందిన నింతాన్ బట్టను తలకు చుట్టుకున్నాడు. శరీరం కనిపించేట్టు పలుచని నూలు అంగిని కట్టుకున్నాడు. సెల్ల (టవాలు) భుజం పై వేసుకున్నాడు. చంకలో జందెం లాంటి తోలు పట్టి వేసుకుని దానికి కత్తి డాలు తగిలించాడు. ఈ రకమైన వేషధారణలో ఉండేవారని తెలుస్తోంది.

# 2. 5 సాంఘిక దురాచారాలు

ప్రాచీన కాలం నుండే మన సమాజంలో స్త్రీల పైన విరుద్ధ దృక్పథాలున్నాయి. స్త్రీని శక్తి స్వరూపిణీగా పూజించిన సమాజమే, ఆడది అబల, భోగ వస్తువని భావించింది. మనువు స్త్రీలను గురించి పేర్కొంటూ, స్త్రీలు స్వాతంత్రానికి అనర్హులు ప్రకటిస్తూ, ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు నిలువలేరని విరుద్ధ ప్రకటనలు చేసినట్లు కనిపిస్తుంది. జానపదులు కూడా నీటికి, పంటలకు స్త్రీని ఆది దేవతగా కొలచిన, మళ్ళీ నీటిని నియంత్రించడానికి, పంటలను వృద్ధి చెయ్యడానికి స్త్రీనే బలి చేశారు. చివరికి పురుషుడిని సుఖపెట్టే భోగ వస్తువుగా, వృత్తి పరికరంగా పేర్కొన్నాడు.

కాబట్టి ఈ కాలంలో వెలువడిన కావ్యాలలో బాలికలను మొదలుకొని, వృద్ధుల వరకు ప్రత్యేకించి స్త్రీల వర్ణనలే ప్రధానంగా కనిపిస్తాయి. ప్రతి సన్నివేశంలో స్త్రీల యొక్క అంగాంగ వర్ణననే కవుల ప్రధాన వస్తువు. అందుకే ఆ కాలంలోని కావ్యాలలో స్త్రీలను ఒక భోగవస్తువుగా, ఆనందింపజేసేదిగా చిత్రించారు. పురుషుల శృంగార భోగలాలసకు స్త్రీల అనుమతి లేకుండా, తమకు నచ్చిన రీతిలో వీళ్ళను అనుభవించేవారు. వీళ్ళ అభిప్రాయాలతో గాని, ఇష్టాలతో, నిర్ణయాలతో గాని, పురుషులకు సంబంధముండేది కాదు. వీళ్ళ కంటికి నచ్చిన ప్రతి స్త్రీని అనుభవించాలని భావించేవారు. విజయనగర సామ్రాజ్యంలో రెండవ దేవరాయలకు భార్యలు, ఉంపుడుగత్తెలు మొత్తం కలిపి 700 మంది ఉన్నట్లు **అబ్దుల్ రజాక్** రాశాడు. శ్రీ కృష్ణదేవరాయలకు 12 మంది భార్యలు ఉన్నట్లు, అతఃపురంలో 12 వేల మంది స్త్రీలున్నట్లు **పయోస్** రాశాడు. అచ్యుతదేవరాయలకు 500 మంది రాణులు, ఉంపుడుగత్తెలున్నట్లు **నన్నిజ్** రాశాడు. వీళ్ళు కాకుండా పరిచారికలను కూడా వీళ్ళ చుట్టు ఉంచుకునేవారు. [141]

స్త్రీలలో చాలా వరకూ వివిధ కళలో ప్రావీణ్యం సంపాదించిన విదూషీమణిలు, సేవకురాలు, జ్యోతిష్యం చెప్పే వాళ్ళు, సోది చెప్పే వాళ్ళు, రాజ భవనంలో జరిగే ఖర్చులన్నీ రాసే స్త్రీలు, జంత్ర వాయిద్యాలు వాయించే స్త్రీలు మొదలైనవారు. అచ్యుత రాయల కాలంలో వంట చేయడానికి 10 మంది స్త్రీలు ఉండేవారని, రాత్రి వేళలో అతఃపుర కాపలా దారులుగా కూడా స్త్రీలనే ఉంచుకునేవారు. మహా నవమి ఉత్సవాలలో అచ్యుత రాయల 36 మంది భార్యలు అలంకరించుకుని, బంగారంతో కూడిన దీపపు బుడ్లను చేతిలో పట్టుకొని సింహాసనం ముందు నుంచి నడుచుకుంటూ వెళ్లేవారని, రాజ్యంలో కుస్తీ పట్టే స్త్రీలో దాదాపు వెయ్యి మంది వరకు ఉండేవారని **నన్నిజ్** అనే విదేశీ యాత్రికులు పేర్కొన్నాడు. సామ్రాజ్య పతనం తర్వాత వీళ్ళ సామంతులు స్వతంత్రులుగా ప్రకటించుకున్నారు. కాని చాలా వరకు వీళ్ళు అనుసరించిన పద్ధతులనే, వీళ్ళ సామంత రాజులు కూడా పాటించారు.

నాయక రాజుల కాలంలో కూడా స్త్రీలకు స్వాతంత్రం లభించినప్పటికి అది కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమైంది. బహు భార్యత్వం పేరుతో స్త్రీలను వందల సంఖ్యలో పెళ్లాడటం, వేల సంఖ్యలో వాళ్ళ చుట్టూ దాసీలుగా పెట్టుకోవడం కనిపిస్తుంది. అచ్యుతప్ప నాయకుడికి 370 మంది భార్యలు ఉండేవారంట. రఘునాథ నాయకుడు రాజ్య పరిపాలన చేపట్టిన తర్వాత అచ్యుత నాయకుడు తన 370

[141] *ఆంధ్రుల సంస్కృతి– చరిత్ర. 144–188*

మంది భార్యలతో శ్రీరంగంలో నివాసం ఏర్పరచుకున్నాడు. అచ్యుతప్ప నాయకుడు మరణించినప్పుడు ఇతని భార్యలందరూ సతీసహగమనం చేశారట. ఇతని తర్వాత రాజ్యానికి వచ్చిన రఘునాథ నాయకుడుకి ముగ్గురు భార్యలుండేవారు.

చెంజీని పాలించే కృష్ణప్ప నాయకుడిని కారాగారం నుండి విడిపించి నందుకు, రఘునాథ నాయకుడికి తన కూతుర్నిచ్చి వివాహం చేశాడు. రఘునాథ నాయకుడుకి మొత్తం నలుగురు భార్యలు. వెంపరాజుగారి కుమార్తె కళావతి అందరి కన్నా పెద్ద. ఇతని రెండో భార్య పేరు తెలియదు కానీ పేరయ్యగారి కూతురని ఆరుద్రగారు పేర్కొన్నారు. మూడో భార్య పేరు వెంకటమ్మ. పెనుగొండను ముట్టడి చేసి, తన విజయానికి చిహ్నంగా లక్ష్మమ్మను పెళ్లి చేసుకున్నాడు.

కవుల రచనలు చేస్తున్నప్పుడు ఒక కథను తీసుకుని అందులోని ప్రధాన పాత్రను ఏదో ఒక పురాణ పురుషుడిని ఎన్నుకొని రచనలు చేస్తారు. కాని ఆ పురాణ పురుషుడి స్థానంలో తనను పోషిస్తున్న రాజునో, తనకు తనకు సమకాలినమైన ప్రభువుకు సంబంధించిన అంశాలనో లేదా, ఆయా సమాజంలోని సామాజికాంశాలను కావ్యాలలో భాగం చేస్తారు. కొన్ని సార్లు భగవంతుడి పాత్ర చిత్రణను కూడా సామాన్య మానవుడి పాత్రగా, తనకు తెలియకుండానే తమ తమ రచనలలో భాగం చేస్తారు. కామేశ్వర కవి కూడా తన *సత్యభామ సాంత్వనంలో* శ్రీకృష్ణుడి పాత్రను అతి సామన్యుడిగా చిత్రించాడు.

**కం. వసియించ శౌరిసరస**

**మిసమిసమనుగబ్బిగుబ్బ మెఱుగుపయటలో**[142]

**తే. గీ. కాంత యటువలె వసియించి కొంతసేపు**

**మంతనముతో వసంత మాట లాడ**[143]

---

[142] *సత్యభామా సాంత్వనం. 2-87*

[143] *సత్యభామా సాంత్వనం.2-88*

**కం.        పనిలెనిమాట లాడుచు**

**దనమైచే మేని సోక దప్పు బెణకుచు** [144]

పై పద్యాలే కాకుండా మూడవ ఆశ్వాసంలోని 7, 8, 9, 10, 13, 15, 17, 18, 19, 48, 49, 50, 51, 52, 53, 54, 55, 56, 57, 58, 65, 67 పద్యాలు శ్రీకృష్ణుడి మనస్తత్వాన్ని అతి సామాన్య మానవుడు విరహ వేదననగా చిత్రికరించాడు.

ఈ కాలంలోని పురుషులకు ఒకే భార్య ఉండటం అనేది అవమానకరంగా, ఎంత ఎక్కువ మంది భార్యలుంటే అంత గౌరవముండేది. పురుషుడు ఎంత మందిని వివాహం చేసుకున్న అది సంప్రదాయబద్ధమే అవుతుంది. పురుషుడు తన భార్యలకు అవసరమైన సదుపాయలను సమకూర్చేవాడు. పురుషుడికి కామ వాంఛలు కల్గినప్పుడు తన భర్యలు ఎవరి దగ్గరికి వెళ్ళినా, వాళ్ళు సహకరించాలి. అలా సహకరించని స్త్రీలకు, తమ కుటుంబ పెద్ద నచ్చజేప్పేవారు. పురుషుడిలో లీనమవ్వడం, పురుషుడి కోరికను తీర్చడమే స్త్రీలకు మొక్షమనే సంప్రదాయలుండేవి.

**కం.        ఒక సతి యైననునరనకు**

**వెకటు గరగరిక పుట్టు వింత గలిగిన**[145]

**తే. గీ.      అన్నియును కిన్క దీటిన వైనగాని**

**యతడు దెచ్చినరత్నభూషాంబరాదు**[146]

---

[144] *సత్యభామా సాంత్వనం. 2-89*

[145] *సత్యభామా సాంత్వనం. 4-164*

[146] *సత్యభామా సాంత్వనం. 4-166*

**కం.	అనువుగా గినగిటుచు నే**

**విన మి మ్మెసరేచి తాను మెఱచినయట్లు** [147]

ఈ కాలంలో ఒక రాజు ఇంకో రాజ్యంపై దండెత్తి, ఆ రాజ్యాన్ని జయించినప్పుడు అతని విజయానికి చిహ్నంగా ఆ రాజ్యంలోని స్త్రీలను చెర పట్టడం, లేదా ఓడిపోయిన రాజుల కుమార్తెలను వివాహం చేసుకునే సాంప్రదాయం రాజరిక వ్యవస్థలో కనిపిస్తుంది.

*సీ.	పురవీధి వచ్చునచ్చరలపాలిండ్లపై*

*సొక్కి గోరులు నాట*

*యొక్క డెక్కడ గన్న జక్కుల ప్రోయా*

*చిగురువా తెరగంటు* [148]

విజయ రాఘవ నాయకుడు మాళవ, నేపాల, మగధ, సౌవీర రాజులను ఓడించి వారి భార్యలను ఇతనికి పని మనుషులుగా చేసుకున్నాడు. ఆ రాజుల ప్రతిమలను తన కాలి గండపెండరాని పెట్టుకున్నేవాడని, ఆ రాజ కన్యలు విజయ రాఘువుని పాదాలను సేవించే నేపంతో తమ భర్తల ప్రతిమలను చూసుకుని విలపించేవారని ఈ పద్యం వలన తెలుస్తుంది.

**అందె సింగారించ నందిచ్చు నెపమున**
**ధవుని గన్గొనియె మాళవ వధూటి**
**కీలు పొందిక సేసి కీలించు నెపమున….’’**[149]

---

[147] *సత్యభామా సాంత్వనం. 4-169*

[148] *సత్యభామ సాంత్వనం.2- 29*

[149] *తంజావూరు తెలుగు కవులు. పుట సంఖ్య. 279*

క్రీ. శ. 1673వ సంవత్సరంలో చొక్క నాథుడు తంజావూరు రాజ్యం పైకి దండెత్తి వచ్చి, విజయ రాఘవ నాయకుని, అతని కుమారుడు వధించాడు. అతని కొలువుకూటంలోని స్త్రీలు, అంతపురం స్త్రీలు నూనె కుండలను చుట్టూ పెట్టుకొని మరణించారు.

మహారాష్ట్ర పాలించిన తుక్కోజికి ఏడుగురు భార్యలున్నట్లు తెలుస్తుంది. క్రీ. శ 1739– 63 మధ్యకాలంలో తంజావూరును పాలించిన ప్రతాప సింహుడు కూడా పచ్చి శృంగార కాముడు. ఇతడు తనని కలియుగ గోపాలుడుగా భావించుకుని రాజ్యంలో కంటికి కనిపించిన ప్రతి స్త్రీని అనుభవించేవాడు. ఇతడి ఆస్థానంలోనే *రాధిక సాంత్వనం* రాసిన ముద్దుపళని ఉండేది.

ఈ కాలంలోని స్త్రీలకు ఆర్థిక స్థిరత్వం గాని, సామాజిక స్థిరత్వంగాని లేదు. పురుషులను సుఖ పెట్టడం కోసం మాత్రమే భగవంతుడు స్త్రీలను సృష్టించాడని భావించేవారు. స్త్రీని భోగ వస్తువుగా చిత్రికరించారనడానికి ఈ పద్యం ఒక ఉదాహరణ.

“గురువు:– ఇంకా చెప్పెద వినరా

శ్లో. “స్త్రీతి నామాపి సంహ్లాది, వికిరత్యేవ మానసం
కిం పునర్దర్శనం తస్యాః విలాసోల్లాసితభ్రువః”

శిష్యుడు:– అట్లా అంటే అర్థమేందయ్యా.

గురువు:– ఎంత జపం చేస్తూ వూన్నాగాని, ఎంత తపం చేస్తూవున్నాగాని, ఎంత సమాధిగా వున్నాగాని, ఎంత నిష్ఠగా వున్నాగాని స్త్రీయనే రెండక్షరాలు వింటే అదంతా విడిచిపెట్టి దాని మీద మనస్సు పారుచున్నది. మనస్సుకు వికారం పుట్టుచున్నది. మరిన్నెనంటే, విలాసాల చేత ప్రకాశించుచుండే కనుబొమ్మలు గలిగినషువంటి స్త్రీని జూచి యెవరి మనస్సుకు వికారం పుట్టక యుండుర”[150]

ఈ కాలంలో బహు భార్యత్వం కారణంగా భార్యల మధ్య నిరంతరం సవతి పోరు ఉండేది. తన భార్యలలో ఎవరికైన ప్రత్యేక స్థానం ఇచ్చి, మిగిలిన వాళ్ళకు సరైన ప్రాధాన్యం ఇవ్వకపోతే భార్యల మధ్య ఎప్పుడు గొడవలు జరుగుతుండేవి. ఈ గొడవలు బహు భార్యత్వం కల్గిన పురుషులకు సర్వసాధారణం.

**చ. సవతులు విన్న నె ట్లనుచు సంతస మొప్పగ బల్కి తీవూ మా**

[150] *సతిదానశూర నాటకం. పుట సంఖ్య 209, 210.*

**సవతులవల్ల నౌవెఱపు సామికి నేడు నవంబె యైన యా** [151]

ఈ కాలంలో శృంగారం విచ్చల విడిగా, బహిరంగంగా జరిగేది. పైగా ఎంత ఎక్కువ మంది భార్యలను (స్త్రీలను), కలిగి ఉంటే, అంత ఎక్కువ గౌరవముండేది. అంతే కాకుండా బహు భార్యత్వం కూడా సర్వ సాధారణం. శృంగార క్రీడలో భాగంగా, స్త్రీల స్థానలపై, పిరుదులపై కుంకుమ, కస్తూరిని రుద్దడం వంటివి చేసేవారు. బహిరంగా ప్రదేశంలో శృంగార చేష్టలను సమిష్టిగా చేస్తూ, భార్యల సమక్షంలోనే, తనకు నచ్చిన భార్యతో సంభోగించేవాడు.

**తే. గీ. గందవడి భద్రనెమ్మో మునందుజల్లి**

**వెన్ను డేతేర జన్నుల వెన్నునాని.** [152]

**శా. హోళిగా వెన్కనుండి యొక యంగన సన్న యొనర్చి నవ్వ గో**

**వాలుడు మిత్రవిందచను బంతుల కుంకుమనీటి నేత్రముల్**[153]

తే. గీ. **జెలులనే సోకులను గ్రమ్ము చికిలిమీస**

**ముల బసపుపావడను వెన్ను డలమి చిమ్మ**[154]

---

[151] *సత్యభామా సాంత్వనం. 2-118*

[152] *సత్యభామా సాంత్వనం. 2-74*

[153] *సత్యభామా సాంత్వనం. 2-75*

[154] *సత్యభామా సాంత్వనం. 2-77*

**తే. గీ.    నగుచు నగినగి వగవగ నిగుడుపొగరు**

**మిగుల సొగసుగ మగువల జిగురువిల్తు**[155]

స్త్రీలు అంటే పురుషులు ఆకర్షించడం, పురుషుల సుఖపెట్టడం, పురుషులలో లీనమవ్వడం, ఇదే ఆడ జన్మకు దేవుడు ప్రసాదించిన వరమంటూ, యవ్వనానికి వచ్చిన ఆడపిల్లలకు పెద్దలు చెప్తూండేవారు. ఈ కాలంలో పురుష అహాకారాన్ని తెలియజేయడానికి ఈ పద్యం ఒక ఉదాహరణ.

చ.    **వెఱవక పోరు చూచుటలు వెన్నెల కుప్పలొ కాక గవ్వలో**

**గురుగు లొ  బొమ్మ రింఢ్లో  మఱి గుజ్జనగూడులో పెండ్లివీడులో** [156]

రాజుల భార్యలు, వారి భోగ పత్నులు ఈ కాలంలో సంగీతం, నాట్యం, చిత్రకళ, కవిత్వం మొదలైన వాటిలో నైపుణ్యం కల్గి ఉండేవాళ్ళు. రాజులకు భార్యలు, ఉంపుడు గత్తెలు, పరిచారికలు మొదలైనవారు రాజుల సాంగత్యంలో నిరంతరం వెళుతుండేవారు. దీనికి గల కారణం స్త్రీని భోగ వస్తువుగా భావించడమే.

ఈ దక్షిణాంధ్ర యుగంలో పాలకులు పాటించిన మత మౌఢ్యం, మూఢనమ్మకాలు ప్రజలలో కూడా బాగా పెనవేసుకుపోయ్యాయి. **బేర్నియర్** అనే విదేశీ యాత్రికుడు తన గ్రంథంలో ఈ విధంగా పేర్కొన్నాడు. ఈయన పూరిజగన్నాథ రథయాత్ర సాగుతున్నప్పుడు, ప్రజలు ముక్తి కోసం చనిపోయేవారని, వీళ్ళు చేసే ఈ పనిని ఎవరు కూడా భయంతో గాని, తప్పుగా గాని ఆలోచించేవారు కాదు. ఇలా చేయడం వలన మోక్షం లభిస్తుందని, బ్రాహ్మణులు అమాయకులైన ప్రజలకు చెప్పి వారి చేత ధనాన్ని వసూలు చేస్తూండేవారట.

**ఫ్రయార్** అనే యాత్రికుడు ఈ విధంగా పేర్కొన్నాడు. మద్రాసుకు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరువల్లూరు దేవాలయంలో, ఆత్మార్పణలు జరిగాయని, ప్రజలు సహదేవుని రథచక్రాల కింద పడి చనిపోయినట్లు పేర్కొన్నాడు. అంతే కాకుండా బ్రాహ్మణులు

---

[155] *సత్యభామా సాంత్వనం. 2-78*

[156] *సత్యభామ సాంత్వనం. 2-109*

పట్టణంలో కనిపించే ప్రతి అందమైన అమ్మాయిలను మోహించి, వారిని భగవంతుడు కోరుకున్నాడని చెప్పి గర్భగుడిలోకి తీసుకెళ్లే వారిని, మతం పేరుతో వీళ్ళు చేసే పనులు చాలా అసహ్యంగా ఉండేవని పేర్కొన్నాడు.

ఇటువంటి దుర్మార్గాలు తిరుపతిలో కూడా జరిగినట్లు **మనిస్సి** అనే విదేశీ యాత్రికుడు పేర్కొన్నాడు. దేవుడు అందమైన ఆడపడుచులు అందాన్ని చూసి మోహిస్తున్నడని, వారి కలయిక కోసం భగవంతుడు ఎదురు చూస్తున్నాడని చెప్పి, అమాయకురాలైన యాత్రిక స్త్రీలకు మాయమాటలు చెప్పి, బ్రాహ్మణులు వాళ్ళను అనుభవించేవారు. తిరుపతిలో పూజారులు చేసే మోసాలను గ్రహించిన యువతి సోదరుని సహాయంతో తప్పించుకొని పోయి, పుదుచ్చేరిలో క్రైస్తవ మతం స్వీకరించినట్లు పేర్కొన్నారు.

అంతే కాకుండా ఈ కాలంలో మూఢ నమ్మకాలు వెర్రితలలు వేశాయి. కనకదుర్గ దేవాలయంలో తాను చూసిన మోసాన్ని **టావెర్నియర్** అనే విదేశీ యాత్రికుడు ఈ విధంగా వివరించాడు. *"ఒక వితంతువు దేవాలయం ముందు మూడు రోజుల నుండి ఉండడం చూశాను. ఆమె భర్త చనిపోయాడు. తమ కుటుంబాన్ని పోషించే మార్గం గురించి తెలుసుకోవాలని భగవంతుని కోసం ఎదురు చూస్తున్నానని, భగవంతుడు చెప్పేంత వరకు అలాగే ఉండాలని, ఆమెకు పూజారి చెప్పాడని, పేర్కొంది. నాకు అనుమానం వచ్చి, అర్ధరాత్రి గర్భగుడిలోకి వెళ్ళాను. ఆ గర్భగుడి అంతా పరిశీలిస్తే, విగ్రహం వెనుక పెద్ద రంధ్రం కనిపించింది. అంతలో పూజారి లోపలికి వచ్చి తనని చూశాడని, దేవాలయం అపవిత్రమైనదంటూ కేకలు వేయడం మొదలుపెట్టాడు. అతని చేతిలో రెండు రూపాయల పెట్టాను. అంతే అప్పటి నుండి మేమిద్దరం మిత్రులమైపోయామని* ***టావెర్నియర్*** *రాశాడు.*

*మద్రాసు మచిలీపట్టణం మధ్య కరేడనే ప్రాంతంలో* ***బౌరి*** *అనే విదేశి యాత్రికుడు సతీ సహగమనం చేస్తున్నా ఒక స్త్రీతో మాట్లాడినట్లు పేర్కొన్నాడు. ఆమెతో మాట్లాడుతూ, ఈ బ్రాహ్మణుల మాటలను ఎందుకు వింటున్నావని అడిగాను. నా మాటలు విని అక్కడున్న బ్రాహ్మణులకు కోపం వచ్చింది. ఆమె మాత్రం నవ్వి, తన జీవితంలో ఎప్పుడు లేనంత ఆనందంగా ఉందని చెప్పి అందరికి చేతులెత్తి నమస్కరించింది. తన తలలో పెట్టుకున్న పూలను నాకు ఇచ్చి ఎగిరి గంతువేసి నిప్పుల్లోకి దూకిందని"* పేర్కొన్నాడు. ఈయన వర్ణించి దానిని బట్టి చూస్తే సతి సహగమనం కొంత వరకు ఇష్టంతో జరిగినప్పటికి అందులో సగం మాత్రమే నిజం ఉందని తెలుస్తుంది. సహగమనానికి ముందు

ఆమెకు బ్రాహ్మణులు, బంధువులు ఉమ్మెత్తకాయ రసం తాగించి ఇలాంటి ఆకృత్యాలకు పురికొల్పుతారని తెలిపాడు. [157]

కొన్ని సందర్భాలలో స్త్రీలు సతీ సహగమనం చేయడానికి నిరాకరించినప్పుడు బ్రాహ్మణులే వాళ్ళను బలవంతంగా మంటలోకి తోసెస్తారని, అలాంటి సంఘటననే తాను ప్రత్యేక్షంగా చూశానని ఇతడు పేర్కొన్నాడు

**తెవెనా** అనే మరో యాత్రికుడు ఇలా రాశాడు. తమ చావును కోరుకునే బ్రాహ్మణుల నుండి రక్షించినందుకు భారతీయ స్త్రీలు, మహ్మదీయులైన ప్రభువులకు, విదేశియులకు కృతజ్ఞత తెలుపుకున్నారు. సతి సహగమనం చేసే స్త్రీలు తమ నగలన్నింటిని ఒంటిపై ఉంచుకుని అలాగే మంటల్లో దూకుతారు. అలా దూకిన వారి చితాభస్మాన్ని సేకరించి నేపంతో వారి బంగారు నగలను బ్రాహ్మణులు తీసుకుంటారు. అందుకోసమే వారు స్త్రీలను సహగమనానికి ప్రోత్సహించడం, లేదా బలవంతంగా మంటల్లోకి తోసేయడం వంటివి చేస్తుండేవాళ్ళు. సహగమనం చెయ్యని స్త్రీల పరిస్థితి సమాజంలో చాలా హీనంగా ఉండేది. తాను జీవితాంతం పుట్టింట్లో వెట్టిచాకిరి చేస్తూ బతకాలి. లేదంటే ఎవరికో ఒకరికి ఉంపుడు కత్తెగానైన ఉండాలి. వారికి సమాజంలో గౌరవం ఉండేది కాదు. ఎలాగో ఒకలా బ్రతుకుదాం అనుకున్న ఆమెను వదిలిపెట్టెవారు కాదు. బలవంతంగా మంటల్లోకి విసిరేస్తారని ఇతడు పేర్కొన్నాడు.

16, 17 శతాబ్దాలలో ఒక్క గోల్కొండలోనే 20వేల మంది వేశ్యలుండేవారని విదేశీ రాయబారి **టావెర్నియర్** చెప్పాడు. పెళ్ళి చేసుకుని అవమానాలు భరించడం కంటే వేశ్యావృత్తిని స్వీకరించడమే ఉత్తమమని స్త్రీలు భావించేవారని **బౌరే** లాంటి వారు వివరించారు. వేశ్యలకు, కుల స్త్రీలకి సంబంధముండేది కాదు. వేశ్యలు స్వతంత్రంగా ఆర్థిక స్థిరత్వం కలిగిన వాళ్ళు. సమాజంలో వీళ్ళకు ఉన్నతమైన గౌరవ ఉండేది. వేశ్యలకు ప్రత్యేకమైన వసతులుండేవి. ఈ కాలంలో ఉన్న వేశ్య స్త్రీల వర్ణనను గురించి శాహాజి మహారాజు తన *శాంతాకల్యాణమనే* నాటకంలో పేర్కొన్నాడు. **“ కురులపై నెత్తావి సరులు పిసాళింప”** [158]

---

[157] *ఆంధ్రుల సంస్కృతి – చరిత్ర 2. 182*

[158] *శాంతాకల్యాణ నాటకం. పుట సంఖ్య. 35*

రాజ్యంలో ఉన్న వివిధ వృత్తులలాగా వేశ్య వృత్తి కూడా ఒక రకమైన వృత్తే. వేశ్యలలో కూడా చాలా రకాలుంటాయి. భోగపత్ని వ్యవస్థ, లంజరికము, సాధారణ వేశ్యలు, దేవదాసీలు, పడుపు వృత్తి మొదలైనవి. వీళ్ళందరికీ కూడా దాదాపు ఒకే రకమైన ఆర్థిక, సామాజిక స్థిరత్వం ఉండేది. వీళ్ళ వ్యాపారానికి శరీరాన్ని బాగా ఉపయోగించేవారు. తమ సౌందర్యంతో అందరినీ ఆకర్షించేవారు. వేశ్య వృత్తిలో కుల మత భేదాలుండేవి కాదు. అన్ని కులాల వారు వీళ్ళ దగ్గరకి వచ్చేవాళ్ళు. ఉన్నత వర్గాలకు చెందిన స్త్రీలు సాంఘిక నిర్బంధాలను తట్టుకోలేక వ్యభిచారం చేసేవారు. కింద కులాలకు చెందిన స్త్రీలు పిల్లలను పెంచుకోలేక అమ్ముకునేవారు. ఇలా వేశ్యావృత్తిలోకి వచ్చినా అమ్మాయిలకు చిన్నప్పటి నుండే సంగీత, సాహిత్య, కళల్లో శిక్షణనిస్తారు. *కామశాస్త్రంలోని* విషయాలను ప్రత్యేకించి నేర్పిస్తారు.

**సీ.　　ఆశు కవిత్వంబు నల్లినతేనే సరా**

**చిత్ర ప్రబంధము తెలస వలదె**

**గోటిచేతను వీణ మీటితేనే సరా**

**కొంచక రాల్గర గించ వలదె**[159]

సమాజంలో ఏది ఆమోదయోగ్యం[160], ఏది కాదో సమాజంలోని అధికార వర్గాలకు చెందిన సమాజాలు నిర్ణయిస్తాయి. ప్రతి దశాబ్దం గడిచేకొద్దీ, సమాజంలోని సభ్యుల కోసం మార్చబడిన దృక్పథాన్ని తీసుకురావడానికి, ఒకకొత్త సంస్కృతి ఆవిర్భవిస్తుంది. ఈ అధికార వర్గాలు ఏర్పర్చుకున్న హద్దులను దాటకుండా ఉండాలని ఆధిపత్య వర్గాలు నిరోధిస్తాయి. వీళ్ళు ఏర్పరిచిన హద్దులను దాటడం వల్ల కొత్త ఆలోచనలు సమాజంలో ఉద్భవిస్తాయి. ఈ ఆలోచనలు నిద్రపోతున్న ప్రజల మనస్సులను మేల్కొలుపుతాయి. అధికారంలో ఉన్న వర్గాలకు ప్రమాదంగా మారుతాయి. సాహిత్యం నైతిక విలువలకు వాహకంగా మారుతుంది. అధికార వర్గం విప్లవం యొక్క ఆలోచనను

---

159 *రాధికా సాంత్వనం. 3–14*

160 Breaking the silence on Muddupalani

విరమించుకోవాలని ఒత్తిడి చేస్తుంది. ఈ విషయంలో, పద్దెనిమిదవ శతాబ్దంలో ముద్దుపళని రాసిన *రాధికా సాంత్వనం* కీలక భూమిక పోషించింది. ఈ కావ్యాన్ని ఎందుకు నిషేందించారో, నాటి నుండి వరకు సమాజానికి కూడా అర్థం కాని ప్రశ్న. తంజావూరు నగరం వేశ్య సంస్కృతికి ప్రసిద్ధి చెందిన నగరం.[161]దేవదాసిలు అనేక శతాబ్దాల నుండి భారతీయ సంప్రదాయంలో అంతర్భాగంగా ఉన్నారు. దేవాలయాలకు కన్యలను అంకితం ఇచ్చే సంప్రదాయం ప్రారంభ పురాణాలు, ఇతిహాసలలో కనిపిస్తుంది. వీళ్ళను దేవుని సేవకులుగా, దాసిలుగా భావించేవాళ్ళు. ఈ దేవదాసిలు నృత్య కళా ప్రదర్శనలను దేవాలయాలలో వంశపారపర్యంగా భావించి, అందులో భాగస్వాములు అయ్యేవాళ్ళు. తమిళనాడులోని ఈ దేవదాసిలకు సంబంధించిన మూలాలు ప్రాచీన సంగం యుగంలో కనిపిస్తాయి. మధ్యయుగ కాలం (క్రీ.శ 600–1800 మధ్య) వచ్చే నాటికి చాలా విస్తృతంగా వ్యాపించింది. దేవదాసిలలో నృత్యం, నాట్యం, పాటలు పాడే వారే కాకుండా దేవాలయాలలో, మఠాలలో చిన్న చిన్న సేవకులుగా ఉండేవాళ్ళు. కొంత మంది దేవదాసిలు కొన్ని దేవాలయాలలో బానిసలుగా (మడైప్పళిల్) సేవకులుగా పని చేసేవాళ్ళు. వీళ్ళను అడుక్కలైప్– పెందుగల్ అని పిలిచేవాళ్ళు. ఆగమాలు (దేవుని పూజ విధానం తెలిసినవాళ్ళు. సంస్కృత– తెలుగు నిఘంటువు. వావిళ్ల– 1943) వీళ్ళను నర్తకీలు, గణికలు (రుద్ర గణికలు) మరియు దాసిలు అని పిలిచేవాళ్ళు. కాని విజయ నగర రాజుల కాలంలో ఈ పదాల స్థానంలో దేవదాసినే పేరుతో పిలవడం జరిగింది. ఈ ఆగమాలు దేవుని పూజ విధానలను విశ్వసించేవాళ్ళు. భగవంతుడిని పూజించడానికి, ఆరాధించడానికి కొత్త కొత్త మార్గాలను కనుక్కోవడంతో పాటు, నృత్యం, గానం చేసే పద్ధతులను ప్రవేశపెట్టారు. మరోవైపు భక్తి ఉద్యమం మొదలైంది. నాయనార్లు శైవ స్తోత్రాలను, ఆళ్వారులేమో వైష్ణవ స్తోత్రాలను ప్రచారం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ భక్తి ఉద్యమం ప్రభావం వలన దేవాలయాల నిర్మాణాలు, పండుగలు, ఊరేగింపు మొదలైన పద్ధతులు దేవదాసి వ్యవస్థను ప్రోత్సహించాయి. దేవాలయాలకు బాలికలను అంకితం ఇవ్వడం, దేవుళ్ళకు యువతులను ఇచ్చి వివాహం చేయడం, దేవుళ్ళకు మరణం ఉండదు కాబట్టి, వీళ్ళను నిత్య సుమంగళిగా చూడటం, భగవంతుడి సేవలకే వీళ్ళను పరిమితం చేయడం హిందూ మతంలో భాగం అయిపోయింది. భారతదేశంపై విదేశీయుల దండయాత్ర క్రీ. పూ 2వ శతాబ్ధంలో ప్రారంభమయ్యాయి. ఫలితంగా భారతదేశంలో చాలా దేవాలయాలు ధ్వంస

[161] Dakshina bharati (Foot prints in south indian literature)

చేయబడ్డాయి. హిందూమత ఉద్ధరణలో భాగంగా దేశంలో చాలా దేవాలయాలు పునరుద్ధరించబడ్డాయి. వీటిలో దక్షణ భారతదేశంలో ప్రధానమైనది విజయనగర సామ్రాజ్యం ఒకటి. క్రీ. శ1339 నుండి1565 మధ్యకాలంలో హిందూ మత పునర్జీవన యుగంగా చరిత్రకారులు పేర్కొంటారు. ఈ దేవాలయాలకు అనుబంధంగా దేవదాసి వ్యవస్థ పుట్టుకొచ్చింది. దేవదాసి వ్యవస్థను పునరుద్ధరించిన వాళ్ళలో శ్రీకృష్ణదేవరాయలు అగ్రగణ్యుడు. ఈ దేవదాసిలను తిరుమల తిరుపతి దేవాలయంలో నృత్య, వాయిద్య, సంగీతం కోసం ఏర్పాటు చేశాడు. విజయనగర సామ్రాజ్య పరిసర ప్రాంతాలలోని యువతులు దేవాలయాల సేవలకు అంకితం అయ్యారు. కుటుంబాల యొక్క ఆర్ధిక పరిస్థితులు కూడా మహిళలు దేవదాసిలుగా మారడానికి ఒక ప్రధాన కారణంగా కనిపిస్తుంది. మరి కొంత మంది స్త్రీలు తమని తాము దేవుడికి అంకితం అనే ధోరణిలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. కాలక్రమంలో దేవాలయాల నుండి పోషణ ఆదరణ తగ్గడంతో దేవదాసిలు దేవాలయాల నుండి రాజులను అలరించడానికి రాజ స్థానాలకు బదిలి కావడం ప్రారంభం అయ్యింది. ఈ సమయంలోనే దేవదాసి వ్యవస్థ నైతిక విలువలను కోల్పోయి, పూర్తిగా దెబ్బతిన్నది. దేవాలయాల పోషణ తగ్గడంతో దేవదాసి జీవన నిరాదరణకు గురి అయ్యింది. దేవదాసిలు తమను తామే పోషించుకోవడానికి అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చింద. వీళ్ళు కడు పేదరికంలోకి నెట్టివేయబడ్డారు. ఈ కారణంగానే దేవదాసి వ్యవస్థ క్షిణతకు ఒక ప్రధాన కారణం అయ్యింది. వీళ్ళకు ఉన్న ఆర్థిక పరిస్థితుల వల్ల దేవదాసి కాస్తా రాజదాసిగా మారిపోయింది. వీళ్ళు పూర్తిగా రాజుల వినోదం కోసం, సభలో ఉన్న పండితులను, మంత్రులను అలరించడమే వీళ్ళ ప్రధాన కర్తవ్యంగా మారిపోయింది. వీళ్ళకు వివిధ కళా రూపాలలో ప్రావీణ్యం ఉన్నప్పటికి కేవలం వీళ్ళు రాజదాసులుగానే మిగిలి పోయారు. ఆ తర్వాత వచ్చిన బ్రిటీష్ వారి కాలంలో రాజదాసిలు కాస్తా వేశ్యలుగా భావించబడ్డారు. సంపద, మత్తు కోసం, పురుషులను సమ్మోహన పరచడానికే స్త్రీలు పరిమితం అయ్యారు. విజయనగర రాజుల కాలంలో దేవాలయాలలోనే వ్యభిచారం నిర్వహించడం, వేశ్య గృహాలు ఏర్పాటు కావడం జరిగింది. చరిత్రకారుల ప్రకారం తంజావూరు ట్రావెన్ కోరు ప్రాంతాలలోని దేవాలయాలకు అనుబంధంగా దాదాపు నాలుగు వందల మంది దేవదాసిలున్నాట్లు తెలుస్తుంది. 1864 సం. ఆమోదించబడిన అంటువ్యాధుల చట్టం ప్రకారం దేవదాసిలు, రాజ దాసిలు, వేశ్యలు ఒకే గొడుగు కిందికి వచ్చారు. అంటు వ్యాధులు సోకిన వేశ్యలు, దాసిలను ఆసుపత్రులలోనే నిర్భంధించి,

వ్యాధి సోకిన స్త్రీలను వ్యాధి నయ్యం అయ్యే వరకు ఆసుపత్రులలోనే బలవంతంగా ఉంచేవారు. ఈ కారణాలే దేవదాసి వ్యవస్థ వేశ్యలతో సమానం అయ్యి దేవదాసి వ్యవస్థ పతనానికి ప్రధాన కారణం అయ్యింది. ఈ సమయంలోనే 19 శతాబ్ధం ప్రారంభ కాలంలో సమాజంలో సామూహిక ఉద్యమాల ద్వారా సమాజంలో మేధావి వర్గం అభ్యుదయ వాదాన్ని కోరుకున్నారు. ఈ కాలంలో సంఘ సంస్కరణ రెండు రకాలుగా జరిగింది. 1). సంఘ సంస్కరణ ధోరణి 2). పునర్ జీవన ధోరణి. సంస్కరణ వాదులు దేవదాసి వ్యవస్థను ప్రశ్నిస్తూ, దీనిని సామాజిక దురాచారంగా, వీళ్ళను వేశ్యలుగా భావించారు. మరోవైపు పునర్ జీవన వాదులు పాశ్చాత్య సంప్రదాయవాద కొత్త ఆలోచనలతో ప్రభావితం అయ్యి, భారతీయ సంప్రదాయాన్ని పునరుద్దరించాలని కోరుకున్నారు. వీళ్ళకు థీయోసాఫికల్ సొసైటి ఆఫ్ ఇండియా మద్దతు పలకడంతో పాటు, దక్షిణ భారతదేశంలో పర్యటనలను విస్తృతం చేసి దేవదాసి వ్యవస్థ పునరుద్దరణ కోసం ప్రచారం చేసింది. 1882/1936సం. థీయోసాఫికల్ సొసైటి కళ, విజ్ఞానం, తత్త్వశాస్త్రం మరియు భారత దేశం యొక్క ప్రాచీన పూర్వ వైభవాన్ని పునరుద్దరించే లక్ష్యంతో చెన్నైలోని అడయార్లో తమ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. రుక్మిణి దేవి ఆరుండేల్ దేవదాసి నృత్య సంప్రదాయాన్నికి సముచిత స్థానాన్ని కల్పించి, గౌరవప్రదంగా సమాజం భావించేటట్లు, ఈమె ప్రయత్నం చేసింది. ఈ దేవదాసి వ్యవస్థలోన దేవతలకు సంబంధించిన శృంగార భరితమైన వర్ణనలను, విభాగాలను మినహాయింపు చేస్తూ, నూతన ఒరవడికి నాంది పలికింది. దీనినే నేడు మనం భరతనాట్యం అనే పేరుతో పిలుస్తున్నాం.[162]

నాయక రాజుల కాలానికే సమాజంలో కులం గాఢమైన ముద్రను వేసుకుంది. చేమకూరి వేంకటకవి రాసిన *విజయ విలాసమనే* కావ్యంలో అ కాలం నాటి కుల వ్యస్థను గురించి తెలియజేశాడు. సమాజంలో నాలుగు వర్గాలున్నట్లు వీటి మధ్య విపరీతమైన అంతరాలున్నట్లు తెలియజేశాడు.**"సీ. తడబాటు గలదు వేదముల నాతని కంచు"** [163]ఇలాంటి పట్టింపు కవులలో సైతం ఉండేవి. చింతలపల్లి ఛాయపతి రాసిన *రాఘవాభ్యుదయంలో* ఈ విషయాలను పేర్కొన్నాడు. ఛాయపతికి కవిత్వం పట్ల,

---

[162] *బెంగుళూరు నాగరత్నమ్మ జీవిత చరిత్ర*

[163] *విజయ విలాసం. 1– 69*

కవుల పట్ల, కృతి నాయకుల పట్ల ఖచ్చితమైన అభిప్రాయాలున్నాయి. తక్కువ కులానికి చెందిన నాయకులకు కావ్యాలను అంకితం ఇస్తే, ఆ కావ్యాలు ప్రసిద్ధికెక్కవని చెప్పాడు.

**పట్టుమని కాసు చేతం**
**బెట్టెడువాడొకడు లేడు బీదల కిలలో**
**కట్టెడి లోభి నరాధము**
**లిట్టి దురాత్ములకు సుకృతు లీయందగవే?**[164]

అగ్రకులం కానివాడు కవిత్వం రాయకూడదని, ఒకవేళ రాసిన అతనెప్పుడు సత్కవి కాలేదని పేర్కొన్నాడు. ఇలాంటి భావనాలను ఆ కాలంలోని అగ్రకులానికి చెందినవాళ్ళు ప్రచారం చేసేవారు.

**శుచియు దక్షుండు శాంతుండు సుజననుతుడు**
**సూనృతోక్తి కళావేది శోభనాంగు**
**డాత్మదైవజ్ఞుడు కృతజ్ఞు డగ్రకులజు**
**డతి మధురవాగ్మి ఛందస్వి యతడు సుకవి**[165]

ఈ కాలంలో భక్తి రెండు రకాల మార్గాలను ఏర్పరిచింది. అవి: 1. సంసార బంధాల నుండి విముక్తి చేసి పుణ్యలోకాలను కలిగించడం. 2. మతం పేరుతో కొన్ని వర్గాల ప్రజలను సమాజానికి దూరం చేస్తూ, వారిని నిరంతర హింసలకు గురి చేయడం. ఈ కాలంలో వీర శైవం బాగా వ్యాప్తిలోకి వచ్చింది. ఇది బ్రాహ్మణాధిక్యతను అంగీకరించదు. వేదాల ప్రామాణికతను వ్యతిరేకిస్తుంది. వీర శైవంలో భక్తులకు కుల, మత, జాతి, వర్ణ భేదాలుండేవి కాదు. పురిటి మైల, చావు మైల వంటివి పాటించరు. వర్ణ వ్యవస్థను కూల్చేసి సమసమాజాన్ని స్థాపించాలనే ఉద్దేశంతో ఈ ఉద్యమం సాగింది. వర్ణ వివక్ష, కుల వ్యవస్థ వట్టి మాయనని, అది మనుషుల నుండి మనుషులను దూరం చేస్తూ, సమాజంలో అంతరాల నిర్మిస్తుందని, మనుషుల మధ్య ఉండే బంధాలను దెబ్బతీస్తుందని చాలా మంది

164 *రాఘవాభ్యుదయం. 1–58*

165 *రాఘవాభ్యుదయం. 1– 41*

తాత్త్వికులు, రాజులు భావించి, సమాజంలో మార్పును ఆకాంక్షించారు. ఇలాంటి వాళ్ళలో వేమన ఒకడు. ఇతడు తన సూక్తుల ద్వారా, సమాజంలో తిరుగుతూ, మూఢ నమ్మకాలతో కూడిన సాంఘిక దురాచారాలను ఖండించాడు. వేమన శైవ మతాన్ని ఆచరించినప్పటి సమాజంలో అన్ని కులమతాలను సమానంగా చూశాడు. ప్రత్యేకించి తరతరాలుగా అణచివేతకు గురవుతూ, గ్రామాలకు వెలుపల నివసిస్తూ, సమాజంలో ఐదో కులంగా భావించబడే అస్పృశ్యులకు గౌరవ స్థానమివ్వలని కోరుకున్నాడు. నిజానికి వేమన మత విశ్వాసం కలిగిన వాడే కాని, వెర్రితలలేసే మత మౌఢ్యం కలిగిన సాంప్రదాయవాది మాత్రం కాదు. మతం అనేది మనలోని మానవతా విలువలు పెంపొందిస్తూ, మంచి చెడుల విచక్షణ జ్ఞానాన్ని పెంపొందించేదిగా ఉండాలని తెలియజేశాడు. ఇతని బోధనలకు ఆకర్షితులైన చాలామంది సాంప్రదాయవాదులు కూడా, వర్ణ వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించే ప్రయత్నం చేశారు.

## 2. 6 సాంస్కృతిక కళా రంగం

హాలుడు రాసిన *గాథా సప్తసతి* ఆంధ్రుల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే మొట్ట మొదటి గ్రంథం. ఇది క్రీ. శ 1వ శతాబ్దానికి చెందింది. ఇందులో శాతవాహనుల కాలం నాటి సంగీత, సాహిత్య కళకు సంబంధించిన సర్వ విషయాలు తెలుస్తాయి. దీని తర్వాత పేర్కొనదగిన మరొక గ్రంథం భరతుడు రాసిన *నాట్యశాస్త్రం.* ఇందులో ఆంధ్రులు దాక్షిణ్యాతులని, సంగీత నాట్య, లలిత కళలలో ఆరితేరిన వారని భరతుడు పేర్కొన్నాడు. దీనిని బట్టి ఒకొటవ శతాబ్దం నాటికే ఆంధ్రులు సంగీత, సాహిత్య ప్రియులని అర్థం అవుతుంది. *నాట్యశాస్త్రం* తర్వాత పేర్కొనదగిన *కావ్యం అభినయ దర్పణం.* దీనిని రచించిన నందికేశ్వరుడు ఆంధ్ర ప్రాంతానికే చెందినవాడుగా, ఈ గ్రంథంలోని తెలుగు ప్రతులను బట్టి తెలుస్తుంది. నందికేశ్వరు రచించిన మరొక గ్రంథం *భారతార్ణవం.* ఇందులో సంగీత, సాహిత్యల గురించి *అభినయ దర్పణం* కంటే చాలా విపులంగా వివరించబడింది. ఇవే కాకుండా అమరావతి, నాగర్జునకొండలలో బయటపడిన శిల్పాలలోని నాట్య భంగిమలు మొదలైనవి ఆంధ్రుల నాట్యశాస్త్ర పరిజ్ఞానాన్ని తెలిజేస్తాయి.

ఆ తర్వాత 6 నుండి11వ శతాబ్ధాల మధ్య పాలించిన చాళుక్యుల కాలంలో, 12వ శతాబ్ధి ఉత్తర భాగంలో పాలించిన చోళుల చక్రవర్తి నన్నెచోదుని కాలంలో, శివకవుల కాలంలో, కాకతీయుల సమకాలీన కావ్యాలలో, తిక్కన *భారత రచనలో*, రెడ్డి వంశాన్ని పాలించిన రాజుల కాలంలో, వారి ఆస్థాన కవి ఎర్రన, ఇతని సమకాలీన కవుల రచనలలో, శ్రీనాథుని రచనలో, విజయనగర రాజుల రచనలలో, ప్రత్యేకించి ప్రబంధ కవుల రచనలో చాలా విరివిగా సంగీత సాహిత్య, నృత్య కళల ప్రస్తావనలు మనకు కనిపిస్తాయి.[166]

తంజావూరు పాలించిన రాజులలో మొదటి వాడైన చెవ్వప్ప నాయకుడు అనేక పుణ్యకార్యాలను, దాన ధర్మాలను చేసినట్లు తెలుస్తుంది. కాని కాలంలో కళాపోషణ జరుగలేదు. ఇతడు అధికారంలోకి వచ్చే నాటికి దక్షిణ పథంలో అనేక అలజడులతో చెలరేగుతుంది. ఇతడు తన రాజ్యాన్ని కాపాడుకోవడంలోనే తన సమయాన్ని కేటాయించేవాడు. ఇతనికి కళాపోషణ చేసే అవకాశం లేకుండా పోయింది. అంతే కాకుండా అప్పటికే విజయనగర సామ్రజ్యం కళా సంపదలతో తులతూగుతుండటంతో ఇతడు ప్రత్యేకించి కళాపోషణ చేయల్సిన అవసరం ఏర్పడలేదు.

అచ్యుతప్ప నాయకుని కాలంలో విజయనగర సామ్రాజ్యం పతనదశకు చేరుకుంది. కళాకారులందరు నిరాశ్రయులైనారు. వాళ్ళందరు దక్షిణ దేశం తరలి వచ్చారు. దక్షిణ దేశంలో అచ్యుతప్ప నాయకుడు కళాకారులను ఆదరించి తన పేరు మీద ప్రత్యేకించి 'అచ్యుతపురమనే' గ్రామాన్ని నిర్మించాడు. విజయనగర సామ్రాజ్యంలో శ్రీకృష్ణదేవరాయల వారు ఎంత సమర్థుడో, తంజావూరును పాలించిన రఘునాథ నాయకుడు అంతే సమర్థుడు. వీళ్ళ ఇద్దరి మధ్య చాలా సారుప్యతలు ఒకేలా కనిపిస్తాయి. ఇద్దరి కదన రంగంలో యుద్ధ వీరులే. ఇద్దరు కళాపోషకులే. ఇద్దరు కవులను పోషించారు. రాయల సభామందిరం పేరు 'భువన విజయం'. రఘునాథ నాయకుని సభమందిరం పేరు 'విజయ భువనం'. రఘునాథ నాయకుడు *సంగీత సుధ, సాహిత్య సుధ* అనే నాట్య శాస్త్ర గ్రంథాలను రచించడమే కాకుండా, ప్రతి రోజు తెల్లవారు జామున అతని రోజు సంగీతం వినడంతోనే ప్రారంభం అవుతుంది. రఘునాథ నాయకుడికి ఉన్న కళాభిరుచిని గురించి విజయరాఘవ నాయకుడు తన రచనల్లో ఈ విధంగా పేర్కొన్నాడు.

---

[166] దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం.

**సీ. రాజితంబగు నిందిరా మందిరమున**

**నొకనాటి వేకువ నుత్సాహమొదవ**

**సకియలు మేల్కొల్ప సంతోషమెసగ**

**నిద్దుర మేల్కాంచి నిద్దంపు నిలువు**

**టద్దంబు గల యిద్దరయగార్ల జూచి**

**........................పసిండి**

**మెరుపుల మంచంబు మీద గూర్చుండె**

**పుత్రపౌత్ర కళత్రములు చేరి కొలువ**

**గోత్రారి వైఖరి గొలువున్న తరిని**

**బిరుదు పాత్రలు విజృంభించి యా రాజ**

**వరుని ముందంర..........”** [167]

రఘునాథ నాయకుడు కొలువు కూటంలో ఆసినుడై ఉన్నప్పుడు తరుణీమణులు తమ సంగీత సాహిత్య నృత్య కళా ప్రదర్శనతో అతనిని మెప్పించే వారని విజయరాఘవ నాయకుడు ఈ విధంగా పేర్కొన్నాడు.

**నెదుట సంగీత సాహిత్య నాట్యములు**

**మొదలైన విద్యలు మూర్తీభవించె**

**ననమించు నల చంచలాక్షులందరును**

**వినిపింప దొణగిరి విద్యలన్నియును”**[168]

---

[167] *రఘునాథ నాయకాభ్యుదయం – పుట సంఖ్య. 21*

[168] *రఘునాథాభ్యుదయం – పుట సంఖ్య. 16*

రఘునాథ నాయకుడు రాజునే కాక కళావేత్తగా, కళాపోషకుడుగా, సంగీత, నృత్య శాస్త్ర ప్రయోగ కర్తగా కూడా ప్రసిద్ధికేక్కాడు. ఇతడు రాసిన *నలచరిత్ర, శృంగార సావిత్రి, వాల్మీకి చరిత్ర, రామయణం* మొదలైన గ్రంథాలలో సంగీత, నృత్య, ప్రస్తావనలను శాస్త్రీయంగా నిరుపించాడు. ఇతనికి వీణా మీద ఉన్న అభిమానంతో రామస్వామి దేవాలయానికి కుంభకోణం కట్టించేటప్పుడు వీణా శిల్పాలను ప్రత్యేకంగా చెక్కించాడట.

రఘునాథ నాయకుడు వీణావాదనలో ప్రావీణ్యం సంపాదించాడు. ఇతడు తన వీణా వాదనతో సమకాలీన కవుల, రాజుల, పండిత పామరజనులను సైతం మెప్పించగలిగాడు. అంతే కాకుండా ఇతని కావ్యాలలో నాయికలు వీణా వాదనలో నేర్పరులుగా చిత్రికరించాడు. తన కావ్యాలలో వీణా ప్రస్తావన లేని కావ్యాలు లేవంటే అతిశయోక్తి కాదు. రఘునాథుడు ప్రాతఃకాలంలో సంగీత మహల్ లో సంగీతాన్ని వింటుండేవాడని అతని ఆస్థాన కవయిత్రి రామభద్రాంబ ఈ విధంగా వర్ణించింది.

**సుమధ్యమా గాన సుధానుషంగతః**

**సజీవ బంధా ఇవసాలభంజికాః**

**వితన్వతే తత్ర విభోర్విలాసినీ**

**జనేన సాకం పరివార చాతురీం**[169]

ఒక రోజు అచ్యుతప్ప నాయకుడు సభలో, రఘునాథ నాయకుడిని వీణాగానం చేయమని అడిగారట. రఘునాథనాయకుడు వీణా వాయించగానే ఆ సభా మందిరం అంతా ఒక్కసారిగా నిశ్శబ్ధం అయిపోయిందట. ఆ సభలో ఉన్న వారంతా విస్మయానికి గురై 'ఆహా ఆహా' అంటూ రఘునాథ నాయకుడిని ప్రశంసించినట్లు తన కావ్యంలో ఇలా పేర్కొన్నాడు.

**"అస్తోకమస్య నిపుణత్వమదిం విపంచ్యాం**

**కః స్తోతుమర్హతి విభో! తవ నందనస్య"**[170]

---

[169] *రఘునాథాభ్యుదయం – సంస్కృతం. 11-30*

[170] *సాహిత్య రత్నాకరం - 6-23*

విజయ రాఘవుడు కూడా తన తండ్రిలాగా మార్గదేశి సంగీతాలను ఆదరించాడు. ఇతని రచనలో సందర్భానుసారం, అతి ప్రాచీన కాలం నుండి ఇతని కాలంలో బాగా వ్యాప్తిలో ఉన్న సంగీత రీతులను తన కావ్యంలో ఈ విధంగా పేర్కొన్నాడు.

**కేళిమై గోపికా గీతలు భ్రమతగీ**

**తలు తెనిగించు నద్య తనభోజ**

**సరిలేని పాల్గుణోత్సవమెల్ల రగడచౌ**

**పదములొనచ్చిన భవ్యచరిత**

**ధర రాజగోపాల దండక సందర్భ,**

**వైదర్భిగన్న విద్వత్కవీంద్ర**

**సారమౌ వీరశృంగార సాంగత్యంబు**

**మెరయించు రసికుల మేలుబంతి**

**సంపంగిమన్నారు సాంగత్యమునమర్చి,**

**జగతి హెచ్చిన నెరజాణ రాయ**

**గోపాలునకు వేడికోలు విన్నపములు,**

**దరువులొనర్చు నౌదార్యధుర్య**

**యేలలు విడిపదాల్ హెచ్చు సంకీర్తన,**

**అధ్యాత్మలొనరించు నతుల చర్య"**[171]

[171] *ప్రహ్లాద చరిత్ర. పుట సంఖ్య 3–4*

## 2.6. 1 దండకాలు

అప్పకవి దండకాల లక్షణాలను గురించి పేర్కొన్నాడు. ఇది భగవంతుని స్తుతిపరంగా ఉంటూ, ఇంత వరకు మాత్రమే అనే నియమం లేకుండా నమస్తే నమస్తే నమః అని నమో వాక్యంతో అంతం అయ్యే సమాస భూయిష్ఠ వచన రచన. ఇది హకారంతో కాని, నకారంతో కాని, సకారంతో కాని ప్రారంభం అవ్వలని అప్పకవి పేర్కొన్నాడు. కాని సాధారణంగా దండకాలు 'శ్రీతో' ప్రారంభం అవుతాయి. ఇది కేవలం రాగ ప్రధానంగా చదువబడుతుంది. లయ ఉండవచ్చు కాని తాళం ఉండదు. మన్నారుదేవుని యక్షగానంలో దండకం ఇలా ఉంది. [172]

***"శ్రీరాజగోపాల దేవదేవతావతంస సంస్తూయమాన మహనీయ నిజప్రభావ, భావ సంభావ కోటి మోహన లీలామానుష విగ్రహ, విగ్రహ మహీనిగృహీత దైతేయలోక, లోకతక్షక విచక్షణ కృపావిలోక, లోకాలోక వలయిత ధరణీమండల మండనాయమాన కనకాటవీ కృత విహార, హారనీహార సార ఘనసార పటీర సదృశ విశదవిశాల యశోనిరంతరిత సకల జగదంతయు, తరణి సహస్రవిభా విభాసమాన ప్రతాప, తాపస సముదయ హృదయనివేశ దక్షిణ ద్వారకాధీశ నమస్తే నమస్తే నమః"*** [173]

## 2.6. 2 వేడికోలు

ఇది సాధారణంగా భగవంతుడిని వేడుకోవడం ఇందులో ప్రధానం. ఇందులో ప్రతి పాదానికి ఇరువై లఘువులుంటాయి. ప్రతి రెండు పాదాలకు ప్రాస నియమం ఉంటుంది.

**మర్రిమాని కింద నున్న మాతంగి రావె**

**యెర్రమ్మ చెరువు చేయించెను గాని**

**చింతమాని కిందనున్న సివసత్తి రావె**

---

[172] *నాయక రాజుల చరిత్ర– కళా సంస్కృతి.*

[173] *హేమాబ్జనాయికా స్వయంవరం – పుట సంఖ్య.188*

సంతబైటనున్న ఓ సాంబవీరావె

బత్తితో తిరువాళిక యెత్తేను నీకు

బత్తిముత్తులయ్యవమ్మ పోలేరమ్మ

సత్తెము గల్గిన తల్లి సమకూర్చు మేలు[174]

### 2.6. 3 కూనలమ్మ పదాలు

కుండనిండ కొండగోగు కూరవండి

కూకుండి తిందువమ్మ– కూనలమ్మ

కోతికూన చంకబెట్టి కోటయెక్కి

కొక్కిరింతువు గదమ్మ–కూనలమ్మ

కూటికుండ తెరిచివేసి– గునిసి యాడుచు

కుక్కల దోలుదువమ్మ– కూనలమ్మ[175]

---

[174] *పూతనాహరణం. పుట సంఖ్య 75,76*

[175] *విజయ రాఘవ కళ్యాణం. పుట సంఖ్య–99*

## 2.6. 4 కొరవంజి దరువు

కొరవంజి అంటే ఎరుకతె. ఈమె పాడే దరువువే యక్షగానాలల్లో కనిపిస్తుంది. ఇవి ఎక్కువగా *మన్నారుదాస విలాసంలో* , *విజయ రాఘవ కళ్యాణంలో*, *విజయ రాఘవ చంద్రికా విహారం* మొదలైన యక్షగానాలలో కనిపిస్తాయి.

**ఎరుఖాదు గెర్రుఖాదు గెర్రుఖాదుగా దోయమ్మ**

**యెరుకనే జెప్పెదనమ్మ**

**గురిగాను ననుజేరి కోరిన వారికి**

**కోరిక చేకూర్తునమ్మ**[176]

## 2.6. 5 గొల్ల పదాలు

గొల్లవారు సంగీత విద్యలపై ప్రేమ కల్గినవాళ్ళు. పిల్లన గ్రోవి వీళ్ళ గానకళ ప్రాచుర్యానికి ప్రాచీనమైన చిహ్నం. గొల్ల వాళ్ళ యొక్క హాస్య సంభాషణలను కవులు సందర్భానుసారంగా వాళ్ళ రచనలో పేర్కొన్నారు. రంగాజమ్మ తన *మన్నారుదాస విలాస నాటకంలో* గొల్లల హాస్య సంభాషణను పేర్కొంది. విజయరాఘవ నాయకుడు తన *పూతనాహరణం* అనే యక్షగానంలో పేర్కొన్నాడు.

**ఓటి కిన్నెర మీటు కొంట గొల్లలారో– ఆ**

**యేటి సాయెనె నేటి మాపు గొల్లలారో**

**తందనాలు పాడుకొంట మనము రాగ– ఆ**

---

[176] *విజయ రాఘవ కళ్యాణం.* పుట సంఖ్య–157,158

**మందలో నొక్క సద్దురేగే గొల్లలారా-మన**

**మందరము బోదము రారో గొల్లలారో**[177]

## 2.6. 6 సువ్వి పదాలు

ఇది దంపుళ్ళ పాట. యక్షగానాల్లో వివాహ సందర్భాలలో కనిపిస్తుంది. దీనికే 'సువ్వాల, సువ్వలాలి, సుంకుల పాట, కొట్నముల పాటలని' పేర్లు. సువ్వి అనే పదం ధ్వన్యనుకరణ శబ్దం. దంపుళ్ల పాటకు ఇది ఊత పదంగా కనిపిస్తుంది. రోకటి పాటలకు ఎలాంటి ఒడుపులుంటాయో దీనికి అన్ని గతులుంటాయి. రాగతాళ నిర్ధేశం లేని జానపద గేయ పద్దతికి చెందిన పాటలివి.

**సువ్వి మన్నారుదాస సువ్వి రమ్యహర్మ్యవాస**

**సువ్వి రుచిరముఖ విలాస సువ్విసువ్వి**

**సువ్వి చోళభూమి పాల సువ్వి సుజన వినుతశీల**

**సువ్వి యువతి పాంచల సువ్వి సువ్వి**

**సువ్వి మన్మథాకార సువ్వి సుకవి మందార**

**సువ్వి సారసుగుణహార సువ్వి సువ్వి**[178]

---

[177] *పూతనాహరణం-పుట సంఖ్య-68*

[178] *మన్నారుదాస విలాస నాటకం.84*

## 2.6. 7 స్త్రీల పాటలు

జానపద గేయరీతులు కలిగిన స్త్రీల పాటలెన్నో ఉన్నాయి. అవి ప్రధానంగా సంబుద్ధి పరంగా, సంవాద రూపంలో, ప్రశ్నోత్తరాల రూపంలో కనిపిస్తాయి. విజయరాఘవ నాయకుడు రచించిన స్త్రీల పాటలు కరుణ ప్రధానంగా రచించాడు.

**ఏమి సేతామేమి సేతామమ్మలారా! యీ**

**గామునేడెందుండి వచ్చెనక్కలారా**

**ఎన్నడీ వింత లెరుగమమ్మ యమ్మలారా-యీ**

**చిన్ని కృష్ణునకెన్ని బాములెయక్కలారా**

**కన్ను తెరవని నిసువు మీద నమ్మలారా-ఆ**

**యన్నెకారి కంసుడంపె నొయక్కలారా...**[179]

## 2.6. 8 శోభన గేయాలు

పేరుకు తగ్గటుగానే ఇవి శోభన గేయాలు. వివాహ సందర్భంలో కాని, మంగళ హారతులు ఇచ్చే సమయంలో కాని, మంగళ స్నానాలు చేసే సమయంలో కాని ముత్తైదువులు వీటిని పాడుతారు. ఇవి స్త్రీల పాటలలో చాలా ప్రసిద్ధమైనవి. వీటికి యక్షగానాలలో విశేషమైన ప్రాచుర్యం లభించింది. వీటి రచనకు నియమితి అనేది ఉండదు. ఇవి సాధారణంగా 'కు' అనే షష్ఠ్యంతంతో ఉంటాయి.

**శ్రీరాజ గోపాల సేవాధురీణునకు**

**వీరాధి వీరునకు మా విజయ రాఘవేంద్రునకు**

---

[179] *పూతనాహరణం-పుట సంఖ్య. 63*

**జనలోకాధారునకు జగదేక వీరునకు**

**వినుత ప్రతాపునకు మా విజయ రాఘవేంద్రునకు**

**ఇభరాజగమనునకు హిమకర వదనునకు**

**విభవ దేవేంద్రునకు మా విజయరాఘవేంద్రునకు**

**కదన హంవీరునకు గనకాంబధారునకు**

**మదనావతారునకు మా మన్నారు దాసునకు**[180]

తంజావూరు నాయక రాజుల కాలంలో సాంస్కృతిక, కళా రంగాలు ఉన్నత స్థితిలో ఉన్నట్లు ఆ కాలంలోని రచనల వలన తెలుస్తుంది. నాయక రాజులు కొందరు కావ్య రచనలు చేయకపోయినప్పటికి కళారంగాలను మాత్రం బాగా పోషించారు. అచ్యుతప్ప నాయకుని కాలంలో కావ్య పోషణ జరగనప్పటికి, కళా పోషణ మాత్రం బాగా జరిగిందనడానికి, ఇతడు కళాకారులకు దానమిచ్చిన 'మేలట్టూరే' అందుకు నిదర్శనం. అంతేకాకుండా శ్రీరంగనాథ స్వామి సమక్షంలో వివిధ రకాలైన నాట్య ప్రదర్శనలను చేసినట్లు చెంగల్వ కాళకవి తెలిపాడు. ఈ కళలు అచ్యుతప్ప నాయకుని కాలంలో మెల్లమెల్లగా ప్రారంభమై, రఘునాథనాయకుని, విజయ రాఘవుని కాలంలో ఉన్నత కీర్తి శిఖరాలను అందుకున్నాయి.

రఘునాథ నాయకుని కాలంలో తంజావూరులో అనేక నాట్యశాలలున్నట్లు, అతని చూపులే 'కర్ణాట రాజ్యలక్ష్మి' నాట్య విద్యా ప్రదర్శనకు రంగస్థలమని చేమకూర వేంకటకవి, విజయ రాఘవ నాయకుడు, రామభద్రాంబ మొదలైన రచనల వలన తెలుస్తుంది. రఘునాథ నాయకుడు యుద్ధంలో విజయం సాధించి, రాజ్యానికి తిరిగి వచ్చేటప్పుడు నర్తకీమణులు ఇతనికి ఎదురుగా వెళ్ళి రాజ్యంలోకి ఆహ్వానించేవారని రామాభద్రాంబ పేర్కొంది. రఘునాథ నాయకుని ఆస్థానంలోని చంద్రరేఖ ఇందిరా

---

180 *విజయ రాఘవ కళ్యాణం. 185*

మందిరంలో నర్తించినందుకు ఆమెకు కనకాభిషేకం చేసినట్లు రామభద్రాంబ పేర్కొంది. ఇతని ఆస్థానంలో రూపవతి, శశిరేఖ, లోకనాయిక, కీరవాణి, లతాంగి మొదలైన నర్తకీమణులుండేవారు. చంద్రరేఖ విజయ నగర సామ్రాజ్యధిపతి అయిన వీరవేంకటరాయల చేత అనేక రకాలైన బిరుదులను, గౌరవ సత్కారాలను పొందినట్లు చెంగల్వ కాళకవి పేర్కొన్నాడు.

యుద్ధరంగంలోనే కాకుండా నాట్య రంగంలోను ప్రవీణుడైన రఘునాథ నాయకుడు సందర్భానుసారంగా తన కావ్యాలలో వీటిని ప్రస్తావించాడు. తన *శృంగార సావిత్రి* అనే కావ్యంలో 'గుజరాతు మేలికోపు' అనే నాట్యరీతిని ప్రస్తావించాడు. ఈ 'కోపు' అనే పదానే *వాల్మీకి చరిత్రలో* కూడా పలుమార్లు ప్రస్తావించాడు.

## 2.6. 9 కోపు

ఇది కోలాట నృత్యం. రఘునాథ నాయకుని కాలంలో చాలా వ్యాప్తిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ కోపులను ఆయా దేశరీతులను బట్టి ప్రదర్శిస్తారు. రఘునాథ నాయకుడు పేర్కొన్నా ఈ గుజరాతి మేలుకోపును గుజరాతిలోని స్త్రీలు ప్రదర్శిస్తారు. దీని గురించి జయపసేనాని పేర్కొన్నాడు. ఈ దండరసంలో ఎనిమిది మంది నుండి అరవై నాలుగు మంది వరకు నాట్యం చేయవచ్చు. వీళ్ళు రెండు సమభాగాలు కలిగిన జట్టుగా ఏర్పడి, రెండు చేతులలో రెండు కోలాలు ధరించాలి. అవి ఒక్కొక్కటి మూరపొడవు, బొటన వేలు అంత మందం కలిగి ఉండాలి. వీళ్ళు ప్రదర్శించే ఆయా ప్రదేశాలను బట్టి ఒకచేతిలో కోల, మరొక చేతిలో కత్తిని కాని, లేదా రెండు చేతులలో రెండుకోలలు కాని పట్టుకోవచ్చు. వాద్యాలు మోగుతుండగా లాస్యాంగాలైన భ్రమరులు, పాదాలు, చారులు మొదలైన దాట్లతో (అంటే ఇకరి వైపు మరొకరు వచ్చి తమ స్థానాలను మార్చుకోవడం), చక్రంలాగా తిరుగుకుంటూ పరాస్పరం నాట్యకత్తెలు కోలలు కలుపుతూ నాట్యం చేయాలి.

రఘునాథనాయకుడు వివిధ రకలైన నాట్య రీతులను గురించి *వాల్మీకి చరిత్రలో* వివరించాడు. సప్తర్షులు దక్షిణక్షేత్రంలోని మన్నారు గుడిలోని రాజగోపాల స్వామి లీలలను వివరిస్తూ, శ్రీ కృష్ణుడు కాళీయుని పడగలపైన నాట్యం చేసినట్లు కవి పేర్కొన్నాడు.

## 2.6. 10 నృత్యం

నృత్యం, నర్తనం, నర్తకీ, నర్తకుడు అనే పదాల నుండి 'నృత్' అనే ధాతువు ఏర్పడింది. గీతా వాయిద్యాల లయతో ఆశ్రయించి అంగవిక్షేపణంతో చేసే అభినయమే నృత్యం. ఇది గిరిజనులలో ఆంగికాభినయ శీలాన్ని సూచిస్తుంది. అడవులలో జీవించే ప్రజల జీవన విధానంలో, పూజా విధానంలో ఈ నృత్యం సంప్రదాయంగా కనిపిస్తుంది. శివుడు, ఆదిశక్తి గిరిజనుల ఆరాధ్య దైవాలు. వీళ్ళను నృత్యంతో ఆరాధించడం వీళ్ళ యొక్క సంప్రదాయంగా కనిపిస్తుంది.

*వాల్మీకి చరిత్రలో* రంభోర్వశుల నాట్యస్పర్ధను రఘునాథుడు సందర్భనుసారంగా వర్ణించాడు. వాల్మీకి మహర్షి తపోభంగానికి ఇంద్రుడు రంభ, ఊర్వశీలను సభలోకి ప్రవేశపెడతాడు. రంభ జయజయధ్వానాలు మోగుతుండగా ఇంద్ర సభలోకి ప్రవేశించింది. ఇంద్రుడు ఆమెను మెచ్చుకుంటూ కమలాస్య! లాస్య పరిచితి నీకు సరిజోడు అప్సరస కాంతలలో ఎవ్వరు లేరనే విషయాన్ని జగత్ప్రసిద్ధమని పలికాడు.

## 2.6. 11 పేరిణి

ఇది చాలా కష్టంతో కూడుకున్న నృత్యం. ఇది శైవ సంబంధమైన నృత్యం. 1. నృత్యం 2. కైవారం3. ఘర్ఘర (చిరు గజ్జెల మేళవింపు) 4. వికట నృత్యం (మర్కట పిశాచాది హాస్య వేశాలతో కూడిన నృత్యం) 5. గీతం అనే పంచాంగాలతో పేరిణి నృత్యం ప్రేక్షకులను మెప్పిస్తుంది. ఇది పశ్చిమ భారతదేశంలో తెలంగాణలో ప్రసిద్ధి పొందిన నృత్యం.

పేరిణి గవ్వలతోగాని, బంగారు, రత్నాలతో చేసిన ఆభరణాలతో అలంకరించుకుంటారు. శరీరం అంతా తెల్లటి విభూతి రాసుకుంటారు. కాళ్ళకు గజ్జలు కట్టుకుని, ఒకచేతిలో కృత్రిమ నాగుపామును, మరొక చేతిలో చామరాన్ని పట్టుకుని, నలుగురు కాని ఆరుగురు కాని , ఎనిమిది కాని లేక ఒకరు కాని రంగస్థలంలోకి ప్రవేశించగా వారి మధ్యలో గాని, లేదా సమపాదంలో గాని పేరిణి ప్రవేశంచాలి. ఈ నృత్యం చేసే వారికి ప్రత్యేకమైన లక్షణాలుండాలని జాయపసేనుడు పేర్కొన్నాడు. దీనిని పురుషులు చేసేవారని తెలుస్తుంది. కాని నాయక రాజుల కాలంలో స్త్రీలు కూడా ప్రదర్శించేవారు. ఈ నృత్యం రఘునాథ నాయకుని కాలంలో బాగా ప్రచారంలో ఉండేది.

## 2.6. 12 తండలాస్యం

శివుడు రేచక అంగహార పిండి బంధాలను సృష్టించి తండు మహర్షికి ప్రసాదించాడు. వాటితో 'తండువు' మహర్షి నృత్యం చేశాడు. ఈ విధంగా తండువు చేత ప్రయుక్తమైంది. కాబట్టి దీనికి తాండవమని పేరొచ్చింది. ఇది దేవతా స్తుతిని ఆశ్రయించి ఉంటుంది. దీని సుకుమారమనే ప్రయోగమే లాస్య నృత్యం. ఇది పార్వతీదేవి చేత ప్రయుక్తమైంది. తాండవం ఉద్ధత నృత్యం. లాస్యం సుకుమార నృత్యం. తాండవం పూర్వరంగ విధికి పరిమితం కాగా శృంగార రస సముద్భవమైన లాస్యం రూపకేతివృత్తాదులలో ప్రయుక్తమవుతుంది. ఈ లాస్య నృత్య తాండవాలు రఘునాథ నాయకుని కాలంలో ప్రచారంలో ఉంది.

## 2.6. 13 కుండలి

దీనికే గోండలి, గోండ్లి అనే పేర్లున్నాయి. ఒకప్పుడు కళ్యాణ కటకంలో ఒక భిల్లకాంత ఆడిన నృత్యం. దీనిని పరిష్కరించి సోమేశ్వరుడు 'గోండలీ' నృత్యంగా నిర్మించాడు. మహారాష్ట్ర భాషలోని భిల్లీ పదం 'గోండిలి' పదమైంది. ఈ గోండిలి పదమే సంస్కృతంలో 'కుండలి' అయ్యింది. దీనిని జాయపసేనుడు కుండలిని దేశి నృత్యంగా ప్రతిపాదించాడు.

శివుడు చేసే సప్తవిధ నృత్యాలలో కుండలి నృత్యం ఒకటి. ఇది సామూహిక నృత్యం దీనిని ఎంతమంది అయిన చేయవచ్చు. ఇది రెండు విధాలుగా ప్రదర్శింపబడుతుంది. 1. ఘట కుండలి 2. వలయాకార కుండలి. ఈ నృత్యం రఘునాథ నాయకుని కాలంలో చాలా వ్యాప్తిలో ఉన్నట్లు తెలుస్తుంది. రఘునాథ నాయకుడు తన దిన చర్యను తెల్లవారు జామున ఈ నృత్య దర్శనతో ప్రారంభించేవాడని, ఇతని ఆస్థానంలో రూపవతి, కీరవాణి, చంద్రరేఖ, పేరిణి, శశిరేఖ, జక్కిని మొదలైన నర్తకీమణులున్నట్లు విజయ రాఘవుడు పేర్కొన్నాడు.

## 2.6. 14 జక్కిణి

ఇది గీతాభినయాలలో అత్యంత ప్రాధాన్యం కల్గిన నృత్యం. నాయక రాజుల కాలంలో, రాజుల ఆస్థానంలో చాలా విశేషంగా ప్రదర్శంపబడేదని సమకాలీన కాలంలో వెలువడిన యక్షగానాల వలన,

కావ్యాల వలన తెలుస్తుంది. ఈ నృత్యం ఆంధ్రదేశంలో చాలా ప్రచారంలో ఉండేదని తెలుగు సాహిత్య చరిత్రల ఆధారంగా తెలుస్తుంది. యక్షిణీ వికృత రూపం 'జక్కిణి'. ఈ జక్కిణుల ప్రస్తావన, నృత్య రీతులను గురించి *క్రీడాభిరామంలో* పేర్కొన్నారు. యక్షకన్యలు అంటే జక్కుల పడుచులని అర్థం. ఈ నృత్యం నాయక రాజుల కాలంలో విశేషంగా ప్రదర్శించబడింది.

## 2.6. 15 దురుసత కోపు

రఘునాథ నాయకుని కాలంలో ఈ కోలాట నృత్యాన్నే 'కోపు' అని పిలిచేవారు. ప్రదేశాలకు అనుగుణంగా దీనిని ప్రదర్శిస్తారు. రఘునాథ నాయకుడు వింత కోపులను గురించి తన కావ్యాలలో చాలా సార్లు ప్రదర్శించాడు. ఇది దండలాసక నృత్యమేనని చెప్పవచ్చు. దీనిని లోకనాయిక, వనజలోజన, కీరవాణి, లలితాంగి నటించినట్లు విజయ రాఘవ నాయకుడు పేర్కొన్నాడు.

దండలాసక నృత్యానికి నలుగురు కాని ఎనిమిది మంది కాని రెండు జట్లుగా ఏర్పడి చేతుల్లో కోలలు పట్టుకుని, చిత్రప్రబంధాలను ప్రభువుల యొక్క కుతూహలాన్ని అనుసరించి వివిధ రకాలైన వాద్యాలను వాయిస్తుండగా భ్రమరులు, పాదాలు, చారులు, అందమైన దాట్లతో ఎడమ పక్కలకు చక్రంలాగా తిరుగుతూ, ఖండ ప్రయోగంతో, సశబ్దమైన ఐదు ఘాతాలతోను పరాస్పరం కోలలను కలుపుతూ నృత్యం చేస్తారు. వివిధ పద్ధతులలో ప్రదర్శించే ఈ నృత్యాన్నికి దండ నృత్యమని కూడా పేరు. అతి శీఘ్రగతిలో సాగే దీనిలో చాలా నేర్పును ప్రదర్శించాల్సి ఉంటుంది. లేదంటే శరీరానికి గాయలయ్యే అవకాశం ఉంటుంది. దీనిని నాయక రాజుల కాలంలో చాలా విరివిగా ప్రదర్శించేవారని తెలుస్తుంది.

## 2.6. 16 కొరవంజి

కొరవంజి అంటే కొరవ జాతికి చెందిన స్త్రీ. వీళ్ళు జాతకం చెప్తారు. దక్షిణ దేశంలో దేశ దిమ్మరులుగా తిరగడం వలన వీళ్ళకు భిన్నమైన పేర్లున్నాయి. *విజయ రాఘవనాయకుని రఘునాథభ్యుదయం, రఘునాథ నాయకాభ్యుదయం, ప్రహ్లాద చరిత్ర* మొదలైన రచనలలో కొరవంజి నృత్యాన్ని ప్రస్తావించాడు. ఆంధ్ర యక్షగానలలో విజయరాఘవ నాయకుని కాలం నుండి కొరవంజి

పాత్ర (ఎరుకతె) కనిపిస్తుంది. *మన్నారుదాస విలాసం, విజయ రాఘవ చంద్రికా విహారం, విజయ రాఘవ కళ్యాణం* పలు యక్షగానలలో కొరవంజిల వేష భాషలను, నృత్యాలను వివరించారు.

## 2. 6. 17 చిందు

నాయక రాజుల కాలంలో మధుర తంజావూరు ప్రాంతాలలో చాలా ప్రసిద్ధి పొందిన నృత్యం. దీని లక్షణాలను గురించి జాయపసేనుడు పేర్కొన్నాడు. ఇది కాకతీయుల కాలం నాటికే తెలుగు దేశంలో చాలా ప్రాచుర్యాన్ని పొందింది. వేషాధారణ ధరించి లేబ్రాయపు ప్రమదలు యతి, ప్రకరణం మొదలైన పాటలను తాళ ఛందస్సులతో అనుసరించి వాద్యాలతో, నోటితో కరతాళ లయలు పలికిస్తూ, లాస్యాంగాలతో, పాదాలతో, చారులతో, గతులతో ద్రావిడదేశంలో పుట్టింది. చింతు అనే పేరుతో ద్విపదలు పాడుతూ, ఆ పాటల అర్థాలను అభినయిస్తూ, ప్రభువుల మన్ననలు పొందేవారు.

## 2. 6 . 18 వసంత కేళిక

రంగాజమ్మ తన *మన్నారుదాస విలాసంలో* విజయ రాఘవ నాయకుడు సభలో కొలువుదీరి ఉన్నప్పుడు కస్తూరెమ్మ, అంబుజవల్లెమ్మ, మోహన మూర్తమ్మ, కృష్ణాజమ్మ, అలిమేలమ్మ, సీతమ్మ, మదనరేఖ మొదలైన నాట్యకత్తెలు వసంతకేళిని ప్రదర్శించినట్లు తెలిపింది.

వసంత రుతుగానంతో చేసే నాట్యవిశేషం వసంత కేళిక. దీనిని బృందంగా ప్రదర్శిస్తారు. నర్తకీమణులు చిమ్మనగోవులతో వసంతాన్ని చల్లుకుంటునట్లు అభినయిస్తూ, వసంత రుతువులతో కూడిన పాటలను పాడుతూ నృత్యం చేస్తారు. వసంత కేళికతో సంగీతం ప్రధానం. నాయక రాజుల కాలంలో సంగీతనృత్యాలకు సమ ప్రాధాన్యముండేది.

## 2.6. 19 పదకేళిక

ఇది కూడా నాయక రాజుల కాలంలో చాలా ప్రాచుర్యంలో ఉంది. దీని ప్రస్తావన గురించి ఈ కాలంలో వెలువడ్డ కావ్యాలలో, యక్షగానాలలో కనిపిస్తుంది. *ప్రహ్లాద చరిత్రలో* హిరణ్య కశిపుడు సభలోకి ప్రవేశించి మనోల్లాసనికై నాటక శాలలోకి ప్రవేశించి నాట్యకత్తెల పదకేళిని తిలకించి వాళ్ళకు బహుమతులు ఇచ్చినట్లు విజయ రాఘవనాయకుడు పేర్కొన్నాడు. *హేమబ్జనాయికా స్వయంవరంలో*

మన్నారు దేవుడు కూడా పదకేళికలను పేర్కొన్నాడు. రాజగోపాల స్వామి ముందు నాట్యకత్తెలు పదకేళికలను ప్రదర్శించినట్లు పేర్కొన్నాడు.

*తంజావూరాన్నదాన మహా నాటకంలో* భోగంవాళ్ళు సత్రం అధికారి ముందు విజయరాఘవ నాయకుని నాయక పదముద్రాంకితమైన పదకేళిక ప్రదర్శించినట్లు పురుషోత్తమ దీక్షిత కవి తెలిపాడు. రంగాజమ్మ కూడా *మన్నారుదాస విలాసనాటకంలో* మన్నారుస్వామి రాజవీథిలో ఊరేగుతూ వెళుతున్నాడని, స్వామివారి ముందు వారిజాక్షులు కొందరు పదకేళికలను ప్రదర్శిస్తున్నారని పేర్కొంది.

నాయక రాజుల కాలంలో పదకేళికలు చాలా ప్రాచుర్యం పొందాయి. పదాలు అంటే నాయక రాజుల కాలంలోని శృంగార పదాలుగానే ప్రసిద్ధి పొందాయి. పదాలకు వ్యాప్తి కలిగించినది మాత్రం క్షేత్రయ్య. ఇతని పదాలలో చాలా వరకు శృంగార రసం ప్రధానం. ఈ పదాలను భగవంతుని ముందు, ప్రభువుల ముందు, వినోదం కోసం చాలా విశేషంగా పాడేవారు.

## 2.7 భౌగోళిక స్వరూపం

తంజావూరి వైశాల్యం నాలుగు వేల చదరపు మైళ్లు. దీనికి సమీపంలో నాగ పట్టణం ఓడరేవు ఉంది. ఈ ప్రాంతం చాలా వరకు ఇసుకతో ఉంటుంది. ఈ ఇసుకలో ఇసుక రాళ్ళు(సిలికా) ఎక్కువగా దొరుకుతాయి. వీటితో ప్రత్యేకమైన ఆభరణాలను తయారు చేస్తారు. ఈ ప్రాంతంలో తమిళం, తెలుగు, కన్నడ, మరాఠి మొదలైన భాషలు మాట్లాడే ప్రజలు నివసిస్తారు. ఇది సముద్ర ప్రాంతానికి సమీపంలో ఉండటం వలన ఇక్కడి నుండి విదేశి వ్యాపారం చాలా ఎక్కువగా జరుగుతుంది. ఈ ప్రాంతంలో జరిగే మంచి చెడులకు బ్రాహ్మణ నాగరికతనే కారణమని ధర్మరాజాధ్వరి తన *తత్త్వచూడామణిలో* పేర్కొన్నాడు.

**“త్రేతాగ్ని ధూమాకుల వీధికాంగణే గృహేగృహే యత్రవసంతి సూరయః**

**అధీత సర్వశ్రుతయః కథాంతరే వినిర్జిత ప్రత్యనుమాన వేదిక”**

మధుర నేటి తమిళనాడు రాష్టంలో ఉంది. ఇది వైగై నది ఒడ్డున ఉంది. దీనినే తూర్పు ఏథెన్స్ గా కూడా పిలుస్తారు. ఈ ప్రాంతానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఇక్కడి సారవంతమైన భూములు ఖనిజ సంపద కోసం మహ్మదీయులు, పోర్చుగీసు, డచ్చి, ఆంగ్లేయుల మధ్య నిరంతరం యుద్ధాలు జరుగుతుండేవి. క్రీ. పూ300 సంవత్సరాల నుండే ఈ ప్రాంతంలో రోమన్, గ్రీకు మొదలైన దేశాలతో వర్తక వ్యాపారాలు కొనసాగినట్లు ఇక్కడ దొరికిన నాణేల వల్ల తెలుస్తుంది.

చెంజీ కూడా తమిళనాడు రాష్టంలో ఉంది. టిండివనం, తిరువన్నమలై ప్రాంతాల సమీపంలో మూడు కొండల మధ్యలో ఉంది. 13వ శతాబ్దంలో కాన్ వంశం వారు ఈ ప్రాంతంలో నివసించేవారు. ఆ చోళవంశం వాళ్ళు ఈ ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేశారు. 14 శతాబ్దంలో హోయసలల పాలనలలోకి వెళ్ళింది. ఆ తర్వాత ఈ ప్రాంతాన్ని విజయ నగర రాజులు, మహారాష్ట్ర రాజులు, మొగలు సుల్తానులు వరుసగా పరిపాలించారు.

## 2. 8 సాంత్వన కావ్యాలు: సమకాలీన ఆర్థిక వ్యవస్థ

నాయక రాజులు చాలా వరకు పరిపాలన విషయంలో విజయ నగర రాజులు ఆచరించిన విధానాలనే అవలంభించారు. ప్రజల ముఖ్య వృత్తి వ్యవసాయం. విశాలమైన పంటల సేద్యానికి అడవులను నరికి వ్యవసాయం చేసేవారు. వ్యవసాయానికి అనుకూలంగా చెరువులను త్రవ్వించేవారు. సాధారణంగా వ్యవసాయానికి సంబంధించిన పరిశ్రమలు ప్రతి గ్రామంలో ఉండేవి. నూనే, బెల్లం, వస్త్ర పరిశ్రమ, అత్తరు పరిశ్రమలుండేవి. స్త్రీలు రత్నాలపై నూలు వడికేవారు. సాలే, పద్మాశాలిలు, మాల కులాల వాళ్ళు నేతి వృత్తి చేస్తుండేవాళ్ళు. గొల్ల, కురుమ, కంబళ్ళు నేస్తుండేవాళ్ళు. నీలి మందును చాలా వరకు ఉత్పత్తి చేస్తుండేవాళ్ళు.

క్రీ. శ 1611వ సంవత్సరంలో ఆంగ్లేయులు మచిలీపట్నంలో వర్తక వ్యాపార స్థావరాలను ఏర్పరచుకొన్నారు. వెంకట రాయలవారు వీళ్ళకు ప్రతి సంవత్సరం 500 పౌండ్ల ఆదాయం వచ్చే పట్టణాన్ని వారికి బహూకరించి, వ్యాపారం చేసుకునేందుకు అనుమతి ఇచ్చాడు.

ఈ కాలంలోనే పోర్చుగీసువారు భారత దేశంలోకొచ్చారు. ఈ కాలంలోనే మరోవైపు ఆంగ్లేయులు, ఫ్రెంచి, డచ్చి మొదలైన దేశాలు భారతదేశంతో వర్తక వ్యాపారాలు ఎక్కువయ్యాయి. ఈల

దేశం నుండి నీలాలు, మక్కా దేశం నుండి తివాచీలు, ఇరాన్ నుండి కత్తులు, కాశ్మీర్ నుండి బంగారం, కుంకుమ పువ్వు మొదలైనవి దిగుమతి చేసుకునే వాళ్ళు. ఇవేగాక రత్నాలు, ముత్యాలు, కస్తూరి, ఏనుగులు, సవరం వెంట్రుకలు, పన్నీరు, పంచ లోహంతో చేసిన ఫిరంగులు, వెండి, పట్టు బట్టల తో చేసిన విసన కర్రలు, పింగాణీ పాత్రలు, చలువరాతి గిన్నెలు, స్త్రీలను కూడా దిగుమతి చేసుకునేవారు.

మన దేశం నుండి పాదరసం, జాజికాయ, ఇంగువ, లవంగాలు, పంచ లవణాలను దిగుమతి చేసుకునేవారు. వ్యాపారస్తులు బేరసారాలకు వెళ్ళినప్పుడు కొత్త బట్టలు, గుడారాలు, ఇతర వస్తువులను తీసుకొని వెళ్ళేవారు. ఇలాయి, నిలిందయు, బంగాళయు మొదలైన దీవుల నుండి సరుకును దిగుమతి చేసుకునేవారు. [181]

వైశ్యులు కాకుండా గుత్తగొల్ల వారు కూడా వ్యాపారం చేసేవారు. *(శుక.1-175)* పర్షియా దేశం నుంచి పన్నీరును దిగుమతి చేసుకునేవారు. ఈ దేశం గులాబీ పూలకు జన్మస్థలం. అందుకే ఇక్కడ ఎక్కువ స్థాయిలో పన్నీరును ఉత్పత్తి చేసేవారు. పచ్చ కర్పూరం, హారతి కర్పూరం తూర్పు దీవుల నుండి వచ్చేవి. బండ్లకు రోడ్డు సదుపాయాలు సరిగ్గా లేకపోవడం వలన వ్యాపారం ఎక్కువగా, గుర్రాలపై, గాడిదలపై, ఎద్దులపై చేస్తుండేవారు. ఈ కాలంలో గుర్రాలపై చేసే వ్యాపారాన్ని గూర్చి, ఆ కాలం నాటి సంత గురించి ఈ పద్యం వలన తెలుస్తుంది. *(శుక2-549).*

## 2. 8.1 పంటలు

దక్షిణాంధ్రయుగంలో ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. నిరంతరం పంటలను పండించడం వలన ప్రజలు ఏదో ఒక వృత్తిలో నిమజ్ఞులై ఉండేవాళ్ళు. నిమ్మ, అరటి, మామిడి, జామ, కొబ్బరి తోటలను చాలా విరివిగా పెంచేవాళ్ళు. జొన్నలు, చెరకు, నువ్వులు, పెసలు, వరి, ఆముదాలు, వేరుశెనగ, మినుములు, రాగులు సంపెంగాలు, రాజనాలు, కుసుమలు, తీగ మల్లెలు, ఖర్జురాలు మొదలైన పంటలను పండించేవాళ్ళు. ఉన్నత వర్గాలకు చెందినవారు వరి అన్నానికే అధిక ప్రాధాన్యతను ఇచ్చేవారు. ఈ ప్రాంతం డెల్టాభూమి కావడం వలన పుష్కలమైన పంటలు పండేవి. ఇక్కడ చాలా వరకు నల్ల రేగడి నేలలున్నాయి. పోర్చుగీసు వారు భారతదేశంలోకి వచ్చిన తర్వాత పత్తి,

---

[181] *శుక సప్తశతి 1-176*

తమలపాకు, పొగాకు మొదలైన వాణిజ్య పంటలకు మంచి గిరాకి ఉండేది. రఘునాథ నాయకుడు తన *రఘునాథ రామాయణంలో* 22 రకాల ధాన్యాలను గురించి పేర్కొన్నాడు.

**"పుష్పమంజరు లిప్పపువ్వు రాజనములుకస్తూరినిగరాలు గంధసరులు"** [182]

## 2. 9 సాంత్వన కావ్యాలు: సమకాలీన కవులు

దక్షిణాంధ్ర యుగ కాలంలో వివిధ రకాలైన ప్రక్రియా బేధాలతో వెలువడిన కావ్యాలలో సాంత్వన కావ్యాలు ఒకటి. ఈ సాంత్వన కావ్యాలు ఏకకవి కృతాలు కావు. వేరు వేరు కాలాల్లో వేరు వేరు ప్రదేశాలలో, వేరు వేరు రాజుల ఆస్థానంలో ఉంటూ వీటిని రచించారు. ఈ సాంత్వన కవులతో పాటు కొంచం అటు ఇటు ఎంతో మంది ప్రతిభావంతులైన కవులు కూడా ఉన్నారు. వీళ్ళంత వివిధ రకాలైన ప్రక్రియ బేధాలను తీసుకుని రచనలు చేస్తూ తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలు చేశారు.

ఇప్పటి వరకు సాంత్వనం పేరుతో, తెలుగులో వెలువడిన సాహిత్య చరిత్రల ఆధారంగా *సత్యభామ సాంత్వనం* మెదటిదని సాహిత్యకారుల అభిప్రాయం. ఈ కావ్యాన్ని రాసిన కామేశ్వర కవి క్రీ. శ1676వ సంవత్సరంలో రాజ్య పాలన చేసిన ముద్దళగిరి ఆస్థానంలోని వారు. ఇతని సమకాలీన కవులను గురించి ప్రస్తావించాల్సి వస్తే ముందుగా గణపవరపు వేంకటకవిని ప్రస్తావించాలి. ఇతడు కూడా ముద్ధళగిరి(క్రీ. శ 1676) ఆస్థానంలోని వారే. ముద్ధళగిరి తంజావూరును జయించినప్పుడు, ఇతనికి విజయానికి గుర్తుగా వెంకటకవి *పెద్ధళగిరి విజయం* అనే చాటు కావ్యాన్ని రాశాడు. ఈ కావ్య రచన వలన ఇతడు కామేశ్వర కవికి సమకాలీనుడని తెలుస్తుంది.

తంజావూరును పాలించిన విజయ రాఘవనాయకుడు కూడా తిరుకామయ్యకు సమకాలీకుడే. ఇతడు దాదాపు 54 రచనలు చేసినట్లు *ప్రహ్లాద చరిత్ర* అవతారిక వలన తెలుస్తుంది. *రాజగోపాల విలాసం* రాసిన చెంగల్వ కాళకవి, *విజయ రాఘవ కళ్యాణం* రాసిన కోనేరు దీక్షిత చంద్రుడు, *తంజావూరాన్నదాన మహానాటకం* రాసిన పురుషోత్తమ దీక్షితులు, *విజయ రాఘవ చంద్రికా విలాసం*

[182] *రఘునాథరామాయణం, 2 – 11*

రాసిన కామరసు వేంకటపతి సోమయాజి, *మన్నారుదాస విలాస ప్రబంధం, మన్నారు దాస విలాసం నాటకం, ఉషా పరిణయమనే* ప్రబంధాన్ని రాసిన పసుపులేటి రంగాజమ్మ, *హేమబ్జనాయిక స్వయంవరం* రాసిన మన్నారు దేవుడు, నారయణ తీర్థులు, సిద్ధేంద్రయోగి, పెద్దదాసు, కంచర్ల గోపన్న, పైడిపాటి వేంకటనరసయ్య, పొనుగోటి జగన్నాథరాయలు, కట్ట వరదరాజు, వంటి ఇతర ప్రాంత కవులు కూడా కామేశ్వర కవికి సమకాలీకులు.

సాంత్వన కవులలో రెండవవారైన సముఖం వెంకటకృష్ణప్ప నాయకుడు. ఇతడు మధురను పాలించిన విజయరంగ చొక్కనాథుని ఆస్థానంలోని వారు. సముఖం వారి సమకాలీన కవులను గురించి ప్రస్తావించాల్సి వస్తే, కవిగా, రాజుగా ప్రసిద్ధి పొందిన విజయరంగ చొక్కనాథుని గురించి ముందుగా ప్రస్తావించాలి. ఇతడు క్రీ.శ1706–32 మధ్య కాలంలో రాజ్య పాలన చేశారు. ఇతడు *శ్రీరంగ మహాత్మ్యం, మాఘ మహత్మ్యమనే* రెండు వచన కావ్యాలను రచించడంతో పాటు, సముఖం వారు *జైమిని భారతాన్ని* అంకితంగా పొందారు. ఈ విషయాన్ని సముఖం వారే స్వయంగా పేర్కొన్నారు.

గీ. **సుముఖమీనాక్షిన్న పగర్భ విమలజలధిచంద్ర! వేంకటకృష్ణేంద్ర!శౌర్య సాంద్ర!**

**మునుపు జైమిని భారతమనగరచన కావ్య మొనరించినట్టి సత్కవివికావే**[183]

*శశాంక విజయం* రాసిన శేషం వేంకటపతి, పుణిగె కృష్ణకవీంద్రుడు, సముఖం వారికి సమకాలీకులు, మిత్రులనే విషయం సముఖం వారు రాసిన అవతారిక వల్ల తెలుస్తుంది.

*మిత్రవింద పరిణయం* రాసిన కుందూర్తి వేంకటచల కవి, *శ్రీ ముష్ణ మహాత్మ్యం, శివ రహస్య ఖండన* రాసిన రేపూరి అనంతయ్య, *యువజన హృదయానందమనే* ప్రబంధాన్ని రాసిన బద్ధెపూడి ఎర్రభూపతి, *భానుమద్విజయం* రాసిన వెలగపూడి కృష్ణయామాత్యుడు, *సుదంత పరిణయం* రాసిన వెలిదండ్ల అళఘరి కవి, *చిత్రకూట మహాత్మ్యం* రాసిన తిరుమల కవి, దాదాపు 20పైగా రచనలు చేసిన

[183] *దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం.336*

శాహాజీ, ఆంధ్రపాణినిగా పేరు పొందిన నివర్తి శేషాచల కవి, *శివ కామసుందరి పరిణయమనే* నాటకాన్ని రాసిన తుక్కొజి, *గజరణ్య సంహితమనే* క్షేత్ర మహాత్మ్య కావ్యాన్ని రాసిన కవిధాటి బలభద్రకవి, *ఆంధ్ర కొరవంజి, తమిళ కొరవంజి, పాకృత కొరవంజిలు* రాసిన కంఠీరవ రాజు, *ఆది, సభా, భీష్మ పర్వాలను* వచనంలో రాసిన కళువె వీరరాజు, *మల్హణ చరిత్ర* రాసిన ఎర్రపాటి ఎర్రన్న, *అనిరుద్ధ చరిత్ర* రాసిన కనుపర్తి అబ్బయ్య మొదలైన వారు సముఖం వారికి సమకాలీకులు.

సాంత్వన కవులలో మూడవ రచయిత కవయిత్రి ముద్దుపళని. ఈమె క్రీ.శ 1739 నుండి 1763 మధ్య కాలంలో తంజావూరును పాలించిన మహారాష్ట్ర రాజైన ప్రతాపసింహుని ఆస్థాన కవయిత్రి. ఈమె సమకాలీకుల గురించి ప్రస్తావిస్తే, ఆంధ్ర కాళిదాసుగా పేరుపొందిన ఆలూరి కుప్పనకవి, *సాంబ నిఘంటువును* రచించిన కస్తూరి రంగ కవి, *యాదవ రాఘవ పాండవీయం* అనే త్ర్యర్థి కావ్యాన్ని రాసిన నెల్లూరి వీర రాఘవ కవి, *సేతు మహాత్మ్యాన్ని* రాసిన భాస్కర వేంకటచల కవి, *రామాయణం, ముక్తికాంత కళ్యాణం, రంగ విలాసం. గురు శిష్య సంవాదం* రాసిన హోసూరి సాకమ్మ, *పార్వతీ పరిణయం, కవిజనోజ్జీవని* రాసిన పుదుక్కోట రాజు రాయరఘునాథరాజు, *ఆంధ్రభాషార్ణవం, రఘునాథీయం, తొండమాన్ వంశావళి, బృహన్నాయికా దండకం, మల్లు పురాణం* రాసిన నుదురుపాటి వెంకన్న, *ఖడ్గలక్షణ శిరోమణి* రాసిన నవనప్ప, *రాధ మాధవ సంవాదం* రాసిన వెలిదండ్ల వెంకటపతి మొదలైన వారు. వీళ్ళంతా సాంత్వన కవులకు కొంచం ముందు, వెనక పుట్టిన వాళ్ళు. అంతే కాకుండా వీళ్ళందరూ వివిధ ప్రాంతాలకు చెందిన కవులు, సాంత్వన కవులకు సమకాలీకులు కావడం విశేషంగా కనిపిస్తుంది.

## 2.10 సాంత్వన కవులపై పూర్వ కవుల ప్రభావం

సాధారణంగా కవులు కావ్య రచనలు చేస్తున్నప్పుడు వారిపైన పూర్వకవుల ప్రభావం ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పడటం జరుగుతుంది. అంతమాత్రాన దోషారోపణ చేయవలసిన అవసరం లేదు. సాంత్వన కావ్యాలపై కూడా *మనుచరిత్ర, వసుచరిత్ర, కళాపూర్ణోదయం, పారిజాతాపహరణం* వంటి ప్రబంధాల ప్రభావం పడింది. ఈ ప్రభావం సాంత్వన కావ్యాలపై ఎక్కువగా కనిపిస్తోంది. కథలోనేకాక, శైలిలో, పాత్రచిత్రణలో అడుగడుగునా ఆ ప్రభావం ఉంది.

నంది తిమ్మన సంస్కృత *హరివంశాన్ని* గ్రహించి *'పారిజాతాపహరణం'* రాశాడు. అతనికి కలిగిన అర్ధనారీశ్వరతత్త్వం నుండేకాక, లోకంలోని మానవ జీవిత ఘట్టాల నుండి గ్రహించిన అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. లోకంలోని భార్యాభర్తల ప్రణయ జీవితంలో ఒక్కొక్కసారి ప్రియుడు అలుగుట, ఒక్కొక్కసారి ప్రియురాలు అలుగుట జరుగుతుంది. ఏదో ఒక కారణం వల్ల వారికి అలక ఏర్పడుతుంది. తరువాత ఒకరి అలకను ఒకరు తీర్చుకుని జీవితం కొనసాగించడం జరుగుతుంది. సాంత్వన కావ్యాలకు మూలమైన ఈ సన్నివేశాన్ని మొదట దంపతి నిష్టమైనదిగా మాత్రమే తీసుకొని, నాటి సాంఘిక, రాజకీయ పరిస్థితులకనుగుణంగా ఈ కావ్యాన్ని రాశాడు. ఈ కావ్యమే తర్వాత సాంత్వన కావ్యాలకు మూలమైంది.

ఈ మూడు సాంత్వన కావ్యాలలో కనిపించే సామాన్యమైన అంశాలు చాలా ఉన్నాయి. ఈ మూడు కథా వృత్తాంతాలను గురించి శుక మహర్షి జనమేయుడికి చెప్పడం. ఈ మూడు కావ్యాలలో రాధాదేవి ప్రస్తావన రావడం కనిపిస్తుంది.

అంతే కాకుండా ఈ మూడు కావ్యాలు కథ కోసం కాకుండా, శృంగార వర్ణన కోసమే కావ్య రచన చేసినట్లు కన్పిస్తుంది. ఈ కావ్యాలలోని కథానాయకులను సామాన్య మానవులుగా చిత్రించారు. ఈ సాంత్వన కావ్యాల రచన కాలంలో సమాజంలో శృంగారాన్ని ఆలంబనగా చేసుకుని కావ్య రచనను సాగించినట్లు తెలుస్తుంది. కావ్య నిర్మాణం చేసే సమయంలో తాము తీసుకున్నది పురాణ పురుషులు, ఉదత్త స్వభావం కలిగిన ఆదర్శ వీరులు అనే ధ్యాసను కూడా మర్చిపోయి సామాన్య మానవులకు ఉండే విరహవేదనను, కామ వాంఛలను వీరి వీరి రచనలలో భాగం చేశారు. ఈ అంశాలు మూడు సాంత్వన కావ్యాలలో కనిపించే అతి సామాన్య అంశం. సత్యభామా సాంత్వనంలో ద్వితీయాశ్వాసంలో 74వ పద్యం నుండి 119 వరకు. తృతీయ ఆశ్వాసంలో9 పద్యం నుండి 130వ పద్యం వరకు నాలుగవ ఆశ్వాసంలో 28వ పద్యం నుండి 32వ పద్యం వరకు కథానాయకులను అతి సామాన్య మానవులుగా చిత్రించారు.

అంతే కాకుండా ఈ మూడు కావ్యాలలో కనిపించే మరో సామాన్యమైన అంశం చిలుక ద్వారా నాయిక నాయకుడికి రాయబారం పంపించడం. నాయిక నాయకులకు ఎడబాటు వల్ల పెరిగిన విరహవేదనను ఈ మూడు కావ్యాలలో నాయికలు చిలుకతోనే పంపి వారి వారి మానసిక స్థితులను

తెలుపుకున్నారు. ఈ మూడు కావ్యాలలో చిలుక పాత్రనే ప్రధాన భూమిక పోషించింది. ఈ మూడు కావ్యాలలో నాయికలో విరహ వేదనను కవులు ఒకే విధంగా చిత్రించడం కనిపిస్తుంది.

సాంత్వన కావ్యాలపై నంది తిమ్మన రాసిన *పారిజాతపహరణ* ప్రభావం చాలా గాఢంగా ఉన్నట్లు తెలుస్తుంది. కోపానికి గురైన సత్యభామను తన కావ్యంలో వర్ణిస్తున్న తీరు..

**చ.** **వెడవెడ కన్ను మూయుగనువిచ్చున గుందలయుంచు బాన్పుపై**

**బడు నుసు రంచు లేచు దడబాటును దత్తఱ ముంజలంబు లో** [184]

అనే పద్యంలోని ఛాయలు కామేశ్వర కవి రాసిన *సత్యభామా సాంత్వనంలోని* వర్ణన ఛాయలు ఒకే రకంగా కనిపిస్తాయి. ఇతడు వర్ణించిన సత్యభామ వర్ణనను చూసినట్లయితే..

చ. **వికవిక నవ్వు నుస్సురనున్ వ్రీలిపడున్ విధి దూఱుజింతనూ**

**రక తలపోయు బోంట్ల నడర గమకించు దపించు దాళజా** [185]

పారిజాత పుష్పాన్ని శ్రీ కృష్ణుడు రుక్మిణిదేవికిచ్చినప్పుడు తన భార్యల సఖులు, వారికి వివరించి చెప్పే విధానాన్ని తిమ్మకవి ఈ విధంగా వర్ణించాడు.

**ఉ.** **అందఱిలోన బెద్ద మహిమాన్విత రుక్మిణిగాన బూవుగో**

**విందుడు దాని కిచ్చె దగవే యని లక్షణ యోర్చె సై చేగా** [186]

అనే పద్యాన్ని ఇంచుమించు ఇదే పోలికలతో లింగనముఖి కామేశ్వర కవి తన *సత్యభామా సాంత్వనంలో* పదహారు వేల కన్యలతో శ్రీ కృష్ణుడికి వివాహం చేసుకున్న విషయాన్ని ఇతని ఎనిమిది మంది భార్యలు సత్యభామకు వివరించిన తీరును ఈ విధంగా వర్ణించాడు.

---

[184] *పారిజాతపహరణం. 1-100*

[185] *సత్యభామా సాంత్వనం. 4-141*

[186] *పారిజాతపహరణం. 1-69*

**చ.	కొఱకొఱమించెరుక్మిణికి ఘూర్ణిలె లక్షణయెంతయేనిచు**

**క్కురమనె భద్ర జాంబవతి గళిందజ గం దె జాలవే**[187]

కోపంతో ఉన్న సత్యభామ తన భర్త చేసిన పనికి చింతిస్తున్న సమయంలో తిమ్మనగారు తన కావ్యంలో సత్యభామను ఈ విధంగా వర్ణించాడు.

కం.	**పతి ప్రాణ సదృశబంధువు**

**పతి దైవం బేడుగడయు బతి సతులకు న** [188]

కామేశ్వర కవి తన కావ్యంలో శ్రీకృష్ణుడు పదహారు వేల మంది కన్యలను వివాహం చేసుకున్నందుకు చింతిస్తున్న సత్యభామ వర్ణనను ఈ విధంగా వర్ణించాడు.

**కం.	మగడే దైవమటంచును**

**మగువలు మతి నమ్మి యుండుమమత కాలదు గా**

**మగ డెడసి చౌక చేసిన**

**మగువకు గా దన దరంబె మదవతులారా** [189]

ఈ విధంగా *సత్యభామా సాంత్వనంపై* నంది తిమ్మనగారి *పారిజాతపహరణ* ప్రభావం అడుగడుగున కనిపిస్తుంది. ఈ ప్రభావం కేవలం *సత్యభామా సాంత్వనం* పైనే కాకుండా ముద్దుపళని రచించిన *రాధికా సాంత్వనం* కావ్యం పైన కూడా చాలా స్పష్టంగా కనిపిస్తుంది. *పారిజాతపహరణంలో*

---

[187] *సత్యభామా సాంత్వనం. 4-124*

[188] *పారిజాతపహరణం. 1-96*

[189] *సత్యభామా సాంత్వనం. 4-130*

శ్రీ కృష్ణుడు పారిజాత పుష్పాన్ని రుక్మిణిదేవికిచ్చి, ఆమెని పొగిడిన విషయాలను సత్యభామకు తన సఖి వివరించగా…

**చ.** **అనవిని వ్రేటువడ్డయురగాంగనయుంబలెనేయివోయభ**

**గ్గన దరికొన్న భీషణహుతాశనకీల యనంగ లేచి హె** [190]

అనే పద్యానికి సాటిగా ముద్దుపళని తన *రాధికా సాంత్వనంలో* ఈ విధంగా వివరించింది.

**చ.** **అనగుబుసంబునూడ్చిన మహోభుజగాంగన నాముసుంగుతె**

**ప్పన బెనవేసి లేచి ముడి బొమ్మ లేసంగ గటంబు లుబ్బగా** [191]

అలాగే తిమ్మనగారు తన కావ్యంలో సత్యభామ పలికిన మాటలను కవి ఈ విధంగా వర్ణించాడు.

కం. **మానంబె తొడవు సతులకు**

**మానమె ప్రాణాధికంబు మానమా ఖిలస** [192]

ఇవే మాటలను ముద్దుపళని తన *రాధికా సాంత్వనంలో* రాధ నోటి నుండి ఈ విధంగా పలికించింది.

కం. **మానమె ధనముంగేహము**

**మానమె సర్వంబు చూడ మానవతులకు**[193]

---

[190] *పారిజాతపహరణ.* 1–82

[191] *రాధికా సాంత్వనం. 4–68*

[192] *పారిజాతపహరణ. 1–129*

శ్రీ కృష్ణుడు సత్యభామ పాదాలను పట్టుకున్నప్పుడు ఆమె అతని శిరస్సును వామపాదంతో తన్నిన విధానాన్ని తిమ్మన ఈ విధంగా వర్ణించాడు.

మ. **జలజాతాసన వాసనాది సురపూజాభాజనంబైతన**

**ర్చు లతాంతాయుధు కన్నతండ్రి శిరమచ్చో వామపాదంబునం** [194]

ఇదే విషయాన్ని ముద్దుపళని తన *రాధికా సాంత్వనంలో* ఈ విధంగా వర్ణించింది.

**కం. కని మంజీరము ఘల్లన**

**వనజజరు ద్రాది వి బుధ వరసేవ్యం బై** [195]

*రాధికా సాంత్వనంలో* శ్రీ కృష్ణుడు చెలికత్తెలతో చేసిన సరస శృంగారం *భాగవతంలోని* రస క్రీడాభివర్ణనలలో ఉన్న సంఘటనలను పోలి ఉంది.

*రాధికా సాంత్వనంలో,*

**సీ. కొమ్మ యొక్కతె గబ్బి గుబ్బలు గదియెంచె– సకియ యొక్కతె మోవి చప్పరించె**

**వనిత యొక్కతె రాధ వలె నేలుమని తక్కె– జెలియ యొక్కతె నిక్కి చెక్కు నొక్కె** [196]

*పోతన భాగవతంలో*

**ఉ. ఆ సమయంబునన్ విభుడనంతుడు గృష్ణుడు చిత్రమూర్తియై**

---

[193] *రాధికా సాంత్వనం. 4-90*

[194] *పారిజాతపహరణ.1-121*

[195] *రాధికా సాంత్వనం. 4-92*

[196] *రాధికా సాంత్వనం. 2 -132*

**చేసెను మండల భ్రమణశీల పరస్పరబద్ధబాహుకాం**[197]

*సత్యభామా సాంత్వనంలోని* రాక్షసులు మునులను వేధించే ఘట్టం నాచనసోముడి *ఉత్తర హరివంశంలోని* వర్ణనను పోలి ఉంటుంది.

**మ. ఒకనాడూర్వశి మాటపొందు నరకుండూహించి నాకాధినా**
**యకునిం దాపసముఖ్యులధ్వరము చేయంబూని రావించుచో**[198]

*సత్యభామా సాంత్వనంలో*

**సీ. పోతరమ్ముల దేవ పూజాగృహమ్ముల– చెట్టుగా దేజీల గట్టువార**
**నిడువీథి దమకు సందడి యయ్యె నని వ– జడదార్ల ముచ్చెల నడుచు**[199]

*సత్యభామా సాంత్వనంలో* సత్యభామ శ్రీకృష్ణుడితో, స్వామి నేను కుడా మీతో యుద్ధానికి వచ్చి, యుద్ధంలో నీవు విజృంభించి రాక్షసుల సమూహాలను చెల్లాచెదురు చేస్తుంటే నీ వీరత్వాన్ని చూడాలని సత్యభామ అడిగే సందర్భం పోతన *భాగవతంలో* ఉన్న విధంగానే కనిపిస్తుంది.

**శా. దేవా! నీవు నిశాట సంఘముల నుద్దీపించి చెండాడ నీ**

**ప్రావీణ్యంబులు సూడ గోరుదు గదా! ప్రాణేశ! మన్నించున**[200]

---

[197] *పోతన భాగవతం. నాల్గవ సంపుటం. పుట సంఖ్య 246. 1082 వ పద్యం. తిరుమల తిరుపతి దేవస్థానం. తిరుపతి.*

[198] *ఉత్తర హరివంశం.* మంధర వ్యాఖ్యా సహితము. నాచన సోమనాథుడు. పోతుకుచ్చి సుబ్రహ్మణ్య శాస్త్రి. పుట సంఖ్య. 133

[199] *సత్యభామా సాంత్వనం. 2-30*

[200] పోతన *భాగవతం.* పదవ స్కంధం– ఉత్తర భాగం.31. 151

అంతే కాదు యుద్ధరంగానికి శౌరితో పాటు సత్యభామ కూడా వస్తాననప్పుడు శ్రీ కృష్ణుడు మాట్లాడిన మాటలు

**వ. అప్పుడప్పద్మలోవనుండు కప్పరగంధియుం దానునుమేలుకాంచి కాల్య కృత్యంబులు నిర్వర్తించి పౌలోమీప్రహిత పారిజాతకుసుమజాత కుంకుమపంక సంకుమదమృగమద జాంబూనదాంబర చంకనదలంకారుండై.** [201]

పోతన *భాగవతంలో*

**సీ. సమద పుష్పంధయ ఝుంకారములుగావు, భీషణ కుంభీంద్ర బృంహతములు**

**వాయు నిర్గత పద్మవనరేణువులు గావు, తురగ రింఖాముఖోద్ధూతరజము** [202]

సత్యభామ నరకాసురుడితో యుద్ధం చేసే సందర్భంలో

**శా. వేణిం జాల్లెము వెట్టి సంఘటిత నీవీ బంధయై భూషణ**

**శ్రేణిం దాల్చి ముఖేందుమండల మరీచీ జాలముల్ పర్వగా** [203]

యుద్ధరంగంలో రాక్షసులను ఎదుర్కోవడానికి సిద్ధమైన సత్యభామను చూసి శ్రీకృష్ణుడు

**కం. లేమా దనుజుల గెలువగ, లేమా ? నీవేల కడగి లేచితి? విటురా**

**లేమాను మాన వేనిన్, లేమా విల్లంది కొనుము లీలం గేలన్** [204]

సత్యభామ నరకాసురుడితో యుద్ధం చేసే సందర్భంలో

---

201 *సత్యభామా సాంత్వనం. 2- 108*

202 *పోతన భాగవతం.* నాల్గవ సంపుటం. 31. 152

203 *పోతన భాగవతం.* నాల్గవ సంపుటం. 35. 170

204 *పోతన భాగవతం.* నాల్గవ సంపుటం.35. 172

**మ.  పరుజూచున్ వరుజూచు నొంప నలరింపన్, రోష రాగోదయా**

**విరత భ్రూకుటి మందహాసములతో వీరంబు శృంగారముల్**[205]

*ఆముక్త మాల్యద* రచనను చేయడానికి ప్రధాన కారణం, శ్రీకృష్ణదేవరాయలకు చెన్నకేశవ స్వామి కలలో ప్రత్యేక్షమై, తన పేరు మీద కావ్యరచనను చేయమని ఆనతి ఇచ్చినట్లు శ్రీకృష్ణదేవరాయలు తన కావ్యంలో పేర్కొన్నాడు.

**సీ.  నీల మేఘముడాలుడీలు సేయగజాలు– మెరుగు జామనచాయ మేనితోడ**
**నరవిందములకచ్చు లడగించుజిగి హెచ్చు– నాయతం బగుకన్నుదోయితోడ**[206]

ముద్దుపళని కూడా తనకు కలలో చిన్ని కృష్ణుడు కనిపించి, ఆనాడు రాధ అలుక వహించినపుడు తనను నేను అనునయించాను కదా! ఆ వృత్తాంతాన్ని రాసి, నాకు అంకితం ఇవ్వు అని చెప్పి మాయమైనట్లు కవయిత్రి పేర్కొంది.

**తే.  చిన్ని కృష్ణుండనే నాదు చిత్తమునకు– సమ్మతం బైన రాధికా సాంత్వనంబు**
**తగ నొనర్పు మదీయాంకితముగ నీవు– లలిత గుణ పేటి! శ్రీ ముద్ధపళని బోటి !**[207]

*ఆముక్త మాల్యదలోని విలుబుత్తూరు వర్ణనను పోలి, సత్యభామా సాంత్వనంలోని మధుర వర్ణన*
*ఆముక్త మాల్యదలో*

**మ.  లలితోద్యాన పరంపరా పిక శుకాలాప ప్రతిధ్వానము**
**ల్వలభీ నీలహరిన్మణీ పికశుక స్వానభ్రవుంబూన్పమి**[208]

---

[205] *పోతన భాగవతం.* నాల్గవ సంపుటం.36. 176

[206] *ఆమూక్త మాల్యద. 1–12*

[207] *రాధికా సాంత్వనం. 1–11*

[208] *ఆముక్త మాల్యద. 1–51*

*సత్యభామా సాంత్వనంలో*

**సీ. కలధౌతదళ సౌధముల యూథములె యెందు– గుంకుమ కొలకు లేవంకలందు**
**ఘనసారహిమపూర ఘనకటాహోము లెందు– విరితేనెదోను లేసరణులందు**[209]

*ఆముక్త మాల్యదలోని* పుష్పలావికల వర్ణన, *సత్యభామా సాంత్వనంలోని* పుష్పలావికల వర్ణనను పోలి ఉంటుంది.

**సీ. వెలది, యీనీ దండ వెలయెంత? నాదండ– కును వెల బెట్ట నెవ్వనితరంబు?**
**కలువదావులు గాన మలికదంబకవేణి ?– కలువ తావులు వాడకయ కలుగునే ?**[210]

*సత్యభామా సాంత్వనంలో*

**చ. పలువగ మొగ్గలుం జిగురు పొళెలు దండలు బంతు లంబుజ**
**మ్ములు నెనయం బెనంగువలపుల్ తగబూచిన పూవుదేనె జొ**[211]

*రాధికా సాంత్వనంలోని* ఇళాదేవి యౌవన వర్ణన, *ఆముక్త మాల్యదలోని* గోదాదేవి యౌవన శోభను పోలి ఉంది.

**తే. నవ వయస్సీధు మదముచే శ్రవణ కూప**
**ముల బడెడు శంక నలువ చాపలము లుడంగ**[212]

**తే. గుబ్బ గుబ్బలులను ద్రొబ్బి నిబ్బరముగ– గుబ్బెతకు గబ్బి సిబ్బెంపు గుబ్బలుబ్బె**
**సరస యౌవన మానస సరసి లోన– బొడము బంగారు నును దమ్మి మొగ్గ లనగ**[213]

---

[209] *సత్యభామా సాంత్వనం.2-45*

[210] *ఆముక్త మాల్యద.2-19*

[211] *సత్యభామా సాంత్వనం. 1-123*

[212] *ఆముక్త మాల్యద. 5-14*

ఈ సాంత్వన కావ్యాలలోని వర్ణనలు, కథా చిత్రణ ఒకే విధానాన్ని పోలిన సందర్భాలు కోకొల్లాలుగా కనిపిస్తాయి.

*సత్యభామా సాంత్వనంలో*

**చ. కనుగల వింటి దంట కడకంట నునుంజిగిమంట లంట నె**

**మ్మనమున నిచ్చరచ్చ గొను మచ్చర మెచ్చ బటానిచిల్క తే .....**[214]

అనే పద్యంలో సత్యభామా చిలుకతో తన విరహ వేదనను, కోపాన్ని ఏ విధంగా అయితే తెలియజేసిందో, అదే విధంగా *రాధికా సాంత్వనంలో* కూడా

**మ. చిలుకా! యెవ్వతె లేని చోదలిడి డాచేతంగడం ద్రోయునో**

**బలిమిన్, రాధిక దూతిగావె? యని కోపావేశతం జూచునో**[215]

*సత్యభామా సాంత్వనంలోని* సత్యభామ మానసిక వేదనను కవి

**కం. ఎల్లరు లోకంబున మగ**

**దొల్లనిప్రోయాలి యముడు నొల్ల దనంగా**[216]

అంతే కాకుండా *రాధికా సాంత్వనంలోని*

**సీ. ఏ యెడ నారొమ్ము బాయని వీణ నీ– పాటలాధర గోట మీటు నొక్కా**

---

[213] *రాధికా సాంత్వనం. 1-65*

[214] *సత్యభామా సాంత్వనం. 4-127*

[215] *రాధికా సాంత్వనం. 3-137*

[216] *సత్యభామా సాంత్వనం. 4-137*

**నా మాట మీరక నలునొందు కీరమే– నెలత ముంజేతిపై నిలుచు నొక్కా** [217] పద్యంలోని వర్ణనలు సమానం.

*సత్యభామా సాంత్వనంలోని*

క. **అని యీ కైవడి నారీ**

**జనములతో బలికి కోపా ఘూర్ఘరితమన** [218]

*రాధికా సాంత్వనంలోని*

క. **తనువెల్ల జల్లుమనగా**

**నన మోవి చలింప, మిగుల నడుము వడంకన్**

క. **అత్తరి బిత్తరు లెల్లను**

**జిత్తమ్ములు తల్లడిల్ల జిత్తజు చువురుం** [219] పద్యాలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయి.

*సత్యభామా సాంత్వనంలో, రాధికా సాంత్వన* కావ్యాలలో సత్యభామా, రాధాదేవి మానసిక ప్రవర్తనను కవులు ఒకే విధంగా చిత్రించారు.

చ. **వికవిక నవ్వు నుస్సు రను వ్రీలుపడు విధి దూరు జింత నూ**

**రక తలపోయు బోంట్ల నడర గమకించు దపించు దాళజా** [220]

---

[217] *రాధికా సాంత్వనం. 3-61*

[218] *సత్యభామా సాంత్వనం. 4-138*

[219] *రాధికా సాంత్వనం.3-74*

[220] *సత్యభామా సాంత్వనం. 4-140*

*రాధికా సాంత్వనంలో*

**చ.  ఉలుకును వెచ్చనూర్చు గడునుస్సురనుం  దలయూచు లేచు లో**

**గలగబడున్ దిగుల్పడును  గాని పనుల్ తలపోయి వేసరుం** [221]

*సత్యభామా సాంత్వనంలో* సత్యభామా విరహా వేదనను పొందుతూ, పశుపక్ష్యాదులను ఉద్దేశిస్తూ,

**సీ.  పంచదారయు నించి పండ్లు మేపితి గాని– చిలుకకు నే నేమి చేసినానో**

**యాటలు దిద్దించి హావణించితిని గాని– శిఖిడింభముల కేమి చేసినానొ** [222]

*రాధికా సాంత్వనంలో*

**సీ.  ఏ సొంక వామోద యిక రాపు సేయునో– చూడ జాలక రాజ శుకములార!**

**యంబుదాలక యేది యలజళ్ళ బెట్టునో– సైరింప లేక హంసంబులారా!** [223]

కోపంతో ఉన్న సత్యభామను శ్రీకృష్ణుడి దగ్గరికి తీసుకొని ఓదార్చగానే, అప్పటి వరకు ఉన్న కోపం మొత్తం మర్చిపోయిన సత్యభామ శ్రీ కృష్ణుడిని కౌగిలించుకుంటుంది.

**అతడటు వలె బంట – వ్రేలు నొక్క వెలసిన కళచే**

**గుల ఝుమ్మఝుమ్మన – కోపంబు మరచి కలకల నవ్వె** [224]

*రాధికా సాంత్వనంలో* కూడా కోపంగా ఉన్న రాధను శౌరి దగ్గరకి తీసుకోగానే

---

[221] *రాధికా సాంత్వనం. 3-59*

[222] *సత్యభామా సాంత్వనం. 4-147*

[223] *రాధికా సాంత్వనం. 3-66*

[224] *సత్యభామా సాంత్వనం. 4-191*

**చ. చెలియటు లేద్వజూచి, హరి చేరి, పదంబులు పట్టి కూర్మిచే**

**మెలతరో యేద్వనేల? నిను మించిన వాడనే? కోపమంతగా**[225]

మొత్తానికి సాంత్వన కావ్యాలపైన అంతకు పూర్వమే రచించబడిన ప్రబంధాలలోని *మను, వసు, కళాపూర్ణోదయం, సంస్కృత హరివంశం* మొదలైన కావ్యాలలోని సాంత్వన ఘట్టాలు ఈ కావ్యాల రచనలకు తోడ్పడినట్లు తెలుస్తుంది. మరి ముఖ్యంగా *పారిజాతపహరణం* ఈ కావ్యాలన్నింటికి ప్రేరణ అని చెప్పవచ్చు.

[225] *రాధికా సాంత్వనం. 4-100*

# అధ్యాయం-3

# సాంత్వన కావ్యాలు- కావ్య నిర్మాణాంశాలు

## 3. 0 ఉపోద్ఘాతం

ఈ అధ్యాయంలో కావ్య నిర్మాణాంశాలను గురించి చర్చించడం జరిగింది. కావ్యాలు లోకానికి ఆహ్లాదాన్ని, చమత్కారాన్ని కల్గిస్తాయి. చమత్కారాన్ని అందించడమే కావ్య జీవితం. కావ్యం యొక్క ఫలితం కూడాను. శబ్దార్థ విశేషణాలు కవి ప్రతిభనే కావ్యంలో కన్పిస్తుంది. ఈ కావ్యానికే అలంకారికులు కావ్యాత్మ అని పేరు పెట్టారు. ధర్మార్థ కామ మోక్షా ఫలప్రదమై కావ్యం వెలుగుతుందని ప్రాచీన అలంకారికుల భావన. అంటే కాళిదాసు వంటి వారికి కీర్తిని, శ్రీ హర్షుడు వంటి వారికి ధనాన్ని, మయుడు వంటి వారికి దుఃఖాన్ని తొలగించి, పరబ్రహ్మాదులకు సైతం రసాస్వాదన కల్గించే కావ్యమే సరస కావ్యమని అలంకారికుల భావన. ఇలాంటి కావ్యాలు వేదాలు, పురాణాల కంటే విలక్షణంగా ప్రకాశిస్తాయి. శబ్ద ప్రధానమైనవి వేదాలు, ప్రభు సమ్మితాలుగా, అర్థ తాత్పర్య ప్రధానలైన పురాణేతిహాసాలు మిత్ర సమ్మితాలు, శబ్దార్థ గుణభావోపేతమై రసాస్వాధనను కల్గిస్తూ, లోకోత్తర వర్ణననిపుణ కల్గిన కావ్యాలను కాంత సమ్మితాలుగా పేర్కొన్నారు. ఈ కాంత సమ్మిత కావ్యాలు చదువరులను నిరంతరం అభిముఖులను చేస్తూ, రామా, రావణాదుల స్వభావాలను పేర్కొంటూ, సమాజాన్ని అభ్యుదయ పథంలోకి తీసుకెళ్తాయని పేర్కొన్నారు. అయితే కావ్యం విషయంలో ప్రాచీన అలంకారికుల మధ్య భిన్న అభిప్రాయాలున్నాయి. కావ్యాన్ని మానవ శరీరం, ఆత్మలతో పోల్చి చూసే ప్రయత్నం చేశారు.

**"మేను శబ్ధార్థములు మరిమేటి వ్యంగ్యమగును జీవితము"**

**(శబ్ధార్థౌ మూర్తి రాఖ్యాతౌ జీవితం వ్యంగ్య వైభవమ్)**[226]

---

[226] *ఆంధ్రప్రతాపరుద్రయశోభూషణం. 66*

శబ్దాలను కావ్య శరీరంగాను, వ్యంగ్యాలను కావ్యాత్మగాను విద్యానాథుడు పేర్కొన్నాడు. ఈ విధంగా కావ్యాన్ని మనిషితో పోల్చి చూసే ప్రయత్నం చేశారు. కాని ఇందులో ఏది శరీరం ? ఏది ఆత్మ ? అనే విషయంపై అనేక వాద ప్రతివాదాలు జరిగాక, మనిషి సంపూర్ణంగా ఉండాలంటే శరీరంలోని ప్రతి అవయవం ఎంత అవసరమో, కావ్యానికి కూడా సంపూర్ణ రూపం పొందడానికి కొన్ని అవయవాలు అవసరం అని ప్రాచీన అలంకరికులు కావ్యాన్ని వ్యక్తి శరీరంతో పోల్చి ఈ విధంగా పేర్కొన్నారు.

**మేను శబ్దార్థములు; మఱి మేటి వ్యంగ్య**

**మగును జీవిత; ముపమాదులగును హార**

**ముఖ్య భూషణములు; శేష మున్నుగాగ**

**దనరు గుణములు శౌర్యాదులనగ నొప్ప**

**నాత్మ కాధిక్యమును గూర్చునట్టి వగుచు;**

**దగు స్వభావములౌ బోలి నెగడురీతు;**

**లమలవృత్తులు గూర్చు నాహార్యశోభ**

**వృత్తులన జెల్లి; పదముల మొత్తములకు**

**సరస విశ్రాంతి జేకూర్చు శయ్య శయ్య;**

**యల రసాస్వాదభేధంబు లయిన పాక**

**ములను బోలు నా పాకముల్; దలప నిట్లు**

**కావ్య సామగ్రి యెసగు బ్రఖ్యాతమైన**

**వ్యక్తి మూర్త్యాది మర్యాద ననుసరించి.**[227]

---

[227] *ఆంధ్రప్రతాపరుద్రయశోభూషణం. 52*

శబ్దార్థ సముదాయమే కావ్యానికి శరీరం. ఈ శరీరానికి వ్యంగ్యం ఆత్మ. కావ్య శరీరానికి అలంకారాలు హారాలు, శ్లేష ప్రసాద మాధుర్య గుణాలు కావ్య శరీరానికి గుణాలు. రీతులను స్వభావంగా, వృత్తులను ఆహర్య శోభగా, శయ్యలను శయ్యగా, పాకాలను రసాన్ని ఆస్వాదించే సాధనాలుగా విద్యానాథుడు పేర్కొన్నాడు. వీటిలో ఏది ఎక్కువ ప్రముఖ్యం కల్గినవి? ఏది తక్కువ ప్రాముఖ్యం కల్గినవి ? అనే అంశాల చర్చను పక్కుకు పెడితే, ఇవన్ని కావ్య నిర్మాణానికి అవసరం అవుతాయి. అందుకే విటన్నింటిని కావ్య నిర్మాంశాలుగా తీసుకుని ఈ అధ్యాయంలో వివరిస్తున్నాను.

ఈ అధ్యాయంలో కావ్య శరీరం ఏది? కావ్యాత్మ ఏది? అనే అంశాలను పేర్కొనడం లేదు. కాని, వీటి ఆవశ్యకతను కావ్య నిర్మాణానికి ఇవి ఏ విధంగా దోహదపడుతాయో ఇక్కడ వివరించే ప్రయత్నం చేస్తున్నాను.

## 3.1 రసం:

**" విభావై రనుభావైశ్చసాత్వికైర్వ్యభిచారిభిః**

**ఆనీయమాన స్వాదుత్వం స్థాయీభావో రసః స్మృతః" విభావః"**

అనుభావ, స్వాతిక, వ్యభిచారాలతో ఆస్వాదమయ్యే స్థాయి భావమే రసం. **"విభావానుభావ వ్యభిచారి సంయోగాద్రస నిష్పత్తిః"** అని భరతుడు తన *నాట్యశాస్త్రంలో* పేర్కొన్నాడు. రసమనేది కావ్యాన్ని నిర్మించడానికి అత్యంత ప్రధానమైనది. అంతే కాకుండా ప్రాథమికమైనది కూడా. రస చర్చను గురించి క్రీస్తుపూర్వం ఒకటవ శతాబ్ధంలోనే భరతుడు ప్రతిపాదించాడు.

**"న హి రసాదృతే కశ్చిదర్థః ప్రవర్తత ఇతితత్ర**

**విభావానుభావవ్యభిచారిసంయోగా ద్రస నిష్పత్తిః"**[228]

---

[228] *ఆంధ్రప్రతాపరుద్రయశోభూషణం. 280*

అలంకారికులలో రసాలు ఎన్ని? అవి ఏవి? అనే విషయంలో భిన్న అభిప్రాయాలున్నాయి. అనేక వాదోపవాదాలు జరిగాయి. రస సిద్ధాంతం గురించి మొట్ట మొదట భరతుడు తన *నాట్యశాస్త్రంలో*

**శృంగారహాస్యకరుణ రౌద్రవీరభయానకాః**

**భీభత్సాద్భుత సంజ్ఞౌచేత్యష్టౌ నాట్యేరసాః స్మృతాః**

**రతిర్హాసశ్చశోకశ్చ క్రోధాత్సాహౌ భయం తథా**

**జుగుప్సావిస్మయశ్చేతి స్థాయి భావాః ప్రకీర్తితాః”**

అంటూ శృంగార, హాస్య, కరుణ, రౌద్ర, వీర, భయానక, భీభత్స, అద్భుతం అనే ఎనమిది రసాలను గురించి పేర్కొన్నాడు. భరతుడు తన *నాట్యశాస్త్రంలో* శాంత రసాన్ని గూర్చి పేర్కొనలేదు. ఆ తర్వాత కాలంలో వాసుకి అనే ప్రాచీన అలంకరికుడు శాంత రసాన్ని గూర్చి మొట్టమొదట పేర్కొన్నాడు.

ఆ తర్వాత కాలంలో వాసుకి, కోలాహనుడు మొదలైన వారు అనుసరించిన సిద్ధాంతాలతో ఉద్భటుడు మొట్టమొదటి సారిగా తన కావ్యమైన *కావ్యాలంకార సంగ్రహంలో* శాంత రసాన్ని చేరుస్తూ మొత్తం తొమ్మిది రసాలను, వాటి స్థాయీ భేధాలను పేర్కొన్నాడు. తర్వాత కాలంలో శాంత రసం రసమవుతుందా? కాదా? అనే దానిపై అనేక వాదోపవాదాలు జరిగాయి. రుద్రటుడు నవరసాలనే కాకుండా కొత్తగా ప్రేమ రసాన్ని కూడా కలిపి మొత్తం పది రసాలుగా పేర్కొన్నాడు.**“దశమో రసః ప్రేమా, స్నేహ ప్రకృతిః ప్రేమా”**ఈ రసానికి స్థాయి భావంగా స్నేహాన్ని పేర్కొన్నాడు.

అభినవగుప్తుడు తన *అభినవ భారతిలో* శాంత రస ప్రస్తావన చేస్తూ, శాంత రస ప్రాధాన్యతను తెలియజేశాడు. *సుధాకర కర్త* హరిపాలుడు శాంత రసాన్ని బ్రహ్మరసంగా పేర్కొని, రెండుగా విభజించి ఈ రెండింటి స్థాయి భావాలుగా నిర్వేద ఆనందాలను పేర్కొన్నాడు.

*ఉజ్వల నీలమణి* కర్త అయిన రూపగోస్వామి, మధుసూధన సరస్వతి భక్తిని రసంగా పేర్కొన్నారు. రూపగోస్వామి చిత్తద్రవాన్ని, మధుసూధన సరస్వతి భగవదకార చిత్తవృత్తిని స్థాయి

భావాలుగా పేర్కొన్నారు. భాను దత్తుడు తన *రసతరంగిణిలో* మాయ రసాన్ని పేర్కొని, మిథ్యాజ్ఞానాన్ని దీనికి స్థాయి భావంగా పేర్కొన్నాడు.

**"వాక్యం రసాత్మకం కావ్యమని"**విశ్వనాథుడు పేర్కొన్నాడు. రసాత్మకమైన వాక్యమే కావ్యమవుతుందని దీని అర్థం. రసహీనమైన గ్రంథం కావ్యం కాదని పేర్కొన్నాడు. *ఋగ్వేదంలో* రసమనే పదానికి సమానార్థకంగా సోమరసం, జలం, పాలు, సారం మొదలైన అర్థాలలో వాడబడింది. ప్రపంచానికి ప్రధాన సారభూతమై, శాశ్వతానంద సందానకమైన పరమాత్ముడి పదానికి అర్థంగా పేర్కొన్నారు. అందుకోసమే రసానందం బ్రహ్మానంద సహోదరమని చెప్పబడింది.

రసాన్ని గురించి ప్రాచీన అలంకరికులలో మొట్ట మొదటి సారిగా రస చర్చ చేసిన అలంకరికుడు భరతుడు. ఇతడు ప్రధానంగా రూపకాలలో రసాన్ని గురించి పేర్కొన్నాడు. తర్వాతి కాలంలో ఆనందవర్ధనుడు శ్రవ్య కావ్యాలలో కూడా ఈ రస సిద్ధాంత చర్చను సమర్థించాడు.

ఆనందవర్ధనుడు చెప్పిన రస సిద్ధాంతాన్ని పేర్కొంటూ, దృశ్య కావ్యాలలాగా, శ్రవ్యకావ్యాలలో నాయకినాయకులు ప్రత్యేక్షంగా కనిపించనప్పుడు సామాజికులు నాయకా భేధాన్ని పొందే రసాస్వాదనను ఏ విధంగా ఆస్వాదిస్తారని భర్తృహరి తన *వాక్యదీపయంలో* ఈ సిద్ధాంతాన్ని ఖండించాడు.

రసం అనేది కంటికి కనిపించని ఒక అనుభూతి. ఇది ఎలా కలుగుతుంది? రసాన్ని ఎవరు ఆస్వాదిస్తారు ? అనే విషయంపై అనేక చర్చలు జరిగాయి. లోకంలో ప్రతి జీవి ఆనందదాయి. ఈ ఆనందాన్ని మూడు విధాలుగా పొందగలడు. మొదటిది విషయానందం, రెండవది భౌతికం. జ్ఞానం వలన వస్తుంది. దీనిని బ్రహ్మానందం లేదా ఆధ్యాత్మికం అనే పేర్లతో పిలుస్తారు. ఇక మూడవది మనస్సుతో ఆనందించేది లౌకికానాందం. ఇదే రసానందం. ఇది స్వరూపంలో ప్రాతిభాషికం. విషయనందం తాత్కలికం. లోకంలో ఉన్న సుఖ దుఃఖలను ఆశ్రయించి కర్మలను అనుభవిస్తాడు. ఇలాంటి సుఖ దుఃఖలలో విసిగిపోయిన మనిషి నూతనమైన కళామార్గలను అన్వేషించి రసానందం పోందుతాడు. ఈ సమాజం మీద పూర్తిగా విరక్తి చెందినవాడు ఆత్మ యోగాన్ని ఆశ్రయిస్తాడు.

బ్రహ్మానందం ఒకే రూపంలో అనంతంగా లభిస్తుంది. కాని, రసానందం మాత్రం వివిధ స్థాయిల చిత్తవృత్తులలో, వివిధ రూపాలలో లభిస్తుంది.

రసాలలో ఏది రసరాజం అని కొందరు చర్చించారు. రసాలు ఎన్ని? అన్న చర్చలాగానే రస రాజం (అంగీరసం) ఏదీ? అన్న చర్చ కూడ చాలా మంది అలంకారులు చర్చించారు. రసాలు ఎన్ని? అనే చర్చ వచ్చినప్పుడు భరతుడు తన *నాట్యశాస్త్రం* లో పేర్కోన్న ఎనిమిది రసాలే ప్రధానం అని, కొందరు అలంకారికులు చెప్పగా, మరికొందరు శాంత రసంతో పాటు మరికొన్ని రసాలను చేరుస్తూ, పదమూడు వరకు పేర్కొన్నారు. రసాల మధ్య ఉన్న అతి సుక్ష్మాతిసుక్ష్మమైన భేధాలను పేర్కొంటూ, రసాల సంఖ్యను పెంచే ప్రయత్నం చేసేవారికి, ప్రకృతి రసమొక్కటి రసమని, మిగిలిన రసాలన్ని దీని వికృతాలని భవభూతి పేర్కొన్నాడు.

**ఏకో రసః కరుణ ఏవ నిమిత్త భేదా**

**ద్భిన్నః పృథక్పృథాగా వాశ్రయతే వివర్తాన్**

**ఆవర్త బుద్బుద తరంగమయాన్ వికారా**

**నంభో యథాసలిల మేవహి తత్సమస్తమ్** అని *ఉత్తర రామ చరిత్రలో* పేర్కొన్నాడు. ప్రభృతులలో కరుణ రసం ఒక్కటే వివిధ రూపాలలో ప్రవర్తిల్లుతుందని, దీనిని నిరూపించడానికి నాటక కథా సందర్భంలోని ఈ శ్లోకాన్ని పేర్కోన్నాడు. ఇతని అభిప్రాయంలో కరుణ రసం ప్రకృతి అని, శృంగారాది రసాలు దీని వికృతాలని అని పేర్కొన్నాడు.

భోజుడు శృంగారాన్ని రసరాజంగా పేర్కోన్నాడు.

**రసోభిమానోహంకారః శృంగార ఇతి గీయలే**

**యోర్థః తస్యన్వయాత్ కావ్యం కమనేయత్వమశ్నుతే**

**విశిష్టాదృషన్మాయం జన్మినా మంతరాత్మసు**

**ఆత్మ సమ్యగ్గుణోద్భూతేః ఏకో హేతుః ప్రకాశలే**

**శృంగారీచేత కవిః కావ్యేజాతం రసమయం జగత్**

**స ఏవ చే దశృంగారీ నీరసం సర్వమేవ తత్**

శృంగారాన్ని సృష్టికార్యంగా, జీవుల పుట్టుకకు కారణంగా భావిస్తూ, దీనికి స్థాయి భావంగా రతిని పేర్కొన్నాడు. దీనినే అభిమాన రసమని, అహంకార రసమని పిలుస్తారు. లోకంలోని సామాజికులందరు రసికులేనని, రసికుడైన కవి, రసికుడైన సహృదయుడు, రసికుడైన నటుడు మొదలైన అందరిలోన శృంగార చేష్టలుంటాయని, రసాలకు సంబంధించిన భావాలన్ని శృంగారంలో భాగం అని వీరి వాదన.

అభినవగుప్తుడు తన *అభినవ భారతిలో* శాంతరసాన్ని, విశ్వనాథుడు *సాహిత్య దర్పణంలో* అద్భుత రసాన్ని అంగిరసంగా పేర్కొన్నారు.

ఆధునిక కాలంలో **"వీరం ఏవ రసాం రసః"**అనే కోత్త సిద్ధాంతం ప్రతిపాదనను జి.వి. సుబ్రహ్మంగారు తీసుకువచ్చారు. నవ రసాలు ధర్మోత్సహంతో ప్రాణితమైనప్పుడే వీటికి సార్థకం లభిస్తుంది. వీర రసం సర్వరసపోషణను గావించే స్థాయి రసం. నిమిత్త భేదలను బట్టి వీర రసం అనేక విధాలుగా ప్రవర్తిల్లుతుంది. వీటన్నింటికి మూలం ధర్మ వీరమే. వీర రసాలన్నింటికి రససిద్దిని కల్గించేది ధర్మ వీరమే అని**"ధర్మ వీర ఏవ రసానాం రసం"**అనే వాదాన్ని బలంగా చాటారు.

అంగిరసం ఏది అన్న చర్చను పక్కన పెడితే, కావ్యాలు చాలా వరకు శృంగార, వీర రసాలలో ఉంటాయి. కావ్యాలన్నింటిలో ప్రధాన రసం ఏదో ఒకటి ఉంటూ, సందర్భానుసారంగా అన్ని రసాలు ప్రవర్తిల్లుతుంటాయి. ఇదే సూత్రం సాంత్వన కావ్య నిర్మాణంలో కన్పిస్తుంది.

## 3.1.1 వీర రసం:

వీరరసం ధర్మాన్ని ముందుకు నడిపిస్తూ లోక కళ్యాణానికి ప్రధాన కారణమవుతుంది. వీరులకు ధర్మ రక్షణ, త్యాగం, ప్రధానం. కావ్యాలలో ఏ రసం వల్ల లోక కళ్యాణానికి మంచి జరుగుతుందో, ఆ రసానికి ఎక్కువ ప్రాధాన్యతను తమ తమ కావ్యాలలో కవులు ఇచ్చారు. భరతుడు తన *నాట్యశాస్త్రంలో*

శృంగార, వీర రసాలకే అధిక ప్రాధాన్యతను ఇచ్చాడు. ఆ తర్వాత కాలంలో విశ్వనాథ సత్య నారయణవారు శాంత రసానికి కూడా శృంగార వీర రసాలతో పాటు సమాన ప్రాధాన్యతను కల్పించాడు. ఈ మూడు రసాలే నాయకుడిని ధర్మబద్ధంగా నడిపిస్తూ, లోక కళ్యాణానికి ప్రధాన కారణమవుతున్నాయి.

ఇది దాన, ధర్మ, యుద్ధ, దయా వీరం అని నాలుగు రకాలు. నాయకుడు ఎక్కువగా దేని మీద అయితే ఆసక్తి చూపునో, దానిని బట్టే ఈ వీర సరం ఏర్పడుతుంది. రాముడు ధర్మవీరానికి, అర్జునుడు యుద్ధవీరానికి, శిబి చక్రవర్తి దాన వీరానికి, జీమూతవాహనుడు దయ వీరానికి ప్రతీకలు. జగన్నాథ పండితరాయలు తన *రసగంగాధరంలో* సత్యవీరాన్ని కూడా పేర్కొన్నాడు. ఈ సత్యవీరానికి హరిచంద్రుడిని ప్రతీకగా చూపించాడు.

బ్రహ్మదేవుడు వీరరసాన్ని మూడు రకాలుగా విభజించినట్లు భరతుడు తన *నాట్యశాస్త్రంలో* పేర్కొన్నాడు.

**"దానవీరధర్మవీరం యుద్ధవీర తథైవచ**

**రసవీరమపి ప్రాహబ్రహ్మత్రివిధమేవచ"**

ధనుంజయుడు వీర రసాన్ని మూడు విధాలుగా పేర్కొన్నాడు.**"సచదయారణదాన యోగాత్త్రిధా"**అని తెలిపాడు. కాని భరతుడు పేర్కొన్నా దాన, ధర్మ, యుద్ధ, వీర రసాలకు బదులుగా దయ, దాన, ధర్మ, వీర రసాలను పేర్కొన్నాడు. ధర్మవీర రసాన్ని వదిలేశాడు.

విద్యానాథుడు ధర్మవీర రసాన్ని కలిపి దాన, ధర్మ, దయా, యుద్ధ, వీర అని నాలుగు రకాలుగా పేర్కొన్నాడు. జగన్నాథ పండితుడు తన *రసగంగాధరంలో* ఎనిమిది రకాలుగా పేర్కొన్నాడు. యుద్ధ, దాన, దయా, ధర్మ, సత్య, పాండిత్య, క్షమా, బల వీర రసాలుగా విభజించాడు. అచ్యుత రాయలవారు తన *సాహిత్యసారంలో* 21రకాల వీర రసాలను పేర్కొన్నాడు.

**"సంపదూప కళాగానాహిం సైశ్వర్య కవిత్వతః**

**శ్రద్ధా భక్త్యాదిభిశ్చాస్య తథైవానుభవోయతః"**

అచ్యుత రాయలవారు తన *సాహిత్య సారంలో* పేర్కొన్నా 21 వీరరస భేధాలకు, జి.వి సుబ్రహ్మంగారు స్వాతంత్ర వీరం, యశోవీరం, మాన వీరం అనే మూడింటిని చేర్చి మొత్తం24 వీర రస భేధాలను తెలిపాడు

## 3.1.1.1 ధర్మ వీరం:

*సత్యభామా సాంత్వనము:*

**ధర్మ యుద్ధ వీర ప్రధానాః ధీరోదత్తః వీరరౌద్ర ప్రధానః ధీరోద్ధతః వీర శృంగార ప్రధానః ధీరలలితః దానధర్మవీర ప్రధానః ధీరశాంతః***(ధన్యాలోకం3.3).* దీనిని బట్టి చూస్తే ధర్మ ప్రధానమైనది వీర రసమని తెలుస్తుంది. ధర్మ బద్ధమైన ఉత్సహమే వీర రూపం దాల్చుతుంది. కాబట్టి వీర రూపమే ధర్మ స్థాపనకు ఇందులో మూలం. వీర రసం అంతిమ లక్ష్యం ధర్మ స్థాపననే. అందుకే అలంకారికులు **"ధర్మ వీర ఏవ రసానాం రసః"** అన్నారు. దీనిని బట్టి చూస్తే ఇందులో ఉన్న అంగీ రసం ధర్మవీరం. ఈ కావ్యంలోని కథానాయకుడైన శ్రీకృష్ణుడు ధీరోదాత్తుడు. ఆత్మ స్తుతి లేని వాడు. ఓర్పు కలిగినవాడు. మహాసత్వుడు. దృఢ స్వభావం కల్గినవాడు ధీరోదాత్తుడు. ఇతడు శృంగార వీర రసాలకు నాయకుడుగా ఉంటాడు. ధర్మ స్థాపన, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం ఎలాంటి కష్టాలనైనా ఎదుర్కొనే స్వభావం కల్గిన వాడు. అంతే కాకుండా వీర రస స్థాయి భావమైన ఉత్సాహంతో అతడు చేసే ప్రతి కార్యంలో ముందుకు వెళ్ళగలడు.

నరకాసురుడు అతని సైన్యం దేవతల నగరమైన అమరావతిపై దండెత్తి దేవతలను మునులను, స్త్రీలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దేవతల మందిరాలలో గుర్రాలను కట్టేస్తున్నారు. మునుల పాద రక్షలను దొంగిలించి, వీళ్ళతో బరువులు మోయిస్తున్నారు. బ్రహ్మచారులను నగరం గుండా పరిగెత్తించి దాడులు చేస్తున్నారు. దేవతలను, యక్షులను నందవనంలో కట్టేసి కొడుతూ, నగరంలోని దేవతలను, స్త్రీలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తనని, తన రాజ్యాన్ని కాపాడమని ఇంద్రాది దేవతలు శ్రీ కృష్ణుడిని వేడుకుంటారు.

**సీ. పోతరమ్ముల దేవపూజగృహమ్ముల**

బెట్టుగా దేజీల గట్టువార

నడువీథిదమకు సందడి యయ్యేనని వ

జడదార్ల ముచ్చెల నడుచు

నలుగడ బ్రహ్మచారుల ద్రోసి పోలదిండి

తొత్తుల గలయించి దూకువారు

చలమున బ్రహ్మనిష్ఠుల బట్టూకొని యాగ

డించు బరువులు మోయించువారు

తే.గీ. నగుచు నందనవనిచెట్టులగలమెట్టి

సురవరుల నెల్ల గట్టి యక్షులను గొట్టి

మాలికలు వీడదట్టి సంభ్రమము దొట్టి

తిరుగు బురిలోన నెల్లదై తేయసేన.[229]

పూర్వ జన్మలో శ్రీనలుడు అనే బ్రహ్మణుడు చెడు వ్యసనాలకు, శృంగారానికి బానిసై, వేశ్య వాటికలలో తిరుగుతూ, ముని పత్నులను చెరిపి శాపానికి గురైనప్పటికి, శ్రీకృష్ణుడు దయ చూపించి బంగారం, విలువైన వస్త్రాలను దానం చేసిన సందర్భంలో దాన వీరం

తే. గీ. అనిన శ్రీనలుగరుణించి యాదగించి

నవ్యకాంచనపటభూషణము లొసంగి

ముందుగా వాని నుక్కళంబున వసింప

---

[229] *సత్యభామా సాంత్వనం. 2– 30*

**ననిచె విజయంబు గోరి యయ్యసురవైరి** [230]

## 3.1.1.2 యుద్ధ వీరం:

ఇంద్రాది దేవతలకు ఇచ్చిన మాట ప్రకారం యుద్ధానికి బయలు దేరుతున్న శ్రీహరి యుద్ధంలో విజయం చేకూరాలని వసంతోత్సవాన్ని నిర్వహించి పార్వతీ పరమేశ్వరులకు ప్రదక్షిణాలు చేశాడు. అప్సరసలు నరకాసురుని వలన దేవతలకు కలుగుతున్న బాధలను మరొక్క సారి శ్రీకృష్ణునికి గుర్తు చేశారు. నరకాసురుని పైకి దండయాత్రకు పోవడానికి ఇదే సరైనా సమయమని దేవతలందరు శ్రీహరికి విన్నవించారు. శ్రీ కృష్ణుడు బంగారు ద్వారం గుండా నరకాసురుని పైకి యుద్ధానికి పోయే సమయం అసన్నమైందని అందరికి వినబడేటట్లు సత్యభామా ప్రద్యుముని, భీముని అర్జునుని సేనానాయకులను పిలిపించి విజయ యాత్రా సూచకంగా జయభేరులను మోగించమని చెప్పింది.

**వ. మఱియు నయ్యిందిరాజాని రమ్యవస్తూపహారమ్ములవలనను విచిత్రతరనీహారమ్ములవలనను**

**........................................................................................................................**

**బున కనిచి తోరంబగు సాత్రాజితిమాణిక్యాగారంబు చేర నరిగి యందు.**[231]

## 3.1.2 శృంగార రసం:

శృంగార రసానికి అభిమాన రసం, అహంకార రసమనే పేర్లున్నాయి. అందువల్లనే కావ్యానికి విశిష్టత చేకురుతుంది. శృంగార రసం లేని కావ్యం రసమయమవదు. లోకంలోని సామాజికులందరు శృంగార రసికులు కాలేరు. కావ్యాన్ని రసాస్వాదనంగా రాయడమనేది పూర్వజన్మ సుకృతం. అందుకే భోజుడు తన కావ్యంలో*(శృంగార ప్రకాశం)* అహంకార రూపమైన శృంగార రసానికి అధిక

---

[230] *సత్యభామా సాంత్వనము.4- 63*

[231] *సత్యభామా సాంత్వనం. 2-80*

ప్రాధాన్యతను ఇచ్చి, శృంగారం ఒక్కటే రసమని మిగిలిన రసాలన్ని దీని భావ ప్రకర్ష రూపాలని ప్రతిపాదన చేశాడు. శృంగారం సంభోగ శృంగారం, విప్రలంబ శృంగారం అనే రెండు రకాల అవస్థలను కలిగి ఉంటుంది.

## *సత్యభామా సాంత్వనము:*

ఈ కావ్యంలోని నాయకుడు శ్రీకృష్ణుడు. అలకతో ఉన్న నాయికను ఓదార్చగలిగేవాడు నాయకుడు. ఇలాంటి నాయకుడు శృంగార రస ప్రవృత్తిని కల్గి ఉంటాడు. భారతీయ అలంకారికుల అభిప్రాయంలో శ్రీకృష్ణుడు ధీరలలితుడు. ఇతడు శృంగార వీర రసాలకు అధిపతి. శృంగార రస ప్రధానమైన కావ్యాలలో చాలా వరకు నాయిక నాయకుల సంభోగ వర్ణనలే అధికంగా ఉంటాయి. శృంగార నాయికలు అష్టవిధాలుగా ఉన్నట్లుగానే, నాలుగు రకాలైన శృంగార నాయకులుంటారు.

అనుకులుడు: పరస్త్రీల పై వ్యామోహం లేకుండా స్వీయ నాయికపైనే ప్రేమ కల్గి ఉండేవాడు

దక్షిణ నాయకుడు: నాయికలందరిపైన సమానమైన ప్రేమను కల్గి ఉండేవాడు

దృష్టుడు: తప్పు చేసి కూడా భయపడనివాడు

శఠుడు: నాయికకు మాత్రమే తెలిసేటట్లు తప్పు చేసేవాడు

వీర శృంగార ప్రధానః ధీరలలితః ఈ కావ్యంలోని అంగి రసం శృంగారం, అంగ రసం వీరం రసం. ఈ కావ్యం పేరు *సత్యభామా సాంత్వనం* అని పేరు ఉన్నప్పటికి, కావ్యం మొత్తంలో శ్రీ కృష్ణుడి పాత్రనే విస్తరిస్తుంది. ఈ కావ్యంలో నాలుగు ఆశ్వాసాలున్నాయి.

శ్రీకృష్ణుడు నరకాసురుడిని జయించి, అతడు చెరలో ఉన్న 16వేల మంది స్త్రీలను వివాహం చేసుకున్నాడు. సవతుల పోరును ఏ మాత్రం సహించని సత్యభామను శ్రీకృష్ణుడు ఏ విధంగా అనునయించాడో తెలుపమని, ఆ కథను వినాలని ఉందని జనమేయుడిని వైశంపాయనుడు కోరడంతో శ్రీకృష్ణుడు కథలోకి ప్రవేశిస్తాడు.

**కం. శ్రీ పురహరరథరమణీ**

**నూపురమైన కల్మిపడతి నుడికొమ్ములకు**

**కాపురమై సొబగుల నల**

**కాపురమని యనగ ద్వారకాపుర మలరు**[232]

ఈ కావ్యం శృంగార రస ప్రధానమైన కావ్యం. శ్రీకృష్ణుడుకి ఈ కావ్యంలో ఎనిమిది మంది భార్యలున్నప్పటికి, సత్యభామను మాత్రమే ప్రధాన నాయికగా తీసుకుని స్థాయికి మించిన శృంగార రతి వర్ణనలు చేశాడు. ముందుగా సంభోగ శృంగారం, ఆ తర్వాత విప్రలంభ శృంగారం, మళ్ళీ సంభోగ శృంగార వర్ణనలు కామేశ్వర కవి చేశాడు.

**చ. ఉరమున గుబ్బ లాని హరియుల్కుచు మాటల దేర్చి పల్కుచు**

**తరుణిని నిండుకౌగిటను దార్చి నయంబు లొనర్చి హామికల్**

**బెరయ బిరాలున బొటన వ్రేలున గుచ్చెల రెమ్మినీవి వో**

**బొరలి చివుక్కునం గదిసె బోటియు దా నెదురెత్తు లియ్యగ**[233]

శ్రీకృష్ణుడు సత్యభామ స్థానాలను తన వక్షస్థలంతో అదుముకొని సరసమైన సంభాషణతో ఆమెను సంతోష పెడుతూ కౌగిలించుకున్నాడు. ఒక్కసారిగా తన బొటన వేలితో ఆమె చీర కుచ్చిళ్ళను లాగాడు. శ్రీకృష్ణుడు తన చిలిపి చేష్టలతో సత్యభామను శృంగారానికి సిద్ధం చేశాడు.

**సీ. చిఱుదోండ పంటికి జిలుక చేరినలీల**

**వరునివాతెర నొక్క వ్రాలివ్రాలి**

**కరికొమ్మ గుద్దిన కరణి గుబ్బల బమ్మి**

**యెమ్మెకానియురమ్ము గుమ్మి కుమ్మి**

---

[232] *సత్యభామా సాంత్వనము. 1-118*

[233] *సత్యభామా సాంత్వనము. 2-93*

వెడవిల్తుచేఢక్క నుడికారములపొల్కి

బకదారివగరవల్ పల్కిపల్కి

పలుమాఱు పొదలుచు బై పాటుదురుసాగి

లకుమికివలె బయలాగియాగి

తే. గీ. పులకమొలకలు నెలకొన లలితనఖర

కలితకటిగళసుఖజల స్ఖలనమయ

విరళవిరళోక్తిమైలోగి వీగి తనిసి

మగని దనియించి నొయ్యారి మమత మీఱి[234]

దొండపండుపై చిలుక వాలినట్లు, సత్యభామ శ్రీకృష్ణుని పెదవిపై వాలింది. ఏనుగు కొమ్ములతో గుద్దినట్లు, తన స్తనాలతో శ్రీకృష్ణుని వక్ష స్థలాన్ని కుమ్మింది. మన్మథుని చేతిలోని ఢక్కలాగా ధ్వనులు చేస్తూ, సాంగత్యం కోసం లకుముకి పిట్టలాగా కొంతసేపు విశ్రాంతి తీసుకుని మళ్ళీ మళ్ళీ శ్రీకృష్ణుడి ఎద పైకి వస్తుంది. (లకుముకి పిట్ట కొంత సేపు నీటి మీద ఎగురుతూ అదను చూసి హఠాత్తుగా చేప కనిపించగానే కిందికి దిగి నోటితో పట్టుకుంటుంది.) సత్యభామ కూడా అదే విధంగా రెట్టింపు ఉత్సాహంతో శ్రీకృష్ణుని ఎదపై వాలింది. సంభోగ పారవశ్యంలో శరీరమంత పులకరించి చెమటలు పట్టగా తాను తృప్తి పొందుతూ, భర్తను తృప్తి పరిచింది.

సీ. వెలదివాతెర యాను వితముగా నీ మోవి

నీవె యానుచు గ్రుక్క నించు వాక్కు

తరుణి గౌగిట జేర్చుహరువున నీ రొమ్ము

నీవె కౌగిట జేర్చునిందుతక్కు

---

[234] *సత్యభామా సాంత్వనం. 2-104*

**అతివ కాళ్లకు మ్రొక్కినట్లు నీ పదముల**

**నీవె వ్రాలుచు నంటు నీటు మ్రొద్కు**

**పడతి చెక్కులు చీరు వడువున నీచెక్కు**

**నీవె చెనక గోర నినుచునద్కు**[235]

ఈ కావ్యంలో కామేశ్వర కవి శ్రీకృష్ణుడు భగవంతుడైనప్పటికి అతని విరహ వేదనను, స్వభావాన్ని సామాన్య మానవుడి స్వభావంగానే చిత్రికరించాడు. సత్యభామ పెదవిని ముద్దుపెట్టుకున్నట్లు భావించి, నీ పెదవిని నీవే ముద్దు పెట్టుకుంటున్నావు. సత్యభామను కౌగిలిలో చేర్చుకున్నట్లు భావించి, నీ వక్షస్థలాన్ని నీవే అదుముకుంటున్నావు. సత్యభామ పాదాలను మ్రొక్కుతున్నట్లు భావించి, నీ పాదాలను నీవే నమస్కరించుకుంటున్నావు. సత్యభామ తొడలు స్పృశించు చున్నట్లు భావించి నీతొడలను నీవే తాకుచున్నావు. ఇటువంటి సంఘటనలు ఎక్కడ చూడలేదు. ఈ కావ్యంలో శృంగార రసమే ప్రధానం అయినప్పటికి సందర్భానుసారంగా శృంగార వీర, శృంగార రౌద్ర, శృంగారాద్భుత రసాలను కామేశ్వర కవి పోషించాడు.

**సీ. కంకణక్రేంక్రియల్ కటుచాపటంక్రియల్**

**చిఱునవ్వు మొఱయింపు జేవురింపు**

**కలవాగ్విరావముల్ కహోకహోరావముల్**

**గొల్లన నగుముద్దు గొరకసద్దు**

**సరససల్లాంపంబు సంగ్రామకోపంబు**

**వింతసొగసుధాక వెగటుకేక**

**సొంపుమీఱిన వైపు చుఱచుఱ మనుచూపు**

**బలుపులు తగునంగు పొగరుపొంగు**

---

[235] *సత్యభామా సాంత్వనం. 3- 65*

**తే. గీ. సరసశృంగారవీరరసంబులమరు**

**కొమరుతగియుండ మెయి జిఱు చెమట నిండ**

**బోరు గావించే రిపుసేన బోరనంగ**

**గల్లవగగొల్లదేవేరి కడక మీఱి**[236]

పై పద్యంలో సత్యభామను వీర, శృంగార మూర్తిగా కవి వర్ణించాడు. సత్యభామ గాజుల గలగలలు చిరునవ్వుల శ్రీకృష్ణునితో ఆమె పలుకుతున్న మనోహరమైన సరస సల్లాపాలు, అందగా చురుకగా గుచ్చుకునే శృంగారోద్దీపకమైన చూపులు, చెమట పట్టిన శరీరం, ఆమెను శృంగార మూర్తిగా కనిపించేలా చేసింది. ఇదే సమయంలో ఆమె పౌరుషంతో నరకాసురునిపై యుద్ధం చేస్తూ రౌద్ర మూర్తిగా కనిపిస్తుంది. కఠినమైన ధనుష్టంకాలు, ఎర్రబడిన ముఖం, శరీరం అంత చెమట పడుతుండగా , ఉక్కు ముక్కల వంటి బాణాల మధ్యలో నరకాసురుని మీద ఉన్న కోపంతో రగిలిపోతూ, పౌరుషమైన అరుస్తూ నరకాసురుడిపై యుద్ధం చేస్తుంది.

**సీ. సంవర్తకీలియై చంద్రికాపాళియై**

**కనుగెంపు నగుపెంపు గ్రక్కతిల్ల**

**బటుకాలదూతియై పంచాస్త్రహేతియై**

**చాపంబు రూపంబు సంఘటిల్ల**

**నశినిదుర్ధర్షమై యతిసుధావర్షమై**

**విడిసద్దు నుడిముద్దు విస్తరిల్ల**

236 *సత్యభామా సాంత్వనం. 4- 102*

**నుల్లాసనాభియై యురుమోహశోభియై**

**శరవృష్టి కచఘృష్టి పరిఢవిల్ల**

**తే.గీ. దితిజదితిజాంతకులకు నుద్వేగరాగ**

**సంగతులు పొంగ నంగనాజనమతల్లి**

**కీనిసియని జేసె ధీచమత్కృతి వినిద్ర**

**రౌద్రశృంగారరసము లౌరా యనంగ** [237]

సత్యభామ ప్రళయకాగ్నిజ్వాల లాంటి కన్నుల ఎర్రదనంతో, యముని దూతికకు సమానమైన ధనస్సుతో, పిడుగుల శబ్ధం వంటి భయంకరమైన సింహనాదంతో, హాలాహలం వంటి బాణాల వర్షాన్ని కురిపిస్తూ, నరకాసురుడిని భయపెడుతుంది. ఇదే సమయంలో వెన్నెలవంటి నవ్వులతో, మన్మథుని బాణానికి సమానమైన రూపంతో, అమృతాన్ని వర్షిస్తుందా ? అన్నట్లు ముద్దు పలుకులతో, మోహం కల్గిస్తూ నరకాసురునికి రౌద్రమూర్తి గాను, శ్రీకృష్ణునికి శృంగార మూర్తి గాను కనిపిస్తుంది.

## *రాధికా సాంత్వనం:*

*రాధికా సాంత్వనం* నాలుగు ఆశ్వాసాలు కల్గిన శృంగార ప్రబంధం. ఇందులో నాయికలు ఇద్ధరు. ఒకరు రాధిక, మరోకరు ఇళాదేవి. కథానాయకుడు శ్రీకృష్ణుడు. ఈ కావ్యంలో శ్రీకృష్ణుడు ఇద్ధరు నాయికలతో శృంగారంలో పాల్గొన్నాడు. మొదటి ఆశ్వాసంలోని రేపల్లేలో రాధాదేవి సంరక్షణలోనే ఇళాదేవి, శ్రీకృష్ణులుంటారు. ప్రథమాశ్వాసంలో ఇళాదేవి వర్ణనతో శ్రీకృష్ణుడు కథలోకి ప్రవేశిస్తాడు.

**సీ. వెన్నుని ముఖ చంద్ర బింబంబు కళ దేరు**

---

[237] *సత్యభామా సాంత్వనం. 4- 105*

**దరుణి లోచన కుమదంబు లలరె**

**శౌరికి జికురాంధకారముల్ పెరుగంగ**

**ముకురాస్య నఖర తారకలు వెలసె**

**వనజాక్షు వక్షః కవాటంబు జిగి మీర**

**బిబ్బోకవతి చనుగుబ్బ లుబ్బె**

**స్వామికి భుజ కల్పశాఖలు బలియంగ**

**నతనాభికిని బాహులతిక లెనసె**

**తే. హరికి యౌవన వాసంత మతిశయిల్ల**

**నాతికిని బిక కలకంఠ నాద మొదవె**

**భళిర! యిటువంటి యీ సతీపతుల జాతి**

**రీతు లమ్మక్క! యని రతిప్రియుడు వొగడ**[238]

శ్రీకృష్ణుడి ముఖం చంద్రబింబంలా, ఇళాదేవి కళ్ళు కలువ పూలలాగా వికసించాయి. ఈయన వక్షస్థలం రాటు తేలగా, ఈమె చనుగుబ్బలు పైకి ఉబ్బాయి. ఈయన చేతులు కల్పవృక్షం కొమ్మల్లాగా సంతరించుకోగా, ఈమె చేతులు సుందరమైన తీగలలాగా రూపుదిద్దికున్నాయి. ఈయనకు యౌవన వసంత శోభ అతిశయించగా, ఈమె గొంతు కోయిల స్వరంలాగా మారింది. ఈ ఇద్ధరి శరీరాలలో మార్పులు రాగా మన్మథుడే మురిసిపోయాడు.

**చ. గొనకొను సిగ్గు, మోహమున గూడగ నొక్కటి కొక్క టెక్కుడై**

---

238 *రాధికా సాంత్వనం 1-67*

**పెనగొన గేలు మోము పయి బెట్టుక, మెల్లన వ్రేళ్ళ సందులన్**

**గనుగవ రెప్పలార్పక యోగాదిగ గన్గొనె శౌరి వక్త్రమున్**

**మనసిజ కేళి నైపుణిని మానక మానిని యప్పు డెంతయున్**[239]

ఇళాదేవి మానసిక ప్రవృత్తి ఎలా ఉందంటే! ఒకవైపు సిగ్గు, మరోవైపు మోహం. ఈ రెండు ఒక దానికి ఒకటి మించిపోగా, చేతులతో ముఖాన్ని కప్పుకుని, వేళ్ళ సందులలో నుండి కనురెప్ప వేయకుండా శ్రీకృష్ణుడిని చూస్తూ, గమనిస్తుంది.

**తే. యదలుపులు, కేలు కొట్లు, నెయ్యంపు దిట్లు**

**గళ రవంబులు, దుడుకులు చెలగ, రాధ**

**మాధవుండును గడి దేరి మారు సాము**

**హాయిగా జేసి, సరిగెల్పు లందిరపుడు**[240]

శ్రీకృష్ణుడు రాధిక నగ్నంగా తయరై ఒకరినొకరు ఊపిరి సలుపనంతగా కౌగిలించుకున్నారు. ఒకరి రొమ్ములకు, మరొకరి రొమ్ములను అనించుకుంటూ, పెదవులపై ముద్దులు పెట్టుకుంటూ, ఒకరి తొడలను మరొకరు ఒత్తుకుంటూ ఒకరిని మించి మరొకరు రతిక్రీడలో మునిగితేలారు.

## 3.1.3 కరుణ రసం:

సాంత్వన కవులు తమ తమ కావ్యాలలో సందర్భానుసారంగా కరుణ రసాన్ని కూడా పోషించారు. ఈ కరుణ రసం శోకం అనే స్థాయి భావం నుండి ఏర్పడుతుంది. తమకు ఇష్టమైన వారి వియోగం, మరణం, ఆపదలు, దేశ బహిష్కరణ మొదలైన కారణాల వల్ల కన్నీళ్ళను కార్చడం, గట్టిగా

---

[239] *రాధికా సాంత్వనం. 1-127*

[240] *రాధికా సాంత్వనం. 1-145*

ఏడ్వడం, మూర్ఛపోవడం, విలపించడం మొదలైనవి. భవభూతి **"ఏకోరసఃకరుణఏవః"** పేర్కొన్నాడు. ప్రపంచం అంత శోకంతో కూడి ఉందని, శృంగారాది రసాలు తాత్కలికంగా ఉన్న చివరికి శోక రసంగానే మార్పు చెందుతుంది. ఆవర్తారులన్ని నీటి రూపాన్ని ధరించినట్లు, శృంగాది రసాలన్ని కూడా కరుణ రస రూపాలే అని ఇతని వాదన. కరుణ రసం ప్రకృతి అని, శృంగారాది రసాలు దీనికి వికృతులని ఇతని వాదన.

## *సత్యభామా సాంత్వనం:*

సాంత్వన కావ్యాలు శృంగార కావ్యాలైనప్పటికి సందర్భానుసారంగా కవులు కరుణ రసాన్ని కూడా ప్రవేశపెట్టారు. *సత్యభామా సాంత్వనంలో* శ్రీకృష్ణుడు దేవతలకు ఇచ్చిన మాట ప్రకారం నరకాసురుడిని వధించి, చెరలో ఉన్న 16వేల మంది స్త్రీలను వివాహం చేసుకున్నాడు. శ్రీకృష్ణుడి ఎనిమిది మంది భార్యలు ఆగ్రహించి ఏడుస్తూ బాధపడుతుంటారు. వీళ్ళందరిని సత్యభామ ఓదారుస్తూ, తనలో తాను బాధ పడుతూ, తన మందిరానికి వచ్చి తన చెలికత్తెలతో, ఓ సఖుల్లారా ! ప్రపంచంలో మగవాడి వలన గౌరవించబడని స్త్రీ, యముడికి కూడా చులకనవుతుంది. నా జీవితానికి ఇక సంతోషం లేదు. భర్త వలన గౌరవాన్ని కోల్పోయిన స్త్రీకి మరణమే శరణమంటూ బాధ పడుతూ....

**కం. ఎల్లరు లోకంబున మగ**

**డొల్లనిప్రోయాలి జముడు నొల్ల డనంగా**

**నుల్లాస మేది యిటువలె**

**దెల్లముగా బరువు దప్పితిం జెలులారా** [241]

తాను 16వేల మంది స్త్రీలను వివాహం చేసుకున్నందుకు సత్యభామ అలక వహించిందని తెలుసుకున్న శ్రీకృష్ణుడు సత్యభామ ఏకాంత మందిరానికి రాగానే, సత్యభామ ఒక్కసారిగా భయంతో చూసి, పెదవి అదురుతుండగా కళ్ళ నిండ నీళ్ళు కార్చుకుంటూ బొంగురుపోయిన గొంతుతో శ్రీకృష్ణుడిని ఇలా ప్రశ్నించింది.

---

[241] *సత్యభామా సాంత్వనము. 4– 137*

**కం. ఉదరిపడి చూచి యధరం**

**బదరగ గన్నొనల గ్రమ్మునశ్రుకణంబుల్**

**పొదలంగ నేడ్చుచును గ**

**ద్గదవాగ్వైఖరిని హరిని కసరుచు బల్కె**[242]

*రాధికా సాంత్వనం:*

శ్రీకృష్ణుడు ఇళాదేవిని వివాహం చేసుకుని అత్తవారింటికి భార్యతో పాటు వెళ్తాడు. శ్రీకృష్ణుడిపై ఉన్న ప్రేమతో విరహ వేదనను భరించలేక, రాధిక తన పెంపుడు చిలుకతో శ్రీకృష్ణుడికి రాయబారం పంపుతుంది. కాని అక్కడ శ్రీహరి ఇళాదేవితో శృంగారంలో మునిగి తేలుతుంటాడు. అంతేకాకుండా రాధికను మర్చిపోమని ఇళాదేవి అడుగగానే, శ్రీకృష్ణుడు కూడా మర్చిపోతానని మాట ఇస్తాడు. ఇక్కడ జరిగిన సంగతులన్ని చూసిన చిలుక తిరిగి వచ్చి రాధికకు చెప్తుంది. బాధతో రాధిక,

**తే. తగిన యేలికసాని లేదంచు మీర**

**లెగులు చెందెద రనుచు నే నిన్నినాళ్ళు**

**నిలుపగూడని ప్రాణముల్ నిలుపుకొంటి**

**నిక నిలుపరాదు దయయుంచు డింతులారా!**[243]

నేను చనిపోయిన తర్వాత శ్రీకృష్ణుడు బాధ పడతాడని గాని, రాధ చనిపోయిందని ఇళాదేవి లేని వగలు పడుతుందని గాని, నా శవం చుట్టు బంధువులు చేరి ఏడుస్తారనే బాధలు నాకు లేవు. కాని

---

[242] *సత్యభామా సాంత్వనం. 4-152*

[243] *రాధికా సాంత్వనం. 3-71*

నాకున్న బాధంత నేను చనిపోతే ఎన్నో ఏళ్ళుగా ప్రేమగా పెంచుకున్న పక్షులకు, జంతువులకు, మొక్కలకు యజమానురాలు లేకుండా పోయిందే అని ! మీరు బాధ పడతారనే నేను ఇన్నాళ్ళు నా ప్రాణాన్ని నిలుపుకున్నాను అంటూ దుఖిఃచింది.

ఇళాదేవితో అక్కడ జరిపిన శృంగారం గురించి, అక్కడి సంగతుల గురించి చిలుక వచ్చి రాధికకు చెప్పిన విషయం శ్రీనీలుడి ద్వారా తెలుసుకున్న శ్రీకృష్ణుడు, రాధను ఓదర్చదానికి మందిరానికి వచ్చి ఓదార్పు మాటలు మాట్లాడాడు. ఆ మాటలు విన్న రాధ దుఖిఃస్తూ,

**చ. చెలి యటు లేడ్వ జూచి, హరి చేరి, పదంబులు పట్టి కూర్మిచే**

**మెలతరో యేడ్వనేల ? నిను మించిన వాడనే? కోపమంతగా**

**గలిగిన నన్ను జేయుగల కార్యము లన్నియు జేసికొమ్ము, నే**

**దలపగ నీదు సొమ్మనుచు దా బలిమింగొని కౌగిలించినన్**[244]

## 3.1.4 భీభత్స రసం:

అయిష్టమయిన వాటిని చూడటం వల్లగాని, అవలక్షణమైన శబ్ధాల వల్ల గాని, దుర్బుద్ధి కలిగిన ప్రవర్తన వల్ల గాని, ఇష్టమైనవారి రక్తమాంసాలను చూడటం వల్ల గాని జుగుప్స ఏర్పడును. ఇది భీభత్సం అనే రసానికి స్థాయి భావంగా ఏర్పడుతుంది.

లింగనముఖి కామేశ్వర కవి సందర్భానుసారంగా తన *సత్యభామా సాంత్వనంలో* భీభత్స రసాన్ని కూడా ఆయా పాత్రల ద్వారా పోషింపజేశాడు.

**సీ. పురవీధి వచ్చునచ్చరలపాలిండ్లపై**

**సొక్కి గోరులు నాట**

[244] *రాధికా సాంత్వనం. 4-100*

**యెక్క డెక్కడ గన్న జక్కుల ప్రోయా**

**చిరుగువాతెరగంటు చేసి**

**కడతొలంగిన బోక గంధర్వ కాంతల**

**నాముస కౌగిట నానియ**

**విడిమేనులుగ నిల్చి వినువాక మీది**

**పన్నగాంగనలను బట్టిపట్టి**

**తే. గీ. కనినకడ డాగుకిన్నర కమలముఖుల**

**జెవకి యలయించి వెతజేసి చేసి**

**దీరి గడిదేరి నరకదై తేయరాజ**

**సేన పగ జూటి నానీట జేసె లూ**[245]

నరకాసురుడి సైన్యం అమరావతి పురవీధులపై పడి పట్టణంలోని వీధుల వెంట వచ్చే అప్సరసల స్థానాలను నలిపేస్తూ, యక్షకాంతల పెదాలను కొరుకుతూ, గాంధర్వ కాంతలను కౌగిట్లో బంధించుకుంటూ, నాగ కన్యలు స్నానం చేస్తుంటే బలవంతంగా పట్టు బట్టి వారితో క్రీడిస్తున్నారు. ఈ రాక్షసులకు కనిపించకుండా దాక్కొన్న స్త్రీలను సైతం బయటికి లాగి మరి భీభత్సాలను సృష్టిస్తున్నారని, దేవేంద్రుడు శ్రీకృష్ణుడి దగ్గర మొర పెట్టుకున్నాడు.

**సీ. పోతరమ్మల దేవ పూజాగృహమ్ముల**

**బెట్టుగా దేజీల గట్టూవార**

---

[245] *సత్యభామా సాంత్వనం. 2– 28*

**నిడువీథి దమకు సందడి యయ్యె నని వ**

**జడదార్ల ముచ్చెల నడుచు**

**నలుగడ బ్రహ్మచారుల ద్రోసి పొలదిండి**

**తొత్తుల గలయించి దూకువారు**

**చలమున బ్రహ్మనిష్ఠుల బట్టుకొని యాగ**

**డించి బరువులు మేయించువారు**

**తే. గీ. నగుచు నందనచెట్టుల గలమెట్టి**

**సురవరుల నెల్ల గట్టి యక్షులను గొట్టి**

**మాలికలు వీడదట్టి సంభ్రమము దొట్టి**

**తిరుగు బురిలోన నెల్లదై తేయసేన**[246]

నరకాసురుడి సైన్యం కొవ్వెక్కి దేవుడి పూజ మందిరాలలో గుర్రాలను కట్టేస్తున్నారు. మునులు వీధి మధ్యలో గుండా నడుచుకుంటూ వెళ్తుంటే, వారి పాద రక్షలను తొలగిస్తున్నారు. బ్రహ్మచారులను వీధి సంధుల గుండా పరిగెత్తిస్తూ భయపెడుతున్నారు. బ్రహ్మజ్ఞానులైన మునులతో బరువులు మోయిస్తున్నారు. దేవతలను, యక్షులను చెట్లకు కట్టేసి కొడుతున్నారంటూ, నరకాసురుడి సైన్యం అమరావతి నగరంపై పడి ప్రజలను, మునులను, దేవతలను హింసిస్తున్నా భీభత్సాన్ని కవి ఎంతో నేర్పుతో వర్ణించాడు.

**సీ. కరి ఘీంకృతులు చేసి కవిసి కొమ్ముల గ్రుమ్మ**

**గో యని శితనఖ కోటి గొట్టి**

[246] *సత్యభామ సాంత్వనం. 2– 29*

గజము కర్ణములచే గజిబిజి సేయంగ

గక్కతిలంగ రెక్కలను గొట్టి

కినుక మత్తేభంబు పెనుబారి వేయంగ

జిల్వతావళమున జెదరగొట్టి

వారణం బతి ఘోర వమథువుల్ చిమ్మిన

నగుజూపుమంటచే నిగురగొట్టి

తే. గీ. తాను నాగారి గావున దార్ఢ్యదధిక

రోషభీషణతరమహావేష మమర

వెనుక గదియించె ననుపమవిజయ మెసగ

వైరినాగంబు నవ్వేళ శౌరిమ్రోల[247]

యుద్ధరంగంలో నరకాసురుడి ఏనుగు భీభత్సం సృష్టించడానికి గట్టిగా ఘీంకారం చేస్తూ, దంతాలతో కుమ్ముతుండగా, గరుత్మంతుడు తన పదునైనా గోళ్ళతో ఏనుగు శరీరంపై గాయాలు చేశాడు. ఏనుగు కోపంతో తన కాళ్ళకు కట్టిన గొలుసులతో గరుత్మంతుడిని కొట్టగా, గరుత్మంతుడు తన సర్పాలనే రుద్రక్ష దండలతో గొలుసులను చెల్లాచెదురు చేశాడు. ఏనుగుపైకి సర్పాలను వదిలాడు. (ఏనుగులకి సర్పాలంటే భయం) ఏనుగు తన తొండంతో తీవ్రమైన నీటిని గరుత్మంతుడిపైకి చిమ్మెను. గరుత్మంతుడు ఆ నీరు ఇంకిపోయేటట్లు చేసి, భయంకరమైన రూపం ధరించి నరకాసురుడి ఏనుగు పారిపోయేటట్లు చేశాడు.

[247] *సత్యభామా సాంత్వనము. 4-115*

కామేశ్వర కవి ఈ యుద్ధ సమయంలో ఏనుగు గరుత్మంతుడు చేసిన భీభత్సాన్ని వర్ణించి శ్రీ కృష్ణుడు నరకాసురుడిపై విజయాన్ని సాధించేలా చేసి, కథను మరింత ముందుకు తీసుకెళ్ళేలా భీభత్స రసాన్ని పోషించాడు.

## 3.2 అలంకారాలు:

ప్రాచీన అలంకారికులు అలంకారాలను కావ్యానికి ఆభరణాల వంటివని పేర్కొన్నారు. వాటి ఆవశ్యకతను నొక్కి చెప్పే ప్రయత్నం చేశారు. స్త్రీ పురుషులు అందంగా కనిపించడానికి నగలను ఎలా ధరిస్తారో, కావ్య సౌందర్యానికి కూడా అలంకారాలు అలాంటివేనని ఇవి కావ్యానికి చాలా ప్రధానమైనవని పేర్కొన్నారు.

అలంకారాలు శబ్ధాన్ని అనుసరించి రెండు రకాలు. 1) శబ్దాలంకారాలు 2) అర్థాలంకారాలు. అర్థాన్ని కాకుండా శబ్దాన్ని ఆశ్రయించి ఉండే అలంకారాలు శబ్ధాలంకారాలు. అర్థాన్ని మాత్రమే ఆశ్రయించి ఉండే అలంకారాలు అర్థాలంకారాలు. కొన్ని సందర్భాలలో శబ్దార్థాలను కలిగి ఉండే అలంకారాలు కూడా ఉంటాయి. ఈ అలంకారాలలో కొన్నింటిలో వస్తువు, మరికొన్నింటిలో ఔపమ్యం(పోలిక సౌమ్యాన్ని), కొన్నింటిలో రసభావాదులను, మరికొన్నింటిలో వస్తు రసభావాదులను కల్గి ఉంటాయి.

అలంకార సంప్రదాయాన్ని భామహుడు తన *కావ్యాలంకారం*లో మొట్టమొదట పేర్కొన్నాడు. భామహుడు అలంకారాలను కావ్యానికి ఆత్మగా పేర్కొన్నాడు. ఈ అలంకార సంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళ్ళినవాడు ఉద్భటుడు. వామనుడు తన *కావ్యాలంకార సూత్రవృత్తిలో* రీతిని కావ్యాత్మ అని, అలంకారాలను కావ్య సౌందర్యాలని తెలిపాడు. దండి తన *కావ్య దర్శనంలో* కావ్యానికి అంతః సౌందర్యాలు గుణాలని, బాహ్య సౌందర్యాలు అలంకారాలన్నాడు. ఆనందవర్ధనుడు కావ్యాత్మగా ధ్వనిని పేర్కొని, అలంకారాలు వస్తువలంకారాలుగా ఉంటాయని పేర్కొన్నాడు. అభినవగుప్తుడు కూడా అలంకారాల ప్రాముఖ్యతను పేర్కొన్నాడు. జగన్నాథ పండితరాయలవారు అలంకారాలు గూఢమైన వ్యంగ్యానికి కూడా రమణీయమైన అర్థానిస్తాయని పేర్కొన్నాడు.

అలంకారాలు కావ్యానికి తేజస్సును, సౌందర్యాన్ని కలుగజేస్తాయి. కావ్యాన్ని రసాత్మకంగా, సౌందర్యాత్మకంగా చూపించడంలో అలంకారాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. కావ్యానికి సంబంధించిన సౌందర్యమంత అలంకారాలే అని వామనుడి అభిమతం. **"చారుత్వ హేతుత్వేపి గుణానా మలంకారాణాం"**అలంకారాలతో కూడుకున్నదే కావ్యమని, అలంకారాలు లేని కావ్యం రసహీనమవుతుందని, అలంకారాలు లేకపోతే అసలు కావ్యమే ఉండదని కుంతకుడి వాదన. అలంకారాలు కావ్యానికి ఆభరణాల వంటివి. ఇవి సందర్భనుసారంగా రసాలన్నింటిలో ప్రవర్తిల్లుతూ, కావ్యానికి అదనపు సౌందర్యాన్ని తీసుకు వస్తాయి. అలంకారాలు మానవుని ఊహాత్మక శక్తిని, భావనా శక్తిని పెంచడంలో తోడ్పడుతాయి.

అలంకారాల విషయంలో ప్రాచీన అలంకారికులలో భిన్న అభిప్రాయాలున్నాయి. భరతుడు ఒక శబ్ధలాంకారాన్ని, మూడు అర్థాలంకారాలను పేర్కొన్నాడు. *అగ్నిపురాణంలో* 16 అలంకారాలున్నాయి. భామహుడు36, దండి 35, వామనుడు31, ఉద్భటుడు 37, రుద్రటుడు 57, మమ్మటుడు 61, జయదేవుడు 101, విశ్వనాథుడు89, అయప్ప దీక్షితులు 121, రయ్యకుడు తన*అలంకార సర్వస్వంలో* 75, జయదేవుడు 87. ఆడిదం సూర్యనారయణ కవి *ఆంధ్రలోకంలో* 100 అలంకారాలను పేర్కొన్నారు.

## 3.2.1.1 ఛేకానుప్రాసం:

రెండు లేదా అంతకంటే ఎక్కువ అక్షరాలు అర్థబేధంతో వ్యవధానం లేకుండా వెంట వెంటనే వస్తే అది ఛేకానుప్రాసలంకారం అవుతుంది.

**సీ. ఉవిద నీకేమ్మోవి చవులెంచి చవు లెంచి**

**కండ చక్కెర మీద గసరు పుట్టె**

**వెలది నీ మాటలు వివరించి వివరించి**

**జుంటి తేనియ మీద గంటు దోచె**

**బడతి నీ పాలిండ్లు పరికించి పరికించి**

**దాలిమ్మిపండ్లపై బాళి దొరగె**

**దరుణి నీచిఱునవ్వు తలపోసి తలపోసి**

**యారగాగిన పాలు నరుచి మించె**[248]

సత్యభామతో శ్రీకృష్ణుడు, ఆమె సౌందర్యాన్ని గురించి వర్ణిస్తున్న తీరును పై పద్యంలో వర్ణించాడు కామేశ్వర కవి. ఇక్కడ చవులెంచి చవులెంచి, వివరించి వివరించి, పరికించి పరికించి, తలపోసి తలపోసి అనే పదాలు అవ్యవధానంగా ప్రయోగించబడ్డాయి. ఈ పునరుక్తి పదాల మధ్య అర్థబేధం ఉంది.

### 3.2.1.2 లాటానుప్రాసం:

అర్థ భేదం లేనప్పటికి తాత్పర్య భేధంతో వ్యవధానం లేకుండా శబ్దాలు ప్రయోగించబడితే అది లాటానుప్రాస అలంకారం.

**మ. మహిసంక్రందన క్రందనందనసుమ**

**న్మందార, మందార దు**

**స్సహసంస్పర్శన స్పర్శనాతిగదయా**

**సద్భావ, సద్భావన**

**న్మహిళాభావిత భావితార్కభుహసి**

**మాధామ, మాధామని**

**ప్రహితాలోకన లోకనవ్యనయనా**

---

[248] *సత్యభామా సాంత్వనము. 3– 90*

**భాచంద్రభూచంద్రమా.**[249]

పై పద్యంలో మహిసంక్రందన క్రందనందనసుమ, న్మందార మందార, స్పహసంస్పర్శన స్పర్శనాతి సద్భావ సద్భావన, మాధామ మాధామని, భాచంద్రభూచంద్రమా వంటి పదాలను పక్క పక్కనే ప్రయోగించాడు. ఈ పై పదాలలో అర్థ భేదం లేదు. కేవలం తాత్పర్య భేదం మాత్రమే ఉంది.

### 3.2.1.3 **వృత్యనుప్రాస:**

ఒకటి గాని అంత కంటే ఎక్కువ హల్లులు మళ్ళీ మళ్ళీ వచ్చినట్లయితే అది వృత్యనుప్రాస అలంకారం అవుతుంది.

**తే. జెలగు కలిమియు జెలిమియు దెలివి గలిగి**

**కళయు జెలువము, తళుకును, బెళుకు, నళుకు**

**చెలువు గులికెడు వలపుల సొలుపు మిగుల**

**మిగులు, రామావధూటియన్ సుగుణపేటి**[250]

పై పద్యంలో 'ల' కారం, 'ళ' కారాలు పునరావృతం అయ్యాయి. ముద్దుపళని రాసిన *రాధికా సాంత్వనంలో* ఇలాంటి అలతి అలతి పదాలతో ఈ అలంకార ప్రయోగం చేయడం వల్ల ఈ కావ్యానికి మరింత శోభ చేకూరింది.

### 3.2.1.4 అంత్యానుప్రాస అలంకారం:

---

[249] *సత్యభామా సాంత్వనము. 2-131*

[250] *రాధికా సాంత్వనం.1-26*

ప్రాస అంటే రెండవ అక్షరం. అంత్య ప్రాస అంటే పాదం చివరి అక్షరాలు సమానంగా ఉంటే అది అంత్యానుప్రాస.

**సీ. రాజస్య కీలించు రవల పావలు మాని**

**ధవలాక్షి యిచ్చు కై దండ మాని**

**కాంచనాంగులు పట్టు కరదీపికలు మాని**

**పడతులు విసరు పాపడలు మాని**

**భామలు కొనివచ్చు బారిపల్లకి మాని**

**మగువలు వీచు చామరలు మాని** [251]

**సీ. ప్రక్కలో బవళించి పదముపై హవహించి**

**యచ్చోటు గదియించి హౌసు మించి**

**జిగిగుబ్బ లానించి బిగియ సం దొనరించి**

**పెదవి కెంపులు నించి బెద రనించి**

**మో విచ్చి తేలించి ముద్దాడి లాలించి**

**ముందుగా గదియించి మోహరించి**

**యలసి నీ వలయించి చెల గి న్నెలయించి**

**పుంభావ మోసరించి బుజ్జగించి** [252]

---

[251] *రాధికా సాంత్వనం. సముఖం. పుట సంఖ్య.24*

పై పద్యాలలో ప్రతి పాదం చివర "న", "చ" కారాలు ప్రయోగించబడ్డాయి.

### 3.2.1.5 **యమకం:**

రెండు లేదా అంతకంటే ఎక్కువ గల హల్లుల సముదాయం అర్థభేదంతో పునరావృతం అయితే అది యమకం.

**తే. నీదె మఱి యుక్తి, పరికింప నీదె శక్తి**

**నీదె నెఱ పద్దు, నరయగా నీదె ముద్దు**

**సరసముగ జేసి రాధికా సాంత్వనమ్ము**

**భక్తి హరి కిమ్ము శ్రీముద్దుపళని బోటి**[253]

## 3.2.2 అర్థాలంకారాలు:

అర్థం ప్రధానం కల్గిన అలంకారాలు అర్థాలంకారాలు. అర్థవైచిత్ర్యాన్ని (చమత్కారాన్ని) ప్రకటించేవి అర్థాలంకారాలు. అర్థాలంకారాలు కావ్యానికి హృదయం వంటివి. ఇవి సుమారు 100వరకు ఉంటాయి.

**"అలంకరణ మర్ధానా మర్ధాలంకార ఇష్యతే! తం వినా శబ్ధ సౌందర్యమని**

**నాస్తి మనోహరం, అర్ధాలంకార రహీత విధవేవ సరస్వతి"** అర్థాలంకారాలు లేని కావ్యం సౌందర్యవంతం కాదు. అర్థాలంకారాలు లేని కావ్యం (సరస్వతి) విధవతో సమానం అని *అగ్ని పురాణం*లో పేర్కొన్నారు.

---

[252] *సత్యభామా సాంత్వనము. 3- 92*

[253] *రాధికా సాంత్వనం. 1-36*

### 3.2.2.1 ఉపమాలంకారం:

ఒక వస్తువును మరొక వస్తువుతో రమణీయంగా పోల్చి చెబితే అది ఉపమాలంకారం. ఇది ప్రధానమైనది. ఇది లేని కావ్యం ఉండదంటే అతిశయోక్తి కాదు. ప్రతి కావ్యంలో ప్రత్యేక్షంగానో, పరోక్షంగానో ఈ అలంకారం కనిపిస్తుంది.

**సీ. పదపద్మముల నొప్పు బంగారు గొలుసులు**

**మేలు గుల్కెడు నిగళాలు గాగ**

**గటి తటి నటియించు గంటల మొలనూలు**

**పాలది గంటల చాలు గాగ**

**నల్ల చీమల బారు నలరారు నూగారు**

**మేర మీఱిన మదధార గాగ**

**గబ్బి సిబ్బెపు టుబ్బు గుబ్బు గుబ్బులు లెంతొ**

**మంతుగన్ వింత కుంభములు గాగ** [254]

పై పద్యంలో ఇళాదేవిని శ్రీకృష్ణుడు ఉన్న శోభనం గదికి రాధాదేవి తీసుకువస్తున్నా సందర్భంలో కవయిత్రి వర్ణించిన పద్యం. ఇళాదేవి పాదాలకు వేసిన కడియాలు, అందెలు కాళ్ళకు వేసిన బందనాలుగా, ఆమెకు ధరింపజేసిన ఆభరణాలు ఇరువైపులకు దిగవేసిన గంటలలాగా, తల వెంట్రుకలను నల్ల చీమల బారుగా, చనుగుబ్బలను కొండలుగా పోల్చి చెప్పడం చక్కని ఉపమాలంకారం.

### 3.2.2.2 ఉత్ప్రేక్షాలంకారం:

---

[254] *రాధికా సాంత్వనం. 1-168*

ఊహ ప్రధానం గలది ఉత్ప్రేక్షాలంకారం. సాహిత్యంలో ఈ అలంకారానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది.

**ఉ. తమ్మిల కోరి దాల్చుదొర తండ్రికి పై నెరయాళి జాళువా**

**చిమ్మన గ్రోవి నొక్క చెలి చేతుల కొద్దిని చిమ్మ జిమ్ముతో**

**గ్రమ్మి యురమ్మునం దొరగు కప్పురపుందెనీరు వోల్చె జి**

**త్తమ్మున నున్న చంద్రునిసుధారసముల్ వెలి దేరుకైవడి**[255]

పై పద్యంలో పద్మాలతో కూడిన బాణాలను, మన్మథని తండ్రైనా శ్రీకృష్ణుడి పై మీదకు ఒక స్త్రీ బంగారు చిమ్మన గ్రోవితో వేసింది. శ్రీకృష్ణుని వక్ష స్థలం మీద పడి కిందికి జారుచున్న ఆ కర్పూరం కలిపిన నీరు, శ్రీ కృష్ణుని మనస్సులో ఉన్న చంద్రుడు, ఆ చంద్రుడి లోపల ఉన్న అమృత రస ప్రవాహం బయటకు ప్రసరిస్తున్నదా ? అనే విధంగా కవి వర్ణించాడు.

### 3.2.2.3 రూపకం:

**తే.తెఱవ యీ రీతి నిండు ముస్తీబు తోడ**

**నుల్లసిల్లను మల్లెపూజల్లు లలర**

**నవ్వగల చువ్వలకు గాలుద్రవ్వుకొనుచు**

**మరుని పడవాగెపై గోవ మట్ట మనగ**[256]

[255] *సత్యభామా సాంత్వనం. 2-70*

[256] *రాధికా సాంత్వనం.1-79*

ఇక్కడ మన్మథుడు అంటే విరహం, కొత్త కొత్త చివుళ్ళు అంటే శృంగార కోరికలాగా పూల మొక్కలు కొమ్మ కొమ్మన, కొత్తగా చివుళ్ళు తొడుగుతున్నాయి. మన్మథుని కోటలాగా ఉన్న ఆ పూల తోటలోకి వెళ్ళడానికి రాధాదేవి భయపడింది. అంటే శ్రీకృష్ణుడు లేని ఆ వనంలోకి వెళ్ళడానికి ఇష్టపడలేదు. ఇక్కడ ఉపమాన ఉపమేయాలకు అభేదం పాటించబడింది. రాధికా దేవి విరహ వేదనను కవయిత్రి వర్ణించడం వలన ఈ రూపక అలంకారం ఉపయుక్తమవుతుంది.

## 3.2.2.4 శ్లేష:

శ్లేషాలంకారాలు వాడటంలో ముద్దుపళని సిద్ధహస్తురాలు. ఈ శ్లేషాలంకారాల వల్ల ఆమెకు వివిధ రంగాలలో ఉన్న నైపుణ్యం అర్థం అవుతుంది.

**సీ. మఱచెనో నా చేత మణితంబులన్నియు**

**బలుక నేర్చిన నాటి పంజరింపు**

**తెలియదో నా చేత దేశ్యంపు గజరాతి**

**విత మెగిన నాటి వేడికోళ్ళు**

**ఎంచదో నా చేత నిల జంత్ర గాత్రంబు**

**లభ్యసించిన నాటి యణకువెల్ల?**

**వీడెనో నా చేత వెడవిల్తు శాస్త్రంబు**

**లెఱుగ బూనిన నాటి తిరుగు మురుగు** [257]

పై పద్యంలో మణితాలు, గుజరాతి దేశి నృత్యం, జంత్రగాత్ర విద్యలు, రతి రహస్యాలు వంటి వర్ణనల వల్ల ముద్దుపళనికి గల వివిధ రకాలైన కళలలో ప్రవేశం ఉందనే విషయం అర్థం అవుతుంది.

---

[257] *రాధికా సాంత్వనం. 3-7*

### 3.2.2.5 అతిశయోక్తి అలంకారం:

గోరంత దానిని కొండంత చేసి చూపించడం అతిశయోక్తి.

**ఉ. శ్రీ రమణా యుమాపతికి జేయుమహోత్సవ మెల్ల గన్గొన**

**మేరు వనేక రూపముల మేలిమితో నట నిల్చెనో యన**

**దేరి నభంబు శృంగముల దీటుచు బైడివసంత మాడుచు**

**తేరులు తేజరిల్లు బురి దేవత లందఱు నుల్లసిల్లగ**[258]

పై పద్యంలో పరమేశ్వరుని కోసం చేసే వసంతోత్సవాన్ని చూడటానికి మేరు పర్వతం అనేక రూపాలను ధరించి ఇక్కడికి వచ్చి నిలబడిందా? అన్నట్లు, తన శిఖరంతో ఆకాశాన్ని తాకుతూ? బంగారు జలంతో వసంతమాడుతుందా? అని ఇందులో చెప్పడం అతిశయోక్తి.

### 3.2.2.6 భ్రాంతి మదం:

**సీ. పున్నాగములజూచి, పున్నాగములటంచు**

**భ్రమ గొని లేమావి గుముల జేరు**

**లేమావి గుములును లేమావి గుములంచు**

**దారాడి స్యందన తతులని**

**వెత నొంది పరవీర తతుల గోరు**

**బరవీర తతులను బరవీర తతులంచు**

**బెదరి కెంజిగురాకు పొదలు దూఱు**[259]

---

[258] *సత్యభామా సాంత్వనము. 2-44*

పై పద్యంలో వ్రేపల్లేలోని ఉద్యాన వనాలను వర్ణిస్తున్న పద్యం. రాధాదేవి పున్నాగ చెట్లను చూసి, పున్నాగాలని(పురుష శ్రేష్ఠులు) భావించి లేత మామిడి చెట్ల దగ్గరికి వెళ్ళింది. ఇవి చాలా తాపాన్ని కల్గిస్తాయని స్యందన చెట్ల దగ్గరికి వెళ్ళి, వీటిని రథ సమూహాలుగా భావించి, లేత ఎర్రని చిగురుటాకుల పొద దగ్గరికి వెళ్ళింది. వీటిని బాణాలనుకుని అక్కడి నుండి పన్నీటి కాలువ దగ్గరికి వెళ్ళింది.

## 3.3 ఔచిత్యం:

క్షేమేంద్రుడు తన *ఔచిత్య విచార చర్చ* అనే గ్రంథంలో ఔచిత్యం గురించి కావ్యానికి ఏది ఆత్మ అవుతుంది? అనే చర్చలో భాగంగా ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. రస ప్రధానమైన కావ్యాలలో ఔచిత్యం ప్రధానమని, ఔచిత్యం లేని కావ్యాలలో ఎన్ని అలంకారాలున్నా, గుణాలను ఉపయోగించిన ఆ కావ్యానికి ప్రయోజనం ఉండదని క్షేమేంద్రుడి వాదన. కవులు కావ్యాలను రాస్తున్నప్పుడు వారి ప్రతిభాపాటవాలతో కావ్యంలో ఔచిత్యాన్ని ప్రదర్శిస్తారు. సాంత్వన కవులు తమ కావ్యాలలో ఔచిత్య రస ప్రదర్శనను చాలా చేశారు.

అలాంటివి సాంత్వన కవుల రచనలలో ఈ ఔచిత్యం కోకొల్లలు. వీటిలో కొన్నింటిని నేను ఇక్కడ ప్రస్తావించడం జరిగింది.

**పకపక నవ్వి రారె కొక పాటిగా మీసము దువ్వి యుస్సురం**

**.....................................................................**

**సత్యపయి జెందిన మోహము మోహరింపగ**[260]

---

[259] *రాధికా సాంత్వనం. 2-84*

[260] *సత్యభామా సాంత్వనం. 3-7*

పై పద్యంలో శ్రీకృష్ణుడు నరకసురుడిని సంహరించడానికి ప్రగ్జ్యోతిష్యపురానికి సమీపంలో గల యుద్ధభూమిలో తన సైన్యాన్ని నిలిపాడు. కాని సత్యభామ తన చెంతన లేకపోవడంతో విరాహావస్థకు గురై పకపక నవ్వుతూ మీసాలను దువ్వుతూ నిట్టూర్పులు విడిచి, ఒంటరిగా విరహ తాపాన్ని పొందుతున్నాడు. నిజానికి *భారతంలో కాని, భాగవతంలో కాని*, మూలంలో ఎక్కడ కూడా శ్రీకృష్ణుడు మీసాలు దువ్వుతున్నట్లు కనిపించదు. కాని కామేశ్వర కవి ఇక్కడ వర్ణించడం అనౌచిత్యం కాదు. ఎందుకంటే మీసాలు దువ్వడం తెలుగు వారి పౌరుషానికి ప్రతిక. కవి ఈ కాలంలో పురుషుడుని శృంగారానికి ప్రతికగా చూపించడం జరిగింది. కామ కోరికలు కలిగినప్పుడు పురుషుడు తన మగతనాన్ని బయటకు ప్రదర్శిస్తున్నాడని చెప్పే ధ్వని. అందువల్ల ఇది కావ్యానికి అనౌచిత్యం కాకపోగా కావ్యానికి మరింత ఔచిత్యాన్ని చేకుర్చింది.

*రాధికా సాంత్వనంలో*

**ఆ. సొమ్ము లియ్యవచ్చు సమ్మంద మియవచ్చు**

**నియ్యరాని ప్రాణ మియ్యవచ్చు**

**దనదు విభుని వేఱు తరుణి చేతికి నిచ్చి**

**తాళ వశమె యెట్టి దానికైన**[261]

పై పద్యం రాధామాధవుల ప్రేమ సంబంధం గురించి, వారి మధ్య ఉన్న అనుబంధం గురించి తెలియజేస్తుంది. ఇళాదేవికి శ్రీకృష్ణుడి శోభనం జరుగుతున్న సమయంలో రాధాదేవి బాధ పడుతున్నా సందర్భంలోనిది. అప్పటి వరకు శ్రీకృష్ణుడు తనకే సొంతం అనుకున్న ఆమె, ఒక్క సారిగా ఇళాదేవికి శ్రీకృష్ణుడు సొంతం అవుతున్నాడు. స్త్రీలు ధనాన్ని, తమ ప్రాణాలను, ఆఖరికి తమ పిల్లలను కూడా వదులుకోవడానికి ఇష్టపడుతారు కాని, తన భర్త వేరే స్త్రీకి దగ్గరవ్వడాన్ని ఏ మాత్రం సహించరంటూ, భారతీయ హైందవ సనాతన ధర్మంలో భార్య భర్తల సంబంధానికి చాలా పవిత్రత

[261] *రాధికా సాంత్వనం. 1-116*

ఉంది. ఇలా సమాజంలో ఉన్న ఇలాంటి అంశాలను తీసుకొని కవయిత్రి కావ్యంలో భాగం చేయడం వలన కావ్యానికి మరింత శోభ చేకూరింది.

*సత్యభామా సాంత్వనములో*

**కం. భూదేవమంగళాశీ**

**ర్వాదంబులు నిండబైడిపావడలరుచుల్**

**సౌదామినులవలెను నా**

**నాదిశల న్మెఱయదా ఘనస్థితి బెరయ**[262]

పై పద్యంలో బ్రాహ్మణుల మంగళ ప్రదాలైన ఆశీర్వచనాలు మారుమోగాయి. శ్రీ కృష్ణుడు సత్యభామను వెంట పెట్టుకొని గరుడుని పైన నధిరోహించి నరకాసురుని పై యుద్ధానికి బయలుదేరాడు. సత్యభామ ధరించిన బంగారు పావడ కాంతులు అంతటా వ్యాపిస్తున్నాయి. నల్లని శ్రీకృష్ణుడు మేఘంలాగా ఉండగా, ఆ శ్రీకృష్ణుని పక్కన ఉన్న సత్యభామ మెరుపు లాగా ప్రకాశిస్తుందని కవి తెలియజేశాడు. అంటే రాబోయే యుద్ధంలో అజ్ఞానం అనే చీకటిని జయించడానికి వెలుగు అనే శ్రీకృష్ణుడు సతి సమేతంగా వచ్చినట్లు, ప్రకృతిని శ్రీకృష్ణుడితో, వెలుగును సత్యభామతో పోల్చి చెప్పడం ఔచిత్యపోషకమైన వర్ణన.

*రాధికా సాంత్వనంలో*

**సీ. అధరామృతంబు నీ వానితివో కృష్ణ ?**
**యది లే జిగురు వగ రంతె రాధ!**
**కఠిన స్తనము లెద గలచితివో కృష్ణ!**
**యవి లేత లికుచంబు లంతె రాధ!**
**లలితోరు తాకుల మెలచితివో కృష్ణ?**
**యవి యనంటుల త్వక్కు లంతె రాధ?**

---

[262] *సత్యభామా సాంత్వనము.4–134*

**లీలాంగములు కౌగిలించితివో కృష్ణ?**

**యవి ననలత కూన లంతె రాధ?**[263]

పై పద్యంలో ధ్వని పూర్వకమైన ఔచిత్యం దాగి ఉంది. రాధాదేవి శ్రీకృష్ణుడు రతి క్రీడలో పాల్గొన్నా సందర్భం. ఈ సందర్భంలో వాళ్ళ శృంగార క్రీడను గురించి వర్ణించిన తీరు ద్యోతకమవుతుంది.

ఇళాదేవితో శ్రీకృష్ణుడు సాగించిన రతిక్రీడాను గురించి రాధికా శ్రీకృష్ణుడిని, దాని అధరామృతపానం చేశావా ? అని అడిగితే! హా చేశానులే దానివి వట్టి లేత చిగురులు అని, దాని చనుగుబ్బలను మర్ధించావా ? అని అడిగితే! అంత అవకాశమేక్కడిది దానివి చిన్నవి కదా! తొడలు మెలివేసి పట్టావా? ఏంటి పట్టేది! వట్టి అరటి పట్టలాంటివి. సమరతిలో సుఖంగా పాల్గొన్నావా? ఆ! ఏమి సుఖం. మొదటి కలయికలో సుఖం ఎక్కడిది ? అది వట్టి ముగ్ధ. దానికేం తెలుసు అంటూ శ్రీకృష్ణుడు రాధికను సంతోషం పెట్టడం జరుగుతుంది. అది మాత్రమే కాకుండా ఈ పద్యంలోని అర్థం మరో విధంగా చెప్పాలంటే, శ్రీకృష్ణుడిని శృంగారంలో రాధిక తప్ప ఎవరు కూడా సుఖ పెట్టలేరనే విషయాన్ని కవయిత్రి ఈ రతి వర్ణన ద్వారా తెలుపుతుంది. కవయిత్రి ఈ పద్యంలో చాలా చక్కటి ఔచిత్యాన్ని పాటించింది.

## 3.4 గుణాలు:

గుణాలను గురించి మొట్టమొదట భరతుడు పేర్కొన్నాడు. కావ్యానికి శబ్దార్థాలు శరీరంగా, రసాన్ని ఆత్మగా పేర్కొంటూ, మనిషిలో ఉండే ధైర్య, సాహస, శౌర్య, ధర్మం, నీతి వంటి గుణాలలాగే, కావ్యానికి కూడా గుణాలుంటాయని భరతుడు తన *నాట్యశాస్త్రంలో* పది గుణాలను పేర్కొన్నాడు. అవి: శ్లేష, ప్రసాదం, మాధుర్యం, సౌకుమర్యం, సమత, అర్థవ్యక్తి, ఉదారత, కాంతి, ఓజస్సు, సమాధి. గుణాలకు రసాలకు మధ్య అవినాభావ సంబంధముంటుంది. గుణాలు లేకుంటే కావ్యం రసహీనమవుతుంది. వామనుడు గుణాలు, అలంకారాలు కావ్యానికి వన్నె తెస్తాయని, వీటి

---

[263] *రాధికా సాంత్వనం. 1–147*

ప్రాధాన్యతను నొక్కి చెప్పాడు. భామహుడు ప్రసాద గుణం, మాధుర్య గుణం, ఓజో గుణం ప్రధానమైనవని పేర్కొని, మిగతా గుణాలు వీటిలోని అంతర్భాగాలుగా గుర్తించాడు.

### 3.4.1.1 ప్రసాద గుణం:

ప్రసిద్ధమైన అర్థాలతో సులువుగా అర్థాలను స్ఫురింపజేసే గుణం కల్గినది ప్రసాద గుణం. అంటే సులువైన తేలికపాటి పద్యాలు కల్గి ఉండి అందులో పదాలు, వాటి అర్థాలు చదివిన వెంటనే అర్థం అయ్యేలా ఉండటం. సాంత్వన కావ్యాలలో ఈ లక్షణాలు చాలా కన్పిస్తాయి. సాంత్వన కావ్యాలలో మరి ముఖ్యంగా *రాధికా సాంత్వనంలో* పద్యాలు చాలా వరకు ప్రసాద లక్షణాలనే కల్గి ఉన్నాయి. ఇందులోని పద్యాలలోని పదాలు చాలా సులభంగా అలతి అలతి పదాలతో చదువగానే అర్థాన్ని స్ఫురించేలా కన్పిస్తాయి.

**గీ. ఎంత వేడిన బదులాడ వేమి చిలుక**

**కాలగతు లెట్టు లున్నవో గడిచినాము**

**కాగలవి కాక మానవు గాక తెలుపు**

**చల్ల గొన వచ్చి ముంత దాచంగ నేల**[264]

ఏం జరిగిందే- ఏం జరిగింది అక్కడ ? జరిగింది చెప్పవే! ఏం జరిగితే మాత్రం మనం చేయగలిగేదేముంది. కాలం ఎలా నడిపిస్తే అలా నడవాల్సిన వాళ్ళం. జరుగాల్సింది జరుగక మానదు. కాబట్టి చల్లకు వచ్చి ముంత దాయడం దేనికి అంటూ చాలా తేలిక పాటి పదాలతో భావాలు సాగుతాయి.

---

[264] *రాధికా సాంత్వనం. సముఖం. పుట. సంఖ్య. 7*

## 3.4.1.2 మాధుర్య గుణం:

దీర్ఘ సమాసాలు లేకుండా తేలికపాటి రమణీయమైన అలతి అలతి పదాలతో సాగే గుణం కల్గినది. అంటే ఒక పద్యాన్ని గాని, వచన భాగాన్ని కాని వింటే మళ్ళీ మళ్ళీ వినాలనే ఉత్సాహాన్ని, భావాన్ని కల్గించే గుణం కలది. సరసమైన వాక్యాలు కల్గి ఉండే గుణాన్ని మాధుర్య గుణం అని దండి పేర్కొన్నాడు.

*రాధికా సాంత్వనంలోని* శ్రీకృష్ణుడిని ఇళాదేవితో శోభనానికి సిద్ధం చేస్తున్నా సందర్భాన్ని వర్ణిస్తూ కవయిత్రి చక్కటి పదాలతో, చిన్న చిన్న సమాసాలతో పద్యాన్ని రాసింది.

**తే. తిలకవతి యోర్తు కస్తూరి తిలక మునిచె**

**గంధగజయాన యొక్కతె గంధ మలదె**

**దొడవుగా నోర్తు రత్నాల తొడవు లిడియె**

**శౌరికిని జాల నయ్యలంకార వేళ**[265]

పై పద్యంలో ఒకామె వీవెనతో జుట్టును వీస్తుండగా, ఒకరు జుట్టుకు ఉన్న తడి పోయేటట్లు సుగంధ భరితమైన ఆగరు ధూపం వేసింది. ఒకరు మంచి రాళ్ళు పొదిగిన తాయెత్తుతో సిగ కట్టింది. ఇలా కావ్యంలోని చాలా పద్యాలు, సరసమైన పదాలు, చక్కని సమాసాలతో అద్భుతమైన వర్ణనలకు కారణం అయ్యాయి. ఈ కావ్యంలో చాలా పద్యాలు ఇలాంటి మాధుర్య గుణాన్ని కల్గి ఉన్నాయి.

## 3.4.1.3 ఓజో గుణం:

దీర్ఘ సమాసా భూయిష్టమై, కఠినమైన పదాలతో సాగే లక్షణం కల్గినది ఈ ఓజోగుణం. ఈ గుణాన్ని నింద, తుచ్ఛమైన, అల్పమైన విషయాలకు శబ్దార్థా సంపత్తితో ఉదాత్త కల్పించి విషయాలకు

---

[265] *రాధికా సాంత్వనము. 1-88*

ఈ ఓజోగుణాన్ని ఉపయోగిస్తారు. ఈ ఓజోగుణానికి ఉదాహరణగా కామేశ్వర కవి రాసిన *సత్యభామ సాంత్వనం* తీసుకోవచ్చు. ఈ కావ్యంలో ఓజోగుణా లక్షణాలు చాలా పుష్కలంగా కనిపిస్తాయి.

**చ. భువి జినముద్దువీరనృప పుంగవపాణికృపాణభిన్న శా**

**త్రవనృపదేహశోణితప రంపర యింపులు గుల్కె నూత్న వీ**

**రవరణవేళ మెతయు సు రప్రమదాతతి యామతింపును**

**త్సవము ఘటిల్ల బెల్లుగను చల్లిన చెంద్రిపుజల్లుకై వడి**[266]

ఓజో గుణభూయిష్టంగా సాగిన కావ్యానికి ఉదాహరణగా *సత్యభామా సాంత్వనం* అని చెప్పవచ్చు. ఈ కావ్యం దాదాపు ఈ ఓజోగుణ లక్షణాలతోనే సాగుతుంది. కామేశ్వర కవి ఈ కావ్యంలో చాలా వరకు సమాసాలతో నడిపించాడు. చాలా వరకు దీర్ఘ సమాసాలతో నడిపించాడు కామేశ్వర కవి.

## 3.5 వృత్తులు:

వృత్తులు వస్తువును బట్టి ఏర్పడును. వృత్తి అనగా వ్యాపారం. వైచిత్ర్యాలతో కూడిన చేష్టలను వృత్తులంటారు. ఈ వృత్తుల గురించి మొదటి సారి ప్రతిపాదించినది అభినవగుప్తుడు. "రసోచిత ఏవ చేష్టా విశేషః వృత్తిః అని నిర్వచించాడు. ఇవి ప్రధానంగా నాలుగు రకాలు అవి:1) కైశికి, 2) ఆరభటీ 3) సాత్వతి 4) భారతి. ఇవి రీతుల లాగా రచనను ఆశ్రయించేవి కావు, నటనాశ్రయాలు. రీతులు వాచికభినయ రూపాలు. వృత్తులు అంగికభినయ రూపాలు. రీతులలో స్పుటికరింపబడిన వృత్తుల వలన సహృదయులకు రసాస్వాదనను కలిగిస్తాయి.

---

266 *సత్యభామా సాంత్వనము. 1–71*

1) కైశిక వృత్తి:

ఇది సుకుమారమైన శృంగార, కరుణ రసాలలో ప్రయోగించబడును. దీనిని వ్యక్తం చేయడానికి ఉపయోగించే రీతి వైదర్భిరీతి.

2) ఆరభటి:

అత్యుద్ధత రసాలైన రౌద్ర, భీభత్స రసాలలో ప్రయోగింపబడుతుంది. దీనికి సహకరించే రీతి గౌడరీతి

3) సాత్వతి :

వీర, భయానక రసాలను వ్యక్తం చేసే వృత్తి. దీనికి సహకరించే వృత్తి రీతి పాంచాలీ

4) భారతి వృత్తి :

ఇది హస్య, శాంతి, అద్భుత రసాలలో వ్యక్తమవుతుంది.

## 3.6 రీతులు:

రీతి వాదన్ని మొదట పేర్కొనవాడు దండి అయితే, ఈ వాదాన్ని శాస్త్రీయంగా, హేతుబద్ధంగా నిరూపించి బలపరిచింది మాత్రం వామనుడు. గుణ సంహిత అయిన రచననే రీతి అని పేర్కొన్నాడు. వామనుడు గౌడీ, వైదర్భీ, పాంచాలీ అనే రీతులను పేర్కొన్నాడు. రుద్రటుడు లాటీయ అనే మరొక రీతిని కలిపి మొత్తం నాలుగు రీతులను పేర్కొన్నాడు. ఆ తర్వాత కాలంలో వచ్చిన భోజుడు తన *సరస్వతి కంఠాభరణంలో* మగధీ, అవంతి రీతులను చేర్చి మొత్తం ఆరు రీతులను పేర్కొన్నాడు. కాని ఇందులో ప్రధానమైనవి వైదర్భీ, గౌడి, పాంచాలి రీతులు ప్రతి కావ్యంలో ప్రవర్తిల్లుతూ, కావ్యానికి ప్రత్యేకమైన శోభను చేకూరుస్తాయి. ఈ రీతులు సాంత్వన కావ్యాలలో ఎలా ప్రవర్తిల్లాయో చూద్దాం.

### 3.6.1.1 వైదర్భీ రీతి:

ఇందులో పరుష పదాలు, శబ్ద కాఠిన్యం, దీర్ఘసమాసాలు లేకుండా, తేలికైనా అలతి అలతి పదాలతో ఉంటుంది. ఇది శృంగార, కరుణ రసాలలో ప్రవర్తిల్లుతుంది.

**సీ. కిలకిలనవ్వులు గిలిగింతలును బంధ**

**భేదపు రవములు వింత వగలు**

**పావురాపలుకులు వాతెఱనొక్కులు**

**చిగురుమకారముల్ జిలుగుదిట్లు**

**దురుసు పైసరములు దొంతరముద్దులు**

**బిగికౌగిలుంతలు బేరజములు**

**కొనగోటిమీటులు గోరింపులుబుకులు**

**కొసరుగన్బొమముళ్లు కుఱుచసన్న**[267]

పై పద్యం శృంగార రసానుకులమైన పరిస్థితిని వర్ణించాడు. ఈ రసానికి వైదర్భీ రీతిని ఎన్నుకున్నాడు. కిల కిలనవ్వులు, గిలిగింతలు, వింతవగలు, పావురాకుపలుకులు, జిలుగుదిట్లు, బిగికౌగిలింతలు, కొనగోటి మీటులు వంటి అలతి అలతి పదాలతో శృంగార రసాన్ని వర్ణించడం కోసం వైదర్బీ రీతిని ఎంచుకోవడం కవి నైపుణ్యానికి తార్కణం. ఇలాంటి వర్ణనలు కేవలం ఈ ఒక్క పద్యంలోనే కాదు. శృంగార రస పోషణ ఉన్న ప్రతి సందర్భంలోను కనిపిస్తుంది.

---

267 *రాధికా సాంత్వనం. సముఖం. పుట సంఖ్య.9*

## 3.6.1.2 గౌడ రీతి:

పరుషాక్షరాలతో, దీర్ఘ సమాసాలను కల్గి ఉండును. ఈ గౌడిరీతి రౌద్ర, భీభత్స రసాలలో ప్రవర్తిల్లును. *సత్యభామ సాంత్వనంలోని* 4 ఆశ్వాసంలో యుద్ధభూమిలో సత్యభామ నరకాసురుడిపై చేసే యుద్ధాన్ని కామేశ్వర కవి భయానకంగా వర్ణించాడు.

**సీ. కాలసర్పమ్ముల గతి మింట వ్రేయుచో**

**స్వర్గాదిలోకముల్ జలదరించు**

**నురువడి చేకొద్ది దిరబిర ద్రిప్పచో**

**మోగి నవాంతరలోకములు చలించు**

**చే దట్టి బెట్టుగా క్షితిచేత బెట్టుచో**

**బాతాళలోకంబు బబ్బరించు**

**ఢాక మిఱంగ నడ్డము చేసి చిమ్ముచో**

**ధరణిలోకం బెల్ల దల్లడించు**

భగదత్తుడు, భీముడు కాల సర్పాలలాగా ఆకాశం వరకు ఎగిరి పోరాడుతుండగా, స్వర్గం మొదలు ఊర్ధ్వ లోకంలో ఉన్న వారికి భయం పట్టుకుంది. ఒకరినొకరు చేతితో పట్టుకొని వేగంగా తిప్పుకుంటుంటే మిగిలిన లోకాలు (అనగా భూమ్యాకాశల మధ్య భాగాలలోని ప్రాణికోటి భయపడింది). ఒకరిపై ఒకరు పడుతుంటే పాతాళలోకం దద్దరిల్లింది. భూలోకం అంత తల్లడిల్లింది. అందరు ఆశ్చర్యంతో చూస్తుండగానే, భీముడు భగదత్తుడు తీవ్రంగా పోరాటం చేస్తున్నారు. ఈ భీకర సన్నివేశాన్ని కామేశ్వర కవి కాల సర్పమ్ముల, దిరబిర ద్రిప్పచో, బాతాళలోకంబు బబ్బరించు వంటి భయానక పదాలను ప్రయోగించి భయానక రసాన్ని ఆవిష్కరించాడు.

### 3.6.1.3 పాంచాలీ రీతి:

ఇందులో కొంత మృదువైన, పరుషాక్షర పదాలుంటాయి. ఇది గౌడి, వైదర్భీ రీతుల మిశ్రమం. ఈ రీతి వీర, అద్భుత రసాలలో ప్రవర్తిల్లుతుంది.

*సత్యభామా సాంత్వనంలో* నరకాసురుడితో యుద్ధం చేస్తున్నా సత్యభామ కోపం వచ్చిన సందర్భంలో కామేశ్వర కవి వీర, అద్భుత రసాల ఆవిష్కరణ గొప్పగా చేశాడు.

**సీ. కంకణక్రేంక్రియల్ కటుచాపటంక్రియల్**

**చిఱునవ్వు మొఱయింపు జేవురింపు**

**కలవాగ్విరావముల్ కహాకహారావముల్**

**గొల్లన నగుముద్దు గొరకసద్దు**

**సరససల్లాపంబు సంగ్రామకోపంబు**

**వింతసొగసుధాక వెగటుకేక**

**సొంపుమీఱిన వైపు చుఱ చుఱ మనుచూపు**

**బలుపులు తగునంగు పొగరుపొంగు**

**తే. గీ. సరసశృంగారవీరరసంబులమరు**

**కొమరుతగియుండ మెయి జిఱు చెమట నిండ**

**బోరు గావించే రిపుసేన బోరనంగ**

**గల్లవగగొల్లదేవేరి కడక మీఱి**[268]

---

[268] *సత్యభామా సాంత్వనము. 4–102*

పై పద్యంలో సత్యభామను వీర, శృంగార మూర్తిగా కవి వర్ణించాడు. సత్యభామ గాజుల గలగలలు చిరునవ్వుల శ్రీకృష్ణునితో ఆమె పలుకుతున్న మనోహరమైన సరస సల్లాపాలు, అందగా చురుకగా గుచ్చుకొనే శృంగారోద్దీపకమైన చూపులు, చెమట పట్టిన శరీరం, ఆమెను శృంగార మూర్తిగా కనిపించేలా చేసింది. సమయంలో పౌరుషంతో నరకాసురునిపై యుద్ధం చేస్తూ రౌద్ర మూర్తిగా కనిపిస్తుంది. కఠినమైన ధనుష్టంకాలు, ఎర్రబడిన ముఖం, శరీరం అంత కోపంతో రగిలిపోతూ, పౌరుషమైన అరుపులను అరుస్తూ, నరకాసురుడిపై యుద్ధం చేస్తుంది.

## 3.7 **పాకాలు:**

పాకాలు ప్రధానంగా రెండు రకాలు. అవి: ద్రాక్షపాకం, నారికేళ పాకం. పాకాలు అనేవి రుచికి సంబంధించినవి. ద్రాక్షపండును రుచి చూడటానికి ఎక్కువగా శ్రమపడకుండా కోసిన వెంటనే నోట్లో వేసుకుని రుచిని ఆస్వాదించవచ్చు. ద్రాక్షపాకంలో క్లిష్టమైన సంధులు లేకుండా చదువగానే రసాస్వాదన పొందుతూ, అందరికి అర్థం అయ్యే విధంగా ఉంటుంది.

కాని నారికేళ పాకం (టెంకాయ)లోని అర్థాలు తెలుసుకోవడం కష్టంతో కూడుకున్న పని. టెంకాయను చెట్టుపైకి ఎక్కి దానిని కోసి, దానిపై ఉన్న బెరడును కత్తితో తీసి, పగలగొడితే గాని అందులోని మాధుర్యాన్ని ఆస్వాదించలేం. అలాగే నారికేళపాకం చదువగానే అర్థం కాదు. ఇందులోని అర్థాలు అస్పష్టంగా, కఠినంగా ఉంటాయి. ఇందులోని భావం తొందరగా స్ఫురించదు.

ద్రాక్షపాకానికి ఉదాహరణగా *రాధికా సాంత్వనంలో*

**తే. చలువ చప్పర కోళ్ళు మంచంబు లోన**

**జెంప బిళ్ళల తలగడల్, చిన్ని దిండు**

**బటువు లొరుగులు గల పూల పాన్పు మీద**

**దమకమున నిళా మాధవుల్ తగ వసించి**[269]

నారికేళ పాకానికి ఉదాహరణ *సత్యభామా సాంత్వనంలోని* ఈ కింది పద్యం

**చ. అహరహ రేధమానశుభ మన్వయవృద్ధికి సాద్ధుబుద్ధికి**

**విహితము ప్రేమభావనకు విశ్రుతకీర్తి కి నున్కి పట్టునై**

**యిహపరసాధకం బగుకు లేందుముఖిసుఖ మెంతవానికి**

**బహుతరజన్మపుణ్యపరి పాకమున ఫలియించు నెంచగ** [270]

## 3.8 వర్ణనలు:

ప్రబంధంలో అష్టాదశ వర్ణనలుండాలనే నియమం ఉంది. ఈ అష్టాదశ వర్ణనల గురించి మొదట దండి పేర్కొన్నాడు. ఈ వర్ణనలనే *ప్రతాపరుద్రీయ* కావ్యంలో విద్యానాథుడు ఈ విధంగా పేర్కొన్నాడు.

**నగ, రార్ణవ, శైల,ర్తు, చంద్రా,ర్కోదయ వర్ణనమ్,**

**ఉద్యాన, సలిల క్రీడా, మధుపాన, రతోత్సవాః.**

**విప్రలంభో, వివాహశ్చ, కుమారోదయ వర్ణనమ్,**

**మంత్ర, ద్యూత, ప్రయాణా, జి, నాయకాభ్యుదయా అపి**

**ఏతాని యత్ర వర్ణ్యంతే తన్మహాకావ్య ముచ్యతే,**

**ఏషా మష్టాదశానాంయైఃకైశ్చి దూన మపీష్యతే.**

---

[269] *రాధికా సాంత్వనము. 2-138*

[270] *సత్యభామా సాంత్వనము. 3-94*

పైన పేర్కొన్న పద్దెనిమిది వర్ణనలు ఎక్కడ వర్ణించబడతాయో అదే మహా కావ్యం అవుతుందని విద్యానాథుడు పేర్కొన్నాడు. కాబట్టి ప్రబంధాలలో కథ కంటే వర్ణనలకే ప్రాధాన్యం ఎక్కువ. విద్యానాథుడు చెప్పిన నగర, శైల, రుతు, సూర్యోదయ, సూర్యాస్తమయ, ఉద్యాన, యుద్ధ, సముద్ర, ఆకాశ, చీకటి, చంద్రోదయ, వివాహ, విప్రలంబ, క్రీడా, మధుపాన, రతోత్సవం, ప్రయాణ.... వంటి వర్ణనలు అనేకం ఉండి సాంత్వన కావ్యాల నిర్మాణానికి ఎంతగానో దోహదం చేశాయి.

*సత్యభామా సాంత్వనంలో* శయ్యా మందిర వర్ణన వర్ణిస్తూ,

**సీ. పటికపుకీల్బొమ్మ చిటికయొద్దిక జల్క**

**గుటికలపల్లకి గొనుచు నినుచు**

**సురటిరెక్కలగాలి సోకులనేమొస**

**గొడిగెడు సకినల గుంపు నింపు**

**సద్దుసద్దన నార జంపు మంపులనింపు**

**జగజంపుజంత్రంపు జతలకూకి**

**కవలకుత్తుకహత్తు కవక వకివకవ**

**రవలతో మరుచివ్వ బవిరి దీర్చ**[271]

పై పద్యంలో శయ్యా మందిర వర్ణన వర్ణిస్తూ, మనోహరమైన వీణా నినాదం వింటూ, చెలికత్తెలు వింజామరాలతో విసురుతుండగా, చాలా రకాలైన యంత్ర వాద్య విశేష ధ్వనులను విని ఆనందిస్తూ, పెంపుడు పక్షులు ఒకదాని కంఠాన్ని మరొకటి హత్తుకొని కవ కవ కివ కివ శబ్దాను చేస్తుండగా, వాటి ప్రణయ కలహాన్ని తీర్చుస్తూ, శ్రీకృష్ణుడు తాను కప్పుకున్న పట్టు వస్త్రం మీద చిత్రించిన కలువ పూలను చూసి, నిజమైన పుష్పాలని భ్రమపడ్డాడు. మూగుతున్న

---

[271] *సత్యభామా సాంత్వనము. 2-84*

తుమ్మెదలు ఝుంకారాలు చేస్తుండగా, కంచు ఢక్కతో చేసిన వాద్యలతో పరివారకులు మోగిస్తుండగా, ఆ రమణీయమైన సంగీతాన్ని వినుకుంటూ శ్రీకృష్ణుడు శయ్యా మందిరంలోకి వెళ్ళినట్లు, ఈ మనోహరమైన సన్నివేశాన్ని కామేశ్వర కవి ఎంతో నేర్పుతో కళ్ళకు కట్టినట్లు వర్ణించాడు.

*రాధికా సాంత్వనంలో* వ్రేపల్లే వర్ణనను

**సీ. ఏవంక జూచిన వేణి విలోచన**

**రతి కూజితార్భటి రావచయము**

**లే చాయ జూచిన నిందు బింబాననా**

**వల్లకీ వాదన వైభవంబు**

**లే తావు చూచిన నిభరాజ గామినీ**

**సంగీత సాహితీ సంభ్రమంబు**

**లే దిక్కు చూచిన నింద్రనీలాలకా**

**భరత శాస్త్రోక్త భావాభినయము**[272]

వ్రేపల్లే వాడలో ఏ వాడ చూసినా పక్షుల రతి కూజితాలే. తరణుల వీణ వాదనలే. మరోవైపు సంగీత గోష్ఠులే. ఇంకో వైపు అళినీలవేణుల నాట్యవిలాస వైభవాలు. ఆ నగరంలో ఎటు చూసిన మసన గోపాలుని పుణ్య కీర్తనలే. ఒక్క మాటలో చెప్పలంటే వ్రేపల్లే వాడంత కాముని కదనరంగంలాగా ఉందని పేర్కొంది. ఈ పద్యంలోని భావన ముద్దుపళనికి వివిధ కళలపై ఉన్న మక్కువను తెలియజేయడమే కాకుండా, కావ్యానికే మరింత శోభను చేకూర్చింది.

గుడారు వర్ణనను *సత్యభామా సాంత్వనంలో* చేశాడు.

**సీ. జాతిపచ్చలజోతి లాతిగా జూచుమ**

---

[272] *రాధికా సాంత్వనం. 1-47*

**జ్ఞాతిపసరువన్నె రీతి సరిగె**

**కుట్టునాతిపతిమె గుజ్జురాతివిళాతి**

**సకళాబిళ్ల పొందికసరాతి**

**యేకరంగిహోరంగు టింగులికపురంగు**

**లెనయుప్పపునిగ్గు లొనర లగ్గు**

**నుగ్గడితపునిల్వు మగ్గపురుతకల్వు**

**పతిమలపట్టుచా పలను బెట్టు.**[273]

నరకాసురుడి మీదకి యుద్ధానికి వెళ్ళిన శ్రీకృష్ణుడు మేలైన పచ్చలను మించిన కాంతితో, ప్రకాశించే సుందరమైన స్త్రీల చిత్రాలతో, రత్నాల కుట్టు పనులతో కూడిన పట్టు వస్త్రాలతో చక్కని గుడారాన్ని నిర్మించాడు. ఆ గుడారం స్తంభాలు మేలు జాతికి చెందిన టేకు కలపతో, ఆ గుడారం మేకులు పగడాలతో చేయబడ్డాయి. యుద్ధ భూమిలో కూడా అటువంటి సుందరమైన వైభవోపేతమైన వర్ణనలు చేయడం కేవలం కామేశ్వర కవికే దక్కుతుంది.

సముఖం వేంకటకృష్ణప్ప నాయకుడు రాసిన *రాధికా సాంత్వనంలో* శృంగార వర్ణన చేశాడు.

**సీ. కిలకిలనవ్వులు గిలిగింతలును బంద**

**భేదపు రవముకు వింతవగలు**

**పావురాపలుకులు వా తెఱనొక్కులు**

**చిగురుమకారముల్ జిలుగుద్దిట్లు**

**దురుసు పైసరములు దొంతరముద్దులు**

---

[273] *సత్యభామా సాంత్వనము. 3-3*

**బిగికౌగిలింతలు బేరజములు**

**కొనగోటిమిటులు గోరింపులుబుకులు**

**కొసరుగన్నొమముళ్ళు కుఱుచసన్న**[274]

పై పద్యంలో ఇళామాధవుల రతిక్రీడను గురించి, వారు శృంగారంలోని బంధనాలను గురించి పేర్కొనడం జరిగింది. ఎదురొత్తులివ్వడం, నవ్వుల కిలకిలలు, గిలిగింతలు, రతిబంధనాలు, వింత పొక్కిల్లు, మింగుడు పడని మాటలు, ముద్దులు, పారవశ్యపు ములుగులు, మెచ్చుకోలు తిట్లు, బిగి కౌగిలింతలు వంటి శృంగార వర్ణనలను కవి చాలా వివరంగా వర్ణించాడు.

*సత్యభామా సాంత్వనం*లో జాబిల్లి వర్ణన

**సీ. కలువల సంగాతి చెలువులమజ్జాతి**

**యివముపుట్టువిళాతి యింపుజోతి**

**తొలిజోగిముడిపూవు బలుజక్కవలగావు**

**నెల రేవలపుప్రోవు నింగితావు**

**ఒజ్జనెచ్చెలిమేలు యొరపువెన్నెలచాలు**

**కడలిరాయలచూలు కళలప్రోలు**

**మరునివజ్రపుతాళి మలయురిక్క లబాళి**

**యెడయుజోడువిరాళి యిరులజాలి** [275]

[274] *రాధికా సాంత్వనం. సముఖం. పుట సంఖ్య.9*

[275] *సత్యభామా సాంత్వనము. 4–72*

పై పద్యంలో జాబిల్లికి సంబంధించిన వర్ణనను కామేశ్వర కవి చేస్తూ, కలువలకు మిత్రుడు. అందాలకు స్థానం కల్గినవాడు. చల్లదనానికి జన్మ కారణం. ప్రకాశవంతమైన కనువిందైన దీపం. శివుని శిరో భూషణం చక్రవాక పక్షుల వియోగానికి కారణమైనవాడు. తారకు ప్రియమైనవాడు. సముద్రుని కుమారుడు. కళలకు స్థానమైన వాడు. మన్మథునికి మంచి మిత్రుడు. నక్షత్రాలకు ఆనందం కలిగించు వాడు. వియోగులకు దుఃఖం కలిగించు వాడు. చీకటిని పోగొట్టు వాడు. శివునికి నేత్రమైనవాడు. తామరలు ముకుళింప చేయువాడు. విష్ణు మూర్తికి ప్రియమైన మరది అయిన చంద్రుడు ఉదయించి చక్కని కాంతితో ప్రకాశించాడు. అంటూ చంద్రుడి వర్ణన అద్భుతంగా వర్ణించాడు.

రసం, వక్రోక్తి, ఔచిత్యం, అలంకారాలు, గుణాలు, వృత్తులు, రీతులు, పాకాలు వర్ణనలు మొదలైనవన్నీ కూడా కావ్య నిర్మాణాంశాలుగా సాంత్వన కవుల కావ్యాల నిర్మాణంలో సహకరించి వీరి కావ్యాలు తెలుగు సాహిత్య జగత్తులో చిరకాలం నిలిచేలా చేశాయి.

### అధ్యాయం-4

# వర్ణ విజ్ఞానం(PHONOLOGY)

## 4.0 పరిచయం:

భాషలో ప్రధానమైన విభాగాలలో వర్ణ విజ్ఞానం ఒకటి. వర్ణ విజ్ఞానాధ్యాయనాన్ని, ఇందులోని ఉప విభాగాలను హైద్రాబాదు విశ్వవిద్యాలయం, తెలుగుశాఖకు సమర్పించిన *“కట్టా వరదరాజు ద్విపద రామాయణం: భాషా పరిశీలన”* (పవన్ కుమార్, పమ్మి. 2003)అన్న పిహెచ్.డి పరిశోధన గ్రంథం ఆధారంగా విభజిస్తున్నాను.

## 4.1 వర్ణ వ్యవస్థ:

సాంత్వన కావ్యాలలో ప్రయోగించబడిన వ్యంజనాలను, స్వరాలను ఈ కింది పట్టికలో గుర్తించడం జరిగింది. వీటిలో వ్యంజనాలు 36, స్వరాలు 11.

## 4.2 వ్యంజనాలు

| | ఓష్ఠ్యాలు | దంత్యాలు | దంత మూలీయాలు | మూర్ధన్యాలు | అగ్ర తాలవ్యాలు | తాలవ్యాలు | జిహ్వామూల హను మూలీయాలు |
|---|---|---|---|---|---|---|---|
| | శ్వా. నా. | శ్వా. నా. | శ్వా. నా. | శ్వా. నా. | శ్వా. నా. | శ్వా. నా. | శ్వా. నా. |
| అ. ప్రా స్పర్శాలు మ. ప్రా | ప బ<br>ఫ భ | త ద<br>థ ధ | | ట డ<br>ఠ ఢ | | | క గ<br>ఖ ఘ |
| అ. ప్రా స్పర్శోష్మాలు మ. ప్రా | | | | | చ జ | చ జ<br>ఛ ఝ | |
| అనునాసిక | మ | న | | ణ | | | ఙ |
| ఊష్మాలు | | స | ష | శ | హ | | |
| పార్శ్వికాలు | | | ల | ళ | | | |
| తాడితాలు | | | ర | | | | |
| కంపితాలు | | | | ఱ | | | |
| అంతస్థాలు | వ | | | | య | | |

శా = శ్వాసం  నా= నాదం  అ. ప్రా= అల్పప్రాణం  మ. ప్రా = మహా ప్రాణం

## 4.3 స్వరాలు :

| | పూర్వాచ్చులు (front vowels) | | పరాచ్చులు (Back vowels) | |
|---|---|---|---|---|
| సంవృతాలు | ఇ, | ఈ | ఉ, | ఊ |
| అర్ధ సంవృతాలు | ఎ, | ఏ | ఒ, | ఓ |
| వివృతాలు | | | అ, | ఆ |
| అక్షర వ్యంజనం(Syllabic Consonant): | | | | ఋ |

వ్యంజనాల పట్టిక:4.2

## 4. 4 ఐ, ఔల ప్రయోగం

"సాంప్రదాయిక వర్ణ సమామ్నాయంలో ప్రత్యేక లిపి సంకేతాలతో చూపించే ఐ, ఔలు (వక్రతమాలు) నేటి తెలుగులో 'అయ్, అవ్' లుగా, రెండేసి వర్ణాలుగా స్వీకరించడం లాఘవం దృష్ట్యా సమంజసం. ఉచ్చారణలో 'అయ్– ఐ– ఔలకు తెలుగులో బేధం లేదు. ఉదా: 'అయ్న= ఐన', 'అవ్ను– ఔను'[276]

"తెలుగులో ఐ, ఔలు నిజానికి సంధ్యచ్చులు కావు. ఇవి అయ్, అవ్ లతో తుల్యమే అయినా వీటిని సంధ్యచ్చులుగా పరిగణించరు. ఒక భాషలో ఇటువంటి సముదాయం సంధ్యచ్చా కాదా అనేది ఆ భాషానిర్మాణం మీద ఆధారపడి ఉంటుంది." [277]

---

[276] కృష్ణమూర్తి, భద్రిరాజు. 2014:28

[277] సుబ్రహ్మణ్యం, 1997:39

*ఆంధ్రభాషా చరిత్రములో* 'ఐ' 'ఔ' లను ఉచ్చారణము అను యుండని కొన్ని యక్షరములు" [278] అంటూ సంస్కృతంలోని అ, ఆ+ఏ = ఐ!, ఇ, ఈ కారాలు వృద్ధి పొంది 'ఐ'త్వం ఏర్పడిందని చెప్పబడింది. అలాగే సంస్కృతంలోని 'అ, ఆ+ ఏ=ఔగా, ఉ, ఊ' కారాలుగా వృద్ధిపొంది 'ఔ' త్వం ఏర్పడిందని చెప్పబడింది. 'ఐ, ఔ' ల గురించి భాషా శాస్త్రవేత్తలు ఈ విధంగా ప్రస్తావించారు.

"దేశ్య రచనల్లో ఇలా రాసే- అయి, - అవులకూ ఐ, ఔలకూ మధ్య అర్థ బేదకత లేదు" అని తెలుస్తుంది. కాబట్టీ వీటిని వర్ణ అనుక్రమాలు( )గా గ్రహించవలసి ఉంటుంది. అని పేర్కొన్నాడు. [279](పవన్ కుమార్, పమ్మి. 2003:02)

ఈ వర్ణ అనుక్రమ స్వేచ్ఛా పర్యాయతను అప్పకవి దేశ్య రచనల్లో ఈ విధంగా తెలిజేశాడు.

**మెచ్చులగు కబ్బములలో**

**నచ్చు తెనుగు పల్కులందు నైత్యౌత్వంబుల్**

**వచ్చిన నొండగు రెండగు**

**విచ్చలవిడి వలసెనేని విబుధస్తుత్యా!**

**లోకహితము కొరకు బైకొని దుష్టుల**

**లయమొనర్చి శిష్టులయిన నృపుల**

**నేల యేల నిలిపె గౌలిచ్చి నలుదెస**

**సవిలి కృష్ణరాయ డవుర యనగ**[280]

---

[278] నారయణ రావు, చిలుకూరి. 1937:189

[279] పవన్ కుమార్, పమ్మి. 2003:02

[280] *అప్పకవీయం. వర్ణపరిచ్ఛేదం*: 109, 111

పై రెండు ఉదాహరణలో మొదటి పద్యంలో అచ్చు తెనుగు పదాల్లో ఐ, ఔలు, అయ్, అవ్ లను రెండు రకాలుగా ప్రవర్తిల్లుతాయని తెలుస్తుంది. ఇక రెండవ పద్యంలో వీటిని నిరూపిస్తూ ఐ> అయ్, ఔ> అవ్ లకు భేదం లేదని నిరూపించడం జరిగింది. సాంత్వనం కావ్యాలలో ఐ–అయి, ఔ– అవులకు మధ్య కింద చూపిన విధంగా పర్యాయత కనిపిస్తోంది.

ఉదా: ఐ~ అయి

నై– (స. సాం. పు. సం. 24)– నయి. (పు. సం.25)

డై– (స. సాం.పు. సం. 30)– డయి (పు. సం. 30)

పై– (స. సాం. పు. సం. 152)– పయి ( పు. సం. 152)

మై– (స. సాం. పు. సం. 155)– మయి (పు. సం. 155)

కై– (స. సాం. పు. సం. 17)– కయి (పు. సం. 19)

రైక– (రా. సాం. పు. సం. 77)–రవికె (పు. సం. 1–105)

ఔ ~ఆవు:

కౌగిటి –(స. సాం. పు. సం. 38)– కవుగింత (పు. సం.38)

భాషావేత్తల అభిప్రాయం ప్రకారం 17వ శతాబ్ధానికి ముందు ఐ– అయి, ఔ– అవులకు మధ్య ఎలాంటి అర్ధభేదం లేదు.

## 4.5 పూర్ణ, అర్ధానుస్వారాలు

మూల ఘటిక కేతన, విన్నకోట పెద్దనలు వారివారి రచనల్లో పూర్ణ, అర్ధానుస్వారాలను గురించి ఈ విధంగా తెలియజేశాడు. (సంధి:55)లో కేతన అనుస్వారానికి చెప్పిన పద్యం.

కం.	కుఱుచల తుది హల్లులకున్

బిఱుఁఅన్నెల కొన్నయట్టి బిందువు లెల్లన్

నెఱయఁగ నూదుచు దేలుచు

నొఱపై యిరుదెఱగుఁ జెల్లుఁచుండుం గృతులన్ [281]

లక్ష్య పద్యం:

ననుఁగను నన్నుంగను దా

ఘనుఁడు ఘనుండనుగజెల్లుఁ గవ్యనుమతి చేఁ

దనుబోఁటి లోభివాఁడితఁ

డవ నిడుపుల మీఁది బిందులర బిందులగున్ [282]

విన్నకోట పెద్దన అనుస్వారానికి చెప్పిన లక్షణ పద్యం:

అలఁతులఁ దుద హల్లులకును

నలవడ వామమున నుండి యచ్చోటులచేఁ

బలమఱుఁ దేలుచు నూఁదుచు

విలసిల్లుటగలుగు లక్ష్యవిధి నెఱుఁగఁదగున్"[283]

---

[281] *ఆంధ్ర భాషా భూషణం: 56*

[282] *ఆంధ్రభాషాభూషణం:57*

లక్ష్య పద్యం:

**"తనుఁబొగడుఁ దన్ను బొగడును**

**జనుఁడు జనుండనఁగఁ దెనుఁగు జాడలు గలుగున్**

**మనవాఁడు వీఁడు నాఁగా**

**జను నిడుపులు వలవ దూఁద సరళత కొఱకున్"**[284]

కేతన, పెద్దనలు చెప్పిన అభిప్రాయాల్ను పరిశీలిస్తే ఈ విషయాలు బోధపడుతాయి.

1). హ్రస్వాచ్చుకీ, స్పర్శానికి మధ్య ఉన్న అనునాసికం (అరసున్న) 'ఊదుతూ' 'తేల్చుతూ' పలుకుతుంది.

2). దీర్ఘచ్చుకీ, స్పర్శనికీ మధ్య ఉన్న అనునాసికం (అరసున్న) ఎల్లప్పుడు తేల్చి పలకబడుతుంది. అయితే వీటి మధ్య ఉన్న అరసున్నను ఆయా వర్గ పంచమాక్షరాలతో పలకాల్సి ఉంటుంది. అర్థానుస్వారాన్ని తేల్చి పలికినపుడు దాని పూర్వస్వరానికి అనునాసిక్యత(Nasalisation) ఆపాదించడం గమనించవచ్చు.

పూర్ణ, అర్ధ అనుస్వారాలపై చర్చ చేసిన ప్రాచీన లక్షణ కర్తలలో అప్పకవి ఒకరు.

**సీ.** **పొసఁగ దీర్ఘా ఖండ పూర్ణంబులను పదం– బులు సంజ్ఞలౌ గట్టి బొట్టులకును**

**హ్రస్వ ఖండార్ధంబులను శబ్దములు మూఁడు– నరసున్నలకుఁ బేరులగుచు నుండు**

**శబ్దంబుతోడనె జనియించు బిందువు – సిద్ధంబు నాఁగఁ బ్రసిద్ధ మగును**

---

[283] *కావ్యా. చూ. 9:62*

[284] *కావ్యా. చూ. 9:62*

బుడమి నకారంబు చెడి యైన యా యను– స్వారంబు సాధ్య సంజ్ఞమున వెలయు

నిక్క మీ సిద్ధ సాధ్యంబు లొక్కొటొకటి

ఖండ పూర్ణంబులన ద్వి ప్రకారమయ్యె

ననియె క్రమ్మఱ హ్రస్వ దీర్ఘాక్షరముల

మీద రెండు తెఱంగులై మెఱయుఁగృష్ణ! [285]




శాసనాల్లోను, ప్రాచీన గ్రంథాలల్లోను అర్ధానుస్వారాన్ని పూర్ణానుస్వారంగానే రాసి, తేల్చి పలికారనడానికి ఆధారాలున్నాయి. ప్రాచీన కాలంలో పూర్ణ, అనుస్వారాలు రెండింటికి

285 *అప్పకవీయం. వర్ణపరిచ్ఛేదం: 22*

పూర్ణానుస్వారానికి ఉపయోగించే చిహ్నానే రాసేవారు. పూర్ణానుస్వారంగా పలకాల్సినప్పుడు ఊది, అర్ధానుస్వారంగా పలకాల్సినప్పుడు తేల్చి పలికేవారు.

చిన్నయ సూరి *"హ్రస్వముమేది ఖండ బిందువునకు బూర్ణ బిందువు వైకల్పిముగనగును" దీర్ఘము మీదిఅ సాధ్యపూర్ణము లేదు" "సంస్కృత సమేతరములయిన తెలుగు శబ్దములయందు బరుష సరళములకు ముందే బిందువు కానంబడుచున్నది"*[286] అని నిర్వచించాడు.

నన్నెచోడుని *కుమార సంభవంలో* పూర్ణ, అర్ధానుస్వారాల గురించి ఈ విధంగా ప్రస్తావించబడింది.

**1. పోండిగ నగజ తపశ్శిఖి**

**మూండు జగంబులను దీవ్రముగఁ బర్విన బ్ర**

**హ్మాండము కాఁచిన కాంచన**

**భాండము క్రియఁదాల్చె దత్పభాసితమై** [287]

**"వీండేమి సేయుఁ బంచిన వాండుండఁగ....**" (*కుమార సంభవం*.10:155) వంటి పద్యాల్లో పూర్ణబిందు పూర్వక డకారం ప్రాసస్థానంలో ప్రయోగించబడింది.

దీర్ఘం మీద సాధ్య పూర్ణం లేదనడానికి నిడుపుల మీద బిందులరబిందులనడానికి ఇటువంటి ఉదాహరణలు అపవాదాలుగా నిలుస్తాయి. సంస్కృత సమానమైన పదాలలో అనుస్వారం స్పర్శవర్ణాలకు(పరుష, సరళాలకు) ముందే ప్రయోగించబడుతుంది. భాషావేత్తలు వారి అభిప్రాయంలో

---

[286] రామకృష్ణారావు, వంతరాం. 2014:11,12

[287] *కుమార సంభవం.6:157*

అనుస్వారాన్ని ప్రత్యేక వర్ణంగా గుర్తించలేదు. అయితే దేశ్య పదజాలంలో/**మణన**/ అనే వర్ణాలకు మాత్రమే భాష శాస్త్రవేత్తలు ప్రత్యేక వర్ణాలుగా గుర్తించారు.

సాంత్వన కావ్యాల ఆధారంగా జరిపిన అధ్యాయనంలో పైన నిరూపించిన నిరూపణలను అనుసరించడం జరిగింది. వీళ్ళ రచనలలో నిండు సున్నాను వర్గానునాసికాలకు సంకేతంగా తప్పా, ప్రత్యేక వర్ణంగా గుర్తించలేదు. ధ్వనిలో వినిపించే సస్థానీయానునాసికం( ) స్థానంలో పూర్ణబిందువునే రాయడం జరిగింది. దీనికి అపవాదాలుగా నిలిచే పదాలు వీళ్ళ రచనల్లో లేవు. అలాగే అర్ధానుస్వారాన్ని ప్రత్యేక వర్ణంగా చెప్పలేదు.

ఉదా: మాధవుని (స. రా. సాం. పు. సం. 06)

మాధవుఁడు (రా. సాం. 2-45)

మాధవుండు (రా. సాం. 1-103)

## 4.6 సాధు, శకట రేఫలు

సాధు, శకటరేఫలు వర్ణోత్పత్తి స్థానాన్ని బట్టి సాధు-శకటరేఫలు దంతమూలీయ కంపితాలు. వీటిలో సాధురేపకన్నా శకటరేఫ ఎక్కువ కంపితాన్ని కలిగి ఉంటుంది. ఉచ్చారణలో సాధు శకటరేఫలకు భేదాన్ని గుర్తించవచ్చు. ర, ఱ ల సంకరం ప్రాచీన శాసనయుగంలో ప్రారంభమై క్రమంగా అధికరించి,**15వ శతాబ్దానికి శకటరేఫ సాధురేపలో లీనమయింది**[288]"

నన్నయ, నన్నెచోడులిద్దరు ఈ రెండువర్ణాల గురించి చర్చించారు. యతి, ప్రాస స్థానాల్లో సాంకర్యంలేని వీరి ప్రయోగాలు ఇందుకు తార్కాణాలు. నన్నయ యతిస్థానంలోని సాధురేప ప్రయోగంగించడం *మహాభారతం* (ఆది.1:3)లో ఉంది. **"రాజకులైక భూషణుడు,**

[288] మహదేవశాస్త్రి, కోరాడ, 2014:48

**రాజమనోహరుఁడన్యరాజతే....”** [289] ప్రాసస్థానంలో సాధురేప ప్రయోగం *మహాభారతం* (ఆది. 1:26)లో ఉంది.

**“సారమతింగవీంద్రులు ప్రసన్నకథాకవితార్థయుక్తిలో**

**నారసి మేలునానితర లక్షరరమ్యత నాదరింప, నా**

**నారుచిరార్థసూక్తినిధి నన్నయభట్టు తెనుంగునన్ మహా**

**భారత సంహితారచన బంధురుఁడయ్యె జగద్ధితంబుగన్”** [290]ప్రాసస్థానంలో శకటరేఫకు ప్రయోగం *మహాభారతం* (ఆది. 4:203)లో ఉంది.

**“నెఱినుఱక వైరి వీరుల**

**నెఱఁకుల దూఱంగ నేయున్నపపుంగవు నం**

**పఱకోర్వక పిఱునిరని**

**వెఱచి విషణ్ణులయి సకలవిషయాధిపతుల్[291]”**

13వ శతాబ్దానికి చెందిన తిక్కన రచనల్లో సాధు శకటరేఫలకు సాంకర్యం కల్పిస్తూ ప్రయోగించిన ఉదాహరణలు ఉన్నాయి.

**“నుజనులఱు డెందము మాఁడిన,**

**తెఱఁగున ఒక్కింత స్రుక్కి ధీరుండగుటం**

**గొరఁతవడ కుండ వినుటకుఁ,**

**బెఱవారల కిట్టులనియెఁ బ్రియవదనుండై”** [292]

---

[289] వేంకటావధాని, దివాకర్ల, 2000:03

[290] వేంకటావధాని, దివాకర్ల, 2000:19

[291] వేంకటావధాని, దివాకర్ల, 2000:390

నన్నయ నుండి తిక్కన కాలానికి సాధు శకటరేఫల సాంకర్యం క్రమంగా నశించినట్లు పై ఉదాహరణలు ద్వారా తెలుస్తోంది. ఈ భేదం శ్రీనాథుని రచనల్లో కూడా కనిపిస్తుంది.

శ్రీనాథుడు యతి స్థానంలో ప్రయోగించిన సాధురేఫ ప్రయోగం *భీమఖండం* (01:33)లో

**"రాజరఘురాములల్లుడ రమణ సుతులు".**

యతి స్థానంలో ప్రయోగించిన శకటరేఫ ప్రయోగం *శృంగారనైషధం* (02:05)లో

**"ఱిక్కించుకొనియున్న టెక్కమొత్తముతోడి"**(వేంకటరాయశాస్త్రి, వేదం. 2012:109)

ప్రాస స్థానంలో సాధురేఫ ప్రయోగం శృంగారనైషధం (01:56)లో

**"ఆరాజు విజయలక్ష్మికి నీరాజన మాచరించు నిరగ్ధదిగుం..."** (వేంకటరాయశాస్త్రి, వేదం. 2012:62)

ప్రాసస్థానంలో శకటరేఫ ప్రయోగం *శృంగారనైషధం* (04:73)లో

**"నిఱుపేదయింటి కేటికిఁ**

**బంచు నిధాన మట్లు పఱతెంచెనయే.**

**నిలుపేద యభాగ్యతఁదలు**

**పిఱియఁగ నిడుఁగాక, చొరఁగ నిచ్చునదానిన్"** (వేంకటరాయశాస్త్రి, వేదం. 2012:403) అలాగే శ్రీనాథుడు *కాశీఖండం*(03-70)లో సాధు-శకటరేఫలను కలిపి ప్రయోగించినట్లు పమ్మి పవన్ కుమార్ సిద్ధాంత గ్రంథంలో (2003:10)లో చెప్పారు.

**"తరుణి విజ్ఞాన మీసూక్ష్మ మెఱిఁగి కొనుము"** (పవన్ కుమార్, పమ్మి, 2003:10)

పై ఉదాహరణలను బట్టి శ్రీనాథుడు తన రచనల్లో సాధు- శకటరేఫల్ని ప్రత్యేక వర్ణాలుగా భావించాడు. కొన్ని సందర్భాల్లో సాధు శకటరేఫలకు ప్రాస కలిపాడని తెలుస్తోంది.

---

[292] రామస్వామిశాస్త్రులు, వావిళ్ల. 1916:101

'ఱ' వర్ణం సంయుక్తాక్షరాల్లో వస్తే రేఫ అవుతుందని *ప్రౌఢవ్యాకరణం (ముక్తలక్షణ వివేచనము*: సూ.02)లో బహుజనపల్లి సీతారామాచార్యులు చెప్పి, ఉదాహరణకు...

'తీఱుచు> తీర్చు'అన్నరూపం సంయుక్తంగా మారినట్లు నిరూపించాడు.

శ్రీనాథుని *హరవిలాసం* (02:32, 29)లో కూడా శకటరేఫ, తర్వాతి హల్లుతో సంయోగం పొందినపుడు సాధురేఫగా మారడం కనిపిస్తోంది.

**"చిఱుతొండనంబికథ....."** (శ్రీనాథుడు 2009:61)

**"చిర్తొండనంబికథ...."** (శ్రీనాథుడు. 2009:61)

సాంత్వన కావ్యాలలోను ఈ విధమైన ప్రయోగాలున్నాయి. సాధు, శకట రేఫలకు ప్రత్యేకంగానూ, కలిపి ప్రాస కూర్చిన ప్రయోగాలకు ఉదాహరణగా

**"దనదుహిరణ్య గర్భత సదా జగతి మెరయించుకైవడి"**

(స. సాం. పు. సం.02)

**"ఆగతనముగ గవి నంచు రాయిడించు"**

(స. సాం. పు. సం.04)

**"చిలుక వజీరుదత్తఱిని"**(స. రా. సాం. పు. సం. 02)

**"దాఱెనో చేరెనొ లేదో గోపికా"** (స. రా. సాం. పు. సం. 03)

**"మఱవ వచ్చునె యెవరెంత మఱవు మనిన"**(రా. సాం. 2-65)

అర్థ భేదం లేకుండా సాధు, శకట రేఖలు ఒకేపదంలో ఉన్న ప్రయోగాలు కూడా సాంత్వన కావ్యాలలో కనిపిస్తాయి.

**" దొరకరాని పదార్థంబు దొరిననటుల**

**ఔొమ్మనవె కాని, డించడే యిమ్మనైన"** (రా. సాం. 3-39)

**"ఒమ్ముగా దిమ్ములై రొమ్ము రావలెనంచు**

**గుల దేవతల నెల్ల గోరి కొలుచు"** ( రా. సాం. 1-19)

పై ఉదాహరణల వల్ల సాంత్వన కావ్యాల కాలానికి సాధు, శకట రేఫలకు భేదం లేనట్లు తెలుస్తుంది. అయితే ఉచ్చరణలో భేదం ఉందన్నది స్పష్టం.

## 4.7 వర్ణాల మధ్య భేదక వ్యాప్తి

### 4.7.1 వ్యంజనాలు

/కగ/ కల (స. సాం. 3-85)

గల ( స. సాం. 2-49)

/కఖ/ నౌక ( స. సాం. పు .సం.06)

శేఖర (స. రా. సాం. పు. సం. 20)

/గఘ/ గలదె ( స. రా. సాం. పు. సం. 06)

ఘటింతు ( స. రా. సాం. పు. సం. 30)

/కఘ/ కలయ (స. రా. సాం. పు. సం 30)

ఘటించే ( రా. సాం. పు. సం. 199)

/ఖ గ/ముఖ ( రా. సాం. పు. సం. 199)

గమల్ (రా. సాం. పు. సం. 199)

/చజ/ చక్ర (రా. సాం. పు. సం. 198)

జలజ (రా. సాం. పు. సం.199)

/చజ/ చందాన (రా. సా. పు. సం. 198)

జను (రా. సాం. పు. సం.200)

/జ జ/జటుల (రా. సాం. పు. సం.200)

జనిచని ( రా. సాం. పు. సం. 200)

/జ ఝ/ జక్కవల (రా. సాం. పు. సం. 201)

ఝల్లని ( రా. సాం. పు. సం 204)

/చ ఝ/ చక్కెర – (రా. సాం. పు. స. 204)

ఝల్లనన్ ( రా. సాం. పు. సం.205)

/ఛ జ/ జడ (రా. సాం. పు. సం 229)

/ట డ/ నచట ( రా. సాం. పు. సం. 228)

లుండ (రా. సాం. పు. సం. 228)

/డ ఢ/ బరిఢవిల్లు (స. రా. సాం. పు. సం 27)

మాడ (స. రా. సాం. పు. సం. 22)

/టఠ/ నచ్చట (స. రా. సాం. పు. సం. 239)

కంఠ ( రా. సాం. పు. స. 255)

/డఢ/చూడగన్ ( రా. సాం. పు. స. 257)

మరుఢక్క ( స. రా. సాం. పు. సం.104)

/రథ/ కంఠ ( రా. సాం. పు. సం. 268)

పరిఢవిల్లిన ( స. సాం. పు. సం 32)

/దఠ/ లిడగ ( రా. సాం. పు. సం. 270)

కమఠ (రా. సాం. పు. సం 188)

/తద/కాంతల ( రా. సాం. పు. సం. 277)

దటవే (రా. సాం. పు. సం. 273)

/తథ/ముంజెత (స. రా. సాం. పు. సం. 06)

కథ ( స. రా. సాం. పు. సం. 06)

/ద ధ/దమ్మరసము ( రా. సాం. పు. సం.175)

బంధ ( రా. సాం. పు. సం. 175)

/దథ/మనోరథం (రా. సాం. పు. సం.185)

ముద (రా. సాం. పు. సం. 185)

/పబ/పడ (రా. సాం. పు. సం. 185)

బచ్చు( రా. సాం. పు. సం.185)

/పఫ/ పచ్చరా ( రా. సాం. పు. సం.185)

ఫలంభంగము( రా. సాం. పు. సం. 270)

/బభ/బలున్ ( రా. సాం. పు. సం. 270)

భయ ( రా. సాం. పు. సం. 27)

/నణ/ వలన ( రా. సాం. పు. సం. 271)

లావరణ (రా. సాం. పు. సం.278)

/నమ/ నహి (రా. సాం. పు. స. 278)

మహిమ ( రా. సాం. పు.278)

/ణమ/ గుణంబేలపోవు ( రా. సాం. పు. సం. 279)

మగవారి( రా. సాం. పు. సం.278)

/డ ణ/ వెడ ( రా. సాం. పు. సం.282)

ప్రాణముల్(రా. సాం. పు. సం.282)

/దన/ లెద ( రా. సాం. పు. సం.283)

పొయిన (రా. సాం. పు. సం.283)

/పమ/పద్మములు (రా. సాం. పు. సం.283)

రమణి (రా. సాం. పు. సం. 283)

/బమ/వామ( రా. సాం. పు. సం. 284)

బలు ( రా. సాం. పు. సం.151)

/ఫమ/ఫల( రా. సాం. పు. సం. 189)

బరమ( రా. సాం. పు. సం. 150)

/శషసహ/ శయ్య (రా. సాం. పు. సం. 156)

నిముషమున( రా. సా. పు. సం.199)

సందియము ( రా. సా. పు. సం. 152)

మనహనికి ( రా. సాం. పు. సం.159)

/షస/ ఘూష లోక్క ( రా. సాం. పు. సం. 16)

బసపు (రా. సాం. పు. సం.160)

/శ స/ కేశ ( రా. సాం. పు. సం. 162)

సొగసగు( రా. సాం. పు. సం. 164)

/సహ/ దయారసంబు ( రా. సాం. పు. సం.165)

స్వచ్ఛదేహంబు( రా. సాం. పు. సం 165)

/శహ/ వశమే (రా. సాం. పు. సం.171)

సందోహముచే( రా. సాం. పు. సం. 166)

/కగహ/ దియ్యక ( రా. సాం. పు. సం.171)

వెగ( రా. సాం. పు. సం. 170)

హవణిలు( రా. సాం. పు. సం. 166)

/చస/ చన ( రా. సాం. పు. సం. 173)

సరస ( రా. సాం. పు. సం. 169)

/చశ/ చందనగంది ( రా. సాం. పు. సం.176)

శరవహ్ని ( రా. సాం. పు. సం.176)

/లళడ/ లంటి ( రా. సాం. పు. సం.176)

యిళ( రా. సాం. పు. సం.169)

గూడ ( రా. సాం. పు. సం.170)

/ర ఱ/ మధురవాణి ( రా. సాం. పు. సం. 172)

కసిదిఱ (రా. సాం. పు. సం. 171)

/ఱల/ దిఱ ( రా. సాం. పు. సం 175)

చాలక (రా. సాం. పు. సం.175)

/యవ / యందాక (రా. సాం. పు. సం. 175)

వావణికే ( రా. సాం. పు. సం 175)

/పబ/ పరవశులై ( రా. సాం . పు. సం 175)

బంద ( రా. సాం. పు. సం. 175)

/పప/ వడ్డింప ( రా. సాం. పు. సం 183)

పనులచే ( రా. సాం. పు. సం .184)

## 4.7.2 స్వరాలు

/అఆ/ అని ( రా. సాం. పు. సం.172)

/అ ఇ/ అల ( రా. సాం. పు. సం.272)

ఇట్లనే ( రా. సాం. పు. సం. 186)

/అ ఉ/ అపుడు (రా. సాం. పు. సం. 184)

ఉలుకునే (రా. సాం. పు. సం. 229)

/అఎ/ అవని ( రా. సాం. పు. సం. 228)

ఎలనాగ ( ర. సాం. పు. సం. 240)

/అ బ/ అలమి ( రా. సాం. పు. సం. 245)

ఒడికట్టు ( రా. సాం. పు. సం. 244)

/ఇ ఈ/ ఇటు (స. రా. సాం. పు. సం. 17)

ఈవు ( స. రా. సాం. పు. సం. 12)

/అఇఉఎ/ అంగజ ( రా. సాం. పు. సం.248)

ఇంబై ( రా. సాం. పు. సం. 01)

ఉలుకును ( స. రా. సాం. పు. సం.20)

ఎంత వేడిన (స. రా. సాం. పు. సం.07)

/ఇఉ/ ఇట్టు ( స. రా. సాం. పు. సం. 02)

ఉవిద (రా. సాం. పు. సం.270)

/ఇఎ/ ఎల్లవారికి( స. రా. సాం. పు. సం. 17)

ఇట ( స. రా. సాం. పు. సం. 26)

/ఇఒ/ ఇందుబింబాస్య ( స. రా. సాం. పు. సం.27)

ఒఅపులు( స. సాం. పు. సం.162)

/ఉఊ/ ఉత్తరం ( స. సాం. పు. సం.139)

/ఉఎ/ ఉరమున ( రా . సాం. పు. సం. 205)

ఎవ్వరి (స. రా. సాం. పు. సం.32)

/ఎఏ/ ఎత్తిన ( స. రా. సాం. పు. సం.33)

ఎమిడ (రా. సాం. పు. సం.230)

/ఎఒ/ ఎనమిది( రా. సాం. పు. సం. 164)

ఒక్క ( రా. సాం. పు. సం.232)

/ఆఎ/ ఎటుతాళ ( రా. సాం. పు. సం. 167)

ఆశు (రా. సాం. పు. సం.220)

/ఆఈఏఓ/ ఆశు కవిత్వంబు ( స. రా. సాం. పు. సం.14)

ఈకథ ( స. సాం. పు. సం.164)

ఏలా ( స. సాం. పు. సం 159)

/ఆ ఊ/ ఆవేశం ( స. రా. సాం. పు. సం.21)

ఊడెగంబుల ( స. సాం. పు. సం.85)

/ఈ ఓ/ ఈవి ( రా. సాం. పు. సం. 145)

## 4.8 సవర్ణ వ్యాప్తి

/న/ హ/ వర్ణాలకు ఆధునిక భాష వ్యవహారిక భాష ఆధారంగా సవర్ణ వ్యాప్తిని కింద నిరూపించడం జరిగింది. ( ) ల మధ్య చూపించేవి సవర్ణాలు. // ల మధ్య చూపించేవి వర్ణాలు

### 4.8.1 న వర్ణం

ప్రస్తుత వ్యవహారొచ్చరణను  బట్టి న వర్ణానానికి మూడు సవర్ణాలున్నాయి. అవి:

1. దంత్య నాదానునాసికం

2. తాలవ్య నాదానునాసికం

3. దంత మూలీయ నాదనునాసికం

/న్/

(న్) దంత్యనాదానునాసికం

ఇది దంతనాదనుస్పర్శాలకు ముందే వస్తుంది.

(కాన్ త) / కాన్ త/ (స. సాం. పు. సం.26) ( కాంత)

(చన్ ద మామ)/ చన్ ధ మామ/ (రా. సాం. 1–34) ( చందమామ)

(మన్ ద గతి) / మన్ ద గతి/ (స. సాం. పు. సం. 36)( మందగతి)

(వన్ దబ) / వన్ దబ/ (స. రా. సాం. పు. సం. 09) వందబ

## 4.9 వర్ణ వ్యాప్తి(Distribution of phonemes)

### 4.9.1 హల్వర్ణ వ్యాప్తి

సాంత్వన కావ్య రచనలలో పదాది, పదమధ్య( అచ్చుల మధ్య), పదాంత హల్వర్ణాల వ్యాపి కింద నిరూపించబడింది.

#### 4.9.1.1 పదాది వర్ణాలు

/క/  కలిమియ ( రా. సాం. పు. సం. 144)

/గ/  గలదె ( స. రా. సాం. పు. సం. 06)

/ఘ/ ఘటింతు ( స. రా. సాం. పు. స. 30)

/చ/ చక్కెర – (రా. సాం. పు. స. 204)

/జ/ జక్కవల (రా. సాం. పు. సం. 201)

/ఝ/ ఝల్లనన్ ( రా. సాం. పు. సం.205)

/డ/ డందఱ ( రా. సాం. పు. సం. 166)

/న/ నది ( స. సాం. పు. సం. 117)

/ప/ పడతి ( స. సాం. పు. సం.44)

/ద/ దయ (రా. సాం. పు. సం. 156)

/బ/ బయలామి ( రా. సా. పు. సం.158)

/య/ యలనాడై (రా. సా. పు. సం.156)

/ర/రందుకొను (స. సాం. పు.సం. 45)

/ల/ లలరే ( రా. సాం. పు. స. 188)

/వ/ వలన ( స. సాం. పు. సం. 71)

/శ/ శకటారి ( రా. సాం. పు. స. 198)

/స/ సరసా ( స. సాం. పు. సం.36)

/హ/ హరి ( స. సాం. పు. సం.68)

### 4.9.1.2 పదమధ్యంలో ( అచ్చుల మధ్య)

దేశ్య వర్ణమాలలోని హల్లులన్నీ పదమధ్య ప్రయోగించబడ్డాయి

/క/ యొకటి ( రా. సాం. పు. సం.223)

/గ/ నగరే ( రా. సాం. పు. సం.222)

/చ/ అచట ( స. రా. సాం. పు. సం. 02)

/జ/ రాజన (స. సాం. పు. సం.48)

/ట/ పాటలా ( స. సాం. పు. సం. 70)

/డ/ సడలి ( స. రా. సాం. పు. సం.03)

/ణ/ ఖణిలు ( స. రా. సాం. పు. సం.04)

/త/ కాంతల (స. రా. సాం. పు. సం. 74)

/ద/ చందన (రా. సాం. పు. సం.222)

/న/ మనవల (రా. సాం. పు. సం.227)

/ప/ దోపక్ ( స. రా. సాం. పు. సం. 06)

/మ/ నేమని (రా. సాం. పు. సం. 240)

/య/ మాయల ( రా. సాం. పు. సం.240)

/ర/ బోరన ( స. సాం. పు. సం.134)

/ఱ/ మీఱంగ( స. సాం. పు. సం. 138)

/ఱ/ తేఱవ ( స. రా. సాం. పు. సం.04)

/ల/ గలికి (రా. సాం. పు. సం.242)

/వ/ గ్రోవులు (స. రా. సాం. పు. సం.25)

/స/ జేసిన ( స. రా. సాం. పు. సం. 12)

### 4.9.1.3 పదాంతం

పదాంత ప్రత్యయగత న, ల, రల మీది హ్రస్వ ఉకారం వికల్పంగా లోపించడం వల్ల న, ల, రలు పదాంతంలో వస్తాయి. సాంత్వన కావ్యాలలో 'ర్' తో అంతమయ్యే పదాలు లేవు.

**'న్' పదాంతంలో వచ్చే పదాలు**

పట్టినన్ (రా. సాం. పు. సం.246)

నన్నెదన్ ( రా. సాం. పు. సం.248)

దల్ల డిల్లగన్ ( రా . సాం. పు. సం.250)

దలంపన్ (రా. సాం. పు. సం.252)

జాతులున్ (రా. సాం. పు. సం. 253)

లుండన్ (రా. సాం. పు. సం 253)

దలంపగన్ (రా. సాం. పు. సం. 255)

స్వరంబునన్ ( స. రా. సాం. పు. సం. 21)

జాలువాఱగన్ (స. రా. సాం. పు. సం.21)

సొక్కుచున్ ( స. రా. సాం. పు. సం.33)

**'ల్' పదాంతంలో వచ్చే పదాలు:**

పలుకుల్ ( రా . సాం. పు. సం. 255)

నమ్మికల్ (స. రా. సాం. పు. సం. 10)

దేమ్మెరల్ (స. సాం. పు. సం.43)

చనుమినల్ (స. సాం. పు. సం.66)

మెడిల్ (రా . సాం. పు. సం. 237)

రాటముల్ (స. రా. సాం. పు. సం. 25)

అద్దముల్ (స. రా. సాం. పు. సం.25)

### 4.9.1.4 పదమధ్య ద్విత్వ హల్లులు

సాంత్వన  కావ్య రచనల్లో పదమధ్య హల్లులు ద్విత్వంగా ప్రయోగించబడ్డాయి. అయితే మహా ప్రాణ ద్విత్వాక్షర ప్రయోగాలు తక్కువగా ఉన్నాయి

/ క్క/ నొక్క ( రా . సాం. పు. సం.234)

/గ్గ/ మొగ్గ (స. సాం. పు. సం.07)

/చ్చ/ పచ్చలు (స. రా. సాం. పు. సం.11)

/జ్జ/ సజ్జారమునకు ( రా. సాం. పు. సం. 249)

/ట్ట/ చెట్టక (స. రా. సాం. పు. సం.12)

/డ్డ/ నెంతదొడ్డ (స. సాం. పు. సం. 47)

/త్త/ తిలొత్తమ్ (స. సాం. పు. సం.49)

/ద్ద/ తనయొద్ది (స. రా. సాం. పు. స.29)

/న్న/ తాగన్న (రా. సాం. పు. సం. 253)

/ప్ప/ గుప్పచు ( స. సాం. పు. సం.115)

/బ్బ/ గుబ్బులన్ (స. రా. సాం. పు. సం.02)

/మ్మ/ కొమ్మ (రా. సాం. పు. సం. 251)

/య్య/ దయ్యపు వెగరిం( స. సాం. పు. సం.115)

/ల్ల/ చెల్లించి (స. సాం. పు. సం.112)

/వ్వ/ యవ్వపులఱని (రా. సాం. పు. సం.192)

## 4.9.1.5 పదాది సంయుక్త హల్లులు

వర్ణ వ్యత్యాయం జరిగిన రూపాలలో రేఫ రెండవ హల్లుగా క, గ, త, ద, ప, బ, మ, వ, సలు తెలుగులో పదాది సంయుక్తతను పొందుతాయి[293]. సాంత్వన కావ్యాలలో ఇటువంటి ప్రయోగాలున్నాయి. 'స'తో రేఫ పదాది సయుక్తత పొందిన తెలుగు రూపాలు సాంత్వన కావ్యాలలో లేవు.

/క/ క్రీడలో ( రా. సాం. పు. సం.82)

/గ/ గ్రమ్మునెమ్మిని ( స. సాం. పు. సం. 53)

/ త/ త్రుళి ( స. రా . సాం. పు. సం.06)

/ద/ ద్రొక్కు ( స. సాం. పు. సం. 06)

/ప/ ప్రపదం (స. సాం. పు. సం. 56)

/బ/ బ్రబ్బు (రా. సాం. పు. సం. 153)

/మ/ మ్రొక్కుచు (స. సాం. పు. సం.67)

/వ/ వ్రాత (స. సాం. పు. సం.85)

---

293 సుబ్రహ్మణ్యం, 1974:21

### 4.9.1.6 పదమధ్య సయుక్తాలు

సాంత్వన కావ్య రచనల్లో దేశ్య భాషాపదాలలో కింది విధంగా రెండేసి, మూడేసి హల్లుల సంయుక్తత కనిపిస్తుంది.

### 4.9.1.6.1 రెండు హల్లుల సంయుక్తత

**పార్శ్వికం+ స్పర్శం+ స్పృష్టోష్మం**

ల+క: గుల్క ( రా. సాం.1-53)

ల+ప : దెల్పు (రా. సాం. 1-01)

ల+చ: దాల్చి (స. సాం.3-69)

**పార్శ్వికం+ అనునాసికం**

ల+మ: బల్మ (రా. సాం.1-58)

ల+మ: తాల్మి(రా. సాం.4-70)

ల+మ: గల్మి (స. రా. సాం.1-52)

ల+మ: కల్మి (స. సాం.1-15)

**స్పర్శం+పార్శ్వికం+ కంపితం**

ట+ల నట్లు ( స. రా. సాం. పు. సం.12)

ట+ల: లట్లు ( స. సాం. 1-16)

**కంపితం+ స్పర్శం**

ర+త: జేర్తు (రా. సా. 4-26)

**కంపితం+ స్పృష్టోష్మం**

ర+చ: జేర్చి(స. రా. సాం. పు. సం. 06)

**పార్శ్వికం+ అంతస్థం**

ల+వ:గల్వ (స. రా. సాం. పు. సం.26)

ల+వ: కొల్వు (స. సాం.2-55)

## 4.9.1.6.2 మూడు హల్లుల సంయుక్తత

మూడు హల్లుల సంయుక్తత  పదమధ్యంలోనే ఎక్కువగా జరుగుతుంది. ఇలాంటి దేశ్య పదాలు సాంత్వన కావ్య రచనల్లో ఉన్నాయి.

**అనునాసికం+ స్పర్శం+ పార్శ్వికం/ కంపితం**

ణ+డ+ల: గోటియేండ్లు (స. సాం. 1-13)

ణ+డ+ల: చెండ్లు గిండ్లు (స. సాం. 2-54)

ణ+డ+ర: చెలికాండ్రు (రా. సాం. 2-108)

## 4.9.2 అజ్వర్ణ వ్యాప్తి

సాంత్వన కావ్యాలలో దేశ్య, భాషావిభాగంలో అచ్చులు పదాదిలో, పందంలోని మొదటి హల్లుల మీద ప్రయోగించబడుతాయి. పదమధ్యంలో, పదాంతంలో దీర్ఘచ్చులు రావు. కాని, కొన్ని రూపాల చివర దీర్ఘాజంత ప్రత్యయాలు వస్తాయి.

రాధా! (రా. సాం.1-119)

కంజదళాక్షా! (రా. సాం.1-140)

విశ్రుతధీరా! (రా. సాం.1-152)

శ్రీ గోపాలా! (స. రా. సాం. పు. సం. 01)

కురంగలోచనా! (స. రా. సాం. పు. సం. 10)

చిలుకా ! (స. రా. సాం. పు. సం 12)

గోప శేఖరా ! (స. రా. సాం. పు. సం. 32)

శ్రీధరా ! (స. రా. సాం. పు. సం 34)

శ్రీ కామేశా! (స. సాం.1–33)

వీరకుమారా!( స. సాం.1–142)

### 4.9.2.1 పదాది, పదమధ్య, పదాంత అజ్వర్ణ వ్యాప్తి నిరూపణ

| స్వరం | పదాది | పదమధ్య | పదాంతం |
|---|---|---|---|
| అ | అచట(స.రా.సా. పు.సం.02) | వెలయు(స.రా.సా. పు.సం. 01) | రాజసమున(స.రా.సా. పు.సం.02) |
| ఆ | ఆ మాటలు (స.రా.సా. పు.సం.04) | నా సామి (స.రా.సా. పు.సం.07) | కీరమా (స.రా.సా. పు.సం.02) |
| ఇ | ఇటుల (రా.సా.1–20) | కలిమి (రా.సా.1–19) | కట్టించి (రా.సా.1–25) |
| ఈ | ఈవైన (స.రా.సా. పు.సం.31) | కిరీటి(స.రా.సా. పు.సం.08) | హరీ (స.రా.సా. పు.సం.29) |
| ఉ | ఉలుకును(స.రా.సా. పు.సం.20) | చిలుక(స.రా.సా. పు.సం.12) | పడుచు (స.రా.సా. పు.సం.12) |
| ఊ | – | నిట్టూర్పు(స.రా.సా. పు.సం.07) | మందిరమ్మూ(స.రా.సా. పు.సం.02) |
| ఎ | ఎలమి(స.సా.1–3) | పెన్నెఋల్(స.సా.1–07) | వెలసె (స.సా.1–26) |
| ఏ | ఏమందం(స.రా.సా. పు.సం.22) | ఇట్లేసిన (స.రా.సా. పు.సం.03) | గదే(స.రా.సా. పు.సం.05) |
| ఒ | ఒదుగుచును(స.రా.సా. పు.సం.13) | తాయెనె(స.రా.సా. పు.సం.12) | రాదొ(స.రా.సా. పు.సం.03) |
| ఓ | – | యశోద(స.రా.సా. పు.సం.07) | జాలడో(స.రా.సా. పు.సం.17) |

## 4.10 వర్ణాంతరత (Phonemic variation)

*ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు* అనే గ్రంథంలో వర్ణాంతరత గూర్చి *"సాధారణంగా ఒక భాషని వ్యవహరించేవారు ఆ భాషలోని వర్ణానుసారంగా ధ్వని భేదాలని విభజించి మనస్సులో గ్రహిస్తూ ఉంటారు. అంటే రెండు ధ్వనుల మధ్య భేదకత్వం ఉంటే వాటి భేదాన్ని ప్రయత్న రహితంగానే గుర్తించగలుగుతారు".* [294](సుబ్రహ్మణ్యం, పి. యస్.2015:49) అని చెప్పబడింది. దీన్ని బట్టి ప్రయత్నంగా వేరువేరు ధ్వనులుగా గుర్తించబడిన వర్ణాలు అర్థభేదం లేకుండానే తెలుగులో కొన్ని

[294] సుబ్రహ్మణ్యం, పి. యస్.2015:49

పదాల్లో ప్రవర్తిల్లడం కనిపిస్తోంది. దీన్ని వర్ణాంతరత అనచ్చు. ఈ వర్ణాంతరతను ప్రాథమికంగా కింది విధంగా విభజించవచ్చు.

అ) అచ్చుల హ్రస్వ, దీర్ఘ అంతరత వల్లగానీ,

ఆ) హల్లుల ద్విత్వ, అద్విరుక్త అంతరత వల్లగానీ,

ఇ)సమీపోచ్చారణగల స్వర, వ్యంజన భేదాలవల్లగానీ,

ఈ) కొన్ని వర్ణాలు అదనంగా వచ్చి చేరటంవల్లగానీ,

ఉ) కొన్ని వర్ణాలు లోపించడంవల్లగాని ఏర్పడేందుకు అవకాశం ఉంది.

## 4.10. 1 హ్రస్వ– దీర్ఘ అంతరత

| | |
|---|---|
| అ– / ఆ – రాధిక (రా. సాం.1–71) | రాధికా (రా. సాం.1–51) |
| అ–/ఆ– వింత (స. సాం.1–20) | వింతా (స. సాం.1–17) |
| ఇ– /ఈ– తంజనాయకి (రా. సాం.1–18) | తంజనాయకీ (రా. సాం.1–19) |
| ఉ–/ఊ– పాలునిఁ (రా. సాం.1–01) | పాళునిఁ (రా. సాం.1–01) |

## 4.10.2 అచ్చుల గుణంలో అంతరత (Variation of vowel quality)

| | |
|---|---|
| అ–/ ఇ– బరా (స. సాం.1–27) | బరి (స. సాం.1–27) |
| అ–/ఇ– నలుఁడు (స. సాం.1–58) | నిలుడు(స. సాం.1–88) |
| అ–/ఇ– గోప (స. రా. సాం. పు. సం.07) | గోపి( స. రా. సాం. పు. సం.07) |
| అ–/ఉ– రాజ ( రా. సాం.1–26) | రాజు (రా. సాం.1–26) |

అ–/ఉ– గప్ప ( స. రా. సాం. పు. సం.06)     గుప్ప ( స. రా. సాం. పు. సం.06)

### 4.10.3 హల్లుల వర్ణాంతరత (Variation of consonants)

–ప–/వ– పలుకు (స. రా. సాం. పు. సం.05)     వలుకు(స.రా. సాం. పు. సం.05)

–అ–/వ– అనిన(స. రా. సాం. పు. సం.08)     వనిన(స. రా. సాం. పు. సం.08)

–ద–/త– దనువు (స. రా. సాం. పు. సం.04)     తనువు(స. రా. సాం. పు. సం.04)

–గ–/ద– గెల్పు (స. సాం.1–04)     దెల్పు(స. సాం.1–1)

–వ–/న– వంతు(స. సాం.1–08)     నెంతు (స. సాం.1–08)

–య–/న–యొసంగు (స. సాం.1–89)     నొసంగు(స. సాం.1–89)

–క–/జ– కలిమియు( రా. సాం. 1)     జెలిమియు( రా. సాం. 1)

–క–/గ– కీర్తి( రా. సాం. 1–27)     గీర్తి( రా. సాం. 1–32)

### 4.10. 4 హల్లుల ద్విత్వ– అద్విరుక్త అంతరత (Variation of- geminate/non geminate)

క్క/ కనొక్క (స. రా. సాం. పు. సం. 04)     నొక(స. రా. సాం. పు. సం. 04)

క్క / కయొక్క (రా. సాం. 1–100)     యొక(రా. సాం. 1–137)

ల్ల/ ల ఘల్లు(స. రా. సాం. పు. సం. 05)     ఘలు(స. రా. సాం. పు. సం. 05)

న్న/ న నిన్ను (స. సాం. 3–58)     నిను(స. సాం. 3–46)

ట్ట/ టయిట్టు (స. సాం. 3–43)     యిటు(స. సాం. 2–117)

### 4. 10.4 అచ్చులలో వర్ణాంతరత (Variation of vowels)

#### 4.10.4.1 దీర్ఘాచ్చు+ అద్విరుక్తహల్లు/ హ్రస్వాచ్చు + ద్విత్వహల్లు

**(Longa vowel+ non geminate consonant/ short vowel+ geminate consonant)**

| | |
|---|---|
| మున (రా. సాం. 2–119) | మున్న (రా. సాం. 2–65) |
| అపుడు( రా . సాం. 4–100) | అప్పుడు (రా. సాం. 4–76) |
| నీకు (స. సాం. 3–51) | నిక్కు (స. సాం.2–75) |
| వలె (స. సాం. 3–81) | వల్లె (స. సాం. 2–08) |
| హల (స. సాం. 4–59) | హాల(స. సాం.4–59) |

## 4.10.4.2 ఐ / ఏ ల అంతరత

| | |
|---|---|
| సై (రా . సాం. పు. సం. 02) | సేయు (రా. సాం. పు. సం. 05) |
| బై (రా. సాం. 1–11) | చేరి (రా. సాం.1–134) |

## 4.10.4.3 అయి / ఐల అంతరత

| | |
|---|---|
| పయి (రా. సాం.1–128) | పై ( రా. సాం. 1–130) |
| నయి (స. సాం. 1–80) | నై (స. సాం. 1–77) |
| మయి (స. సాం. 2–103) | మై (స. సాం. 2–105) |
| డయి ( స. సాం. 1–06) | డై (స. సాం. 1–56) |

## 4.10.4.4 అవు/ ఔల అంతరత

| | |
|---|---|
| కవు (స. సాం. 1–15) | కౌ ( స. సాం. 1–65) |
| చవు (స. సాం.2–07) | చౌ (స. సాం.2–58) |
| గవు (రా. సాం.3–123) | గౌ( రా. సాం. 4–102) |

**–ఇయ /– ఎల అంతరత**

| | |
|---|---|
| మల్లియ (రా. సాం. 2–87) | మల్లె (రా. సాం. 2–45) |

### 4.10.4.5 సానునాసికం – నిరనునాసిక అంతరత

| | |
|---|---|
| మునుఁ (స. సాం. 1–10) | మును (స. సాం. 1–10) |
| నాయంబుఁ ( స. సాం. 1–25) | నాయంబు( స. సాం. 1–25) |
| గనుఁగొను ( రా. సాం. 3–140) | గనుగొను( రా. సాం. 3–64) |

## 4.10.5 ధ్వని పరిణామాలు

### 4.10.5.1 పదాది హల్లోపం

**(Loss of the word initial consonant)**

| **లోపించని రూపాలు** | **లోపించిన రూపాలు** |
|---|---|
| యని (స. రా. సాం. పు. సం.03) | దని(స. రా. సాం. పు. సం.03) |
| తనును(స. రా. సాం. పు. సం.04) | దనును(స. రా. సాం. పు. సం.04) |
| జేయు(స. రా. సాం. పు. సం.05) | సేయు(స. రా. సాం. పు. సం.12) |
| చీల్చి (స. సాం.1–58) | జీల్చు(స. సాం.1–69) |
| తెల్ప (రా. సాం.1–64) | దెల్ప(రా. సాం.1–70) |
| చెలియ(రా. సాం.1–148) | జెలియ(రా. సాం.1–135) |

### 4.10.5.2 పదమధ్యాక్షరచ్యుతి (Loss of medial syllable)

| చ్యుతంకాని రూపాలు | చ్యుతమైన రూపాలు |
|---|---|
| విడువకు (స. రా. సాం. పు. సం.09) | విడకు(స. రా. సాం. పు. సం.09) |
| దెమల్ప (స. సాం. 4–89) | దెల్ప(స. సాం.4–89) |

### 4.10.5.3 అక్షరాధిక్యత (Additional of syllable)

| సాధారణ రూపాలు | అక్షరాధిక్యత పొందిన రూపాలు |
|---|---|
| ధరించి (స. సాం. 2–106) | ధరియించి (స. సాం. 2–50) |

### 4.10.5.4 పదమధ్య స్వరలోపం (Syncope)

**–ఉ– రూపం**

| | |
|---|---|
| కనుఁగొని (స. రా. సాం. పు. సం.19) | కన్గొని(స. రా. సాం. పు. సం.20) |
| పలుక (స. రా. సాం. పు. సం.03) | పల్క(స. రా. సాం. పు. సం.33) |
| చిలుక(రా. సాం.2–64) | చిల్క(రా. సాం.1–02) |
| గనుఁగొని (స. సాం. 2–61) | గన్గొని (స. సాం.2–79) |

**–ఇ – లోపం**

| | |
|---|---|
| కలికి (రా. సా. 1–70) | కల్కి( రా. సా.1–02) |

## 4.10.5.5 పదాది సంయుక్తాక్షరంలో రెండవ హల్లు లోపించడం

| –లోపించని రూపాలు– | లోపించిన రూపాలు |
|---|---|
| త్రోయ (రా. సాం.2–90) | తోయ (రా. సాం.2–90) |
| గ్రుమ్మ (రా. సాం.3–116) | గుమ్మ(రా. సాం.3–147) |
| ప్రకృతి (స. సాం.2–18) | పకృతి(స. సాం. 2–69) |
| ప్రక్క( స. సాం. 2–116) | పక్క( స. సాం.3–16) |

## 4.10. 5. 6 స్వరాకర్షణ లేక అచ్చుల పరస్పరాకర్షణ

| | |
|---|---|
| నొక్క ( స. రా. సాం. పు. సం.04) | నొక్కి( స. రా. సాం. పు. సం.04) |
| నమ్మ( స. రా. సాం. పు. సం.16) | నమ్మి( స. రా. సాం. పు. సం.19) |
| గట్టు (స. సాం.1–58) | గట్టి(స. సాం.1–54) |
| పలుకె (రా. సాం. 1–109) | పలికి(రా. సాం.1–108) |
| దెల్ప (రా. సాం. 2–134) | దెల్పు(రా. సాం. 2–126) |

# అధ్యాయం- 5

# సంధి విజ్ఞానం (morpho- phonemics)

## 5.0 సంధి నిర్వచనం :

సంధి అనే పదానికి కూడిక, చేరిక అనే అర్థాలున్నాయి. భాష రూపంలో సంధి పాత్ర చాలా కీలకం. వ్యవహారంలో ఉచ్చారణలో ఒక పదం, ప్రత్యయం/ రెండు పదాల మధ్య వ్యవధానం లేకుండా ఉచ్చరించినపుడు జరిగే ధ్వనిమార్పు సంధి అవుతుంది. లిఖిత భాషలో కొన్నిచోట్ల సంధి జరిగిన రూపాలు, కొన్ని చోట్ల సంధి జరగని రూపాలు కనిపిస్తాయి.

**'పరః సన్నికర్షః సంహితా' [295](అష్టాధ్యాయి 1:4:109)**

సంహిత అంటే వర్ణాల సన్నికర్ష లేక సామీప్యం. రెండు వర్ణాలు అర్థ మాత్రాకాలం కంటే ఎక్కువ వ్యవధానం లేకుండా ఉచ్చరించాబడటమే సంహితపాణిని సంహితను నిర్వచించారు.

'సంహితైక పదే నిత్యానిత్యా ధాతూపసరయోః నిత్యా సమాసే వాక్యేతు సా వివక్షామపేక్షతే' (వ్యాకరణ మహాభాష్యం)' సంహిత పదంలోను, ధాతూపసర్గల కలయికలోను, సమాసంలోను నిత్యంగా ఉంటుంది. వాక్యంలో మాత్రం వివక్షననుసరించి ఉంటుంది.''

సంహితలో పదాలకు వర్ణలోప, వర్ణాగమ, వర్ణాదేశ ప్రకృతిభావాల్లో ఏదైనా కలగవచ్చు. అలా కలిగితే ఏర్పడే రూపాలే సంధి రూపాలు.

తెలుగు భాషా సంధి సంప్రదాయం సంస్కృత భాషాసంధి సంప్రదాయానికి భిన్నంగా ఉంటుంది. ప్రాచీన తెలుగు వ్యాకర్తలు సంస్కృత సంధి సంప్రదాయాన్ని అనుసరించి వారి వ్యాకరణ నిర్మాణానికి అనుగుణమైన సంధి నిర్వచనాలు ఇచ్చారు.

---

[295] అష్టాధ్యాయి 1:4:109

*ఆంధ్ర భాషాభూషణ* కర్త కేతన సంధిని –

**కం. మొదలిపదము తుది వర్ణము**

**వదలక పైపదము మొదలి వర్ణముతోడన్**

**గదియగ సంధులు నాదగు...**[296], అని నిర్వచించాడు.

తే.గీ. **"ఆది శబ్దాంత వర్ణంబు నంత్య శబ్ద**

**పూర్వ వర్ణంబులోగూడ బొత్తుచేత**

**సంధియగుగారక క్రియా సంగతములు**

**పెక్కు రూపంబులవి గానిపింతు దెలియ '** [297] అని విన్నకోట పెద్దన సంధిని నిర్వచించాడు. కేతన, పెద్దనల సంధి నిర్వచనాలు పరిశీలిస్తే వారు అంతస్సంధి (internal sandhi) ని మాత్రమే సంధిగా గుర్తించారని తెలుస్తుంది.

చిన్నయసూరి కూడా ***'పూర్వ పరస్వరంబులకుం బరస్వరంబేకాదేశంబగుట సంధి యనంబడు'*** [298]అని సూత్రించి స్వర సంధిని, దానిలోనూ పరస్వ రైకాదేశ సంధిని మాత్రమే సంధిగా పేర్కొన్నాడు. కేతన, పెద్దనల ప్రకారం సంధి అంటే పూర్వ శబ్దాంత్య వర్ణంతో పర శబ్దాది వర్ణం అవ్యవహితంగా చేరటం. బాలవ్యాకర్త సంధి లక్షణంకన్నా కేతన, పెద్దనల సంధి లక్షణాలు కొంత అధికవ్యాప్తిని కలిగిఉన్నా ఇవి తెలుగు భాషలో జరిగే సంధి స్వరూపాన్ని సమగ్రంగా నిరూపించలేవు.

***'కొన్ని అర్థకాలు కలిపి పదంగా ఏర్పడేటప్పుడూ, కొన్ని పదాలు కలిసి వాక్యంగా ఏర్పడేటప్పుడూ వాటిలో ధ్వనులు పరస్పర ప్రభావం వల్లనో లేక చారిత్రక కారణాల వల్లనో మార్పు***

---

[296] *ఆం.భా.భూ.*

[297] *కావ్యా.చూ. నవమో:45*

[298] *బాలవ్యా. సంధి:1*

***చెందుతూ ఉంటాయి. ఇటువంటి ధ్వనుల మార్పును సంధి అంటారు.'*** [299] అన్న సంధి నిర్వచనం తెలుగుభాషా సంధి సంప్రదాయాన్ని చాలావరకు తేటతెల్లం చేస్తుంది.

కేతన, పెద్దనలు సంధికి ఇచ్చిన నిర్వచనాలు నిజానికి సమగ్రమైనవనే చెప్పాలి. ఎందుకంటే వాళ్ళ నిర్వచనాల్లో వర్ణం, వర్ణం కలవడమే సంధి అనడం దానికి కారణం. భాషాశాస్త్రం ప్రకారం వర్ణం అంటే అర్థభేదం, అర్థబోధ కలిగిన కనిష్ఠాంశం. అది స్వరం కావచ్చు, వ్యంజనం కావచ్చు, స్వరసహిత వ్యంజనం కావచ్చు. అయితే, వాళ్ళు పదానికి పదానికీ మధ్యన జరిగే ధ్వని మార్పులను మాత్రమే సంధిగా చెప్పారు. భాషాశాస్త్ర నిర్వచనాన్నీ, ఆంగ్ల నిర్వచనాన్ని గమనించినపుడు ఆ రెండూ పదానికీ, పదానికీ జరిగే సంధినే కాక, ఒక పదంలో జరిగే అంతస్సంధిని కూడా నిర్వచించాయి. వాటిలో భాషాశాస్త్రం ఇచ్చిన నిర్వచనం ఇంకాస్త సమగ్రంగా ఉంది. ఆ దృష్టితో చూస్తే సంప్రదాయ వ్యాకర్తలు సంధిని ఒక పార్శ్వం నుండి మాత్రమే నిర్వచించారని తెలుస్తోంది. అంతస్సంధిని సంధిగా గుర్తించలేదనే విషయం తెలియవస్తుంది. ఇది రెండు రకాలు.

అ) అంతస్సంధి **(internal sandhi)**, (ఆ) బాహ్యసంధి (external sandhi)

అ) రెండు అర్థకాలు కలిసి పదంగా ఏర్పడేటప్పుడు జరిగే సంధి. దీన్నే అంతస్సంధి లేదా పద మధ్యసంధి (**internal sandhi**) అంటారు.

ఆ) పదం ఏర్పడ్డ తర్వాత అంటే– రెండు పదాలు కలిసి పదంగా ఏర్పడే సంధి. దీన్నే బాహ్య సంధి లేదా పదాంత సంధి (external sandhi) అంటారు.

## 5.1 అంతస్సంధి (internal sandhi)

ధాతువు (root)కూ లేదా ప్రాతిపదిక (stem)కూ ప్రత్యయానికీ (affix) సంధి జరిగితే ధాతు ప్రాతిపదికలలోని చివరి అచ్చుకు లోపం నిత్యంగా వస్తుంది.

---

[299] సుబ్రహ్మణ్యం, 1997:76,77

ఇది రెండు అర్థకాలు కలిసి పదంగా ఏర్పడేటప్పుడు జరిగే సంధి. ధాతు ప్రత్యయాలకు మధ్య లేదా ప్రాతిపదికకూ, ప్రత్యయానికీ మధ్య జరిగే సంధి. ఈ సంధిలో ధాతు ప్రాతిపదికలలోని చివరి అచ్చుకు లోపం నిత్యంగా వస్తుంది.

లేను+అట్టి = లేనట్టి (రా–1–30)

రమ్ము+అని = రమ్మని (రా–1–57)

రమ్ము+అనుచు = రమ్మనుచు (రా–17)

రమ్ము+అటంచు = రమ్మటంచు (రా–20)

నడుపుము+అని = నడుపుమని (రా–30)

నెమ్మ+ అది = నెమ్మది ( స. సా. 1–40)

## 5.2 బాహ్యసంధి (external sandhi)

ఇది అచ్చంధి, హల్సంధి అని రెండు రకాలు. అజంత రూపాలపై జరిగే సంధి అచ్చంధి. హలంత రూపాలపై జరిగే సంధి హల్సంధి.

## 5.3 అచ్చంధి

ఇది అచ్చుకు అచ్చు పరమైనపుడు, అచ్చుకు హల్లు పరమైనపుడు జరుగుతుంది.

### 5.3.1 అచ్చుకు అచ్చు పరంకావడం

పూర్వ పదాంతంలోనూ, పర పదాదిలోనూ అచ్చులే ఉన్నపుడు పూర్వ పదాంత అచ్చు లోపించడం లేదా లోపించకపోవటం జరుగుతుంది. లోపించనపుడు ‘యడాగమం’ వస్తుంది.

### 5.3.1.1 యడాగమం

పూర్వ పదాంతంలోనూ, పర పదాదిలోనూ అచ్చులే ఉన్నపుడు పూర్వ పదాంత అచ్చు హ్రస్వం అయితే అది లోపించడం లేదా యడాగమం రావటం జరుగుతుంది. యడాగమంలో వచ్చే యకారం 'ట్' అనే ఇత్సంజ్ఞచేత పర పదాది వర్ణంగా గ్రహించబడుతుంది. '***సంధి లేని చోట స్వరంబు కంటెం బరంబయిన స్వరంబునకు యడాగమం బగు'*** [300]అనే సూత్రంచేత బాల వ్యాకర్త ఈ యడాగమాన్ని విధించారు.

వచ్చి+అతని = వచ్చి+య్+అతని = వచ్చియతని (రా–89)

హరి+ఉన్న = హరి+య్+ఉన్న = హరియున్న (రా–26)

గంధగజ+ఆన = గంధగజ +య్+ ఆన = గంధగజయాన (రా–1–88)

వినుతాంగి+ఇడంగ = వినుతాంగి+య్+ఇడంగ = వినుతాంగియిడంగ (రా–1–89)

హరి+ఉరంబున = హరి+య్+ఉరంబున + హరియురంబున (రా–1–91)

మా+అమ్మ = మా+య్+అమ్మ = మాయమ్మ (రా–1–98)

లచ్చి+ అంచన = లచ్చి + య్ + అంచన = లచ్చియంచన ( స. సా. 1–90)

వాగ్దేవి+ అనగ = వాదేవి+ య్+ అనగ = వాగ్దేవియనగ (స. సా.1–91)

### 5.3.1.2 **ఉత్వసంధి**

రాధికాసాంత్వనం కావ్యభాషలో ఉత్వసంధి నిత్యంగా జరిగింది. పూర్వ పర పదాలలో పూర్వ పదాంతంలో హ్రస్వ ఉకారం ఉన్నపుడు దానికి అచ్చు పరమైతే (పర పదాది వర్ణంగా అచ్చు ఉన్నపుడు)

---

[300] బాలవ్యా. సంధి :3

ఆ ఉకారం (పూర్వ పదాంత హ్రస్వ ఉకారం) లోపిస్తుంది. దీన్నే బాలవ్యాకర్త ***‘ఉత్తున కచ్చు పరంబగునపుడు సంధియగు’***[301] అని సూత్రీకరించారు.

**పదం+పదం (word+ word)**

ఉ+అ ఇట్లు+అనియె = ఇట్లనియె (రా–2–95)

వచ్చును+అటుల = వచ్చునటుల (రా–15)

అట్లు+అంటిని = అట్లంటిని (రా–27)

కరుణ + అతిశయంబు= కరుణాతిశయంబు (స. సా. 1–124)

ఉ+ఆ నేడు+ఆళ్లు = నేడాళ్లు (రా–36)

జడదు+ఆర్ల = జడదార్ల (స–2–29)

వేము+ఆరు = వేమారు (రా–81)

ఇట్లు+ఆడెనే = ఇట్లాడెనే (రా–3–6)

మల్లిక+ ఆమోదంబు = మల్లిఆమోదంబు ( స. సా. 1–137)

ఉ+ఇ వేదు+ఇన = వేడిన (రా–2–126)

కోరు+ఇనా = కోరినా (రా–3–7)

విభుడు+ఇట్లు = విభుడిట్లు (రా–3–31)

వెడవు+ఇల్తు = వెడవిల్తు (రా–3–7)

ఘనుడు + ఇతండు = ఘనుడితండు ( స. సా. 1–107)

ఉ+ఈ వారలు+ఈబూ = వారలీబూ (రా–3–38)

---

[301] *బా. వ్యా. సంధి: 1*

కామిను+ఈచరణ = కామినీచరణ (రా–3–44)

రాను+ఈవు = రానీవు (రా–3–50)

యతివను+ఈచెలి = యతివనీచెలి (స–3–21)

తమ్ములు+ ఈ కరణి = తమ్ములీకరణీ (స. సా. 1–127)

ఉ+ఉ అటులు+ఉన్న = అటులున్న (రా–3–31)

చుట్టును+ఉన్నారు = చుట్టునున్నారు (స–3–29)

మేఘము+ ఉద్ఘోషించి= మేఘముద్ఘోషించు (స. సా. 1–113)

ఉ+ఊ మరులు+ఊరు = మరులూరు (రా–3–57)

తలలు+ఊచు = తలలూచు (రా–3–63)

వెచ్చను+ఊర్చు = వెచ్చనూర్చు (రా–78)

సీమను+ ఊపురా = సీమనూపురా (స. సా. 1–169)

ఊ+ఎ సొగసు+ఎంత = సొగసెంత (రా–2–112)

విసము+ఎక్కి = విసమెక్కి (రా–45)

శునకంబులు+ఎల్ల = శునకంబులెల్ల (రా–3–46)

గలదు+ఎ = గలదె (రా–3–63)

సల్పను+ ఎసంగు = సల్పనెసంగు (స. సా. 1–150)

ఉ+ఏ రాపు+ఏల = రాపేల (రా–3–6)

మాయెను+ఏమైన = మాయెనేమైన (రా–4–67)

నీకు+ఏల = నీకేల (రా-3-51)

పురులు+ ఏర్చు = పురులేర్చు (స. సా. 1-132)

ఉ+ఐ పరవశుడు+ఐనా = పరవశుడైనా (రా-32)

శీతలము+ఐన = శీతలమైన (రా-2-44)

నికరంబులు+ ఐన =నికరంబులైన ( స. సా. 1-152)

ఉ+ఒ పాదమ్ములు+ఒత్తు = పాదమ్ములొత్తు (రా-3-38)

బిత్తగులను+ఒత్తి = బిత్తగులనొత్తి (రా-29)

అందరును +ఒద్దికయై = అందరునొద్దికయై (స. సా. 1-126)

ఉ+ఓ వేడుకు+ఓళ్ళు = వేడుకోళ్ళు (రా-3-7)

మరచెను+ఓ = మరచెనో (రా-35)

పిలుతును+ఓ = పిలుతునో (రా-4-35)

నిల్చెను+ ఓ= నిల్చెనో (స.సా. 2-50)

ఉ+ఔ చేసెను+ఔ = చేసెనౌ (రా-3-30)

మనము+ఔను = మనమౌను (రా-4-67)

ఒంచెను+ఔర = ఒంచెనౌర (రా-3-119)

ఇతడు + ఔట = ఇతడౌట (స. సా. 1-141)

**పదం+పదకల్పం (word+ clitic)**

మీటు+ఎ = మీటె (రా–2–139)

ఇచ్చు+ఎ = ఇచ్చె (రా–2–139)

మరచెను+ఓ = మరచెనో (రా–3–7)

ఒల్లదు+ఓ = ఒల్లదో (రా–3–33)

వహించును+ఓ = వహించునో (రా–3–31)

నియ్యదు+ఓ = నియ్యదో (రా–3–33)

మొల్లదు+ఓ = మొల్లదో (రా–3–33)

ఉన్నవు+ఓ = ఉన్నవో (రా–2–126)

కొనియు+ ఎ= కొనియె (స. సా. 2–3)

తార్కొను+ఎ= తార్కొనె (స. సా. 2–4)

## 5.3.1.3 అత్వసంధి

పూర్వ పరరూపాలలో పూర్వ రూపంలోని చివరి అచ్చుగా ఉండే హ్రస్వ ఆకారం వైకల్పికంగా లోపిస్తుంది. లోపించనపుడు పూర్వపదాంత హ్రస్వఆకారానికి, పరపదాది అచ్చుకు మధ్య యకారాగమం వస్తుంది. దీనినే బాలవ్యాకర్త ***'సంధిలేనిచోట స్వరంబుకంటెం బరంబయిన స్వరంబునకు యడాగమంబగు'***[302] అనే సూత్రంలో చెప్పారు.

(i) ఆజాది రూపం పరపదంగా ఉన్నపుడు పూర్వపదంలోని సహజ హ్రస్వ ఆకారం లోపించిన రూపాలు:

---

302 *బా.వ్యా. సంధి :3*

| | |
|---|---|
| అ+అ | చల్లన+అయ్యె = చల్లనయ్యె (రా–3–62) |
| | మూసిన+అటుల = మూసినటుల (రా–3–63) |
| | నిళ+అండజ = నిళాండజ (రా–3–66) |
| | నిలిచిన+ అంత=నిలిచినంత (స. సా. 2–56) |
| అ+ఆ | మోహన+ఆంగుల = మోహనాంగుల (రా–3–63) |
| | అల్ల+ఆడె = అల్లాడె (రా–16) |
| అ+ఇ | తెలుగుల+ఇట్టివి = తెలుగులిట్టివి (రా–86–112) |
| | వలెన+ఇంక = వలెనింక (రా–16) |
| | దొరయన+ ఉండు= దొరయనుండు (స. సా. 2–69) |
| అ+ఉ | ఎటుల+ఉన్నవో = ఎటులున్నవో (రా–24) |
| అ+ఎ | తప్పుల+ఎంచుచు = తప్పులనెంచుచు (రా–3–67) |
| | ఒత్తిన+ఎరతనంబు= ఒత్తినెరతనంబు (స. సా. 2–69) |
| అ+ఏ | ముఖియ+ఏది = ముఖియేది (రా–3–66) |
| | చెల్లబోయ+ఏమి = చెల్లబోయేమి (రా–30) |
| | అరస+ఏడు =అరసెడు (స.సా. 2–70) |
| అ+ఒ | నలువ+ఒందు = నలువొందు (రా–3–61) |

(ii) ఈ అజాది రూపం పర పదంగా ఉన్నపుడు పూర్వ పదంలోని సహజ హ్రస్వ అకారం లోపించని

రూపాలు: (యకారం ఆగమంగా వచ్చిన రూపాలు)

అ+అ> అయ

మూర్కొన్న+అట్టి = మూర్కొన్నయట్టి (రా–3–103)

విన్న+అళుకు = విన్నయళుకు (రా–3–103)

మిడక+అందె = మిడకయందె (రా–4–5)

మేలిక+అల్లిన = మేలికయల్లిన (రా–4–9)

ఎఱుంగక+అపుడట్టు = ఎఱుంగకయపుడట్టు (రా–3–45)

రాక+అయ్య = రాకయ్య (రా–1–144)

మన్నన+అమ్మ = మన్ననయమ్మ (స. సా. 2–64)

అవి+ అటుల =అవియటుల (స.సా.2–7)

అసుర + అంతము =అసురాంతము (స. సా. 2–14)

అ+ఆ> అయా

సామజయ+ఆనలార = సామజయానలార (రా–3–79)

నెపముగ+ఆనతి = నెపముగానతి (రా–3–100)

అ+ఇ> అయి

మోమొక+ఇంత = మోమొకయింత (రా–3–101)

ఆన+ఇందాక = ఆనయిందాక (రా–4–4)

చేతుర+ఇంతులార = చేతురయింతులార (రా–4–17)

ఎంచక+ఇక = ఎంచకయిక (రా–4–18)

రామ+ఇటు = రామయిటు (రా-4-24)

పోక+ఇంత =పోకయింత (స. సా. 2-12)

అ+ఈ> అయీ

నీకింత+ఈయనా = నీకింతయీయనా (రా-4-9)

అ+ ఉ > అయు

రాక+ ఉన్న = రాకయున్న (స. సా.4-67)

అ+ఊ> అయూ

తల+ఊచె = తలయూచె (రా-4-4)

తల+ఊచు = తలయూచు (రా-3-164)

మత్తమ+ఊర = మత్తమయూర (రా-3-85)

అ+ఎ> అయె

సుదతులార+ఎమ్మె = సుదతులారయెమ్మె (రా-3-89)

రాక+ఎఱిగి = రాకయెఱిగి (రా-4-5)

నీకెన+ ఎవ్వరు = నీకెనయెవ్వరు (స. సా. 2-20)

అ+ఏ> అయే

నమ్మ+ఏల = నమ్మయేల (రా-3-87)

చూడక+ఏది = చూడకయేది (రా-4-7)

మలయమారుత+ఏల = మలయమారుతయేల (రా-3-161)

అ+ఒ> అయొ

విందున+ఒక్కసారి = విందునయొక్కసారి (రా–3–103)

రానీక+ఒడ్డు = రానీకయొడ్డు (రా–4–15)

తన+ఒద్ది = తనయొద్ది (రా–4–5)

అ+ఓ> అయో

నేత్ర+ఓర్వక = నేత్రయోర్వక (రా– 80)

(iii) వ్యతిరేక అసమాపక క్రియారూపాలు పూర్వ పదంగా ఉన్నపుడు వాటికి అజాది రూపాలు పరమైతే అసమాపక క్రియారూపాల చివరి అకారం వికల్పంగా లోపిస్తుంది. లోపించిన/లోపించని రూపాలు *రాధికా సాంత్వనం, సత్యభామా సాంత్వనాలలో* కనిపిస్తున్నాయి.

'అకారం' లోపించిన రూపాలు:

కాక+ఉన్న = కాకున్న (రా–1–33)

వేళన+ఉండని = వేళనుండని (రా–1–61)

భూమిన+ఉండగా = భూమినుండగా (రా–2–111)

'అకారం' లోపించని రూపాలు:

కాక+ఉన్న = కాకయున్న (రా–2–50)

ఊరక+ఉండక = ఊరకయుండక (రా–2–62)

రాక + ఉన్న = రాకయున్న (స. సా. 4–67)

(iv) భూతకాలిక ధాతుజ విశేషణం యొక్క చివరి అకారం వికల్పంగా లోపించిన రూపాలు ఈ కావ్యంలో ఉన్నాయి.

లోపించిన రూపాలు:

లేన+అట్టి = లేనట్టి (రా–1–30)

కాన+అట్టి = కానట్టి (రా–2–91)

వాలిన+అట్టి = వాలినట్టి (రా–2–123)

ఐన+ అట్టి = ఐనట్టి (స. సా.2–27)

లోపించని రూపాలు:

విన్న+అళుకు = విన్నయళుకు (రా–3–103)

మిడక+అందె = మిడకయందె (రా–4–5)

మేలిక+అల్లిన = మేలికయల్లిన (రా–4–9)

### 5.3.1.4 **ఇత్వ సంధి**

ఇదంత రూపాలకు అజాది రూపాలు పరమైనపుడు ఇత్వ సంధి జరుగుతుంది. అజాదిరూపం పరమైనపుడు పూర్వ పదాంత ఇకారానికి లోపం కొన్ని చోట్ల నిత్యంగా, కొన్ని చోట్ల వైకల్పికంగా వస్తుంది. మరి కొన్ని తావుల్లో లోపానికి బదులు 'యకారం' ఆగమంగా వస్తుంది.

(i) ఇదంత రూపానికి అజాది రూపం పరమైనపుడు ఇదంత రూపంలోని స్వతస్సిద్ధ ఇకారం వికల్పంగా లోపిస్తుంది. లోపించిన రూపాలు *రాధికాసాంత్వనం, సత్యభామాసాంత్వనాలలో* కనిపిస్తున్నాయి.

చెయ్యి+ ఇచ్చిన = చెయ్యిచ్చిన (స. సా. 2–10)

స్వతస్సిద్ధ కారం లోపించని రూపాలు:

గాంతని+ఊరుల = గాంతనీయూరుల (రా–2–76)

నెమలి+ఎందుకు = నెమలియెందుకు (రా–3–161)

హరి+ఇటుల = హరియిటుల (రా–3–166)

నేటికి +ఏ = నేటికే (స. సా. 2–70)

సుదతి+ఊర్పులు = సుదతియూర్పులు (రా–3–161)

కొని+అదు = కొనియదు (రా–4–4)

శౌరి+ఇట = శౌరియిట (రా–4–5)

అని+ఆచెలు = అనియాచెలు (రా–4–6)

ఇయ్యని+ ఏటి = ఇయ్యనియేటి (స. సా. 4–67)

నెవ్వి+ఊహింపక = నెవ్వియూహింపక (రా–4–7)

వచ్చి+ఎప్పటట్ల = వచ్చియెప్పటట్ల (రా–4–7)

నది+ ఎరుక = నదియెరుక (స. సా. 2–29)

పని+ఏమి = పనియేమి (రా–4–8)

బాసి+ఏమి = బాసియేమి (రా–3–119)

చేసి+ ఓరటిల్లి = చేసియోరటిల్లి (స. సా. 2–11)

ఎత్తి+ఒడలు = ఎత్తియొడలు (రా–3–117)

విదిలించి+అలజడి = విదిలించియలజడి (రా–3–57)

(ii) ఏమ్యాదుల ఇత్తునకు సంధి వైకల్పికంగా (బాలవ్యా. సంధి:5) జరిగిన రూపాలు కనిపిస్తున్నాయి.

లోపించిన రూపాలు:

ఏమి+ఏమీ = ఏమేమీ (రా–3–6)

ఏమి+ఏమే = ఏమేమే (రా–34)

లోపించని రూపాలు:

మఱి+ఏమి = మఱియేమి (రా–15)

ఇది+అని = ఇదియని

(iii) అజాది రూపం పరమైనపుడు తత్సమ పదాంత ఇత్వం లోపించని రూపాలు ఉన్నాయి.

సామజయ+ఆనలార = సామజయానలార (రా–3–79)

ఊఊఊ) అజాది రూపం పరమైనపుడు వ్యతిరేక ధాతుజ విశేషణం "అని" లోని చివరి ఇత్వం లోపించిన, లోపించని రూపాలు ఉన్నాయి.

**లోపించిన రూపాలు:**

కొనుని+అట్టి = కొనునట్టి (రా–1–22)

చెందిని+అట్టి = చెందినట్టి (రా–1–15)

**లోపించని రూపాలు:**

వచ్చి+అతని = వచ్చియతని (రా–1–89)

అన్ని+ అడంగ =అన్నియడంగ (స. సా. 4–74)

తిలకవతి+ఓర్తు = తిలకవతియోర్తు (రా–1–88)

వినుతాంగి+ఇడంగ = వినుతాంగియిడంగ (రా–1–89)

(iv) భూతకాల అసమాపక క్రియారూపాలలోని (క్త్వార్థ రూపాలలోని) చివరి ఇత్వం లోపించని రూపాలు సాంత్వన కావ్యాలలో ఉన్నాయి.

హరి+ఉరంబున = హరియురంబున (రా–1–91)

చక్రధారి+ అయి = చక్రధారియయి (స. సా. 1–17)

సౌరుని+ ఎంచి =సౌరునెంచి (స. సా. 2–73)

చేసి+ ఏలునో = చేసి యేలునో( స. సా. 3–29)

తేజి+అనంగ = తేజియనంగ (రా–1–91)

అతని+ఎద = అతనియెద (రా–1–96)

చని+ఇళాదేవి = చనియిళాదేవి (రా–1–98)

వచ్చి+ఎప్పటట్ల = వచ్చియెప్పటట్ల (రా–4–7)

వచ్చి+ అచ్చటన్= వచ్చియచ్చటన్(రా–1–29)

(v) బాలవ్యాకర్త ***"క్త్వార్థంబైన యిత్తునకు సంధిలేదు"*** [303] అని సూత్రించి క్త్వార్థ ఇకారానికి సంధి నిషేధించాడు. కానీ హ్రస్వ ఇకారం పరమైనపుడు క్త్వార్థ ఇకారం లోపించిన రూపాలు కనిపిస్తున్నాయి.

తనువొకి+ఇంచు = తనువొకించు (రా–4–15)

విధిని+ఇట్లు = విధినిట్లు (రా–4–23)

నాతికి+ఇచ్చి = నాతికిచ్చి (రా–4–35)

**లోపించని రూపాలు:**

నిల్చి+ఇట్లనున్= నిల్చియిట్లనున్(రా–4–16)

---

[303] *బా. వ్యా. సంధి :8*

కోపగించి+ఇటు = కోపగించియిటు (రా-4-31)

తెలిసి+అందు = తెలిససియందు (రా-4-36)

పని+ ఇచ్చు = పనియిచ్చు (1-13)

(vi) సమాపక క్రియాంత ఇత్వం లోపించిన రూపాలు ప్రయోగించబడ్డాయి.

**ఉత్తమ పురుష:**

పోవుదును+ఎ = పోవుదునె (రా-4-55)

**మధ్యమ పురుష:**

మఱచినావు+ఎ = మఱచినావె (రా-4-56)

నగితివి+ఈవె = నగితీవీవె (రా-4-56)

నవ్వితి+ఈవె = నవ్వితీవె (రా-4-56)

మరచితివి+ ఏమి = మరచితివేమి (స. సా. 3-58)

గలదు+ ఏ = గలదే (స. సా. 2-29)

మఱచినావు+ఎ = మఱచినావె (రా-4-56)

చేసితివి+ఎని = చేసితివెని (రా-4-56)

వలచితి+అనుచో = వలచితిననుచో (రా-4-83)

వచ్చితివి+ఏమి = వచ్చితివేమి (రా-4-69)

మొనర్చితివి+ఓ = మొనర్చితివో (రా-1-149)

కలచితివి+ఓ = కలచితివో (రా-1-149)

కౌగిలించితివి+ఓ = కౌగిలించితివో (రా–1–149)

**ప్రథమ పురుష:**

మోహితాత్మలైరి+ఎప్పుడు = మోహితాత్మలైరియెప్పుడు (రా–1–50)

పూసి +ఎసంగ = పూసి యెసంగ (స. సా. 2–48)

(vii) ఏవార్థక ప్రత్యయమైన '`ఎ' పరమైనపుడు ఇత్వం లోపించిన, లోపించని రూపాలు కనబడుతున్నాయి. ప్రశ్నార్థకాలైన 'ఆ/ఎ/ఏ'లు పరమైనపుడు ఇత్వం లోపించిన రూపాలే. కనబడుతున్నాయి. ఏవార్థక ప్రత్యయాలైన 'ఏ/అ'లతో రూపాలు లేవు.

**ఏవార్ధకం: /–ఎ/**

**ఇత్వం లోపించిన రూపం:**

దానికి+ఏ = దానికే (రా–3–117)

కలది+ఎ = కలదె (రా–3–117)

కలది+ఎ = కలదె (రా–3–112)

తొడని+ ఎ =తొడనె (స.సా.2–95)

**ప్రశ్నార్థకాలు: –/–ఎ/–పి**

చని+ఎ = చనియె (రా–34)

హరి+ఏ = హరియే (రా–31)

ఎన్ని+ ఏడులు = ఎన్ని యెడులు (స. సా. 2– 39)

ఒసగి+ఎ– ఒసగె ( స. సా. 2–109)

## 5.3.2 అచ్చుకు హల్లు పరం కావడం

త్రిక, గసడదవాదేశ సంధులు, కొన్ని సందర్భాల్లో ప్రయోగాల్లో కనిపించే పదాంత హ్రస్వాచ్చుల లోపం ఈ విభాగంలోకి వస్తాయి.

దూరవర్తి సర్వనామాగం (Remote demonstrative base) అయిన ''ఆ'', సమీపవర్తి సర్వనామాంగం (Rroximate demnastrative base) అయిన 'ఈ', ప్రశ్నార్థక సర్వనామాంగం (Interrogative) అయిన 'ఏ' లలో 'ఆ, ఈ'లు నిర్దేశాత్మకాలు. 'ఏ' ప్రశ్నార్థకం. వీటిని బాలవ్యాకర్త ***'ఆ, ఈ, ఏ అను సర్వనామంబులు త్రికంబునాబడు'*** (బాలవ్యా. సమాస:4) అనే సూత్రంలో వివరించాడు. వీటికి ఊష్మరేఫలు, అసంయుక్త, ద్విరుక్త హల్లులు పరమైనపుడు జరిగే సంధి విధానాన్ని 'త్రికంబుమీది యసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగా నగు' ***''ఊష్మ రేఫంబులకు ద్విత్వంబు గలుగదు'*** (బాలవ్యా. సమాస: 14), ***''ద్విరుక్తంబగు హల్లు పరంబగునపు డాచ్ఛికంబగు దీర్ఘంబునకు హ్రస్వం బగు'*** (బాలవ్యా. సమాస13) అనే సూత్రాల ద్వారా వివరించాడు. వీటికి ఊష్మరేఫేతర అసంయుక్త హల్లులు పరమైనపుడు వికల్పంగా సంధి జరిగిన రూపాలు గుర్తించటం జరిగింది.

**సంధి జరిగిన రూపాలు:**

అ+వారిగ = అవ్వారిగ (రా–4–64)

అ+వేళను = అవ్వేళను (రా–1–101)

ఇ+మహి = ఇమ్మహి (రా–2–92)

ఎ+వతె = ఎవ్వతె (రా–4–86)

అ+ చెలిని = అచ్చెలిని ( స. సా. 3–29)

ఇ+ శంక =ఇశ్శంక ( స. సా. 2–125)

**సంధి జరగని రూపాలు:**

ఆమహీ (రా–1–17)

ఈవేళ (రా–1–120)

**పరమైనపుడు సంధి జరగని రూపాలు:**

ఈ కప్పుపెన్నెరి (రా–2–55)

ఆమహో (రా–1–20)

ఆచమత్కృతి (రా–1–149)

ఈ రీతి (రా–1–32)

ఈమేర (రా–1–32)

ఆజాతి (రా–1–27)

ఈరదుండు (రా–1–27)

### 5.3.3 గసడదవాదేశసంధి

***'ప్రథమమీది పరుషములకు గసడదవలు బహుళముగా నగు'*** [304] *రాధికాసాంత్వనము, సత్యభామాసాంత్వనాలలోని* గసడదవాదేశ రూపాలలో 'పకారానికి' 'వకారం' ఆదేశంగా వచ్చిన రూపాలు కనిపిస్తున్నాయి.

**గసడదవాదేశం వచ్చిన రూపాలు:**

చెందు+పొందె = చెందువొందె (రా–3–62)

హరి+పలికె = హరివలికె (రా–4–32)

[304] బా. వ్యా. సంధి.13

మేను +కౌగిట = మేనుగౌగిట (రా–12)

పలుకు+పలుకు = పలుకు వలుకు (రా–16)

చిక్కు+పరచు = చిక్కువరచు (రా–1–16)

జాగు+చేయు = జాగుసేయు (రా–1–16)

నిండు+కౌగిట = నిండుగౌగిట (రా–17)

మేలిమిని+కూడ = మేలిమిని గూడ (రా–17)

కులుకుచు+చిలుక = కులుకుచుజిలుక (రా–19)

గృహంబు+చేరి = గృహంబుజేరి (రా–26)

కడ+చనునొ = కడ జనునొ (రా–38)

నిప్పున+పడకుండ = నిప్పున బడకుండ (రా–45)

నిను+పిల్వబో = నిను బిల్వబో (రా–70)

కూడిగము+ చేయు= కూడిగము చేయు (స. సా. 3–65)

తమలంబు + పట్ట = తమలంబు బట్ట (స. సా. 3–65)

ముద్దు +పెట్ట = ముద్దు బెట్ట (స. సా. 3–67)

**గసడదవాదేశం రాని రూపాలు:**

చిలుకలకొల్కి (రా–9)

చిలుకలకోరి (రా–9)

మోహనాంగులకన్ను (రా–17)

పోకపెనంగి (రా–4–42)

పల్లవపాణులార (రా–3–69)

### 5.3.3.1 **గసడదవాదేశ సంధికి అపవాదాలు:**

(i) **విశేషణాలమీద గసడదవాదేశం రావటం:**

వెట్టివాని (రా–59)

వెట్టివాని (స. సా.3–79)

విఱ్ఱవీగుచు (రా–4–6)

(ii) **ద్వంద్వ సమాసాలలో గసడదవాదేశం రావటం:**

అన్నదమ్ములు (రా–4–81)

(iii) **క్రియాపదాలమీద గసడదవాదేశం రావటం:**

అరుదెంచె (రా–2–87)

చనుదెంచు (రా–2–21)

చనదంచు (4–39)

(iv) **క్త్వార్థరూపాలమీద గసడదవాదేశం రావటం:**

హరి+పలికె = హరివలికె (రా–4–32)

ఒకటి+చేయు = ఒకటిసేయు (రా–65)

(v) కొన్ని అవ్యయాలమీద గసడదవాదేశం వైకల్పికంగా కనిపిస్తోంది.

| అవ్యయం | గసడదవాదేశంరానిరూపం | గసడదవాదేశ రూపం |
|---|---|---|
| ఏమి (రా-3-6) | ఏమిచేసితి | ఏమిసేయుదు |
| ఇంత (రా-3-101) | ఇంతచాలదె | ఇంతసేసితి |

(vi) శబ్దపల్లవ క్రియలలో గసడదవాదేశం వైకల్పికంగా కనిపిస్తోంది.

**ఆదేశం వచ్చిన రూపాలు:**

పోవగాంచి (రా-4-13)

చనుదెంచు (రా-2-21)

రాలగమ్మలు (రా-4-18)

చనుదిటు (రా-1-122)

**ఆదేశం రానిరూపాలు:**

తలపోసినపుడె (రా-2-106)

తలపున (రా-2-106)

తలపోతు (రా-2-113)

తలచుట్టి (రా-2-129)

తలపెట్టి (స. సా. 3-48)

తలపోసి (3-25)

(vii) ఏవార్థకాల మీద గసడదవాదేశం రాదు.

సుఖియేకదా! (రా–2–160)

## 5.3.4 అజ్లోపసంధి

*'పదాంతంబులయి యసంయుక్తంబులయిన నులురుల యుత్వంబునకు లోపంబు బహుళంబుగ నగు'* [305] అనే సూత్రంచేత బాలవ్యాకర్త పదాంత నులురులలోని హ్రస్వ ఉకారానికి హల్లు పరమైనపుడు లోపం బహుళంగా వస్తుందని తెలియజేశారు. లోపం వచ్చిన రూపాలు కనిపిస్తున్నాయి.

కీలు+జడ = కీల్జడ (రా–1–105)

కను+కొని = కన్గొని (రా–2–89)

కను +కొనగ = కన్గొనగ (స. సా. 4–8)

జిగికొలు+వకూట = జిగికొల్వుకూట (రా–3–40)

సరములు+కనిపించు = సరముల్గనిపించు (రా–3–115)

చను+గుబ్బలు = చన్గుబ్బలు (రా–4–59)

కను+గొనవె = కన్గొనవె (రా–4–65)

దిగులు+పడును = దిగుల్పడును (రా–78)

పనులు+తలపోయు = పనుల్దలపోయు (రా–78)

వేడు+కలే = వేడ్కలే (రా–79)

ధూర్తుడును+మించె = ధూర్తుడున్మించె (రా–34)

మోహమును+మించని = మోహమున్మించని (రా–4–58)

[305] *బా. వ్యా. ప్రకీర్ణ.:16*

పనులు+మఱచితి = పనుల్మఱచితి (రా–4–56)

పలు+మారు = పల్మరు (రా–2–39)

### 5.3.5 అజంత శబ్దాల మీద వచ్చే ఆగమాలు

*'సమాసంబుల నుదంతంబులగు స్త్రీ సమంబులకుం బుంపులకుం బరుష సరళంబులు పరంబులగునపుడు నుగాగమంబగు', 'ఉదంతమగు తద్ధర్మార్థ విశేషణమున కచ్చు పరమగునపుడు నుగాగమంబగు'* [306]అనే సూత్రాల చేత బాలవ్యాకరణం అజంతశబ్దాల మీది ఆగమాలకి కిత్సంజ్ఞ విధించింది. వీటికి లక్ష్య రూపాలు ఉన్నాయి.

**(i) నకారాగమం**

ఉదంత క్రియాజన్యవిశేషణాలకి అజాది రూపం పరమైనపుడు 'నకారం'' ఆగమంగా (క్రియాజన్యవిశేషణాలపై) వస్తుంది.

తాను+ఇట్లనె = తానునిట్లనె (రా–2–60)

కలుగదు+అనుచు = కలుగదనుచు (రా–2–56)

అప్పుడు+అచ్చట = అప్పుడునచ్చట (రా–101)

గుణాఢ్యును+అంచు = గుణాఢ్యునినంచు (రా–109)

***స్పర్శవర్ణాలు పరంగా ఉన్నప్పుడు పురుష ప్రత్యయాలైన డు, ము, వు, లు లేని ఉదంతనామాల మీద 'నకారం' ఆగంగా వస్తుంది.*** [307]

కన్ను+కవ = కన్నుగవ (రా–1–2)

కను + కొన = కనుగొన (స. సా. 4–3)

---

[306] *బా. వ్యా. సంధి: 25, 33*

[307] *బా. వ్యా. సంధి.25*

కొన+ కోరులు = కొనగోరులు (3-128)

కను+కవ = కనుంగవ (రా-3-56)

కను+కొను = కనుగొను (రా-3-54)

కొన+కోళ్ళ = కొనగోళ్ళ (రా-3-53)

కను+తోయి = కనుదోయి (రా-4-11)

కను+కొన = కనుగొన (రా-4-37)

చను+తోయి = చనుదోయి (రా-4-53)

చను+ తోయి = చనుదోయి (స. సా. 3-55)

కను+తొగ = కనుదొగ (రా-4-68)

`తనము/`తనంబె అనే ప్రత్యయం పరమైనపుడు అదంత విశేషణాలపై 'నకారాగమం' వస్తుంది.

నుదుట+తనము = నుదుటదనము (రా-3-112)

ససొలపు+తనము = ససొలపుదనము (రా-3-112)

చక్క+తనంబు = చక్కదనము (రా-3-112)

చక్క+తనాల = చక్కదనాల (రా-3-112)

చక్క+ తనము = చక్కదనము (స. సా. 3-33)

**జరగని రూపాలు:**

వెఱ్ఱి+తనము = వెఱ్ఱితనము (రా-3-46)

మంచి+తనము = మంచితనము (రా-3-112)

వెజ్జు+ తనము = వెజ్జుతనము (స. సా. 3–56)

నీర+ తరంపు = నీరతనంపు (స. సా.3– 47)

దిట్ట+తనము = దిట్టతనము (రా–3–112)

ప్రోడ+తనము = ప్రోడతనము (రా–3–112)

తంట+తనము = తంటతనము (రా–3–112)

కలికి+తనము = కలికితనము (రా–3–160)

(ii) **'ట్' ఆగమం**

*'కర్మధారయంబులందుత్తునకచ్చు పరంబగునపుడు టుగాగమంబగు'* [308]

అజాది రూపం పరంగా ఉన్నపుడు ఉదంత గుణవాచక విశేషణాల 'ట్' ఆగమంగా వస్తుంది.

నిలువు+అద్దం = నిలువుటద్దం (రా–3–40)

నిద్దపు+ అందెలు = నిద్దపుటందెలు (స. సా.4–3)

చింతించు+ఎల్లను = చింతించుటెల్లను (రా–3–46)

తూగు+ఉయ్యల = తూగుటుయ్యల (రా–3–61)

చెక్కు+అద్దము = చెక్కుటద్దము (రా–3–87)

బెడిదపు+ఊర్పులు = బెడిదపుటూర్పులు (రా–3–111)

కలియు+ఎపుడొ = కలియుటెపుడొ (రా–3–105)

iii) '౦పు, పుగాగమం' మీద 'టుగాగమం' వచ్చిన రూపాలు ఉన్నాయి.

---

[308] *బా. వ్యా, సంధి: 28*

యుద్ధము+ఎక్కులు = యుద్ధంపుటెక్కులు (రా–3–135)

వ్రాలుము+ఎపుటొ = వ్రాలుటెపుటొ (రా–3–123)

సొలము+ఊర్పుల = సొలపుటూర్పుల (రా–4–59)

## 5.4 **హల్సంధి**

అనుకృతి:

***'విసర్గంబునకను కరణంబున లోపంబగు', 'అనుకృతిని నమశ్శబ్దము తుదియత్తున కోత్వము విభాషనగు', 'అనుకరణంబునందుది హల్లునకు ద్విర్వచనంబగు', 'అనుకరణంబునందహమాదుల మకారంబునకు ద్విరుక్తి విభాషనగు', 'ఉదంత నామంబున కనుకరణంబునందు వుగాగమంబగు*** [309] అనే సూత్రాలలో చిన్నయసూరి 'అనుకృతి'పై చర్చ చేశాడు. సూరి 'అనుకృతి'నే 'అనుకరణం' అని కూడా అన్నారు. తెలుగులో అనుకృతిలో 'అని' అనే ధాతురూపం ప్రయోగాల్లో కనిపిస్తుంది.

(i) ధ్వన్యనుకరణ శబ్దాల అనుకృతి

(ii) సంస్కృత శబ్దాల అనుకృతి

### 4.4.1 **ధ్వన్యనుకరణ శబ్దాల అనుకృతి**

'`అను' పరమైనపుడు ధ్వన్యనుకరణ శబ్దాల చివరి అచ్చు లోపిస్తుంది.

ఘుల్లుఘల్లను (రా–1 –82)

ఘుల్లుమనంగ ( స. సా. 2–117)

కొల్లకొల్లను (రా–30)

[309] *బా. వ్యా. సంధి:50–54*

ధ్వన్యనుకరణ శబ్దాలకు 'అను' పరమైతే చివరి అచ్చు లోపించని రూపాలు ఉన్నాయి.

తళుకు బెళుకున (రా–1–26)

తళుకు జెక్కిళ్లు ( స. సా. 2–117)

కటకట (స. సా.3–79)

ఖంగు ఖణీలు (రా–9)

ఘలుఘలుఘల్లన (రా–4–94)

## 5.4.2 **సంస్కృత శబ్దాల అనుకృతి**

సంస్కృత పదం మీద అను చేరినపుడు పూర్వ పదాంతాచ్చులో మార్పురాదు. యడాగమం వస్తుంది.

భళికయికొందురు+ఎట్లనిన = భళికయికొందురెట్లనిన (రా–1–70)

భళిభళి+ఔను = భళిభళియౌను (రా–4–96)

ధిగధిగ (స. సా. 4–87)

భుగ భుగ (స. సా. 4–87)

సంస్కృత పదాలకి తెలుగుప్రత్యయాలు చేరిన రూపాల్లోని అచ్చు 'అను' పరమైనపుడు లోపిస్తుంది.

కరుణింపుము+అనుచు = కరుణింపుమనుచు ((రా–2–121)

## 5.4.3 "న్(ఉ)" + హల్లు (ద్రుతం)

ద్రుతసంజ్ఞ విషయంలో తెలుగు వ్యాకరణాల్లో విశేష చర్చ ఉంది. ***'నకారంబు ద్రుతంబు', 'ద్రుతాంతములయిన పదములు ద్రుత ప్రకృతికములు'*** [310] అని బాలవ్యాకర్త '***న'కారాన్ని ద్రుతంగా చెప్పి 'నన్నున్, నాచేతన్' వంటి హల్మాత్ర నకారాంత ఉదాహరణల్ని ద్రుతప్రకృతులుగా పేర్కొన్నాడు. కానీ, ద్రుతకార్యాలను విధించే సందర్భాలలో ('ద్రుతప్రకృతికము మీది పరుషములకు సరళములగు', 'ఆదేశసరళమునకు ముందున్న ద్రుతమునకు బిందు సంశ్లేషములు విభాష నగు', 'ద్రుతంబునకు సరళస్థిరంబులు పరంబులగునపుడు లోప సంశ్లేషంబులు విభాషనగు', 'వర్గయుక్సరళములు పరములగునపుడొకానొకచో ద్రుతమునకు బూర్ణబిందువును గానంబడియెడి', 'అవసానంబునందు ద్రుతస్వరంబునకేని ద్రుతంబున కేని లోపంబు బహుళంబుగా నగు'*** [311] ఉత్వవిశిష్ట నాకారాన్నే (ను) ద్రుతంగా చూపించాడు. ద్రుతప్రకృతికాలమీద ద్రుతాన్ని విధించే సందర్భంలో ***("కొన్ని యెడల ద్రుతంబు మీద నకారంబు గానంబడి యెడి'*** [312]కూడా 'ను' వర్ణాన్నే ద్రుతంగా చెప్పాడు. 'లూట్టుదుజ్జున కొడుతవర్ణంబులు ద్రుతాంతంబులగు' (బాలవ్యా. క్రియా:26) అని సూత్రించి 'మీకు మేలుగలుగుతను...' వంటి ఉదాహరణల్లో 'ను' వర్ణాన్నే ద్రుతంగా చూపించాడు.

'నకారంబ సాధారణంబు ద్రుతంబు' (ప్రౌఢవ్యా. సంజ్ఞా:7) అని సూత్రించి ప్రౌఢవ్యాకర్త ద్రుతసంజ్ఞ ప్రత్యయాగమావ్యయాత్మకమై ఉంటుందని ఉదాహరణల్లో చూపారు. తాను, నేను మొదలైనవాటిలో ఉన్న నకారం ప్రథమావిభక్తి ప్రత్యయ నకారమనీ, ధనమును, వనమునువంటి ఉదాహరణల్లో ఉన్న నకారం ద్వితీయా విభక్తి ప్రత్యయ నకారంగా, చదువుచున్నాను, చదవగలను ల్లోని నకారం తీజ్‌ప్రత్యయనకారంగా, నన్నును లోని నకారంఆగమ నకారంగా, అన్నియును లోని 'ను'ని సముచ్చయార్థకావ్యయంగా వివరించారు.

---

[310] *బా. వ్యా. సంజ్ఞా 11,12*

[311] *బా. వ్యా. సంధి:16-20*

[312] *బా. వ్యా. సంధి :21*

'ద్రుతాభ్యోనః'(ఆం.శ.చిం.) అని సూత్రించిన చింతామణికర్త ఆశయం 'కారం' ద్రుతమని చిన్నయసూరి భావించాడని తలచి ప్రౌఢవ్యాకర్త పై సూత్రీకరణ, వివరణ చేశాడని భావించవచ్చు. కాని, చిన్నయసూరి 'నకారంబు ద్రుతంబు' అని సూత్రించినా ఉత్వవిశిష్టకార ప్రయోగాలనే చూపాడు. చిన్నయసూరి దృష్టిలో కూడా ద్రుతమంటే ఉత్వవిశిష్ట నకారమే! ఈ విషయాన్ని చిన్నయసూరి రచించిన సూత్రాంధ్ర వ్యాకరణంలోని ''విభక్త్యాగమనార్థనుద్రుతః'' అనే సూత్రం బలపరుస్తున్నది.

## 5.4.3.2 ద్రుతం+ శ్వాసనిరుద్ధాలు (Voiceless obstruents)

ద్రుతానికి శ్వాసనిరుద్ధాలు (శ్వాసస్పర్శాలు– క, ట, త, ప, శ్వాస స్పృష్టోష్మలు– చ, జ) పరమైతే అవి నాదాలుగా (గ, డ, ద, బ, జ, ఝ) మారతాయి.

అప్పుడు ద్రుతం పరవర్ణానికి వికల్పంగా సస్థానీయానునాసికం (Homorganic nasal)గా మారుతుంది. ఈ సస్థానీయాను నాసికానికి పూర్వం దీర్ఘాచ్చు ఉంటే అనునాసికం అరసున్నగానూ, హ్రస్వాచ్చు ఉంటే అరసున్నగాగానీ, నిండు సున్నగాగానీ రాయబడుతుంది.

(i) హ్రస్వాచ్పూర్వక 'న్(ఉ) పరవర్ణ సస్థానీయానునాసికంలో (Homorganic nasal)గా మారి నిండుసున్నగా రాయబడిన రూపాలు:

తన్నున్+తనము = తన్నుందనము (రా–3–21)

దుమ్మరన్+పాడిరచి = దుమ్మరంబాడిరచి (రా–3–130)

హాసములన్+చెలువు = హాసములం జెలువు (రా–3–62)

చెల్మిన్+ఇంతులు = చెల్మింతులు (రా–1–133)

(ii) హ్రస్వాచ్పూర్వక 'న్(ఉ)' పరవర్ణ సస్థానీయానునాసికం (Homorganic nasal)గా మారి అరసున్నగా రాయబడిన రూపాలు:

వానిన్+కని = వానిగని (రా–2–73)

కెరలంగన్+ ఊర్పు = కెరలంగనూర్పు (స. సా.3-148)

మణులన్ +తెచ్చి =మణుల దెచ్చి (స. సా. 4-16)

నీవనిన్+చూడు = నీవనిజూడు (రా-2-82)

భయంబున్+చెందు = భయంబు జెందు (రా-3-59)

కన్నులన్+చెక్కుల = కన్నుల జెక్కుల (రా-3-122)

రాలన్+కమ్మలు = రాల గమ్మలు (రా-4-18)

వలవడన్+చెక్కుగొట్టి = వలవడ జెక్కుగొట్టి (రా-4-21)

(iii) దీర్ఘాచ్పూర్వక 'న్(ఉ)' పరవర్ణ సస్థానీయానునాసికంగా (Homorganic nasal)గా మారి అరసున్నగా రాయబడిన రూపాలు:

నేను+పొరుగూరి = నేను బొరుగూరి (రా-1-120)

**లోపించని రూపం:**

తాను+పవళించు = తానుబవళించు (రా-2-20)

నేను+కెమ్మో = నేను గెమ్మో (రా-2-113)

తాను+చెక్కిలి = తానుజెక్కిలి (రా-2-113)

తాను+కౌగిట = తాను గౌగిట (రా-2-113)

(iv) 'న్(ఉ)' పరవర్ణ సస్థానీయాను నాసికం (Homorganic nasal)గా మారని రూపాలూ సాంత్వన కావ్యాలలో ఉన్నాయి.

కంటకమలన్+వని = కంటకమల్వని (రా-3-48)

తిలకములన్+కొనగోళ్ళ = తిలకముల్కొనగోళ్ళ (రా–3–53)

మోమున్+చూడవె = మోమున్జూడవె (రా–1–120)

నాల్కన్+కనియాట = నాల్కగనియాట (రా–1–121)

దగ్గనన్+పరుపు = దగ్గనన్బరుపు (రా–1–133)

## 5.4.3.3 "న్(ఉ)"శ్వాసనిరుద్ధేతర హల్లులు

శ్వాసస్పర్శాలు (క,చ,ట,త,ప) శ్వాస స్పృష్టోష్మలుకాని హల్లు పరమైనపుడు 'న్(ఉ)' వికల్పంగా లోపిస్తుంది.

"న్(ఉ)" లోపించిన రూపాలు:

కలికిన్+పల్గంటికి = కలికి పల్గంటికి (రా–1–135)

మదిన్+వేడుకొంటి = మదివేడుకొంటి (రా–2–72)

అడిగితిన్+మ్రొక్కితి = అడిగితిమ్రొక్కితి (రా–2–72)

తెల్పున్+శౌరితోడ = తెల్పుశౌరితోడ (రా–2–73)

అనుచున్+బొలతి = అనుచు బొలతి (రా–2–76)

మించెన్+సంపెంగలు = మించె సంపెంగలు (రా–2–81)

దూఱున్+బొదలు = దూఱున్బొదలు (రా–2–84)

దానికన్+పొడిచిన = దానికపొడిచిన (రా–3–12)

'ల్' పరవర్ణంగా రావడం *రాధికాసాంత్వనం, సత్యభామాసాంత్వనాలలో* కనిపిస్తుంది.

హరికథల్+వినుల విందుగా = హరికథల్వీనుల విందుగా (రా–1–45)

వారముల్+పేర్మి = వారముల్పేర్మి (రా–2–15)

రాగముల్+పాడితేనే = రాగముల్పాడితేనే (రా–3–14)

మేల్+ కాంతు =మేల్కాంతు (స. సా. 3–54)

మేల్+ కన = మేల్కన (స. సా. 3–69)

రాల్+గరగించు = రాల్గరగించు (రా–3–14)

కలపంబుల్+ఒల్లడో = కలపంబులొల్లడో (రా–3–33)

ప్రాణముల్+నిలుప = ప్రాణముల్నిలుప (రా–3–61)

అఱగొఱల్+నించునో = అఱగొఱల్నించునో (రా–3–69)

సరముల్+గనుపించు = సరముల్గనుపించు (రా–3–115)

ధ్వనుల్+పలికి = ధ్వనుల్పలికి (రా–3–123)

మర్మముల్+దవుల నొక్కి = మర్మముల్దవులనొక్కి (రా–3–130)

సుగంధముల్+కలిపి = సుగంధముల్గొలిపి (రా–3–167)

# 6.ముగింపు

## 6.1 పరిశోధనలో గమనించిన అంశాల క్రోడికరణ (అధ్యాయ విభజనను అనుసరించి)

### మొదటి అధ్యాయం : సాంత్వన కావ్యాలు– వస్తువు :

ఈ అధ్యాయంలో సాంత్వన కావ్యాలు వాటి ఆవిర్భావం, ఈ కావ్యాలు రాయడానికి గల కారణాలు వివరించడం జరిగింది. దక్షిణాంధ్ర యుగానికి సంబంధించిన ఈ మూడు కావ్యాలను ముగ్గురు కవులు (మొదటి కావ్యం *సత్యభామ సాంత్వనం.* దీని రచయిత లింగనముఖి కామేశ్వరకవి(1675). తర్వాత *రాధిక సాంత్వనం* పేరు మీద రెండు కావ్యాలు వెలువడ్డాయి. అందులో ఒకటి సముఖం వెంకట కృష్ణప్ప నాయకుడు రచించిన ఏకాశ్వాస గ్రంథం. రెండవది ముద్దుపళని రచించిన *రాధిక సాంత్వనం (1769-1782).*) వివిధ కాలాలకు, వివిధ రాజుల ఆస్థానాలలో ఉండి రాయడం జరిగింది.

సాంత్వన కవుల జీవితం– వంశకాలదులు, జన్మస్థలం, వారి కవితా వైశిష్ట్యం గురించి, జీవించిన కాలం, కుటుంబపరమైన అంశాలను వివరించాను.

సాంత్వన కవులు ఎన్ని రచనలు చేశారు ? ప్రస్తుతం ఎన్ని కావ్యాలు లభిస్తున్నాయి ? అనే అంశాలను వివరించడం జరిగింది. ఒక్కో రచనలో ఎన్ని ఆశ్వాసాలు, ఒక్కో అశ్వాసంలో ఎన్ని గద్యపద్యాలు, రచన మొత్తంలో ఎన్ని పద్యగద్యలున్నాయో వివరించి, ఆయా కావ్యాల్లోని కథను సంగ్రహంగా వివరించడం జరిగింది.

అంతే కాకుండా సాంత్వన కవుల రచన కాలాన్ని, అవి ఏయే కాలాల్లో రచించబడ్డాయో వివరిస్తూ, ప్రముఖ సాహిత్య చరిత్రకారులు కందకూరి వీరేశలింగం, కోర్లపాటి శ్రీరామమూర్తి, నిడుదవోలు వెంకట రావు, ఆరుద్రగారు ఇచ్చిన వివరాలను కూడా ఆధారాలతో సహా పేర్కొనడం జరిగింది.

## రెండవ అధ్యాయం – సాంత్వన కావ్యాలు : సమకాలీన సమాజం

ఈ ఆధ్యాయంలో దక్షిణాంధ్ర యుగంలోని తంజావూరు, చెంజి, పుదుక్కోట, మైసూరు రాజ్యాలకు సంబంధించిన చారిత్రక నేపథ్యం, ఈ రాజ్యాలను పాలిస్తున్న రాజుల వంశ చరిత్ర, సామంత రాజుల రాజ్యాలను గురించి వివరించడం జరిగింది.

దక్షిణాంధ్రయుగంలోని మతం, హైందవేతరులు, హైందవులు గ్రామ దేవతలు, బ్రహ్మణ ప్రభావం, అన్నదాన మాహత్మ్యం, వైదిక కర్మాచరణ, యజ్ఞయాగాలు– పోషణలు, గో మాహత్మ్యం, దేవాలయ ఉద్ధరణ– దేవతా భక్తి వంటి అంశాలను విశ్లేషించాను.

దక్షిణాంధ్రయుగంలోని ఆహారపు అలవాట్లు, వర్ణ వ్యవస్థ, సాంఘిక వ్యవస్థ, కవుల వేష–భాషలు కనకాభిషేక సత్కారం, కవుల గౌరవం, సమాజంలోని వివిధ వర్గాల, ప్రజల యొక్క వేష భాషలు, సాంఘిక దురాచారాలను ఆధారాలతో సహా వివరించడం జరిగింది.

ఈయుగంలోని సాంస్కృతిక కళారంగ గురించి వివరిస్తూ, దక్షిణాంధ్రయుగంలోని ఆయా రాజ్యాలలోని రాజులు పోషించిన కళలను, నృత్యాలను, జానపద కళారూలను గూర్చి వివరించడం జరిగింది.భౌగోళిక స్వరూపం గురించి, సాంత్వన కవుల సమకాలీన ఆర్థిక వ్యవస్థ, పంటలను వివరించడం జరిగింది.

సాంత్వన కవులకు సమకాలీన కవులు, సాంత్వన కావ్యాలపై పూర్వ కవులు రాసిన ప్రభావం వంటి అంశాలను చాలా విపులంగా వివరించడం జరిగింది.

## మూడవ అధ్యాయం – సాంత్వన కావ్యాలు: కావ్యనిర్మాణాంశాలు

అధ్యాయంలో కావ్యనిర్మాణాంశాలుగా ప్రాచీన ఆలంకారికులు చెప్పిన రసం, ధ్వని, వక్రోక్తి, ఔచిత్యం, అలంకారాలు, గుణాలు, వృత్తులు, రీతులు, పాకాలు, వర్ణనలు వంటి వాటిని వివరించడం జరిగింది.

కావ్యాత్మ ఏది? అనే వాదనలో అలంకారశాస్త్రంలోనే మొదటి అంశమైన రసం గురించి ఈ అధ్యాయంలో మొదట వివరించాను. వాటిలో ఏది అంగిరసం? అన్నదానిపై ప్రాచీన ఆలంకారికులు, ఆధునికంగా జి. వి. సుబ్రహ్మణ్యం వంటివారు చేసిన ప్రతిపాదలను క్రోడీకరించాను. సాంత్వన కవుల రచనలన్నిటిలోనూ వీరరస, శృంగార రసాలు అంగిరస పాత్రను రోషించాయి. మిగిలిన రసాలు అంగరసాలుగా పోషింపబడ్డాయి. వాటిని సాంత్వన కవులు వారి వారి కావ్యాలలో గుర్తించిన అంశాలను విశ్లేషించాను.

వక్రోక్తి, స్వభావోక్తికి మధ్య భేదాన్ని వివరించి, సాంత్వన కవుల కావ్యాలలో వక్రోక్తి ఎలా పరిఢవిల్లిందో వివరించాను. సాంత్వన కవులు తమ కావ్యరచనలలో పాటించిన ఔచిత్యాన్ని, కథతో అన్వయించే అలంకారాలను వివరించాను. గుణాలు, వృత్తులు, రీతులు, పాకాలలో ఉండే ఏక లక్షణాన్ని తెలియజేస్తూ, అవి కావ్యనిర్మాణంలో ఏ విధమైన పాత్రను పోషిస్తాయో, సాంత్వన కవుల రచనలలో ఎటువంటి పాత్రను పోషించాయో వివరించాను. అష్టాదశ వర్ణనలో నగర, సాయంకాల, సూర్యాస్తమయ, వసంతఋతువర్ణన... మొదలైన వాటిని సాంత్వన కవుల రచనలలో గుర్తించి, అవి కథకు ఏవిధంగా బలాన్ని చేకూర్చాయో, వాటిలో ఉండే కవిత్వమాధుర్యం ఏమిటో వివరించాను.

## నాల్గవ అధ్యాయం- వర్ణ విజ్ఞానం (PHONOLOGY)

ఈ అధ్యాయంలో సాంత్వన కవుల రచనల్లో ప్రయోగించబడిన 36 వ్యంజనాలు, (దేశ్యాలు-21, తత్సమాలు-15) స్వరాలు 11గా పరిశోధించి పట్టికలో కూర్చి చూపాను.

ఐ, ఔల ప్రయోగం అనే ఉపవిభాగంలో ఐ, ఔల గురించి భాషావేత్తలు చర్చించిన విషయాలను ప్రస్తావిస్తూ, సాంత్వన కవుల ప్రయోగాలను గుర్తించాను. రేఫ పదాది సంయుక్తతను, ఉపవిభాగాల సహాయంతో ఉదాహరణపూర్వకంగా విశ్లేషించాను. పూర్ణ – అర్థానుస్వారాలను, సాధు కటరేఫలను కూడా విశ్లేషించాను.

వర్ణాలలో భేదకత్వం అనే ఉపవిభాగంలో వ్యంజనాలను, స్వరాలను ప్రయోగించడంలో వర్ణాలను అర్థ భేదాన్ని బట్టి అధ్యయనం చేశాను.

సవర్ణ వ్యాప్తి అనే ఉపవిభాగంలో సవర్ణ, హవర్ణ ప్రయోగాలను క్రోడీకరించాను. వర్ణ వ్యాప్తి అనే ఉపాంశంలో హల్వర్ణ వ్యాప్తిని అంతర్విభాగాలతో వివరిస్తూ, అజ్వర్ణ వ్యాప్తిని కూడా అంతర్విభాగ దృష్ట్యా ఉదాహరణలతో చర్చించాను.

వర్ణాంతరత అనే ఉపవిభాగంలో హ్రస్వ-దీర్ఘ, అచ్చుల గుణంలో, హల్లుల్లో, ద్విత్వం – అద్విరుక్తాల్లో, అచ్చుల్లో వర్ణాంతరతను విశ్లేషించాను. ధ్వని పరిణామంలో పదాది హల్లోపాన్ని, స్వర విశ్లేషాన్ని, వర్ణ వ్యత్యయాన్ని, స్వరాకర్షణని, వర్ణ సమీకరణాన్ని వివరించాను.

## ఐదవ అధ్యాయం–సంధి విజ్ఞానం (MORPHO-PHONEMICS)

ఈ అధ్యాయంలో సంధిని విశ్లేషిస్తూ, సంస్కృత వ్యాకర్తలు చెప్పిన 'సంహిత'ను చర్చించాను. కేతన, పెద్దన, వ్యాకర్తలు, ఆధునిక భాషా శాస్త్రవేత్తలు ఇచ్చిన నిర్వచనాలను ఆంగ్లంలో ఇచ్చిన నిర్వచనాలను ఉటంకించి, వాటి నిరూపణను వివరించాను.

1. అంతస్సంధి,/పదమధ్య సంధి (internal sandhi)

2. బాహ్య సంధి /పదాంత సంధి (external sandhi)

అని రెండుగా విభజించుకున్నాను. బాహ్య సంధిని అచ్సంధి, హల్సంధి అనే విభాగాలు చేసిఉదాహరణలతో వివరించాను.

అచ్సంధి విభాగాన్ని అచ్చు+అచ్చు అంటూ, అత్వ, ఇత్వ, ఉత్వ, ఎత్వ సంధిరూపాలను, అచ్చు+హల్లు అంటూ త్రిక, గసడదవాదేశ సంధి రూపాలను విశ్లేషించాను. పై విశ్లేషణ సంధి జరిగిన, జరగని రూపాల దృష్ట్యా చేయడం జరిగింది.

హల్సంధి విభాగంలో అనుకృత సంధి రూపాలను ధ్వన్యనుకరణ శబ్దాల అనుకృతిని, సంస్కృత శబ్దాల అనుకృతులను, విభాగించుకొని విశ్లేషించాను.

## 6.2 పరిశోధన ఫలితాలు:

### మొదటి అధ్యాయం– సాంత్వన కావ్యాలు : వస్తువు

1. సాంత్వనం పేరుతో మొట్టమొదట కావ్యాలు వెలువడిన యుగం దక్షిణాంధ్ర యుగం.

2. దక్షిణాంధ్ర యుగంలో వెలువడిన సాంత్వన కావ్యాలలో ప్రధాన రసం శృంగార రసం.

3. సాంత్వన కవులలో మొదటి వాడైనా కామేశ్వర అవి మూడు కావ్యాలను రాశారు. అవి: సత్యభామా సాంత్వనం, రుక్మిణి పరిణయం, ధేనుకా మహత్యం . వీటితో పాటు అనేక గేయ కృతులను రాశారు.

రెండవ కవి అయినా సముఖం వేంకట కృష్ణప్ప నాయకుడు నాలుగు కావ్యాలను రాశారు. అవి: జైమిని భారతం, ఆహల్య సంక్రందనం, సారంగధ చరిత్ర, రాధికా సాంత్వనం. ఇందులో జైమిని భారతం, సారంగధ చరిత్ర వచనంలో, ఆహల్య సంక్రందనం, రాధికా సాంత్వనం పద్యంలో రాయబడ్డాయి.

మూడవ కవయిత్రి ముద్దుపళని, రాధికా సాంత్వనం అనే శృంగార కావ్యాన్ని రాసింది.

4. సాంత్వన కవుల రచనలపై పూర్వ కవులు రాసిన కావ్యాల పోకడ కనిపిస్తుంది. మను చరిత్ర, వసు చరిత్ర, కళా పూర్ణోదయం, పారిజాతపహరణం వంటి ప్రబంధాల ప్రభావం కనిపిస్తుంది. ఈ ప్రభావం కథలోనే కాకుండా, శైలిలో, పాత్ర చిత్రణలో అడుగడుగునా ఆ ప్రభావం కనిపిస్తుంది.

### రెండవ అధ్యాయం– సాంత్వన కావ్యాలు: సమకాలీన సమాజం.

5. దక్షిణాంధ్రయుగంలో హిందువులు, హిందుయేతరుల మధ్య(ముస్లిం, పోర్చుగీస్, ఆంగ్లేయులు) వారి మధ్య మరియు హిందువులలో శైవ, వైష్ణవుల మధ్య నిరంతరం మతపరమైన గొడవలు జరుగుతుండేవి.

6. దక్షిణాంధ్రయుగంలోని రాజులందరూ వైదిక కర్మాలను ఆచరించేవారు. ఈ యుగంలో రాజస్థానాల్లో బ్రహ్మణుల ప్రభావం ఎక్కువగా ఉండేది. వైదిక కర్మాచరణంలో భాగంగా అన్నదానం

యజ్ఞ యాగాలు, గోవులను దానం చేయడం దేవాలయాల ఉద్ధరణ వంటి అంశాలను రాజుల చాలా ప్రోత్సహించేవారు

7. ఈ యుగంలో వర్ణ వ్యవస్థ చాలా  బలపడింది. ప్రతి కుల సంఘానికి ఒక పెద్ద ఉండేవారు. కులానికి కులానికి మధ్య ప్రత్యేకమైన కటుబాట్లు ఉండేవి. కుల వృత్తులను ప్రజలందరూ పాటించేవారు. అంతే కాకూండా ఈ యుగంలో అనేక సాంఘిక దురాచారాలుండేవి. స్త్రీలను భోగ వస్తువుగా చూసేవారు. బహు భార్యత్వం అమలులో ఉండేది. కాలంలో ఒక రాజు ఇంకో రాజ్యంపై దండెత్తి, ఆ రాజ్యాన్ని జయించినప్పుడు అతని విజయానికి చిహ్నంగా ఆ రాజ్యంలోని స్త్రీలను చెర పట్టడం, లేదా ఓడిపోయిన రాజుల కుమార్తెలను వివాహం చేసుకునే సాంప్రదాయం ఉండేది. సతి సహగమనం అమలులో ఉండేది. ఈ కాలంలో సమాజంపై కులం గాఢమైన ముద్ర వేయడం వలన  కులం తక్కువవాళ్ళు కవిత్వం రాయకూడదనే సంప్రదాయాలు అమలులో ఉండేది.

8. ఆహార పానియాల విషయంలో ధనకులకు, సామాన్యులకు ఒకే విధంగా ఉండేవి. వరి అన్నం ప్రజలందరి ఉన్నత వర్గాలకు మాత్రమే అందుబాటులో ఉండేది. పేద ప్రజలు కేవలం సజ్జలు, ఉళవలు, జొన్నలను ఆహరంగా తీసుకునేవాళ్ళు. బ్రాహ్మణులు శాఖహారాన్ని ఆహరంగా తీసుకునేవాళ్ళు. 'వరి, అన్నం, చాయపప్పు, తాళింపు, కూరలు, చారు, నెయ్యి, పడపిందెలు, అప్పడాలు, చెరుకు రసాలు, కొబ్బరి నీళ్ళు, ఆవపచ్చళ్ళు, పాయసం, ఊరగాయలు' . ఈ కాలంలో పూటాకుళ్ళ ఇళ్ళు (భోజనశాల) ఉండటం మరో విశేషం.

9. నాయక రాజుల కాలంలో ప్రజలు కాలక్షేపం కోసం అనేక రకాలైన కళారూపాలను, యుద్ధ విన్యాసాలను నిర్వహించేవాళ్ళు. కుస్తీ పోటిలను నిర్వహించడానికి ప్రత్యేకమైన ప్రదేశాలుండేవి. వీటిని 'గరిడిలు' అని పిలిచేవాళ్ళు. పురుషులు కుస్తీ పోటిలో పాల్గొనేవాళ్ళు. ఇందులో గెలిచిన వాళ్ళకు రాజులు, ధనవంతులు, సేనాధిపతులు కనుకలను, పట్టు వస్త్రాలను వీరులకు అందించేవారు. స్త్రీలు పాచికలను ఆడేవారు. పాండిత్యం కల్గినవాళ్ళు వైదికపరమైన కథలను ప్రజలకు వినిపించేవాళ్ళు. పామరులు కళా రూపాలను ప్రదర్శించేవాళ్ళు. ఈ కాలంలో యక్షగాణాల ప్రదర్శన, దొమ్మరుల గారడి విద్యలు, విప్రవినోదుల భాగవత ప్రదర్శన, కూచిపూడి భాగవతుల నాటక ప్రదర్శనలు చాలా విరివిరిగా జరుగుతుండేవి. అరుగులపై చదరంగం, పాచికలను మొదలైన ఆటలను వృద్ధులు, స్త్రీలు ఆడేవారు.

రాజ కుటుంబాలలో వేటను ప్రధాన కాలక్షేపంగా భావించేవారు. జింకలను, పందులను, ఏనుగులను, ఎలుగు బంటి, తోడేళ్ళు వంటి జంతువులను వేటడటం సరదాగా భావించేవారు. ఈ వేటాడిని జంతువులను యుద్ధం సమయంలో తమకు అనుకులంగా ఉపయోగించుకునేవాళ్ళు. ఉత్సవాలు, జాతరలు, పండుగలు వంటి ప్రత్యేక దీనాలలో ప్రజలు అందరు భజనలు, కోలాటాలు, వినోద కార్యక్రమాలను నిర్వహించేవాళ్ళు. పురుషులు కోడి పందాలు, ఎద్దుల పోటిలు, పొట్టేళ్ళ పందేళ్ళను సంప్రదాయంలో భాగంగా నిర్వహించేవాళ్ళు.

10. వేశ్యలపై గణాఛారి వృత్తి పన్ను వసూలు చేసేవారు. రాజ్యంలో 12 వేల మంది రక్షకభటులకు ఈ వేశ్య వృత్తి ద్వారా వచ్చే పన్నులతో జీతాలు చెల్లించేవారు. ఎక్కువ మంది వేశ్యలను ఉంచుకోవడం, ఈ కాలంలోని పురుషులు మగతనంగా భావించేవాళ్ళు.

11. దక్షిణాంధ్ర యుగంలోని రాజులు చాలా వరకు పరిపాలన విషయంలో విజయనగర రాజులు ఆచరించిన విధానాలనే అవలంభించారు. ప్రజల ముఖ్య వృత్తి వ్యవసాయం. విశాలమైన పంటల సేద్యానికి అడవులను నరికి వ్యవసాయం చేసేవారు. వ్యవసాయానికి అనుకూలంగా చెరువులను త్రవ్వించేవారు. సాధారణంగా వ్యవసాయానికి సంబంధించిన పరిశ్రమలు ప్రతి గ్రామంలో ఉండేవి. నూనే, బెల్లం, వస్త్ర పరిశ్రమ, అత్తరు పరిశ్రమలుండేవి. స్త్రీలు రత్నాలపై నూలు వడికేవారు. సాలే, పద్మాశాలిలు, మాల కులాల వాళ్ళు నేతి వృత్తి చేస్తుండేవాళ్ళు. గొల్ల, కురుమ, కంబళ్ళు నేస్తుండేవాళ్ళు. నీలి మందును చాలా వరకు ఉత్పత్తి చేస్తుండేవాళ్ళు.

12. దక్షిణాంధ్రయుగంలో ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. నిరంతరం పంటలను పండించడం వలన ప్రజలు ఏదో ఒక వృత్తిలో నిమజ్నులై ఉండేవాళ్ళు. నిమ్మ, అరటి, మామిడి, జామ, కొబ్బరి తోటలను చాలా విరివిగా పెంచేవాళ్ళు. జొన్నలు, చెరకు, నువ్వులు, పెసలు, వరి, ఆముదాలు, వేరుశెనగ, మినుములు, రాగులు సంపెంగాలు, రాజనాలు, కుసుమలు, తీగ మల్లెలు, ఖర్జురాలు మొదలైన పంటలను పండించేవాళ్ళు. ఉన్నత వర్గాలకు చెందినవారు వరి అన్నానికే అధిక ప్రాధాన్యతను ఇచ్చేవారు.

13. సాంత్వన కావ్యాలు రాసిన కవులు ముగ్గురు మూడు కాలాలకు చెందిన వాళ్ళు. వీళ్ళకు సమకాలీన కవులున్నారు. మొదటగా సత్యభామా సాంత్వనం రాసిన లింగానముఖి కామేశ్వర కవికి గణపవరపు వేంకటకవిని, వెంకటకవి, తంజావూరును పాలించిన విజయ రాఘవనాయకుడు,

చెంగల్వ కాళకవి, కోనేరు దీక్షిత చంద్రుడు, పురుషోత్తమ దీక్షితులు, కామరసు వేంకటపతి సోమయాజి, పసుపులేటి రంగాజమ్మ, నారయణ తీర్థులు, సిద్ధేంద్రయోగి, పెద్ధదాసు, కంచర్ల గోపన్న, పైడిపాటి వేంకటనరసయ్య, పొనుగోటి జగన్నాథరాయలు, కట్ట వరదరాజు మొదలైనవారు ముఖ్యులు.

సాంత్వన కవులలో రెండవ కవి సముఖం వెంకటకృష్ణప్ప నాయకుడు. ఇతనికి సమకాలీకులుగా విజయరంగ చొక్కనాథుడు, శేషం వేంకటపతి, పుణిగె కృష్ణకవీంద్రుడు, కుందూర్తి వేంకటచల కవి, రేవూరి అనంతయ్య, బద్ధెపూడి ఎర్రభూపతి, వెలగపూడి కృష్ణయామాత్యుడు, వెలిదండ్ల అళఘరి కవి, తిరుమల కవి, శాహాజీ, ఆంధ్రపాణినిగా పేరు పొందిన నివర్తి శేషచల కవి, తుక్కొజి, బలభద్రకవి, కంఠీరవరాజు, కళువె వీరరాజు, ఎరపాటి ఎర్రన్న, కనుపర్తి అబ్బయ్య మొదలైన వారు ముఖ్యులు.

సాంత్వన కవులలో మూడవ రచయిత కవయిత్రి ముద్దుపళని. ఈమెకు సమకాలీకులుగా ఆలూరి కుప్పనకవి, కస్తూరి రంగ కవి, నెల్లూరి వీర రాఘవ కవి, భాస్కర వేంకటచల కవి, హోసూరి సాకమ్మ, పుదుక్కోట రాజు రాయరఘునాథరాజు, నుదురుపాటి వెంకన్న, నవనప్ప, వెలిదండ్ల వెంకటపతి మొదలైన వారు ముఖ్యులు.

## మూడవ అధ్యాయం – సాంత్వన కావ్యాలు – కావ్య నిర్మాణాంశాలు

14. ప్రాచీన కావ్య సంప్రదాయాలైన రసం, చమత్కారం, గుణం, రీతి, పాకం వంటి వాటిని సాంత్వన కవులు తమ రచనల్లో ప్రయోగించిన విధానాన్ని గుర్తించాను. (చూ. 3.0)

15. ఆలంకారికులు గుర్తించిన నవ రస సంప్రదాయంలో సాంత్వన కవులు అద్భుతం, శాంతం, శృంగారం, కరుణ రసాలను తన రచనల్లో ప్రయోగించినట్లు గుర్తించాను. (చూ.3.3.4)

16. సాంత్వన కవుల రచనల్లో శబ్ద– అర్థ అలంకారాల ప్రస్తావన మెండుగా ఉంది. ఛేకానుప్రాస, లాటాను వృత్యాను, అంత్యానుప్రాస, యమకం వంటి శబ్ద అలంకారాలను, ఉపమ, రూపక, ఉత్ప్రేక్ష, శ్లేష, అతిశయోక్తి, భ్రాంతి మదం వంటి అర్థ అలంకారాలను రచనల్లో ప్రయోగించారని గుర్తించాను. (చూ. 3.3.5)

17. శృంగార రసం ప్రధానంగా రాయబడిన రచనల్లో సత్యభామా సాంత్వనం, రాధికా సాంత్వనం నాలుగు (ఆశ్వాసాలు) వంటి రచనలు ముఖ్యమైనవి. ఇది వాటి ఇతివృత్తాన్ని బట్టి నిరూపించబడింది. (చూ. 3.5)

18. సాంత్వన కవులు తమ రచనల్లో ప్రాచీన సంప్రదాయమైన వృత్తులను ప్రయోగించాడు. కైశికి, ఆరభటి, సాత్వతి, భారతి వంటి వృత్తులు రచయిత ప్రయోగించాడు. (చూ.3.3.7)

## నాల్గవ అధ్యాయం – సాంత్వన కావ్యాలు: వర్ణ విజ్ఞానం

19. సాంత్వన కవుల రచనల్లో దేశ్య, తత్సమ పద భూయిష్టమైన వర్ణాలను గుర్తించి, వాటిలో వ్యంజనాలకు, స్వరాలకు పట్టిక కూర్చాను. గుర్తించిన మొత్తం వర్ణాలు (వ్యంజనాలు – 36, స్వరాలు – 11)

20. వర్ణాలలో భేదకత్వం తెలుపుతూ వ్యంజనాలలో –కగ, –కఖ, –కగ, –గగ, –చజ... వంటి వాటితో ప్రయోగించబడిన పదాలనూ, స్వరాలలో – అఆ, –అఇ, –అట... వంటి వాటితో ప్రయోగించబడిన పదాలను సాంత్వన కవుల రచనల్లో గుర్తించాను. (చూ. 4.8)

21. వర్ణవ్యాప్తిలో హల్వర్ణ వ్యాప్తిని పదాది, పదమధ్య, పదాంత వర్ణాలను 'ఙ, ఴ' అనే హల్లులు మినహా మిగిలిన వర్ణ ప్రయోగాలను రచనల్లో పరిశోధించాను (చూ. 5.10)

22. సాంత్వన కవుల రచనల్లో మూడు హల్లుల సంయుక్తత పాటించబడింది (ణ+డ+ల: గోటియేండ్లు)

23. వర్ణాంతరాలలో హల్లుల ప్రయోగంలో ద్విత్వ అద్విరుక్త అంతరతను సాంత్వన కవుల రచనల్లో కింది విధంగా గుర్తించాను (చూ.4 11.3.1)

ఉదా: –ల్ల/ల> ఘల్లు– ఘలు

న్న/ న > నిన్ను– నిను మొదలైనవి.

24. అచ్చులలో వర్ణాంతరతలో – ఐ/ఎల అంతరతనూ, ఆయి/ఐల అంతరతనూ, –అవు/ ఔల

అంతరతలను ఉదాహరణలతో ప్రస్తావించాను. ఇంకా సానునాసిక/నిరనునాసిక అంతరతను (మునుఁ / మును, నాయంబుఁ / నాయంబు) గుర్తించాను. (చూ.4.11.4)

25. ధ్వని పరిణామంలో పదమధ్యాక్షరచ్యుతి (విడువకు విడకు) పదాదిలోని హల్లోపాన్ని (చీల్చి జీల్చు, తెల్ప  దెల్ప) పదమధ్య స్వరలోపం (కనుఁగొని కన్గొని)  స్వరాకర్షణ (నొక్క నొక్కి) అక్షరాధిక్యతను (ధరించి ధరియించి) వంటి వాటిని గుర్తించి ఉదాహరణలతో సమన్వయించాను. (చూ.311)

## ఐదవ అధ్యాయం – సాంత్వన కావ్యాలు: సంధి విజ్ఞానం

26. సంధులను, అచ్చంధి, బాహ్య సంధి అని రెండు రకాలుగా విభజించాను. బాహ్య సంధిని అచ్చంధి. హల్సంధి అని రెండుగా విభజించి వీటిలో తిరిగి అచ్చంధిని (అచ్చు+అచ్చు), అచ్చు + హల్లు అని, హల్సంధిని హల్లు+హల్లు, హల్లు+ అచ్చు అని విభజించి సాంత్వన కవుల రచనలలోని సంధి రూపాలతో అన్వయించడం జరిగింది. (చూ.5.1.4.2)

27. అత్వ సంధిలో స్త్రీవాచక శబ్దాంత అకారానికి లోపం రాక యడాగమం వచ్చిన రూపాలు |

భామయిట్లనియె సాంత్వన కవుల రచనల్లో ఉన్నాయి. (భామ+ఇట్లనియ (చూ 5.3 14)

28. ఇత్వ సంధిలో సాంత్వన కవుల రచనల్లో సంధి జరగక యడాగమం వచ్చిన రూపాలను

(తేనెయంట, ఆరుదేయన్నగ) రూపాలను ప్రయోగించడం జరిగింది. (చూ.5.3.1.6)

29. ఊష్మ, రేఫలు పరమైనప్పుడు త్రికసంధిలో సంధి జరగని రూపాలు సాంత్వన కవుల రచనల్లో ఉన్నాయి. (చూ.5.3.3) విశేషణాలకు, గసడదవలు రావడం సమాసాలకు ద్వంద్వ క్రియా పదాలమీద సాంత్వన కవుల రచనల్లో ఉన్నాయి. అవ్యయాల మీద కూడా సంధి జరిగిన, జరగని రూపాలు (ఏమిసేత, ఏమిసేసి) సాంత్వన కవుల రచనల్లో ఉన్నాయి. (చూ.5.3.4.1)

30. అజాది పదం పరమైనప్పుడు ఉదంత గుణవాచక విశేషణం మీద 'ట్' రూపాలు (చిగురు+ఆకు)

సాంత్వన కవుల రచనల్లో ఉన్నాయి. (చూ.5.3.6)

31. సాంత్వన కవుల రచనల్లో హల్లుకి + అచ్చుకి మధ్య సంధి చేసిన రూపాలు (మొక్కనేలయా, దూఅనేల) అరుదుగా ప్రయోగించబడ్డాయి. (చూ.5.5)

32. అనుకృతి పదాలను సంధిలో ధ్వన్యనుకరణ, సంస్కృత శబ్దాల అనుకృతి ద్వారా విభజించి అన్వయం చేశాను. (చూ.5.4.2)

# ౭.ఆకార గ్రంథాలు


- ఆరుద్ర. 2004. ***సమగ్రాంధ్ర సాహిత్యం* (2వ సంపుటం)**. హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.
- ఆరుద్ర. 2015. **ముద్దుపళని, *రాధికా సాంత్వనం***. హైదరాబాదు: ఎమెస్కో బుక్స్.
- అప్పకవి, కాకునూరి. 1958. ***అప్పకవీయము***. మద్రాసు: వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్
- అహోబలుడు. 1965. ***అహోబలపండితీయమ్*** . హైదరాబాదు : ఆంధ్రరచయితల సంఘం 1965
- కృష్ణమూర్తి, భద్రిరాజు. 2014. ***తెలుగు భాషా చరిత్ర***. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.
- కృష్ణమూర్తి, భద్రిరాజు. 1962, 1974. ***మాండలికవృత్తిపదకోశం***, మొదటి భాగం: వ్యవసాయం. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్యాకాడమీ
- కృష్ణమూర్తి, భద్రిరాజు. 1971. ***మాండలికవృత్తిపదకోశం.*** రెండోభాగం: చేనేత హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్యాకాడమీ
- కుసుమాబాయి, కె. 2001. ***నాయక రాజుల చరిత్ర- కళా సంస్కృతి.*** హైదరాబాదు: కావ్యశ్రీ గ్రాఫిక్స్
- కృష్ణమూర్తి, భద్రిరాజు. 2010. ***భాష – సమాజం – సంస్కృతి***. హైదరాబాదు: నీల్కమల్ పబ్లికేషన్స్.
- కృష్ణారావు, వై. 1986. ***తెలుగు సాహిత్య చరిత్ర***. హైదరాబాదు: తెలుగు అకాడమి.
- కామేశ్వరరావు, ఎల్. ఆర్. 1987. ***మహాకవి రఘునాథభూపాలుడు***: హైద్రాబాదు: గాయత్రి ఆర్ట్ ప్రింటర్స్

- కేతన, మూలఘటిక. 1949. ***ఆంధ్రభాషాభూషణము.*** మద్రాసు: వావిళ్ళ రామస్వామి . శాస్త్రులు అండ్ సన్స్,
- క్రిష్ణారెడ్డి, మర్రి. 2006. ***చతుర్వేద సంహిత***. వైదిక సాహిత్య ప్రచార సంహిత: హైదరాబాదు.
- గణపతి శాస్త్రి, పిలకా. 2012. ***శ్రీ కృష్ణభాగవతము*** (మొదటి భాగం) పోతన కృతము. ఎమెస్కో బుక్స్: హైదరాబాదు.
- గణపతి శాస్త్రి, చర్ల. 2000. ***సాహిత్య దర్శనము***: లలితా ప్రెస్: హైదరాబాదు.
- గురుమూర్తిశాస్త్రి, రావిపాటి. 1951. ***తెలుగు వ్యాకరణము***. మద్రాసు: వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్
- గోపాలకృష్ణరావు, కే. 1968. ***తెలుగుపై ఉర్దూపారసీకముల ప్రభావము***. హైదరాబాదు :ఆంధ్రసారస్వత పరిషత్తు
- చిన్నయసూరి, పరవస్తు. 1950. ***బాలవ్యాకరణము.*** మద్రాసు: వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్
- జయ రాములు, బి. 1992. ***సాంత్వన కావ్యాలు – శృంగార నాయికలు***. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన యం. ఫిల్. పరిశోధన వ్యాసం.
- నాగయ్య, జి. 2009. ***తెలుగు సాహిత్య సమీక్ష***. తిరుపతి: నవ్య పరిశోధక ప్రచురణ.
- నాగరాజు, పాటూరి.1991. ***ప్రబంధ సాహిత్యం– పురాణ విమర్శ***. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం.
- నారాయణరావు, చిలుకూరి. 1937. ***ఆంధ్రభాషాచరిత్రము.*** 1 , 2 సంపుటాలు. వాల్తేరు: ఆంధ్రవిశ్వకళాపరిషత్తు
- నన్నయ. 1970 , 71. ***శ్రీమదాంధ్ర మహాభారతము.*** హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
- నన్నయ. 1956. ***ఆంధ్రశబ్దచింతామణి***. మద్రాసు: వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్

- నన్నెచోడుడు. 1968. ***కుమారసంభవము*** . హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
- తిక్కన, కొట్టరువు. ***శ్రీమదాంధ్రమహాభారతము.*** మద్రాసు: వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్
- తిక్కన, కొట్టరువు. 1968. ***నిర్వచనోత్తరరామాయణము.*** హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
- తెలుగుభాషాసమితి. 1979. ***తెలుగు విజ్ఞానసర్వస్వము.*** 14 వ సంపుటం. లలితకళలు. హైదరాబాద్
- దక్షిణామూర్తి, పోరంకి. 1992. ***మాండలికవృత్తిపదకోశం. మేదర సంబంధిత వృత్తులు***. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
- దొణప్ప, తూమాటి. 1991 ***మాండలి కవృత్తిపదకోశం.*** మూడోభాగం: మత్స్యపరిశ్రమ హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
- దొణప్ప, తూమాటి. 1972 ***భాషాచారిత్రకవ్యాసావళి.*** హైదరాబాదు : ఆంధ్రసారస్వత పరిషత్తు
- పవన్ కుమార్, పమ్మి. 2003. ***కట్టా వరదరాజు ద్విపద రామాయణం: భాషా పరిశీలన.*** హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం.
- ప్రతాపరెడ్డి, సురవరం. 2015. ***ఆంధ్రుల సాంఘిక చరిత్ర***. విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్
- పద్మనాభ స్వామి, యామిజాల.1984. ***శ్రీ మహాభాగవతం***. పోతనకృతి (తృతీయ భాగం) మచిలిపట్టణము: త్రివేణి పబ్లిషర్స్ ప్రైవేట్ లిమిటెడ్
- పోతన, బమ్మెర. 1964. ***శ్రీమదాంధ్రమహాభాగవతము***. హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
- పెద్దన, విన్నకోట. 1972. ***కావ్యాలంకారచూడామణి***. మద్రాసు: వేదము వేంకట రాయశాస్త్రి అండ్ బ్రదర్స్

- పిచ్చయ్యశాస్త్రి, దీపాల. 1927 ***చాటుపద్యరత్నాకరము*** (మొదటి ప్రచురణ 1917 ). చెన్నపురి కలానిధిగ్రంథమాల. (పునర్ముద్రణ 1961 )
- ప్రభాకర శాస్త్రి, వేటూరి.1988. ***క్రీడాభిరామము.*** (వినుకొండ వల్లభరాయుని కృతము) హైదరాబాదు: మణిమంజరి ప్రచురణ
- ప్రభాకరశాస్త్రి, వేటూరి. 1952. ***చాటుపద్యమణిమంజరి***. హైదరాబాదు: మణిమంజరి ప్రచురణలు
- బాల గంగాధరరావు, యార్లగడ్డ. 2011. ***ముద్దుపళని రాధికా సాంత్వనం ( వచనం– కావ్యం– వ్యాఖ్యానం.)*** విజయవాడ: శ్రీ శ్రీ ప్రింటర్స్
- మాధవ రామశాస్త్రి, శ్రీ జమ్ములమడక. 1955. ***రస గంగాధరమణి.*** గుంటూరు: శ్రీ కైలాస ముద్రణాలయం
- రంగాచార్యులు, చెల్లనచెర్ల. 2005. ***ప్రతాప రుద్రయ శోభూషనము***. హైదరాబాదు : వాగ్దేవి ప్రింటర్స్
- రమణారెడ్డి, కె. వి. 1969. ***మహోదయం.*** విజయవాడ : విశాలాంధ్ర ప్రచురణాలయం
- రామకృష్ణమాచార్య, నండూరి. 2006. ***కవిత్రయ విరచిత శ్రీ మదాంధ్రమహాభారతము***. తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానం
- రామారావు, చేకూరి. 1970 ***తెలుగులో బహువచనరూపనిష్పత్తి*** . భారతి
- రామారావు, చేకూరి. 1973. ***తెలుగులో అసమాపకక్రియ: క్త్వార్థకం*** ఆంధ్రపత్రిక, సంవత్సరాది ప్రత్యేక సంచిక
- రాధాకృష్ణ, బూదరాజు. 1971. ***ప్రాచీనాంధ్రశాసనాలు*** ( పీఠిక: సంగ్రహభాషాచరిత్ర ) హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
- రాధాకృష్ణ, బూదరాజు. 1971. ***తెలుగు మాండలికాలు: కరీంనగర్ జిల్లా*** . హైదరాబాదు :తెలుగు అకాడమీ

- రామారావు, చేకూరి. 1975. ***తెలుగువాక్యం.*** హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
- రెడ్డి, జి. ఎన్.1976. ***మాండలికవృత్తిపదకోశం, ఐదోభాగం – కుమ్మరం.*** హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
- రామరాజభూషణుడు. 2013. ***కావ్యాలంకార సంగ్రహము***. హైదరాబాదు: సాయిలిఖిత ప్రింటర్స్
- రామారావు, ఎస్వీ. 2012. ***తెలుగు సాహిత్య చరిత్ర.*** హైదరాబాదు: పసిడి ప్రచురణలు.
- రాధాకృష్ణ, బూదరాజు.1997. ***మాండలికవృత్తిపదకోశం – హస్తకళలు.*** హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్యాకాడమీ
- . రామచంద్ర, తిరుమల. 1957. ***మనలిపి పుట్టుపూర్వోత్తరాలు.*** బెజవాడ : విశాలాంధ్ర ప్రచురణాలయం
- రామకృష్ణయ్య, కోరాడ. 1930. ***ద్రావిడభాషలు, సంధి.*** భారతి
- రామయ్య, జయంతి. 24.158–162. ***ప్రాచీనాంధ్రశాసనచతుష్టము.*** ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక. కాకినాడ : ఆంధ్రసాహిత్య పరిషత్తు
- రామకృష్ణశాస్త్రి, శిష్టా ఆంధ్రులు. 1953. ***తెనుగులు: వారి మూలభాషాదేశములు.*** భారతి
- లక్ష్మీకాంతం, పింగళి. 199*8.* ***ఆంధ్ర సాహిత్య చరిత్ర.*** హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లికేషన్స్.
- లక్ష్మీకాంత శాస్త్రి, శిష్ట్లా. 1981. ***తంజావూరు తెలుగు కవులు***. మద్రాస్: శ్రీ అరుణ బుక్ హౌస్.
- లక్ష్మీ రంజనం, ఖండవల్లి.2009. ***ఆంధ్రుల చరిత్ర సంస్కృతి***. హైదరాబాదు: టంగుటూరు పబ్లికేషింగ్ హౌస్.
- వెంకటరావు, నిడదవోలు. 1978. ***దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం.*** మద్రాసు: మద్రాస్ విశ్వ విద్యాలయం.
- వేంకటరామమూర్తి, గిడుగు. 1958 ***వ్యాసావళి( మొదటి ముద్రణ 1933 ).*** విజయవాడ : విశాలాంధ్రప్రచురణాలయం

- వేంకటావధాని, దివాకర్ల. 2009. ***ఆంధ్ర వాఙ్మయ చరిత్ర.*** హైదరాబాదు: ఆంధ్ర సాహిత్య పరిషత్తు.
- వెంకటరమణయ్య, నేలటూరు.1980. ***దాక్షిణాత్యాంధ్ర సాహిత్యం.*** మదరాసు: వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్.
- వేంకటరామమూర్తి, గిడుగు.1958. ***బాలకవిశరణ్యం*** (మొదటి ముద్రణ 1933 ). విజయవాడ: విశాలాంధ్రప్రచురణాలయం
- విశ్వనాథనాయకుని స్థానాపతి. ***రాయవాచకము*** (16 శతాబ్ది) . హైదరాబాదు: ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ
- వేంకటరాయ శాస్త్రి, వేదం.1992. ***మేఘసందేశం.*** (మహాకవి కాళిదాసు ప్రణీతము) మద్రాసు: వేదం వెంకటరాయ శాస్త్రి అండ్ బ్రదర్స్.
- వెంకట రామ నరసింహం, కాకర్ల.1979. ***సాహిత్య దర్శనము***. విజయవాడ: క్వాలిటీ పబ్లిషర్స్
- వెంకటావధాని, దివాకర్ల. 2013. ***సాహిత్య సోపానములు***. హైదరాబాదు: కర్షక ఆర్ట్ ప్రింటర్స్.
- వేంకట మురళి కృష్ణ, పోచనపేద్ది. 1998. ***కావ్యాలంకార సంగ్రాహము***. రాజమండ్రి: రోహిణి పబ్లికేషన్స్
- సుబ్రహ్మణ్యం, జి.వి. 1980. ***రసోల్లాసము.*** హైదరాబాదు: శ్రీ మాధచి ఆర్ట్ ప్రింటర్స్
- సుశీల, టి. 1979. ***ఆంధ్ర ద్విపద సాహిత్య చరిత్ర.*** హైదరాబాదు: ప్రగతి గీతా ప్రెస్
- సూర్య నారాయణ శాస్త్రి, సన్నిదానం. 2013. ***కావ్యాలంకార సంగ్రహం***. (నరసభూపాలీయం) విజయవాడ: సాహితి ప్రచురణలు
- శ్రీ రామచంద్రుడు, పుల్లెల.2007. ***ధ్వన్యాలోకము***. బాలనందిని వ్యాఖ్య. హైదరాబాదు: శ్రీ జయలక్ష్మి పబ్లిషర్స్.
- శ్రీ వేంకట సుబ్బయ్య, ధరణికోట.1963. ***రసగంగాధరము***. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

- శ్రీ రామ అప్పారావు, పోణంగి. 2000. ***నాట్యశాస్త్రము.*** హైదరాబాదు: వెంకట్రామ పేపర్ లిమిటెడ్
- శ్రీరామమూర్తి, కోర్లపాటి. 1996. ***తెలుగు సాహిత్య చరిత్ర***. విశాఖ పట్టణం: రమణ శ్రీ ప్రచురణ.
- సుబ్రహ్మణ్యం, పి.యస్. 1997. ***ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు.*** హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.
- సుజాతా రెడ్డి, ముదిగంటి. నవంబర్ 2004. ***తెలుగు సాహిత్య చరిత్ర (చారిత్రక సామాజిక నేపథ్యంలో).*** హైదరాబాదు: రోహిణి పబ్లికేషన్స్.
- సత్యనారాయణ, కంభంపాటి. 2008. ***ఆంధ్రుల సంస్కృతి– చరిత్ర2.*** హైదరాబాదు: హైదరాబాదు బుక్ ట్రస్ట్.(అనుపమ ప్రింటర్స్).
- హనుమంతరావు, ముప్పాళ్ళ. డిసెంబర్ 2001. ***సమగ్ర ఆంధ్రదేశ చరిత్ర– సంస్కృతి (1323–1724).*** హైదరాబాదు: కమలా పబ్లికేషన్స్.

**ఆకరాలు : నిఘంటువులు.**

- *ఆంధ్ర భారతి* తెలుగు నిఘంటువు అంతర్జాలం నిఘంటువు.
- రెడ్డి, జి. ఎన్. 1976. *మాండలిక వృత్తి పదకోశం*. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ.
- రెడ్డి, జి.ఎన్. 2016. *తెలుగు పర్యాయ పదనిఘంటువు*. హైదరాబాదు ప్రగతి పబ్లిషర్స్.
- లంకసాని, చక్రధరరావు. 1978. *తెలుగు వ్యుత్పత్తి పదకోశం* (మొదటి సంపుటం). విశాఖపట్నం: ఆంధ్ర విశ్వకళా పరిషన్ముద్రణం.
- *శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు*. 1988. హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం.
- *శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు*. 1982, హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం.
- శ్రీనివాసరావు, వేమూరి. 2012. *పూర్వగాథాలహరి*. ఏలూరు: వెంకట్రామ అండ్ కో పబ్లిషర్స్.

- సీతారామాచార్యులు, బి. 2016. *శబ్దరత్నాకరము*. హైదరాబాదు: ఎమెస్కో బుక్స్.

## ఆకరాలు : అంతర్జాల మాధ్యమం

- అప్పకవి. కాకునూరి. 1972. *అప్పకవీయము.* మదరాసు: వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్
- *ఆంధ్ర భారతి* తెలుగు నిఘంటువు అంతర్జాలం నిఘంటువు.
- తిక్కన. 1916. *నిర్వచనోత్తర రామాయణం*. చెన్నపురి: వావిళ్ళరామస్వామి అండ్ సన్స్.
- నాగభూషణరావు, కాలేపు. శేషతల్పశాయి, వాడపల్లి. అంధ్ర భారతి నిఘంటుశోధన.
- మృత్యుంజయరావు, జొన్నలగడ్డ. 1994. *నన్నెచోడదేవకృత కుమారసంభవము*. హైదరాబాదు: తెలుగు విశ్వద్యాలయం.
- సీతారామాచార్యులు, బహుజనపల్లి. 1999. *ప్రౌఢవ్యాకరణం.* హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

## ఆకరాలు : ENGLISH

- 91. Hockett, Charles F. 1958. A Course in Modern Linguistics. New York: The Macmillian Company.
- 92. Kittel, F. 1984. A Kannada Educational Services.
- 93. Krishnamurti, Bh. 1972. Telugu Verbal Bases. Delhi: Motilal Banarsidas.
- 94. Trask, R.L. 1999. Key Concepts in Language and Linguistics. New York: Routledge.

# అనుబంధం–1 ప్రచురించిన పరిశోధన పత్రాలు

భావవీణ ప్రత్యేక సంచిక

టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
కందుకూరు ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా

&

కె.ఆర్.కె. ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
అద్దంకి, బాపట్ల జిల్లా

అంతర్జాతీయ సదస్సు

# తెలుగు సాహిత్యం - విభిన్న ప్రక్రియలు, ధోరణులు

తేదీలు 24, 25 ఆగష్టు 2022

International Journal of Telugu Literary, Culture and Language Studies
Vol. 19-Issue-08 SPL.Edition-Monthly-August, 2022-ISSN No.2456-4702

నిర్వహణ :
ఇరు కళాశాలల తెలుగు శాఖలు

# CONTENTS (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | "ఆధునిక తెలుగు కవిత్వ వికాసం - ధోరణులు" | రాధిక మంగిపూడి | 18 |
| 2. | "పౌరాణిక, చారిత్రక నాటకాలు - చలం విలక్షణ దృష్టికోణం" | డా॥ ఇరపని మాధవి | 21 |
| 3. | "తెలుగు సాహిత్యం - విభిన్న ప్రక్రియలు" | డా॥ రేవూరు అనంత పద్మనాభరావు | 31 |
| 4. | చిత్తూరు కథా సాహిత్యం | ఆచార్య ఎం.రామనాథం నాయుడు | 34 |
| 5. | మాండలిక కథా సాహిత్యం | డా॥ కొమ్మనబోయిన సుజాత | 39 |
| 6. | రంగనాయకమ్మ నవలల్లో స్త్రీ పాత్రలు | డా॥ చిలకా అనిత | 43 |
| 7. | "సినిమాలు, సీరియళ్ళలో బాలల సమస్యల చిత్రణ" | షేక్ షానాజ్ బేగం | 50 |
| 8. | స్త్రీవాదం | డా॥ గుంటుపల్లి గౌరి | 56 |
| 9. | ఆముక్తమాల్యద-వర్ణనా వైశిష్ట్యం | డా. నల్లపనేని విజయలక్ష్మి | 61 |
| 10. | ఆనందమే అందం - హాస్యం | పరుచూరి విజయలక్ష్మి | 66 |
| 11. | అన్నమాచార్య సంకీర్తనల్లో మానవహక్కుల పరిశీలన | డా॥ డి. ధాత్రికుమారి | 70 |
| 12. | అస్తిత్వవాద నవలలు - అధీరనాయకులు | డా.టి. జాన్‌కిరణ్‌బాబు | 75 |
| 13. | శ్రీ గుర్రం జాషువా ఖండకావ్యాలు - భారతీయత | డా॥ పైడిపాటి ఉమానాథ శర్మ | 80 |
| 14. | ఆధునిక కవిత్వం - వివిధ ఉద్యమాలు | డా. బి. సరస్వతి | 86 |
| 15. | అజంతా 'స్వప్నలిపి' - సహస్రముఖీనత | డా॥ పి. విజయకుమార్ | 90 |
| 16. | దళితవాద సాహిత్యధోరణులు-పరిశీలన | డా॥ టి. వెంకటస్వామి | 98 |
| 17. | ధిక్కార స్వరం 'దిగంబర కవిత్వం' | భమిడిపాటి గౌరీ శంకర్ | 104 |
| 18. | తెలుగు సాహిత్య ప్రస్థానం నన్నయ నుండి నేటివరకు | డా॥ కపిల భారతి | 108 |
| 19. | ఇతి బాధల్లో కలసి నడిచే స్నేహం | డా. మెండా దేవానంద్ కుమార్ | 110 |
| 20. | రాట్నవి బ్రహ్మపత్రము - విభిన్నధోరణి | డా॥ సి. నర్సింహులు | 114 |
| 21. | సీమ కథలు - విద్యావిధానం | కె. గీత | 118 |
| 22. | ప్రాచీన సాహిత్యం చదవాలా? ఎందుకు? | డా॥ పి.ఎ. సత్యనారాయణ | 123 |
| 23. | 'వందేళ్ల కథకు వందనాలు' కథలు - శిల్ప వైవిధ్యం | మళ్ళా పెంచల ప్రసాద్ | 126 |
| 24. | దక్షిణాంధ్ర యుగంలోని వర్ణ వ్యవస్థ | వై. శివకుమార్ | 131 |
| 25. | శ్రీకాళహస్తి మాహాత్మ్యం - పాత్రల వైశిష్ట్యం | డా॥ఎం.లక్ష్మయ్య | 134 |
| 26. | ధూర్జటి మాధురీ మహిమ - శ్రీకాళహస్తీశ్వర శతకం | డా॥ అడపా కేదారి | 138 |
| 27. | తెలుగువీరుల శౌర్యపరాక్రమాలకు ప్రతీక 'ఓరుగల్లు-వీరగల్లు' | తంగి ఓగేశ్వరరావు | 143 |
| 28. | "బోయి భీమన్న రాభీలు - పరిశీలన" | రుద్రపాక జితేంద్రకుమార్ | 150 |
| 29. | తెరచాటు - సాంఘిక నాటకం | డా. జూరెడ్డి నిర్మల | 153 |
| 30. | సమసమాజ స్థాపనకు ఆలంబన అభ్యుదయ కవిత్వం | దేవరపల్లి రామయ్య | 157 |

BHAVAVEENA *Spl. Issue*
Vol. 19, Issue. 8, August 2022 (Spl. Issue)
ISSN No.2456-4702 - RNI No. APTEL/2003/12253



UGC CARE List Group - 1 Journal
Under Arts and Humanities Category

# దక్షిణాంధ్ర యుగంలోని వర్ణ వ్యవస్థ

**Mr. Y. Shivakumar,** Ph.D. Research student, Department of Telugu, University of Hyderabad, Hydrerabad- 500046, TS. India. Mobile : 9963240519

## పరిచయం:

శ్రీకృష్ణదేవరాయల యుగం, తెలుగు సాహిత్యానికి 'స్వర్ణయుగం'గా ప్రసిద్ధికెక్కింది. శ్రీకృష్ణదేవరాయలు, అచ్యుతదేవరాయలు దక్షిణదేశ పరిపాలన కోసం, తెలుగు నాయక రాజులను మధుర, తంజావూరులలో తమ సామంతులుగా నియమించుకొన్నారు. నాయకరాజుల ఆదరణ కోసం తెలుగు సైనికులు, కవి పండితులు తెలుగు ప్రాంతం నుండి దక్షిణ దేశానికి తరలివెళ్ళారు. క్రీ.శ.1565 లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం మహ్మదీయుల వశమైంది. అందువల్ల తెలుగు ప్రాంతంలోని కవులకు, గాయకులకు, శిల్పులకు రాజాదరణ తగ్గిపోయింది. కాబట్టి, తెలుగుప్రాంతంలోని కవులు, పండితులు, శిల్పులు మొదలైనవారు మధుర, తంజావూరుల్లోని రాజులను ఆశ్రయించారు.

సాహిత్యపోషణలో, రాజ నిర్వహణలో నాయక రాజులు విజయనగర రాజులను ఆదర్శంగా తీసుకొని, తెలుగు కవి పండితులను, తెలుగు భాషా సాహిత్యాలను పోషించారు. కాబట్టి, 17, 18 శతాబ్దాలలో తెలుగు సాహిత్యం తెలుగుదేశం సరిహద్దులను దాటి దక్షిణ దేశం, ముఖ్యంగా తంజావూరు, మధుర, చెంజి, పుదుక్కోట, మైసూరు మొదలైన కేంద్రాలలో విలసిల్లింది. తెలుగు సాహిత్య చరిత్రకారులు 'దక్షిణాంధ్ర యుగం' అని ప్రత్యేకించి, ఆంధ్ర వాఙ్మయ పరిణామంలో ఆ కాలపు ప్రాధాన్యతను గుర్తించారు. ఆ కాలం ప్రక్రియ వైవిధ్యంలోనూ, రచనా స్వరూపంలోనూ, భాష, శైలులలోనూ, సాహిత్య ప్రయోగాలలోనూ ఎంతో ప్రత్యేకతను ప్రదర్శించింది. ఇలా ఎన్నో విశిష్టలతో వెలువడిన ఈ యుగంలోని వర్ణ వ్యవస్థ గురించి కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

## 1. వర్ణ వ్యవస్థ

సమాజంలో బ్రాహ్మణులకు గౌరవ స్థానముండేది. బ్రాహ్మణులలో కూడా అనేక ఆర్థిక పరమైన అంతరాలుండేవి.

వీరి తర్వాత సమాజంలో ద్వితీయ స్థానంలో వైశ్యులుండేవారు. వీళ్ళు దేశి వ్యాపారాన్ని చేసేవారు. వైశ్యులకు ప్రత్యేకమైన స్థావరాలు, సంఘాలుండేవి. ఈ సంఘానికి శెట్టి అధ్యక్షుడిగా ఉండి, స్థానిక మండపాలలో సమావేశాలు నిర్వహించేవారు. ప్రతి సంఘానికి కొన్ని ప్రత్యేకమైన లాంఛనాలుండేవి. వీళ్ళలో కొందరు ప్రభుత్వానికి చెల్లించే సుంకాలను వసూలు చేసేవారు. వీళ్ళు పూర్వ కాలం నుండే అరబ్బ్, ఇరానీ, బర్మా, కంబోడియా, ఇండోనేషియా, శ్రీలంక మొదలైన దేశాలతో వర్తక వ్యాపారాలు చేస్తుండేవారు. వీళ్ళు ఎక్కువగా ముత్యాలు, రత్నాలు, పగడాలు, వెండి మొదలైన వస్తువులతో వ్యాపారం చేసేవారు. వీళ్ళలో కొందరు వడ్డీ వ్యాపారం చేస్తూ, అధిక వడ్డీలను తీసుకుంటూ అపారమైన లాభాలను పొందుతుండేవారు. వైశ్య కులంలో ఏవైనా సమస్యలు వస్తే, వాళ్ళలో వాళ్ళు పరిష్కరించుకునేవారు. వీళ్ళు చేసిన నేరాలు రాజుల విచారణలోకి వచ్చేవి కావు. వీరు చేసే వ్యాపారాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండటానికి రాజులకు, ఉన్నతోద్యోగులకు బహుమతులు, లంచాలిచ్చేవారు. లాభం లేకుండా చిన్న పని కూడా చేసేవారు కాదు. లంచాలివ్వడం, తీసుకోవడం రాజ్యంలో ఒక సాంప్రదాయంగా మారి పోయింది. దీనిని బట్టి సమాజంలో ఉన్నతమైన వర్గాలవారు రాజులకు, పరిపాలనకు చాలా దగ్గరగా ఉండేవారని తెలుస్తుంది. ఉన్నత వర్గాల మధ్య నిరంతరం పరస్పరమైన పోటీ ఉన్నప్పటికి, వీళ్ళలో వీళ్ళకు సహాయ సహకారాలుండేవి.

మూడవ వర్గంలో శూద్రులుండేవాళ్ళు. వీళ్ళలో కూడా అనేక ఉపకులాలుండేవి. ఒక్కోక్క కులానికి ఒక్కోక్క రకమైన కట్టుబాట్లుండేవి. వీళ్ళకు విద్యాధికారం ఉండేది కాదు. తమ కులానికి చెందిన వాళ్ళను మాత్రమే వివాహం చేసుకోవాలి. సహపంక్తి భోజనాలు చేయడం నిషిద్ధం. ప్రతి కులానికి కులపెద్ద ఉంటారు. ఇతనిని రాజు లేదా ఉన్నతోద్యోగులు నియమిస్తారు. కులానికి సంబంధించిన పన్నులుండేవి. కులపెద్దలు పన్నులను వసూలు చేసేవారు. శూద్రుల్లో ఎక్కువమంది కౌలు వ్యవసాయదారులు, కూలీలే ఉండే వాళ్ళు. రాజ్యానికి వచ్చే ఆదాయం చాలా వరకు వ్యవసాయంపైనే ఆధారపడి ఉండేది. రాయల కాలంలో 12 రకాల కులాలు ఉన్నట్లు పేర్కొన్నారు. వాళ్లలో 1. కరణం 2. రెడ్డి 3. తలారి 4. చాకలి 5. మాదిగ 6. మంగలి 7. వడ్ల 8. కంసాలి 9. పురోహితులు 10. నీరడి (అంటే చెరువులో పంటలకు నీటిని పెట్టేవారు) 11. కుమ్మరి 12. కమ్మరి. నాయక రాజుల కాలం నాటికి ఈ కులాలలోని కొందరు సంపన్నవర్గాలలో చేరారు. మరికొందరు తక్కువ కులాలకే పరిమితమయ్యారు. పురోహితులు ఆయగాండ్లలో చేరారు. రెడ్లు, కమ్మ, వెలమలు తర్వాత కాలంలో సైనికులుగా, అమర నాయకులుగా, పన్ను వసూలు చేసే గుత్తేదారులుగా నియమించబడ్డారు. తర్వాత కాలంలో మరికొన్ని ఉప కులాలేర్పడినట్లు ముద్దుపళని రాసిన రాధికా సాంత్వనం ద్వారా తెలుస్తుంది.

సీ. ధర బెస్త నేస్తంబు, తౌరసాలె పద్దులు
వెలయాలికూరిమి విటులమాయ
మగసాలె నిజమును జగలోభీయావియ
గలుబొమ్మలిగింతగి కాకితెలుపు
కోమటిసత్యంబు గొల్లనిరసికత
కాముకజనులజ్జ ఖలుని కరుణ
చోరస్వదేశంబు జూదరిధర్మంబు
తగవరిమోమోట మాలసునిరతి

(రాధికా సాంత్వనం. 4- 79)

గొల్ల, కురుమలు గొర్రెలను, పశువులను కాసేవారు. పద్మశాలీలు బట్టలు నేసేవారు. కమ్మరి కులానికి చెందిన వాళ్ళు ఆయుధాలను, వ్యవసాయ పనిముట్లను తయారు చేసేవారు. కుమ్మరి కులానికి చెందిన వాళ్ళు కుండలు తయారు చేసేవారు. క్షరక పనిని మంగలి వాళ్ళు చేసేవాళ్ళు.

ఈ కాలంలో ఏ వర్గాల వారు, ఆయా వర్గాలకు, ఆయా కులాలకు చెందిన స్త్రీలతోనే సంబంధాలు పెట్టుకునే వాళ్ళు. శూద్ర జాతికి చెందిన వాళ్ళు, కేవలం శూద్ర కులానికి చెందిన వాళ్ళతోనే జీవించాలి. కులం కట్టుబాట్లు బలంగా ఉండేవి.

మ. చరియింపంగదొడంగి రందు బరహో స్వశ్రేష్ఠుడై జ్యేష్ఠ డా
పెరిమెం బట్టి కథ ల్వచింపుచు దనుం బిల్పించు బిల్వంగ ని
ద్ధర బెంపొందె దృతీయు దోహటవువింతల్ చూపుచుంగుక్కల
మారుగెం జేరే జాతుర్థ డంత్యకుల భామ పేరు సార్థంబుగ

(సత్యభామా సాంత్వనం. 4-21)

ఐదో కులంగా అస్పృశ్యులు చెప్పబడ్డారు. వీళ్ళను సమాజంలో భాగం చేసేవారు కాదు. వీళ్ళకు సమాజంలో గౌరవముండేది కాదు. వీరి నివాసాలు గ్రామాలకు బయటుండేవి. వీళ్ళు తప్పులు చేస్తే శిక్షలు చాలా కఠినంగా ఉండేవి. వీళ్ళ చేత ఉన్నత వర్గాల వారు వెట్టి చాకిరి చేయించుకునేవారు. వీరికి ప్రశ్నించే హక్కు ఉండేది కాదు. ఇతర కులాల బావుల దగ్గర నుండి అనుమతి లేకుండా నీళ్ళను తీసుకోకూడదు. దేవాలయంలోకి ప్రవేశం నిషిద్ధం. వీళ్ళలో మాల, మాదిగ అనే రెండు శాఖలు ఏర్పడ్డాయి. ఈ కులాల మధ్య వివాహం నిషిద్ధం. ఎవరి కుల సభలు వాళ్ళకే. వీళ్ళు ఉన్నత పదవులకు అనర్హులు. వీళ్ళలో చాలా మంది అడవులలో తిరుగుతూ, బందిపోటు దొంగలుగా చలామణి అయ్యేవారు. యాత్రికులను, భక్తులను పీడించి

వారి దగ్గరుండే సొమ్ములను దోచుకునేవారు. మాదిగ కులానికి చెందిన వారు చెప్పులను కుట్టడం, తాళ్ళను పేనడం వంటి వృత్తి పనులు చేసేవారు.

విజయనగర సామ్రాజ్యంలో 'క్షత్రియులనే' పదం కనిపించదు. వీళ్ళు సాధించిన విజయాలను బట్టే 'క్షత్రియులని' గౌరవించడం జరుగుతుంది. విజయనగర రాజులు కులం రీత్యా శూద్రకులానికి చెందినవారు. కర్మకాండలను చేయడం వలన, బ్రాహ్మణులకు భూములను, గ్రామాలను దేవాలయాలను నిర్మించడం వలన క్షత్రియులుగా గుర్తింపబడ్డారు. వీళ్ళు జయించిన రాజ్యాలలో వీళ్ళ కుటుంబీకులకు, లేదా వీళ్ళకు సంబంధించిన బంధువులనే చాలా వరకు రాజ ప్రతినిధులుగా, సామంత రాజులుగా నియమించేవారు.

**ముగింపు:**

దక్షిణాంధ్ర యుగంలోని 16,17 శతాబ్దాల మధ్య కాలంలో ఉన్నటువంటి సాంఘిక, ఆర్థిక, సామాజిక, సారస్వత అంశాలను తెలుసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. సమాజంలోని ప్రజల జీవన విధానాన్ని గురించి శివకవుల తర్వాత, మళ్ళీ నాయక రాజుల కాలంలో వెలువడిన రచనలలోనే ఎక్కువ వివరాలు తెలుస్తున్నాయి. దక్షిణాంధ్ర యుగంలోని సాంఘిక పరిస్థితుల పరిస్థితులను గురించి చేస్తున్న అధ్యయనంలోని కొన్ని ప్రధాన విషయాలను ఈ పత్రంలో చర్చించడం జరిగింది. ఇటువంటి అధ్యయనాలు ఇంక వివరణాత్మకంగా, విమర్శ నాత్మకంగా జరపవలసిన అవసరాన్ని ఈ పత్రం ద్వారా సాహిత్య అధ్యయన శీలురకు, పరిశోధకులకు జ్ఞప్తికి తీసుకురావడం జరుగుతున్నది.

**ఉపయుక్త గ్రంథసూచి:**

1. ఆరుద్ర. 2004. సమగ్రాంధ్ర సాహిత్యం (2వ సంపుటం). హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.
2. ఆరుద్ర. 2015. ముద్దుపళని, రాధికా సాంత్వనం. హైదరాబాదు: ఎమెస్కో బుక్స్.
3. కుసుమాబాయి, కె. 2001. నాయక రాజుల చరిత్ర– కళా సంస్కృతి. హైదరాబాదు: కావ్యశ్రీ గ్రాఫిక్స్.
4. కృష్ణారావు, వై. 1986. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాదు: తెలుగు అకాడమి.
5. జయ రాములు, బి. 1992. సాంత్వన కావ్యాలు - శృంగార నాయికలు. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన ఎం.ఫిల్. పరిశోధన వ్యాసం.
6. నాగయ్య, జి. 2009. తెలుగు సాహిత్య సమీక్ష. తిరుపతి: నవ్య పరిశోధక ప్రచురణ.
7. తెలుగు అకాడమి. 2005. తెలుగు–తెలుగు నిఘంటువు. హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.
8. ప్రతాపరెడ్డి, సురవరం. 2015. ఆంధ్రుల సాంఘిక చరిత్ర. విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్
9. రామారావు, ఎస్వీ. 2012. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాదు: పసిడి ప్రచురణలు.
10. వెంకటరావు, నిడదవోలు. 1978. దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం. మద్రాసు: మద్రాసు విశ్వ విద్యాలయం.
11. వేంకటావధాని, దివాకర్ల. 2009. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర. హైదరాబాదు. ఆంధ్ర సాహిత్య పరిషత్తు.
12. వెంకటరమణయ్య, నేలటూరు. 1980. దాక్షిణాత్యాంధ్ర సాహిత్యం. మదరాసు: వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్.
13. శ్రీరామమూర్తి, కొర్లపాటి. 1996. తెలుగు సాహిత్య చరిత్ర. విశాఖ పట్టణం: రమణ శ్రీ ప్రచురణ.
14. సత్యనారాయణ, కంభంపాటి. 2008. ఆంధ్రుల సంస్కృతి– చరిత్ర2. హైదరాబాదు: హైదరాబాదుబుక్ ట్రస్ట్.(అనుపమ ప్రింటర్స్).

# టి. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల,

కందుకూరు, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా.

# కె. ఆర్. కె. ప్రభుత్వ డిగ్రీ కళాశాల,

అద్దంకి, బాపట్ల జిల్లా.

తెలుగు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ అంతర్జాల సదస్సు

## "తెలుగు సాహిత్యం – విభిన్న ప్రక్రియలు, ధోరణులు"

తేదీలు 24, 25 ఆగస్టు 2022

# ధ్రువీకరణ పత్రం

శ్రీ / శ్రీమతి / కుమారి / డాక్టర్ / ఆచార్య ........ Y. Shivakumar ........

కళాశాల పేరు ........ University of Hyderabad , Rangareddy ........

ది. 24, 25 ఆగస్టు 2022 తేదీలలో "తెలుగు సాహిత్యం - విభిన్న ప్రక్రియలు, ధోరణులు" అనే అంశంపై నిర్వహించబడిన రెండు రోజుల అంతర్జాతీయ అంతర్జాల సదస్సు నందు పాల్గొన్నారు / పాల్గొని ........ దక్షిణాంధ్ర యుగంలోని వర్ణవ్యవస్థ ........ అనే అంశంపై పత్ర సమర్పణ చేసియున్నారని ధ్రువీకరించడమైనది.

| ప్రిన్సిపాల్ | డా॥ చిలక అనిత | షేక్ షానాజ్ బేగం | డా॥ కె. సుజాత | ప్రిన్సిపాల్ |
|---|---|---|---|---|
| కె.ఆర్.కె. గవర్నమెంట్ కళాశాల, అద్దంకి | సదస్సు సంచాలకులు | సదస్సు సంచాలకులు | సదస్సు సంచాలకులు | టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు |

# హైదరాబాద్ విశ్వవిద్యాలయం

హైదరాబాద్, తెలంగాణ.

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 18 - Issue. 2 - Spl. Edition - February 2022 - ISSN No. : 2456-4702

# జానపద సాహిత్య అధ్యయనం - నాడు, నేడు

## జాతీయ సదస్సు

ఫిబ్రవరి 24, 25 - 2022











నిర్వహణ :

**తెలుగు విభాగం**

# జానపద సాహిత్య అధ్యయనం - నాడు, నేడు

## జాతీయ సదస్సు ప్రత్యేక సంచిక

ఫిబ్రవరి - 24, 25, 2022.

ప్రధాన సంపాదకులు :

ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు

డా॥. దాసరి విజయకుమారి

కార్యనిర్వాహక వర్గం :

ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, శాఖాధ్యక్షులు

ఆచార్య జి. అరుణ కుమారి

ఆచార్య పి. రాములు

ఆచార్య యం. గోనా నాయక్

ఆచార్య పి. పవన్ కుమార్

ఆచార్య డి. విజయలక్ష్మి

డా॥. బి. భుజంగరెడ్డి

డా॥. డి. విజయకుమారి

| | | |
|---|---|---|
| 26. పగటి వేషాలు - సామాజిక చైతన్యం | - సి. రవీంద్ర | 124 |
| 27. పాడపోతుల కళారూపం సాంస్కృతిక, సాంఘిక జీవన విధానం | - పల్లె ప్రేమ్ కుమార్ | 128 |
| 28. ఆధునిక జానపద గేయం - భావ చిత్రణ | - రుద్రపాక జితేంద్ర కుమార్ | 131 |
| 29. ఆధునిక కాలంలో జానపద కళారూపాల వినియోగం | - రతన్‌లాల్ రాథోడ్ | 135 |
| 30. ఉత్తరాంధ్ర గిరిజన కళారూపాలు- విశ్లేషణ | - సారిపల్లి నాగరాజు | 139 |
| 31. తెలుగు తమిళ జానపద కళలు - పరిరక్షణ | - ఎస్. శశికళ | 145 |
| 32. జానపదుల సాహిత్య విమర్శ - విశ్లేషణ | - శ్రీపతి మారుతి | 150 |
| 33. జానపద కథాంశం కథలు - పరిశీలన | - హిమబిందు వేదుల | 153 |
| 34. దక్షిణాంధ్రయుగంలో గ్రామ దేవతలు | - వై. శివకుమార్ | 157 |
| 35. జానపద కళలు | - డా॥. బి. మల్లికార్జున రాజు | 162 |
| 36. నాగర్ కర్నూలు జిల్లా - బాల్య క్రీడలు విశ్లేషణ | - బి. మహేష్ | 167 |
| 37. చెంచుల మౌఖిక భక్తి గేయాలు - సామాజిక నేపథ్యం | - డా॥. కె. భానునాయక్ | 172 |
| 38. ఆరె జానపద కథలు - తెలుగు కథలకున్న సంబంధం... | - డా॥. రత్నశేఖర్ కట్టెపోగు | 175 |
| 39. జి ఎస్ మోహన్ జానపద సాహిత్య సేవ | - వేలేటి శైలజ | 181 |

BHAVAVEENA *Spl. Issue*
Vol. 19, Issue. 2, February 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# దక్షిణాంధ్రయుగంలో గ్రామ దేవతలు

- వై. శివకుమార్, పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

సాహితీసమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణదేవ రాయల యుగం, ఆంధ్ర సాహిత్యానికి 'స్వర్ణయుగం'గా ప్రసిద్ధికెక్కింది. శ్రీకృష్ణదేవరాయలు మధురలోను, అచ్యుతదేవరాయలు తంజావూరులోను దక్షిణదేశ పరిపాలనకు తెలుగు నాయక రాజులను ప్రతినిధులుగా, సామంతులుగా నియమించారు.నాయకరాజులరాజ్య రక్షణ కోసం తెలుగు సైనికులు, వినోదం కోసం కవి పండితులు తెలుగుదేశం నుండి దక్షిణదేశానికి తరలి వెళ్ళారు. క్రీ.శ.1565లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం మహ్మదీయుల వశమైంది. అందువల్ల తెలుగుదేశంలోని కవులకు, గాయకులకు, శిల్పులకు రాజాదరణ తగ్గిపోయింది.తెలుగుదేశంలోని కవులు, పండితులు, శిల్పులు మొదలైనవారు మధుర, తంజావూరులోని రాజులను ఆశ్రయించారు. సాహిత్య పోషణలో, రాజనిర్వహణలో నాయకరాజులు విజయనగర రాజులను ఆదర్శంగా తీసుకొని, కవి పండితులను, తెలుగు భాషా సాహిత్యాలను పోషించారు. కాబట్టి, 17, 18 శతాబ్దాలలో తెలుగు సాహిత్యం తెలుగుదేశం సరిహద్దులను దాటి దక్షిణదేశం, ముఖ్యంగా తంజావూరు, మధుర, చెంజి, పుదుక్కోట, మైసూరు మొదలైన కేంద్రాలలో విశిష్టమైన శోభతో విలసిల్లింది. తెలుగు సాహిత్య చరిత్రకారులు "దక్షిణాంధ్ర యుగం" అని ప్రత్యేకించి, ఆంధ్ర వాఙ్మయ పరిణామంలో దాని ప్రాధాన్యతను గుర్తించారు.

మతం అన్ని కాలాల్లో రాజ్యాల మీద, సాంఘిక వ్యవస్థల మీద అత్యంత ప్రభావం చూపించడం చారిత్రక సత్యం. మతం ప్రభువులను ప్రజలకు దగ్గర చేస్తుంది. మతవిశ్వాసాలను ఆచరించని, పోషించని రాజ్యాలు కానీ రాజులు కానీ ఉండరు. ఒక రాజ్యాన్ని స్థాపించడంలో గాని, ఒక రాజ్యాన్ని పతనం చేయడంలో గాని మతం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ ప్రభావం దక్షిణాంధ్ర యుగంపై చాలా ఎక్కువగా కనిపిస్తుంది. ఈ యుగంలో వైష్ణవ, శైవ, బౌద్ధ, జైన, ఇస్లాం, క్రైస్తవ మతాలున్నప్పటికీ దక్షిణాంధ్ర యుగంలోని రాజులు చాలావరకు పరమత సహనం కలిగిన వారే. సమాజంలో ఎన్ని ప్రధాన మతాలున్నప్పటికి జానపదుల మతం, వీరి జీవన విధానం, ఆచార వ్యవహారాలు ఇతర ప్రధాన మతాల కంటే పూర్తిగా భిన్నంగా ఉంటాయి.

## గ్రామ దేవతలు :

సంఘంలోని వ్యక్తులు తమ చుట్టూ ఏవో కొన్ని అదృశ్య శక్తులున్నాయని విశ్వసించి చేసే ఆచారమే జానపదుల మతం. ఈ జానపదుల మతంలో గ్రామ దేవతలే ప్రధానంగా ఉంటారు. గ్రామ దేవతలు ప్రధాన హిందూ దేవతలైనా విష్ణు, ఈశ్వర, బ్రహ్మ దేవతలకు భిన్నమైన వాళ్ళుగా కనిపిస్తారు. ఆర్యులకు సంబంధించిన దేవతలు ప్రధానంగా వీర యోధులకు సంబంధించిన వాళ్ళు కాగా, ద్రావిడ జాతికి చెందిన దేవతలు వ్యవసాయానికి సంబంధించిన స్త్రీ దేవతలు. పురాణ కాలం నుండి మానవుడు ముందుగా పూజించినది, ఆరాధించినది గ్రామ దేవతలనే. స్త్రీని దేవతగా పూజించడం భారతదేశంలో అనాదిగా వస్తున్న ఆచారం. స్త్రీ దేవత లేదా శక్తి దేవతలకు సంబంధించిన ప్రస్తావన ప్రాచీన గ్రంథాలైన రుగ్వేదంలోను, ఆ తర్వాత కాలంలో వెలసిన హరప్పా మొహంజోదరో నాగరికతలలోను గమనించవచ్చు. పురణాలలోను, ఉప పురణాలలోను గ్రామ దేవతలకు పెద్ద పీఠ వేయడం జరిగింది.

జానపదులు గ్రామ దేవతలను గ్రామ పరిరక్షణకు ప్రతీకలుగా పేర్కొంటారు. గ్రామ దేవతలను పూజించడం వల్ల సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండుతాయని, గ్రామంలోని ప్రజలను దుష్ట శక్తుల నుండి కాపాడటమే కాకుండా, అంటు వ్యాధులను అదుపు చేసి తొలగించడం, పశువులను, పంటలను, చెరువు కట్టలను, కోటలను, గుడులను, వన, జల సంపదలను కాపాడుతుందని వీరి నమ్మకం.

గ్రామ దేవతలకు ఒక నిర్దిష్టమైన రూపం అనేది ఉండదు. ఒక చిన్న రాయి లేదా బొడ్రాయి రూపంలో ఉంటారు. ఆ రాయికి నూనె, పసుపు, కుంకుమ, సున్నాని అంటించి, బొట్లు పెడతారు. కొన్నిచోట్ల గ్రామ దేవతలను విగ్రహాల రూపంలో కూడా పూజిస్తారు. గ్రామ దేవతలు గ్రామంలో కాని, గ్రామం వెలుపల కాని వేప, మర్రి, మొదుగ, ఈత చెట్ల కిందగాని, పాముల పుట్టలకు సమీపంలో గాని వెలుస్తారు. వీళ్ళను సంతృప్తి పరచడానికి జంతుబలి, రక్తధార, రక్తపానం, కల్లు, పచ్చి గుగ్గిలు, బెల్లం బువ్వ, బోన బువ్వ, కొబ్బరి కాయలు, నిమ్మ కాయలతో శాంతింపజేస్తారు. గ్రామ దేవతలను ఆవహనం చేసుకోవడానికి కొన్ని ప్రత్యేక దివాలలో జాతరలను, ఉత్సవాలను నిర్వహిస్తారు. చాలా వరకు జానపదులు తమ పిల్లలకు గ్రామ దేవతల పేర్లనే పెడతారు. ఉదా: ఎల్లమ్మ, పుల్లమ్మ, కర్రెమ్మ, మశమ్మ, మారెమ్మ, పెంటమ్మ మన్నెమ్మ మొదలైన పేర్లను పెడతారు. గ్రామ దేవతల గుడులలో పూజారులుగా బ్రహ్మణేతరులుంటారు. కొంత మంది గ్రామ దేవతలు ప్రత్యేకంగా ఒకే కులానికి చెందిన వాళ్ళుగా ఉంటారు. వీళ్ళను ఆ కులానికి చెందిన వాళ్ళే పూజిస్తారు. ఉదా: కర్రెమ్మ, ఈదమ్మను కేవలం మాదిగ కులానికి చెందిన వాళ్ళే పూజిస్తారు. గంగమ్మ తల్లిని గంగా పుత్రులు, దుర్గమ్మను ముదిరాజులు, బీరప్ప స్వామిని కురుమలు మొ.ఒకే కులం లేక సమాజం ఆరాధించే కుల దేవత పద్ధతిని ఆంగ్లంలో టోటమిజం అనే పేరుతో పిలుస్తారు.

గ్రామ దేవతలలో చాలా వరకు స్త్రీ దేవతలే. పురుష దేవతలు చాలా తక్కువ. ఒకవేళ ఉన్న వీళ్ళు స్త్రీ దేవతలకు సోదరులుగా, భర్తగా, బంధువుగా ఉంటారు. ఆర్య దేవతలలో పురుషు దేవతలు ప్రధానంగా ఉంటారు. దీనిని ఆంగ్లంలో హినోయిజం అంటారు. ప్రపంచంలోని యుద్ధ దేవతలంతా పురుష దేవుళ్ళే. వీళ్ళను ఆర్య దేవుళ్ళుగా పిలుస్తారు. ప్రధాన వృత్తి పశుపోషణ. జానపదుల దేవతలు వ్యవసాయ స్త్రీ దేవతలు. వ్యవసాయ వృత్తిలో స్త్రీలే ప్రధానంగా ఉండటం వల్ల గ్రామదేవతలు ఎక్కువగా ఉంటారు. జానపదులు కుక్క, పాము, బాతు, కోతి, అడవి పంది, కాకి, మొదలైన జంతువులను కూడా దేవతా స్వరూపాలుగా పూజిస్తారు. ఇలా అన్ని కాలాలలో లాగా దక్షిణాంధ్ర యుగంలోని గ్రామ దేవతల ప్రస్తావన కనిపిస్తోంది.

ఈ కాలంలో కొందరు గ్రామ దేవతలు పుట్టుకొచ్చారు. ఎవరైన హఠత్తుగా లేదా అద్భుతంగా మరణించిన వాళ్ళను ప్రజలు దేవర్లగా చేసి పూజిస్తారు. "గ్రామ గంగా" అనే దేవతను కాపు కులానికి చెందిన స్త్రీలు చక్కెర పొంగళ్ళి పాలు పోసి పూజిస్తారు. దొరలు పొట్టేళ్ళను నరికించి నైవేథ్యంగా పెడతారు. మాంత్రికులు కోళ్ళను కోసి అర్పిస్తారు. తెనాలి రామకృష్ణుడి పాండురంగ మహాత్మ్యంలో కూడా ఇటువంటి వర్ణనలే కనిపిస్తాయి. ఇతడు "గ్రామ గంగలను" గాలి గంగా అనే పేరుతో వర్ణించాడు. (పాండురంగా మహత్మ్యం 3-75 నుండి77) గ్రామాధికారి గంగా జాతరను చేసే రోజును నిర్ణయించి చాటింపు వేయించేవాడు. జాతర రోజు స్త్రీలు గోరువెచ్చని నీటితో తల స్నానం చేసి, కొత్తబట్టలు కట్టుకుని, కంటికి కాటుక, సింధూర తిలకం దిద్ది, కొప్పులో పూలు పెట్టుకుని, వేపాకు దండలను మెడలో వేసుకుని తాంబూలంతో బయలు దేరేవారు.

ఎద్దెతనవు గయిసేతల రడ్డులు నడిచిరి పరాస్పర ద్భార్యంగా
గుడ్డంబు చక్కొగట్టం బడ్డ మహాశక్తి దివ్యభవనం బునకున్

ఈ ఉత్సవంలో మేకపోతులను బలి ఇవ్వడం ప్రధానం. ప్రజలు కల్లు తాగి చిందులేస్తారు. ఈ జాతరలో పామర స్త్రీలు చేసిన వేడుకలను కవి ఈ విధంగా వర్ణించాడు.

సిడి వ్రేలె లెరవయెూర్తు, నిప్పుటేట జరించు నెలతయోర్తు
చొచ్చె నిప్పుల పందిరిగుండా మిలతియోర్తు, అనటకు నర్తించె
నతివ యోర్తు అంతే కాకుండా...
కాంతయొకర్తు మూపునగుండలిచ్చె మారుగాలిచ్చె నొక సుధామధురవాణి
లలన యొక్కర్తు నొకతళంబులిచ్చె
శక్తి జాతర సద్భక్తి శక్తులెసగ

ఎక్కలిదేవికి గ్రామగంగాకున్ చప్పడిదించి మ్రొక్కు కొనుట వంటి ఆచారాలుండేవి. భక్తి పారవశ్యంతో శైవులు నిప్పుల గుండాలపై నడవడం, అరటి ఆకులు నలుగ కుండా నృత్యం చేయడం, దబ్బనాలు (దబ్బాలు) నోటికి కుచ్చుకుని మొక్కులు చెల్లించడం వంటి ఆచారా లుండేవి. గంగా నదిలో మునిగితే పాపాలు పోతాయని ఈ కాలంలోని ప్రజలు నమ్మేవారు. ఈ నమ్మకాలను పురాణ కాలం నుండి ఆచరించేవారు. "తన నీ గంగా తీర్థము" (విజయ విలాసం. 1119)

సంతానం లేకుంటే పున్నామ నరకానికి పోతారని శాస్త్రాలలో పూర్వకాలం చెప్పడం వలన, హిందువులు ఆ రోజుల్లో సంతనం కోసం పడరాని పాట్లు పడేవారు. ఈ సంప్రదాయం16, 17 శతాబ్దాలలో చాలా ఎక్కువగా కనిపిస్తుంది. "ఉపవాసంబులు,సత్యధర్మ మహితో ద్యోగాది కృత్యాంబులున్" (ఆంధ్రుల సాంఘిక చరిత్ర. పుట సంఖ్య .222)

ఇవేకాక వివిధ దేవతల స్తోత్రాలు పఠించడం, పొర్లు దండాలు పెట్టడం, చూపించిన ప్రతి వేల్పుకు మొక్కడం, దానాలు చేయడం మొదలైనవి.ఆరుద్రగారు కూడా తన సమగ్రాంధ్ర సాహిత్యంలో 25 రకాల గ్రామ దేవతలు పేర్కొన్నారు. 1. అంకాళమ్మ 2. అంకమ్మ 3. ఎల్లమ్మ 4. ఐసోదమ్మ 5. గంగమ్మ 6. గంటలమ్మ 7. చమలమ్మ 8. చల్లమ్మ 9. చిన్నమ్మ 10. చిన్నింటమ్మ 11. తలుపులమ్మ 12. నూకలమ్మ 13. పరదేశమ్మ 14. పెద్దమ్మ 15. ముత్యా లమ్మ 16. పైడమ్మ 17. బండ్లమ్మ 18. మామిళ్లమ్మ 19. మారమ్మ 20. ముత్యాలమ్మ 21. మైసమ్మ 22. యాపా రమ్మ 23. వనమాలమ్మ 24. సీతలమ్మ 25. సుంకలమ్మ. వీళ్ళకు ప్రారంభ కాలంలో గుళ్ళు లేవు. చిన్న చిన్న రాళ్ళే చిల్లర దేవతలయ్యారు. మనుషులకు కాని, మచ్చిక చేసుకున్న జంతువులకు కాని వాంతి, భ్రాంతి, చలి జ్వరాలు, ఏకకాలంలో వచ్చినట్లయితే దీనికి అమ్మవారి ఆగ్రహమే కారణమని ప్రజలు భయపడి పూజలు, జాతరలను చేయడం ప్రారంభించేవారు.

బెంగుళూరును పాలించిన రాజుల కాలంలో గ్రామ దేవతల ప్రస్తావన చాలా ఎక్కువగా కనిపిస్తుంది. వీళ్ళు గౌడ వంశస్తులు. గిద్దగౌడ అనే రాజుకు పిల్లలు లేక పోవడంతో యిలవేల్పయిన "కెంపమ్మను" ఆరాధించడం వలన కుమారుడు జన్మించాడు. అతనికి "కెంపనంజ గౌడ" అని పేరు పెట్టాడు. అప్పటి నుండి వారి వంశం పేరు "కెంప" అనే పేరుతో ప్రసిద్ధి పొందింది.

బెంగుళూరును నిర్మించడానికి ముందు ఈ ప్రాంతానికి "శివ సముద్రమని" పేరుండేది. కెంపగౌడ తన రాజ్యాన్ని విస్తరింపచేయాలనే ఉద్దేశంతో రాజధాని కోసం పర్య టిస్తున్నప్పుడు అతని కుక్కను అడ్డగిస్తూ కుందేలు ఎదురువచ్చింది. ఇదే రాజధానికి సరైన ప్రదేశమని

కోటను నిర్మించాడు. ఈ కోటకు నాలుగు బురుజు లుండేవి. వాటి పైన కోట నిర్మాణం చేశారు. ఆ తర్వాత సింహద్వారాన్ని నిర్మించడం ప్రారంభించారు. కాని ఈ ద్వారం సాయంత్రం వరకు నిలిచి తెల్లవారేసరికి పడి పోయేది. ఇలా ఎన్ని సార్లు నిర్మించిన ఇలానే పడిపోతుం డేది. ఒక రోజు రాజుకు కలలో మహనీయుడు కనిపించి, ఆ ప్రదేశంలో నరబలి ఇస్తే ఆ ద్వారం నిలబడుతుందని చెప్పి అదృశ్యమయ్యాడు. ఈ వృత్తంతాని రాజ్యంలో తెలియజేయగా, ఇతని కోడలు బలికి సిద్ధమవుతుంది. కెంపగౌడ వద్దని ఎంత వారించి వినకుండా సింహ ద్వారం వద్దకు వెళ్ళి తన కంఠాన్ని కత్తరించుకుని, ఆ ద్వారాన్ని రక్తంతో తడిపింది. మరుసటి రోజు నిర్మించిన ద్వారం పడిపోకుండా అలానే నిలిచిపోయింది. కెంపరాయలు బెంగుళూరుకు కొంత దూరంలో "కోరమంగల" అనే ప్రదేశంలో గుడి కట్టించాడు. అప్పటి నుండి నేటి వరకు కూడా ఈమె గ్రామ దేవతగా పూజలందుకుంటుంది.

## ముగింపు :

16,17 శతాబ్దాల మధ్య కాలంలో ఉన్నటువంటి సాంఘిక, ఆర్థిక, సామాజిక, సారస్వత, జానపదుల జీవన విధానం, వారి ఆచార వ్యవహారాలు వంటి అంశాలను తెలుసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతాయి. సమాజంలోని జానపదుల జీవన విధానాన్ని గురించి శివకవుల తర్వాత, మళ్ళీ నాయక రాజుల కాలంలో వెలువడిన రచనలలోనే ఎక్కువ వివరాలు తెలుస్తు న్నాయి. దక్షిణాంధ్ర యుగంలోని సాంఘిక పరిస్థితుల పరిస్థితులను గురించి చేస్తున్న అధ్యయనంలోని కొన్ని ప్రధాన విషయాలను ఈ పత్రంలో చర్చించడం జరిగింది. ఇటువంటి అధ్యయనాలు ఇంక వివరణాత్మకంగా, విమర్శనాత్మకంగా జరపవలసిన అవసరాన్ని ఈ పత్రం ద్వారా సాహిత్య అధ్యయన శిలురకు, పరిశోధకులకు జ్ఞప్తికి తీసుకురావడం జరుగుతున్నది.

## ఉపయుక్త గ్రంథసూచి :

1. ఆరుద్ర. 2004.సమగ్రాంధ్ర సాహిత్యం (2వ సంపుటం). హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.
2. ఆరుద్ర. 2015.ముద్దుపళని, రాధికా సాంత్వనం. హైదరాబాదు: ఎమెస్కో బుక్స్.
3. కుసుమాబాయి,కె.2001. నాయక రాజుల చరిత్ర- కళా సంస్కృతి.హైదరాబాదు: కావ్యశ్రీ గ్రాఫిక్స్.
4. కృష్ణారావు,వై.1986. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాదు: తెలుగు అకాడమి.
5. జయ రాములు, బి. 1992. సాంత్వన కావ్యాలు %--% శృంగార నాయికలు. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన ఎం.ఫిల్. పరిశోధన వ్యాసం.
6. నాగయ్య, జి. 2009. తెలుగు సాహిత్య సమీక్ష. తిరుపతి: నవ్య పరిశోధక ప్రచురణ.
7. తెలుగు అకాడమి.2005.తెలుగు-తెలుగు నిఘంటువు.హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.
8. ప్రతాపరెడ్డి, సురవరం. 2015. ఆంధ్రుల సాంఘిక చరిత్ర. విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్
9. మోహన్, జి. ఎస్.2010. జానపద విజ్ఞానాధ్యయనం.ద్రావిడ విశ్వవిద్యాలయం. శ్రీనివాస వనం. కుప్పం.
10. రామారావు, ఎస్వీ. 2012. తెలుగు సాహిత్య చరిత్ర.హైదరాబాదు: పసిడి ప్రచురణలు.
11. వెంకటరావు, నిడదవోలు. 1978. దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం. మద్రాసు: మద్రాసు విశ్వ విద్యాలయం.

12. వేంకటావధాని, దివాకర్ల. 2009. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర.హైదరాబాదు. ఆంధ్ర సాహిత్య పరిషత్తు.
13. వెంకటరమణయ్య, నేలటూరు.1980. దాక్షిణాత్యాంధ్ర సాహిత్యం.మదరాసు: వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్.
14. శ్రీరామమూర్తి, కొర్లపాటి. 1996. తెలుగు సాహిత్య చరిత్ర. విశాఖ పట్టణం: రమణ శ్రీ ప్రచురణ.
15. సత్యనారాయణ, కంభంపాటి. 2008. ఆంధ్రుల సంస్కృతి- చరిత్ర2.హైదరాబాదు: హైదరాబాదుబుక్ ట్రస్ట్.(అనుపమ ప్రింటర్స్)
16. మందరం, ఆర్వీయస్. 2015. ఆంధ్రుల జానపద విజ్ఞానం. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం. పబ్లిక్ గార్డెన్స్, నాంపల్లి, హైద్రాబాదు.

# UNIVERSITY OF HYDERABAD
# DEPARTMENT OF TELUGU
## CERTIFICATE OF APPRECIATION

This is to Certify that Mr.Y.Shivakumar, **Research Scholar, Dept of Telugu of University of Hyderabad** has presented a paper entitled "Dakshnadhrayugamlo Graamadevatalu " in the National Webinar on " ***JANAPADA SAHITYA ADHYAYANAM – NADU NEDU*** " Organized by the Department of Telugu, University of Hyderabad, Telangana on 24th & 25 th February 2022

Prof Darla Venkateswararao
Seminar Director

**HCU NW C 0051**

Dr Dasari Vijayakumari
Seminar Coordinator

AUCHITHYAM
ISSN: 2583-4797
International Research Journal for Telugu Language & Literary Studies UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamushidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-2 | February 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/february23_01.php

# 1. దక్షిణాంధ్ర యుగంలో దేవాలయ ఉద్ధరణ - దేవతాభక్తి

వై. శివకుమార్
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ,
హైద్రాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు, తెలంగాణా రాష్ట్రం.
సెల్: +91 99632405219 Email: shivayamma9963@gmail.com

**Keywords:** దక్షిణాంధ్రయుగం, నాయకరాజులు, దేవాలయాలు, శిల్పకల, పునరుద్ధరణ, భక్తి, శివకుమార్

**ఉపోద్ఘాతం:**

శ్రీకృష్ణదేవరాయల యుగం, తెలుగు సాహిత్యానికి 'స్వర్ణయుగం'గా ప్రసిద్ధికెక్కింది. శ్రీకృష్ణదేవరాయలు, అచ్యుతదేవరాయలు దక్షిణదేశ పరిపాలన కోసం, తెలుగు నాయక రాజులను మధుర, తంజావూరులలో తమ సామంతులుగా నియమించుకొన్నారు. నాయకరాజుల ఆదరణ కోసం తెలుగు సైనికులు, కవి పండితులు తెలుగు ప్రాంతం నుండి దక్షిణ దేశానికి తరలివెళ్ళారు. క్రీ.శ.1565 లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం మహ్మదీయుల వశమైంది. అందువల్ల తెలుగు ప్రాంతంలోని కవులకు, గాయకులకు, శిల్పులకు రాజాదరణ తగ్గిపోయింది. కాబట్టి, తెలుగుప్రాంతంలోని కవులు, పండితులు, శిల్పులు మొదలైనవారు మధుర, తంజావూరుల్లోని రాజులను ఆశ్రయించారు.

సాహిత్యపోషణలో, రాజ నిర్వహణలో నాయక రాజులు విజయనగర రాజులను ఆదర్శంగా తీసుకొని, తెలుగు కవి పండితులను, తెలుగు భాషా సాహిత్యాలను పోషించారు. కాబట్టి, 17, 18 శతాబ్దాలలో తెలుగు సాహిత్యం తెలుగుదేశం సరిహద్దులను దాటి దక్షిణ దేశం, ముఖ్యంగా తంజావూరు, మధుర, చెంజి, పుదుక్కోట, మైసూరు మొదలైన కేంద్రాలలో విలసిల్లింది. తెలుగు సాహిత్య చరిత్రకారులు 'దక్షిణాంధ్ర యుగం' అని ప్రత్యేకించి, ఆంధ్ర వాఙ్మయ పరిణామంలో ఆ కాలపు ప్రాధాన్యతను గుర్తించారు. ఆ కాలం ప్రక్రియ వైవిధ్యంలోనూ, రచనా

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-2 | February 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/february23_01.php

స్వరూపంలోనూ, భాష, శైలులలోనూ, సాహిత్య ప్రయోగాలలోనూ ఎంతో ప్రత్యేకతను ప్రదర్శించింది. ఇలా ఎన్నో విశిష్టలతో వెలువడిన ఈ యుగంలో నాయక రాజుల దేవాలయ ఉద్ధరణ - దేవతా భక్తి ప్రశస్తిని గురించి కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

## చారిత్రక నేపథ్యం:

ప్రాచీన కాలంలో తంజావూరుకు "చోళదేశమని" పేరు. దీనిని చోళులు పరిపాలించారు. ఆ తర్వాత కాలంలో విజయ నగర రాజుల ఆధీనంలోకి వెళ్ళింది. క్రీ.శ 1530వ సంవత్సరంలో తంజావూరు ప్రాంతంలో రాజకీయ సంక్షోభం ఏర్పడింది. తంజావూరు విజయనగరానికి దూర ప్రాంతమవ్వడం వలన అక్కడ ఏర్పడిన రాజకీయ అనిశ్చితిని తొలగించి, శాంతిని నెలకొల్పడానికి సమర్థుడు, విశ్వసపాత్రుడైన వ్యక్తి అవసరం అయ్యింది. అచ్యుత రాయలు తన భార్యలలో ఒకరైన తిరుమలాంబ చెల్లెలైన మూర్తెమ్మను చెవ్వప్ప నాయకుడనే సామన్య దండనాయకుడికిచ్చి వివాహం చేశాడు. తన చెల్లెలి భర్తయిన చెవ్వప్ప నాయకునికి ఏదైనా గొప్ప పదవి ఇప్పించాలని, భర్త అచ్యుత రాయలకు చెప్పి, చెవ్వప్ప నాయకుడిని (క్రీ.శ 1550-80) తంజావూరు రాజ్యానికి ప్రభువుగా పంపించింది. ఈ సంఘటననే తంజావురు రాజ్య స్థాపనకు కారణమయ్యింది. ఇతని తర్వాత అచ్యుతప్ప నాయకుడు (క్రీ.శ 1580-1600), రఘునాథనాయకుడు (1600-31), విజయరాఘవుడు (క్రీ.శ1633-73) వరకు పాలించారు. క్రీ. శ 1673వ సంవత్సరంలో మధురను పాలించే చొక్కనాథ నాయకుడు తంజావూరు రాజ్యంపై దండయాత్ర చేసి విజయరాఘవ నాయకుడిని, ఇతని కుమారుడిని సంహరించాడు. క్రీ.శ 1675వ సంవత్సరంలో విజయరాఘవ నాయకుని మనుమడైన చెంగమలదాసు కొంతకాలం రాజుగా అధికారం చేపట్టాడు. కానీ మహారాష్ట్ర ప్రభువైన ఏకోజి ఇతనిపై దాడి చేసి తంజావూరును తన రాజ్యంలో కలుపుకున్నాడు. ఇంతటితో తంజావూరులో నాయక రాజుల పాలన అంతమై, మహారాష్ట్ర రాజులు ఆధీనంలోకి వెళ్ళింది.

శహాజీ (క్రీ. శ 1684-1712), తుక్కోజి (క్రీ.శ1728-1736), రెండవ ఏకోజీ (క్రీ .శ 1736-37), ప్రతాపసింహుడు (క్రీ.శ 1739-63), అమరసింహుడు ( క్రీ. శ1787-98), శివాజీ (క్రీ. శ.1833-55) వరకు

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies UGC-CARE listed Journal
ISSN: 2583-4797
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-2 | February 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/february23_01.php

పరిపాలించారు. తుక్కోజీ కుమారుడు ప్రతాపసింహుడు. ఇతని ఆస్థానంలోనే ముద్దుపళని అనే కవయిత్రి ఉండేది. ఈమె *రాధికసాంత్వనమనే* నాలుగు ఆశ్వాసాల శృంగార ప్రబంధాన్ని రాసింది.

ప్రాచీన కాలంలో మధుర రాజ్యానికి "పాండ్యదేశమని" పేరు. దీనిని పాండ్య రాజులు పరిపాలించారు. ఆ తర్వాత కాలంలో విజయనగర రాజుల ఆధీనంలోకి వచ్చింది. విశ్వనాథ నాయకుని కుమారుడు కృష్ణప్ప నాయకుడు మధుర రాజ్య స్థాపకుడు. మధురని పాలించిన నాయక రాజులందురు తెలుగువారే కావడం విశేషం. వీరిలో తిరుమల నాయకుడు( క్రీ. శ 1623-29), చొక్కనాథుడు (క్రీ. శ 1659-82), ముద్దళగిరి (క్రీ. శ1675-78), విజయరంగ చొక్కనాథుడు (క్రీ.శ 1704-32) వరకు పరిపాలన చేశారు.

చెంజి లేదా జింజి రాజ్యం. దీనికే "తుండీర మండలం" అని పేరు. దీనిని పాలించినది కూడా తెలుగు నాయక రాజులే. వరదప్ప నాయకుని (క్రీ. శ 1645- 49) కాలంలో తెలుగు సాహిత్య పోషణ జరిగింది.

పుదుక్కోట సంస్థానాధిపతులు కూడా తెలుగు నాయక రాజులే. వారిలో తిరుమల రాయలు, విజయ రఘునాథ తొండమన్ (క్రీ. శ1730-69), రాయరఘునాథ తొండమాన్ (క్రీ.శ 1769-89), ఆరవ రాయరఘునాథ తొండమాన్ (క్రీ.శ 1825-39) వరకు పరిపాలన చేశారు.

## 2. దేవాలయ ఉద్ధరణ - దేవతాభక్తి:

నాయకరాజుల కాలంలో దేవాలయాలు, క్షేత్ర స్థలాలు ఉన్నత స్థితిలో ఉండేవి. విజయనగర రాజుల లాగానే తంజావూరు నాయకరాజులు, దేవాలయాలకు శాశ్వతంగా తమ జీవిత చరమదశ వరకు సేవలు చేశారు.

నాయకరాజులలో ఆద్యుడైన చిన్న చెన్నప్ప నాయకుడు శ్రీశైలంలో ప్రాకార సోపానావళిని నిర్మించాడు. వృద్ధాచలంలో ప్రసాదమండపాలను నిర్మించాడు. గోపర్వతానికి పూజావిశేషాధి ప్రాముఖ్యతను కల్పించాడు. చెన్నప్ప కుమారుడు అచ్యుతప్ప నాయకుడు శ్రీరంగపతికి సింహాసన ప్రణవమయంబగు పసిడి సజ్జ దేవాలయానికి కష్టమ ప్రాకారం- గోపురం నిర్మించాడు. అంతేకాకుండా రత్నాంగధ కిరీటాన్ని, అభయ హస్తాన్ని సమర్పించాడు. అచ్యుతప్ప నాయకుని గురించి చేమకూర వెంకట కవి ఈ విధంగా పేర్కొన్నాడు.

AUCHITHYAM
ISSN: 2583-4797
International Research Journal for Telugu Language & Literary Studies UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamushidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-2 | February 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/february23_01.php

**"శ్రీరంగేశుడు వచ్చి, యచ్యుతధరిత్రీ భర్తయై, భాగ్యరే**
**ఖారూఢిన్విఅసిల్లి తాన తనకుం గైంకార్యముల్ చేసెగా**
**కే రాజైనను జేయగా గలిగెనే యిట్లే విమానం బహో**
**భూ స్నిగ్ధముగా మహామణి మాయయిల్గా గిరిటదులున్"**

అచ్యుతప్ప నాయకుడు శ్రీరంగనాధుని కొలిచేవాడు. తన కుమారుడైన రఘునాథనాయకునికి రాజ్యం అప్పగించి చరమదశలో శ్రీరంగక్షేత్రమందే గడిపాడని *సాహిత్యరత్నాకరాది* గ్రంథాల వలన తెలుస్తుంది.

రఘునాథ నాయకుడు కృతాయుగంలోని రఘునాథుని అవతారంగా కీర్తి పొందాడు. తనకు ఇష్టదైవమైన రామచంద్రుని రమణీయ వాగ్రచన పుష్పలతో పూజించాడు. *రామాయణాన్నే* కాక, *రామాయణ* కర్తయిన *వాల్మీకిచరిత్ర*ను కూడా రచించి, శ్రీరామచంద్రుడికే అంకితం ఇచ్చాడు. తనకు కలిగిన సాహితీసౌష్టవం, రచనాశక్తి, శ్రీరాముని కటాక్షం వల్లనే లభించిందని ఈ విధంగా పేర్కొన్నాడు.

**"ఇది శ్రీరామచంద్ర సాంద్రకరణ కాటాక్షాలబ్దసిద్ధ సారస్వత**
**విశేష నిరర్గళ వాగ్వైభావాశేష సరస సాహిత్య కళాభోజ"**

ఇతడు తన చనలన్నింటిని శ్రీరామచంద్రునికే అంకితమిచ్చాడు. వీటితో పాటు శ్రీరామ విగ్రహన్ని, రామసేతు, శ్రీరంగ, విజయ రాఘవ పురి, కుంభకోణాది స్థలాలను ప్రతిష్ఠించినట్లు అతని గద్య రచనల వల్ల తెలుస్తుంది

దక్షిణాంధ్ర యుగంలో తంజావూరును పాలించిన నాయక రాజుల కాలంలో సుప్రసిద్ధ దేవాలయ ఉద్దరణలు బాగా జరిగాయి. కాని మధురను పాలించిన నాయక రాజుల కాలంలో దేవాలయ ఉద్దరణ జరిగినట్లు కనిపించదు, కాని ప్రసిద్ధమైన దేవాలయాలను కేంద్రంగా చేసుకుని చాలా విరివిగా రచనలు వెలువడ్డాయి. పచ్చకప్పురపు తిరువేంగళ కవి రాసిన *చొక్కనాథ చరిత్ర*, చెంగళ్వ కాళకవి *రాసిన రాజగోపాల విలాసం*, విజయరంగ చొక్కనాథుడు రాసిన *మాఘమహాత్మ్యం*, *శ్రీరంగ మహాత్మ్యం*, రేవురి అనంతయ్య రచించిన *వృద్ధచల మహాత్మ్యం*, బాలకవి అనంతయ్య రచించిన *శ్రీముష్ణ మహాత్మ్యం*, వెలగపూడి కృష్ణయ మాత్యుడు రాసిన *సేతు మహాత్మ్యం*, తిరుమల కవి

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies UGC-CARE listed Journal
ISSN: 2583-4797
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamushidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-2 | February 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/february23_01.php

రాసిన *చిత్రకూట మహాత్మ్యం*, భద్రకవి రాసిన *గజారణ్య క్షేత్ర మహాత్మ్యం*, నంజరాజు రాసిన *కాళీ మహామార్థ దర్పణం*, కళువే నంజ రాజు రాసిన *గరళపురి మహాత్మ్యం*, *హాలస్య మహాత్మ్యం*, *గౌతమి మహాత్మ్యం* రాసిన అల్లమరాజు బాపయ్య, *జగన్నాథ మహాత్మ్యం* రాసిన రామయ్యగారి సూరయ్య, *జాహ్నవి మహాత్మ్యం* రాసిన ఏనుగు లక్ష్మణకవి, *కార్తీక మహాత్మ్యం* రాసిన కుందుర్తి వేంకటచలం మొదలైన రచనలు. వరకు క్షేత్ర స్థలాలపైన రఘునాథ నాయకునికి మక్కువ ఎక్కువని అతడు రాసిన *వాల్మీకి చరిత్ర* ద్వారా తెలుస్తుంది. *వాల్మీకి చరిత్ర*లో సంస్కృత మూలంలో లేని క్షేత్ర వర్ణనలను తెలుగులో ప్రత్యేకంగా రాశాడు. సప్తరుషులు వైకుంఠంలో శ్రీనారాయణుని సేవించి, తిరిగి హిమవత్పర్వతప్రాంతానికి వెళ్ళినప్పుడు భరతవర్షంలో మొదట దక్షిణ ప్రాంతాన్ని దర్శించుకుని, ఉత్తర ప్రాంతాలకు వెళ్లారని రఘునాథ నాయకుడు రాశాడు. ఇందులో వారి దర్శించుకున్న స్థలాలు.

1. గజతీర్థం- ఇది తామ్రపర్ణి నది సంగమ తీర్థానికి దగ్గరలో ఉంది. గజేంద్రునికి మోక్షం కలిగిన పుణ్యతీర్థం ఇక్కడే.
2. బాలకృష్ణ తీర్థం- ఇది గజ తీర్థం తర్వాత ఉంటుంది.
3. రామసేతు- జగత్ప్రసిద్ధమగు రామేశ్వరం. పవిత్ర స్థలాలు- చక్రతీర్థం- బేతాళ వారధి- పాపవినాశిని- సీతా సరస్సు- మంగళ తీర్థం- అమృత వాటిక- లక్ష్మణ తీర్థం- రామతీర్థం - శంకు చక్ర జటా తీర్థాలను గురించి రఘునాథ నాయకుడు పేర్కొన్నాడు.
4. శ్రీరంగం- ఇది నాయకునికి ఇష్టమైన క్షేత్రం. ఈ క్షేత్ర ప్రశంస పది పద్యాలలో ఉంది.
5. తంజావూరు- ఇది ఇతని రాజధాని. ఇక్కడ బృహదీశ్వరస్వామిని, నృసింహస్వామిని, యానందవల్లి సుందరేశ్వర స్వామిని గురించి పేర్కొన్నాడు.
6. చిదంబరం - కనక సభ; తిల్ల గోవిందరాజులు; నటరాజ వర్ణన.
7. అరుణాచలం - అరుణాచలేశ్వరుడు.
8. కంచి - వరదరాజు, ఏకామ్రేశ్వరుడు.

9. వెంకటాచలం - తిరుపతి క్షేత్రం. వెంకటేశ్వరుని వర్ణన 7 పద్యాల్లో ఉంది.

10. అహోబిలం - నృసింహ స్వామి.

11. శ్రీ కాశి క్షేత్రం - విశ్వనాథుని వర్ణన. మొదలైన అనేక దేవాలయాలను రఘునాథ నాయకుడు గురించి తన కావ్యంలో ప్రస్తావించాడు.

విజయ రాఘవ నాయకుడు రాజగోపాల స్వామికి అత్యంత ప్రియ భక్తుడు. మన్నారు గుడిలోని రాజగోపాల స్వామికి రత్నంగి, రత్నకిరీటం, దివ్య రత్న భూషణాలను భక్తి వినయంతో సమర్పించాడు. అంతేకాకుండా ఆలయానికి గోపురాలను, ప్రాకారాలను నిర్మించాడు. రాజగోపాల స్వామికి ప్రతి సంవత్సరం జరిగే పాల్గునోత్సవ తిరునాళ్లకు, తానే స్వయంగా కైంకార్యం చేయడంతో పాటు ఆ ఉత్సవ సందర్భంగా రగడల తోనూ, చౌ పదాలతో వర్ణించేవాడు. రాజగోపాలును గురించి దండకాలు, వేడుకోలు, విన్నపాలు, దరువులు రచించి, తాను మన్నారుదాస భక్తుడినని ప్రజా లోకానికి తెలియజేయడానికి తన విగ్రహన్ని రాజగోపాల స్వామికి ఎదురుగా నిర్మించుకున్నాడు.

నాయకరాజుల తర్వాత పాలించిన మహారాష్ట్ర రాజులలో శహాజీ మహారాజు కూడా త్యాగేశ భక్తుడు. ఈ త్యాగేశుడు తిరువాయురు క్షేత్రంలో వెలిసిన శివమూర్తి. శహాజి కృతులన్నీ ఈ దేవుడికే అంకితమిచ్చాడు. అంతేకాక ఈ దేవుని ఉత్సవాలకు సంబంధించిన *శంకర పల్లకీ సేవ ప్రబంధం* అనే గేయ నాటకాన్ని రచించి, ఇది శాశ్వతంగా ఆ దేవుని ఎదుట ప్రదర్శించడానికి, పది పుట్ల భూమిని దానం చేశాడు.

తంజావూరును మహారాష్ట్ర రాజులు పరిపాలిస్తున్న కాలంలో ముద్దు తంజనాయకి కూడా ఎన్నో దానధర్మాలు చేసింది. తన పేరు మీద "రామాపురమనే" అగ్రహారాన్ని కట్టించి, అందులో శివలింగాన్ని ప్రతిష్ఠించింది. మంచినీటి సరస్సులను నిర్మించి, చుట్టు పూల మొక్కల నాటించింది. ప్రతి రోజు కోట సమీపంలో నిత్య అన్నదానాన్ని చేయడమే కాకుండా, పార్వతీపరమేశ్వరుల నిత్య ఉత్సవాలను జరిపించేదని ముద్దుపళని రాసిన *రాధికా సాంత్వన* రచన ద్వారా తెలుస్తుంది. **"రామ కట్టించి యిడె నగ్రహారంబు"** *(రాధికా సాంత్వనం 1-25)*

ఔచిత్యమ్

AUCHITHYAM

ISSN: 2583-4797

International Research Journal for Telugu Language & Literary Studies UGC-CARE listed Journal

Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-2 | February 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/february23_01.php

బెంగుళూరును నిర్మించిన పెద కెంపరాయుని కాలంలో కూడా చాలా విరివిగా దేవాలయాల నిర్మాణాలు జరిగాయి. ఇతడు గవిపురంలో గంగానాధీశ్వర ఆలయాన్ని కట్టించాడు. నేడు బసవగుడిగా పిలువబడుతున్న బసవేశ్వరుడి గుడిని కట్టించి, అందులో బసవేశ్వరుని ప్రతిష్ఠించినది ఇతడే. ఈ గుడి చుట్టూ దొడ్డ విఘ్నేశ్వరస్వామి, నందీశ్వరస్వామి, ఆంజనేయస్వామి, మల్లిఖార్జునస్వామి దేవాలయాలను ప్రతిష్ఠించాడు. ఇతడు నిర్మించిన దేవాలయాలలో ప్రసిద్ధమైనది మాత్రం హల్సూరులోని సోమేశ్వరాలయం. ఈ దేవాలయానికి ఒక ప్రసిద్ధమైన కథ ఉంది. స్వామి వారు కెంప రాయులకు కలలో కన్పించి, అక్కడ ఒక స్థలంలో తవ్వితే అధిక సంఖ్యలో ధనం దొరుకుందని, దానితో దేవాలయం కట్టించమని చెప్పి అదృశ్యమయ్యాడు. మరుసటి రోజు కెంపరాయలు అక్కడ త్రవ్వగా ధనంతో పాటు శివలింగం కూడా బయట పడిందంట. ఆ ధనంతోనే ఆ దేవాలయాని కట్టించి, స్వామివారిని అందులో ప్రతిష్ఠించినట్లు ఇతడు రాసిన *గంగా గౌరి సంవాద* రచన ద్వారా తెలుస్తుంది. ఇతని కుమారుడు ఇమ్మడి కెంపరాయుడు బెంగుళూరులోని బల్లాపరపు పేటలో ఉన్న రంగనాథ స్వామి దేవాలయం నిర్మించాడు.

బెంగుళూరును పాలించిన రాజుల కాలంలో గ్రామ దేవతల ప్రస్తావన చాలా ఎక్కువగా కనిపిస్తుంది. వీళ్ళు గౌడ వంశస్థులు. గిద్దగౌడ అనే రాజుకు పిల్లలు లేకపోవడంతో యిలవేల్పయిన "కెంపమ్మను" ఆరాధించడం వలన కుమారుడు జన్మించాడు. అతనికి "కెంపనంజగౌడ" అని పేరు పెట్టాడు. అప్పటి నుండి వారి వంశం పేరు "కెంప" అనే పేరుతో ప్రసిద్ధి పొందింది.

బెంగుళూరును నిర్మించడానికి ముందు ఈ ప్రాంతానికి "శివ సముద్రమని" పేరుండేది. కెంపగౌడ తన రాజ్యాన్ని విస్తరింపచేయాలనే ఉద్దేశంతో రాజధాని కోసం పర్యటిస్తున్నప్పుడు అతని కుక్కను అదగిస్తూ కుందేలు ఎదురువచ్చింది. ఇదే రాజధానికి సరైన ప్రదేశమని కోటను నిర్మించాడు. ఈ కోటకు నాలుగు బురుజులుండేవి. వాటి పైన కోట నిర్మాణం చేశారు. ఆ తర్వాత సింహద్వారాన్ని నిర్మించడం ప్రారంభించారు. కాని ఈ ద్వారం సాయంత్రం వరకు నిలిచి తెల్లవారేసరికి పడిపోయేది. ఇలా ఎన్ని సార్లు నిర్మించిన ఇలానే పడిపోతుండేది. ఒక రోజు రాజుకు కలలో మహనీయుడు కనిపించి, ఆ ప్రదేశంలో నరబలి ఇస్తే ఆ ద్వారం నిలబడుతుందని చెప్పి అదృశ్యమయ్యాడు.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-2 | February 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/february23_01.php

ఈ వృత్తంతాని రాజ్యంలో తెలియజేయగా, ఇతని కోడలు  బలికి సిద్ధమవుతుంది. కెంపగౌడ వద్దని ఎంత వారించి వినకుండా సింహ ద్వారం వద్దకు వెళ్ళి తన కంఠాన్ని కత్తరించుకుని, ఆ ద్వారాన్ని రక్తంతో  తడిపింది. మరుసటి రోజు నిర్మించిన  ద్వారం పడిపోకుండా అలానే నిలిచిపోయింది. కెంపరాయలు బెంగుళూరుకు కొంత దూరంలో "కోరమంగల" అనే ప్రదేశంలో గుడి కట్టించాడు. అప్పటి నుండి నేటి వరకు కూడా ఈమె గ్రామ దేవతగా పూజలందుకుంటుంది.

## 3. ముగింపు:

దక్షిణాంధ్ర యుగంలోని16,17 శతాబ్దాల మధ్య కాలంలో ఉన్నటువంటి సాంఘిక, ఆర్థిక, సామాజిక, సారస్వత అంశాలను తెలుసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతాయి. సమాజంలోని ప్రజల జీవన విధానాన్ని గురించి శివకవుల తర్వాత, మళ్ళీ నాయకరాజుల కాలంలో వెలువడిన రచనలలోనే ఎక్కువ వివరాలు తెలుస్తున్నాయి. దక్షిణాంధ్ర యుగంలోని సాంఘిక పరిస్థితుల పరిస్థితులను గురించి చేస్తున్న అధ్యయనంలోని కొన్ని ప్రధాన విషయాలను ఈ పత్రంలో చర్చించడం జరిగింది. ఇటువంటి అధ్యయనాలు ఇంక వివరణాత్మకంగా, విమర్శనాత్మకంగా జరపవలసిన అవసరాన్ని ఈ పత్రం ద్వారా సాహిత్య అధ్యయన శీలురకు, పరిశోధకులకు జ్ఞప్తికి తీసుకురావడం జరుగుతున్నది.

## 4. ఉపయుక్త గ్రంథసూచి:

1. ఆరుద్ర. 2004. ***సమగ్రాంధ్ర సాహిత్యం* (2వ సంపుటం)**. హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.
2. ఆరుద్ర. 2015. **ముద్దుపళని, *రాధికా సాంత్వనం***. హైదరాబాదు: ఎమెస్కో బుక్స్.
3. కుసుమాబాయి, కె. 2001. ***నాయక రాజుల చరిత్ర- కళా సంస్కృతి.*** హైదరాబాదు: కావ్యశ్రీ గ్రాఫిక్స్.
4. కృష్ణారావు, వై. 1986. ***తెలుగు సాహిత్య చరిత్ర***. హైదరాబాదు: తెలుగు అకాడమి.
5. జయ రాములు, బి. 1992. ***సాంత్వన కావ్యాలు – శృంగార నాయికలు***. హైదరాబాదు: హైదరాబాదు  విశ్వవిద్యాలయానికి సమర్పించిన ఎం.ఫిల్. పరిశోధన వ్యాసం.

RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 18 Issue No. 2 Monthly February 2021 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## తిక్కవరపు పఠాభిరామిరెడ్డి

BHAVAVEENA
Vol. 18, Issue. 2, February 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253



UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Contents (విషయ సూచిక)


| | | |
|---|---|---|
| 1. భాగవతంలో అష్టమ స్కందం వైశిష్ట్యం | - బాలమణి | 6 |
| 2. జానపద వాఙ్మయ బ్రహ్మ -బిరుదురాజు రామరాజు | - కళ్యాణం అన్నపూర్ణ | 10 |
| 3. పత్రికల్లో వ్యవహారిక భాష ప్రాధాన్యత | - మమతా కురెళ్ల | 14 |
| 4. భారతేతిహాసంలో గిరిజనుల సంస్కృతి - సంప్రదాయాలు | - పి. రమేష్ | 20 |
| 5. సబ్బండ వర్ణాల పాటలు - వైవిధ్యం | - కిరణ్మాయి | 24 |
| 6. ఓ దళితుడి అశ్రు సందేశమే జాషువా గబ్బిలం | - అగపాటి రాజ్‌కుమార్ | 29 |
| 7. మెదక్ జిల్లా కవుల సంస్కృతి సాహిత్యాల విశిష్టత | - బి.చంద్రశేఖర శర్మ | 33 |
| 8. భారతీయ సంస్కృతికి ఆదర్శం - భారత రామాయణాలు | - సి.హెచ్. నాగలక్ష్మి | 40 |
| 9. ఉత్తరాంధ్ర జీవన ప్రతిబింబాలు - అట్టాడ అప్పల్నాయుడి కథలు | - డా॥ చౌదరి తారకేశ్వరరావు | 45 |
| 10. వే'మన కవి' | - డా॥ వై. విజయానందరాజు | 48 |
| 11. కులతత్వాన్ని కుళ్ళబొడిచిన వేమన | - కె. పుల్లారెడ్డి | 53 |
| 12. కూచిపూడి నాట్యం-నవశకానికి నాంది-చింతా వెంకటరామయ్య పాత్ర | - కాజా వెంకట సుబ్రహ్మణ్యం | 56 |
| 13. తెలుగు కథానిక వికాసం (1972-2010) | - రాసుకచ్చుల రమాదేవి | 58 |
| 14. గత చరిత్రకు దర్పణం అలంపూర్ దేవాలయం | - వి. వింధ్యవాసిని దేవి | 63 |
| 15. స్త్రీల పాటల్లో భక్తి | - బి. శ్రీదేవి | 67 |
| 16. జాషువాను ఆకట్టుకొన్న పిరదౌసి | - డా॥ డి. యువశ్రీ | 70 |
| 17. దళిత చైతన్యాన్ని చిత్రించిన "కొత్తచెప్పులు" | - గజ్జెల ప్రమీల | 73 |
| 18. బంజారాల దార్శనికుడు - సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ | - భూక్యా రాజారాం నాయక్ | 77 |
| 19. సామెతల్లో వ్యవసాయక సంస్కృతి | - డా॥ కొప్పు సుభాష్ చంద్రబోస్ | 80 |
| 20. జాషువా కవిత్వం - ప్రకృతి చిత్రణ | - డా॥ వెల్దండి శ్రీధర్ | 83 |
| 21. చిత్తూరు జిల్లా జానపదుల దైవ సంబంధ నమ్మకాలు | - కె. మహేష్ | 89 |
| 22. ఉత్తరాంధ్ర కథా సాహిత్యం-అట్టాడ కథలలో మానవీయ సంబంధాలు | - మునకాల ధనలక్ష్మి | 93 |
| 23. నామిని సుబ్రహ్మణ్యం నాయుడు కథలు - బాల్యచిత్రణ | - ఉషారాణి పిల్లి | 96 |
| 24. అగ్నివసంతం - ఒక విశ్లేషణ | - పొల్కం రాములు | 100 |
| 25. నేను - నా సాహితీ జీవితం | - ప్రొ. వెలమల సిమ్మన్న | 102 |
| 26. తెలుగులో సాంత్వన కావ్యాలు : సమాజం | - ప్రొ॥ పమ్మి పవన్ కుమార్ & | 112 |
| | - వై. శివకుమార్ | |

# తెలుగులో సాంత్వన కావ్యాలు : సమాజం

- ప్రొ॥. పిల్లి పవన్ కుమార్ & వై. శివకుమార్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

శ్రీకృష్ణదేవరాయల యుగం, తెలుగు సాహిత్యానికి 'స్వర్ణయుగం'గా ప్రసిద్ధికెక్కింది. ఈ యుగంలో ప్రబంధ రచన ప్రక్రియ ఎంతో వృద్ధిచెందింది. ఈ ప్రబంధాలలో ప్రధాన రసం శృంగారం. ఈ కాలంలోనే స్వతంత్ర ప్రక్రియగా సాంత్వన కావ్యాలు వెలువడ్డాయి. ఈ కాలంలో వచ్చిన అనేక ప్రయోగాలలో సాంత్వన కావ్యాల రచనకు కీలకమైన స్థానం ఉంది.

శ్రీకృష్ణదేవరాయలు, అచ్యుతదేవరాయలు దక్షిణదేశ పరిపాలన కోసం, తెలుగు నాయక రాజులను మధుర, తంజావూరులలో తమ సామంతులుగా నియమించుకొన్నారు. నాయకరాజుల ఆదరణ కోసం తెలుగు సైనికులు, కవి పండితులు తెలుగు ప్రాంతం నుండి దక్షిణ దేశానికి తరలివెళ్ళారు. క్రీ.శ.1565 లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం మహ్మదీయుల వశమైంది. అందువల్ల తెలుగు ప్రాంతంలోని కవులకు, గాయకులకు, శిల్పులకు రాజాదరణ తగ్గిపోయింది. కాబట్టి, తెలుగు ప్రాంతంలోని కవులు, పండితులు, శిల్పులు మొదలైనవారు మధుర, తంజావూరుల్లోని రాజులను ఆశ్రయించారు.

సాహిత్య పోషణలో, రాజ నిర్వహణలో నాయక రాజులు విజయనగర రాజులను ఆదర్శంగా తీసుకొని, తెలుగు కవి పండితులను, తెలుగు భాషా సాహిత్యాలను పోషించారు. కాబట్టి, 17, 18 శతాబ్దాలలో తెలుగు సాహిత్యం తెలుగుదేశం సరిహద్దులను దాటి దక్షిణ దేశం, ముఖ్యంగా తంజావూరు, మధుర, చెంజి, పుదుక్కోట, మైసూరు మొదలైన కేంద్రాలలో విలసిల్లింది. తెలుగు సాహిత్య చరిత్రకారులు 'దక్షిణాంధ్ర యుగం' అని ప్రత్యేకించి, ఆంధ్ర వాఙ్మయ పరిణామంలో ఆ కాలపు ప్రాధాన్యతను గుర్తించారు. ఆ కాలం ప్రక్రియ వైవిధ్యంలోనూ, రచనా స్వరూపంలోనూ, భాష, శైలులలోనూ, సాహిత్య ప్రయోగాలలోనూ ఎంతో ప్రత్యేకతను ప్రదర్శించింది. ఇలా ఎన్నో విశిష్టలతో వెలువడిన ప్రక్రియల్లో సాంత్వన కావ్యాలను ప్రముఖంగా పేర్కొనాలి.

## సాంత్వన కావ్యాల ఆవిర్భావం :

సాధారణంగా కవులు కావ్య రచనలు చేస్తున్నప్పుడు వారిపై పూర్వకవుల ప్రభావం ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పడటం జరుగుతుంది. అంతమాత్రాన దోషారోపణ చేయవలసిన అవసరం లేదు. సాంత్వన కావ్యాలపై కూడా మనుచరిత్ర, వసుచరిత్ర, కళాపూర్ణోదయం, పారి జాతాపహరణం వంటి ప్రబంధాల ప్రభావం ఉంది. కథలోనే కాక, శైలిలో, పాత్రచిత్రణలో అడుగడుగునా ఈ ప్రభావాన్ని గమనించవచ్చు. పారిజాతాపహరణంలోని ప్రథమాశ్వాసం ప్రబంధంగా గ్రహించి రాస్తే, ప్రథమ సాంత్వన కావ్యకర్త నంది తిమ్మననే అయ్యేవాడు. కానీ, ఆ కీర్తి శ్రీకామేశ్వరకవికి దక్కింది. నంది తిమ్మన సంస్కృత హరివంశం గ్రహించి తెలుగులో పారిజాతాపహరణం రాశారు. అతనికి కలిగిన అర్ధనారీశ్వరతత్త్వ అనుభవం నుండే కాక, లోకంలోని మానవ జీవిత ఘట్టాల నుండి గ్రహించిన అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. భార్యభర్తల జీవితంలో అలకలు సాధారణం. సాంత్వన కావ్యాలకు మూలమైన ఈ అలక సన్నివేశాన్ని మొదట దంపతి నిష్ఠమైనదిగా మాత్రమే తీసుకొని, నాటి సాంఘిక, పరిస్థితులకనుగుణంగా ఈ కావ్యాన్ని రాశారు. తిమ్మన పారిజాతపహరణ కావ్యం, తర్వాతి సాంత్వన కావ్యాలకు మూలం అయ్యింది. కాబట్టి సాంత్వన కావ్యాలన్నిటిపైన దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు తెలుగు సాహిత్య చరిత్రల ఆధారంగా సాంత్వనం పేరుతో వెలసిన కావ్యాలు మూడు కనిపిస్తున్నాయి. అవి: 1) లింగనముఖి

కామేశ్వర కవి రాసిన సత్యభామ సాంత్వనం 2) సముఖం వేంకట కృష్ణప్ప నాయకుడు రాసిన రాధికాసాంత్వనం (ఏకాశ్వాస కావ్యం). 3) ముద్దుపళని రాసిన రాధికా సాంత్వనం. దీనికే ఇళాదేవియం అని మరో పేరు.

'సాంత్వనం' అనే మాటకు తెలుగు-తెలుగు నిఘంటువులో (మొదటి ముద్రణ 2001, పుట సంఖ్య 1050). ఈ కింది అర్థాలు కన్పిస్తున్నాయి. 'ప్రియముచేయుట, దాక్షిణ్యము, ప్రణయము, సమాధానపరచుట, ఓదార్చుట, ఊరడించుట, ఆదరించుట, బుజ్జగించుట, హృదయంగమం, సల్లాపము'. దాదాపుగా ఇవే అర్థాలను ఇతర తెలుగు నిఘంటువులలోను కనిపిస్తున్నాయి. నాయకుడు నాయికను రసరమ్యంగా ఓదార్చటం, ఊరడించడం, బుజ్జగించడం, ఈ కావ్యాలలోని ప్రధాన విషయం.

## తెలుగులో సాంత్వన కావ్యాలు : సమాజం

మానవుని యొక్క సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానిక, మత, రాజకీయ, కళా, సారస్వతాలనే కాకుండా, ప్రాంతీయ, ప్రపంచాన్ని గురించి తెలియజేసే దానిని 'సాంఘిక చరిత్ర' అంటారు. శాసనాలు, స్థానిక చరిత్రలు, శిల్పాలు, చిత్తరువులు, నాణేలు, సామెతలు, చాటువులు, పురాతన వస్తు సంపద, పాటలు, జానపద సాహిత్యం మొదలైనవి సాంఘిక చరిత్ర నిర్మాణానికి ఆధారాలు.

సత్యభామ సాంత్వనం, రాధికా సాంత్వనం కావ్యాలలోని కథలు పురాణలకు సంబంధించినవి. కవిత్వం వ్యక్తిత్వం నుండి, సమాజం నుండి పుడుతుంది. వ్యక్తి సమాజంలో భాగం అయినప్పుడు కథ, పాత్రల స్వభావం, వాటి చిత్రణ చాలా వరకు సమాజంలో ఉన్న విషయాలతోనే ముడి పెట్టి రాయడం జరుగుతుంది.

నాయక రాజులు చాలా వరకు శ్రీ వైష్ణవ మతాన్ని అవలంభించారు. శైవ వైష్ణవ మతాల మధ్య నిరంతరం మత సంఘర్షనలు జరుగుతుండేవి. ఈ కాలం నాటికే సమాజం అనేక వర్గాలుగా విభజించబడింది. బ్రాహ్మణులు ప్రథమ స్థానంలో ఉండేవారు. వీరికి సమాజంలో చాలా గౌరవముండేది. వీరు తర్వాతి స్థానంలో వైశ్యలుండేవారు. వీరు వర్తక వ్యాపారాలు చేస్తుండేవారు. వీరు తర్వాత స్థానంలో శూద్రులుండేవారు. ఈ వర్గంలోని ప్రజలు అనేక ఉప కులాలుగా విడిపోయి, కొన్ని కులాల ప్రజలు ఉన్నత వర్గంలో చేరితే, మరి కొన్ని కులాల ప్రజలు నిమ్న కులాలుగా, అస్పృశ్యుల వర్గాలకు చెందినవారిగా చెప్పబడ్డారు. సాంత్వన కావ్యాల నాటికే సమాజంలో కుల వ్యవస్థ చాలా గాఢంగా ముద్ర వేసుకున్నట్లు ఈ పద్యం వలన తెలుస్తుంది.

> సీ. ధర బెస్త నేస్తంబు, తొలసాలె పద్దులు
> వెలయాలి కూరిమి, విటుల నియమ
>
> ..................................................
>
> తలవరి మోమోట, మలసుని రతి..
>
> (రాధికా సాంత్వనం. 4: 79)

పై పద్యంలో బెస్తవారి స్నేహం, వడ్రంగి వారు మాట నిలకడ, కంసాలి సత్యం, కోమటి నిజం, గొల్లవారి రసికత, సంకర జాతి వారి ఘనత, పంచముడి శుభ్రత మొదలైన విషయాల వలన ఆ కాలంలోని కుల వ్యవస్థను అర్థం చేసుకోవచ్చు.

ఈ కాలంలో గృహాలను అన్ని ఋతువులకు అనుకూలంగా నిర్మించుకునేవారు. గృహాలకు ఇరువైపులా అరుగులు, కంబాలు, బొమ్మలుతో ఉండేవి. గోడలపై చిత్తరువులు, ప్రతి ఇంటికి ఒక పూల తోట ఉండేది. అందులో కొలను, దాని పక్కనే కృత్రిమంగా తయారు చేసిన కొండలు, పైకి ఎక్కడానికి మెట్లు, జలధార యంత్రాలుండేవి. ప్రతి ఇంట్లో చిలుకలు, హంసలు, నెమళ్లు, పావురాలు, మొదలైన పెంపుడు జంతువులుండేవి. ప్రత్యేకించి చిలుకలకు బంగారంతో ఏర్పాటు చేసిన పంజరాలుండేవని ఈ కింది పద్యం తెలియజేస్తుంది. "ఉ. అందలిమూలరాపనుల యందపుఉజిత్తరు లోప్పు సెజ్జలన్" (సత్యభామ సాంత్వనం.1 : 36)

సామంత రాజులు, ఉన్నతోద్యోగులు, రాజుల గృహాలకు దగ్గర్లోనే గృహాలు నిర్మించుకునే వారు. రాజుల గృహాలు చాలా విశాలంగా ఉండేవి. వాకిళ్ళలో ఏనుగులను చాలా దగ్గరదగ్గరగా కట్టేసేవారు. చతురంగ బలగాలను కోటలలోనే ఏర్పాటు చేసుకునేవారు. శత్రువులకు అందకుండా ఎత్తైన కోటలను నిర్మించేవారు. లోపల అనేక కక్ష్యల వలయం కలిగి, ఒక్కొక్క కక్ష్యలో ఒక్కొక్క రకమైన ప్రత్యేక నిర్మాణాలుండేవి. లోపలి భాగంలో ప్రత్యేకించి సభ మండపముండేదనే విషయం ఈ పద్యం వలన తెలుస్తుంది. "మ. పురసౌధాగ్రములందు రాసుతులతో ఉ బూఉబోండ్లు కందర్పసం "(సత్యభామ సాంత్వనం.1 : 35)

నాయక రాజుల కాలంలో ఉన్న గుజ్జన గూళ్ళు, వెన్నెల కుప్పలు, గుజగుజరేకులు ఆటలను గురించి ముద్దు పళని తన కావ్యంలో పేర్కొంది. అంతేకాకుండా ఆడ పిల్లలు తొందరగా వయస్సుకు రావాలని దేవతలకు మొక్కడం, చెంచువాళ్ళ నుండి మందులు తీసుకుని అమ్మాయిలకు తినిపించడం, శిరోజాలు బాగా పెరగడం కోసం రకరకాలైన నూనెలను తలకు పులమడం, నర దోషం తగలకుండా దిష్ఠి తీయడం, స్నానం చేసిన తర్వాత సాంబ్రాణి ధూపం వేయడం, అమ్మాయిలు పుష్పవతి అయినప్పుడు చుట్టూపక్కల వారికి వర్తమానం పంపడం, చుట్టూ వేపాకు మండలను పెట్టించడం, ముత్తైదువులతో పసుపు, నూనెలను రాయించి, కుంకుడు కాయలతో తలంటు స్నానం చేయించి ఒడి నింపడం, ఎవరిని తాకనివ్వకుండా అడ్డుపడటం, చెంగావి చీర, రవికెను తొడిగించి, ఆభరణాలతో అలంకరించడం, కొప్పులో పూలు పెట్టి, గంధాన్ని పూసి, అరుగుపైన కూర్చొబెట్టడం, అమ్మాయికి పాలు, పండ్లను ఇవ్వడం, మంత్రగాళ్ళను పిలిచి భూతప్రేతాత్మలు ఇంట్లోకి రాకుండా ఇంటి చుట్టు బుడిదను చల్లించడం వంటివి చేసినట్లు ఈ కావ్యం వలన తెలుస్తుంది. చుట్టు పక్కల వారికి నూనె, పసుపు పెట్టి పేరంటానికి పిలవడం, చిమ్మిలిని (బెల్లం, నువ్వులతో తయారు చేసిన మిశ్రమం) తయారు చేసి ఊర్లో ఉన్నవాళ్ళందరికి పంచి పెట్టడం. పిలిచి పంక్తి భోజనాలను చేయడం వంటివి ఆ కాలంలోనే ఉన్నట్టు తెలుస్తుంది.

ప్రజలు ఉదయాన్నే లేచి, పువ్వులతో, సుగంధ ద్రవ్యాలతో తయారు చేయబడిన మైపిండితో స్నానం చేసేవారు. కొందరు నిత్యం అభ్యంగన స్నానం చేసేవారు. స్నానానంతరం స్త్రీ, పురుషులు పలుచని వస్త్రాలు ధరించి, పూలదండలు ధరించేవారు. "తే. తిలకవతి యొార్తు కస్తూరి తిలక మునిచె"(రాధికా సాంత్వనం 1: 88)

ఈ కాలంలో గంధపుష్పాలు ప్రధానమైనవి. రాజ్యంలో సుగంధ ద్రవ్యాలకు, గంధ పుష్పాలు ప్రత్యేకించి, కస్తూరి, జవ్వాది, పునుగు, పచ్చ కర్పూరం, కుంకుమ పువ్వు, శ్రీ గంధం, పన్నీరు, అగరు మొదలైన సహజ సుగంధ ద్రవ్యాలతో విందు సమయాలలో మునిగితేలేవారు. చివరికి గంధపుష్పాలను, నీళ్ళలో కలిపి ఇంటి ముందు చల్లుకునేవారు. సుగంధ ద్రవ్యాలు తయారుచేయడంలో తెలుగుదేశం ఆ నాటికే ఎంతో ప్రసిద్ధి పొందింది.

సుగంధ ద్రవ్యాలే కాకుండా, పూలపై కూడా ప్రజలకు చాలా మక్కువ ఉండేది. పాదరి, జాజి, విరజాజి, మల్లె, మొల్ల, సంపంగి, మొగలి, చెంగవి మొదలైన పూల తోటలను పెంచేవారు. ఈ కాలంలో పూల దండలను చాలా విరివిగా ఉపయోగించేవారు. ఇంటి తోరణాలకు పూల దండలను వేలాడదీసేవారు. స్త్రీలు తలలో పూలను చాలా ఒత్తుగా పెట్టుకునేవారు. శృంగారంలో పాల్గొనే సమయంలో, పడక వేళలో పాన్పుపై చాలా వరకు పూలతో నింపేవారు. ఈ విశేషాలన్ని రాధికా సాంత్వనంలో విపులంగా వర్ణించబడ్డాయి."సీ. పన్నీరు మేరువుల్, బాగాల తట్టలు, కలపంపు గిన్నెలు, గందపొడులు" (రాధికా సాంత్వనం. 2: 138)

ఈ కాలంలోని స్త్రీ, పురుషుల వేషధారణలో పెద్ద తేడాలుండేవి కావు. పురుషులకు కూడా స్త్రీల లాగే జడలు వేసుకునేవారు. పురుషులు కూడా సిగలో పూలను ధరించేవారు. ఆభరణాలలో కూడా పెద్ద తేడాలుండేవి

కావు. హారాలు, భుజకీర్తులు, ఉంగరాలు, వడ్డానం, కాళ్ళకు, చేతులకు కడియాలు, చెవులకు కుండలాలు, శిరోమణి మొదలైనవి స్త్రీ పురుషులు ధరించేవారు. మగవారికి కిరీటం, ఆడవారికి ముక్కెర మొదలైనవి మాత్రం ప్రత్యేకం.

నాయక రాజులు స్త్రీలకు ప్రత్యేకమైన గౌరవమిచ్చి, వీరి ఆస్థానాలలో నియమించుకున్నారు. ఈ కాలంలో స్త్రీలపై ఆంక్షాలన్ని తొలగిపోయినప్పటికీ, అది కేవలం కొన్ని వర్గాల స్త్రీలకు మాత్రమే పరిమితమయింది. ఈ కాలంలోని వేశ్యవృత్తి చేసుకునే స్త్రీలకు ఆర్థిక, సామాజిక పరమైన స్వేచ్ఛ స్వాతంత్రాలు ఉండేవి. అందువల్లనే చాలా మంది విదుషీమణులు నాయక రాజుల కాలంలో వివిధ రంగాలలో వెలుగులోకి వచ్చారు. స్త్రీలకు సమాజంలో గౌరవ ప్రాధాన్యతల విషయంలో విజయ నగర రాజుల కాలంలో కంటే నాయక రాజుల కాలమే గొప్పది. వీరు వేశ్యా వృత్తిలో ఉన్నప్పటికి, రాజులతో పోటి పడి దాన ధర్మాలు చేసేవారు."సీ. ఏ రామ కట్టించి యిడె నగ్రహారంబు, పుడమి రామాంబాఖ్య పుర మనంగ" (రాధికా సాంత్వనం. 1: 25)

ఈ కాలంలోని వివాహ వ్యవస్థకు సమాజంలో చాలా గౌరవమైన స్థానముండేది. భార్యాభర్తలు తమ వైవాహిక జీవితాన్ని ఎంతో మాధుర్యంగా గడిపేవారని ఈ పద్యం వలన తెలుస్తుంది. "సీ. తొడ నుండి తడియుబ్బి దురుసుగా నునుగుబ్బ, పాలిండ్ల పాలోమి ప్రక్కి, గుమ్మ" (సత్యభామ సాంత్వనం.2:43)

ఈ కాలంలో ఉన్న సాంఘిక దురాచారాలను గురించి కూడా ఈ సాంత్వన కావ్యాలలో తెలుసుకోవచ్చు. బాల్య వివాహాలు సర్వసాధారణం. పెళ్ళి విషయంలో స్త్రీల అభి ప్రాయాలతో సంబంధముండేది కాదు. తమకు నచ్చిన వారిని పెళ్ళి చేసుకునే అవకాశం స్త్రీలకుండేది కాదు. స్త్రీల హృదయాలను ఆకర్షించడమే పురుషుని ప్రధాన లక్షణంగా ఈ కాలంలోని పురుషులు భావించేవారు. ఈ కాలంలోని రసిక ప్రభువులకు స్నానం చేయించడం, అలంకరించడం, అడపం పట్టుట, పావుకోళ్ళు అందించడం, చివరికి కత్తి పట్టుకోవడానికి కూడా స్త్రీలనే తమ చుట్టు నియమించుకునేవారు. పురుషుడిని సుఖ పెట్టుటడానికి స్త్రీలు వివిధ రకాలైన కళలను ప్రదర్శించేవారు. " సీ. శశిరేఖ మునుమున్న చలువలు సవరించె, జేరువ హరిణి కస్తూరి నించెఉ" (సత్యభామ సాంత్వనం. 2: 45) " చ. పడఉతి యొకర్తు కెంపు రవపావలు వెట్ట, లతాంగి యోర్తు పా" (రాధికా సాంత్వనం. 2: 11)

ఈ కాలంలోని పురుషుల అహంకారాన్ని తెలియ జేయడానికి ఈ పద్యం ఒక ఉదాహరణ. "చ. వెరవక పోరు చూచుటలు వెన్నెల కుప్పలో కాక గవ్వలో" (సత్య భామ సాంత్వనం. 3:70)

రాజ్యంలో ఉన్న వివిధ వృత్తుల లాగా వేశ్య వృత్తి కూడా ఒక రకమైన వృత్తే. వేశ్యలలో కూడా చాలా రకాలుంటాయి. భోగిపత్ని వ్యవస్థ, లంజరికము, సాధారణ వేశ్యలు, దేవదాసీలు, పడుపు వృత్తి మొదలైనవి ఉండేవి. వీళ్ళందరికీ కూడా దాదాపు ఒకే రకమైన ఆర్థిక, సామాజిక స్థిరత్వం ఉండేది. తమ సౌందర్యంతో అందరినీ ఆకర్షించేవారు. వేశ్య వృత్తిలో కుల మత భేదాలుండేవి కాదు. అన్ని కులాల వారు వీరి దగ్గరకి వచ్చేవాళ్ళు. ఉన్నత వర్గాలకు చెందిన స్త్రీలు సాంఘిక నిర్బంధాలను తట్టు కోలేక వ్యభిచారం చేసేవారు. కింద కులాలకు చెందిన స్త్రీలు పిల్లలను పెంచుకోలేక అమ్ముకునేవారు. ఇలా వేశ్యా వృత్తిలోకి వచ్చిన అమ్మాయిలకు చిన్నప్పటి నుండి సంగీత, సాహిత్య కళల్లో శిక్షణనిచ్చేవారు. కామశాస్త్రంలోని విషయాలను ప్రత్యేకించి నేర్పించేవారు. "సీ. ఆశు కవిత్వంబు నల్లినతేనే సరా, చిత్ర ప్రబంధముల్ సేయ వలదె" (రాధికా సాంత్వనం. 3:14)

బహుభార్యత్వం ఈ కాలంలో సర్వసాధారణం. మహా రాష్ట్ర పాలించిన తుక్కోజికి ఏడుగురు భార్యలున్నట్లు చరిత్ర చెబుతోంది. క్రీ. శ 1739 - 63 మధ్యకాలంలో తంజావూరును పాలించిన ప్రతాప సింహుడు వచ్చి

శృంగార పురుషుడు. ఇతడు తనని తాను కలియుగ గోపాలుడుగా భావించుకుని రాజ్యంలోని స్త్రీలను అనుభ వించేవాడు. ప్రజలలోని కొందరు తమ కోరికలను తీర్చు కోవడానికి పురాణ, ఇతిహాసాలను అడ్డు పెట్టుకునేవారు. "సీ. తాగన్న కూతురై తగు నుడి పడతిని, బెనగిన నలువ కే ఘనత తరిగె" (రాధికా సాంత్వనం.3:143:146)

## ముగింపు :

సాంత్వన కావ్యాలు 16, 17 శతాబ్దాల మధ్య కాలంలో ఉన్నటువంటి సాంఘిక, ఆర్థిక, సామాజిక, సారస్వత అంశాలను తెలుసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడు తాయి. సమాజంలోని ప్రజల జీవన విధానాన్ని గురించి శివకవుల తర్వాత, మళ్ళీ నాయక రాజుల కాలంలో వెలువడిన రచనలలోనే ఎక్కువ వివరాలు తెలుస్తు న్నాయి. దక్షిణాంధ్ర యుగంలోని సాంఘిక పరిస్థితుల పరిస్థితులను గురించి చేస్తున్న అధ్యయనంలోని కొన్ని ప్రధాన విషయాలను ఈ పత్రంలో చర్చించడం జరిగింది. ఇటువంటి అధ్యయనాలు ఇంక వివరణాత్మకంగా, విమర్శనాత్మకంగా జరపవలసిన అవసరాన్ని ఈ పత్రం ద్వారా సాహిత్య అధ్యయన శిలురకు, పరిశోధకులకు జ్ఞప్తికి తీసుకురావడం జరుగుతున్నది.

## ఉపయుక్త గ్రంథసూచి :

1. ఆరుద్ర. 2004. సమగ్రాంధ్ర సాహిత్యం (2వ సంపుటం). హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.
2. ఆరుద్ర. 2015. ముద్దుపళని, రాధికా సాంత్వనం. హైదరాబాదు: ఎమెస్కో బుక్స్.
3. కుసుమాబాయి, కె. 2001. నాయక రాజుల చరిత్ర- కళా సంస్కృతి. హైదరాబాదు: కావ్యశ్రీ గ్రాఫిక్స్.
4. కృష్ణారావు, వై. 1986. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాదు: తెలుగు అకాడమి.
5. జయ రాములు, బి. 1992. సాంత్వన కావ్యాలు %--% శృంగార నాయికలు. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన ఎం.ఫిల్. పరిశోధన వ్యాసం.
6. నాగయ్య, జి. 2009. తెలుగు సాహిత్య సమీక్ష. తిరుపతి: నవ్య పరిశోధక ప్రచురణ.
7. తెలుగు అకాడమి. 2005. తెలుగు-తెలుగు నిఘంటువు . హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.
8. ప్రతాపరెడ్డి, సురవరం. 2015. ఆంధ్రుల సాంఘిక చరిత్ర. విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్
9. రామారావు, ఎస్వీ. 2012. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాదు: పసిడి ప్రచురణలు.
10. వెంకటరావు, నిడదవోలు. 1978. దక్షిణ దేశియాంధ్ర వాఙ్మయం. మద్రాసు: మద్రాసు విశ్వ విద్యాలయం.
11. వేంకటావధాని, దివాకర్ల. 2009. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర. హైదరాబాదు. ఆంధ్ర సాహిత్య పరిషత్తు.
12. వెంకటరమణయ్య, నేలటూరు.1980. దాక్షిణాత్యాంధ్ర సాహిత్యం. మదరాసు: వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్.
13. శ్రీరామమూర్తి, కొర్లపాటి. 1996. తెలుగు సాహిత్య చరిత్ర. విశాఖ పట్టణం: రమణ శ్రీ ప్రచురణ.
14. సత్యనారాయణ, కంభంపాటి. 2008. ఆంధ్రుల సంస్కృతి- చరిత్ర2. హైదరాబాదు: హైదరాబాదుబుక్ ట్రస్ట్. (అనుపమ ప్రింటర్స్)

AS PER THE UNIVERSITY POLICY, ANTI-PLAGIARISM SCREENING IS NOT REQUIRED FOR THE REGIONAL LANGUAGES

Librarian
Indira Gandhi Memorial Library
UNIVERSITY OF HYDERABAD
Central University P.O.
HYDERABAD-500 046.